శ్రీ యతివర భావానంద స్వామి

(జీవిత చరిత్రము)

రచన: గౌరీభట్ల రఘురామశాస్త్రి



శ్రీధర్

శ్రీ యతివర భావానందస్వామి

(జీవిత చరిత్రము)



రచయిత:

గౌరీభట్ల రఘురామ శాస్త్రి

రిమ్మనగోడు

కాంభోజి : ఆది :

నమహే మానవ! భావానంద గురుం
నమస్కార్య చరణం శమయోగ ప్రవణం ॥నమ॥

అ. నమతా ముఖ సన్మార్గ దర్పణం
శ్యామాకృతిం స్మరణీయ సద్గుణం ॥నమ॥

చ. హరే రామ నామ భజన నిపుణం
స్మేర ముఖం మృదు మధుర భాషిణం
మార ఘోర మోహాప హారిణం
మానస పూజా చరణ ప్రవీణం.

మి. శాశ్వతానంద పూర్ణ మానసం
ఈశ్వర సేవా కలితోల్లాసం
విశ్వకార్య నిశ్చిత వరిహాసం
పార్శ్వ స్థ శ్రీవల్ల వహసం ॥నమ॥

హెచ్చరిక

ఈ పుస్తకము నా అనుమతిలేనిది యితరులెవ్వరును అచ్చువేయకూడదు.

ఇట్లు
ఏతద్గ్రంథకర్త.



రచయిత :

శ్రీ రఘురామశాస్త్రిగారు

రిమ్మనగోడు.

కృతి సమర్పణము

శ్లో॥ భావానంద మహోంభోధేర్వివరం కర్తు ముద్యతః ।
నభవత్యేవ వివరస్తస్య అన్మశతై రపి॥

శ్రీ భావానంద విశాల సముద్రమునకు వివరము జేయబూని తిని కాని శత జన్మముల నెత్తి యైన నట్టి సముద్రమునకు వివరము జేయజాల, నని యే భావము. వివరమన:—'రంధ్ర' మని కూడ అర్థము కలదు. సముద్రమున రంధ్రము జేయు టసంభవము కదా: విశాలముగ నెప్పుడు పూర్ణమైయుండును.

శ్రీ స్వామివారు తమ చూపులో తమ మాటలో తమ యవ యవ విన్యాసములో నొక్కొక్క విలక్షణభావముల గఱపుచున్నట్లుం డురు. దర్శించిన వారికెల్లరకిది విదితమే. అట్టివారి యఖండాత్మలో నెంత దివ్యభావ సమృద్ధిగలదో? వర్ణింప వలవికాకుండుచే కాక యూహింపనైన తరముగాదు. ఇంతటి దివ్యపురుషుడు మన మధ్య ప్రాంతములో ఈశ్వరుని గూర్చి సత్యాన్వేషణ మఖండముగ సాగించి భగవత్తత్త్వమును గ్రహించి యెల్లరకు పంచిపెట్టి ప్రాంతమునెల్ల భగవదస్తిత్వ భావముతో మార్మ్రోగించి యవతరించెను. ఇట్టి సత్య మూర్తి తిరోహితుడైన పిదప మహాపురుషుల చరిత్రలతో తమను సంస్కరించుకొని బాగుపడ గోరువారలకు శ్రీవారి చరిత్రలేని కొఱత ఘటించునని యాదర్శమైన దివ్య చరిత్రమును వ్రాయ ప్రోత్సాహమొసఁగుటచే పాపసంచితిని. కాని శ్రీవారి కరుణాదృష్టి లేకున్న, నే నీ కార్యమునకే యర్హుడను గాను. ఫలన:- చరిత్రము వ్రాయ సంకల్పము గల్గి శ్రీ స్వామివారి నొకమారు ప్రార్థింప, నిరా డంబర సత్యమూర్తులు కావున 'స్వామి నెలపగునేని వ్రాయు'మని రి. ధర్మ పత్రములద్వారా ఈశ్వరాజ్ఞ యొకమారు వచ్చెను. అప్పుడే మొదలిడ, శ్రీవారికి శరీర స్వాస్థ్యము లేక మరొక పర్యా యము వారి సన్నిధికి మొదలిడ వెళ్లితిని. శ్రీవారు మరల నీశ్వ రాజ్ఞ మాట నరి. తిరిగికూడ శ్రీవారి యంతర్దయాదృష్టి బలముతో నీశ్వరాజ్ఞ వచ్చెను. ఇట్లు సత్యవిషయమును త్వరముగ విమర్శించు చుమ్మారు వచ్చి యీశ్వరాజ్ఞనుచూచి యప్పుడు శ్రీ స్వామివారా

త్మకథను చెల్ప సమ్మతించిరి. ఇక చరిత్రను వ్రాయుటకు, తమకు గల్గిన అశ్మానుభవములు, ఎప్పుడేఘటనము లెట్లు జరిగెనో? వానిని శ్రీవారే చెల్పవలెను. మరొకటినుండి యంత సత్యముగా గ్రహించ వీలుకాదు. కావున శ్రీవారి కథను గూర్చుటకే మూడు సంవత్సర ములు బట్టెను. తిరిగి ముద్రణ కాజ్ఞవచ్చుటకు మూడు సంవత్సర ములై యాలస్యమయ్యెను. ఎట్టకేలకు శ్రీవారే కరుణించుకున్న నీ కార్యము నెఱవేరెడిదికాదు. అందువలన నీ గ్రంథమునకు కర్త శ్రీ వారి దయాప్రభావమే. వీణపైవ్రాసిన తీవెలు స్వతంత్రములు కావు. వ్రాసించువాడు వానినెట్లు వ్రాసించిన నట్లు వ్రాసెను. వ్రాసించువాడే వీణా వాదమునకు కర్తయైనట్లు శ్రీ స్వామివారి చరిత్రకు కర్త శ్రీవారి దయా ప్రభావమే. అత్యల్పుడనైన నేను శ్రీవారి పదధూళిలో నవగ్రాంథమున వైనను బోలను. కుంటివాడు కొండను దాటునటుకెట్లు పొసగదో? నే నీ గ్రంథమునుగూర్చి యంతే. ఈ గ్రంథ ముద్రణ సమయమున పరమాసక్తితో శుద్ధప్రతిని వ్రాయ, సంపూర్ణముగ దోడ్పడిన కృష్ణమూర్తి శాస్త్రిగారికి వా కృతజ్ఞతా పూర్ణ వమస్సు లర్పించుకొనుచున్నాను. పూర్ణపును సరి జూచుటలో సహాయ మొనర్చిన కాసుల గోపాలకృష్ణ శర్మకు మనఃపూర్వక కృతజ్ఞతలను దెల్పుకొనుచున్నాను. ముద్రణకు మిగుల శ్రమపడి తోడ్పడిన శ్రీ సుందరశాస్త్రిగారికి వానమోవాకములను సమర్పించుచున్నాను. ఇట్లు శ్రీవారి దయా ప్రభావముచే సహృద యుల సహాయముచే పూర్తియైన (ఈ భావానందస్వామి జీవిత చరి త్రమను గ్రంథమును గురు పార్వ భౌముఁగు శ్రీ శ్రీ భావానంద భారతీ భగవత్పాదముల భాత్మ పూర్వకముగా సమర్పించుకొను చున్నాను.

శ్లో॥ యత్కృతం యత్కరిష్యామి యత్కరోమి తదాత్మనా
సమర్పయామ్యహం సర్వం భావానంద పదద్వయే.

ప్లవనామ సంవత్సరాషాఢ ఇట్లు శ్రీస్వామి పాదధూళి
శుద్ధైకాదశి, 24–7–1961. గౌరీభట్ల రఘురామశర్మ

అభిప్రాయము

శ్రీ శ్రీ భావానంద స్వామివారి జీవిత చరిత్రను సంగ్రహముగా నచ్చటచ్చట, చూచితిని. యీ గ్రంథము పవిత్రమైన భావసంపదలో, అనగా, యెన్నియో గ్రంథములందు, కొద్దిగానుండు విషయమును, కవులు తమ కౌశల్యముతో, అత్యంత విశేషముగ వర్ణించి అద్భుతముగ చిత్రించుట సహజము. ఈ చరిత్రయందు పైవానివలె గాక, సహజమైన యథార్థస్థితిని మాత్రమె గ్రహించి, శ్రీ శ్రీ స్వామివారి నిజమైన, అనుభవములను, చర్యలనే యిందు వ్రాయుట ప్రశంసించదగిన విషయము. శ్రీవారి జీవితమందొక్కొక ఘట్టము చదువుచుండ, దానిలో నెంత పైవసంపదయో యెంత పైవానుగ్రహమో! శ్రీ ప్రభువేవిధముగ, వారికి నిత్య సన్నిహితుడై, ప్రతి కార్యమందు తోడ్పడుచుండెనో? అశ్చార్యములు, వీటిని చదువుచుండ వాశరీరమున, గగుర్పాటు గలుగుచున్నది. యింతటి మహానుభావులు మన ప్రాంతమువందుండుట, మన యదృష్టమెంతటిది? మన పూర్వపుణ్యమెంతటిది? చెప్పజాలను. ఇట్టి సహజ లీలావర్ణనయంపు శ్రీ రఘురామశాస్త్రిగారింతటి, మృదుమధురశైలిలో, మహారసవంతముగ నీ చరిత్రను రచించుటకూడ గమనించదగిన విషయము. శ్రీ స్వామివారిదయ, శ్రీ శాస్త్రిగారి విశ్వాసము. అదృష్టము దీనిని బట్టియే తెలియనగును. ఈ చరిత్ర కేవల పాండిత్య ప్రకర్షతో మాత్రమే రచించుట కల్ల. శ్రీ స్వామివారి యవ్యాజకరుణ సంపూర్ణముగ లేకున్న నిట్టి గ్రంథము నీరీతిగ వ్రాయబడుట దుర్లభము. శ్రీ శాస్త్రిగారింతటి, శ్రీ స్వామిదయకు పాత్రులు కాబట్టియే, ఈ గ్రంథ రచనాభాగ్యము కల్గినది. శ్రీ స్వామియొక్క సంపూర్ణ కృపాపాత్రులై, ఈ గ్రంథ రచనా పూర్వక సేవలో కృతార్థుడు, కాగలడని నా విశ్వాసము. యెంతోమంది విద్వాంసులు, కవులు, శిష్యులై యున్నను యిట్టి సేవాభాగ్య మితనికే దక్కుట కూడ పూర్వపుణ్య విశేషమే, ఈ గ్రంథమునందేమాత్రము, నతిశయోక్తులు లేక, స్వభావోక్తిగనే వర్ణించబడినది. వాకు తెలిసినంతవరకు శ్రీ స్వామివారి చర్యలు, అనుభవములు, శ్రీ శాస్త్రిగారి వర్ణన, యీరెండును యథార్థములే గాని యాడంబరములు గావు.

ఈ చరిత్రము, చాల తేలికయైన, భాషారచనతో యొప్పియున్నది. యేలన అందరికి నందుబాటుగనుండి, ప్రతి విషయము తేలికగ వర్ధమగుటకే యిట్లు వ్రాసెను, లేకున్న యే గూఢమైన పదములతో, కఠినమగు భావములతో గూర్చిన, నిది పురాణముగా వెలసి, మరెవరి చేతనో, యర్థము చెప్పించుకొనవలసి వచ్చును. కావున చాలవరకు, వ్యావహారికభాష నుపయోగించి, తేలికగ వ్రాసితి. ఈ గ్రంధరచన మునకు శాస్త్రిగారికెన్నియో సంఙలకు స్వామియాజ్ఞ లభించెను. వ్రాతకుగూడ కొంతమంది సహాయము కావలసి వచ్చెను. శ్రీ స్వామి వారు స్వానుభవములను, సమయానుసారముగ వారే చెప్పవలెను. గనుక, వారినడిగి తెలిసికొనుటకు, సమయముచూచి, ఒక్కొక్క విషయమును వెమ్మటిగ సంగ్రహించి వ్రాయబడెను. ఇట్లు కొన్ని సంవత్సరములకు గ్రంధము పూర్తిగ వ్రాయబడినది. ప్రస్తుతమీ గ్రంధము, శ్రీ స్వామివారి సంపూర్ణానుగ్రహముతో, ముద్రింపంబడుటగూడ, శ్రీ స్వామియందు భక్తి విశ్వాసములు గల వారి మహాభాగ్యమే! ఎందుకనగా, ప్రస్తుతము శ్రీ స్వామివారు సమాధికొంది యదృశ్యరూపులై, నుండుటవలన భక్తులకు, వారిచరిత్ర యెంతయో తోడ్పడును. ఈ గ్రంధమే వెలువడకున్నచో, శ్రీ స్వామివారి గాధలు, ఎవరికిని తెలియకుండెడివి గదా! భక్తవిజయము మొదలగు గ్రంధములయందెవరివో, మహాత్ముల చరిత్రములు వ్రాయబడెను. కాని వారి చర్యలు మన కందరికిని యొక్కడవో, యేమో, జరిగెవన్నట్లుండును, కాని ఈ చరిత్రయందు మాత్రము, మనతో, నిన్న మొన్నటి వరకు, మృదుమధుర రసములొల్కు మాటలతో, పరమదయతో, భాగవతధర్మను, భక్తి విశ్వాసములను, పూర్ణముగ, దృఢమగునట్లు చేసినవారీ మన స్వామివారేగదా! యని చదువరులందరికిని, ప్రతి పదమున గోచరించును. పరమ పావనమగు శ్రీ స్వామివారికి నా వందనశతములొనర్చి, విషయము వింతటితో ముగించుచున్నాను:-

ఇట్లు

ఆకెళ్ల సుందరశాస్త్రి

అభిప్రాయము

శ్రీ శ్రీ పూజ్యపాదులగు యతివర భావానందస్వాములవారి జీవిత చరిత్రము నామూలాగ్రముగ పరికించు భాగ్యమబ్బెను. ఆ చరిత్ర లేఖకులు సన్మిత్రులునగు శ్రీ రఘురామశాస్త్రిగారివాటి మా యువకగణములో నగ్రగణ్యతగాంచి యతిశ్వరలోనే యుభయ భాషలలో నాకుకవిత్వమతిరసవంతముగా నల్పు సామర్థ్యము సంపాదించి శ్రీ శ్రీ స్వామివారి దయకు పాత్రులైరి. తర్వాత ననతికాలమునసే, గోమాత, రాధాకృష్ణ వామావళి, కల్యాణదాస చరిత్ర, (హరికథ) మున్నగు భక్తి భరిత గ్రంథముల రచించి, భక్తజనమున కానందము గల్గించిరి. అంతటితో వీరిలేఖని, తృప్తినందక, శ్రీ శ్రీ యతివర భావానందస్వాములవారి జీవిత చరిత్రమును వ్రాయ తహతహ లాడెను. వెంటనే పాండురంగాశ్రమమునకు వెళ్లి, శ్రీ స్వామివారిని చరిత్ర, వ్రాయు విషయము నివేదించి వారియాజ్ఞకై నిరీక్షించిరి. కొంతకాలము గడచిన పిదప మరొక పర్యాయము ప్రార్థింప, వారాజ్ఞ వొసంగిరి.

శ్రీ స్వామియాజ్ఞ లభించెను కాని, చరిత్ర నిక సంగ్రహించు టెట్లు? రఘురామశాస్త్రిగారికా చరిత్ర మామూలాగ్గముగా దెలి యదు. శ్రీ స్వామివారు తెల్పనిదా వ్రాయరాదు. అట్టితరి శ్రీ శాస్త్రి గారు తమ కార్య కలాపముల సంపూర్ణముగ వదలి ఆశ్రమునసే నివసించి, శ్రీ స్వామివారికి శరీరమస్వస్థతగా నున్నందున వారికే మాత్రము శ్రమ కల్గకుండ, వారెప్పుడేవిషయమును దయతో నెల విచ్చిన, అప్పుడా విషయములను గ్రహించి యత్యంతశ్రద్ధతో వాటిని మన కందింప ప్రయత్నించిరి. ఈ చరిత్రను సంపూర్ణము గావించు టలో వీరొనరించిన త్యాగము, అమోఘము అత్యద్భుతము. ఇట్టి దివ్య చరిత్రను శ్రీ స్వామివారి యెదుట, వారి యనుమతి ప్రకారము వ్రాయునట్టి సేవాభాగ్యము లభించుట, శాస్త్రిగారి పూర్వపుణ్య విశేషమనుటలో నిసుమంత సందియము లేదు.

"గురుం ప్రకాశ యేద్దీమాన్" అను వాక్యమునకు సార్థకత చేకూర్చి తమ లేఖనితో నపూర్వ పుణ్యరాశిని సంపాదించిన శ్రీ రఘు రామశాస్త్రిగారి విషయములో నెంతచెప్పినను తక్కువేకదా. పలయన:- వారిట్టి ప్రయత్న మొనర్చుకున్న శ్రీ స్వామివారి దివ్య మానసభావ సంపదను గ్రహించు భాగ్యము బాలోంట్లకు లేనప్పుడు వాని నించెచ్చట గాంచగలమో? తెలియకున్నాడను. శ్రీవారి త్యాగము, అశేషజన వాత్సల్యత, రాధాకృష్ణ ప్రభువుతో మేళవించి వెల్లడించిన భక్తిభావ నిదర్శనములు, మొదలగు నపూర్వ భావ ములు చరిత్రలో కానవగును.

ఇందు వీరి కథారచనము భారాళముగా సాగి మానవకోటి కానందామృతమును చవిజూపుచున్నదని చెప్పిన నతిశయోక్తి కాజా లదు. శ్రీ శాస్త్రిగారు పండితులైనను తమ ప్రకర్ష కవకాశమియక ప్రాంతీయ భాషలోనే రచనను సాగించిరి. అందుకు కారణము ముఖ్యముగా నందరికి సులభావగాహమగుట కొఱకే. ఇట్టి గ్రంథలేఖ కులకు వా హృదయపూర్వకాభినందనములను తెలియపఱచుచు నిట్టి చరిత్ర లింకను వెల్లడింపజేయ, శ్రీ రాధాకృష్ణ భగవానుని వామనా పూర్వకముగ ప్రార్థించుచు, విరమించుచున్నాడ.

ఇట్లు

కాసుల గోపాలకృష్ణ శర్మ

సీతారామాశ్రమము, మాసాయిపేట

అభిప్రాయము

శ్లో॥ నిమజ్జోన్మజ్జతాం ఘోరే భవాబ్ధౌ పరమాయణం ।
సంతో బ్రహ్మ విదశ్మాంశావో ర్దృఢేవాప్సు మజ్జతాం ॥

భయంకరమైన సంసార సాగరమున, మునకలు గొట్టుచున్న, పామరజనుల నుదరించుటకై, దృఢనావవంటి సత్పురుషులప్పుడప్పుడు భుమిపై యవతరింతురు: యన్నట్లు

ప్రస్తుతము, "శ్రీ శ్రీ యతివర భావానందస్వామి జీవిత చరిత్రము" వామూలాగ్రముగ జూడ, నిందు శ్రీ స్వామియొక్క దివ్య ప్రభావము. అలౌకికాద్భుత లీలలు, భగవానునితో సల్పు నిత్య సల్లాపములు, కలిసిమెలసి యున్నట్టి సంఘటనలు, అపూర్వ తత్త్వ నిర్ణయములు వారి యపార నిర్హేతుక కరుణతో పామర జనులు పైతముద్ధరింపబడు దయాళుత్వము వారితో వాటపాటలాడుచు, సహజముగ సేవించుచున్నట్లే యుండిన, సామాన్య శిష్యులెందరో, యరచేత వైకుంఠమును చూచుచు, ప్రభుసన్నిధి జేరినట్టి, సందర్భములును మరియు, శ్రీ స్వామివారు భగవదంశ సంభూతులైనట్లును, నిర్ణయించుటకీ గ్రంధములోని ఘట్టములే నిదర్శనములు. ఇదిగాక శ్రీవారి సత్యసంకల్పము లు, భావనాబలమును ఆశ్రిత జనోద్ధారమును దీనితో తరచుగ ప్రకటమగుచుండును:—

శ్రీ స్వామివారు తమ సంపూర్ణ విభూతితో మన ప్రాంతమున నవతరించి, వారి దివ్యాతిదివ్య అద్భుతలీలలను తమ యనుంగు బిడ్డలకు సమయానుకూలముగ ప్రదర్శించి, వారివారి ఘట్టములు పూర్తి యగుటతోడనే ప్రభు దివ్యధామమును జేరిన సన్నివేశములు, ఈ చరిత్రలో ముఖ్యముగ గమనించదగినవి. వీరి వారికి తమ సన్నిహితులతో గల సంబంధములు విభూతులే యవదగును.

ఈ లోకము, గోలోకము, పరిహద్దులలో, నిలచి, యొకవైపు, ప్రభు దివ్యలీలల నప్పుడప్పుడ్గోలి, యాశ్రిత శిష్యగణమున కళ్లకు యందించుచు, తమ ప్రియమైన బిడ్డల నుద్ధరించు నుబలాటమే, వారి ముఖ్యమైన కృత్యములలో నొకటి. నిరంతరము తమను జేరువారి లౌకిక పారలౌకిక యోగక్షేమముల నరసి, దానికి తగినట్లు సులభమైన

ఘటనోపాయము జూపి, వారిని గడ్డకుపేయుట వంటి యుద్ధారము లిందు అత్యద్భుతముగ చిత్రింపబడినవి. దీనికై శ్రీ యళోదమ్మగారు ఈశ్వరుడె ఆదర్శభక్తులు గానుండి చరిత్రతో నెట్లు వారి జీవితమును మరణమునెట్లు ఫలించినవో? చూడనగును.

ఇట్టి యద్భుత శ్రీవారి స్వానుభవములను, లీలలను, చిత్రించు గ్రంథము, స్వామి సంపూర్ణ కరుణలో పూర్తియగుట యవ శిష్య లోకమి సమయమున మూర్ఛాక్రాంతమై యుండ, వారిపై యమృత ప్రవాహమును ప్రవహింపజేయుటే. శ్రీవారి ముఖ్య శిష్యులలో, నొకరైన శ్రీ రఘురామశాస్త్రిగారిటీవలనే, శ్రీవారి పాశ్చాయించి, కొలది కాలములోనే, వారి అపారకరుణకు పాత్రులై, వారి చరిత్ర నింతవరకు, సమయానుకూలముగ గ్రహించి, రచించిరి. శ్రీ శాస్త్రి గారు గీర్వాణాంధ్రములలో పండితులై సరసమైన కవిత్వము చెప్పు సామర్థ్యము గల్గియు, వారు లౌకిక విషయములను ధనార్జనా, కీర్తికాములు గాక, శాశ్వతమైన జన్మకు సార్థకమై యుద్ధారకమునను శ్రీ స్వామి చరిత్రను రచించి ధన్యులైరనుటలో సందేహము లేదు. ఇటీవల శ్రీవారు తమ దివ్యధామము నలంకరింప, వారి యీ లీలామయ చరిత్రయే యందనిచో శిష్యలోకము తల్లిలేని పిల్లల గతియై చెల్లాచెదరగుచుండెడిది.

శ్రీవారి యవ్యాజకరుణ, శ్రీ శాస్త్రిగారి యమూల్య సేవా రూపమైన శ్రీవారి చరిత్ర రచన, యీరెంటికిని రెండే యాదర్శములు.

సత్పురుషులకు వారి యహైతుక, కరుణ, కీరెండే నిదర్శములు.

ఇట్టి చరిత్రమును వ్రాసి శిష్యుడును, నిత్యమును మననము చేసిన, గ్రంథకర్తయొక్క అపారశక్తి వారి శ్రమయు సార్థకమగును, శ్రీ స్వామి దయకు పాత్రులమై ఇటుపైన వారి సన్నిధిసేగుమార్గమర యుదము!

ఇట్లు

శ్రీ శ్రీ స్వామి పాదరేణువు

ఆకెళ్ల కృష్ణమూర్తి

—: శ్రీశ్రీశ్రీ యతివర భావానంద సద్గురు భగవాన్ :—

శ్రీ రుక్మిణీ పాండురంగాభ్యాం నమః

ఇష్ట దేవతా ప్రణామము

శ్లో॥ స్వేషాం సంతత మంతరాయ నిచయానున్మూల
యంతీంబలా
దంతర్ధామ్ని మహోపికీర్యనితరా మానందసాంద్రంద్రుతం
నిందంతీం శరదిందు కోటి మిళితం లావణ్యవారాం నిధిం
వందేఽముంద విభావిభాసితభువంరాధా ముకుందద్వయీం

శా॥ జ్ఞానజ్యోతినిజిమ్మి ఘోరనివృతాజ్ఞానాంధతన్ మాన్పిస్వా
ధీనున్ దీనుని జేరదీసి దయతో దివ్యాత్మ సౌధమ్ముపన్
స్వానం దామృత మెల్ల వేళ నిడు భావానందయోగిన్
గురున్
ధ్యానింతున్ భవితవ్యసిద్ధికి మదాత్మన్ దాసదాసుండనై.

గీ॥ సకల దేవతా గ్రార్చన స్థానమునకు
కృతులలో గల్గు దెసలకు పతివి నీవె
కాన మొదలిడు కార్యమ్మ ఖండగతిగ
సాగ కేల్మోడ్తు తొలుత యో నాగవదన.

శా॥ విద్యారూపిణి వీవు భారతియసం విన్మూర్ఛుడై మ్రొక్కగా
సద్యోజ్ఞానసుధా ప్రదానమునకై సర్వేశ్వరీ ప్రేమతో
నుద్యోగింతువె ఆత్మవిద్యనిడుపూర్ణోదా త్తసత్పూరుషున్
వేద్యున్ జీవిత గాధతో గొలుప నీవేయూత లోకేశ్వరీ॥

శా॥రామా! శ్యామ మనోజ్ఞ మంజులకరీరా! దీనమందార! నీ
వామాధుర్యవిధాత! యొక్కమరుదేవా! నీవెనాడైవమం
చోమన్ వేడినదీనభక్తునిసుజాహూ! యక్కునన్ జేర్పునిన్
ప్రేమన్ గొల్చెదనాత్మలో దనుజవైరీ! రామచంద్రప్రభూ!

శ్లో॥ సమచరణ సరోజం సాంద్రనీలాంబుదాభం
జఘన నిహిత పాణిం మండనం మండవానాం ।
తరుణ తులసిమాలాకంధరం కంజనేత్రం
సదయ ధవళహాసం విష్ణులం చింతయామి॥

నివేదనము

ఉదారపురుషుడై, మహాత్యాగియై, ప్రేమమూర్తియై, అమోఘాత్మబలోపేతుడై, బ్రహ్మాండ నాధునకఖిన్నుడై, లోకోద్ధారమునకు మాత్రమే యేతెంచిన శ్రీమహావిష్ణ్వంశ రూపులై యుదెంచిన శ్రీ శ్రీ యతివర శ్రీవానందస్వామి వారి యధాస్థితిని వర్ణింప వేనోళ్ళు గల చిలువకైన తరము గానప్పుడు యింతటికి సాహసించి యవ్విష్ణుడనగు నేను, వారి

జీవిత విశాలచరితాంభోధినీదనాతర మని ప్రయత్న బుద్ధి లేశమైన లేదు. కాని అవ్యాజ దయాపూర్ణులు, ఆశ్రితా ధారులు, ఆ మహానీయులే నిజప్రేమ వీక్షణముతో ఈబాలుని ప్రయత్నము కొనసాగించుమని తత్పాదపోత వినమ్రభావము ననే ఆరంభించుచున్నాను. నా జన్మజన్మ సంఘీభూత దుస్సం స్కారమయ హృదయమునకు పవిత్ర దివ్యతమ మహాత్మ జీవిత లేఖనము సర్వవిధ సంస్కారోచ్చాటన మగునను భావముతో మరియు పవిత్ర పరమార్థ పథగాములగు, సాధక కోట్లకు కర్తిముగా, శ్రీ దేవదేవుని వరకు వెళ్ళి అఖండాత్మానంద సాగరమున లోకేశ్వరునితో యభిన్నులయిన మహోదాత్త పురుషుని, జీవనజ్యోతులు అజ్ఞానతమఃపటములద్రుంచి విజ్ఞాన తేజః పుంజము చూరగొను సదవకాశము ఈ మహాత్ముని చరిత్రవలన వేర్పడు నను ఉద్దేశముతో ఈ చిన్నవాని లేఖని ఆడుచున్నది. ఈ నా సాహసము పూజ్యులు ప్రేమవాత్సల్య ముతో మన్నించగలరని ప్రార్థించుచున్నాను.

వంశ పరంపర

"కులం పవిత్రంజననీ కృతార్థా వసుంధరాపుణ్య వతీచ యేన శ్లో॥ అపార సచ్చిత్సుఖ సాగరేస్మిన్ లీయతె యస్యహి దివ్యచేతః"

యనునట్లు అమితప్రభావశాలియగు, ప్రేమమూర్తి యగు, మహాత్ముడవతరించిన వంశమెంతధన్యము? వారలంక రించిన స్థానమెంత పవిత్రము? వారికి ఋణ్యము ఎవ్వరిచ్చి

వారెంత పుణ్యాత్ములు? అట్టివారి వంశ పరంపరను స్తుతులతో తెలిసికొనవలయును.

మన మహాపురుషుని ప్రపితామహుడు (ముత్తాత) ప్రస్తుతము గజవల్లి తాలూకాలో చేరిన, పరగల్లు అను గ్రామమున నివసించు పవిత్ర పరమ శివభక్తాగ్రేసరుడైన తిమ్మయ్యగారు అను పేర ప్రసిద్ధినొందెను. వీరు అచంచల శివభక్తులు. నిత్య మధ్యాహ్న రామాయణ పారాయణము విడువక చేయువారు. సంతతము త్రికాలపార్థివ లింగపూజా దీక్షాతత్పరులు, ప్రతిసోమవారమున, నిరాహారులై అష్టోత్తర శివలింగార్చన దీక్షాదక్షులై మరియు నిత్యము సహస్రగాయత్రీ జప పరాయణులై, అనవరత శివచింతన, శివానుష్ఠానమునసే ప్రతిదినము, పదకొండువేల శివ పంచాక్షరీ జపతత్పరులై యెనిమిదిగంటలు యనుష్ఠానము చేయుచుండెడివారు. ఏ రెండుగంటలో మడినివిడచి బయటకు వచ్చెడువారు. ఎల్లప్పుడు శుచిగానే యుందురు. భస్మము సర్వరోగహరము అమిత పావిత్ర్య ప్రదమని, ప్రబల విశ్వాసముతో శరీరమెల్ల ప్రేమతో భస్మలేపన మొనర్చెడువారు. వారి జీవితమున పిల్లల కేరోగము వచ్చినను వేరు మందును వాడి యెరుగరు, ఏ రోగమునకైన పిల్లలకు భస్మమునే పొట్టలో పోయుచు పైన బూయుచుండ రోగములన్నియు నశించి ఆరోగ్యముతో మనెడివారు. భగవత్ప్రసాద రూపమగు పావనభస్మము భయంకరమగు భవరోగ ములనే బోకార్చ జాలియుండ సామాన్య రోగముల బాగుజేయ కుండునా? పార్థివలింగమునకు భస్మము, లేత విల్వదళము లేనిదే వారి జీవితమున నొక పూటయైనను గడువలేదు. విల్వ

దళము శ్రీ శివునికర్పించని దినము భోజనమునే యొసరించని, నైష్ఠికులు, గ్రామీణులు పరియెడ ప్రేమవిశ్వాస గౌరవ దృష్టితో మెలగుచుండెడి వారు. తమ యిండ్లలో పెండ్లి మొదలగు కార్యములకు వీరిని పురోహితునిగ పిలచుట సహజము. అప్పుడు వీరిపూజా ద్యనుష్ఠానమగు సరికి, ముహూర్త కాలము దాటిపోయినను, వారే సమయమున వచ్చిన యేసమయమున జేసిన అదే శుభముహూర్తమని విశ్వసించి వారి యనుష్ఠానమునకు దొరలు మొదలగు నధికారవర్గము కూడ భంగమొనర్చు వారుకారు. అంతటి సన్యతేజోయుక్తులై యుండిరి.

వారొకవాడు గ్రామాధికారి యింటి వివాహమున, పిలువబడి తరలిపోవు పెండ్లికి పోవుచుండిరి. మూర్గమధ్యమున బస చేసిరి. అక్కడ ప్రత్యేకముగ వీరికి పెండ్లివారికి వంటలు సిద్ధమైయుండెను. అయినను ఒక పాలుడైనను వీరు భోజనము చేయనిదే భుజించువారుకారు. భుజింపవలదని వీరియాజ్ఞ కాదు. వీరియందలి ప్రేమ గౌరవములతో వారే యా నియమమును పూనియుండిరి. తిమ్మయ్యగారు పూజమొదలిడి నలుపైపుల బిల్వదళములపై ఆ యడవిలో మనుష్యులనంపిరి. కాని పరీక్ష కావాడు ఒక్క బిల్వదళమైనమ చిక్కలేదని యందరు పట్టిగ వచ్చిరి. వీరు బిల్వదళములేని పూజచేసి భుజింపరు. వీరు భుజింపని దెవ్వరును భుజింపరు. ఈ ఘటనలో తిమ్మయ్యగారు పార్థివ లింగము సరచేతధరించి భస్మగంధాక్షతలు సమర్పించి యార్తితో కన్నులుమూసి "శంకరా! భక్తవళంకరా! అనాథ నాథా! ఇవ్వేళ నీపూజకు బిల్వదళము తెచ్చుకొను సామర్థ్యము

నాకు లేకపోయెను. స్వామీ ! ఎట్లు నీపూజ చేయుదును? నీకు బిల్వదళము నర్పింపక నా మనశ్శాంతి యగుటలేదు. ఈ పెండ్లివారి యందలి భోజన నిరోధదోష భాజనుడ నైతిగదా" యని యిట్లు వేవిధములవలవరించి యొకసారి తనపార్శ్వభాగ మున చూచు సరికి జానెడు యెత్తున లేత బిల్వపుమొలక యచ్చటనే సాజాత్కరించెను. దరిద్రునికి ధనము లభించిన సంతోషముకన్న యెన్నో రెట్లు సంతసముతో తనచే తనే బిల్వదళముచించి శ్రీశివుని కర్పించి పూజ సమాప్తిచేసెను. అప్పుడు వీరు భుజింప నందరుభుజించిరి. ఈ ఘటనమున కంద రాశ్చర్య పడుచుండిరి, పిదప తిమ్మయ్యగారు రాత్రిపూజకా చెట్టున బిల్వదళము గైకొందమని జూడ యా చిన్న మొలక యెపుడో యంతర్హిత మయ్యెను. "ఇట్లు నిశ్చలభక్తితో నారాధించు పూజకునకు స్వామియే యన్నిట పాటుబడి ముందు గోచరించునుగదా !"

మరొకనాడు తన పుత్ర వివాహమునకు కాను వీన మైన నొక వస్తువైన లేని సందర్భమున పిల్ల నిచ్చువారు పిలి పించిరి. అప్పుడు తిమ్మయ్యగారు ప్రయాణమై పోవుచుండ భార్యాదులు "ఇప్పుడు మనవద్ద యేమియు లేదు. పెండ్లి చాల ఆలస్యమునకు నిశ్చయించగలరు" అని తెల్ప, విని కూడ పోయి పిల్లనిచ్చువారితో సంభాషించి యెనిమిది రోజులకు ముహూర్తము నిశ్చయించుకొని వచ్చిరి. అప్పుడు భార్య మొదలగువారు "ఏమిలేని యీ దళలో వారమునకే వివాహ మెట్లు నిశ్చయించితి" రని గగ్గోలుపడగా తిమ్మయ్యగారు "బంగారుకొండ చేతనుంచుకొని, వెండికొండపై కూర్చొనిన

శ్రీమంతుడగు శ్రీ శివు డుండ, మన కేమి భయము" అని దృఢవిశ్వాస మూని లీలగా వివాహమును నెరవేర్చుకొనిరి. ఈ విధిగ వీరు నఖండ శివభక్తులై యుండ, వీరిలో శత్రు మిత్ర భేదభావము మచ్చునకైన కానరాకుండెడిది. వీరు దొంగ లకు, దొరలకు సమాన స్థానము నిచ్చుచుండెడివారు. ఒకనాడు దొంగలు వచ్చి "అయ్యా! మా కివ్వేళ జయముగ కార్యము కాగలదా?" అని యడిగిరి. "తప్పక యౌన"ని ప్రశ్న చెప్పిరి. వారల కానాటి దొంగతనమున మిగుల ధనము లభించెను. వారు సయితము వీరియందు గౌరవముతో మెలగు చుండిరి.

ఈ తిమ్మయ్యగారికి, రామయ్యగారు, వెంకయ్యగారు అను తనయు లిర్వురు జన్మించిరి. వీరిలో చిన్నవారు వెంకయ్యగారు. వీరే మన మహాపురుషుని పితామహులు (తాతగారు). వీరుగూడ అఖండ శివభాగవతులు, సర్వజన ప్రియులు. వీరు నిత్యము సంపూర్ణ భగవద్గీతను, అధ్యాత్మ రామాయణ పారాయణమును సల్పువారు. వీరికి జీవితమున శత్రువనుమాట లేక, అందరును వెంకయ్యగారిని యజాత శత్రువుగ ప్రేమాదరములతో జూచువారు. ఇంతటి సర్వ ప్రియులగువీరు, సంతానము లేక వరగల్లులో స్వయంవ్యక్తు డగు శంభుదేవుని ఆలయమున కేతెంచి యొక గుహలో కూర్చొని యనుష్ఠానము చేయుచుండిరి.

దంపతు లిర్వురును, పరమ భక్తితో సంతానమునకై శంభుదేవుని పూజింపుచుండిరి. ఒకనాడు శంభుదేవుని యాస్థాన

ములోని కుండము ప్రక్కన అకాలమున చెక్కే లేక పండిన, రసమయమగు మామిడిపండు పడెను. దానిని వెంకయ్య గారు చేతగొని "ఇదిగో, అకాలమున పరమదయాళువగు శంభుదేవు డనుగ్రహించిన ఫలమ"ని భార్య కొసగెను. దానిని భుజించి యా మాసమునసే గర్భవతియై నవమాసములకు పుత్రుని గనెను. ఆ శిశువునకు, శంభుదేవు డను నామకరణ మొనర్చిరి. వీరు పెద్దవారై చక్కని ఈశ్వర విశ్వాసముతో సంతత మధ్యాత్మ రామాయణ పారాయణ మొనర్చుచు, పదకొండు వేల శివపంచాక్షరీ జపమును, విధిగా సల్పుచుండిరి. మంచి వాక్శుద్ధిగలవారై శంభుదేవు డనుపేర ప్రసిద్ధినొందిరి. వీరే మన మహాత్ముని గనజాలిన ధన్యతమమగు జనకస్థాన మొందినవారు. వీరు జపము సలుపునప్పుడు జపమాల గొనక నిత్యము పదకొండువేల జపమును ప్రేళ్ళమీదనే గణింపు చుందురు. కావున వీరు మరణ కాలమునగూడ జపించుచుండ, చిటికెనవేళ్ళలు మొదలుకొని, నడిమిప్రేలిమీది మూడవగణుపు వరకు బొటనప్రేలు వచ్చునప్పటికి, ప్రాణముల వదలిరి. కావున, శంఖముద్రగల హస్తముతో వర్ణించిరి.

--: స్వామి జన్మకాలీన వాతావరణము :--

శ్లో॥ యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్॥

మన మహాత్ముని ప్రాదుర్భావము, అత్యవసరకాలమున మన మధ్య తెలంగాణ ప్రాంతము, తాపత్రయానల జ్వాల



మహాకవియగు పట్టాభిరాములు గుడిపాటివారు
ఎడమ వైపు వీరిభార్య
[illegible] శ్రీ యశోదామాత, శ్రీనారాయణరావు.

లతో వెండిపోవు సమయమున, భక్తిసుధారసవర్షమును గురిపించి, ఆశ్రితుల నుద్ధరించుటకు, ఆదిదేవుని యంశరూపమున గలిగెను. అంతేగాక ఈ ప్రాంతమున భక్తిగంధమెట్లుండునో ఈశ్వర భజన మెట్టిదో, యెవరికి స్వప్నముననయినను దెలియదు. పరిమితి జీవితమే పరమార్థమని, తమ సంసార మాత్రము సవరించుకొన నిరతకాస్యులగు, కర్షకులతోనిండిన ప్రాంతము. స్వార్థలభ్యముతో వస్తువులనమ్మి, కొనుట మాత్ర మెరిగిన, వ్యాపారక బృందముతో నిండిన ప్రాంతము. ఈ ప్రాంతమున నలువైపుల, సాహంకార బృందముండెడిది. కర్మకాండ విషయమున, యజ్ఞాదిక్రతువుల నాచరించిన విప్రవరు లుందురుకాని, భక్తి భోజనము మాత్రము కఱువైయుండెను. అంకురావస్థలోని, మిలుకు మిలుకున గల మూలలోని భక్తి వెలిగెడి కాలము గాదు. అది మ్లేచ్ఛ పరిపాలిత సమయము. మరియు శాస్త్రవాద సంభ్రములగు పండితులు అరుదుగ నుందురు. ఎట్టకేలకు భక్తివర్షము లేక శుష్కమైయున్న మధ్య తెలంగాణమున, భక్తి పరిమళ వాయువుల నలువైపుల ప్రసరింపజేయుటకై, వచ్చిన కరుణామూర్తి మన మహానీయుడు. దుర్గంధమయ వాయువుల పారద్రోలి, భక్తి పరిమళమును వెదజల్లి, భక్తిరూప పరిమళాశ్రయముతో, భక్తిపరిమళ గ్రాహకుడగు భగవానుని జేరుట సులభమని తేటతెల్ల మొనర్చినది మన మహానీయుడే.

శ్లో॥"భక్తిహీనేనయ త్కించిత్కృతం సర్వమసత్సమమ్" అని చెప్పినట్లు, భక్తి లేక చేసినదెల్ల వృధయగు కాలమున సార్థకమగు భక్తిసూత్ర మాధారపఱచి అందించినది మన

ఘనుడే. కావున భక్తి విరహిత శుష్కకాలమున, భక్తిరస మును గురిపించుటకు, శ్రీశ్రీ భావానందస్వామి యవతరించు టకు, మంచి తరుణకాలము. కొంతవరకు కర్మకు ప్రాధాన్య మిచ్చుచు భక్తి నవహ్యాపడు బుధులు చాల నుండిరి. సంసార మున నేర్పుగ మెలగజాలిన జన్మమున కదియే చారితార్థ్య మని, సంసార రక్షణ బోధ సలుపు పెద్దలుందురు. అప్పుడు భక్తియనిన, బూజ చారిన దేవతా విగ్రహాముల పంచ యొంటి వత్తిదీపముతో, తపస్సు జేయుచుండెను. ఇట్లు దైవ మునకు విముఖమై, అసక్తిబంధమున చిక్కుకొని పోవు కాలము, ఆశ్రయించినంత నెల్లరకు పవిత్రభక్తి భావమును గఱపి ఉద్ధరింప సుచితకాలమై యుండెను. కలిలో పకపాద మున, ధర్మ మొప్పునను విషయము శాస్త్రము జెప్పుచున్నది. ఈ యేకపాద ధర్మముగల కలికి, రెండు భాగములని శ్రీ స్వామియే యాన తిచ్చెను. ఒకటి పూర్వభాగము. రెండ వది యుత్తరభాగము. ప్రథమకలి భాగమువసే ఏకపాద ధర్మ మాచరింపబడుచు బలవంతమై యుండెను. అదియే పూర్వ భాగమున వీడించుచున్నను ధర్మస్వరూపము మాయకుండెను. ఇప్పటి కేబదియేండ్లమీదినుండి, కలి యుత్తరభాగ మారంభ మయ్యెను. క్రమముగా అప్పటినుండి కలిలోని ఏకపాద ధర్మము స్వరూపమున గూడ మాసిపోజొచ్చెను. అధర్మము, అన్యాయము, అన్యోన్య అవిశ్వాసము, ఈశ్వర విముఖత, ఇవి యంకురించుకాలము గావుననే, మన పూజనీయుడు దైవ ప్రేరితుడై యాశ్రయించిన దీనజనులపట్ల సద్భావసంపదము, భక్తివైభవమును, సత్యకళను, ఉజ్జీవింపజేయుటకై అవతరిం చుట భక్తులకు మిగుల అత్యవసరమై యుండెను. ఇట్లు ఉద్ధ

రణ యోగ్యమగు, నేబదియేండ్ల కాలమున మా పుణ్య మూర్తి ధరామండలమున యవతరించెను.

జన్మ ఘట్టము

ముందు మన భావసౌధమున జేరబోవు మహాత్ముని తల్లి రత్నమాంబ, తండ్రి శంభుదేవుడు అను పేరులతో బరగిరి. బ్రహ్మాండ విభునితో ప్రత్యక్షముగ మాటలాడజాలిన, పరమ భక్తచూడామణియైన పుణ్యతమ మహాపురుషుని కనదగిన సద్భావనా పరంపరలు, ఆ దంపతుల హృదయమున నిట్టివని తెలుప నెవరికి దరము? ఆ పుణ్య దంపతుల భాగ్య మేమని నిశ్చయింపగలము? ఈ దంపతులు వీరు జన్మింపక ముందు, సంతానార్థులై, దైవభక్తితో, పదకొండువేల శివ పంచాక్షరీ జపము, గీతాది పారాయణములను, తులసిపూజను మొదలగు దైవసేవ నొనరించుచు, సద్భావగరిమతోనుండ, నొకనాడు వీరి తల్లి రత్నమాంబ కొక స్వప్నమయ్యెను. ఆ స్వప్నమున నొక దివ్యపురుషుడు సంపూర్ణమున మక్కిన పచ్చని రసమయములగు మామిడిపండ్ల గంపను కొనివచ్చి "రత్నమ్మా! ఇదిగో! ఈ ఫలము లన్నియు నీ కొఱకే దెచ్చితిని. ఇవి మంచి విలువ గలవి. వీని నెవ్వరికి నీయవలదు. నీవే గ్రహింపవలయున"ని తెల్పి, ప్రేమతో ఆ పండ్లగంప నొసగి అంతర్ధానుడయ్యెను. ఏ దివ్యపురుషు నాశ్రయించి నంత, సర్వఫలములు సిద్ధించునో, ఏపురుషుడు భగవద్రూపుడై సర్వఫలరూపుడో, అట్టి మహాపురుషుని బుట్టినిగ నొసగు స్వప్నగత పురుషుడు; యెన్నో ఫలములతో నిండిన గంపను

వరదానముగనొసగి, భావి మహా ప్రభావశాలి నీ పుత్రుడని వాడే సూచించినాడు. అమిత సంతోషమున నీ స్వప్నమును తన భర్తతో దెలిపి, మంచి ఘనుడు నా నందనుడు కాగల డని హర్షించెను. ఆ మాసమునసే రత్నమాంబ మహాత్మ తేజోమయ గర్భమును ధరించెను. క్రమముగ మాసములునిండి లోకోత్తర మహాపురుషు లావిర్భవింపదగిన సర్వశుభగ్రహ వీక్షణము గలిగిన హేవిళంబి శక 1899 అక్టోబరు నెలలో అనగా విశ్వావసునామ సం॥ ఆశ్వయుజ బ॥ ప్రతిపద గురువారమున, పగలు ఘడియలు 28-15 విఘలకు. గంటలు 5-9 నిముషము లకు శ్రీశ్రీ నారాయణాంశ రూపుడగు మన మహాపురుషుడు ధరాసీమపై యవతరించెను. అప్పుడు వసుంధర హర్షించెను, ఆంతరంగికులుగ కాపోపుభక్తులెల్లరు లోలోన తమకు దెలియ కయే హర్షించుచుండిరి. అంతేగాక ఈ దివ్య పురుషుడు జన్మించిన సమయము సమసరించి యుద్ధరించిన జాతకమున, లోకోత్తర మహాపురుష లక్షణ యోగము లెన్ని యోగలవు. వానిలో కొన్ని జేర్చెదను.

గురువునకు, కేంద్రమున, షోడశవర్గరీతిగా, సింహాస నాంశము వచ్చుటవలన వేదాంతవిజ్ఞాన యోగము, మరియు నొక రాశిలోనైదు గ్రహములుండి యా రాశిపతి కేంద్రమున గలడు గావున, బ్రహ్మసాయుజ్య యోగము. నాలుగుగ్రహము లొకదోట యుండుటవలన, పవ్యాసాశ్రమ యోగము విశేష ముగ కేంద్రమందే నైదు గ్రహములుండుట వలన విశేషరాజ మాన యోగము కలిగెను. మరియు, చంద్రునిచే చూడబడుట వలన, కపిలాదిదేవ తుల్య యోగము, దీర్ఘాయుర్యోగము,

ఆస్థాన కోలాహల యోగము పరేంగి తజ్జ యోగము. శ్రీమ
ద్యోగము, ఇట్టి యమోఘ మహాయోగములు ఇరువదియైదు
వరకుండెను గాని, వానినన్ని వివరింపజాలను. ఇంతటి ప్రభావ
మయ జాతకుడై శుభ మేషలగ్నమున జన్మించిరి. పుత్రరూప
మున, మహాపురుషుని జూచుచున్న, నా తల్లిదండ్రుల సంతోష
మునకు మేరలేకుండెను. మహాపిష్ణ్వంశమున, వచ్చిరికాన,
క్రమముగ జాతకర్మాది సంస్కారములను జరిపించిరి. ఇరువది
యొకటవ దినమున అందరినోటినుండి, సాఁడిరూపుడగు స్వామి
స్వకీయ శుభనామమును ప్రేరేపించుటవలన సత్యనారాయణ
గారు అను నామమున, నామకరణ మొనర్చిరి:-

బాల్య లీలలు

క్రమముగ పెరుగుచున్నకొలది పురుషుడు, బాలుడై
యున్న తనను ప్రేమతోనెత్తుకొనిన వారిపై, యనుగ్రహ
వీక్షణముల బరపుచు, లోక వైభవములజూచి, లోక భోగా
సక్తమానవ భావముల పరిహసించినట్లు నొక విధముగ చిరు
నగవుల మొగము పెట్టుచుండును. బంధువులు, పెద్దలు,
అందరు, ఆ బాల్యదశలోనున్న సొంపగు దివ్య పురుషునిజూచి
శ్యామ మగు దేహచ్ఛాయను వడిస్థలమున నెడమప్రక్కనున్న
యరచేతి వెడల్పుతో వాకు పచ్చనల్లగానున్న విలక్షణమగు
పుట్టు మచ్చను తిలకించి ప్రతి లోకోత్తర చేష్టలను గమనించి
కొందరు, లోకోత్తర పురుషుడగునని, మఱికొందరు, మహారాజ
యోగి యగునని, ఇకకొందరు సాక్షాన్నారాయణాంశ
సంభూత మూర్తియేయని నిర్ణయింపసాగిరి. తరువాత

మూడవ సంవత్సరమీ బాలునకు వచ్చు సరికి, తల్లి దండ్రులు బాలుని దోడ్కొని, మరుకూకు గ్రామమున నివసింప సాగిరి. 1902 లో ఒకనాడు వీరి యింటికి మంచి మాంత్రికుడని ప్రసిద్ధి నొందిన నొక మహావ్యక్తి వచ్చెను. వారికి బాగుగ సత్కరించి యాతిథ్య మొసగిరి వారు భోజన మొనరించిన పిదప, బాల వేషమున నాడుచున్న యీ దివ్యపురుషుని, శ్రీవత్సాది చిహ్నముల జూచి, మహాత్మ సహజ లక్షణము లెన్నియో వారు గమనించి; యెప్పుడు నీ బాలుని నెత్తుకొని, స్పర్శించి, ముద్దాడి నే కృతార్థుడ నగుదునని, లోలోనమిలాటపడుచు, తల్లినిగూర్చి "అమ్మా! ఆ బాలు నొకసారి యిమ్ము"ని యడిగెను. ఆరత్నమ్మ "యీతడు మాంత్రికుడని యనుచున్నాడు, యీతడు నా బిడ్డని యడుగుచున్నాడు, ఈయనందునా, యేమిచేయునో? యిచ్చిన నేమిచేయునో? ఎట్లు చేయుదు నీ పరిస్థితి" యని లోలోన నెంతయో నటమట పడుచుండెను. ఈ యమ్మ వేదన పడుచుండుట నా మాంత్రికుడు గమనించి "అమ్మా! నీ కొడుకును నేనేమి తిననమ్మా! ఒకసారిముద్దిడి యిచ్చెదను. ఏమి భయపడకుము"! అని నచ్చజెప్పగ, కొంత వరకు కుదుటపడి, యా మాంత్రికుని చేతికి రత్నమాంబ బాలు నొసగెను. కాని భయపడుచునే యుండెను. ఆ మాంత్రికుడు, బాలుని తొడపై జేర్చుకొని వెన్ను నిమురుచు, ప్రేమాశ్చర్యములతో, శరీరమంత పరికింపుచు "అమ్మా! మీ కొడుకు మహాతేజస్వి, లోకోత్తరుడగు దివ్యపురుషుడగును. జగన్మాన్యధన్యుడగును. ఈశ్వరాంశ సంభవుడేగాని, సామాన్య మానవుడు గాడు" అని ముదిపముతో తెలిపి, యింతటివాడు కావునే నే నొకసారి నీ తనయుని గైకొంటిని. నీ బిడ్డను

నేనేమీ మార్చలేదని నవ్వుచు, తిరిగి యా దివ్య బాలుని తల్లి కొసగెను. ఏమోచేయు ననుకున్న మాంత్రికుడు, భావిదివ్య లక్షణముల బొగడి తెల్పి, బాలు నీయగ రత్నమాంబ సంతో షమునకు మేరయే లేకుండెను. ఈ బాలుని ముందు, ఆడు కొన నాటవస్తువులు, రంగుల కోలలు, లక్క గురుగులు మొదలగు వానిని వేయ, వానితో నొక్కమారై నను, వాడు కొనడయ్యె, వాని నెల్ల నటు దోర్గిసివై చి, ఈ వస్తువులలో నేమి పసగలదు? అను భావసూచక మగు నవ్వు ముఖమున జూపుచుండును. తొట్లెలో పరుండచేసి, సామాన్యముగ పాడెడు నిరర్థకపు, పాటల బోలబాడుచున్నకొలది, నిద్రింపక బోవుటయేగాక యేడ్చుచుండును. తరువాత రామలాలి, కృష్ణలాలి యను భగవన్నామము గల పాటలు మొదలిడినంత నేడ్చుమాని నిదురించును. ఇట్ల లౌకిక చర్యలు బాల్యమున నెన్నియో గన్పట్టుచుండును.

విద్యాభ్యాసము

క్రమముగ నయిదు వత్సరముల ప్రాయము మన బాల మహాత్మునకు వచ్చెను. లోక సహజముగ తండ్రిగారు పిల్ల వానికి చదువురావలెనని త్వరపడి యక్షరాభ్యాస మొనర్చిరి. ఈ యక్షరాభ్యాగమన :- ఉర; అనగా నాశము. అక్షర: అన నాశము లేనిది. అని యర్థము. కావున అక్షరాభ్యాసమన నాశములేని విద్యాభ్యాసమని గ్రహించినట్లు మన మహా బాలుడు అక్షరాభ్యాస దినమున బహు ప్రమోదమొందెను. పాఠశాలకు ప్రతిదినము పంతులుగారి యాజ్ఞ తప్పక పోవు

చుండును. యెల్ల విద్యార్థులకన్న చెప్పినపాఠ మెప్పుడో నేర్చుకొని నివేదించును. అందరి విద్యార్థులకంటె సుపాధ్యాయుడు నీ చతుర మధురబాలునిపై నెక్కుడు వాత్సల్యము జూపుచు చదువరుల వెల్లరకు నీతనిని పెద్దగా జేసెను. కాని "చింతచెట్టుకు చివ్వాకులు గలవు. అరటి చెట్టుకు పెద్ద యాకులు గలవు" అని బోధించు పాఠశాలలలో నిర్జీవ విద్యా పద్ధతులు అమృత మయాత్మ విద్యను చదువలేవు నీ దివ్య బాలుని హృదయము నాకర్షింపకుండెను. పెద్దలబాధకే పోవువాడు. ఒకనాడు పాఠశాలనుండి యీ బాలుడు యింటికి వచ్చుచుండ నొక యీనిన గోవు హుమ్మ హుమ్మనుచు వచ్చి తన వాడికొమ్ములతో నీబాలు నెత్తి క్రిందబడవేసెను. వెంటనే మూర్ఛనొందెను. కొందరు బాలురు తీసికొని ఇంటికి వెళ్ళిరి.

ఈ సంఘటన వలన నిక యీ నిర్జీవ విద్యా పఠనము బాలుని వెనువెంటనే తిరుగుచున్న లోకేశ్వరునకు నచ్చక "ఇక చాలు నీవిద్య" యని గోరూపమున వచ్చి క్రుమ్మి బడికి పోవలదని నిరోధించినట్లు తెలుచున్నది. లౌకికమగు విద్య యొక సంవత్సరమునసే పూర్తి యయ్యెను. వాటినుండి పాఠశాలకు పోవుట మానెను.

ఇంటిలో నేదో పుస్తకమును చదువుకొనుచున్న నీబాలుని తల్లిదండ్రులు నాడుకొన బొమ్మనెడివారు. ఈ బాలుడొక ఋణమైనను ఆటలో కాలము గడుప మనసొప్పక "రాముడు, కృష్ణుడు, ఆంజనేయుడు, అమ్మవారు, అను నీచిత్రపటముల వ్రాయుటలో కాలము బుచ్చును. ఒకవేళ నాడ దలచినప్పుడు ఇంటిముందు వెన్కభాగములగల వట్టి

ప్రదేశమున నిసుకతెచ్చి ఇరుపార్శ్వముల వరుసగాబోసి రోడ్డులవలెజేసి తులసీవృక్షములనెల్ల చక్కగా నాటుపెట్టును. అవి గుబురులుగావచ్చి దళముల విరిసి పచ్చగా ప్రకాశింప వానిని మహా సంతోషముతో పరికింపుచు గంటలకొలది ఆనందముగ కాలము గడపుచుండును. ఇది ఆశ్రమమని యిది ఆలయమని చిన్న చిన్న గుడిసెలువేసి సంతసిలుచుండును. ఇట్టివే ఈ బాలుని యాటలు. యేడేండ్ల ప్రాయము వచ్చెను. పాఠశాలలో నేటికాలమున నెక్కువ వేతనమిచ్చి డ్రాయింగ్ మాస్టర్ల ద్వారా పిల్లలకెన్నో గీతలుగీచి చిత్రరచనాత్మకమగు శిల్పము గరపుచుండ నొక సంవత్సరమువరకైనను చేయని సహజముగ శిల్పమున ప్రజ్ఞాలిన శక్తిగల్గునేని ఘనమగును గదా.

అట్టి చిత్ర నిర్మాణాత్మక శిల్పకళలను మన దివ్య బాలుడు నెవరి దగ్గర నేర్చుకొనకపోవుటయే కాక యెవరైన చేయుచుండగ కూడ చూడలేదు. కాని తన హృదయ విజ్ఞాన పీఠిలో నెపుడో నేర్చుకొనినట్లు. అందముగ కష్టతరముగ సాధింపదగిన చిత్రములనెన్నో రచింపుచుండును. నేటి బాలుర నాటలాడక చదువుమురా యని తల్లిదండ్రు లరచుచుండ చదువరు. ఆటలు మానరుకదా: ఈ బాలుడు ఆటలాడు కొమ్మని తలిదండ్రిలెంత బల్మి సల్పినను "ఆటకుపోతె బాట లెడు" నన్నట్లు నాడబోడు. చదువు మానడు. ఈ సమ యమున తలిదండ్రు లీబాలుని దోడ్కొని వరగంటికి పోయిరి. అక్కడ స్వయం వ్యక్తుడగు శంభుదేవుని గుట్ట యున్నదిగదా: ఊరిలో తోడిబాలురు నాటాడుచుండ వారల జూచి నవ్వు కొనుచు నొంటరిగా శంభుదేవుని పర్వతము మీదకు పోవు

చుండును. అచ్చట కుండమును దైవమును ప్రసన్నముగ జూచుచు పుష్పములు వెచ్చి స్వామి కర్పింపుచు ఆనందముగ గంటలకొలది కాలము గడపి ఇంటికి వేరును. గండ్రి యొక దినమున పంచాంగమున తిథివార నక్షత్రముల జూచెను. అంతటితో పంచాంగ విధానమంతయు గమనించెను. పిదప నేడేండ్లు దాటకముందు గర్భాష్టమమగు ప్లవంగనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి హరిణ. (1906 మే) లో ఉప నయన ముహూర్తమని నిశ్చయించిరి. శుభలగ్నమున నీ దివ్య బాలునకు తండ్రియగు శంభయ్యగారు బ్రహ్మోపదేశ మొనర్చిరి. బ్రహ్మోపదేశమే ముఖ్యకర్తవ్యము గలది ఉప నయనము. ఉపనయనము నుండియే ప్రథమమగు బ్రహ్మ చర్యాశ్రమ మందురు.

తొలుత మానవునకు కావలసినది బ్రహ్మమునుగూర్చి చరించుటయే కావున బ్రహ్మచర్యమందురు. ఇకముందు పర బ్రహ్మ పరమేశ్వర సేవయే నా కర్తవ్య"మని యుపనయన మైన దినమునవే తనలో తర్కించుకొని హృదయ స్థైర్యమును గొప్ప మార్పు నేడేండ్లబాలుడు పొందెను, అప్పటినుండి శ్రద్ధగ స్పష్టాక్షరములతో సవిధానముగ సంధ్యావందన గాయత్రీ జపాదుల నొనర్చుచుండును, చిన్నతనమున నింతటి శ్రద్ధా భక్తులతో సల్పు నీ బాల వటువుని సంధ్యావందనాది క్రియాభివృద్ధిని చూచుచు చూపరులు మిగుల సంతసిల్లుచుండిరి.

ఇంటిలో తండ్రి సహజముగ భార్యనుగూర్చి "వియ్య మెక్కువ పోయకుము. ఉన్నవారికి తగినట్లు వంట సల్పుము,

అన్నముమివులనీయకు"మని యనుచుండ నెన్మిదేండ్లప్రాయము గల నీ బాలుడు హృదయమున నొచ్చుకొని తండ్రి తన మాటలు వినునట్లు తరచుగ నీమాట అనుచుండును "అమ్మా! వియ్యము పోయునప్పుడెవ్వరి కన్నము మిక్కిలనట్లు పోయుట వలన సంసారము చక్కగ జరుగునా ? సంసార కుటుంబము లెన్నియోకలది గలదికదా యీ జగత్తు. ఈ జగత్సంసార మునకు కర్త యెవడైన మానవుడు కాగలడా ? ఈశ్వరుడే యగును. అట్టియెడ సంసారములన్నిటిని గాపాడు జగద్రక్షకుడుండ మనము మన సంసారమున కింతగా కొట్టుకొన వేల ? వచ్చిన యతిథుల కెవ్వరికైన పిడికెడన్నమిడుటకు మిపులకుండ వియ్యము పండే ప్రయత్నము మనకేల ? అని పలుకు నీ బాలునిగూర్చి. తండ్రిగారు "అరే ! నీవు సంసార భారము మోసినవాడు నీకు తెలియును." అని యనుచుందురు. బ్రహ్మాండనాయకుడు నిలువబోవు నీ బాలుని విశాల హృదయమున త్యాగభావములు తప్ప సాంసారిక పరిమితభావము లెట్లు చొరబడును ?

తర్వాత నీ బాలుని తొమ్మిదవ సంవ, మామదాల గ్రామమున వైదిక విద్య కొఱకై యుంచిరి, ఆ ప్రాథమిక విద్య నంతయు షోడశ సంస్కార విద్యయు, రెండు సంవలలో తుద ముట్టించెను. అమోఘ బుద్ధి చాతుర్యముగల నీ బాలునిబూచి యధ్యాపకులగు రామచంద్రయ్యగారు చాల సంతసించు చుండిరి. ఈ దివ్యపురుషుని కంఠమున మాధుర్యము, గాంభీర్యము కరగించి పోసినట్లుండెను. అట్టి మృదుమధుర ధ్వని గల కంఠముతో నొక్కసారి "ననుగన్నతల్లి, యోనలువ

రాణీ, నామాట యలరింపవే మంజువాణీ" అను కీర్తన దివ్య పురుషుడు గానముసేయ మొదలిడ, ఆ సహృదయులు, సర్వోపకారకులు, ప్రసిద్ధులునగు రామచంద్రయ్యగారు, వినుచు తన్మయులై ఆనంద పడుచుండిరి. ఇట్లు వారెన్నోమారులు నాయనా! ఒక్కమారు నీగొంతులోని యమృతము ద్రావించుమని, కోరి, కొసరి పాడించుకొని, హర్షింపుచుండిరి. ఈ రామచంద్రయ్యగారు, మన దివ్య పురుషునకు కన్యారత్నము గొసగి ధన్యులైనవారు. ఈ బాలునిలోని బుద్ధి చాతుర్యము, హృదయ సౌశీల్యము, సర్వప్రియత, ఈ సద్గుణమణులుగల బాలునకే, నాకూతురు నీయవలయునని, ధృవపడుచుండిరి. వీరెంత ధన్యులు? కన్యాదానము సల్పునపుడు, "మహా విష్ణు రూపాయ, వరాయ" యని మానవ మాత్రునకు విష్ణురూపము నారోపించి భావించి యీయవలయును. ప్రస్తుతము, మహా పురుషుడు, విష్ణ్వంశరూపుడై యుండుటవలన రామచంద్రయ్యగార్కి, కన్యాదాన సమయమున, ప్రత్యేకముగ, వరునకు, విష్ణురూప మారోపించవలసిన శ్రమ లేకపోయెను. సీతమ రామునకొసగిన జనకుని, లక్ష్మీదేవిని మహావిష్ణున కొసగిన సముద్రుని, సమపదమును పొందెను. శుభ ముహూర్తము, దివ్య పురుషుని వివాహమునకు నిశ్చయించిరి. మహాపురుషుని కొసగబోవు కన్యామణియగు యశోదాదేవి, లక్ష్మీరూపిణి. ఈయమ్మ నిర్వ్యాజ స్వభావశీల, సంతతాశ్రయకాంక్షిణి. మృదు హృదయ. వన్నెదీసిన బంగరువలె శరీరచ్ఛాయ గలిగి యుండెను. పురుషోత్తముని. కరమున. నా కరమెప్పుడు జేరును? పురుష సింహునకే నెప్పుడంకితమగుదును? నేనుగడచిన జన్మ

ములలో సర్వస్వ మతనికే సమర్పించితినిగాని, యశము వాని చిక్కెను.

ఇప్పు డా యశము సుతము పురుషో త్తమునకు త్యాగము సేయ, యశోదాయను పేరు గ్రహించి వివాహమునకు త్వరపడుచున్నదా యన్నట్లుండెను. వివాహమునకు సుభయపక్షములవారు అయత్నపడి వరపజేయులు మామదాలకు జేరుకొనిరి. ఆనందనామ సంవత్సర మాఘ శు॥ ద్వితీయ (1915 మార్చి) లో, శ్రీ మహోత్మునకు యశోదాదేవిని శ్రీరామచంద్రయ్యగా రొసగి మహోత్సవముగా వివాహ మొనర్చిరి. ఆనంద ప్రాదుర్భావ సమయము చేకూరె నని ప్రకృతి పురుషుల సంయోగమే జీవోద్ధార యోగ మని తెల సిన వారు సంతసించుచుండిరి. వివాహితులగు దంపతులు శ్రీ నారాయణగారు, యశోదాదేవియు నిద్ద రొకచోట నిలచి యుండ శ్రీ నారాయణగారు నీలమృదు శరీరులు, యశోదా దేవి పుటముదేరిన బంగరుచాయ శరీరము గలది. కావున నీ దంపతులను పెద్ద లందరు కనులార చూచుచు, కాల మేఘము తోడ గలసియున్న మెరుపుతీవెను, సీతారాములను రాధాకృష్ణులను జ్ఞప్తి కి దెచ్చుకొని యానంద పడుచుండిరి.

వివాహాది మధ్యావస్థ

ఇప్పటికి పురుషో త్తము డగు నారాయణగారికి పదా రేండ్ల ప్రాయము. వీరి భావమున లోకము ననుసరించి పడచు లోకానువర్తనముగాని, లోకశీలిగాని, లోనవెట్టున్నను, ముఖ

ప్రీతి వాక్కులు మొదలగు నే దుర్గుణములు, మచ్చునకై నను కానరాకుండెడివి, జగమునకు కర్త, భర్త, భగవానుడే దప్ప మరొక మానవ వ్యక్తి యెన్నటికి గాజాలడు. కావున నాసకలేశ్వరుని స్నేహమే లోకనాథు డేమనునో? యను భయమే యుండవలయునని సత్యనిశ్చయబుద్ధి వహించి శ్రీ నారాయణగారు ప్రవర్తించుచుందురు.

ఒకమారు శ్రీ నారాయణగారు తల్లిదండ్రులు, పిన తండ్రి యందరు కలసి కాశీయాత్రకేగిరి. అచ్చట స్నానాది తీర్థ కృత్యముల నెరవేర్చి మార్గమధ్యమున బోవుచుండిరి. వీరి యందు పినతండ్రిగారికి మిగుల వాత్సల్యము, విశ్వాసము నుండెను. వీరి నొక్క క్షణమైనను విడువకుండును. వారి పిన తండ్రి యొకసారి, వీరిని జూచి, నారప్పా! యని ప్రేమతో పిలచి మంచి తెలివిగలవాడవు. కావున నొక పద్యము నాకు వుగ ఇప్పుడే చెప్పుమని కోరెను. అంతకు పూర్వము నారాయణ గారికి కవిత్వమందు పరిచయ మెక్కువ లేకుండెను. ఇదిగో! ఈ చెట్టుపైన గల గరుడ పక్షిని వర్ణింపుమని పిన తండ్రి యన, వెంటనే పద్యము నల్ల నారంభించిరి.

ఉ॥ కుంకుమబోలుపక్షములు కుత్తుక చందురినిమాడ్కి తెల్లనౌ
పంకయుగల్లు వాసికయు వామనయంచు గళధ్వనుల్ గదా
పింకము లాడు సర్పములు భీతిల పాట్లలు జీల్చు ధీరు శ్రీ
పంకజనాభవాహనువి ప్రస్తుతి జేసెద విస్తరంబుగన్॥

అని అప్పటి కప్పుడు నీ పద్యము నల్లిరి. సర్వవిధ పవిత్ర, పూర్వజన్మ సంస్కారశీలురగు శ్రీ నారాయణగారి కేది యసాధ్యమగును?

విలాస విశేషములు

భోగతత్పరు లందరు విలాసములలో కాలమునెల్ల బలి వెట్టుచుందురు. ఆ విలాసము లెంతటివి ? ఎంతవర కుండెడివి ? వాని యానంద మెంతటిది ? వెలగట్టి చానిసే వెలవెలజేసి పసలేని విలాస విశేషములని. లోకమున భోగములయశాశ్వ తత్వమును ప్రకటింపజేయుటా యన్నట్లు తాను కొంచెము విలాస వేషము వేసెను. వీరెప్పుడు తెల్లని పరిశుద్ధ వస్త్రములు తెల్లని చొక్కాలు మంచి సువాసనగల భగవన్నామముతో వెలసిన, విశ్వనాధ తైలము, భూతనాధతైలము మొదలగు తైలముల వాడుచుందురు, శుద్ధసత్వమూర్తులు గావున, తెల్లని వస్త్రములు సద్వాసనాను హృదయములు గాన, సువాసనా తైలములును, నిట్లు స్వపవిత్రభావ సహజ, జాతీయ విలాస వేషమునను౦డెను: మరియు విశాలమగు తలకట్టు, నుదుటి పైన మూడుప్రేళ్ళ పైభాగమునుండి, పెంచుకొని, చక్కని సుగంధము తైలము పూసి, హృదయములోని సద్వాసనలకు, వెలుపలి పరిశుద్ధతకు ఇట్టివి సూచకములని శ్రీనారాయణగారి గంభీరభావముండెను. వీనిని కనుగొనక జూచువారందర పార్థము జేసుకొని, వంకరమాటులు వెట్టుచుంగురు. ఐనను లోకరీతి, లోకోత్తర నిర్మల భావులకు, లేశమైన ప్రసరించదు. తలపై చాల జుట్టుండుటను జూచి తండ్రి, ఇంత జుట్టెందుకు ? నాయనా ! వలదని, హెూరము చేసికొనునపుడెల్ల తప్పక యనుచుండెను. విని శ్రీనారాయణగారు, దీనివలన కలుషమేమి ? యను భావముతో, మౌనముగ నుండువారు. ఇట్లుండుట తల్లికి సచ్చియే యుండెను. వీరితండ్రి, హెూరము

తేసికొనునపుడు. వీరివనక, మంగలివానితో జుట్టు తీసివేయ మనుచుండెను, ఆ యందమైన వెంట్రుకలను తీసివేయ మంగలి వానిక ష్టి యాడకుండును. వాడుకూడ (శ్రీ) నారాయణ గారికి, వశుడై తీయమని వీరన్నను తీసివేయజాలక, ప్రేమతో దుఃఖించుచుండును.

ఒకనాడు, (శ్రీ) నారాయణగారు. తండ్రిగారు కేశముల కొరకింతగా బాధించుచున్నారు. ఈ మంగలి తీసివేయ దుఃఖించును, అని వేరొక యారికివెళ్ళి యచ్చట తన యందపు వెంట్రుకలను తీసి, చిన్న పిలకనుంచి దొడ్డుగుడ్డ చొక్కా యొకటి దొడిగి కంబళి బుజముపైన వైచికొని తిరిగి మరు కూకు చేరెను. అపుడు వీరితల్లి బతుకమ్మ నాడుచుండెను. దూరముగ వీరిని గనిపెట్టి ఎవరా ? యని, మొదట గుర్తింపక కొంతసేపటికి గుర్తించి, అందమైన వెంట్రుకలు తీసివైచిన తనయుని జూచి, బతుకమ్మ నాడుటమాని, ఇంటికి వెళ్ళి భోరున నేడ్వసాగెను. ఊరి మంగలివిషయము తెలసి వాడు కూడ నేడ్వసాగెను. (శ్రీ) నారాయణగారి హృదయమున, ఇప్పటినుండి, విచిత్ర వైరాగ్య తరంగముపొంగి, భోగము లను దట్టపు సురుగును, చెరిచి, చెండాడ సాగినవి. గంభీర భావములోని మార్పును, బహిరంగముగ నెవడు గుర్తింప లాలును.

—: వైరాగ్యావిర్భావము :—

(శ్రీ) నారాయణగారిట్లనుకొనసాగిరి. "ఒక జుట్టుకొరకు తండ్రిదయను గోల్పోవుట, యెంతోడబ్బును వ్యయపెట్టి,



వ్యాదంపతులు

శ్రీ నారాయణదాసుగారు, శ్రీ యశోదాదేవమ్మ.

ఎవ్వోనూ వెలు తెచ్చుట, శిరస్సున్న సహచరింప భయపడుట. ఇవి యన్నియు సంభవించును. దీనివలన అధర్మము, అయా సము ఫలముగా జిక్కును. ఒకజుట్టు రూపుతోగల, విలాస భోగము వన్నింత పీల్చి పిప్పిజేసి తుదకా భోగము వశించి, తనవాశ్రయించిన, వన్నును, వశింప జేయునుగదా! ఇట్లే భోగజాలమెల్ల మానవశక్తిని జన్మజన్మములలో పీల్చి, మహా రౌరవమునకు దారి తీయుచున్నది. మెరుపు తీవెలవలె వెలయు భోగములు, భోరుమని యేడ్పించునేగాని, ఒకనాడైనను, సత్యముగ సంతసింప జేయవు. భోగము లన్నియు హీనములు నింద్యములు, భూతదయములు. "ధిగ్భోగాన్" అని యొక్క పెట్టున భోగభూతముల పారద్రోలిరి. ఇదిగో! పైన చెప్పినట్లు మహాపురుషులు, భోగవిలాసముల వెలగట్టి వెలవెల జేయుటకే, విలాసవేషము వేసెనంటిమి. తుదకా మహాత్ముని హృదయ సీమలో భోగముల కేమాత్రము స్థానము లేకుండెను.

—: ప్రబోధ బీజము:—

ఇప్పటికి వీరివయస్సు పందొమ్మిది. నిర్భయభావముతో: ఈశ్వరుడు సర్వదకుడు. సర్వాశ్రయుడు. కావున భగవత్పదమే ఆశ్రయింపదగినది. ఇవన్నియు నశాశ్వతములు, మీకుమీరే చూచుకొనుటలేదా? ఒకడు నేడు ముద్దుగ వాటాడు చున్నవాడే. కాలాంతరమున కాటికి బోవుచున్నాడు. మెరిసెడు చెక్కిళ్ళు ముసలితనమున, ముడుచుకొని పోవుచున్నవి, భోగములెల్ల తుచ్ఛములు. వినిసెప్పుడు నమ్మవలదు నమ్మదగినది భగవానుని యని ఇట్లు ఈ చిన్న తనమున, నఖండముగ నుపన్యసించుచుండిరి. వీరితండ్రి, ఈ

సిద్ధాన్న పరిచారములను జూచుచు ఇప్పుడే ఇంత వైరాగ్యమున్నచో ముందు వీడు సంసారమెట్లు చేయునని, కొడుకా! అపని చేయకుము! సంసారమును చక్కగా చూచుకొనవలెనని వారించిన నాగక, శ్రీ నారాయణగారు, మూల మూలల మవన్యసించుచు, సంతత మీశ్వర చింతనమున, అధ్యాత్మ రామాయణాది పారాయణమున, ప్రత్యహబుద్ధితో దేవతార్చనమున, భగవద్ధ్యానమున, కాలమును బుచ్చుచుండిరి. వీరీశ్వరాభిముఖ భావమును, చర్యలను తండ్రిజూచి వెన్నో మారులు వలదని వారించిన, వినకుండుటవలన, గ్రామాధికారితో "అయ్యా! మా బాలుని భావమిప్పుడే వైరాగ్యమున దగుల్కొని సంసారమున, విముఖ మగుచున్నది. కావున మీరైన వెదరించి చెప్పిన, మీ భయమునకైన మానునేమో యని తెలిపెను. కాని మహానీయుని దివ్యభావ ధృవ నిశ్చయము లోకమునకుగాని, బ్రహ్మాండము పగులు పరిస్థితికిగాని, తగ్గునది కాదు. కావున గ్రామాధికారి మొదలగువారు ఈ మహానీయుని ముందుకు వచ్చి, తండ్రి యభిప్రాయముగ, వలదని తెల్ప సాహసింప బోయినను, వీరి ముఖమును, దివ్య వాక్యములను, వినుసరికి, వారలు, చెప్పబోవు మాటకు లజ్జించి మహానీయుని దివ్యబోధ వాక్యములవి వీరి మార్గమునే వారనుసరించుచుండిరి. ఈ ఘటన లెన్నోసార్లు జరిగి విఫలములై పోయినవి. శ్రీ నారాయణగారి దైవిక చింతనలకు, నిరోధము వచ్చినకొలది ఈశ్వరునిగూర్చి జాలిగా ప్రార్థనలు విశేషముగ నీశ్వర భజనను, దేవతారాధనలు, పరమాసక్తితో జేయ మొదలిడిరి. కర్మ సమాప్తి గావించి నైష్కర్మ్య సిద్ధిని చేకూర్చునా? యన్నట్లు భగవానుడు వీరికి, కడపులో శూల

నావిర్భవింపజేసెను. శూలనొప్పి పెరిగిన కొలది హృదయ మార్దవముతో నిష్కపట దైవ ప్రార్థనలు సంతతభగవన్నామ స్మరణ. ఇవి విరివిగ సాగుచుండెను. కావున శ్రీనారాయణ గారు తన శూలనొప్పిని "స్వామిదయతో ప్రారబ్ధ కర్మ ఉదయము, కొఅకేర్పరచి, తనను మరువనట్లు చేయుచున్నా డని, సంతసముగ సనుభవించుచుండిరి. విశాల ప్రేమ హృద యులగు వీరిని, వెంబడి నియమించుకొనక ముందే, తమంతట తాము సహృదయులెందరో చేరుచుండిరి. వీరు పలుకు ప్రత్య ఉరమున, సంపూర్ణదైవప్రేమ విశ్వాసములు. కావున, ఆ పలుకులలో చిలికిన, భగవద్విషయ మధువును గ్రోల తుమ్మె దలవలె వెందరో వచ్చుచుండిరి. వీరికి గ్రామస్థులతో కూర్చొని లోకవార్తలాడుట యన వెన్నడు సహింపదు. అప్పుడప్పుడు గ్రామము వెలుపలికి వచ్చి, "స్వామీ? నీదర్శన భాగ్య మెన్నడు చేకూర్చుదు? నిన్నుజూడని కన్ను లేల? నీదర్శనము లేని ప్రపంచ దర్శన మెందులకు? మిద్దెలు, మేడలు, గుట్టలు చెట్లుగల, ఈ ప్రపంచ పదార్థములన్నియు చూచుచుండ కొన్ని గాలాంతరమున, కొన్ని ఇదివరకే, పోవుచుండుట వీని స్వభా వముగదా. వీనిలో నేను దేని నాశ్రయింపవలయు? దేని నాశ్రయించిన అది ఊడిపోయి, దాని పట్టిన నేనుగూడ ఊడి పోదుమకదా! నదిలోని తాబేటిని, రాయిగా దలచి దాని మీద నిలచి నీరు ప్రాపలోయిన వాడు తాబేలు కదలి నీటిలో దూర, వీడుకూడ నీటిలో కలసిపోవునట్లు ఉణకాలమున మెలయు భోగముల నాశ్రయించిన నాగతికూడ ఇంతే యగునని. ప్రభూ! నేను దేనిని ఆశ్రయించను! నీవేనాగతివి సర్వము నీవే! నిన్నే ఆశ్రయింతును! అని పరిపరి విధముల

అడవిలో పొరలుచు భోరున విలపించుచు, కన్నీళ్లతో కాలము గడుపుచు, భగవద్దర్శనమునకై పరితపించుచుండును. ఇరువది యైదవ ప్రాయముగల శ్రీ నారాయణగారికి, "ప్రపంచమంత పగటియాటగలది, ఒక సమయమున సర్వ మస్తమించును" అనుకొనుచు నలువైపుల చూచుచుండ దృశ్యప్రపంచము పరమ వైరాగ్యాగ్ని దృష్టిలో శ్మశాన శవప్రాయముగ, గవ్వట్టుచుండును. ఇంతటి దివ్య వైరాగ్యముతో పరిశుద్ధ మగు, మహాత్ముల హృదయ గృహమున భగవానుడు విధు వక చేరుకొనును.

లక్ష్మణ కుండము

శ్రీ నారాయణగా రొకమారు తండ్రి తల్లి మొదలగు బంధువర్గముతో శ్రీ రామేశ్వరయాత్రకు వెళ్ళిరి. ఈ సమయ మున రామభక్తి పరవశులై యుండిరి. కావున "రామా" అనుటతోడనే భక్తిపరవశులై విలపించుచుందురు. రామేశ్వర మున జేరి రామప్రభువు ప్రతిష్ఠించిన, రామలింగేశ్వరస్వామిని దర్శించి ప్రేమవిశ్వాసములతో లోలోన ప్రార్థించుచు, అచ్చట వేర్వేరు తీర్థముల దర్శింప మొదలిడిరి. అచ్చట రామతీర్థము, లక్ష్మణతీర్థము, హనుమత్తీర్థము, గంధమాదన తీర్థము అని రామేశ్వరము చుట్టు పెక్కుతీర్థములు గలవు. వానిలో లక్ష్మణతీర్థమునకు పోయి, పిదప రామతీర్థమును జేరు విధా నము గలదు. లక్ష్మణ తీర్థమున సీతారామలక్ష్మణ, హనుమద్వి గ్రహములలో నొకటైనను లేదు. లక్ష్మణ తీర్థ మని మాత్రము వాడుక గలదు. శ్రీ నారాయణగారు లక్ష్మణతీర్థమున స్నాన మాడ వెళ్ళిరి. అందరు వెళ్ళి స్నాన మొనర్చి పై భాగమున

జేరిరి. దివ్య హృదయులగు వీరుగూడ స్నానమాడ మొదలిడి ఇది లక్ష్మణ కుండమా! యని వితర్కించుకొనిరి. ఇక హృదయమున ప్రేమధుని బొంగిపొరలి రాసాగెను. తనకు తెలియక తానే విహ్వలుడై ఇట్లు విలపించుచుండెను. "పృథూ! రామమూర్తీ! లక్ష్మణదేవా! లక్ష్మణ కుండము యుండుట నేమి? మీలో నొకరైన నిచ్చట లేకుండుటేమి? మీరు లేని కుండమున నేనెట్లు స్నాన మొనర్తును? సల్పినను మీరులేని కుండమున జేసిన స్నానము ఫలించునా? ప్రభూ! ఏమి యొనర్తును? ఎవరికి తెల్పుదు?" అని యిట్లు వివిధ ప్రకారముల పరితపించుచు రామవిభుప్రేమవిహ్వలుడై ఘోరుఘోరున నేడ్వసాగిరి. గతించిపోయిన తనయుని గుడ్డలు చూచి తల్లి తలచుకొని విలపించినట్లు శ్రీ నారాయణగారు లక్ష్మణ విగ్రహము లేని కుండమును జూచి విలపింపుచుండెను. కొంత తడపునకు సమీపమున గల రామతీర్థము జేరిరి. అచ్చట సీతారామలక్ష్మణ హనుమచ్ఛత్రుష్టయ మగుపడెను. ఆ మూర్తుల వీరు జూచి సమీపించి స్వామీ! ఇచ్చట నున్నారా? మాట్లాడరా? మాట్లాడకుండ నెవరు మిమ్మిట్లు జేసిరి? మాట్లాడకున్నను కన్పడితిరి. ఇంతేచాలు. నీ దయతో నీవే యెపుడో మాటాడుదువు. స్వామీ! లక్ష్మణ మీరులేక స్నానమాడ తోచక మీరు లేనందుకెంతో విలపించితిని. ఇపుడు దయతో కన్పడితిరి ప్రభూ!" అని కౌగలించుకొని ఆనందాశ్రువులతో శ్రీరామ విభున కభిషేక మొనర్చు స్వామి మూర్తుల నిమురుచు కొంతతడపు నచటగల వృక్షములెల్ల ప్రేమతో తిరిగి చూచుచు మరల వచ్చి స్వామీ! ఇక నేను పోవుదును. ఉమింపుము" అని యనుజ్ఞ నొంది తిరిగితిరిగి తిలకింపుచు

రామేశ్వర లింగమును చేరెను. ఇట్లు పరితీర్థమునగల మూర్తులను ప్రత్యక్ష దైవబుద్ధితో పూజింపుచు ప్రార్థింపుచు సంభాషింపుచుండిరి. దివ్యాత్ములగు శ్రీనారాయణగారు కాశీ రామేశ్వరాది క్షేత్రములు పర్యటించి యిల్లు జేరిరి.

తండ్రి యొకనాడు వీరికి బాలామంత్రరాజ ముపదేశించెను. "నాయన! ఒక వ్యక్తి బాలామంత్రము జపించి సింహవాహనయై సాక్షాత్కరించిన శ్రీదేవిని జూచి భయపడి యున్మత్తుడయ్యెను. నీవెక్కువగా జపము చేయకుము జాగరూకుడవై చేయు" మని చెప్పెను. దివ్యాత్ములు జాగరూకులుగాని యజ్ఞాని జీవులయెడ జాగ్రద్భయమజ్జీవింప జేయుదురు. అట్టి వారలకు జాగ్రత్త నుపదేశింప నవసరముండునా? ఉపదేశముపొంది శ్రీ నారాయణగారు మూడునాల్లు దినములలో నొక లక్ష జపమొనర్చుసరికి శ్రీ లోకేశ్వరి ప్రేమ పవిత్ర హృదయమును గొన త్వరపడి వచ్చెను. మైకముగప్పి వీరికొక విచిత్ర దశ యేర్పరచి యపుడు శ్రీదేవి వీరికి సాక్షాత్కరించెను. సముద్ర మధ్యమున నొక దివ్య పుష్పఫల భరిత మగు తోటలో నొక రాజధానికలదు. ఆ రాజధానిలో దివ్య సింహాసనమున పద్మరాగ వర్ణముతో ప్రకాశించు శ్రీదేవి "తనయా! ఇటురమ్మని" దగ్గరకు శ్రీ నారాయణగారిని పిలచికొని "బిడ్డా! నీ మధురకంఠముతో కానడరాగము నాలపించి యొకసారి పద్యము పాడుము నాయనా!" అని యనెను. వీరు బిడ్డకు తల్లియొడిలో భయమేమి?" అని తలచి నిర్భయ ప్రేమతో పద్యముపాడిరి. దానిని విని తల్లి యక్కున జేర్చి సంతసించి యంతర్ధాన మందెను. వీరు తమ సత్య హృద

యమును బరపినంత దేవతామూర్తులు సైతము వశపర్తులగు చుండిరి.

ఈ బాలోపాసనపరాయణుడైన పిదప నొకనాడు శ్రీనారాయణ గారు గ్రామాంతరమునకు వెళ్ళిరి. ఆ గ్రామమున వీరొక వైశ్యుల యింటిలో బస చేసిరి. వీరికి దొడ్డిలో స్థానము కల్పించిరి. అక్కడ స్నాన మాచరించి ధ్యానము సల్పుచుండ నా యింటి యజమాని చూచి వీరు తెలిసినవారని, వీరిని క్షమీపించి, అయ్యా! నా భార్యకు దయ్యము పట్టి చాల కాలమయ్యెను. ఎందరో మాంత్రికులు వచ్చి చికిత్స చేసిరి. కాని శమించలేదు. మీరు నా భార్యకు నయముచేసి మా సంసారము నిలబెట్టగలరు. మీరు తెలిసినవారు" అని ప్రార్థించెను. అనిన విని శ్రీనారాయణగారు నేను మాంత్రికుడను గానుగదా యని తలచి, సరే! యనిరి. తా నుపాసించిన పిదప సాహాత్కరించిన మాత కరుణించవలసిన సమయ మిదే యని, చిన్న కాగితముపై శ్రీ బాలాచక్రము వ్రాసి, మాతా! నాకు ప్రసన్నవై నన్ను కరుణించితివేని, ఇప్పు డీ గృహబాధను తొలగించి నన్నాశ్రయించిన ఈ వైశ్య కుటుంబమునకు ఆరోగ్య మొనర్పు మని ప్రార్థింప గ్రహము మటుమాయ మయ్యెను. దివ్య సహృదయుల ప్రార్థనము తల్లి కాదనునా? తరువాత ఈ విషయము తండ్రిగారికి తెలిసి, నాయనా! నీ వీట్టి యుపచారముల నొనర్పకుము. ఎన్నడు చేయనని ప్రమాణము సల్పుము! ఎవ డోర్వలేక ఏమి చేయునో యని, తండ్రి గట్టిగ నిరోధించెను. అది మొదలు శ్రీ నారాయణగారు ఉపచారముల నెన్నడు చేయలేదు.

హృదయమున గూడ చెదరక యుండెను. కొందరు వీరి భావములను, చర్యలను చూచి అసహ్యపడువారు కూడ నుండిరి. అవతారమూర్తులగు రామకృష్ణాదులకే రావణకంసాది విరోధివర్గ ముండుట సహజము గదా! అట్లు శ్రీ నారాయణగారికిని యుండుట సహజమే.

ఒకమారు మరుకూకు గ్రామమున ప్లేగు వ్యాధి యారంభమయ్యెను. గ్రామీణు లందరు వెడలి యూరు వెలుపల క్రోసు దూరమున గుడిసెలు వేసుకొనియుండిరి. శ్రీనారాయణగారి పవిత్ర కుటుంబముగూడ నూరి వెలుపల అందరున్న చోటగాక వేరొకచోట గుడిసె వేసుకొని యుండెను. వీరికి బాల్యమునుండి గుడిసెలతో అరణ్యములో నుండుటన చాల ప్రేమ. ప్లేగు మిషతో అరణ్యమున సముల్లాసముగ శ్రీ నారాయణగారు చేరిరి. ప్లేగువలన చావు భయము, వీరి కేకోశమున లేదు. అరణ్యమున చేరిన, వీరికి భగవత్సేవాచర్యలే దప్ప మరొక విషయము లేదు. అచ్చట గుడిసె వేసుకొని, గుడిసె ముందు గద్దియ వేసి అందు శ్రీరాముని పటమునుంచి మహా ప్రేమతో భజన సలుపుచుండెను. వీరున్నచోట వీదలు, తెలగలు, సామాన్యులెల్ల యుండిరి. వీరు భజన సేయ కొందరు వచ్చి, భజనసేయుచుండిరి. శ్రీ నారాయణగారొకనాడు, మీ రందరు భజన సేయవలయునుగాని, కొందరు వచ్చి, కొందరు రాకుండుచేమి? ఈ మాటను విని వీధ లందరు అయ్యా! మాకు చావు భయ మున్నది. మాకే భయము, జ్వరము, చావు మొదలగు బాధలు రానట్లు మీ రభయము నిచ్చితిరేని, మా బాధ్యత మీరు వహించితిరేని తప్పక

మీ యాజ్ఞ జవదాటక, వచ్చి యెల్లరము భజన సేయుదు మనిరి. ఈ మాట విని శ్రీ నారాయణగారు కొంత తడవు కనులు మూసి యిట్లు ధ్యానించిరి. "స్వామీ! నీ వనంతశక్తి నిధివి! నీ ముందు నేనే శక్తిగలవాడనని వీరితో చెప్పుదును. గడ్డిపరకకంటె తక్కువ బలము కలవాడను. కాని నీ పవిత్ర నామస్మరణము గావలెనని మాత్రమే నా కోరిక గలదు. అందరు నీ నామస్మరణము తప్పక చేయుదురుగదా! నీనామ ప్రేమతో వీరి కభయ మీయబోవుచున్నాను. ఒకవేళ నాది నేరమైనచో నన్నేకదా! నీవు శిక్షించవలసినది అందరికొఅకు నన్ను శిక్షించినచో నాకు పరమానందము. ఎల్లవీదలకు తప్పక నీనామస్మరణమువలన, నభయము చేకూరగలదు. జగత్ప్రభూ ఇదియే నా భావము. ఏ విధి జేసినను నీ యిచ్ఛయే." అని ప్రార్థించి కనులు తెరచి, చేయి సాచి, నాయనలారా! మీ రందరు తప్పక భజనకు రావలయును. ఇద్దరు గల కుటుంబమున నొక రింటిలో నుండి, యొకడు భజనకు రావలయును. నల్వురుగలవారిలో నిద్దరు రావలయును. నేడు వచ్చినవారు రేపు నింటిలో నుండి, రానివారు రేపు రావలయును. ఈ పద్ధతిగ గూడెములోని వారందరికి, భగవన్నామ ప్రాప్తి చేకూరవలయునను, నియమము తప్పక భజన మొనర్చితిరేని, మీ గూడెములో నొక్కనికైన జ్వరము మొదలగు లేశమాత్రమైన బాధ రాకుండ నా భారమని ప్రతిజ్ఞ చేసి యభయమిచ్చిరి. అప్పటినుండి ఎల్లరు భజనకు రాదొడగిరి. శ్రీ నారాయణగారు నిత్యము నూర్గురితో, నఖండమగు తాళధ్వనులు ప్రేమాయ భజన సల్పుచుండిరి. ఈ భజన ధ్వని, వీరికి రెండు మైళ్ళ దూరమున గల గుడిసెలలోని, పక్షులు మొదలగు

నా గూడెపు వారికి వినవచ్చు చుండెను. అయ్యగారి రడవిలో గూడ భజనలు. గిజనలు జరుపుచున్నాడు. ప్లేగు భయ మింత యుండ విదేమి పనియని, యధికారి రీతిగ, మన్నెవాడిని, మజుకూరును శ్రీ నారాయణగారి దగ్గరకు పంపించి, భజనలు కలదని శాసన పూర్వకముగ తెలిపెను. అయినను దివ్య భావము లందించి, జగన్నాధుని మెప్పించి యానందపడుచున్న మహాత్ముని భావము గ్రామాధికారులకు వెరచునా? జగత్పతి సేవకునకు, ప్రపంచమే తుచ్ఛమైనపుడు, గ్రామపతి మొదలగు వారి భయముండునా? వచ్చిన వారిని నేవే వారలతో మాట్లాడగలనని చెప్పి పంపెను. ఆ గూడెము వారికి భజన నచ్చకుండుట, కోడి రత్నమును కాలితో ద్రోసి వేడలోని పుర్వును దినునట్లున్నది.

ఏది యెట్లున్నను, దృఢనిశ్చయముతో భగత్ప్రేమ పూర్ణులై శ్రీ నారాయణగారు రఖండభజన సలుపుచుండిరి. వీరి గూడెములోని వారలకు, లేశమాత్ర బాధయు గలుగక యెల్లరు సురక్షితముగ నుండిరి. ఈ విధముగ, భజన సలుపు గూడెము పోయిగనుండ వీరికి వ్యతిరేకపు గూడెములో, చాల జనము చావజొచ్చెను. అచ్చట నందరికి భయమేర్పడి కొందరీ గూడెములోనికి రాదొడగిరి. వీరికి ప్రాణమైనను చారపోయ సిద్ధమైయున్న గూడెములోని వారందరువచ్చి శ్రీవారిని "నాయనా! ఇట్లందరు వచ్చుచున్నారు. మీరేమందురు?" అని యడిగిరి. అపుడు శ్రీ నారాయణగారు, "మీరు, రావలదని యెవరిని నివారింపవలదు. పూర్వము మీకెట్లుభయముండెనో? వారలకిప్పుడు భయములేదా? భయాగతులకు నభయము



మహారాజశ్రీ
శ్రీ నారాయణదాసు

తప్పక చేకూర్చుటయే మన ధర్మం. మీరు కష్టపెట్టిచ్చి గుడిసె లకు సహాయముచేసి, మీరందరు భజనకు రావలయునని చెప్పి, ఆశ్రయ మీయవలె"నని విరోధివర్గమునకుగూడ స్థానమిచ్చిరి. విశాల హృదయ మహాత్ములలో శత్రుమిత్ర విషమభావము, లేశమైన కానరాదుగదా!

ఇట్లు జరుగుచుండ నొకనాడు శ్రీ నారాయణగారి యాంతరంగిక భక్తులిర్వురని పైన తెలియజెసినది. ఆ యిర్వురిలో నొకభక్తుడు తన తల్లిదండ్రులున్న ఆగూడెములో నుండవలసివచ్చెను. అచ్చటనున్న భక్తునకు ప్లేగుగడ్డ ఆరంభమైనతోడనే, తల్లిదండ్రులు అతడున్న యందరికి బాధ యగునని, దూరస్థలమున నొక బావిగడ్డపైన చొప్పకట్టలు నిలిపి అచటనే ఈ భక్తునియుంచి, తలిదండ్రులు తిరిగి, రాక చూడక, అన్నమైన నిడక, విడచిపోవ రెండు మూడురోజుల వరకు, కనుబొమ్మలవరకుగూడ చెదలుబట్టి బాధపడుచుండెను. తుదకు ప్రాణవాయువు మాత్రము మిగిలియుండెను. కొందరీ నారాయణగారి గుడిసెకువచ్చి ఇచ్చటనున్న ఈశ్వరునకు నచ్చటి వడ్లశివయ్య అవస్థ తెలిపిరి. కొందరు ప్రాణము పోయి యుండవచ్చుననిరి. ఈ మాట నీశ్వరుడు విని శాశములు జేత గొని భగవన్నామ భజనతో చచ్చినవాడైనను జీవింపగలడను దృఢ భక్తి విశ్వాసములతో మిత్రుడగు భక్తుని ప్రాణరక్షణకై డాయాదులు విడచిన సమయమున బోయెను. పోవునపుడు శ్రీ గురుదేవుని కొక యుత్తరమువ్రాసి పూజచేసికొనుచోట పెట్టి రాత్రిలోనే వెళ్ళిపోయెను. శ్రీ నారాయణగారు మాచుసరికి ఈశ్వరుడు లేడని యుదయమున స్నానమాచ

రించునపుడు తెలిసి పూజాస్థానమున జేరుసరికి యచ్చట ఉత్తరము పడియుండుట జూచిరి. ఆ యుత్తరమున "శివయ్య కొందరు చచ్చెనని కొందరు ప్రాణావశిష్టుడై యున్నాడని చెప్పిరి, నేను వెళ్ళుచున్నా"నను విషయము చదివి శ్రీ నారాయణగారు స్వకుటుంబముతోకూడ నధ్యాత్మ రామాయణము తాళముల గైకొని చాయాద పరిత్యక్త భక్త రక్షణకు వెళ్ళిరి. అచటికి పోయి చూడ భక్తుడగు శివయ్య ప్రాణావసాన సమయమున స్మృతిలేక చెదలుబట్టిన కను బొమ్మలను సైతము సవరించుకొనలేని స్థితిలో నుండెను. అపుడు శ్రీ నారాయణగారు పరమ కరుణతో నతనిని బ్రతికింప ప్రతిజ్ఞ చేసి యధ్యాత్మ రామాయణ పారాయణమును చేయ సంకల్పించిరి. "పారాయణ మగువరకు శివయ్య బ్రతుకవలె"నని దృఢముగ సంకల్పించి పారాయణము సల్పు చుండిరి.

తిన్నగ పెదవులమీదుగ పాలు బోయుచుండిరి. మ్రింగక జారి క్రిందబడుచుండెను. బాలకాండమగువరకు పాలు మ్రింగెను. యుద్ధకాండ మగువరకు లేచి కూర్చొనెను. పారాయణము పూర్తియగువరకు సాయంకాల మైదుగంట లయ్యెను. అపుడు శివయ్య మంచి పూర్వస్మృతితో గురువును సకుంటుబముగ వచ్చిన కరుణామూర్తిని మహాప్రేమతో పరికించి "నాయనా వచ్చితిరా?"యని నమస్కరించెను. తిరిగి శ్రీ నారాయణగారింటికి పోవుచుండ కొంతదూరము పాగ నంప రాగల్గెను. తన బిడ్డను బ్రతికించుకొని సంతసముగ మన దివ్యపురుషు డరుగుచుండెను. ఇంతలో కొడుకు లేచినవార్త

తల్లిదండ్రులకు తెలిసి వారు నేడ్వసాగిరి. అప్పుడా భక్తుడు తలిదండ్రులను కాళ్ళతో విసరికొట్టబోవ శ్రీ నారాయణ గారు "నాయనా! కొట్టదగదు. వారలు నీకు పూజ్యులు, నీ యాపదను గమనించి కాని వారల నేరమునకు భగవానుడే శిక్షించును. నీవుమాత్రము తప్పక వారల ననుసరింపవలె, వారి దగ్గరనే యుండు" మని శివయ్యకు బోధించి మరలించి శ్రీ నారాయణగారు తన గుడిసెను జేరుకొనిరి. ఎంత శ్రమపడి యైనను ఆశ్రితులపట్ల నమితకరుణను జూపుచు నెందరినో ఉద్ధరింపుచుండిరి.

ఈ సమయమునసే శ్రీ నారాయణగారి తండ్రి శంభు దేవుడు జబ్బుపడెను. వీరి యాంతరంగిక భక్తుడగు నీశ్వరుడు తండ్రిగారి కమిత శ్రద్ధతో మలమూత్రముల సైతము రోయక సేవ సల్పుచుండెను. తుదకు శంభుదేవుడు పంచత్వావసానస్థితికి వచ్చెను. శ్రీ నారాయణగారు పితృభక్తితో నవసాన సమయమున గీతాఽధ్యాత్మ రామాయణ భారాయణముల భజనముల జేయుచు కుడిచెవిలో తులసీదళము జేర్చి యుత్తమ సంస్కారము గావించెను. దాన మహనీయుని తండ్రి శంభు దేవుడు స్వర్గ మలంకరించెను. ఆ ప్లేగు గుడిసెలలో మరణించెను. కావున గుడిసెలలోని వీదలగూడెమువారు ప్రేమతో కట్టెలు మొదలగు పరికరముల నందించి శ్రీ నారాయణ గారికేమి శ్రమ గల్గనీయకుండిరి. శ్రీవారు తండ్రికి దహన సంస్కార మొనర్చిరి. ప్లేగు బాధ శమించిన పిదప నాశ్రితుల నందరిని క్షేమపరచుకొని శ్రీ నారాయణగారు తిరిగి మరు కూకు జేరుకొనిరి.

—: ఈ శ్వ రు డు :—

శ్రీ నారాయణగారికి బాల్యమునసే పూర్వసంస్కారము నసురించి ప్రాణములనైనను వెరువక భారబోయగల్గి యాత్మార్పణము గావించుకున్న పరమభక్తుడు నీశ్వరుడను వైశ్యరత్నము కలడు. ఇతడు పదకొండేండ్ల ప్రాయమునసే శ్రీ నారాయణగారిని జేరి వారి యుపదేశము పొంది వారి చూపులలో భావము గమనించి సేవ సల్పుచుండెను. శ్రీవారి భజనలో ధ్యానమున పూజాదిక్రియలలో పరిచర్యావిధులలో నన్నిట నాత్మ నర్పించి పరమ ప్రేమతో బరగుచుండెను. భక్తకడ మహాసాధ్వి చరించునట్లు చరించును. శ్రీ నారాయణ గారీశ్వరునందు అత్మీయ వాత్సల్యము జూపుచు పక్కలో పరుండజేసికొని తానే రుణభారమూని యభయమిడి చేర దీసెను. ఈశ్వరునకు తల్లి, తండ్రి, తోబుట్టువు, బంధువులు, అందరుండిరి కాని పరగృహమున మెలగినట్లు తన యింట చరించును. తన వారల పెరవారుగజూచును. శ్రీ గురుదేవుని తనవానిగ గురుని యిల్లు కుటుంబము తనదిగా యిట్లు భావింపుచు శ్రీవారి యింటిలో వెక్కువమక్కువతో సంతతము మెలగుచుండును. శ్రీ నారాయణగారితో కొంతకాలమితడు యోగాభ్యాసము సల్పుచుండెను. ఈ సమయమున తన యింటికొక యరగంట మాత్రమే పోవుచుండును. యోగాభ్యాసమున నాహార నియతి యవసరము. ఈ విషయము తలిదండ్రులకు తెలిసిన వలదందురని ఇంటికేగినపుడెల్ల భూత మావేశించినట్లు పెద్ద గొంతుపెట్టి "ఇదుగో ఇవ్వేళ వీనికి రెండు తులముల పేలాలే పెట్టవలెను. ఎక్కువ వీనిని తిన



స్వామివారి కంకిత జీవుడు

రఁ శ్వ రు ము

నీయను. ఇట్లు గాదేని చంపుదును "అని భూతము పలికినట్లు పలుకగా తలిదండ్రులు "సత్యమే గావచ్చున"ని భయపడి యేడ్చుచు రెండు తులముల పేలాలే పెట్టుచుండిరి. తిని వెంటనే శ్రీ నారాయణగారి యింటికి జేరి సహజముగనుండు వాడు. ఇట్లు నీశ్వరుడు తన లక్ష్యము చెడకుండ కాపాడు కొనుచుండెను, ఈ యభ్యాసకాలమున నిత డరగంటవరకు కుంభకమున నుండజాలిన శక్తి నార్జించెను. పిదప శ్రీ గురు నాజ్ఞతో మానివేసెను.

ఒకనాడీశ్వరుడు పిల్లలతో నాడగ దెబ్బతగిలి క్రిందబడి నట్లు నటించెను. వెంటనే తల్లిదండ్రిలకు పడినవార్త తెలిసి పరువిడి వచ్చి 'కొడుకా!' యని యేడ్వసాగిరి. అపుడు దయ్యము పట్టినట్లు మాటాడ దొడగెను. తలిదండ్రు లాత్ర ముగ వినుచుండిరి. "ఇదిగో! శ్రీ నారాయణగారికి వీనిని దానమిడినచో బ్రతికించెద. లేకున్న నిప్పుడే చంపెద. వీని కాసించవలదు. వీడు మీవాడు కాడు. ఇప్పుడే తీసుకపోయి యిచ్చినచో బ్రతుకు"నని పెద్దగ బల్కెను. అప్పుడా తల్లి దండ్రులు భయపడి యెచటనైన బ్రతికియున్నచాలు" నని సమ్మతించుకొని శ్రీ నారాయణగారి కీశ్వరుని దానమొసగి నమస్కరించిరి. ఈపని జరిగిన వెంటనే ఈశ్వరుడు చక్కగ మాట్లాడి మాటాడ దొడగెను. శ్రీ నారాయణగారి కఖండ సేవలొనర్చుచు హాయిగ నుండెను. ఒకనాడు శ్రీ నారాయణ గారు జబ్బుపడి నోటికేమి యిచ్చలేక చేసినదెల్ల రుచింపక యాహారమేమి తీసుకొనకుండిరి. వారు నోటి యసహ్యము నకు "అమ్మ! ఇప్పుడు బుడిమెకాయలున్న బాగెండెడి"దని

సహజముగ తల్లితో ననుచుండ ప్రక్కనగల యీశ్వరుడు విని వెంటనే ప్రయాణ మొనర్చెను, ప్రయాణమును గుర్తించిన "వలదందు"రని యెవరికి తెల్యకయే వెడలెను. కాని యప్పుడు దొరుకు సమయముకాదు. ఒకవేళ దొరికిన పట్టణమందే దొరకును. పట్టణ ప్రయాణముల కపుడు మోటారుకార్ల సౌకర్యము లేదు. "పాదచారివైపో దువా? శక్తి కలదా? లేదా" యను విమర్శలేక గురుదేవుడు కోరిన వస్తువును తన శక్తి ధారవోసి సమర్పించుటయే లక్ష్యమందిడుకొని పట్టణమునకు వెళ్లెను. నడచిన నాలస్య ముగు" నని పరువిడుచు పోవుచుండెను. కాళ్ళుబ్బినను కంటకము తవిలినను స్మరణలేక మహాప్రేమార్తుడై నాల్గుగంటలవరకు భాగ్య నగరమునకు జేరెను. వీధులవెల్ల బుడిమెకాయలను వెదకుచుండెను. యెచట కన్పడలేదు. అపుడు వేడ్వసాగెను. అహోరమైన గొనక మూలమూలల వెదకగా నొక మూల నొకవ్యక్తి శేరు బుడిమెకాయలు పెట్టుకొని కూర్చుండ నది యీశ్వరుని కంట బడెను. అప్పుడీశ్వరుని సంతసమునకు రూపమెట్టిదో నిరూపింప లేము. వెంటనే వానిని గొని నిలచి శ్వాశమునైన విడువక అతి త్వరతో పరుగెత్తి వచ్చుచుండెను, తిరిగి ఉదయమగువరకు గురుదేవుని జేరి వారిముందీ బుడిమెకాయలు పెట్టెను. శ్రీ నారాయణగారీ బుడిమెకాయల జూచి యీశ్వరుని యచంచల దృఢప్రేమ నిష్ఠను గమనించి ప్రేమాణ విషయమంత కను

గొని నివ్వెరపడి యెంతోకాలము వానందము వద్భుతము ననుభవించిరి. ఆ బుడమెకాయ లిప్పటికి కన్పడునని వారు పల్మారీ విషయము చెప్పరి.

ఈశ్వరుడు శ్రీనర్సమ్మగారియెడ మాతృభావముతో వర్తింపుచుండెను, మధ్యమధ్యన నీశ్వరుడు శ్రీవారి పవిత్ర బోధ ఫలముగ దైవికభావనోద్వేగమున తిరుగవెంచి తరచుగ శ్రీ నర్సమ్మగారితో ''నెచ్చటికైనను పోదునని యనుచుండ నిది విని ఈయమ్మ ''ఈశ్వర ! నీవెటుపోయినను నాకు చెప్పి పో"మ్మనెను. ఆమాటకు సమయము నిరీక్షించుచు నొకనాడు నర్సమ్మను జేరి "అమ్మ ! చలిపెట్టుచున్నది" అనెను. అదివిని తల్లిగ నేర్పడిన శ్రీనర్సమ్మగారొక దోతి నిడెను. అది కప్పుకొని కొంచెము కూర్చొనినట్లు చేసి "అమ్మ ! పోవుచున్నా" నని యన శ్రీనర్సమ్మగారు సహజముగ పొమ్మనెను. ఇదే మాత్రాజ్ఞయని యప్పే పండరి కెవరికి తెల్పక వెళ్లెను. శ్రీవారికి కూడ నీవిషయము తెల్యదు. పిదప తెలిసెను. ఈశ్వరుడు పండరిని జేరి యచ్చట సుపవాసదీక్షతో శ్రీపాండురంగని ముందు గుడిలో కూర్చొని"రంగని పరిత్యక్షదర్శనము గావించు కొనవలె"నని తీవ్రేచ్ఛతో భజన సల్పుచుండెను. ఆహారమేమి తీసుకొనక ఈశ్వరునివలె మరొకవ్యక్తికూడ దీక్షతో నుండెను. ఇట్లు తనభక్తులు భక్తిమానియుండ శ్రీపాండురంగడు బ్రాహ్మణునివలె వచ్చి "రొట్టెలు, తినుమని'' ఈశ్వరునకు మరొక

భక్తునకు కూడ యొసగెను. ఈశ్వరుడా పట్టుదల విడుపక యిచ్చిన రొట్టెలను చంద్రభాగలో వేసి తిరిగి వచ్చి పండరీ నాధుని ముందుపవాసముతో కూర్చొని భజనలుసల్పుచుండెను. మరునాడు తిరిగి యా బ్రాహ్మణుడే వచ్చి రొట్టెజించి యొక ముక్క నీశ్వరునకు వొకముక్క తాను భుజింపుచు నుండెను. పూర్తిగ తినిపించి యంతర్ధానమందెను. భక్తవరుల విషయమై భగవానుడు లేనిదెక్కడ? అన్నిచోట్లనుండి పరిభువు కాపాడుచునే యుండును, తిరిగి శ్రీగురుదర్శన పిపాసియై యిల్లు జేరెను. శ్రీనారాయణగారి భక్తుడే యింతనిష్ఠాపరుడై వపుడు శ్రీనారాయణగారి మహిమమెంత? యని వర్ణింపగలము.

ఈశ్వరుడు శ్రీనారాయణగారి కింతటి యనపాయముగ నుండ బలవంతమగు పూర్వజన్మీయ పవిత్ర సంస్కారమే యీ బుద్ధిని ప్రసాదించెను. ఒకమారు శ్రీనారాయణగారి కీశ్వరుని విషయమై తన యాత్మలో "నితడు నాకెట్టివాడ"ను విచారము గల్గ నా విషయమును జగన్నాథుడే సాక్షాత్కరింప జేసెను.

శ్రీవారిట్లు సెలవిచ్చిరి:— పూర్వజన్మమున శ్రీనారాయణగారు. ఇప్పటి కెన్మిదవ శతాబ్దము కింద జంగమ మతాధిపతియై యప్పు డాశ్రమ క్షేత్రమయినచోటనే స్వకీయ స్థానముగ నిపసింపుచుండిరి. ఆ మతాధిపతి యుత్తమ సంస్కారము గల్గి ప్రసిద్ధిగాంచియుండెను. అతనికిద్దరు భార్యలు. పెద్ద భార్య పతివ్రతయై వంట మొదలగు కార్యములజేయుచు భర్త వెనుపెంట, భర్తజేప్పిన కార్యములనే జేయుచు స్త్రీ సహజవర్తనతో నుండెను. రెండవభార్య పతినతిక్రమింపక పతియాజ్ఞలో



శ్రీ బాలాత్రిపురసుందరాంబాగారి చెల్లెలు
శ్రీ నర్సమ్మగారు.

గల పతివ్రతయే, కాని, స్త్రీభోగముల నెక్కువ కోరక సంసారమున వ్యవసాయము, వ్యవహారము మొదలగు పురుషు డొనరింప వలసిన కార్యముల జేయుచు భర్తయందు మంచి ప్రేమతో వర్తింపుచుండెను. ఈమెయే కొన్ని జన్మములు నడుమ గడచిపోవ పురుషవాసనతో మున్నకారణమున నీజన్మ మున శ్రీనారాయణగారి ఈశ్వరుడను వైశ్యరత్నమై పరమ భక్తుడై యొప్పెను. ఇప్పటికి ప్రభుత్వపు కాయిదములలో నాక్రమమునగల తూర్పురాళ్ళను 'జంగమువారి రాళ్ళని' 'చంద్రభాగ' యని ప్రసిద్ధి నొందినచోట 'జంగమువారిపడె' యని నిదర్శనముగ వాడుకగలదు, కావున శ్రీ నారాయణ గారి కచంచల ప్రాణప్రియ భక్తుడయ్యెను.

శ్రీ నర్సమ్మగారు.

శ్రీ నారాయణగారికి చెల్లెలగు నర్సమ్మగారిని తెలిసి కొందము. ఈ యమ్మకు చిన్నతనమునసే భర్త గతించి పోయెను. ఇక సంసార వాసనా లేశములేక దివ్యపురుషుడగు నన్నగారి వద్దనే పవిత్ర పరమార్థ జీవితము గడుప నెంచెను. ఎందరో పెద్దలు "పెంపుడు పిల్లవానిని తెచ్చుకొని నీ సంసా రము గాపాడుకొమ్ము"ని బలవంతముగ నీయమ్మకు బోధిం చిరి. వానినన్నిని విని "భగవానుని జేరుటయే జీవితఫలము"ని యీయమ్మ నిర్ణయించుకొనెను.

అట్టి సందర్భమున లౌకికము బోధించువారి మాటలు హృదయమున జేరనీక భగవానుని జేర్చ సిద్ధమైయున్న

యన్నగారే నా సర్వస్వమని యెంచి శ్రీనారాయణగారింట నుండెను. అన్నగారేసేవ లొనర్చిన నందుపాల్లోని నడచు చుండెను. ఒకమారు శ్రీ నారాయణగారు భగవత్సేవ కొరకై డబ్బునుగూర్చి యెంతో శ్రమపడి యత్నింపుచుండిరి. కాని, లభించలేదు. చెల్లెలిదగ్గర బంగారమున్నను ఆడపిల్లద్రవ్య మదుగకూడదను భావముతో వేరుచోట యత్నింపుచుండిరి. ఈ విషయము శ్రీ నర్సమ్మగారు గుర్తించి యన్నగారిముందు ధైర్యముగ మాటాడక కొంతవరకు జంకి చివరకు డబ్బు కొరకు బాధపడుచున్న యన్నగారి విషయము విని లోలోన కుమిలి యెట్లో ముందుకువచ్చి "అన్నయ్య! నాద్రవ్య మీశ్వర సేవకు వినియోగించ తగదా? నా ద్రవ్యమునకు పరమార్థ మున జేరు నర్హత లేదా?" యని యేడ్వసాగెను. అప్పుడన్న గారామె హృదయముబాధ పడు" నని గ్రహించెను. ఈ యమ్మ బహుసంతోషించెను. ఇంతటి పరమార్థ ప్రేమతో నొప్పు శ్రీనర్సమ్మగారికి బాల్యమునుండి యిప్పటివరకు జూడ ఆమె కోప మెట్లుండునో? యెవరెఱుంగరు. శ్రీనారాయణ గారి కొకనాడు భక్తద్రోహిని గూర్చి కోపపడవలసి వచ్చెను. ఆనాటిరాత్రి వారికి స్వప్నమున జగన్నాథుడు గోచరించి "నాయన! ఇంతకోపము వలదు. నీచెల్లెలగు నర్సమ్మను చూడుము, యెంత శాంత స్వభావమో చూచుట లేదా?" అని చెల్పి యగోచరుడయ్యెను. శ్రీనారాయణగారు లజ్జించి యానందమొందిరి. ఇట్లు శ్రీనర్సమ్మగారి కోపమెన్నడు చూడ లేదని వారే చెప్పుచుండిరి. అన్నగారితోగూడ సర్వస్వము భగవదర్పణముగావించి తనయాస్తిని ఒక విపరీ కుటుంబమున కర్పించి స్వరూపజ్ఞాన సంపన్నురాలై జీవన్ముక్తిపదమునందిన,

యోగినీమణియై యొప్పెను. శ్రీనారాయణ గారికి జీవిత మున, ప్రధాన ప్రాణాధిక ప్రేమదాన మొసంగిన ఆదర్శమై కృష్ణ భగవానునకు సుభద్రవలె నొప్పెను,

బాలభక్తి ప్రాదుర్భావము

శ్రీనారాయణగారఖండముగ దినదినాభివృద్ధిగ పాశ్చిపంచిక విషయములమాని సంతతము భగవత్ప్రార్థన, భగవద్వస్తు చింతన భగవన్నామ భజన, అను వీనిలోనే, నూతనాతిరేకము నొందుచుండెను. బాహ్యప్రపంచము, వైరాగ్యాగ్నిలో దగ్ధమై పోయెను. భోగములు, లోక విశేషములు, పీరి హృదయము నణుమాత్రమైన కదల్చవు. గంటలకొలది, భగవద్ధ్యానమగ్నులై, బాహ్యస్మృతిలేక, నిశ్చలులై యుందురు. తిరుగుచున్నను కనబడుచున్నను, వెదవుల నాడింపుచు భగవానునితో నెప్పుడు, నేదోవగాట్లాడుచున్నట్లు కనబడువారు. లేదా! బాహ్యమున నెప్పుడు, వేదాంతగ్రంథముల నూర్ల కొలది చూచుచు లేకున్న తాళముల చేతగొని, వినినంతనే కరుగజేయు, మృదుమధుర కంఠధ్వనితో పాషాణములకైన ద్రవము పుట్టింపజాలిన జాలితో వింతవింతగ, భగవన్నామ భజనలు సలుపుచుందురు. నిద్రలకు, లోకవార్తలకు, అనవసర వాక్యములకు, చాపీయక సత్యమగు నీశ్వరాన్వేషణాభిలాషతో ప్రబలమగు వ్యాసంగ మొనర్చుచుండిరి!

శ్లో॥ నిద్రాయా లోకవార్తాయాः

క్వచిన్నావసరందత్వా చింతయాత్మాన మాత్మని॥

మును ప్రకటింపుచుండిరి, సంసారికులకు హృదయమున మార్పు కలిగించు పరిస్థితు లెన్నియో వచ్చుచుండును కాని, వచ్చిన పరిస్థితి తొలగగానే, తిరిగి సంసారమున లంపటు లగుదురు.

ఈ దివ్య పురుషు డట్లుగాదు. వీరికి పౌరోహిత్య ముండెను. వర్తములకొరకై పిలువగనే, శ్రీ నారాయణగారు వెళ్ళి వీధిలోనికి పోపుసరికి, నాలు గిండ్లలోనుండి వలుగురు పలేలు మొదలగు శ్రేష్ఠులు వీరిని చుట్టుకొని మా యింటికే ముందు రమ్మని యెవరికి వారు, యమదూతలవలె నొక్కు మ్మడి తటస్థ పడిరి. ఒక్క డింద రిండ్ల కొక్కమా రెట్లు పోగలడు! పోకున్న నందరును మీసములు దువ్వువారే! ఈ ఘటనకు శ్రీవారు మనసు నొచ్చుకొని, "ఛీ! ఛీ! పౌరోహిత్యము స్వార్థబద్ధమై పాపమయమై ప్రాణము కూడ తీయునది" యని గొప్ప మార్పు హృదయమున గలుగ, వాటినుండి యఱతలే పట్టనని. పౌరోహిత్య కలాపమును పరిత్యజించిరి. ఆ సమయమునసే పౌరోహిత్యము పాపమయమ్మను కీర్తనను జేసి భగవానుని ప్రార్థించిరి. ఇట్టి పరిస్థితి విప్రుల కెన్నిమారులై నను ఘటించును, తత్కాలమున బాధపడి యా పరిస్థితి తొలగగానే మరచిపోవుదురు. మహనీయులొకే ఘటనతో, పవిత్ర నిర్ణయ మొంది, జన్మావధి తిరుగకుందురుగదా!

బ్రాహ్మణులు, కళ్ళములకు పోవుట యాచారమై యుండెను. తొలుత బ్రాహ్మణులకు భిక్షము పెట్టుట వాడుకయై యుండెను. శ్రీ నారాయణగారిని తండ్రిగారు మధ్యమధ్యన నాయనా! కళ్ళములకు బోవ నేర్చుకొనుము!

ధాన్యము లభించును. సంసారమున కెంత దొరికిన నంతే లాభ దాయక మనెడివారు. ఇట్లు పలుమారనుచుండ యొకనాడు గొంగడి వేసుకొని కళ్ళమునకై పోయిరి. అచ్చట నొకచోట శ్రీ నారాయణగారు, అడుగుట యెటో దెలియక కూర్చొని యుండిరి. ఆ కళ్ళపు యజమాని లఘ్యపెట్టక, కళ్ళమంత పూర్తిజేసెను. కళ్ళములోని వారందరు భిషము గొని తమ ఇండ్లకుపోయిరి. కళ్ళములోని ధాన్యముకూడ అయిపోయెను. ఒక యజమాని మాత్రమే ఇంటికి బోవ సన్నద్ధుడైయుండ, శ్రీ నారాయణగా రా కాపువానిని జూచి శాంతముగ "నాయనా! నీవు నాకు గురుడవు! ఏలయన? ఇక ముందు యాచనకై పోవలదు! కళ్ళములకు పోవలదు! ఈశ్వరు డేమి యిడునో దానినే అనుభవించవలెనని, ఇక ముందు యాచనా పథమున పోవలదని తెలిపితివన, ఆ కాపువాడు వీరి వెంటబడి "అయ్యా! నేను కనిపెట్ట లేదు, తప్పు జరిగెను. మన్నింపుము! నీకు పెట్టవలసిన ధాన్య మింటికే పంపుదును. మీరు విసుగు కొంద, నాకు మంచిది కాద"ని ప్రార్థింప, నాయనా! నాకేమి నీ మీద కోపములేదు" అని చెప్పి ఇంటికి వచ్చిరి. నాటినుండి యాచింపక, ఈశ్వర దత్త ప్రసాదమునే తినవలయును. మరణించినను యాచింపవలగు. అను దృఢమగు నయాచనా శపథ మూనిరి. ఈ మహాపురుషు డొకసారి కలిగిన ఘటనతో, హృదయమున నమోఘ నిశ్చయముల పూనుచుండెను.

కేశవపురము

శ్రీ నారాయణగా రొకనాడు కేశవపుర మను గ్రామమునకు ప్రయాణమై పోవుచుండిరి, మార్గమధ్య విజన ప్రదేశ

మున ఉచ్చస్స్వరముతో భగవత్ప్రార్థనలు గావించి, భజనలు సలుపుచు, స్వామిని గూర్చి సంభాషించుచు, పోవుచుండిరి. వీరికి కొంతదూర మేగునరికి, గొప్ప దాహ మేర్పడెను. నలు వైపుల నెటు జూచినను, జావిగాని, చెరువుగాని ఏదియు లేకుండెను. అంతట తిరిగి నీరు లేకుండుట చూచి, నడుమ జూల కడవిలో కూర్చొని జగన్నాధుని ధ్యానింపు చుండిరి. కాని దాహము మరింత నెక్కువ కాజొచ్చెను. భరింపలేక దివ్యపురుషుడు కనులుదెరచి చూచెను. రెండు గజముల దూర మున హఠాత్తుగ నొక శుభ్రమగు జలాశయము కనబడెను. అచటికి జేరి నీరు త్రావి, దాహము తీర్చుకొనిరి. అంతకు పూర్వ మెంత దూరము తిరిగి చూచిన నెచ్చట కన్పడని జలా శయ మిపుడు కనపడెను, సత్యముగ తన కొరకై పరితపించు శ్రీ నారాయణగారి వెనువెంటనే, తిరుగుచున్న దయామూర్తి యగు, భగవానుడు భక్తుల పరిశ్రమము లేశమైనను సహిం చునా? ఋణమైనను విడుచునా?

శ్లో॥ కథంచిద్రమణీం త్యక్తుం విష్ణురుత్సహతే క్వచిత్
త్యక్తు ముత్సహతే క్వాపి న భక్తా న్భక్తవత్సలః॥

భగవానుడు తన లక్ష్మీదేవినయిన విడువనోపునుగాని, భక్తవత్సలు డేసమయమునైన వను. భక్తులను విడువడని చెప్పినట్లు. శ్రీ నారాయణగారి సత్యప్రార్థనలు, భక్తి భావా మృతమును గోరిలుచున్న శ్రీహరి విడచునా? అప్పటి కప్పుడు జలాశయమును కల్పించి, భక్తునకు దాహశాంతి గావించెను. తిరిగి వచ్చునపుడీ జలాశయ మున్నదా యని చూచుసరికి

లేవేలేదయ్యెను. భక్తమణి దాహశాంతికి కల్పించిన జలాశయ మందరికొరకై శ్రీహరి యెల్లకాల మెందుకు నిల్పును?

శ్రీ నారాయణగారు కేశవపురము జేరుకొనిరి. ఊరిలో పడుగిడుటతోడనే ఒక స్థలమును జూచి సత్యముగ నిచ్చట యుండిన బాగుండునని యనుకొనిరి. తిరిగి తనలో ఎన్నడు నీ యూరికి రాలేదు. ఇది నాకు సంబంధించినది కాదు. ఊరి వారి పరిచయమే లేదు. ఇచ్చటకు వచ్చుటతోడనే ఉండవలె నని సంకల్ప మెందుకు? హృదయమా! నీ కేమి పిచ్చియిది? క్రొత్తగ్రామమున నుండ తలం పెందులకు? అని యనుకొని తిరిగి, తప్పక యుండవచ్చును, యుండకూడ దెందులకు? ఇచ్చట తప్పక నాకు ఇల్లు అయితీరునని, ఇట్లు హఠాత్తుగా సత్యహృదయమున సంకల్ప ముదయించెను.

కృష్ణారెడ్డి యను నాతడు ఆ గ్రామమున ప్రసిద్ధుడు. అఖండ దేవీభక్తుడై యుండెను. కాన నా కృష్ణారెడ్డి యింటి కేగిరి. అతడు శ్రీ నారాయణగారి నిదివర కెన్నడు చూడ లేదు. కాని దివ్యపురుషు లెవరి హృదయమున నాకర్షింపరు? వచ్చిన వీరిని కృష్ణారెడ్డి ఆపాదమస్తక మొక్కమారు పరికించి ముగ్ధుడై. యోగక్షేమములు, గ్రామనామములు ఏమియు కనుగొనక తొలుతనే, తప్పక మీ రిచ్చట యుండవలయునని కోరెను. ఉండుట కభయ మీయుడని ప్రార్థించిన ఉద్ధారక మూర్తులకు ప్రార్థనా నిరాకరణ ముండునా? తప్పకయుందు నని యభయ మిచ్చి, ఉండ దొడగిరి. మరునాటినుండి వీరి కొరకై ఏ స్థలమున వచ్చుటతోడనే నుండవలయునని తలంపు వీరికి కలిగెనో, చెప్పక ముందు కృష్ణారెడ్డి ఆ స్థలమునే

గృహమును నిర్మింప నారంభించి పూర్తి గావించెను. మహాత్ములకు గలిగిన సంకల్పములకు సిద్ధులు వాటంత టవిసే చేకూరును. పోయినది మొదలు తిరిగి యింటికి రానీయక శ్రీ నారాయణగారి నంత ప్రేమతో కృష్ణారెడ్డి యొక ఋణమైనను విడువజాలకుండెను. అందరు వీరిని చూచి ముగ్ధులై యుపదేశముల నందిరి. వీరి పోవు వార్త వినినంతనే యేడ్వ సాగుచుండిరి. ధన్యచరితులగు మహాత్ములకు ఎచ్చట నుండిన నదియే వశవర్తి యగును. "ఉదారచరితానాంతు వసుధైవ కుటుంబకమ్" విశాల హృదయులకు జగమెల్ల సమాన ప్రేమలో చేరి భువనమెల్ల స్వగృహ మగును. అని చెప్పినట్లే జరిగెను. ఆది మొదలు కృష్ణారెడ్డి సంసార త్యాగమునకై న నొప్పెనుగాని, శ్రీ నారాయణగారిని విడువజాల డయ్యెను. పశేలు కావున కచ్చేరికి వెళ్ళినను, పట్టణము పోయినను వీరు లేని దెన్నడును పోవువాడు కాడు.

ఒకనాడు పదియారు వందల రూపాయలు, లెక్కించుకొని. సర్కారురొక్కము తీసుకొని, శ్రీ నారాయణగారిని వెంబడిగొని కృష్ణారెడ్డి భాగ్యనగరమునకు వెళ్ళెను. అచ్చట కేగిన పిదప వీరినిగూర్చి "అయ్యా! మీకేమి కావలయు"ననిన అది కొనుటకు సిద్ధము. తప్పక కోరుమని బలాత్కరించెను. అప్పుడు విలువగల యుత్తరీయమును, ధోవతులు మొదలగు మూడు నాలుగువస్త్రములను వాంఛించిరి. వెంటనే సర్కారు రకమునుండి వంద రూకలు శ్రీ నారాయణగారి వస్త్రములకై వెచ్చించెను. మూడురూకలు వెలగల గుడ్డను తానొకటి కొనెను. తరువాత కచ్చేరిలో డబ్బును లెక్కించునరికి పదారు

వందలలో మూడు రూకలే తక్కువయుండెను. కృష్ణారెడ్డి "తాను వాడుకొన్న డబ్బే తక్కువయ్యెను. మహాత్ములగు శ్రీ నారాయణగారికి వాడిన డబ్బు పూర్తి యగుట కాత్మలో పట్టరానిసంతోషమున పొంగుచు, వారి మహిమను స్మరింపుచు వారియెడల ననపాయముగ నుండి ప్రసరింప చేయుచున్న భగవానుని దయను భావింపుచు ఆశ్చర్యానందములతో, క్రింద బడి పొరలిపోయెను. ఎల్లరి కీ విషయమును చాటెను. ఇంతలో ఇంటికి రాకుండుట కాశ్చర్య పడి, మరుకూకునుండి రమ్మని వార్త వచ్చెను. అతి కష్టముగ వీరి నందరు వదలిరి. విడువజాలక కృష్ణారెడ్డి శ్రీ నారాయణగారితో గూడ మరుకూకు జేరి యొక దినము మాత్రము నిలచి, వెంట తీసుకుపోదలచెను. కాని వచ్చిన శ్రీ నారాయణగారిని తండ్రిపోనీయడు. విడచి కృష్ణారెడ్డిపోడు. తండ్రి యాజ్ఞమీరి ఈ పురుషుడురాడు. వీరు రానిది ఇంటికి చేరనని, యాహారము నీరు మాని పదకొండు దినములు కృష్ణారెడ్డి సత్యాగ్రహ మొనర్చెను. విడప వీరిని తీసుకొనియే కృష్ణారెడ్డి కేశవపుర మేగెను. ఇట్లు పదిమాసము లుభయులు అఖండ ప్రేమతో కలసియుండిరి. ఈ విధిగ ప్రతి చోట శ్రీ నారాయణగారిని ప్రేమతో సేవింప మొదలిడి ఆత్మార్పణము గావించుకొనుచుండిరి. లోకబాంధవులగు మహాత్ముల కెచట ప్రేమాశ్రయ ముండదు?

శ్రీ నారాయణగారు ప్రతిదినము తప్పక షట్చక్ర సీతారామ, సాలగ్రామ పూజను పరమభక్తితో ప్రత్యక్ష దైవభావముతో, గంధాక్షత తులసీదళములనిడి పూజింపు చుందురు. ఏ యూరి కేగినను వెంటగొనిపోయి తులసీదళము

లతో పూజింపక భుజించువారుగారు. తులసీదళము లేని పూజ యెన్నడు గావింపరైరి. ఒకనాడు గ్రామాంతరమునకు వెళ్ళు చుండిరి. అమిడీపురము అను నొక గ్రామమువద్ద నొకచెరువు, నిండ నీరు గలిగి విశాలమగు కట్టతో యుండెను. దానిని చూచి ఆనందముగ స్నానమాడదలచిరి. మహాత్ములకు జలా శయములు, నిర్జన ప్రదేశములు, మహా మోదమును కలిగిం చును. కావున తటాకమున స్నాన మొనర్చిరి. వెంటనే యా కట్టపైన నొక చిన్న హనుమదాలయముకలదు. దానిప్రక్కన పూజ చేయుచుండిరి. సాలగ్రామమున కభిషేక మొనర్చి, గంధ మిడినంత తులసీదళములు జ్ఞప్తికి వచ్చెను. అచ్చట నలు వైపుల జూచిన నొక్క తులసీ మొక్కయైనను కనబడలేదు. అపుడు దివ్యహృదయమున ప్రేమ పరితాప మొక్కుమ్మడి రగుల్కొనెను. తులసీదళము లేక ముందు పూజ జరుగదే? తులసీదళము తెచ్చుట కెవ్వ రక్కడ లేరు. అపుడు వీరు సాల గ్రామమునకు నేడు తులసీదళ మర్పింపజాలకుంటినిగదా! ఏమి యొనర్తును స్వామీ! రామప్రభూ! ఈ వేళ తులసిలేని పూజ నే నెట్లొనర్తును? అని పరితపింప మొదలిడిరి. ఆ ప్రేమ పరితాపమునకు, ప్రేమస్థానమగు ప్రాణకుండలి కదలి బహి న్మనకుద్గమించునట్లాయాసపడుచుండిరి. శరీర మంత యుడు కొత్తెను. నరములెల్ల తమతమ స్థానము తప్పి కొట్టుకొన సాగెను. శ్రీ నారాయణగారు కన్నులు మూసి ప్రార్థింపు

చుండిరి. ఇంతటి దివ్య వరితాపమునకు దేవదేవు డింకను సింహా సనమున స్వస్థముగ కూర్చొనునా ? పరుగిడి భక్తుల పరితాప మార్చును. కన్నులు దెరచి శ్రీ నారాయణగారు ప్రక్కన మూరెడు దూరమున జూడ, నప్పటి కప్పుడే గుబురులెత్తి చిగిర్చిన పవిత్రమగు తులసి మొలక యావిర్భవించెను.

అప్పుడు శ్రీనారాయణగారు, నిర్మల తులసీ వృక్ష ముము జూచి, చచ్చినకొడుకు లేచినప్పటి, పోయిన బంగరు ముద్ద దొరికినప్పటి, ఆకలితోజచ్చువానికన్నము లభించినప్పటి యానందము కన్న మిగుల నానందముతో, ఉల్లాసపడుచు హృముతో బాష్ప కణములు జార ప్రేమమూర్తి !ప్రభూ! దేవాదిదేవా ! కష్టపడి తులసిని పూజకొరకందించితివా ! అని ప్రేమోక్తులతో, దళములచేత గైకొని సాలగ్రామమును పూజించి విచిత్రానంద దళ ననుభవించుచు, ఎంతోకాలము ఆ చెరువుకట్ట పైననే కూర్చొని యుండిరి. పలుమారు మా గురుదేవుడు, నాటిన తులసీ వృక్షము, కనులలో నాడుచునే యున్నదనెను. దివ్యపురుషుల యలౌకిక ప్రేమ పరితాపము అసాధారణ రూపమున ఫలింపజేయ శ్రీ లోకనాథుడు ప్రతి పదమున, పాల్పడుచుండును. పోవలసిన యూరికి శ్రీనారా యణగారు, కొంత తడవునకు చేరి, మరుసటి దినమున ప్రయా ణమై ఆమార్గమునసే, వచ్చుచు, చెరువుపైన యావిర్భవించిన నిన్నటి తులసీ వృక్షముచూడ, లేనేలేదు. మరింత భగవత్కృ పను దలంపుచు ప్రార్థింప దొడగిరి.

సంవత్సరాది ప్రశ్న

శ్రీనారాయణగారు సంవత్సరాదినాడు పంచాంగమున సహజముగ నెల్లరకు ఫలముల జెప్పుచుండ, నొకపజీలు వీరిని సమీపించి అయ్యా! నాకు మంచిచెడుగులు బాగుగ విచారించి ప్రశ్న చెప్పుమని యడిగెను. ప్రశ్నను నేరుగ చెప్పుటలో అందరికంజె వీరు దఱుజై యుండిరి. అప్పుడు శ్రీనారాయణ గారు బాగుగ యోచించి నీకు వారము దినములలో ద్రవ్య నష్టమగునని చెప్పిరి. ఈమాట విని పజీలు పోయి పరుండెను. వాటికాతి దైవయోగమున దొంగలు పడి ద్రవ్యనష్టము కలి గెను. ఆ పజీలు, పరవళుజై అమీను నాపొబును జేరినపుడు మాటవరుసలో అయ్యా! మాయూరి బ్రాహ్మణుడు ద్రవ్యనష్ట మగునని ప్రశ్న చెప్పెను. నిజముగ నట్లే జరిగెను. ఆమాట విని అధికారి, బ్రాహ్మణుని పిలువమని దూతల నంపెను. అప్పటికాలమున, అమీనుసాపొబు అన, చాలా భయపడు చుందురు. కావున శ్రీ నారాయణగారిని తల్లి, భక్తులు, మిత్రులు. పోవలదు! వాడేమిచేయునో? నాయనా! యని గట్టిగ నిరోధించిరి. కాని లోకాతీత దివ్యస్వభావముగల వీరికి లోకభీతి, అధికార వర్గభీతి, పిరికి జంకులు ఆదినుండియు లేకుండెను. అందరిమాటవిని "నేనెందుకు జంకవలెను? జంకి నచో జగదీశ్వరునకు దప్ప ఎవరికి జంకిన నేమిఫలము? వీరలోక తృణమునైన కదల్పజాలరు సత్యస్వరూపుడగు దైవముండగ నాకేమిభయము? అని అందరికి నచ్చజెప్పి నిర్ణయముగ శ్రీనారాయణగారమీనుసాపొబును జేరిరి. అచటనే నిన్న ప్రశ్ననడిగిన పజీలుకూడ నిలువబడి యుండెను. వీరినొక కుర్చీమీద కూర్చొన జేసిరి. అమీనుసాపొబు వీరినిజూచి, మీరు

ప్రశ్న చెప్పినారట నిజమేనా ? యన "ఔ" ననిరి. అంతట సత్యముగ నెప్పుదురా ? యన, తెలిసినంతవరకు చెప్పుదుననిరి. "ఈ దర్శ్య మేదొంగలు కొనిపోయిరని" యడుగ వీరు "ప్రశ్న శాస్త్ర మట్లుండదు" కొనిపోయిన దొంగలపేర్లు చెప్ప వలను పడదు. కాని పర్శ్నయడిగిన లగ్నము ననుసరించి, ఫలము చెప్పదును. చాని పద్ధతి యిట్లుండునని గ్రంథమును జూపిరి. పిదప అమీనుసాహెబు, నాకు ప్రశ్న చెప్పగలరా ? యన చెప్పదుననిరి. నేను ఈ తాలూకాలో, ఇదేపదవిలో యుందునా ? యన, విచారించి మీరీ తాలూకాలో నుండరు. మరియు వారము దినములలోనే, పదవినుండి తొలగింప బడుదురు. అనిరి. ఈ మాటలు వినుటతోడనే అమీనుసాహెబు భయపడి వచ్చిన పలేలుకథ యేమయ్యెనో అడుగువాడెవడు? తనకు కాలోవు యుద్యోగ భ్రంశమునకు వ్యధపడుచు, వీరికి నమస్కరించి సాగనంపెను. వెంటనే మూడవ దినమున మన అమీనుసాహెబు. యుద్యోగభ్రష్టుడయ్యెను. సత్యపరిభావ కులకు భయపడనివాడెవ్వడు ? సత్య తేజస్వుల కపజయ మెందుచేకూరును ? అంతట వారలకు యశోభివృద్ధియే, జయ మొంది. అమీను సాహెబుదగ్గరనుండి వచ్చిన శ్రీనారాయణ గారిని జూచి, స్వకీయులు, శిష్యులు, ఎల్లరును ఉల్లసిల్లుచుండిరి. తరువాత భగవదనుగ్రహమున విశేష భగవన్నామ భజనలో మగ్నులగుచుండిరి.

మరుకూకున నొకమారు, శ్రీ నారాయణగారు చాల జబ్బుపడిరి. వీరికి గంటగంటకు, మత్తువచ్చుట, పరిబలమగు జ్వరము, ఇద్దరు ఎప్పుడును చేత గుడ్డలుంచుకొని, వీరి చెమటలను తుడిచి పిండివేయుచుండిరి. అట్లయినను తరగని చెమ

టలు వచ్చుచుండెను. ఇంత విపరీతజ్వరముతో బాధపడుచుండ, వీరి తల్లి వైద్య విషయజ్ఞయై, యుండెను కాన నామెయే చికిత్స లలుపుచుండెను. స్వకీయులందరు, వీరినిచుట్టి ఘోర పరిస్థితికి చెందించుచుండిరి. భజన లేక నొకదినమైనను వీరు గడుపువారుకారు. ఇపుడు జ్వరగ్రస్తులై నప్పటినుండి యింటిలో భజన జరుగుటలేదు. ఇద్దరు వీరిదగ్గర కూర్చొని చెమటను దుడుచుచుండ చాల రాత్రి గడచిపోయెను. అపుడు శ్రీ నారాయణగారి కించుక నిద్రపట్టెను. కన్నారగినంతవే స్వప్న మయ్యెను, ఏమన :— భక్త విజయమను గ్రంథమున 'దామాజీపంత' ను భక్తుని కథ వచ్చును అదామాజీ పంత్ పరమ భక్తాగ్రేసరుడు. శిష్యులను వెంబడించుకొని యందరు శాళధ్వనులతో భజనలు సల్ప పొగ జుట్టుకొని యొకచేత తంబుర మీటుచు మరొకచేత చిరుతలు గొట్టుచు నఖండ భజన మండలితో శ్రీ నారాయణగారి యింటిలోపల గుమ్మ ములోనికి వచ్చి కొంతతడవు నిలువబడి భజనచేసి శ్రీదామాజీ. పంత్ భజనవాపి "మీ నారాయణగారు భజన కెందుకురారు? రమ్మన, వెదురుగల వ్యక్తి "అయ్యా! నారాయణగారు జబ్బు పడి" యున్నారు రాజాలర"ని యనెను. అపుడు దామాజీ "జబ్బు మొదలగున దేవియులేవు. ఉన్న చెమటలు మత్తలు జబ్బును సైతము నేవే కొనిపోవుదును. ఇకేమిబాధయుందదు రమ్మ" నెను. ఇంతలో శ్రీనారాయణగారు మేల్కొనిరి. ఈ స్వప్నము సన్నిహితులగు తల్లి చెల్లెలు మొదలగు వారికి సము ల్లాసముతో తెల్పిరి. ఎడతెగక యెంత తుడిచిన తరుగని చెమటలు మత్తలు జబ్బు పూర్ణముగ తగ్గినట్లనుభవమగు చుండెను. మరుసటి దినమునవే బయట పోగల్గు చేవచేకూరెను.

"ప్రభూ ! దయతో వచ్చి నా బాధను హరించుకొని శమింప జేసి నీ పావననామ భజనమున కవకాశము గల్గించితివి. స్వామీ ! నీదయకు నేనేమి ప్రతికృతి జేయజాలుదు?" అని జగన్నాథుని శ్రీనారాయణగారు వర్ణించుకొనుచు నానందా శ్రువులు రాల్చుచు దొరల మహాప్రేమతో మరల భజనము ప్రార్థనలు విరివిగ సాగింపుచుండిరి.

శ్లో॥ అనన్యా శ్చింతయంతోమాం యేజనాఃపర్యుపాసతే!
తేషాం నిత్యాభి యుక్తానాంయోగ క్షేమం వహామ్యహం॥

(అనన్యముగ నన్ను జింతింపుచు సర్వవిధముల నన్నంటి యున్న వారల యోగమును. (రాబోవు శుభమును) క్షేమము (ఉన్నదానిని రక్షించుట) ఇట్టి యోగ క్షేమముల నేనే మోయుదు, అని శ్రీకృష్ణప్రభువు గీతలో చెప్పినట్లు శ్రీనారా యణగారి జబ్బు విషయమట్లే ప్రవర్తించెను.

వీరి కుదరశూల యుండెను. శ్రీనారాయణగారికి శూలనొప్పి యారంభమగుటతోడనే యేదైన నొక యాహా రము గొనినచో శాంతించుచుండెడిది. ఒకమారు వీరిద్దరి శిష్యు లతో పర్వత ప్రాంతమునకు వెళ్ళిరి. వీరు తరచుగ భగవత్ప్రా ర్థనకై విజన ప్రదేశము పోవుచుందురు. అట్లే వెళ్ళి యొక పర్వతము ప్రక్కన గూర్చొని భగవద్విషయము చర్చింపు చుండిరి. ఇంతలో పరీక్ష కాయడవిలో శూలబాధ యారంభ మయ్యెను. చాలబాధ పడుచుండిరి వెంటనున్న శిష్యుల శూల బాధ శాంతింప నాహారము కావలసిన పం తెలియును. కాని యరణ్యమున నేమి యుండును? ఫల

నను సరేయని వెతక నారంభించిరి. కొంత తడవున కచ్చటనే యొక జీడిచెట్టు పూర్తిగ నెండిపోయినది కన్పడెను. భక్త పరిశ్రమమును భగవానుడు లేశమైనను సహింపడుగదా? యొండిన జీడిచెట్టున కాగుగ చూడ నొక పెద్దపండు రెండు చిన్నపండ్లు కన్పడెను, శ్రీనారాయణగారాహారము దీసికొని నప్పుడెల్ల నున్న యాహారములోనుండి ప్రక్కన గలవారి కొకింత యిడనిదే భుజింపవారుకారు. ఇది వారి నియమము. కానన స్వామి మూడుపండ్లను చెట్టున కల్పించెను. వానిని మహాసంతోషముగ వీరికి వెచ్చియుంచిరి. వానిలో పెద్ద పండును వారు భుజించి మిగిలిన రెండుపండ్లను చెంతనున్న నిద్దరి కొసంగిరి. ఈ ఘటనతో శ్రీనారాయణగారు భగవద్భావమున మగ్నులై యిట్లు తలపోయుచుండిరి. యేమిలేని యీ యడవిలో తనబాధ శాంతికి సరిపోవు పెద్ద పండొకటి నియమముదప్పనీయక రెండుచిన్న పండ్లను సృష్టించి యాహార్యము, ధర్మమును రెంటిని నెరనేర్చితివి. స్వామి! నీదయ యెంత" యని కొలతును? ఏమని వర్ణింతు" నని విలపింప సాగిరి. ఆనందముగ భగవానుని బాడుచు కొంత తడవునకు తేరుకొనిరి.

—: సంకల్ప సిద్ధి :—

ఇక మన మహనీయుని సంకల్పసిద్ధి యెంతటిదో చవి జూతము. ఒకనాడు వీరి యాంతరంగిక శిష్యుడగు నీశ్వరుడు వీరికి తెల్పకయే పండరికి వెళ్లెను. లేకుండుటచూచి శ్రీ నారాయణగారు. మరియెల్లరుకూడ "పండరికే వెళ్లినాడ"ని నిశ్చయించుకొనిరి. రెండు దినములు గడచెను. మరికొందరు

శిష్యులు, శ్రీనారాయణగారు సముల్లాసముగ కూర్చొనిరి. అపుడు వీరినిగూర్చి యొకశిష్యుడు."నాయనా! ఈశ్వరుడింకను రాలేదు. ఎపుడు రాగలడ"ని ప్రశ్నించెను. శ్రీనారాయణగారు సముల్లాస ముఖమున నిట్లనిరి. "ఈశ్వరుడిప్పుడు రావలయు" నని మీకు బలమగు నభిలాష యున్నచా ? యని యడుగ శిష్యులు "ఔన"నిరి. విని వీరు కొలదిసేపు కనులుమూసి ధ్యానించి "తప్పక నేడు రాగలడు" అని పండరిలోగల నీశ్వరుని రాకకొఱకు సంకల్పించిరి. ఈ సంకల్ప మిచ్చట జరుగునపుడు పండరిలో నీశ్వరుడు చంద్రభాగకు వెళ్ళి యచట రొచ్చెలుదిన సిద్ధపడెను. ఇంతలో శ్రీగురు సంకల్ప మందినట్లు హృదయ మొక్కమారు చలించి గురు సందర్శనమునకై యొక్కమా రుద్వేగము కల్గెను. అతనికిక రొచ్చెలుదిన దోచ లేదు. వెళ్ళునపుడు పాండురంగస్వామికి నమస్కారమైన చేయ నచ్చలేదు. మహాసాధ్వి ప్రాపిత భర్తకై పరువిడినట్లు పరువిడుచు చంద్రభాగలో రొచ్చెలు జారవైచి వెళ్లెను. పరువిడుచునే వచ్చి రాత్రి పండ్రెండు గంట లగువరకు మరు కూకున శ్రీనారాయణగారిని జేసుకొనెను. పండరినుండి యెప్పుడు వెళ్ళినా"వని యీశ్వరు నడుగ పగలు పండ్రెండు గంటలపుడ"ని చెప్పెను. ఈశ్వరుడు వెళ్ళిన సమయమును శ్రీనారాయణగారిచట సంకల్పించిన సమయమును సరిజూచు కొన నొకటియే యయ్యెను. శిష్యులెల్లరు నీపరిస్థితి నాకళింపు జేసికొని గురునాథ ప్రభావనకు హర్షింపుచుండిరి. దివ్య పురుషులకు సిద్ధులు వాటంతటవియే చేకూరును. ఇంతటి సంకల్ప సిద్ధి, ప్రభావము, శ్రీనారాయణగారికిరువది యేడవయేట స్వత సిద్ధముగ గల్గెను.

—: సభారంభము :—

శ్రీనారాయణగారి భావమెంత సత్యమయమై మహా శాంతమై భక్తిభావములతో భగవదధీనము కాజొచ్చెనో అంతట యశశ్చంద్రికలులోకమున నెల్లెడల వ్యాపింపజొచ్చెను. వీరి సత్యప్రభావమునకు ప్రముఖులగు విప్రవరులుకూడ రాదొడగిరి. ఒకమారు చంద్రిమౌళిశాస్త్రిగారు, రామచంద్రయ్యగారు వీరిని జేరుకొని భగవద్విషయమై సముల్లాసముగ చర్చలు సాగించుకొనుచుండిరి. ఈ సందర్భమున భగవదన్వేషణ తత్పరులకు భక్తిభావములు, సాధనములు, పరమార్థ చింతనములు ధర్మవర్తనములు పెంపొందుటకు నిరివిగ,మధ్యమధ్యన సభారూపముగ సమావేశమగుట ముఖ్యము. కావున సభా పద్ధతుల నేర్పరచుకొని యచ్చటచ్చట సభా సన్నివేశముల జేయవలయును" "ఈ సభలకు మీరధ్యక్షులు. తొలుత మీ స్థానమగు మరుకూకున సన్నివేశము కావలయు"నని నిర్ణయించుకొనిరి. శ్రీనారాయణగారితో నేకీభవించిరి. కాని యీ సభకై నిశ్చిత దిన మెక్కువ బలముగ నిర్ణయముగాక యొచ్చటివారచ్చటి కేగిరి. శ్రీనారాయణగారి సభా సన్నివేశ విషయమై యెన్నడు రాగలరను నిర్ణయములేక సామాన్యముగ నుండిరి. ఇంతలో కొన్నిదినముల కనుకొనివారు తెలియకయే చాల జనము వచ్చెను. శ్రీనారాయణగారికి తండ్రి గతించినపిదప సంసారము క్రొత్తగానున్నది. ఇంటిలో బియ్యము మొదలగు వస్తు పరికరము లాపూటకు సరిపోవునట్లుండెను. ఇతరుల నెట్లడుగ వలెను? ఎట్లు ప్రయత్న మొనర్పవలెను? ఈపద్ధతి తెలియదు. పడుకొనునప్పుడు శ్రీనారాయణగారు భగవానుని గూర్చి

"ప్రభూ! నా సంసారస్థితి నీకు తెలిసియే యున్నది. ఇట్టి స్థితిలో నిందరిని సమకూర్చినావు తండ్రీ! మానము, అవమానము, నిన్ను నమ్మిన నాకు పరిత్యేకముగలేవు. సర్వమునీవే! యెట్లు జేసినను నీ యిచ్ఛయే. నీ వేది జేసిన నది తలవంచి యనుభవించెదను. భక్తవత్సలా! నీకు తెలియనిదేమి? నిందరిని సత్కరించిన ధర్మమే చేకూర్తువో? నీ యిచ్ఛ యెటులున్నదో?" యని ప్రార్థించి పరుండిరి. నాడు పరగ్రామమునుండి యూరిలో నొక యింటికి బంధువై యొక వ్యక్తి వచ్చెను. ఆ వ్యక్తి శ్రీ నారాయణగారికి పరిచయమే లేదు. అతని స్వప్నమున శ్రీ జగన్నాథుడు, కాషాయపోసిన ధోవతి కట్టుకొని, నెమలి పింఛము తల నుంచుకొని, పండ్రెండేండ్ల బాలుడుగ లోయి, అతనిని పేరుతో పిలిచి, "నాయనా! ఈ వేళ శ్రీ నారాయణ గారింటికి ఇరువదిమందికి సాహిత్యము, నీవు తీసుకొనిపోయి యొసగుము"ని చెప్పెను. అతడు నిద్రమబ్బున విని తిరిగి పరుండెను. మరల నిదేమాట గట్టిగ పిలచి చెప్పెను. వినియు నట్లే పరుండెను. పిదప గట్టిగ ముమ్మారు పిలచి తప్పక సాహిత్యము నారాయణగారి కొసగి రమ్మని శాసించి కూర్చొన చేసెను. అత డప్పుడు కన్నులు తెరచిచూడ, శ్రీ స్వామి తిరోహితు డయ్యెను. అత డర్ధరాత్రిలోనే, దుకాణములోనికి వెళ్ళి, ఇరువదిమంది సాహిత్యము గొని, శ్రీ నారాయణగారింటికి పళ్ళెరములో దెచ్చి యిచ్చి, పై స్వప్నకథయంతయు నుడివెను. విని యెల్లరు నాశ్చర్యమగ్నులయిరి. నిరాటంకముగ నాటి సభాసదుల సత్కారము శ్రీ నారాయణగారొనర్చి, జగత్ప్రభువు పరమదయకు విహ్వలులై నార్తితో నఖండ భజన యొనర్చుచుండిరి. ఈ వింత నెల్లరు చెప్పుకొనసాగిరి.

శ్రీ నారాయణగారు తఱచుగ పర్వత ప్రాంతముల దిరుగుచు, జగత్ప్రభువునుగూర్చి ప్రార్థింపుచు విలపించుచుండిరి. సంసారానుసృతజీవునిగూర్చి విమర్శింపుచుండిరి. "విపులముగ శాస్త్రములు బంధమోచన కెన్నో మార్గములు చెప్పుచున్నవి. కాని ప్రభూ! ఈ సంసార మోహమున కేది యొనర్పకుంటిని గదా! దుర్బలుడనగు వాకు నిన్ను జేరుట సంభవమా? నిన్నెట్లు చేరవలెను? అంతట నున్న నిన్నెట్లు దర్శింపవలెను? ఏ సూత్రము ననుసరించి నిన్ను జేరుదు" నని పరిపరి విధముల పరితపింప, శ్రీ లోకప్రభువు గోచరించి, వీరికి మూడు మార్గముల నాదేశించిరి.

1. విపరీత భావము, 2. సద్భావము, 3. భావ శూన్యము.

(1) మొదటి విపరీతభావమున వస్తు వన్యరూపమున గోచరించును. ఇదియే రాగబద్ధ సంసార చక్ర భ్రమణకు మూల కారణము. ఘోరనరకాద్యనుభవమునకు గూడ నిదియే హేతువు. ప్రాడు నున్నట్లు భావింపక, దాని విపరీతభావ మగు సర్పభావ ముదయించి భయము, మార్గ నిరోధము, నురుగు క్రక్కుట, చివరకు చచ్చుట యెట్లో, అటులే ప్రపంచమున నాది, నేను, అను విపరీతభావమున, రాగరూపరోగము గలిగి జీవుడు కామాది, వికారములకు లోనగుచున్నాడు.

(2) రెండవదియగు సద్భావమున పై భావమునకు వ్యతిరేకముగ, అంతట భగవానుడున్నాడను. సద్భావమాశ్రయింపవలెను. రజ్జువున సర్పము లేదు. రజ్జువే యిది, భయప్రదము గాదు. అన్నట్లు ఒకానొక విలక్షణ మగు సద్భా

వము కూడ ప్రపంచవిషయమై సాధకునకుదయించవలెను. కను పడు ప్రపంచము లేదు. భగవానుడే సర్వము అను భావ ముదయించినపుడు రాగబద్ధుని దృష్టిలో గల, ప్రపంచ భేద ప్రకాశముండదు. ఆ దశలోనే ఉపాసనాజపాది, సాధనముల నొనర్పవలెను.

(8) సచ్ఛావ పరిపాకదశలో చరమమగు భావశూన్య ముదయించును. నామరూపమయ ప్రపంచము లేనేలేదు. అంతట పరిపూర్ణ నిర్వికార, నామరూపరహిత చిదానంద పుంజమే యను సత్యపదార్థము స్ఫురించును. అని యిట్లు వేశాస్త్రమున లేని విభాగమును, సూత్రప్రాయమున మూడు మాటలు తెలిపి, యదృశ్య డయ్యెను. ఈ యర్థ మునువిని శ్రీనారాయణగారు స్వతంత్రులుగాన, వీరే గురువు నాశ్రయింప లేదు. శ్రీ లోకేశ్వరుడే గురుడై ఈ పరమార్థ మును బోధించెను, దీనిని మనసము గావింపుచు, బ్రహ్మానంద పడుచు, నిరుపేద నిజోపలాభమున, హర్షించినట్లు ఉల్లసిల్లుచు నిల్లు జేరుకొనిరి.

భావనా సౌధము

ఇప్పటికి శ్రీనారాయణగారి ప్రాయ మిరువది యైని మిది. ఈ రోజులలో శ్రీనారాయణగారి భావనాతరంగములు, శ్రీరామోపాసనామగ్నములై యుండెను. భావము నొక సాకేత రాజధానిగ నొనర్చి, అందు సూర్యచంద్రాగ్ని మండ లముల భూభాగముగ నొనర్చి, దాన మణిమయ దివ్య సింహా సనమున మహారాణి సీతామాత, వామభాగమున నలరార, సార్వభౌముడగు శ్రీరాముడు గాంభీర్యాచార్య ధైర్య

కారుణ్య కళల తేలుచుండ, దాస్యభక్తితో సర్వస్వార్పణ మొనర్చుకొన్న హనుమానుడు ప్రభువును సేవింపుచుండ, తాను దాసాతిదాస భావమున, హర్ష గద్గద కంఠమున పుల కలు శరీరమున మొలకలెత్త, వేడుచు, నిలుచున్నట్లు భావనను జాములకొలది నిలుపుచుందురు. నైవేద్యము మొదలు ఉపచారముల వన్ని భక్తితో, భావమునసే సలుపుచుందురు. ఈ క్లేయూరికైన పోవలసి వచ్చినపుడు, ప్రభువులేనిచోట ఆత్మార్పణ మొనర్చుకొన్న పరమదాసున కునికిలేదు కావున ప్రయాణ మగుటతోడనే, పుష్పక విమానమున, తేజోమయ మూర్తులగు, సీతారాములను గూర్చుండచేసి, విమానముచుట్టు వానరవీరులు పరివేష్టించియుండ, భరత లక్ష్మణ శత్రుఘ్నులు చామరములు వీచుచుండ స్వామిని ప్రయాణము చేయుచుండ శ్రీ నారాయణగారు పర్యాణము చేయుదురు. మార్గమధ్యమున నొకచోట యెల్లరతో తాను బసచేసి, అచట నొక మూల శ్రీరామునకు వంటలు, ఒకచోట స్నానాదిశాలలు, మరియొకచోట రాముడు కూర్చుండు రాజధాని. ఇట్లు విపులముగ సేర్పరచి రాజధానిలో రాముని వెలయించి, అభిషేకాద్యుపచారములను, సలిపి, వండిన రసమయమములగు పదార్థములను, శ్రీరామునకు తినుపించి, తాంబూల మిడి, తీవిగ తాంబూల చర్వణము సలుపుచుండ, నీరాజనము ప్రదక్షిణము లను తాను మహా ప్రేమతోసలిపి, దైన్యముగ నన్నుద్ధరింపు మని నమస్కరించి ప్రార్థన సల్ప మొదలిడు చుందురు. "దయారసపూర్ణా! శ్రీరామ సార్వభౌమా! నన్నాదరింపవా! నీ దరిజేర్పవా! నీ సందర్శనము నీవే దయతో కలిగింపకున్న నెవరు సహాయ మొనర్తురు? దారి నెవరు జూపు

దురు? నానావిధముగ బోధించు శాస్త్రపరిజ్ఞానికలు నన్ను బెదరింపుచున్నవి. వానిలో నొకటియు నాచరింపలేను. కనికరించి నీ దివ్య సందర్శనము ప్రసాదింపుము!" అని యిట్లు నిర్వేదనామయ ప్రార్థన సలిపి, తిరిగి రామప్రభువు పరివారము ముందు నడచుచుండ, ఆ పుష్పకము, తాను నడచుచు, జనమయ గ్రామసీమలోనికి యెంతో శ్రమముగ జేరుకొందురు. వీరు సమీపగ్రామమునకు పయనించినను, మార్గమధ్యమున నెంతో పరమార్థచింతనమున కాలము గడిపి అస్తమయము వరకు చేరుకొనుచుందురు. పాషాణమునయినను దర్శింపజేయజాలు, జాలి గల పలుకులతో, కరుణామయుని వశపరుపకుందురా? శ్రీ స్వామియే వీరి జాడ నరయుచున్నట్లు సంతతము కరుణను గురిపించుచు, అఖండ భావసంస్కారమును, అమిత జ్ఞాన వైభవమును, కీర్తిని, గౌరవమును ఎల్లెడల ప్రతిఫలింప జేయుచుండెను. ఈ యీడున శ్రీ నారాయణగారి భావమున అహంకార లేశమునకు తావులేక, అంతట భగవద్భావము, ఆత్మజ్ఞానజ్యోతి, ప్రపంచమున నొకత్రుటిమాత్రమైన రమింపకుండుట, ఇవితెలితెల్లమగుచుండెను. గ్రామములోనికి తాను పోవలనివచ్చినపుడు, వానర పరివారముతో గూడిన రామ విభుని విమానమునకు సంకుచిత స్థానములు గల గ్రామములోపల, స్థానము సరిపోదని, యొక గజముబద్ద చేతగొని, శ్రీ రామ రాజధాని కింత స్థలము, శ్రీరాముని వంటశాల కింతస్థలము, వానర సేనాపరివారమున కింత స్థలము అని గ్రామము వెలుపల విశాలస్థలమును కొలచి అచట ఈ ఏర్పాటు లన్ని గావించి, శ్రీరామదేవుని, సీతామాతను కూర్చొన జేసి, వానరసేననంత నొకచోట విడియ

జేసి తాను గ్రామములోనికి వెళ్ళును. పోవునపుడు "స్వామీ! వెళ్ళవలసి వచ్చెను. ఏమి యొనర్తును ? ప్రాపంచిక కార్యము ననుసరించి పోకతప్పదు. నా తండ్రీ ! నిన్ను విడచి యెట్లు పోదును ? ప్రభూ ! క్షమింపు మని, శ్రీరామ ప్రభువునకు జాలిగ విన్నవించుకొని, స్వామిని తిరిగి తిరిగి చూచుచు, పోలేక పోలేక కొంతదూరము పోయి, తిరిగి హనుమానుని జేరి యిట్లనును . "హనుమన్నా ! ప్రభురఱణకు నీవేసుమా ! మాకన్న నీవెంత ధన్యుడవు ! దేవాధారుల మగు మాకుగల సంసారాది లంపట యేమియులేక, సతతము రామదేవుని విడువక, పదముల సేవించు భాగ్యము నీకే కలదు. మా కట్లు కాదుగదా ! ప్రభువును చక్కగ రక్షింపచూడుము! అన్ని పరిచర్యలు నీవే చూడుము !" అని దైన్యముగ హనుమన్నకు రామవిభు నప్పగించి, అప్పుడు గ్రామములోనికి శ్రీ నారాయణగారు వెళ్ళుచుందురు. భోజన మచట యగుటతోడనే, లక్ష్యమంతయు నిటువైపే కలదుకావున, ఊరి వెలుపలకు వచ్చి రామవిభుడు భోజన మొనర్చెనా ? హాయిగా కూర్చొని వారా ? స్వామికి వంట రుచిగ కుదిరెనా ? అందరు భుజించి తిరా ? యని హనుమన్నను యోగక్షేమము వరసికొని తిరిగి గ్రామములోనికి పోయి, పని పూర్తి చేసుకొందురు. వచ్చునపుడు రామప్రభుని పుష్పక విమానముతో రాత్రి కిల్లు జేరుకొందురు. ఇల్లెటుపోయిన, నెటు చూచినను, సంతతము రామచింతన తప్ప, మరొకటి లేకుండెను. రాత్రిపూట నిదుర చక్కగ పోక, మెలకువ గలిగినప్పుడు లేచి, రామదేవుని గూర్చి యిట్లు ప్రార్థింపుచుందురు. "స్వామీ ! నా గతియేమి? నీ సందర్శన మెన్నడు ? నా కేమియు తెలియదు. స్వామీ !

ఎపుడు సాహాత్కరింతువో ? అంతట నెలకొనియున్న నీకు, నా మాటలు వినరావా ?" అని విలపించి ప్రార్థించి, రామ నామమున విచ్చిన్నముగ జపించుచు, మరల కొంతసేపటికి పరుండువారు. భోజనమునగల పదార్థముల రుచియే తెలియ కుండెను. జనులుగల చోటయే నిలుకడ లేదు. ఎప్పుడు స్వామిని గూర్చి చింతించుచే. ఇట్లు నెలలకొలది ప్రేమోన్మా దమున స్వామినిగూర్చి విహ్వలులై శ్రీ నారాయణగారు భగ వత్సం దర్శన పిపాసులై యొక్కొక్కదినము సంవత్సరముగ గడుపుచుండిరి.

విశ్వరూపసందర్శనము

మహనీయు లందరి యలౌకిక జీవన విధానములజూడ, లౌలుత విశ్వవిభుని గూర్చి యలౌకిక దివ్యప్రేమ పరితాప యుక్త విలాపమే, మహాయోగమై యొప్పుచున్నది. నిష్కా పట్య ప్రేమ విహ్వల హృదయమునకే, భగవానుడు వశవర్తి యగును. ఒక్కొక యల్పవిషయము మెరపువలె మెరసి, లౌకిక విషయాసక్తుల లాగి, జన్మకోటిని ప్రసాదించును. కాని సమస్త ప్రపంచమునే కాలదన్ని పరిపంచకోటి జనకుడై దయామయుడై, సర్వస్వరూపుడై యొప్పు భగవానునిగూర్చి విలపించి, విహ్వలుని గావించి, స్వామిని వశపరచుకొని, పరమ పురుషార్థము, మహాత్ము లీ యుపాయమునసే చూరగొందురు.

అట్లే మన మహనీయులగు శ్రీ నారాయణగారు అఖండ సర్వవ్యాపక, రామవిభుని సర్వతోముఖముగ మనన మొనర్చి, తదేక లక్ష్యముగ సర్వప్రపంచ విస్మృతి నొంది, తదేకస్మృతితో నూర్చిల్లినట్లుండ, శ్రీరామ ప్రభువు దయతో పీఠికొక విలక్షణ

దృష్టిని ప్రసాదించెను. అపుడు సర్వతోముఖముగ తేజోమయ మగు నిజ స్వరూపమును ఆకాశమునంతట వానరవీరులు నిండి యుండ కోటి మన్మధుల ధిక్కరించు సౌందర్యమున విరా జిల్లుచున్న, శ్రీరామప్రభువు, సీతామాతతో సాక్షాత్కరించెను. ఈ రూపము నెటు జూచిన నటు గానవచ్చుచుండెను. ఆ దివ్య రూపుడగు రాముని జూచి శరీరమున పులకలు పుష్పించెను. స్వరము గద్గదమయ్యె. విలక్షణ ప్రేమ సుమములు పూయ వానినెల్ల స్వామికి యొడలెల్ల బోసి నమస్కరించెను. రామ ప్రభు పవనతగాత్రుడగు ప్రేమ భక్తుని దిలకింపుచునే యంత ర్ధానమొందెను. పిదప శ్రీ నారాయణగారు రామచక్రవర్తి సాక్షాత్కరించినందులకు ప్రభుని యపారదయను, వర్ణింప నా యొక్క నాలుక జాలదు. మనన మొనర్చ, నా మనము జాలదని యవిచ్ఛిన్నముగ రామదేవుని పాడుచు, భజన సలు పుచు యానందముగ నచటనే యెంతో కాలము పట్టిగ గడిపిరి. స్వామి నిష్కపట ప్రేమాలాపములను వినుచు నాను కదలక స్వస్థానమున కూర్చొనునా? పరివారమును పరికింపజాలునా? నియమావళిని కల్పించునా? నిర్మల ప్రేమమాత్రగ్రాహకుడై భక్తులకు పర్వడివచ్చి సాక్షాత్కరించును. అనన్య ప్రేమనే భగ వానుడు పరికించును. అన్యాశ్రయము లేక తననే యాశ్ర యింపబోవు భక్తుని యాశ్రయమును భగవానుడే యఖిల పించును. గజేంద్రుని యనన్యాశ్రయదళలో శ్రీహరి జాగాన లేనా? నిదురించెనా? నియమమును పాటించెనా? ప్రేమాతిశయ మోర్వక రక్షించలేదా? అట్లే యన్యము నాశ్రయింపని నిర్మల ప్రేమతో, ఆత్మార్పణ మొనర్చుకొనిన, శ్రీ నారాయణగారికి కూడ భగవానుడు త్వరపడి సాక్షాత్క

రించెను. ఇట్టి నిదర్శనము ఘోరకలిలో చాటుటకు భక్తిని పంచిపెట్టుటకు శ్రీవా రవతరించిరి.

విపద్ఘట్టము

శ్రీవా రొకనాడు తనమాతకు నౌషధసేవకొరకై భార్యా దుల వెంబడిగొని ఎద్దులబండిపై గ్రామాంతరమునకు ప్రయా ణమై పోవుచుండిరి. గ్రామము చాల దూరమున నుండెను. బండికికట్టిన ఎద్దులు బలిష్టములై శ్రీవారి భావమెరిగి, వర్తించు నట్లే చనువుగ నుండెడివి, కొలదిదూరము పోయిరి. ఇంతలో వెద్దులు అనకవేసుకొనెను. బండితోలుచున్న మనిషి ముందుం డెను. శ్రీ నారాయణగారు వెనుకభాగమం దుండిరి. కావున మనిషిని రానీయక, నేనే ముందుకు వెళ్ళి ఎద్దులజోడుల సవ రించెద నని బండినుండి దిగబోవ, బండి తోలెడువాడు మీరేల? నేనే తీసెదనని కూర్చొనుడనెను. కాని వెనుక యుండుటచే, సులభముగ దిగి నేనే తీసెదను. ఎద్దులు నాకే చనువై నవిగదా యనుకొని, ముందుకు వెళ్ళి, ఎద్దులకు దగ్గరగ ముందు నిలువబడి, జోళ్ళను సవరింపుచుండ, ఎద్దులు నేలకు తలవంచియున్నవి. అందులో నొక ఎద్దు పిరనక తొల గింపుచుండ, వడిగ తన కొమ్ములతో పై భాగమున కెత్తెను. ఎత్తుటతోడనే వాడిగల కొమ్ము మర్మస్థలమున నొక భాగ మున నండపు చర్మమును చీల్చుచు వచ్చెను. వెంటనే మిగుల రక్తప్రవాహము రాదొడగెను, అందరు నిర్విణ్ణులైరి. వీరు మూర్ఛతో ఎద్దుకాళ్ళకు మిగుల దగ్గర పడిపోయిరి. వీరినెత్త జాలినవారుకూడ లేక నాలస్య మగుచుండెను. అంత బలిష్ట మైన ఎద్దయినను, ఒక గణుపయినను కాలు కదల్పక "జీవన

దాత యను మహనీయుని కపటాచార మొసర్చిన దోహి
నై తినిగదా యన్నట్లు నిశ్చేపనా దృష్టితో తలవంచి, శ్రీహరి
నామోచ్చారణంపబోవునట్లు, ఉమాపణ వేడుచున్నట్లు నిశ్చేష్టయై
నిలువబడెను. సరసములగు మహాత్ములకు పాత్రభూత మనుభవింప
వలసి వచ్చినను, సర్వ ప్రకృతి ప్రసన్నముగ నవనతయై
యుండును. కొంత తడవునకు శ్రీ నారాయణగారిపెట్లో లేవ
నెత్తి, బండిలో కూర్చొనజేసిరి. బండి కదలుచున్నకొలది,
కొన్ని తేళ్ళు గుమిగూడి కరచినట్లు, మండుచుండ, అంతై
నను భగవన్నామోచ్చారణ ముచ్చైస్స్వరముతో పలుపుచువే
యుండిరి. శరీర రూప యంత్రమింత పాటిదేగదా! ఏ కొలది
యాపదకో పడిపోవునని, విరక్తి భావపరవశులై బాధపడుచు
కష్టముగ నిల్లుచేరుకొనిరి. అప్పుడు శస్త్ర చికిత్సకారకై పట్ట
ణమునకు వెళ్ళ మోటారుకార్లు లేవు. ఆరంగుళముల పొడవు
చినిగిన చర్మము కుట్టుటకు ఇచ్చట జరుగు చికిత్సలు శ్రమావ
హములే యను విషయము వీరికి తెలిసినను, పరవశులై
యుండిరి. కావున గ్రామీణ శస్త్రచికిత్స కొప్పుకొనిరి. తల్లి
ప్రయత్నమున ఇద్దరు వృద్ధులగు మహమ్మదీయులు, చికిత్సకై
వచ్చిరి. వారల దగ్గర సౌకర్యముగ చర్మము కుట్టి యతికించు
సాధనములు లేవు. దొడ్డుసూదితో బాగుగ వాచి నొప్పితో
నున్న యామర్మస్థలమున కుట్టసాగిరి. అప్పటి కొకమారు
సూదితో చర్మమున రెజ్జము చేయుచున్నకొలది కాలివ
పుండున నగ్నిజ్వాలదగిలినట్లు బాధపడుచుండిరి. ఇంతటి
బాధలో కూడ శ్రీ నారాయణగారు "స్వామీ! పాండురంగ!
నరకబాధ లిట్లే యుండునా? నీటి బుడగవంటి శరీరమును
బాధింపుచు నిను జేరనీయవా! పాండురంగ! కృష్ణ" యని

భగవన్నామ స్మరణమే తప్ప లౌకికమగు నుద్ఘోషములే లేకుండెను. ఏ సమయమునైనను మహానీయులు నీశ్వరుని విడువజాలరు. కావున నందరి కందని దివ్యపదమును జేరుదురు. ఎట్లో మహమ్మదీయు లొకసారి కుదురలేదని, మరొకమారు రంధ్రము జేసి కుట్టిపోయిరి. శ్రీవారికి వైద్య విషయ పరిజ్ఞానము కూడ గలదు, కావున తానె మెల్లగ నుపచారము సల్పుకొనుచు నొక నెలవరకు బాధను శమింప జేసికొనెను. చికిత్సకులు విప్పవలసిన చర్మపు కుట్లు చతురతతో మెల్లగ విప్పుకొనిరి.

శరువాత శ్రీనారాయణగారు, భగవద్ధ్యానసంగమున ఖండముగ గావింపుచుండిరి. సాంసారికులు వచ్చిన యాపద లొలగగనే తిరిగి వ్యవసాయ, వ్యవహారాది కార్యముల, నాతురపడి, పడిపోయెనని, పూర్తి జేసికొన యత్నించినట్లు, మహాత్ములు గూడ, ప్రారబ్ధముగ వచ్చిన బాధ లొలగగనే మరల విశేషముగ నమృతమయ, భగవచ్చింతనలో దగుల్కొని ధ్యానంగ మవిరామముగ నొనర్చుచుందురు. ఇప్పటికి శ్రీనారాయణగారికి ముప్పదియవసంవత్సరము. ఈసమయమున హాత్తుగ, రామోపాసనము మారి, ప్రేమలీలా పూర్ణతమావతారమగు శ్రీకృష్ణప్రభువు ప్రేమరసపూర్ణ పవిత్రమగు, శ్రీవారి భావసౌధమున బలాత్కారముగ చేరుకొనెను.

శ్లో॥ విసృజతి హృదయం నయస్య సాఙ్గా
ద్ధరిరవశాభి హతోప్య ఘౌఘనాశః
ప్రణయరశనయా ధృతాంఘ్రి పద్మ
:స్సభవతి భాగవత ప్రధాన ఉక్తః ॥

అనగా; ప్రేమసూత్రముతో, గట్టిగ, గ్రహింపబడిన భగవత్పదముగల, వాని హృదయమును, శ్రీహరి విడువక, చేబట్టును. ఎవని హృదయమిట్లు, భగవానునిచే గ్రహింప బడునో, అతడే పరమ భాగవతుడని, భాగవతమున చెప్పబడి నట్లు, శ్రీవారిహృదయమునుగూడ, స్వామియట్లే గ్రహిం చెను. శ్రీకృష్ణదేవుడు చేరుకొనినది మొదలు, కృష్ణభక్తియే చెలరేగుచుండెను. ఈమాత్ర మహా విచిత్రముగ గల్గెనని తర చుగ శ్రీవారు చెప్పుచుండిరి. పర్వతా కృష్ణ భావనాతరంగ ములు వెల్లి విరియుచుండెను. భగవత్ప్రాప్తి వేదనలు మరింత వేగమున సాగుచుండెను. నిష్ఠ హృదయమునుండి నవి చిన్నముగనూత్న రుచులతో వెల్వడు ప్రేమసుధ నందుకొన వెనువెంబడి వెగడుచు భగవానుడు మరుగున నున్నట్లుం డును కాని, దివ్యాత్ముల నొక త్రుటియైనను వీడడు, కావున శ్రీవారు పరమ ప్రేమాస్పద భగవత్ప్రాప్తి కొరకత్యంత నిర్మల ప్రేమధారల ననవరత మందింపుచుండిరి. ఈనిష్ఠ నొక ఋణమైనను వదలక, ముప్పరి గాపించుచుండిరి. ఇట్టి స్థితిలో నిజభక్తుడు వెలయుచున్నపుడు భగవాను డొక్కొక సిద్ధిని గూడ మెరపించి చూపును. ఈశ్వరప్రాప్తి అత్యములేనివాడు సిద్ధులు చేకురుటకో, నమృత దివ్య లాభమును గోలుపోయి, మెరసిన సిద్ధితో లోకమునకు మహిమను జూపుచు, సాధనల విరమించును, శ్రీవారట్లుకాదు. సంతతము, పరమ లాభమగు

ఈశ్వరప్రాప్తి రూపామృత ఫలమునుసాధింపనిదే, తన సాధనా భ్యాసమును చాలింపరు. దృఢదీక్షతో పరువు వరువున సాధన కోటిని సాగింపుచుండిరి.

—: అక్షయ కక్షపాల :— (జోలె)

ఒకమారు శ్రీనారాయణగారు పరితపించుచు శ్రీ స్వామినిగూర్చి ప్రార్థింపుచు రాత్రి పరుండిరి. అనాథక స్వప్నము గల్గెను. అదేమన :— "ఉడ్యాణబాబా" యను నొక గొప్ప మహాత్ముడు వీరికి ప్రకటమయ్యెను, ఈతని జన్మ మెచ్చటనో యెవరికి తెల్యదు. ఒకమారీ మహాపురుషుడు హిమాలయ పర్వత మధ్యప్రాంతమునుండి వెలువడె" నని శ్రీగురుదేవుడు వచించెను. అట్టి యమోఘాత్మ బలోపేతు డగు ఉడ్యాణబాబాగారు వీరికి గోచరించి "నాయనా ! ముందు నీకు చాల అవసరము కావున నీజోలెను పరిగ్రహించుము. ఈ జోలి ప్రభావ మమితమై యున్నది దీనిలో నొకరూప్యము ఒక క్రొత్తగుడ్డ, ఒక పిడికెడు తండులములున్నవి. వీనిలో నేది యెంతదీసినను. అవిచ్ఛిన్నమై నీకు దొక్కును. అఖండ సేవ లొనరించు నీకవసరము. కావ నీకొసగుచున్నాను. దీని నెవ్వరికీయ దగదు. నీకొఱకే తెచ్చితి" నని తెల్పి యా అక్షయ మగు జోలెను ప్రసాదించి శరీరమంత నిమిరి వెడలి పోయెను. పిదప శ్రీనారాయణగారి నిద్దరుచేరుకొని యొకడు "అయ్యా ! స్నానమునకు వస్త్రములేదు ప్రసాదించు" మని యడుగ శ్రీవారు విని ప్రసాదించిన జోలెనుండి గుడ్డను తీసి యొసగిరి. తిరిగి జోలిని జూడ మఱియొక గుడ్డ యుండెను. మఱొకడు వచ్చి "నాకు కొద్దిగ ద్రవ్యముకావలె"నని శ్రీవారి

నడుగ విని వీరా జోలిలో చెయినిడి రూప్యము దీసి యడిగిన వానికిడి తిరిగి జోలిలో జూడ మఱొక రూప్యము గాన వచ్చెను. ఉద్యాణజాజాగారి రూపమున పరమేశ్వరుడు జోలి నిడి దాని ప్రభావము దెల్పి తెల్పిన ప్రకార మనుభవము గావించి యిట్లు నడయమగు వస్తువులలో నేదివాడిన నది యడయముగ వచ్చుచుండుటకు మహాత్ముని వాక్యముల సత్యతకు నమితాశ్చర్య మొందుచుండిరి. అనందపడుచు కొంత తడవునకు మేల్కొనిరి. ఈ విషయమగు స్వప్నమున, దైవ మిడిన ప్రసాదమునకు అనంద పడుచుండిరి. "భవిష్యత్పర మార్థ సంపాదనమునకు స్వామి సేవావిధులకు, అడయపదార్థ దానము, స్వామి దయతో చేసెనని" గ్రహించి, సంతసించిరి. కాని తిరిగి యీశ్వర ప్రాప్తి లక్ష్యముతో అఖండ సాధనముల సాగింపుచుండిరి. వింతవింత వస్తువుల. నెన్ని యిచ్చి మరపింప జూచినను, నిజముగ తల్లి యొడిలో చేరి విశ్రమింప బోవువిడ్డ. ఆ ముడివస్తువుల నటు పారవైచి, తల్లికొరకై ఘోరున, నేడ్వ సాగినట్లు శ్రీవారుకూడ, అడయ కడపాల మొదలగు వింత వస్తువులను దైవము సమకూర్చినను, అఖండమగు నార్తితో మరింత వేగమున జగత్పతిపుసు, గూర్చి భజనలు, ప్రార్థనలు సాగింపుచుండిరి.

మహావాక్యోపదేశము

ఇప్పటికి శ్రీ నారాయణగారిని వందల కొలది జనము. ఉపదేశార్థమై చుట్టు, మూగుచుండెను. అఖండ గౌరవ సన్మానముల, శ్రీవారు తులదూగుచుండిరి. అయినను. పీరిదృష్టి లోక వైభవ సన్మానముల యెడ లేశమైనను తగులుకొనక హృద

యము భగవత్పరవశమై యుండెను. జగత్ప్రభువు వీరిని మును ముందెంత స్థితికి తేదలచెనో, ఆ స్థితి కనుగుణము పరికరము లన్నియు తానే సమకూర్చుచుండెను. భగవత్ తత్త్వోపదేశ మునకుగాని, భగవదన్వేషణ సాధనములను గాని, పరమార్థ పద్ధతులనుగాని, గమనింపజేయు వాతావరణము గ్రహింప తేయు గురువును, శ్రీనారాయణగార్కి లేకుండెను. కావున ప్రతి విషయము బోధింప పరమార్థపథమును జూప, పరమార్థ ఫలమునందింప, జగత్పతియే, గురువై, మహాత్ముడై, వాతా వరణమైగూడ, నొప్పెను. కావున, నొకనాడు మహావాక్య వుపదేశ మొనరింప, జగన్నాథుడీ స్వప్నమును శ్రీవారికి కలి గించెను. అదెట్లన "రాంజాబా మహారాజనువారు, మాణిక్య ప్రభుని యంశరూపులై, జీవన్ముక్త, మహాయోగి, రాజాది బిరుదాంకితులై అంగడిపేటలో నుందురు. వీరే గోచరించి మహావాక్యోపదేశ మొనరించిరి. "తత్వమసి" యను నీవా క్యము సాధనయముగ, చూపుడు వ్రేలు, వైకెత్తి నాయనా! (తత్) అన సర్వవ్యాపక శుద్ధ విద్యోపాధికమగు మహా చైత న్యము (త్వం)అన, అవిద్యోపాధికమగు, పరిచ్ఛిన్న, జీవ చైత న్యమగు నీవు; (అసి) భాగత్యాగ లక్షణతో తత్పద మందలి విద్యోపాధిని (త్వం) పదమందలి యవిద్యోపాధిని పరిహరించి (అసి) పదమున నైకార్థము సుబోధ మగును. సంశయము లేద"ని యిట్లు విపులముగ నభినయించి దివ్య తత్త్వోపదేశము గావించిరి. ఈ మహావాక్యోపదేశ మూలమున "భావి యతి రాజాశ్రమ సౌభాగ్యము కలద"ని నాటినుండియే శ్రీనారా యణగారి హృదయమున గంభీరమగు నిర్ణయము కాజొచ్చెను. కాని, యిది యెవరెరుంగుదురు? మహావాక్యములోని యర్థ

మహర్షిశలు మననము గావింపుచుండిరి. పెరుగును చిలుక నిది వెన్న రానట్లు హృదయమున నర్థమనన నిధిధ్యాసలు లేనిది సాక్షాత్కార లాభము కాని దృఢముగ మహావాక్యమును మననము సల్పుచుండిరి. అఖండ కృష్ణభక్తితో భజన ప్రార్థనల గావింపుచునే యుండిరి. భగవత్ప్రసాదము లేని భగవద్రూప సాక్షాత్కారమొంద వీలులేద"ని భగవత్సేవ నమితముగ సల్పు చుండిరి. యెపుడును మంచి వృక్షములు గలచోట నదులు పాఱుచోట, పర్వత చర్యలలో గంటలకొలది ప్రకృతి చిత్ర మున పరమేశ్వర శక్తి వైభవముల దర్శింపుచుండుట సహజ మగు సముల్లాసముతో పరమార్థ చింతనలు నెలలకొలది జేయు చుండిరి.

—: దివ్యస్వరూప సాక్షాత్కారము :—

శ్రీనారాయణగారొకమారు నమిలెయను గ్రామము నకు ప్రయాణమయ్యిరి. పోవుచుండ దివ్యలాభసూచకమగు శకునము లెన్నియో వీరికి కాబోచ్చెను. లక్ష్యము శకునము లందెక్కడిది ? సంతతము పరమార్థ చింతనము దప్ప అన్యార్థ మును లేశమైనను పరామర్శింపరైరి గ్రామములోనికి ప్రయో జన సందర్భమున పోయిరి కావున కార్యమున విశ్రాంతి దొరికి నపుడెల్ల విజన ప్రదేశమునకు జనుచుండుటయే తప్ప విశ్రామ కాలమును వ్యర్థము గావింపరు. కాని లోకపూజ్యులను వెంబ డించని వారెవరు? సంతత మెచ్చటకు వీరుపోయినను ఎవరో యొకరు వీరిని వెంబడించుట కలదు. "వలదని" వీరు జన్మలో నొక మారైన ననియెఱుగరు. "పరమార్థ చింతనమునకు ఏకాంతము దప్ప నొక్కడున్నను బాధయేకదా" అని లోన



యోగధ్యాన నిష్ఠులు

శ్రీ నారాయణబాబాగారు.

అనుకుందురు. కావున పరుండు నపుడు ఒక్కరే వీరు ఒక గదిలో ప్రత్యేకముగు భగవత్ప్రార్థన సల్పుచు పరుండువారు. వీరు తలుపు గడియవేసి పరుండుదురు. ఒకనాడు రామున రాయగల రొక యోగి రాజవేషమున దివ్యపురుషుడు మొదటి దినమున వచ్చి శ్రీనారాయణగారిని కూర్చొన జేసి యోగ సాధనలకు ధ్యాన ధారణ ప్రత్యాహారాదులను సిద్ధాసనా ద్యాసనములను:- అభినయ పూర్వకముగ తాను జూపించి యోగ అష్టాంగముల నన్ని నిరూపించి వివరించెను. మరునాటి దినమున రాత్రి యా దివ్యపురుషుడే వచ్చి కర్మ ప్రకారముల నెల్ల శాస్త్రప్రమాణముతో నిరూపించిచూపెను. ఈ రెంటికిని సంతృప్తి పడక దివ్య స్వరూప ప్రాప్తికై పరితపించు శ్రీవారి దివ్య హృదయము గగ్గొని యా దివ్యపురుషుడు. మూడవనాటి రాత్రి కూడ వచ్చి మహాప్రేమతో శ్రీవారిని లేపనెత్తి జ్ఞాన సోపానము లన్నియు దెల్పి తత్వము వలకు బోధించి నిర్వికల్ప సమాధివలకు చవి జూపించెను. ఇట్లు నిరూపించి శ్రీవారిని గూర్చి "భయములేదు. చెప్పవలసినదంతయు జెప్పితి! భయపడకుమ"ని దివ్యపురుషుడభయమిడియంతర్ధానమొందెను, ఇంతటి ప్రభుదయకు మేరలేని సంతసమున మొంగుచుండిరి. శ్రీవారు తెల్లవారినసుండి యా దివ్యపురుషుడు బోధించిన యర్థము మననమవిచ్ఛిన్నముగ గావింపుచుండిరి. కాని విజన ప్రదేశమేగ తల్లడిలుచుండిరి. స్వప్నగత దివ్య పురుషుడు పరోక్షజ్ఞానవిషయమంత నవ్వయించిచెప్పెను. కాని యపరోక్ష (ప్రత్యక్ష)నుభవము లేనిది వీరి హృదయము శాంతించుట లేదు. విజనస్థలమునకు వీరొక్కరేపోవ వెన్నిమార్లు వెళ్ళినను ఎవరో వీరిని వెంబడింపుచుండిరి. యెట్లో అందరిని మరుగు

పలుచి శ్రీనారాయణగారొక డే గ్రామము వెలుపలగల నదీ ప్రాంతమునకు పోయిరి. నిర్మల తృణము గోవు వెతకినట్లు నానదిలో వీరు నటునిటు పవిత్రస్థలమును వెతకి వెదకి యొక మామిడి చెట్టు వేరుపై కూర్చొనిరి. తీవ్ర పరమార్థ విమర్శలు సాగింపుచుండిరి. మహోవేదనతో వీరు తదేక లక్ష్యముగ చింతిం పుచుండ కరుణామయ జగత్ప్రభువు తన మఱుగు నశ్లే రడిం చుకొనలేక పోయెను. "ప్రియతమ భక్తున కెపుడఖండాత్మ స్వరూప మందింతునా?" యని యాతురపడినట్లు సత్వరగ వచ్చి శ్రీనారాయణగారి భక్తి విమర్శ పూర్ణదృష్టి కెదుటగల చెట్టున నావేశించెను.

వెంటనే శ్రీవారికాచెట్టు ననుసరించి విమర్శ సాగు చుండెను. అట్లు విమర్శింప విమర్శింప హఠాత్తుగ దివ్యస్వరూప పరాత్మ సాక్షాత్కార మహోమృతము శ్రీనారాయణగారి కందెను. ఆ స్వరూప సాక్షాత్కారము గల్గినంత తాను గూర్చున్న చెట్టున కశ్లే యొరిగెను. సర్వప్రపంచమును విస్మ రించి శరీరాది స్థూలభాగమునంత మరచి ఆనందమునే గ్రోలు చుండిరి. నది. మహోసముద్రమున జేరి తన ప్రత్యేకత వదలినట్లు ఉప్పుబొమ్మ, నీటిలో జేరి తన రూపు వీడినట్లు శ్రీవారుకూడ నఖండాత్మ విజ్ఞానామృత సాగరమున గుళాలున దూకిరి. ఇపుడు వీరెటు జూచినను దివ్య స్వరూపమే. ప్రతీత మాత్ర ముగ వీరిదృష్టిలో గ్రామనగ నగర నర సమూహములన్నియు గాలిలో నెగురు పులియాకులుపలె కాలిపోయిన శాఖ్యవలె వట్టి తొడుగులవలె స్వరూపమున నాడుచున్నట్లు కన్పడు చుండును. ఇత్తడివని గ్రహించినవస్తువులు పిదప నివి బంగారు

వని తెలిసినపుడు సంతసించినట్లు శ్రీవారమృతమయ్యాత్మ దర్శ నమే సర్వతోముఖముగ జేయుచుండిరి. కొంత తడవునకు కష్ట ముగ గ్రామములోనికి పోదలచిరి లేచి గ్రామమువైపు పోపు చుండ వీరిదృష్టిలో నాటిదర్శనము విలక్షణము. నాడు కన్పడిన జనులు విలక్షణులు. (అనగా సర్వము చిదానందైక రసప్లుతమై గోచరింపుచుండెను.) ఎంతో బల్మిగ గ్రామములోనికి పోయిరి. నాటినుండి శ్రీనారాయణగారు నిఖల బ్రహ్మాండ నాయకుని స్వరూపానందాభిన్నముగ ధ్యానింపుచు, ఆనందముగనృత్యము సల్పుచు, అనంతవైభవము ననుభవింపుచు, విలక్షణమగు జ్ఞానోత్తర భక్తితో పూర్ణతమావతారమగు శ్రీకృష్ణ దేవుని యందమితానందము ననుభవింపుచు నిత్య భజనలు సల్పు చుందురు, ఇప్పటికిర్వది నాల్గేండ్ల పూర్వమునుండి. రెండు తప ములు శ్రీనారాయణగారఖండ భగవదన్వేషణ తత్పరులై పడ రానిపాట్లుబడి అహర్నిశలు శ్రమించి మహాయోగులు పొందిన యపరోక్ష పరమానుభవమును చూఅగొనిరి. జీవన్ముక్త సామ్రాజ్య సార్వభౌములైరి. వాటినుండి జగత్ప్రభుదయను గొనియాడుచు సంతతము "రామకృష్ణహరి" అను పూర్ణ విగ్ర హమును పూజింపుచు నిత్యము భజన సల్పుచుండిరి.

ఇకమీద లోకోద్ధారము కొరకు, ఆత్మానుభవామృత, జ్యోతుల వెదజల్లుచు ఆర్తుల నుద్ధరించుచు, అందరిని అనేక రీతుల, సంస్కరింపుచు, భక్తిభావముల ప్రపంచమునకు వెద జల్లుచునే యుండిరి. పిదప శ్రీనారాయణగారు. తనకు గురువై దివ్యస్వరూప సాక్షాత్కారము గావించిన, శ్రీపాండురంగ మూర్తిని, రుక్మిణీదేవిని, జగజ్జననీ జనకులను ముందు మహా

క్షేత్రమున కన్నట్లు తీసుకొని వచ్చుటకై దివ్యక్షేత్రమగు పండరీపురమునకు పోయిరి, అచ్చట విగ్రహములను చేయు దురు. వీరు విగ్రహ సౌందర్య పరీక్ష నిపుణులు. కావున అంతటతిరిగిరి కాని, ఎచటను సులక్షణములుగల విగ్రహములు లభింపవయ్యెను, విగ్రహములకొరకే పర్యటింపుచుండ, మహిపతి మహారాజను మహా ప్రసిద్ధి నొందిన మహానీయుడు నొక మఠమున నున్నాడని తెలిసెను. తెలియుటతోడనే వీరు మహాత్ములయెడ, యాత్రలయెడ, దైవమూర్తులయెడ, ప్రత్యక్ష దైవబుద్ధి కల్గి, బాల్యమునుండి, సహజముగవర్తింతురు, కావున వీరు మరికొంతజనము, మహిపతి మహారాజుగారి శిష్యులను వారి దర్శనమునకై పోయిరి. మహిపతి మహారాజుగారికి శ్రీ నారాయణగారి పరిచయ మెన్నడునులేదు. వీరు, వారి పేరు మాత్రము వినియుండిరి. పూర్ణుడగు మహిపతి మహారాజు వీరిని చూచినంతనే, పరిచయమున్నట్లు పిలచెను. పూర్ణులు, పూర్ణాత్ములను చూచుటతోడనే లజ్జింతురు. పరజాతీయునకు అజాతీయుని గుర్తించుట సులభముకద! మరొకవ్యక్తి నన్నే కావచ్చునని సమీపింపబోవ, నీవుకావు, అతడు రావలయునని శ్రీనారాయణగారిని మరల పిలచెను. వీరు భక్తివినయములతో సమీపమునకు జేరి నమస్కరించి కూర్చునిరి. అప్పుడా మహిపతి మహారాజు, జ్ఞానేశ్వరి వ్రాసిన, తాత్పర్యముగల గీతా ద్వాదశాధ్యాయమును. తనదగ్గరనుండి, చేతగొని, "నాయవా! నీవు ధన్యుడవు. నీయుద్ధారమయ్యెను. ఇదినీకు ప్రసాదముగ నొసగుచున్నాను గ్రహింపుమని" యొసగెను. ఈ జ్ఞానేశ్వరిని వీరు గొని మహానీయుడిచ్చిన ప్రసాదమును కన్నుల కద్దుకొని. నిశ్చేతుకముగ. "మహాత్ములు, చేరిన వారిని కరుణింతురు

గదా!" యని ధన్యభావన చేసుకొనిరి. దీనివలన శ్రీవారు భక్తిని పంచిపెట్టజాలు సవకార మూర్తులని పండరి నాథుడీ మహిపతి మహారాజ రూపమున వచ్చి భగవదభిమత విజ్ఞాన పూర్వక, భక్తిని లోకమున పెల్లి విరియజేసి జీవుల నుద్ధరింపు మని అమోఘ భక్తిమయ గ్రంథమును, కోరకుండగనే ప్రసా దించెనని తేట తెల్లమయ్యెను. నాటినుండి శ్రీవారు ఆ గ్రంథ మును విడచి యుండలేదు. తిరిగి ఆ గ్రంథమును వందల కొల దిగ, ముద్రణచేయించి యాత్రికులకు పంచిపెట్టి భక్తి భావ ములు పెక్కురీతుల, జగమున పెదజల్లిరి.

శ్రీనారాయణగారు మరునటి దినమున విగ్రహముల పెదక, వీధిలోనికి జనిరి. చూడచూడగ, నొక విగ్రహము పూర్తిగాక చేయబడుచుండెను. వానిని జూచి వీరు సౌమ్య కళ్యాణ కళలు ముఖమున తేలుచున్నవని, విగ్రహాముఖమును పరీక్షించి యెంతైన వీనినే తీసుకొన గలవని హృదయమున నిర్ణయమయ్యెను. విగ్రహములు పూర్తి కాలేదని శిల్పకారు డన పూర్తిజేసి రేపే ఇమ్మని శ్రీవారు సమ్మతించిరి. తిరిగి మరునాడు అతనినిజేరి కోరినంత బిలువనిడి, జేరమాడక విగ్ర హముల తీసుకొనిరి. ఇ పాండురంగ రుక్మిణీ విగ్రహముల తీసుకొని ఆంగీరసనామ సంవత్సర, వైశాఖశుద్ధ పంచమినాడు (1962"మే") మరుకూకునకు చేరిరి. రెండవదినమున విగ్రహ ముల స్థాపించుటకు మందిరమొకటి నిర్ణయించుకొని, అందు విగ్రహముల నిలిపిరి. ఇదే సంవత్సరమున ఆషాఢ శుద్ధ ఏకా దశినాడు "ఆషాఢి శ్రీపాండురంగస్వామి వుత్సవము"ను స్వల్ప ముగ ఆరంభించిరి. నిత్యము అవిరామముగ పూజను, భజన

లను సాగింపుచుండిరి. మరుకూకున ఇల్లుచాలని కారణమున కొంత రాయి, కట్టెకొని సిద్ధపరచి "ఇల్లుగట్టు ప్రణాళిక"ల నాలోచింపుచుండిరి.

—: శ్రీ పాండురంగాశ్రమ నిర్మాణము :—

శ్రీవారు వసించు నొక మందిరమున, శ్రీకృష్ణ రాస మండలిగల చిత్రపటము నొక పీఠమున స్థాపించి, రాత్రి గంటి నుండి గం. 12 వరకు కాళ్ళకు గజ్జలు కట్టుకొని విశాలమగు స్థావమేర్పరచు కొని, ఇరువురు శిష్యులు వెంబడినడువ, నృత్యము సలుపుచు భజన సేయుచుండిరి. ఆ భజనమున "అనాధనాథ! దీనబంధో! పాండురంగ! విఠోబా!" యను నీనామము, వానందాంబుధి మగ్నులై లేశమైన విడియములేక, మృదు మధుర కంఠరవముతో భగవానుని తనతో నృత్యము చేయింపు చుండిరా! యన్నట్లు వినిర్మల భక్తి భావ పరవశులై, నిత్యము నృత్యభజన సలుపుచుండిరి. ఈ దివ్యభజన చూడ గ్రామము లోనివారందరు స్త్రీ, పురుషులు భక్తితో వచ్చి వినుచుందురు. పరగ్రామము వారుగూడ, తండోపతండములుగ వచ్చి విని పోవుచుందురు. అందరికి నీ జీవన్ముక్త చూడామణి భజనలు, పాషాణ హృదయులనుగూడ కరిగింపుచున్నవి. వీరి నృత్య భజనము చూచి. దేవలోకమునుండి వచ్చిన అద్భుతమూర్తియా యని అనిమిష దృష్టితో చూడసాగిరి. అప్రయత్నముగ వినువారల నోటినుండిగూడ భగవన్నామము రాదొడగెను. ఏమహా వ్యక్తిని చూచినంత, చూపరులనోట భగవన్నామోచ్చారణ జరుగునో, అతడే మహాపురుషుడు. మహాభక్తుడని గూడ శాస్త్రము చెప్పుచున్నది. అట్లే శ్రీ వా రా య ణ గారిని

చూచువారందరికి భగవన్నామాడరములు నోటనుండి జారుచునే యున్నవి. వీరిఇల్లు వచ్చినవారికి చాలక, వీధిలోకూడ కొందరు నిలచి భజనము వినుచుండిరి. ఇట్లు భజన విధిని గం॥ 12 వరకు పూర్తిచేయుదురు. ఎల్లరు తమతమ ఇండ్లకు పోవుచుందురు. స్త్రీ, పురుషులు భజన వినుట విధిగ నేర్పరుచు కొనిరి, గ్రామీణులు చాలవరకు, వీరినొద్ద నుపదేశమొందినవారే! వీరి మహిమను ఎల్లరు కొనియాడుచుందురు. ఇట్లు శ్రీవారు భజన విధులను నిత్యము సాగింపుచుండిరి. కాని విశ్వరూపము జూపినను దుర్యోధనుడు కృష్ణుని భగవానునిగా గుర్తింపక పోవుటయేగాక నిందించి దోషభాజనుడయ్యెను. అట్లే నారాయణాంశ రూపులగు శ్రీవారిని ద్వేషించు నొక వ్యక్తి యేర్పడెను. అందరు శ్రీవారిని దేవునివలె పూజించి వారి చర్యల నభినందించి, భజనలు విని స్త్రీ, పురుష భేదము లేక ధన్యులగుచుండ, ఇతడుమాత్రము, అసూయ పడ జొచ్చెను. భజన జరుగుచుండ, అందరు వినుచుండ లోనికొక మనిషిని పంపి నితడు వార్త తెలిపెను. అదియేమన:— ఇంత రాత్రివరకు భజన సలుపనేల? స్త్రీ పురుషు లందరు రానేల? అంతయు విపరీతముగ నున్నది, భజన అవసరము లేదు, ఆపివేయవలెనని తెలిపెను?

కాని మహనీయులు లోకముకొరకు దంభము పూని యే పని చేయరు. అది యున్నవారికి భయ ముండుట సహజము. ఆదినుండి లోకరీతి, లోకానువర్తనము, ఈ మహాపురుషునిలో మచ్చునకైన గానరావు. అంతేగాక జగత్పతి ప్రేమతో భజన మొనర్చు వీరు గ్రామ పతికి వెరయుదురా?

ఈ వార్త విని అల్లే భజన సలుపుచుండిరి. ఆవాటి భజన పూర్తియయ్యెను. మరునటి దినమున గూడ వీరు భజనలు సలుపుచుండ సహజముగ నందరు వినమొగిరి. ఆ వ్యక్తి అసూయ మరింత పొడలు సూపజొచ్చెను. వాడు కూడ మరియొక మనిషితో "భజన చేయదగదని" శాసనముగ చెల్పెను. శ్రీ నారాయణగారు నిర్మల మూర్తి గావున అతడు పంపిన వార్త విని స్వామిని గూర్చి "స్వామీ! ఆ వ్యక్తి నీ విడ్డదు గాదా! అతని కీ భజనమున నసూయ లేల కల్పించెదవు? నీ నామరుచి, అతనికిగూడ కల్గించుమని" ప్రార్థించి, భజన సల్పుచువే యుండిరి. వాడుకూడ భజన పూర్తియయ్యెను. మూడవవాడు తిరిగి రాత్రి భజన జరుగుచుండ, అతడు కర దీపిక (ట్యూబ్‌లైటు) లోనికి వేసి వచ్చి "ఇంతరాత్రి భజన యేలచేసెదరు? వలదనెను". అప్పుడు శ్రీ నారాయణగారు "నాయనా! భగవద్భజనము వలదనుట న్యాయమా? చేయ రానివారు చేయకున్నను, చేసెడివారిని జూచి సంతసించక, భజనకు భంగ మొనర్చుట ధర్మమగునా? దీనివలన నెవరికేమి హాని జరుగును? ఇది పెద్ద పట్టణము గాదుగద?" అని వీరు బోధింప, సత్యతేజస్వుల ముందు, దుర్జనుడయినను మాటాడ సాహసింపడు! కావున ఆ వ్యక్తి విని ఏమి అనక వెళ్ళి పోయెను. తిరిగి నాల్గవనాటి భజనకు మరల నాతడు రావలి కానిని పంపి వలదని వాటంక పరచెను. ఎట్లో నాటి భజన పూర్తి గావించి శ్రీ నారాయణగారు గొప్ప మార్పుతో బిట్లు విచారింప దొడగిరి. "భగవద్భజన కీ గ్రామమున వాటంక ములు కలుగుచున్నవి. భజనము లేక నే నుండజాల. భగవన్నామము సాగని గ్రామము నాకేల? ఎచట నా భజనము

నిరాటంకముగ సాగునో, అదే నా గ్రామము. అచ్చటనే నివసింతును. ఈ గ్రామాధికారుల బెదరింపులు గల గ్రామకూపముల నుండ నా కేమి అవసరము? కోట్ల ధనమైనను త్యజించి పోవుదును. కాని స్వామి భజనము లేనిది నేను జీవింపజాలను! నాకు భజన మవిచ్ఛిన్నముగ జరుగుచోటే నాకు కావలయును. బృందావనము, కాశి, చిత్రకూటము మొదలగు స్థానములు కలవు. ఆచట నెవరి యాజ్ఞ నుండబోగు. నా స్వామి భజనమ విరామముగ జరుగు నపకాశముండును. కావున నచ్చటికే పోవుదును. పది ఎట్లయినను ఇక నిచట నొక ఋణమైన నుండనని" సంకల్పించిరి. సత్యహృదయములనుండి వెలిన సంకల్పములకు తిరుగుబా టెన్నడైన నుండునా?

శ్లో॥ "వజ్రాదపి, కఠోరాణి, మృదూని, కుసుమాదపి,
లోకోత్తరాణాం. చేతాంసి, వర్ణితుం, కేనశక్యతే."

(లోకోత్తరులయిన మహనీయుల మనస్సులు, పుష్పముకంటె సుకుమారములు, వజ్రముకంటె కఠినములు, వానిని వర్ణింప నెవరికి తరము?) అన్నట్లు, మన దివ్యపురుషుని హృదయము, స్వతంత్రము. కావున గ్రామము కాదు. పరిపంచ సముదాయమును గూడ తృటిలో తృణప్రాయముగ త్యజింప జాలిన చేవ గల్గి యుండును. శ్రీ వారు తన సంకల్పమును భార్యాదుల కందఱకును తెల్పి నాటిరాత్రి నిద్రించిరి. ఉదయము వఱకే "శ్రీ వారు వెళ్లుదు" రనువార్త గ్రామమెల్ల వ్రాకిపోయెను. ఒకరి నుండొకరి కాబాలగోపాలము శ్రీ నారాయణగారెచ్చటకో వెళ్లుదురటయని చెప్పుకొనుచుండిరి. గృహత్యాగ

మొనర్చి వెళ్లుదురనుమాట యెల్లరి హృదయముల శోభిం
జేసెను. ఎల్లరిట్లు :— "సూర్యుడస్తమించుటతో చీకటివలె మీరు
వెళ్లిన పిదప వందలకు నజ్ఞానపుచీకట్లే గ్రమ్మును. అందరము
భక్తిహీనులమై శోపించిపోదుము. సద్విషయము కలనైన
ఘటించదు." అని దుఃఖంపుచుందురు కాని, శ్రీ నారాయణ
గారి ముందువచ్చి తమ నిర్ణయము దెల్పుకొన నెవ్వడు సాహ
సింపడు. సత్యతేజోమయ ప్రభావులగు మహాత్ముల ముందెవరు
మాటాడుదురు? అందరు తమ ప్రేమ నిర్ణయము తెల్పుకొన
తప్పేమని యనుకొందురే కాని ముందుకువెళ్ళి సాహసముగ
బల్క నొక యడుగైన రాదు. ఎలరు వీరి పోవుటనుగూర్చి
విచారించి శోకించువారే. వీరి యనుగ్రహామృతము నఖిల
పించువారే. ఒక వ్యక్తియే వీరి భజనమున కసహ్యపడిన
మందబుద్ధి. అందరి కాత్మరూపుడైన శ్రీరాముని చర్యలు
వేనోళ్ళ కీర్తింప నొక చాకలివాడు రామపత్నిని శంకించి
దోషముద్ఘాటించినట్లు అతడు వీరు గ్రామము విడిచివెళ్ళునను
వార్త వినినను తన కిష్టమున్నట్లే యుండెను. అందరు
ముందుకువెళ్ళి మాటాడలేక కొంచెము ధైర్యముగ మాటాడ
జాలు నొక వైశ్య వ్యక్తిని ముందిడుకొని యెల్లరు "పోవల"
దను నభిప్రాయము శ్రీ నారాయణగారితో గట్టిగా నివేదించు
కొన నిర్ణయించుకొని యందరు వారింటికి వెళ్ళిరి. అంతకు
పూర్వము శ్రీవారు రేపు ఆదివారమువాడే వెళ్లుదువన్న
నిర్ణయమున నుండిరి. ఈ వచ్చిన జనమునకు ముందున్న
వైశ్యవ్యక్తి శ్రీవారి ముందుకుపోయి "నాయనగారు! మీరు
పోవలదనియే మా యిచ్ఛ. మీరు వెళ్ళితిరేని మా కంతయు
వంధకారమగును. రేపే మీరు పోదురని తెలిసెను. కాని రేపు

ఆదివారము కావున యెల్లుండి సప్తమి సోమవారము పోవలె" నని, మా ప్రేమ గలదని యనెను. శ్రీ నారాయణగారు "మీరన్నట్లు యెల్లుండి సోమవారమునాడే పోదును. మీప్రే మాభిప్రాయము కాదనజాల" నని యన కోరినవాడు వినుచున్న వారలందరు నిర్విణ్ణులయ్యిరి. శ్రీవారి ప్రయాణము గూర్చి వచ్చిన యెల్లరి అభిప్రాయము వారు పోవలదనియే. ముందుబడిన వ్యక్తిఅభిప్రాయముపైతమంతే. ఇట్లేయసవలయు నని తొల్త వారి ముందు కానప్పుడు బయట నిర్ణయించుకొని లోనికి వచ్చిరి. "సోమవారము పోవలయు"నను మాట అనక పూర్వ మితని గుండెలో "మీరు పోవల"దను మాటనే యాడుచున్నది. ఇంతగాక హఠాత్తుగ నితని నోటినుండి ఆ మాట వెడలుట. వినువారందరు ఆశ్చర్యపడుట. శ్రీవారి నుండి "యట్లే చేయుదు"నని ప్రతివచనము వచ్చుట నివి యన్నియు జరిగెను. విని యెల్లరు ముందున్న వ్యక్తినిగూర్చి విసుగుకొనిరి. పిదప నందరు బయటకు వచ్చినపుడు నతనిని "ఇట్లంటివేల? ఎవరీ మాట నమమనిర?"ని యన నతడు "నేనిట్లందు" నని నాకే తెలియక యా మాట నోట వెడలెను. నేమి సేయుదు" నని యన నెల్లరు నుదురు గొట్టుకొని వెళ్ళిపోయిరి. మహాత్ముల సత్య సంకల్పములకు మార్పు కలిగింప దైవమే యూరకున్నపుడు మానవమాత్రు లేమి మార్చగలరు? కావున శ్రీ నారాయణగారి సత్యసంకల్పమునకిక

వ్యతిరేక భంగకర కవాటములేనేలేకుండెను. కావున శ్రీనారా
యణగారి ప్రయాణము సోమవారమున నిర్ణయమయ్యెను.
దివ్యక్షేత్రమగు పాండురం గాశ్రమక్షేత్రము గావించి అప
మాన స్వతంత్ర మహాపురుషస్థితిని శ్రీవారికి చేయార్చదలచు
శ్రీ పాండురంగస్వామి వీరిని వేరొకచోట నెట్లు మార్చగలడు?

ఆ గ్రామీణులలవరిలో నొక గ్రామాధికారి మరల
శ్రీవారిని జేరి "నాయనా? మీరు మా గ్రామము వదలి ఎచ్చ
టికి పోవలదు! మీరు లేక మేముండజాలము" మీ రుందునని
యభయ మిడువరకు నేను భోజనము సేయనని పట్టుదలతో,
సత్యాగ్రహం మొనర్చెను. ఈ మాట విని శ్రీనారాయణ
గారు "ఈ యూరిలో మాత్ర మిక యుండజాలను, నా జగ
త్ప్రభు భజన యవిరామముగ జరుగుచోటనే నిలచెదను. ఇట్టి
నిర్ణయమును మార్చుకొనజాలనని" సత్యాభిప్రాయము వా
రికిలుకు చెప్పిరి. మరల నతడు అయ్యా! " మాగ్రామమున
నుండ కున్నను, ఊరి పొలిమెరలో నెచ్చటనైన తప్పక
మీరుండవలెను.

ఊరుచుట్టున, ఏ ప్రదేశము నచ్చినను, అచ్చట మీరుండ
వచ్చును. అది నాదియైన సంశయమేలేదు. మరెవరిదైన వారికి
నా భూమి బదులుగ నిచ్చి, అది మీకొసంగెదను. ఈ యూరి
సీమలో మాత్రము తప్పక మీరుండవలెను. ఈ మాటకు
సమ్మతించెదుదాక, నేను భోజనము సలుపనను పట్టుదలతో,
నక్కడే కూర్చుండెను. కొంత తడవు విచారించి శ్రీవారు ఆ
పద్ధతికి సమ్మతించి వారికిలుతోకూడ ఊరివెలుపలకు వెళ్ళిరి.
గ్రామమునకు దక్షిణభాగమున, చూచుచువెళ్ళి, ఎచ్చట నిష్ట



పంకముపాటసంస్థ

పడక మూడుమైళ్ళ దూరమువరకు వచ్చిరి. ఇచ్చట నొకచోట నుండనొప్పుకొనిరి. ఆ స్థానమున ఎత్తైన రాళ్లు, గుండ్లు, వృక్షములు, పొదలు గల పీడుసేలను చూచి, సంతసించిరి. దైవయోగమున నా స్థలము వెంబడియున్న పశేలుదై యుండెను. అప్పుడా పశేలు సంతసించి, ఎనిమిదియెకరముల నేలను, శ్రీ నారాయణగారికి దానమొసగి, మీరిచ్చటనుండిన మాకు సంతృప్తియేయని హర్షించెను. ఈ స్థానము "జంగము పడె" "జంగమురాళ్ళు" అని వాడుకయున్నది. ఎనిమిది శతా బ్దముల పూర్వము, ఇది జంగమ మహాధిపతిగాయున్న శ్రీ నారాయణగారిదే యని, ఇదివరకు చరిత్రలో లోకేశ్వరుడు సూచించినట్లు తెలిసెను. కావున పూర్వ సంబంధము ననుస రించి, ఈ స్థానము నచ్చెనని తెలియుచున్నది. ఇటీవల శ్రీగురు దేవునిముఖముననే, ఈ విషయము స్పష్టమయ్యెను. స్థానమును నిర్ణయించి శ్రీవారు తిరిగి గ్రామములోనికి వెళ్ళిరి. గృహము లోని వారినందరినిపిలచి, "స్థలనిర్ణయమయ్యెను. నేనొక్కడనే పోవుదును మీరెవరు, రాజాలరు రావలదు" అని తెల్ప ఇంటి వారెల్ల కన్నీరువిడచి, తొలుత ధర్మపత్నియగు యశోదాదేవి వచ్చి మీరు లేనిచోట మేమెట్లు నిలువగలను ? మీరు నిలచిన నడవియే మాకు మహానగరము, మీరు పోయిన పిదప నేను నిలువగలవా ? ఎంత శ్రమయైనను, ఎన్ని మృగములున్నను చలి మొదలగు బాధ లెన్నియున్నను తప్పక మీరున్నచోట నుండుటే తప్ప మాకిక కోరదగినదేదియులేదు. కావున మీతో రాగలనని తెలిపెను. చంద్రుడు లేక చంద్రిక, యెట్లు నిలచును ? మహాసాధ్వియై, శ్రీవారి కనుసన్నలలో, మెలగి యసూయాది సమానమైనయశోదాదేవి శ్రీవారు లేనిచోట

ఎట్లు నిలచును? ఇట్లుండుటయే మానినీలోకమున కాదర్శము కదా ! ఇక వీరితో కైవల్యమునకెగబ్రాక నిశ్చయించుకొన్న సుభద్రవంటి నర్సమాంబకూడ వచ్చి అన్నయ్యా ! లౌకిక సంబంధములెల్లవదలి సర్వజ్ఞులగు మీదయతో, భగవానునిజేర గోరుకొన్న నేను, మిమ్ముల వీడి ఈ యూర నివసింప నాకేల? ఎచ్చటనయిన భగవత్సేవతో సేకీభవించి, స్వామిని జేరుకొనుటయే నా యాశయము. కావున మీతో నేను కూడ రాగలనని, తన నిర్ణయము తెలిపెను. రాముని పదముల వీడని హనుమన్నవలె, ఈశ్వరుడు కూడ వచ్చెదనని తన దృఢనిర్ణయమును దెలిపెను. ఇట్లు వారి పరివారమంత అరణ్యమున జేర సిద్ధపడెను. తనతో సేకీభవించు కుటుంబము, పదునెలల పిల్లవాడొకడు, పదేండ్ల పిల్లవాడును, వీరిని దీసికొని మరుసూకు నుండి శ్రీ ముఖనామ సం॥ పుష్యమాసమున 1988 జనవరిలో, ఇల్లు గట్ట దెచ్చిన, వాసములు, రాళ్ళు మొదలగు పరికరములన్నియు వదలి వెళ్ళిరి.

శ్రీ నారాయణగారు చిన్న పిల్లలతో ప్రపంచ ఖీతిని పారద్రోలి, సకల లోక చక్రవర్తినే మనమున నిడుకొని, స్వామి దయను ప్రతిపదమున భావింపుచు, ఇదివరకు నిర్ణయించుకొనిన స్థానమున జేరుకొనిరి. ఎటు జూచినను పొదలే, ఒక వైపు యెత్తయిన బండ. మరొక వైపు గొప్పగుండ్లు. ప మూలనుండి యేమి వచ్చునో యని, ఖీతిలునట్లు పరిదేశము లోకదృష్టిలో భయంకరముగ నుండెను. కాని మహాపురుష దృష్టిలో విషమత్వమే లేక, అంతట సౌమ్య కళ తాండవింపు చుండెను. కావున పాములో, తేళ్ళో, వ్యాఘ్రములో అను

భేదగతిలేక, సమానముగ జూచు దివ్యమూర్తులగు శ్రీ నారా
యణగారికి ఎటుజూచిన నటు యానందమే యానందము.
అంతట భగవద్రూపమే గోచరింపుచుండెను. ఇక లోక ప్రతి
బంధము లేమియు, నా స్వామి సేవా ఫలనమున కాటంకము
లేవియు లేవని మరింత సంతసింపుచుండిరి. భగవత్పరతంత్రులై
మహనీయులు లోకశ్రేయంబుల కెన్నడు చిక్కకొనరుకాపున
శ్రీ నారాయణగారొక విలక్షణ స్థలమున చేరుకొనిరి. అచట
నిలువ నీడ లేదు. ఇల్లు, గోడ, గుడిసె నేదియు లేదు. తొలుత
శ్రీ పాండురంగస్వామికి నొక గద్దియను మట్టితో వేసి,
స్వామిని కూర్చుండ చేసిరి. కొంద తడవు భజనను నానంద
ముగ సలిపిరి. పిదప చొప్ప కట్టలతో ఎండిన ఆముదపు కట్ట
లతో చిన్న గుడిసెలు వేసి, అందు చంటిపిల్లలను పరుండ జేసి,
ఒక చోట వంట చేసుకొని, తిని, మరల భజన సలుపుచుండిరి.
భగవద్విషయమగు చర్చ లానందముగ సాగింపుచుండిరి. బుస
బుసలతో సర్పములు చొప్పకట్టలలో దూరుచుగాని, సర్వాత్మ
రూపుడగు మహనీయుని సకలేశ్వరుడగు, పాండురంగని భయ
ముతో సర్పములు,. తమ స్వభావమును మరచిపోయినట్లు,
పిల్లలను, పెద్దలను కరచెనన్నమాట లేదు. శ్రీవారు పామును,
తేలును ఏదేని నిచట చంపవలదని శాసన మొనర్చిరి. ఆశ్రమ
మునకు, పాండురంగాశ్రమ మని నామకరణ మొనర్చిరి.
"క్వభోగమా ప్నోతి న భాగ్యభాగ్జనః" అదృష్టశాలి ఎచ్చట
సైఖమును పొందడు? అన్నట్లు, శ్రీ నారాయణగా రరణ్య
మున మన్నను, వందలకొలది జనము రాదొడగెను. ఉపదేశ
ములు గొనుచుండెను.

—: హరిగంగ :—

ఈ పాండురంగాశ్రమమునకు పశ్చిమ దిశలో, వొక దివ్యమగు తీర్థము గలదు. ఒక శతాబ్దమునుండి ఈచెలిమెను జూచిన భగోటా తెలియుచున్నది. అంతకుపూర్వ మెన్ని శతాబ్దముల క్రిందటిదో తెలియదు. ఈ చెలిమెలో నీరెండిపోవుట ఎన్నడు లేదు. గంగాజలమునకు సాటిగ ఈ జలము మహా మధురమై యొప్పును. నీరు మంచి తేలిక గలిగియుండి, ఎన్ని దినములై నను మురుగకుండును. శ్రీనారాయణగారి చెలిమెను పరికించి ప్రభావితుడపడి, పాండురంగస్వామి యాజ్ఞతో, దీనికి "హరిగంగ" యను నామకరణ మొనర్చిరి. దీనికే, గంగాది నదులకువలె, సంతతము పావనత్వమని శ్రీహారి ముఖమున శాసింపబడియున్నది. దీనిని జలమనకూడదు. గంగయనియే వాడవలెననికూడ శాసనమొనర్చిరి. పవిత్రమైన ఈ తీర్థము పాండురంగాశ్రమమున నెప్పుడు గనపడును.

—: చంద్రభాగ :—

(శ్రీ పాండురంగాశ్రమమునకు వాయవ్యమున, చంద్ర భాగయను పుణ్యతీర్థముండును. ఈ మహాపురుషుని పూర్వ జన్మ ఘట్టమున, జంగమువడెయని లేలుచున్నది. ఇప్పుడు పాండురంగని యాజ్ఞతో "చంద్రభాగ" యయ్యెనని శ్రీహారి సెలవిచ్చిరి. దీనిచుట్టు ఎత్తైన ప్రదేశము కలదు. ఈ ప్రదేశ మున నెచ్చట కావి తోడినను, ఇరువది గజముల లోతున నీరు పుట్టును. చంద్రభాగలో మాత్రము, మూరెడు లోతునకే నీరుకలదు. లోపల నంత యిసుక గలదు. దీని చదరము



ಪ್ರಕೃತಿ

గజమున్నర మాత్రమే. దీని భోగట్టా, ఎనిమిది శతాబ్దముల నుండి తెలియుచున్నది. వీరిచ్చట చేరినది మొదలు చంద్ర భాగా, హరిగంగలోని, గంగను గైకొని పూజాది కృత్యముల సలుపుచుందురు. ఒకవాడు ఒక యువతి నీటిపై పోవుచుండ చిరుతపులి, నిర్భయముగ వెదుకయ్యెను. కాని శ్రీవారి ఆశ్రమమున వ్రతము పట్టినట్లు అచిరుతపులి చూచి వెడలెను గాని కరచుట మరచిపోయెను. ఇట్లు దుష్టమృగములెల్ల చుట్టు దిరుగుచున్నవనువార్తలు తెలియునుగాని, ఆశ్రమములో యభయమే తప్ప భయమునకు తావులేకుండెను. ఇట్లు కొంత కాలము జరిగిన పిదప, కొన్ని వాసములుతెచ్చి, విశాలముగ గుడిసెలు వేయబూనిరి. గోడలపైన వాసములజాపి. పనుల వన్ని జేయజాలిన, శ్రీవారు స్వయముగ మొలలు గొట్టుచు వాసముల స్థాపించుచుండిరి. ఇక గ్రామమున భజనకు భంగ మొనర్చి, వెడలుటకు కారణమైన వ్యక్తి, వీరిచట నుండగ, ఇచ్చట చక్కగ నడచుచున్నదని యసూయ పడజొచ్చెను. పాండురంగాశ్రమమునకు సూటిగ నరక్రోసు దూరమున నివ్యక్తికి భూమికలదు. ఈతడు, మరొక సేవకుడు, ఇద్దరు నిలువబడి చాల దూరమునుండి, ఆశ్రమమును చూడ దొడగిరి. చూచుటతోడ నాశ్రమ క్షేత్రముచుట్టు మెరుపువలె అద్భుతముగ వెలుగుచున్న దివ్యచక్రము తిరుగుచున్నట్లు కనబడెను. వెంటనే కనులు మూతబడి, చీకటి గ్రమ్మి ముందు కదుగైన నిడలేక పోయిరి. రాజాలక, ద్రోహము నప్పటికి మాత్రమున కణచుకొని, అతడు తిరిగి యింటికి పోయెను. శ్రీపాండురంగప్రభువు, సుదర్శనచక్రము ద్రిప్పుచు, మహా పురుషుని యాశ్రమమును రక్షింపుచుండెను. చక్రమును దర్శిం

చిన విషయమును శత్రుపక్షమున జేరినవారే మాకిట్లు జరిగె నని తెలిపిరి. తిరిగి అతడు అమీను సాహెబును జేరి, వీరివిష యమై లేనిపోని తప్పు నారోపించి "ఊరిలో నుండక నడవిలో నున్నాడు, వీరి రక్షణబాధ్యత యెవరిది" మీరు వచ్చి చూడ వలెనని చెప్పి అమీనుసాహెబును ఆశ్రమమునకు తీసుకొని వచ్చెను. అతడు ఆశ్రమమున చేరునప్పటికి శుద్ధ సత్త్వికా ప్రభావము చేరదా ? వచ్చునపు డమకొన్నదొకటి, అచ్చటి వచ్చువరకు బుద్ధిమారి, ఈ పరిదేశము చాల చక్కగాయున్న దని, వారెక్కడనైన నుందురు. ఉండనిమ్ము. మీకేమి ? మీరే వీరిని జాగ్రత్తగ చూడవలెనని, తీసుకువచ్చిన పలకలును చీవాట్లుపెట్టి ఆ యుద్యోగి పోవుచుండెను.

ఒకనాడావ్యక్తి వేరొక ద్రోహము తలపెట్టెను. నిర్దో షులగు మహనీయులయెడ దోషచింతనా పరులకే, దోషము లేకూరును. కాని వారిలో దోషమెట్లుండును? ఒక తురుష్కుని ఆశ్రమమునకు తూర్పు భాగమున కొంత భూమి యుండెను. అతనివద్దకీవ్యక్తి వెళ్ళి "నీకు పాండురంగాశ్రమ మున భూమికలదు. నీభూమి యాశ్రమమున కలసిపోయెను. వారాక్రమించినారు. ఇప్పుడు పాండురంగస్వామి మందిరపు సగభాగమునుండి నీకు భూమి వచ్చును. నీవేల యూర కుందువు. జగడము సేయుమ"ని విపరీతముగ బోధించి అతడు తురకవానిని వెంబడించుకొని ఆశ్రమమునకు వచ్చెను. తురక వాడు నాకు భూమి వచ్చునని వాదింప దానికితడు తోడగు చుండెను. ఇంతటి అసత్యమైన విషయమును లేవెత్తి ద్రోహము తలపెట్టినను, శ్రీనారాయణగారతనిని ద్వేషింపక,

కోపపడక, శాంతముగ నూరకుండెను. శాంత్యమృతమును గ్రోలు మహనీయులు కోప తాప రూప విషము నెంతటి యపాయమునకైనను చేరనీయరు. కావున అతనిని ద్వేషించుటకు బదులుగ నుద్ధరించు నిర్వ్యాజదయను, పూనుకొని అతనిని పిలచి శ్రీవారు ఇట్లు బోధించిరి. "నాయనా ! నీవు మొదటినుండి నాతో వ్యతిరేక భావమును పూనినావు. నీనిర్బంధమునకు, నిన్నేమనక, గ్రామమునేవీడి అరణ్యమున చేరితిని. ఇచ్చటకూడ ఇతరులను లేపనెత్తి, భూమి మీకువచ్చు నని బోధించి ద్రోహముజేయ తలపెట్టుచున్నావు, ఇది నాకు నిజమైన ద్రోహముకాదు. నాకు నీపైన కోపమిసుమంతయు లేదు. ఇచ్చటి భూమికొరకు, ఇట్లు బోధింపకుమని నిన్ను ప్రార్థించుటలేదు. కాని నీపుచేయు అభియోగము, సత్యము కాదు. సత్యరూప భగవానుడు మాత్రము నీచర్యలను కోట్ల కొలది మాపులతో చూచుచున్నాడు. కావున స్వామికి నీభావమును మాత్రము మరుగు పరుపజాలవు, అందువలన, ఈలోకమున, పరలోకమున దీనికి తగిన ఫలము నీకేమి చేకూర్చునో?! స్వామికే తెలియును. జగత్ప్రభువునకు ప్రతికారము చేయబూనినపుడు, రక్షించువాడు, మానవుడెవ్వడుండజాలడు. కావున జగదీశ్వరుని నిగ్రహమునకు గురికాక, ముందు మేలుకొనిన బాగుపడుదువు. లేకున్న సంపూర్ణముగ చెడుదువు. ఇక నీ యిచ్ఛ" అని గంభీరముగ సత్యవిషయమును శ్రీనారాయణగారు ఆ వ్యక్తికి భయతో తెలిపిరి. తెలుపుట తోడనే అతని హృదయ మాలిన్యము పటాపంచలాయెను. శ్రీవారికి సాష్టాంగ నమస్కార మొనర్చి "ఇకమీద మీకు ద్రోహము తలంపను. నా గొప్పతప్పులను మన్నింపుడని"

ప్రార్థించి వీరికి వశవర్తి యయ్యేను. వానినిగూడ శ్రీవారు ప్రేమించుచునే యుండిరి.

ఆశ్రమమున, గుడిసెలు వేసుకొని, ఆ గుడిసెలలో, చంటిపిల్లవానికి పూయలగట్టి పరుండ జేయుదురు. మకొక చోట నెడపిల్ల వాడుచుండును. ఇచట శ్రీనారాయణగారి పరివారములోని వారల కెవ్వరికి భయము లేనేలేదు, ఒకవేళ వచ్చినను వెంటనే మహనీయులు అమృతవాక్యములతో నిట్లు "అమ్మా! ఏమృగమేమిచేయును. మనము వానియెడ క్రూరభావము సలిపినచో, మనకు వానివలన భయము. మనము సౌమ్యభావముజూడ, వనికూడ సౌమ్యముగ ప్రవర్తించునుగద! అన్నిటిలో శ్రీపాండురంగడే కలడు. వానిని నమ్మినవారికి వేటితోడను భయములేదు. భగవానుని భజించుటయే మనకర్తవ్యము" అని ఇట్లు బోధించి, భయమును తొలగింపుచుండిరి. చిట్టిపాప, తొట్టెలలో వాడుకొన పూల బంతివంటివి దానిపై కట్టుదురు. కాని ఆశ్రమమున గుడిసెలో, నొకవాడు, పాము తొట్టెలోని పిల్లవానికి మూరెడు పైభాగ మునకు వచ్చి ప్రేలాడి యుండెను. ఇది తల్లియగు యశోదాదేవి, తండ్రియగు శ్రీవారు మొదలగువారందరు చూచి చెప్పుకొనుటయే గాని కరచునను భయముతో ఆ సర్పమును వెడలగొట్టిరి. తొట్టెలోనుండి పిల్లవానినైనను తీసుకొనిరి. జగత్పరిపూర్ణమే రక్షించునని ధైర్యమును భూని తమ తమ పనులకు పోవుచుందురు. ఆసర్పము దివ్యపురుషుని సంతానమును ముద్దిడవచ్చినట్లు, వచ్చి దానిత్రోవ అదిపోవును. ఇట్లు యుగాంతర చరిత్రములలో మహాపురుషుల ఆశ్రమమున



స్వామివారి ప్రియశిష్యులు

సుందరశాస్త్రిగారు

దుష్టమృగములు వైరభావము వీడియున్నట్లు శ్రీవారి పాండు రంగాశ్రమమునగూడ దుష్టమృగములు వైరభావమును విడిచి కలసి మెలసి యుండుట కనపడుచుండెను. క్షుద్రసత్వకళలతో ఆశ్రమము ప్రకాశించు చుండెను. ఒకనాడు పిల్లలు, పెద్దలు మెలగుచుండు గుడిసెలో పదియెనిమిది పెద్దనల్లతేళ్ళువచ్చెను. కాని వీని నన్నిటిని చూచి కొన్నిటిని తీసివేసి, కొన్నిటిని వాటి దారిని పోనిచ్చి, చంటి పిల్లలతో నిశ్చింతగ రాత్రి నిరాటంకముగ, భజన సలుపుచు, ఆనందమగ్నులై యుండిరి. మరికొన్ని గుడిసెలు వేసుకొనిరి. ఇప్పటికి శ్రీ నారాయణ గారు మహర్షి స్థాన మాక్రమించినట్లు ఆశ్రమమున అనంద జీవనమును గడిపుచుండిరి. ఇకమీద యెందరో, లెక్కలేని శిష్యప్రవరులు వీరి వాశ్రయింప దొడగిరి. కరుణామయులై యెల్లర మన్నింపుచుండిరి.

ఉ ద్ధా ర ము

ఈ సమయమున సుందరశాస్త్రిగారు మా ప్రాంతమున పరిసిద్ధులైనవారు, వీరు తొలుదొలుత ఆత్మసాక్షాత్కారము కొరకు శ్రీ నారాయణగారి వాశ్రయించిరి. అచంచలదైవ విశ్వాసముతో సేవింపుచుండిరి. గురుదేవునకు, దైవబుద్ధితో పరిచర్య సలుపుచుండిరి. అఖండముగ భగవద్విషయమును, శ్రీ నారాయణగారు బోధింపుచుండిరి. ఈ సమయమున శ్రీవారికి శూలనొప్పి తరుణావస్థలో నుండెను. రాత్రి పవలనక యెప్పుడో. శూల ఆరంభమై బాధించు చుండెను. నొప్పి యారంభమగుటతోడనే, సోడా, నిమ్మ రసము, పంచదార పినిని నీటితో కలిపి యిచ్చిన శమించును.

శూల లేచినప్పుడు, శ్రీవారికి వీనిని కలిపి త్రాగునంతటి స్థితి లేకుండెను. కావున యేరాత్రి లేచునోయని, శ్రీవారి సమీప మునసే విడువక భక్తితో సుందరశాస్త్రిగారు పరుండి యుందురు. శూలయారంభమై మూర్ఛిన మాత్రమున, సుందర శాస్త్రిగారు కన్గొని, లేచి అతిత్వరగ సోడా, నిమ్మరసము, పంచదార కలిపి అందించుచుందురు. వెంటనే శమించును. ఇట్లు అహర్నిశలు గురుసేవలో, రామకృష్ణ పరమహంస వద్ద వివేకానందునివలె వర్తిలుచుండిరి. గురువుగారి యాజ్ఞతో కొంతకాలము ఉదయాస్తమయములు చూడక, నెలలకొలది, రామతారక మంత్రరాజము నారు కోట్ల వర కొనర్చిరి. ఇట్లఖండ భగవత్సేవతో, గురుసేవతో హృదయశుద్ధి సొనర్చు కొని, రేయింబవళ్లు శ్రీవారితో యుక్త ప్రశ్నలు సలిపి, మహా శ్రద్ధతో తత్త్వబోధము వినుచుండిరి. వినివిని జాగుగ మనన మొనర్చి సుందరశాస్త్రిగారు, తత్త్వసాక్షాత్కార భాగ్యము నందిరి. ఈ సుందరశాస్త్రిగారి, మూడునెలల పసిపాపతో దైవమాత్రమున నవిచలిత లక్ష్యముతో, తమ్ముడు మొదలగు వారందరు, భగవన్నామమొనర్చుచు, శ్రీ విఠ్ఠల దినము పండ్రెండుమైళ్ళు నడచి, పండరియాత్రకై వెళ్ళిరి. ప్రతి ముందుకు పోవుచుందురు. ఇన్ని దినము లందరు ఒక పూటయే భోజన మొనర్చుచుండిరి. ఇట్లు మూడు మాసములు పండరి యాత్రకు వెళ్ళి, శ్రీ స్వామి దయను పొంది తిరిగి ఈ పద్ధతితోనే, పాండురంగాశ్రమమును చేరుకొనిరి. అమోఘ భక్తి విశ్వాస, విజ్ఞానములతో శ్రీ సుందరశాస్త్రిగారు ఈశ్వ రాధీన విచిత్ర జీవనము సికింద్రాబాదులో, గడపుచుండిరి.

ప్రతినిత్య మాదాయమేమియు చూపరులకగుపడగు. కాని, పూటకు ముప్పదిమంది యతిథులతో భోజన మొనర్చు భాగ్య వంతులై, చండీ యాగాది దైవోత్సవముల వేలకొలది ధనముతో ఎన్నో ధర్మకార్యముల నొనర్చి యిప్పటికి లీలగా, మహోత్థ్యము సాగింపుచున్నారు. అనుభవజ్ఞులగు వారికీ విషయము అతిశయోక్తి కాదు. శ్రీ శ్రీనారాయణగారి శిష్యప్రవరులగు, సుందరశాస్త్రిగారె దైవ విజ్ఞాన పూర్ణులై, జీవన్ముక్తసోధమును జేరియుండ, శ్రీవారి మహా మహిమను, ఏమని కొనియాడుదును ?

ఒకమారు శ్రీ నారాయణగారిని అధ్యక్షులనుగా నిర్ణయించుకొని, సభలు జరుప వేర్పాటు జేసుకొనిరి. సభా సన్నివేశము, తొలుత ఆశ్రమ స్థానమున జరుగవలెనని నిశ్చయము జరిగి, పదముగ్గురు సభ్యులు సభకు వచ్చుటకు నిర్ణయింపబడిరి. ఇక శ్రీవారి కిప్పుడే ఆశ్రమము జేరిన క్రొత్త దినములుగదా! సభ్యులు పదముగ్గురయినను, ఇంకను ప్రేషకులు రావచ్చునని శ్రీ నారాయణగారు, పదిది మందికి తగిన వస్తుసామాగ్రిని కల్పన చేసుకొనిరి. సభాసన్నివేశ దినము వచ్చెను. నాడు కొంచెము ప్రొద్దువరకు, పదముగ్గురేల? పదిహైదు వందల మంది, తలవని తలంపుగా నొక్కుమ్మడి దిగిరి. ఇక యీ ఘట్టమునకు తట్టుకొన, శాశ్వతలేక సామాన్య సంసారులు ఒక్కరెట్టువ ప్రాణము విడువ వలసినదే.

కాని మహాపురుషుని యాజమాన్యముగల సభా సన్నివేశము విచిత్రముగ నిర్వహింపబడును. అంత వెంటనే యొకడు, భాగ్యనగరమునకు వెళ్ళి, బంగారుతీవెలను బియ్యము

తెచ్చెను. అన్నము దినువారి ఆశ్చర్యము చెప్పనలవిగాదు. కేవలము వారి దృష్టి విత్తము మీదనే. ఇక యింతమందికి నీ రెక్కడ తెచ్చిరని, అందరు నాశ్చర్యపడిరి. ఒక బావియైనను త్రవ్వలేదు. ప్రక్కన యెక్కడ చెరువు లేదు. వీరికి కొత్తగ వచ్చిన దినమున. అన్న మున్నను పానీయము లేనికొరతకు, నూరుకొనువా డెవడు ? ఇట్టి విషమ పరిస్థితికి, మహాపురుషుని పరీక్షింపజాలునా ? విచారింప, నింతక్లిష్టముగ కన్పడినను, సత్పురుషులు దలంచిన కార్యనిర్వహణ మవలీలగ సాగుము. కావున చంద్రభాగలో మూడు చెలిమలు తోడిరి. ఆ చెలిమెలలో ఒక చెలిమే ఇంత జనమునకు స్నానమునకు, ఒక చెలిమే త్రాగుటకు, మరియొకటి వంట మొదలగువానికి ఉపయోగపడెను.

ఇంత జనమునకు మూడు చెలిమెలు జలమునందింప గలుగుట కెవ్వని సంకల్ప బలము ? ఇందరి వంట కెవ్వరు ? అన, ఒక బ్రాహ్మణుడు అప్పుడే తన భార్య ప్రసూతికున్న దని పోవుటకు త్వరపడెను. ఇంతలో శ్రీ నారాయణగారి విషయము విని, "నాయనా ! నీ వింత త్వరగా జను కారణమేమి ? ప్రసూతి విషయమందువా ? అటులయిన ఇచ్చటగల స్వామి నచ్చట లేడా ? నీవు లేకున్నను, వున్నను రక్షించువాడు పరిపూర్ణేకచా !" అని యనునంత వా బ్రాహ్మణు డాగిపోయెను, ఈ మూడుదినములు స్త్రీ పురుష లనక, నందరు తమంతట తామే యీ కార్యములో పాల్గొని నిర్వహింపు చుండిరి. మూడు దినములు పూర్తియైన పిదప నా బ్రాహ్మణుని భార్య ప్రసవించెనని, ఆరోగ్యముగ నున్నదని, సుఖముగ

మొగ శిశువు జనించెనని వార్త వచ్చెను. శ్రీవారన్నట్లు సుఖముగా ప్రసూతి జరిగినందులకు సంతోషించి, తన కొడుకునకు స్వామి నామము పెట్టుకొనెను. మరొక విషయ మేమన, సభాసదులు కూర్చునుటకు నొక పందిరి వేసిరి. ఆ పందిరి మూడవ దినమున విప్పివేయునపుడు యేబది సర్పములు నా పందిరినుండిదూకెను. ఒక సర్పమైనను నెవ్వరిని కాకక వెళ్లి చనిపోయెను, అవియును సభలో పాల్గొనచ్చినట్లే వచ్చి, తిరిగి తమతమ బిలములకు వెళ్లెను. వానిపైన నొక్కడును క్రర విగర నధికారము లేదు. హింస కిచట తావే లేదు. అందరికి ఆశ్చర్యమే. సర్పములకు గూడ నియతి గావించిన అలౌకిక శక్తి ప్రభావము అందరికి అనుభవ మయ్యెనుగాని తెలుసుకొనువా డెవడు ? జగద్విభునితో సేకీభవించియున్న శ్రీవారాయణగారే యెరుగుదురు. ఇట్లు సభా సన్నివేశము పూర్తి యయ్యెను.

సంతానము

ఇక మహనీయుల సంతానమును పరికింతము. మహనీయులు జగత్ప్రభుని కళావతారులై, పుడమిపై యవతరింతురు. కావున నసాధారణముగ జగములకు కల్యాణము గూర్తురు. అట్టివారి సంతానము కూడ స్వామియంశరూపమై యుండును. శ్రీవారి కళావతారులను శ్రీ జగదీశులనవలెను. ఇక వారికి గలుగు సంతానము నంశరూపమనుటలో సందేహమేమి ? నిలచిన ప్రథమ సంతానము పురుషుడు. ఇతనికి విశ్వనాథుడను పేరుపెట్టిరి, ఇతడు సిద్ధజన్ముడు ఇతనికి దృఢమగు భగవద్విశ్వాసము కలదు. మంచి మనస్థైర్యము, సహజ త్యాగ

శీలము, గాంభీర్యము, ఇవి తెచ్చి పెట్టికొనునట్లుగాక, స్వాభావికములుగనుండెను. మూడవ సం॥ నుండీతనికి జరిగినవాటి విషయమై జ్ఞాపకశక్తి యుండెను. లోకమున ఏడెనిమిదివయస్సు నుండికూడ పిల్లలకు జ్ఞాపకశక్తియుండదు, అట్లుగాక, జ్ఞాపకశక్తి మూడవయేటినుండియే మేల్కొనుటలో, అవిస్మృత విజ్ఞానమితనిలో సహజమై యున్నదని, నిర్ణయమగును. ఎనిమిదేండ్ల ప్రాయము వచ్చెను. గర్భాష్టమ వత్సరమున బ్రాహ్మణునకు పనయనము చేయదగిన కాలమని శ్రీవారితని కుపనయనము చేయ సంకల్పించిరి, వీరి సంకల్పమునకు జగన్నాథుడే నిరీక్షించును. సంకల్పిత కార్యమును, వేవెపుడు నెరవేర్తునని జగత్ప్రభువే యాశాటపడును. వీరు సంకల్పించుట తోడనే, నలుమూలల వ్యాపించెను. ఇక అందరికి వీరి యవసరసమయమున పాటు బడవలెనని, వీరుచేయు కార్యములలో స్థానమును సంపాదించుకొనవలెనని, అజ్ఞాతమగు నొక ఈర్ష్య ప్రతివానిలో సహజమై యుండెను. అప్పుడే వివాహముకూడ జరపడెను. వీరి నివాసమాళ్వారిమమున, వివాహసామగ్రి, సంభారము మరుకూకులో, ఎందుకన 'ఈ దేవుడున్న చోట నెప్పుడు జాతరయే. పనిచేయు వ్యక్తులకు, వచ్చినవారికి చేసి పెట్టుటలోనే, కాలము సరిపోవును. ఇక వివాహ సంభారమెట్లు జరుగును ? అని వీరి నాశ్రమమున నుండవేడిరి. ఇట్లైన, గ్రామమున వీరి యధ్యక్షతలేని సంభారమెట్లుసాగును ? అందుకని వీరు వారమున కొకసారి యూరిలోనికి వెళ్ళుదురు. సిద్ధపరచిన సామగ్రినిచూచి, చేయదగిన పనుల దెల్పుచుందురు. తెల్పినపు డింటివారేకాదు. గ్రామస్థులందరు వీరిసోట నేమి

వచ్చునని ఎదిరి చూతురు. చెప్పినట్లు కార్యముల వెరవేర్చు చుందురు. త్వరగా చేయవలెనని శాసనముకాదు. మరి ప్రభో ధముకూడ లేదు. వీరి సంకల్ప బలమె అందరి హృదయ రంగములలో జేరి ప్రేరేపించుచుండును. అందరు నాడువారే. కాని అసూత్రీము నెవ్వరు కానరు. తిర్గి వీరాశ్రమమునకు వచ్చుచుందురు. ఈ సంభారమున నొకవ్యక్తి తెచ్చిపోసిన మూడుపుట్ల బియ్యమును శ్రీవారుచూచి చేతగొని "వాయనా! ఇవి కొంచెము మాకలు కలసియున్నవి." అని సహజముగ పలికి ఇంతలో వేరొక ఇంటికి పోయిరి. వీరా ఇంటికి పోయి వచ్చునంతలో నొక్కుమ్మడి చాలా జనము గుమిగూడి ఒక మూల బియ్యము, మరొక మోల మాకలు. పోసి, సిద్ధపరచిరి. ఇట్లు యంత్రముల కంటె వేగముగ మానవ మనోయంత్రీ ములు, ప్రభు ప్రేరితములై, స్వయముగ ప్రవర్తింపుచుండెను. గ్రామములోనివారందరు కూలిమనిషి అవసరములేక ప్రేమ, గౌరవములతో పెండ్లికి వలయు పనుల సలుపుచుండిరి. ఇట్లు చేయగా, ఉపనయన వివాహాముల సామగ్రిని సిద్ధపరచు వరకు పాల్గునెలలు పట్టెను. అరువై పల్లాల బియ్యము సామగ్రిని సిద్ధ పరచువరకు, మూడు కూళ్ళు పట్టెను. ముహూర్త సమ యము సమీపించెను. పత్రీకలు కనబడిన వారికిచ్చుటతోడ అదే మహా గౌరవావ్వానుని సంతసించి, వేలకొలది జనము వేగముగా వచ్చుచుండెను. ఎందులకు పోవలయునను తలం పెవ్వనికిని కలుగదు. పెండ్లిజనమును సత్కరింప జరుగు పనుల పర్యవేక్షణ జేయుటకే నలుబదిమంది తమంతట తాము నిర్ణ యించుకొనిరి. ఇక పనిచేయువారు వందలమంది. ఇంటి ముందు శుభమంటపము వేసి దానిపైన మరియొక మంటపము

జేసి, దానిపై నగారా మ్రోగుచుండును. వూరిలో నొకవాడ మొత్తము వచ్చినవారి నివాసమునకు నిర్ణయింప బడెను. అవాడ పెండ్లి పందిళ్ళతో నిండెను. శ్రీవారి ఇంటి పెండ్లికి తమ ఇండ్లనుండు తామే పందిళ్లు వేసుకొని, వాడ లను పందిళ్లతో నింపిరి. ఈ వైభవమును జూచి జనులందరును "ఇది మహారాజ వివాహమా?" అని యూహించిరికాని గాదు. ఎందుకన రాజకార్యములు జనులు భయముతో సల్పుదురు. ఇచ్చట కేవలము భయమేనా! ప్రేమ, భయము, శ్రద్ధ, భక్తి వానికి ఈకార్యమందొకరుచి, ఎల్లరును ఇష్టిభావముతో జరుపు చున్న పనియిది. కావున మహాపురుషులలో, మహారాజుల సౌరు అని చెప్పుకొన వచ్చును. వేలజనముతో కార్యము జరుగు చుండ నిందొక్కనికి లోపము కొంతమైనను రాకూడదని శ్రీవారి యాశయము. ఇట్టి యాశయము నందరు పూర్తిజేసి వారి దయకు పాత్రులము కావలెనని తలంపుచుందురు. శ్రీనారాయణగారు తనపుత్రుని యుపనయనమునే గాక ఇందులో నిద్దరు వైష్ణవకుమారుల యుపనయనము కూడ నెర వేర్చిరి. వారు చేయు ప్రాపంచిక కార్యములు గూడ భగవ త్కార పరమార్థ లక్ష్యములేక ఒక్కటియును జరుగలేదు.

ఒకమారు బ్రాహ్మణుల పంక్తి పదియైదువందల జనము భోజనము సల్పుచుండెను. అందొక బ్రాహ్మణుడు ఉపదేశాలు మొదలగువానితో కొందరిలో గౌరవింపబడెడువాడు. కాని హృదయ సంప్కారములేని గురుత్వము తమకే ముప్పు. ఇట్టి జ్ఞానమండిన జ్ఞానియే యగును. ఆ బ్రాహ్మణుడు వడ్డనలో చల్ల తీసికొని వచ్చుసరికి ఉహూ! వాకు వద్దు పెరుగు కావలె

నని వెనుకకు జరిగెను. ఇంత పంక్తిలో పెరుగు కొనుకు సాసించుట నతనిది తప్పే యైనను "ఎవరికిపై నను వస్తు లోపము మర్యాదాలోపము మనచేత జరుగవల"దని శ్రీ వారి యాశయము. కావున పీరి నోట పెరుగు, అనుమాట వెలువడినతోడనే పెరుగు పెరుగని ఒకని నోటినుండి యొకని నోటికి వార్త పోరి తుదకొకడు నొక యింటిలో జొచ్చి వారి పడుగక యే ఉట్టిపీది పెరుగుబుడ్డిని తెచ్చి యా బ్రాహ్మణు నకు పోసెను. పెండ్లిలో పెరుగందినందులకు నతడు పెరుగును గోరినందులకు నందరు విస్మయపడిరి. మరొకసారి యతడే "మా కుపహారము సరిగ రాలేద"నిన వార్త శ్రీ నారాయణ గారి చెవిన బడెను. మంచి సహనబుద్ధితో వీరొక పళ్ళెమున అన్ని విధముల నుపహారము నింపుకొని వానిపై గుడ్డ వేసి కొని మంగళవాద్యములతో నతడున్న బసలోనికి పోయిరి. అతనిముందు ఈ పళ్లెములనుంచి వీరు దీర్ఘదండ ప్రణామ మాచరించి "ఉమించు" మనిరి. ఇట్లు వీరు చేయుటతో వార లందరి ముఖములు వెల వెలబోయెను. సహజముగ ననుకున్న మాటకు వీరిట్లు జేసిరి. "శ్రమపెట్టిన వారలమైతిమిగదా" యని యవమానమునకు తలవంచుకొని మరి పూటతో నందరి కంటె ముందా బ్రాహ్మణుడు వచ్చుచుండెను. ఇట్లు అలౌకిక దివ్య మర్యాదాభావముతో నడపుచుండిరి.

ఇక యుపనయనము తర్వాత వెంటనే వివాహమునకు తరలిపోవ వెంచిరి. అప్పుడు రెండెద్దుల బండ్లే యెక్కువ ఉండెను. ఇందరు జనులు తరలిపోవుటకు మూట పదారు బండ్లు వెడలెను. అన్ని బండ్లముందు శ్రీ నారాయణగారి బండి;


పోవలెను. వీరి బండి ముందు లేకున్న నందరు పందెములో "మేము ముందు మేము ముంద"ని త్వరపడుదురని వీరు మిట్టపల్లముల జూచుచు పోవుచుండ మార్గ మధ్యమున నెవ్వరి బండిలో పిల్ల లేడ్చినను విమర్శించెదువారు.

"ఏల ఏడ్చుచుండిరి ? కావలసినదేమి? ఆహారమా లేపాలా? అని అడిగిన", వెంట పాలు, పెరుగు ఆహారవస్తువులు మొదలగునవి వుంచుకొని యేదికావలెనన నది ఇచ్చి పిల్లలను శాంతపరచి తరువాత సాగిపోవుచుండిరి. వివాహమగు గ్రామమునకు చేరిరి. పిల్లవైపువారు సామాన్యముగ రెండు, మూడు ఇండ్లు విడిదికి సిద్ధపరచిరి. కాని వచ్చిన జనము అంతలో నిముడువారా! వేలజనమయ్యెను! గ్రామమునింతజనముతో ఒక గంటసేపు కొంత అలజడి సొందెను. ఎవరికెవరు చెప్పవలెను! శ్రీ నారాయణగారివైపు, వారికిగల జగత్ప్రభువే అందరిలో కలడు. కావున వేరే పరిచయమెందులకు? వెంటనే గ్రామీణులందరు ఎవరింటి సమీపస్థులకు వారు, తమ ఇంటిలో వసతి చేసి, అందరి నిమిడించుకొనిరి. అలజడి మొత్తము తగ్గెను. పెండ్లింటితో భోజనము సల్పువారు బ్రాహ్మణులే తప్ప మిగిలిన ఇతర జనమునకు శ్రీవారి విడిదిలోనే భోజనము. అందువలన వీరికి మరొక రెండు వివాహముల వ్యయమిచ్చట జరిగెను. ఇట్లని వీరికి వైషమ్యము లేక మరింత సంతసమయ్యెను. ప్రక్కయూరివారుగూడ, వీరికి వలయు వస్తువులు కనుగొని పంపుచుండిరి. ఇంతలో పెండ్లివారికి గడ్డి అయిపోయెను. ఇంతింత సరిపోవునా ! తిరిగి వామిడిగడ్డి వీరే పంపిరి. వీరు "ఒక్క మనకేల? ఆ పెండ్లివారికిగూడ, లోపము

శ్రమ కాకూడదని", అచ్చటికి గూడ వీరివై పునుండి కొరత బడిన వస్తువు లందింపబడుచుండెను. ఇంతకు శ్రీ వారాయణ గారి దివ్యహృదయమున, పుత్ర వివాహమను సంతోషము గాదు. కాని "ఈ నిమిత్తముగ వేలజనము వచ్చెనుగద! అందరికి భోజనాది సత్కారముల సల్పుట, భూత తృప్తిరూప మగు స్వామి సేవయే యని" ఎందరు వచ్చినను కలతబడక, సంతోషనిర్భరులై యున్నారు. ఇందరికి యథార్థముగ హర్షము కలిగించుపని హృదయేశ్వరునిదే. స్వామియే ఒక్కొక్క వ్యక్తికి ఇంతటి సముల్లాసమును కార్యమున ప్రభువు కల్గించు చుండెనుగదా! అని వివాహ కార్యమున స్వకీయములేక, దీనికి పరులై, స్వామి విలాసమని మహానందపడుచుండిరి. నిజముగ మహనీయులవలన జరుగు లౌకిక కార్యములు సహితము, వారల దివ్యభావానుసారముగ అలౌకికములే యగును. ఏలన "వ్యక్తులలో మమతా, రహితులై యున్నందువలన, జరుగు కార్యవిషయమై, హృదయమున ఆసక్తి లేశములేదు. కావున యుద్దేశము పవిత్రమై, స్వార్థరహితమైయుండును. అందువలన జరిగినదంతా పరమార్థమే యగును. ఇట్లు చేయవలెనని శ్రీవారి నమకరింప, ప్రయత్నించినను ఇంత నిర్విఘ్నముగ, విజయవంతముగ ఏ ఇతరులకైనను సాధ్యమగునా? ఇట్లు జరుగ కారణము, "అసీమ పరాత్మ పదముతో ఏకమైయున్న శ్రీవారి విశాలభావము, ఇట్టి భావమున కాంచి, వెంబడించు

విశ్వప్రభువు ప్రయోజనమున ఉత్సవమూర్తియైయున్న, అదృష్టశాలియగు విశ్వనాధశర్మయు, ఇన్నిటి సమావేశమే అని" తెలుపబడుచుండెను. ప్రయోజనము మొత్తము పరియైదు దినములు జరిగెను. అరువది పల్లాల వియ్యముతో సమాప్తి యయ్యెను.

ఈ విశ్వనాధశర్మకు, పంక్రెండేండ్లపాప్రియయన, నొక భూతలఋణముండెను. అదెట్లన అతడు నిద్రపోయిన పిదప రెండు మూడు దినముల కొకమారు "కెవ్వున కేకవేయుచుండును. కేకను వినువారికి "జల్లు" మనిపించి గొప్ప భీతిని కలిగింపుచుండెను. ఇట్టి పరిస్థితిలో నొకనాడు అప్రయత్నముగ నైవమే అభిమానించి, ఇతనికి దివ్యఋణ ప్రసాదించెను. అదెట్లన "శ్రీనారాయణగారు, స్వప్నమున వచ్చి ఒక యంత్రమును ఎటు జూసెడు వెడల్పున వెండిరేకుతో నిర్మించి తెచ్చిరి. అందు తళ, తళ మెరియుచున్న బంగారు రేఖలతో, చెక్కబడిన బీజాక్షరము లన్నియుండెను. అట్టి యంత్రమును చేతబట్టుకొని శ్రీవారు "ఇటురమ్ము, నీకు యంత్రము గట్టెదవ"ని పిలువ, ఇతడు పోయి దగ్గర నిలచెను. ఆ యంత్రమును మెడకు కట్టగా మెడనుండి బొడ్డువరకు ఆయంత్ర మావరించెను. విశ్వనాధశర్మ తలయొంచి ఆ యంత్రమును చూచుకొన శరీరమున, చర్మములోనికి నదిమిడి పోయెను. అట్లిమిడిపోయినను, అక్షరములు చర్మములోనుండి ఇతని కగుపడుచునే



(శ్రీ నారాయణరావు కుమారుడు

విశ్వనాథశర్మ

యుండెను. అంత మేల్కాంచెను. "అప్పటినుండి విశ్వనాధ శర్మకు" కావలయునని మంత్రకారులతో పోటీ సల్పినను ఎవ్వని మంత్ర, తంత్ర ప్రయోగములు నితనిపై పారకుండెను."

విశ్వనాధశర్మ యొకనాడు ఆశ్రమమున సౌధముపై పడుకొని తలక్రిందినుండి చెయ్యిని వెనకకు సాచి యుంచెను. నిద్రలో నితడుండ నొక పెద్దసర్పము నితని యరచేతి మీదినుండి పారిపోయినట్లు గోచరించెను. ఇంతలో మేల్కాంచి చూడ సర్పముజారిన చెయ్యికి చాలనొప్పిగల్గి "అబ్బ? ఎంత సర్ప"మని యనుకొనుచు చేయినల్పుకొనుచు లేచి చుట్టు ప్రక్కల వెదకెను. ఎక్కడ యేమిలేదు. తిరిగి నిద్రించెను. పిదప నదియే స్వప్నమిట్లుబడెను. ఆ సర్ప మెచ్చట నున్నదో? ఎంతటి ఘనసర్పమో? "పారినంత మాత్రమున నొప్పిగల్గె" నని స్వప్నమునసే వెదకుచుండ వంటశాలలో నొకవైపు ఫణములు రెండు జానెల వెడల్పుతో విప్పి రెండుజారల పొడవుతో వా ఘనసర్ప మితనికి కన్పడెను, కన్పడిన పిదప "నిదియే కావచ్చునా చేతినుండి పారినది" అని యనుకొని పడమరవైపు జూడ పార్వతీ శంకరులు ప్రత్యక్షముగ పరికట మయ్యిరి. శంకరునకు భుజములకు మణికట్టులకు మధ్యభాగమున నన్ని యాభరణములు గన్పడుచున్నవి. కాని, మెడలో మాత్రము సర్పము లేకపోవుట జూచి విశ్వనాధశర్మ "ఇదియే సర్పము మెడలోనిదికావచ్చు" నని గుర్తించెను. కన్పడిన శంకరునకు నమస్కారము జేయక జూచుచునే నిలచెను. ఇంతలో శంకరపరిషు వితనిని 'రమ్మ'ని సంజ్ఞ జేయ నితడు

వెళ్ళి యపుడు నమస్కరించి నిలచినంత నాసర్పము త్వరగా వచ్చి శంకరదేవుని మెడను జుట్టి ఫణముపిప్పి నిలచెను. అపుడు శంకరదేవుడు. విశ్వనాధ శర్మతో నిట్లనెను. "నాయన ! నీకు నాగమంత్ర ముపదేశింతును. ఈ మంత్రమూలమున సర్ప బాధలు నేమియు నిన్నంటవు. మరియు నన్నిట నీకుమించిద" ని తెలిపి కుడిచెవిలో సర్పమంత్రముపదేశించెను. "నాయన! ఈ సర్పమును కూడ నీకొసంగెద దీని నీ మంత్రముతో పూజింపు"మని యా మెడలోని సర్పము నొక తీగెల పెట్టెలో జేర్చి చేతికిచ్చెను. ఆ సర్పము శరీరభాగములు తళతళ మెఱ పులతో తీవెల సందులనుండి వెలికి యించుక వచ్చినట్లు గూడ నుండెను. దానినితడు చేతగ్రహించి మేల్కాంచెను. అప్పటి నుండి నాగేశ్వరపూజ నితడు నా మూలమంత్రముతో జేయు చుండును. ఇతడు చేయ కెవ్వరైన నశ్రద్ధగ పూజ జరిపిరేని వెంటనే ఇతనికి స్వప్నమున గోచరింపుచుండును.

విశ్వనాధశర్మకు పదునెన్మిదిర్వదియేండ్ల ప్రాయమున శైవ విశ్వాసఘటన మొకటిజ్ఞాతము. రజాకార్ల దాడీసమ యము వచ్చినప్పుడు జనులు తమతమయిండ్లు వదలి ధనమంత నిచ్చటనే దాచుకొనిరి. కమ్యూనిష్టులకు రజాకార్లకు సమాన స్థానముగ నాశ్రమ మాశ్రయమై యుండెను. ఒక జాగీర్దార్ ఆశ్రమ విరోధియై యుండెను. అతడు దుర్బోధలొనర్చి కొన్ని పన్నాగములతో ఈ విశ్వనాధశర్మను జంపవలె"నని రజాకార్ గణమునుసిద్ధపఱిచెను. ఎరుగక యితడా యూరికి పోయెను. పోవుటతోడ వా రజాకార్ సంఘ మితనిని ముట్టడించెను. ఇతనిని మధ్యలో నిల్పి యెన్మిదాయుధముల వెనమండ్రి

గురు గుండెలోనికి పెట్టి చంపుదుమని బెదరింపుచుండిరి. అప్పు డితనిగుండెలో కదలిక యే లేదు. కండ్లలో నీరులేదు. హృద యమున లేశమైన భయము పుట్టలేదు. ఇట్టి సమయమున నితడు తనలో నిట్లనుకొనెను "స్వామి! నిన్ను మరువ నీయ కుము. నాకెప్పుడు మరణమనునది తప్పదుకదా! నీ ఇచ్ఛ పుండినట్లు నడిపించుము. నిన్ను విశ్వసించిన, నన్ను విడవకు మని ప్రార్థించుకొనెను."అప్పుడువారు బెబ్బులులవలె, ఇప్పుడే చంపుదుము ఏమందువు?" అని యన ఇతడు "చంపుదుమని బెదరింపులేల మీ ఇచ్ఛవచ్చినట్లు సాహసింపుడని ఇతడనెను, వారుమరల "ఇప్పుడు మీ దేవుడు నిన్ను కాపాడగలడా? యని" అన నితడు "అవును తప్పక కాపాడును, నాదేవుడు నన్ను కాపాడునపుడు మీరు గర్వంత పని చేయలేరు. మీ ఆయుధములు వట్టి బూరలగును" అని ధైర్యముతో ప్రత్యు త్తరమిచ్చెను. ఇదివిని వారు 'ఏమి ఇతని గుండెధైర్యము ఇంతటి అపాయమున నైతము గర్వంత భయమొందడుగదా! అని యాశ్చర్యపడి వారికి వారే తమతమ ఆయుధముల నుప సంహరించుకొనిరి. అపార మహిమాన్వితులగు శ్రీవారి సంతానము తదనురూపముగ నుండదా?! సింగమునకు లేళ్లు జన్మించునా?! కావున సహజమైన భగవిశ్వాసము, మంచి ధైర్యము విశ్వనాథ శర్మలో గోచరింపుచుండును. ఒకనాడిత డొక గట్టుమీదకు పోయెను. తోడమరొకడు వుండెను. ఇద్దరు మాట్లాడుకొనుచుండ ఇంచుక చీకటి అవరించెను. ఇతనికి కన పడునట్లు ఎదుటగల వ్యక్తి చాటునుండి ఒక భూదారివలె నొకటి గట్టెక్కుచు గుడ్డను మీదకు తీసుకొని వచ్చు చుండెను. దీనినితడు స్పష్టముగ చూచెనుగాని, ఎదుటివ్యక్తి

చూడడు. ఇతని మనసులో "ఇదేమి ? ఎంతటి అధమ స్త్రీ యినను, ఇంత లజ్జా విహీనముగ రాగల్గునా !? అదేగాక గార్హస్థ్రీలు ఇట్టి చీకటి సమయమున గట్టుమీదకు నిర్భయముగ ఎవరు వత్తురు ?" అని అనుకొనుచుండ కొంతదూరమున నా స్త్రీ మలవిసర్జనకు కూర్చుండెను. ఈ విపరీత చర్యతో ఇది దయ్యమేయని, నిర్ణయించి, ఒకకట్ట తీసుకొని పోయెను. పోవుపరకారూపములేదు. అయినను నా కట్టతో కూర్చున్న స్థలమున బాదసాగెను. బాదుచున్నకొలది 'అమ్మా ! అబ్బా!' అని మూలుగుచు ఇంకరాను పోవుదును కొట్టకుమని ప్రార్థించి ఛాయవలె గట్టును దిగిపోయెను. ఇట్లు ఇతడు చిరుతపులి మొదలగు దుష్టజంతువుల చూచినను, సాగనంపుచుండెను. ఇట్లు విశ్వనాథశర్మ త్యాగ, సహన పరోపకార సద్గుణములతో ఈశ్వర విజ్ఞానము గల్గి యొప్పును.

ఇక రెండవవాడు విశలుడను పేర బరగుచుండెను. ఇతడు పుట్టుకతోడనే అన్ని నేర్చుకొని వచ్చినట్లు మంచి భక్తి కుశలమైనబుద్ధి, వినయాదిగుణములు ఇవన్నియు తోడనే వచ్చెను. ఒక్కొక్కసారి మానసపూజ సలుపును. అప్పుడు బయట ఎంత అల్లరి జరుగుచున్నను చలింపక దృఢభక్తి, విశ్వాసములతో హృదయ సింహాసనమున శ్రీరాముని సీతా దేవితో కూర్చొనచేసి, అర్ఘ్యాద్యుపచారముల ప్రత్యక్ష వ్యక్తికి సలిపినట్లు అంతటి దృఢముగ సల్పుచుండెను.

ఇతని కౌశల భక్తికి, ఇతనికి గల నిశ్చలభక్తికి సుజ్వల యుక్తికి శ్రీ నారాయణగారే మధ్య మధ్యన నాశ్చర్యపడు చుండిరి. ఇక యితడు బహిరంగపూజ సేయునపుడు ఎంత

తదవై నను వేసట నొందక శ్రద్ధతో జేయదగిన చానికేమి లోపము నేయక పూజాకృత్యముల నెరవేర్చుచుండును. పూజ చేసి తీర్థమునేవ్యక్తి యొచటనున్న నచ్చటికేగి యోపికతో నిచ్చుచుండును. మహనీయుల యంశమూర్తులకు నైత మెంతటి నైజగుణ సంపద యుండెనో చూడుడు.

విశ్వలుడొక నైవాంశ సంభవుడని యొకప్పుడు విచిత్ర ముగ వేటపడెను. భూనాపురము సుప్రసిద్ధ దత్తాత్రేయ క్షేత్రము. అచట దత్తాత్రేయాంశ సంభవులగు యోగీంద్రు లుండిరని వారి దర్శనమునకై యిద్దరు బ్రాహ్మణులు వెళ్ళిరి. అచ్చటివారికి దత్తాత్రేయావేశము వచ్చుచుండును. ఆ సమ యమునవే వీరి దర్శనార్థమై వెళ్ళి ఆ వేశమగ్నులగు యోగీంద్రునకు నమస్కరించిరి. వీరి నా యోగీంద్రుడు "పాండు, మరుకూకు పాండురంగాశ్రమమున శ్రీ నారాయణ గారికి రెండవ కుమారుడనై నేను జన్మించితిని. వెళ్ళుడు మీర"ని పెద్దగా చెప్పిరి. వాస్తవముగ నా యోగీంద్రునకు శ్రీవారు మహనీయులని సహజ పరిచయమేలేదు. వారుండు స్థానమునకు, ఆశ్రమమునకు నెంతోదూరము. భ్రాంతములే వేర్వేరు కావున "నావేశములో దత్తాత్రేయ ప్రభువే యీ విషయము చెప్పె" నని వారిద్దరు నాశ్చర్యపడి వారలిర్వురు వెదకుచు నెట్లో శ్రీనారాయణగారి యాశ్రమమునకు జేరిరి. వారలు అంతదూరము వచ్చువఱకు ఈ విశ్వలుడు లోక విముఖ భావముతో వారల పొడ గాంచినట్లు నిట్టన దొడగెను "భక్త కార్య కల్పద్రుమ గురు సార్వభౌమ ..... మాణిక్య ప్రభు మహారాజ్ కీజయ్." అను నీమంత్రము నోట పెద్దగా నరచుచు

నటునిటు దిరుగుచుండెను. ఇంతలో వారిద్దరు నాశ్రమము లోనికి రానేవచ్చిరి. వచ్చుటతోడనే యీ విశ్వలుని జయధ్వనిని దత్తప్రభు స్మరణమును విలక్షణ ముఖతేజమును పరికించి "ఇతడే దత్తాంశ సంభవుడ"ని యితనినే యచట ప్రభువు నిర్దేశించియుండె"నని వారిద్దరు నిర్ణయించుకొనిరి. దత్తస్మరణ జేయు విశ్వలుని చూచి యాశ్రమమున నెల్లరి కాశ్చర్య మయ్యెను.

ఇచ్చట దత్తాత్రేయ సాంప్రదాయమే లేదు. పైన పలికిన మాణిక్య ప్రభునామము కూడ ప్రచారమున లేదు. ఇతడెప్పుడు ఇదివరకు ఇట్లు పలికినవాడుకాడు. వారు వచ్చుట తోడనే ఇతని నోట ఈ స్మరణము వచ్చుటకు కారణమేమని అందరు ఆశ్చర్యపడుచుండిరి. ఇంతలో వచ్చిన బ్రాహ్మణులే శ్రీ నారాయణగారికి జరిగినదంత తెలిపిరి. నాటినుండి ఇతడు దత్తాంశ, సంభవుడని ఎల్లరకు తెలిసెను. ఇతడు లౌకిక సంబంధము లేమియు లేక అనుభవశేషము పూర్తిచేసుకొన, నల్పాయుష్కుడై వచ్చినట్లున్నది. మరణ సమయము వచ్చెను. జ్వరమేదో కొంచెము వచ్చి, దానితో పడుకొనియుండెను. అప్పుడు ప్రక్కన యశోదమ్మ కూర్చొని యుండెను. అతడు అమ్మనుగూర్చి "అమ్మా! అదుగో ఎదుట ఎవరో వచ్చిరి. కోతి యున్నట్లున్నది. అని యన", యశోదమ్మ "అది కోతి గాదు నాయనా! అంజనేయ ప్రభువని" తెల్ప ఇతడు ఒహో! అంజనేయ ప్రభువా! పైన కలవారు శ్రీరామ లక్ష్మణులా! అని అమ్మా! వారేమందురో? అని" యన అమ్మ ఇట్లనును. "విశలా! వారలేమందురు?! వారు ప్రభువులు

కద" అని యన విని బహు సంతోషముతో వారల గూర్చి గంభీర వాక్యములు పలుకుచుండును. ఎదుట కన్పడుచున్నట్లు మాటలాడుచుండును ధ్యానా వాహనాదిపూజ కావించుచు, నై వేద్యము వరకు వచ్చి "అమ్మా! తొమ్మిది కొబ్బరికాయలు కావలెను" అని యన అమ్మ తెప్పించి ఇచ్చెను. వానినెల్ల కొట్టి సీతారాములకు నివేదనచేసి కనులుమూసి ప్రార్థింపుచు విభుండట్లే మరణించెను. "ఎంతటి ధన్యుడు?" శ్రీ నారాయణ గారికి అంశరూపులై జన్మించివంతలో ఎంత ప్రభావ మల వడెనో చూడుడు! చిన్నవాడైనను శ్రీవారు నాటిన పవిత్ర సంస్కార బలముతో నొక్కుమ్మడి ఫలము వరకెగిరిన పెద్ద పడులవలె గొప్పవారే అగుదురు. కావున విభలుడు పరమ ఫలస్వరూపమగు జగత్ప్రభువునే చేరుకొనెను.

శ్రీ నారాయణగారికి మరొక పుత్రుడు వేణువను పేర బరగుచుండెను. ఈ వేణువును తొట్టెలో పరుండచేసి అమ్మ పనిచేయబోవును. వెంటనే ఒక సర్పము రెండు గజముల పొడవున తొట్లెపైన వాసమున కంటి పరుండెను అది ఒకనాడు అమ్మకు గన్పడినది. అమ్మ సర్పవిషయము శ్రీవారికి తెలుప, వారిట్లనిరి "సర్ప విషయమై మీరేమి చేయగూడదు. విషముగల భయప్రద జంతువని, తొలగించవలెనని ఏమియు ప్రయత్నము చేయకూడు. ఇది శాసనము" అని తెలుప అమ్మ అట్లే నడుచుకొనుచుండెను. ఆ సర్పము రెండు వెలలపాటు,

అల్లే పడుకొనియుండెను. వేణు, బాల్యమునుండి భగవత్పదా రూఢుడై సాత్విక సంపద కల్గియుండును. ఇతని ముఖమున ప్రపంచ విముఖత ఈశ్వరాభిముఖ్యము. స్పష్టముగ గోచరింపు చుండెను.

లోకమున గల పిల్లలు సామాన్యముగ ఏదైన వస్తువు తినుచు నోరాడించువారు ముఖమును సహజముగ గాంచునట్లు; ఇతడు రెండు మూడేండ్ల ప్రాయమున, భగవన్నామము చేయు ముఖములను నిశ్చలముగ చూచుచుండును. తినునప్పుడు, వెలుపల, భగవన్నామము చేయనారంభించిన, వెంటనే తిను పించువారిని తిరస్కరించి ఎంత బలిమిచేసినను నిల్వక, బారాడుచుపోయి శ్రీనారాయణగారి ప్రక్కన కూర్చొనును. కదలక వినుచుండును. బాలులవలె ఎంతకాలము గడచినను, ఆకలికి, దప్పికి, ఆటకు, వీనికొరకు ఏడ్చుటయన నీ బాలుని కెన్నడు లేకుండెడిది. ఎచ్చట కూర్చున్నను ప్రసన్న కళా ముఖముతో; బ్రహ్మనిష్ఠునివలె, నాకవైపునకే, గంటలకొలంది చూచుచు కాలము గడపువాడు. ఇతడు ప్రతిదినము, భగ వన్నామము చేయుము, నాహారమిడిన తినును. లేనిచో తినడు. ఇతనికి శ్రీవారిపావన హృదయోద్దేశ్యము గమనించి, భగవన్నామముతో తినిపించుచుండిరి. వీరికి పుత్రులయందు పుత్రత్వబుద్ధితో మమతకాదు. పుత్రరూపమున వచ్చిన ఒకా నొక సత్పురుషుడేయని వీరి భావము. అందులో బాలుడు. బాలుడు బ్రహ్మరూపుడేయని సామాన్య నిర్ణయము కలదు. మరింత దివ్యలక్షణములతో నొప్పు బాలుడు బ్రహ్మమనుటలో సందేహమేమి? అంతే గాక శ్రీ నారాయణగారి భావమున, చీమ మొదలు బ్రహ్మవరకు, సర్వజగము భగద్రూపమైయుండ

పుత్రునిలో భగవద్భావన లేకుండునా! కావున, నిత్యము పీరే భగవన్నామము చేయుచు తినుపించుచుండిరి. వేణు కూడ శ్రీవారే తినిపించవలెనని గట్టి పట్టుదల కల్గియుండును. ఎంద రెంత లాలించినను, తినడు. ఒకవాడు పీడ లేక అలస్య మయ్యెను. వేణు వివిషయము ఎవరికి తెలపక ఓ! యని ఒకటే ఏడుపు సాగించెను. 'పమి, పమి'యని అమ్మ యడుగ హాయన భగవన్నామముతో తినిపించవలెనని తన ఇచ్ఛ తెలిపెను. ఈ మాట శ్రీవారి చెవినిబడ వెంటనే మాట్లాడువారికి మరల వచ్చెదనని తెలిపి, వీరు త్వరగా, పవిత్రోద్దేశమునకు సంతసపడుచు భగవన్నామముతో, తిన్నగ తినిపించగా వేణువు గుటుకు, గుటుకున, ఆనందముగ భుజించెను. ఒక మారు శ్రీవారు ఇతనికంటె పెద్దవాని యుపనయనము పంఢరిలో చేయ సంకల్పించి యెల్లరు పంఢరీపురమునకు బోయిరి. పంఢరీపురమున, పాండురంగస్వామి మందిరమున, కందరును పోయిరి. వేణువుగూడ (నాలుగయిదేండ్లు ఉండును) వెంటయుండెను. అందరు కూర్చుని అక్కడ జరుగు భజన మొదలగు దైన సన్నివేశములను చాలావరకు చూచుచుండిరి. కొంతసేపటికి అందరు తమ బుద్ధి చేరుకొనిరి. కాని వేణువు మాట నందరు మరచి యచ్చటనే మరచిపోయి వచ్చిరి. కొంతసేపటికి మాత్ర ''వేణువు లేడని'' దృష్టి పడెను. అప్పు డాత్రముతో వెదకబోయిరి. పోవువాడే గద్దియమీద నితనిని కూర్చొనపెట్టిరో అంతవరకు నదే గద్దిమీద నల్లే నిశ్చలముగ కూర్చొనియుండెను. పడ్డు కాని, 'మా వారు లేకపోయిర'ని దిగులు కాని, యేమియు లేక నిశ్చింతగా కూర్చొనియున్న వేణువుని జూచి శ్రీ నారాయణగారు "వేణు భయపడితివా"

యని యడిగిరి. వేణు విట్లనెను. 'ఏమి భయము? వింతయే' మన్నట్లు చిఱునగవుతో ముఖము వారికి జూపెట్టెను. వేణువునకు తండ్రి రాకపూర్వము ఖేదము గాని తండ్రి వచ్చిన పిదప మోదము గాని యేదియు లేక ప్రసన్నకళతో నల్లే యుండెను. లోకమున నిట్టి పిల్లలు కలరా? మఱచినందుకే తీరని యేడ్పు పాగింతురు. రాక యాలస్యమైనందులకు ప్రపంచమునినిగినంతగోల సేయుదురుగదా? అట్లుగాక యీ బాలుడు మఱచిపోయినను రాక యాలస్యమైనను రవ్వంత దిగులొందక జడ భరతునివలె నానందముగ నుండెను. పిదప యిట్టి పవిత్ర లక్షణముల జూచి యితడు 'జడ భరతాంశ సంభవుడ'ని నిర్ణయమయ్యెను. మహనీయుల సంతాన మెంతటి తేజోవంతము. వేణు వైదేండ్ల వాడయ్యెను.

శ్రీనారాయణగా రేకాదశి మొదలగు పర్వదినములలో కాని నిత్యముగాని విరివిగా (పహారాభజన అనగా శాంబుర భుజమున వైచికొని శ్రీజగత్పతుని ద్వారము ముందు అటు నిటు దిరుగుచు జేయభజన) ఇట్టి భజనముల జేయుచుండురు. ఈ భజన జేయునపుడు గంటలకొలది నిలచియే యుండవలసి వచ్చును. వీరు చేయుచుండ వేణువును ఈ భజన నైపుణ్య మెవుడో నేర్చుకొనెను. కావున తండ్రివలె వేణువుకూడ పహారా భజన పల్చుచుండును. పెద్దవారికివలె వేణువునకు గూడ పహారాభజన వంతులో పాల్గొన దగిన యోగ్యత సిద్ధ మయ్యెను. వేణువు శాంబుర వేసికొని గోవింద నామము పెట్టుకొని ముంగురులించుక జాఱగా ముద్దుమోట భగవన్నా మము నిష్కపట ప్రేమభావముతో శాంబుర మీటుచు నటు

నిటు దిరుగుచు భజన సల్పువాడు. ఈ భజన జరుగు నప్పుడు చూడదగినది దైవమూర్తికాదు. ఈ బాలభక్తమణియే యంతట చూడదగిన నానందాశ్చర్యముల గొలుపు చుండును. ఇట్లు భజన జేయుచు నెన్నిగంటలైనను తండ్రి యాజ్ఞ లేక చాలించుట కాని యల్పశంకైన వెళ్ళువాడు కాదు. "ఇంతటి నియతి నడుపుము"ని తండ్రిగారి శాసనము కాదు. అతని నిర్మల హృదయ నిష్ఠయే యటుల సహజ సత్య నియతిలో సాగుచుండును. ఎంత యసాధారణ బాలుడో చెప్ప నలవికాదు.

ఇతని కొకప్పుడు మశూచిక (అమ్మవారు) కల్గెను. జబ్బులోనున్నను తండ్రియే భగవన్నామము జేయుచు, పండ్ల రసము పోయవలెను. ఇందులో యేమి లోపమైనను శాంతిగ నుండడు. ఒకనాడాలస్య మయ్యెను. పండ్లరసమును దార్చింప అమ్మవచ్చెను. అమ్మనుజూచి యేడ్వసాగెను, కొంతతడవునకు శ్రీవారువచ్చి భగవన్నామము జేయుచు, చేయింపుచు, పండ్ల రసము దార్చింప, గుటగుట ద్రాగెను. ఇట్లు జరుగ, కొన్ని దినములకు, వేణువు మరణించెను. మరణించినపుడు శ్రీవారు దగ్గరలేకపోయిరి. చచ్చిన పిదప వీరికి వార్తవచ్చెను. వెంటనే శ్రీవారు తనలో, చచ్చినపుడు, భగవన్నామముతో తీర్థము, తులసిదళము, నీయవలసియుండ, నీయజాలకుంటిని, అని దివ్య సంకల్పముతో చింతింపుచు, శవముదగ్గరికి వచ్చిరి. వచ్చుట తోడనే, చచ్చెనని నిర్ణయింపబడిన వేణు వించుక కదిలెను. అప్పుడాశ్రమతో శ్రీవారు అదుగో ప్రాణము వచ్చెనని, కప్పిన గుడ్డను తీసిజూడ, వేణువు కన్నులు దెరచెను. వీరికి

కన్నులు తెరచె, బ్రతికెనని గాక, వెంటనే తులసీదళముల మాట జ్ఞప్తికి వచ్చెను. వాయనా! "తీర్థము తీసుకొనెదవా? భగవన్నామము చేయగలవా? యని శ్రీవారడుగ, వెంటికి తిన్నగ తలనూచి, సూచించెను. త్వరగా తులసిని, తీర్థమును, శ్రీవారు తెచ్చి భగవన్నామము నుచ్చరింపుచు, తులసిదళము చెవిలో జేర్చి, తీర్థమును నోటబోసిరి. బ్రమింగి, వెంటనే కనులు మూసి మరణించెను. ఆహా! ఎంత ధన్యులు! చచ్చినవానికి తులసీ తీర్థ సంకల్పము వీరు చేయునప్పటి కా దివ్యజీవుడు తిరిగి, ఉపాధిలో జేరుచేమి? జీవించెనని సంశయించి, వీరూర్కొనక, తీర్థమిడుచేమి? తీర్థ మిచ్చిన వెంటనే మరణించుచేమి? ఇది లోకమున మార్గమేనా? దివ్యాత్ములగు మహానీయులకు దివ్యాంశజీవులే, బిడ్డలై, కొడుకులై, పరివారమై కూడ వచ్చుచుందురు.

పైన జెప్పిన విశ్వలుడు, వేణువు ఇద్దరు మరణించిన కొలది కాలమునకే, శ్రీనారాయణగారికి, నర్సమాంబగారికి ఆశ్రమమున స్వప్నమయ్యెను, ఇచ్చట గల్గిన స్వప్నము ఈ దినమునకే, గ్రామాంతరమున ఇద్దరి వ్యక్తులకుగూడ కలిగెను. ఏమన, విశ్వలుడు, మరియు వేణువు, వీరిరువురు దివ్యాతి దివ్య జీవులై, గోలోకమున బ్రహ్మాండ ప్రభుని రాజధానిలో స్వామి సన్నిధిలోనే పూర్వదులైరని ఇట్లే అందరికి ఒకటే విషయముగ స్వప్నమాయెను. మరునాడంద రీ విషయము తెలిసి ఆనందాశ్చర్యముల దేలిరి. అంతటి దివ్యపురుషులే. కించిదనుభవ పూర్తి కొరకు, ఇట్టి మహాపురుషులకుజన్మింతురు. యోగిగమ్య దివ్యధామమును జేరుదురు. అందువలన వీరే చిరాత్ములు. శ్రీవారికి మొత్తమెనమండుగురు సంతానము. వీరిలో

వార్ధక్యమథవ శేష మనుభవించుటకు, యోగభ్రష్ట జీవులై వచ్చి కొలదికాలమున తమధామమున కేగిరి,

అందరికంటె చివరకు కన్య "మహాలక్ష్మి"యను పేర జనసమొందెను. మహాలక్ష్మి నామకరణమునకు కారణము గలదు. అదేమన, ఆశ్రమమున, సపుడు, శ్రీదేవి విషయిక మగు సేవలు, శ్రీనారాయణగారు విరివిగ సాగించుచుండిరి. శ్రీవారి మందిరాక సంతతము సప్తశతీ పారాయణములు జరుపుచుందురు. శ్రీచక్రార్చనము గూడ సంతతము జరుగు చుండును. ఏయుపాసన మేరూపముగ జరుగుచున్నపుడు, వీరి దివ్య హృదయమా దేవతామయమై దేవత నభిముఖము గావించుకొనుచుండును. మహనీయుల యసాధారణ భావములు, పట్టిన కొమ్మను గట్టిగబట్టి యా మూలాగ్రముగ జూచును. శ్రీదేవీసేవలో తన్మయులై యఖండసేవలు జరుపు చుండిరి, అయినను శ్రీవారి హృదయజాతి, శ్రీపాండురంగ స్వామి కభిముఖమై యుండును. కావున శ్రీకృష్ణ పరతను, దేవీ పరత్వమును, ఏకముగ సమన్వయ పరచుకొని, సేవలు గావింపుచుందురు. ఒకనాడు శ్రీవారికి స్వప్నము ఎట్లన, ఒక విశాలమైన భవనము, మానవ నిర్మితము గాక, దైవిక కళతో నొప్పుచున్నది. ఆభవనమునకొక భాగము విశాలమైన యుద్యానమున్నది. భవనముకోవొక భాగమున, శ్రీచక్రము స్థాపింపబడి యఖండ శ్రీ చక్రార్చనలుజరుగుచు, చక్రముపయిన గొప్ప కుంకుమరాశియుండెను. ఆశ్రీచక్రమునకు వేరొకభాగ మున వరుసగ చాలజనముకూర్చొని, సప్తశతీ పారాయణములు జేయుచుండిరి. ఇది యంతయు శ్రీవారుజూచి, యానంద పడు చుండునంతలో, శ్రీచక్రకుంకుమరాశినుండి యొక దివ్యపురుషు

డావిర్భవించెను. ఆ పురుషునిగాంచి శ్రీవారాశ్చర్యపడుచు, ఇదేమివింత ? "శ్రీచక్రముగదా ! ఇచట జరుగునది శ్రీదేవి సేవ, ఇందుండి శ్రీమాత యావిర్భవింప వలసి యుండ, ఈ పురుషుడేమి ? శ్రీకృష్ణ ప్రభువే కావచ్చునని" యానందముగ తనలో నిట్టి నిర్ణయము చేసుకొనెను. ఆపురుషుడు శ్రీచక్రము నుండి దిగి, నారాయణము చేయు వారికి చక్రమునకు, నడుమ నిలువబడెను. ఈ పురుషుని శ్రీవారాయణగారు ప్రేమ విమర్శలతో చూచిన కొలది ఒక్కొక్క కళ పెరుగుచుండెను, శ్యామచ్ఛాయ శరీరమున గ్రమ్ముకొనెను, అప్పుడు వీరు గాంచి, ఓహో ! శ్రీకృష్ణప్రభువే, అని నిశ్చయపడిరి. ఇంతలో నొక భాగమున ముగ్గురు దివ్య యువతీమణులు, వరుసగా, వనమునుండి వచ్చినట్లు వచ్చి మూవురు నిలుచుండిరి, ఆ ముగ్గురిలో మొదట నిలచిన యమ్మ ఇంచుక నీలవర్ణ, రెండవయమ్మ కొంచెపు పొట్టిగ, ఎరుపు తెలుపు గలసిన, సంపెగపూవు ఛాయతో. అలరుచుండెను. ఇక మూడవయమ్మ గౌరవర్ణముతో కొంచెము పొడవుగ గంభీరముగ ప్రకాశింపుచుండెను. ముగ్గురిలో రెండవతల్లి ఆశ్యామవర్ణ పురుషుని జూచుచుండెను. చూచి కొలది సేపటికే, ఈ తల్లిపోయి ఆ పురుషునకు వామ భాగమున నిలచెను. ఆయిరువురు నొండురులను జూచుకొనుచు శ్రీవారి వై పుజూచి దరహాసమొనర్చుచుండిరి. అప్పుడు శ్రీవారు తనలో ఓహో ! ఈతల్లి రుక్మిణీదేవి మహాలక్ష్మిగదా ! వీరు సాక్షాజ్జగన్నాధుడగు శ్రీకృష్ణప్రభువుగదా ! అని రొమ్ము దట్టుకొనుచు ఆనందపడుచుండిరి. ఇంతలో శ్రీకృష్ణుడు వీరిని లక్షించి, చిరునగవు బరపుచు నాయనా ! యని చేరవిలచి యిట్లు పలికెను. "ఇదిగో ! ఈ శ్రీచక్రమందు నేనే, చక్రము

సయితము నేనే, ఈమె నా భార్య. ఆ నీలవర్ణస్త్రీ కాళికా దేవి. ఆయమలో నేనేయున్నాను. ఆయమ్మ నాభార్యయగు మహాలక్ష్మియు కొకఁడే! ఆ గౌరవర్ణస్త్రీ, మహాసరస్వతీ! వీరందరు నేనే, నాకు వారికి భేదమేలేదు, కావున శ్రీచక్ర మున చేయు పూజలు, పఠ్ఠశతీ పారాయణములు. ఈ యన్ని టికి నేనే యాశ్రయ భూతుడను, సందేహమేమిలేదు. అని చెప్పెను. అపుడు శ్రీవారు, స్వామీ! ఇంకను సంశయమా! అన్నియు నీవే! ఇకనాకు, నిశ్చింత కలిగెను. అని ఒప్పు కొని, ఆనందపడి, స్వామిచేసిన ఘటనకు నివ్వెర పడుచు, స్వామి ప్రేమను స్మరింపుచు మేల్కాంచిరి. ఈ స్వప్నమైన కొలది దినములకే మహాలక్ష్మి జన్మించెను.

ఇందువలన ఈ కన్యకు, కృష్ణ మహాలక్ష్మియని శ్రీ నారాయణగారు పేరు పెట్టిరి. స్వప్నమందు సూచించినట్లు, బంగారు ఛాయతో, దివ్యతేజస్విని, నిష్కపట హృదయయై మహాలక్ష్మివలె, మహాలక్ష్మి కడగొట్టుబిడ్డ. ఇప్పటి చూపరులు గాంచుచుందురు. ఇట్లు కళావతారులగు, శ్రీవారి సంతానము దేవాంశ సంభవమే. అని చెప్పుటకు సంశయము లేదు.

శ్రీ నారాయణగారి హృదయము, సంతతమే కాంత కాంతరసము, గ్రోలుచు, దివ్యభావములలో పొరలాడవలెనని గోరుచుండును. అందువలననే గ్రామమును విడచి అడవిలో ఆశ్రమములో జేరిరి. ఇచ్చటికి జేరినను వీరిని వదలువారెవరు? రేపుడు గల చోట జాతర సాగును. అది చెట్టయిన నేమి? గట్టయిననేమి? వీరెచ్చట నున్నను వందలాది జనము తప్పదు. ఒక దుపదేశమిమ్మని, సురొకడు విద్యకని, ఇంకొకడు, చెప్పిన

పని చేయుదునని, కొందరూరక చూచిపోదుమని, ఇట్లు దినమున కెందరో, ఈ యడవిలోనికి గూడ రాసాగిరి. వ్యవహారదృష్టితో వీరిని జూడ, ప్రాపంచికులకు వీరితో నవసరమే లేదు. ఎందుకన, కార్యములకు సహాయము చేయువారా? లేక ధనమిచ్చువారా? జగడముల తీర్మానము చేయువారా? ఏదియు కాదు. కాని సత్య తేజస్సంపన్ను లెచ్చటనున్నను వారల విడచువారెవరు? అంతేకాక, కొందరు వచ్చి, పైసలు మొదలగునవిచ్చి నమస్కారముల చేయుచు గంటలకొలది, వీరి విశ్రాంతికి భంగమొనర్చుచుందురు. ఈ ఘటనలకు శ్రీవారు హృదయమున నిట్లనుకొనిరి. ఏమి ఈ దౌర్భాగ్యము? నేను గ్రామము వదలుటకు కారణమే నాకు విశ్రాంతి లభింప కుండుట, నా స్వామిసేవ జరుగకపోవుట ఇందులకా వడవికి చేరిన నాకు విశ్రాంతి లేదు గదా! ఛీ! ఇచ్చటకూడ నుండను. ఎవరి కగుపడక ఎచటనైన, నొక గుహలో శాంతి చేకూర్చు కొందునని, ఎవరికి చెప్పక మధ్యాహ్న సమయమున, చెంబు మాత్రము నైకొని, బహిర్ధశ కేగినట్లు, పోయి హరిగంగ కవ్వల గుండ్లు కలవు. ఆ గుండ్లనడుమ, కొంచెము స్థల ముండెను. ఆ స్థలమున వీరు కూర్చొని, అఖండాత్మానంద విశ్రాంతిని బడయుచుండిరి. జగత్ప్రభుని మహిమలను, స్వస్వరూపమును, మననముచేయుచు, నానందముగ నుండిరి. మిట్టమధ్యాహ్నమయ్యెను. అక్రమమున వంట చేసుకొని, నిరీక్షింపుచుండిరి, కాని, వీరిచట యుండిరని యెవరికి తెలియును? ఇంతలో నొక గొల్లవాడు పశువుల గాయుచు వచ్చెను. వానిని శ్రీస్వామియే ప్రేరేపించెను.

వానికి గూడ వీరిచ్చట నుండిరని యేమి తెలియును? వచ్చి, వాడు వీరికి కనుపడునట్లు గుహాముందు కూర్చొనెను. వీనిని గాంచి శ్రీ నారాయణగారు ఎందుకురా! ఇచ్చటనుండి నీవు పొమ్ము! అని యన, వాడు నేను పోనని పలికి వాడట్లే కూర్చుండెను. శ్రీవారు ఇదేమి? వేవెచ్చటికి చేరినను, ఎవడో నాకు జతపడును. ఎక్కడకు వెళ్ళినను, ఈ బాధ తప్పదయ్యె నని మరొకపారి కోపముతో నిట్లనిరి. అరే! ఇక్కడ నీకేమి పనిరా! అని గట్టిగ బలికినను వాడు కదలక యట్లే కూర్చొని నేను పాలు తెచ్చెద త్రాగెదరాయని యడిగెను. విని శ్రీవారు ఛీ! ఛీ! వాకు పాలు వలదేమి వలదు పొమ్మనిరి. సామాన్యముగ వీరి ముందెవ్వరును మాటలాడుటకే జంకుదురు. ఈ గొల్లవాడు భయమేలేక, వీరిదగ్గరనున్న చెంబును వారు చూడనపుడు తీసుకొని పరుగెత్తెను. ఒక త్రుటిలో అప్పుడే, అవును పాలు పితికి తీసుకొనివచ్చెను. అయ్యా ఇదిగో మంచి ఆవుపాలు. ఇప్పుడే పితికి తెచ్చితిని. త్రాగుడని రెండుపైసలు పాళు, ముందుపెట్టి నమస్కరించి వాడు వెళ్ళిపోయెను. అప్పుడు శ్రీవారిట్లు ఆశ్చర్యపడిరి. భగవన్! ఏమి నీయిచ్ఛ! ఎవ్వరు వలవని గుహలో కూర్చున్నను ఒకనిని పంపించితివి. కూటికే పోవనియున్నను; బిడ్డకాకలిసమయమయ్యెనని పాలు పంపితివి. డబ్బు వలదని ఖీష్మించినను తప్పక డబ్బునే తెచ్చి ముందు పెట్టించితి. ప్రభూ! ఏమి నీప్రబలశాసనము! ఇట్లు నీ యభిప్రాయముండ, నేను నీకు వ్యతిరేకముగ సాగింప జాలుదునా? ఏదివలదన్నచోదే ముందరగూర్చితివి. నీ యిచ్ఛను పారమే ప్రవర్తింతునని, చింతించి స్వయముగ చెంబు చేత పుచ్చుకొని, యాశ్రమమును చేరువరకు, మధ్యాహ్నము

చాలెను. వారు వచ్చి జరిగిన విషయ మెల్లరకు చెప్పి భుజిం చిరి. ఇట్లు పరీక్షిత్పదమున వీరిజాడలో జగత్పరీక్షుపు సంతతము తిరుగుచునేయుండెను.

—: భవన నిర్మాణము :—

ఇప్పుడాశ్రీమమున, శ్రీపాండురంగమూర్తికి, భవన నిర్మాణముసేయ శ్రీనారాయణగారు సంకల్పించిరి. లౌకిక లొక కార్యము తలపెట్టినపుడు దానికి తగు ద్రవ్యోప పత్తిని చూచుకొని కార్యమారంభింతురు. శ్రీవారు పవిత్ర హృద యముతో, పరీక్షుసే దర్శ్యముగ, అన్నివిధములగు సుపపత్తి నిగ, ఎన్నుకొని భవనమునకు ముహూర్తము చేసిరి.

చేసిన దినమున వొక రూక, కూలివానికీయవలసియుండ నదియును లేక, వానికి, అర్థరూపాయి నిచ్చి పంపిరి. ఇట్టి ద్రవ్యసంపదతో భవనము నిర్మింప మొదలిడిరి. శ్రీవారి సంకల్పమునకు జగత్ప్రభువే నిరీక్షించి యుండును, కాపున తలవని తలంపుగ, దర్శ్యము, ఎచ్చటనుండి యెట్లు సమ కూర్చెనో. ఆ ప్రభువే యెరుగును. అనంత దయాసాగర రూపుడగు, ప్రభుపుతో నిత్యమేకీభవించియున్న, శ్రీ నారా యణగారే యెరుగుదురు. మూడవ వానికీవివరము తెలియదు. కొన్ని వేలతో ప్రధాన భవనము పూర్తి యయ్యెను. ఈ భవ నమునందు కుడిభాగమున, శ్రీపాండురంగ మందిరము నిర్మించి అందు రుక్మిణీ పాండురంగ మూర్తుల ప్రతిష్ఠింప నెంచిరి. ముహూర్త నిర్ణయమయ్యెను. ప్రతిష్ఠను, స్థిరపరీక్షిష్టగా జరుపు మని శ్రీవారిని పెద్దలు, బలాత్కరించిరి. కాని శ్రీవారు

చరప్రతిష్ఠనే చేయ సంకల్పించిరి. ముందు విశాలమగు శాల యమున, స్థిరప్రతిష్ఠ చేయ నుద్దేశించియున్న శ్రీవారి గంభీర భావము, దీర్ఘ సంకల్పము నెవరుగు ర్తింతురు? కావున వీరి యభిప్రాయము, చరప్రతిష్ఠనే చేయవలయునని యుండుట వలన నట్లే జరిగెను. పిదప పశ్చిమ భాగమున వంటశాల నిర్మింప నెంచిరి. శ్రీవారు గృహ నిర్మాణము సలుపునపుడు రెండువందల జనము మేమంటె మేమని, పనికై పిలువకయే వచ్చుచుండిరి. నలువై పుల. శి మైళ్ళ దూరమున గ్రామములు గలవు. ఇంత యడవిలోని శ్రమయులేక ఎందరో పనికై వచ్చుచుండిరి. భాగ్యనగరమునుండి యొక యుప్పరివాడు మంచి పనిసేర్పరి. ఇతడు శ్రీవారిదగ్గరకు వచ్చి, అయ్యా! నన్ను ఇచ్చటికి పనిలో జేర్చుకొనుడు! మీరెంత యిచ్చినను సంతృప్తితో తీసుకొందునని వినయముగ ప్రార్థించి చేరు కొనెను. సహజముగ పెద్దపట్టణములోని పనివారు, పిలువగా వచ్చుటయే అరుదు, పిదప అన్నంతకు కొంచెము డబ్బు తగ్గిన, ఒప్పుకొనకుండుట రెండవ శ్రమ. ఇట్టి స్థితిలో స్వయముగ తానే పనిలోచేరి నెరవేర్చుట సత్యసంకల్ప బలమే. ప్రతివానిని, ఈడ్చి పనిచేయించువాడు. శ్రీవారివై పున పవిత్రసంకల్పసిద్ధికర్త ప్రభువు. కావునవే గ్రామములో, గ్రామాధికారుల కే పనివారందక, అనుకూలముగ ద్రవ్యము చేకూరక, ఇట్టి గృహాదికార్యవర్గము నెరవేరుట దుష్కరమై యుండ శ్రీ నారాయణగారి కడవిలో. అవిచ్ఛిన్నముగ పనులు నెరవేరుచుండెను. మహనీయుల కార్యరంగములు, అలౌకికములు, బుద్ధికగమ్యములై యుండును. ఒక కమ్మరివాడు ఇక్కడ మంచి పనిజరుగు సమయమున తనయిల్లుకూడ నా సమయ

మునసే కట్టుకొనుచుండెను. అందుకని చెప్పక యేమోసముతో వెళ్లిపోయి తన యిల్లు కట్టుకొనెను. ఆ కట్టిన యిల్లు కొలది రోజులలో నంతయు కూలిపోయెను. అప్పుడతనికి హృదయ మున గోచరించెను. మహాత్ములకు చేసిన ద్రోహ ఫలమని గుర్తించి తిరిగివచ్చి పీరిదగ్గర క్షమాపణ గోరి ప్రార్థించెను. మరల తనయిల్లు కట్టుకొనెను, అప్పటినుండి వాని జీవితము సుఖముగ కొనసాగెను.

ఒకమారు వంటశాలకై, కట్టె కావలసి వచ్చెను. ఇచ్చట కట్టె విరివిగలభించు ప్రాంతము కాదు. వందలమంది భోజనము చేయదగినంతశాల, వీరు సంకల్పించినది అది కొద్దిమాత్రపు కట్టెతో సాధ్యముకాదు. అందువలన ముఖ్యశిష్యుడగు, ఈశ్వరుడు శ్రీ నారాయణగారి దగ్గరకు వచ్చి, నాయనా! పడమర ప్రాంతమున, నరణ్యములు చాలయుండి, కావలసినంత కట్టె లభించును, నేనుపోయి తెచ్చెదనని సెలవుగోరెను. శ్రీవారు తొలుత చాలదూర మెట్లుపోదువని కొంతవిచారించి సరియే! స్వామిలేడా? సుఖముగా పోయిరమ్మని తన సంకల్పముతో స్వామిని తోడించి యాజ్ఞ నొసంగిరి. ఇదియే విజయ ధ్వజమని, పరమ విశ్వాసియగు నీశ్వరుడు నలుగురిని వెంబడించుకొని బండ్లు తీసుకొని పోయెను. పశ్చిమ ప్రాంతమున నొక గ్రామము చేరుకొని అచ్చట యడవి యధికారులగువారి ననుమతినొంది, ఆగ్రామమునకు పండ్రెండుమైళ్ళ దూరమునగల యరణ్యములోనికి బండ్లతో నీశ్వరుడుపోయెను. అచట పెద్దపెద్ద చెట్ల దూలములను అనగా, ఏడెనిమిది గజ

ముల పొడవుగల దూలములను, కిరాయబండ్లవారు నింపు పరిమితికి ముప్పంపెక్కువగ, కట్టె నొక్కొక్క బండిలో నింపు వరకు అస్తమయము కావచ్చెను. ఇక యూరిలోనికి జేరు టెట్లు? ఇక్కడికాయూరు పండ్రెండు కోశముల దూరమున గలదు. ఈ యరణ్యము ఘోరమైన పెద్దపులులతో నిండి యున్నదని తప్పి చెడి యరణ్యమున చిక్కిన పశువు గాని మనుష్యులుగాని జీవించిరాని కారడవియని, ప్రాంతీయులే, పోవునపుడు ఈశ్వరునకు, గట్టిగా సాయంకాలమువరకు చేరుమని చెప్పివారు. అయినను వీరికవకాశమే చిక్కలేదు. బండ్లమీద నింపువరకే సాయంకాల మయ్యెను. ప్రొద్దటినుండి వీరికి నీరు లేక దాహము మిక్కిలి కాజొచ్చెను. ఎద్దుబుకూడ దప్పికొని యుండెను. చుట్టు నరణ్యమున నీరెక్కడను లేదనుమాట వచ్చునపుడు ప్రాంతీయులు చెప్పిరి. ఇక ముందు గతియేమి? అను నీ యాలోచనకు బండితోలెడు శూద్రులుకూడ, వచ్చిరాని మాటలతో, సామిలేడా? యని ధైర్యముగ బండ్లు కట్టుకొని రాసాగిరి. గాఢముగా చీకటి ప్రవ్మెను. ఈశ్వరుడు, శ్రీవారిని దలంపుచు నార్తితో నడచుచుండెను. కొలది దూరము వచ్చువరకు మార్గమున మూరెడు వెడల్పుతో ఒక చిన్న చెలిమెవంటిది వర్షముచే కోయబడి యింకుక యిసుక గలిగి కానవచ్చెను. అచ్చట ఎంతదూరమునకైనను నీరు లేదనుమాట, వారలకు జ్ఞప్తిలో నుండెను. అయిన వాచిన్న కొలను గాంచి బండ్లనాపి, స్వామిచ్ఛ వేమైన సరి, యని ఇసుక తీసి చూత మని తొలుత కొంచెమిసుక దీసిరి. తీయుట తోడనే తడి యింకుక చేతికంచెను. "తడిబుట్టె" నని సంతోషముతో నా మనుష్యులు ఈశ్వరుడుకలిసి కొంచెము లోతుగా

నిసుక తీసివేసిరి. అప్పటికి స్వామిచ్ఛతో చెంబు మునుగునంత నీరువచ్చెను. అప్పుడు మనమాట తరువాత కాని తొలుత వెద్దులు నీరుత్రాగవలె, వని కొంచెము చిక్కియున్న వెద్దును మొదట దెచ్చి నీరు త్రావింపగా దానికి దగిన నీరును చెల్మె ప్రసాదించెను. దానికి స్వామిదయను శ్రీవారి ప్రభావమును వారు లోలోన కొనియాడుకొనుచు తిరిగిచూచువఱకు మరల వెద్దుత్రాగునన్ని నీరు వచ్చెను. రెండవ యెద్దును సంతోషముతో దెచ్చి త్రాగించిరి. తిరిగి మూడవ యెద్దున కల్లే నీరు గానవచ్చెను. పశువులన్ని కడుపునిండ నీరుత్రావెను. మరల జూడ నల్లే నీరువచ్చెను. బహు సంతోషముతో నచ్చట తిన్నగ వంట సాగించిరి. ఆ నీరు వంటకు నీయందరికి త్రాగుటకు సరి పోయెను. రాత్రి యడవిలోనే హాయిగ పడుకొనిరి. మిగుల భయంకర మన్నచోటనే హాయిగ నిద్రించిరి, ఉదయముకంచె ముందులేచి బండ్లు గట్టుకొని ప్రయాణము సాగించిరి. పోవు నప్పుడా చెల్మెనుజూడ నీరేమియులేక యెప్పటివలె సిద్ధ మయ్యెను. ఎంత వింతయిది? బెబ్బులులు దిరుగు నడవిలో నీరు పండుకున్నను లేశమైన కొంత వాటిల్లలేదు. నీరులేని యరణ్యమున నేమి లోటు ఘటించలేదు. కారణ మేమన "పోయినవారసమాన సమాన మహనీయులగు శ్రీనారాయణ గారి పరివారముకదా! ఈ పరివారమున కాపద గల్గుటతో జగన్నాథునకే యపకీర్తి ఘటించును. ఆ మహనీయుని దివ్య సంకల్ప సామర్థ్యము. ఇట్లు పోషించు శ్రీజగదీశ్వరుని యభిమాన పూర్వక రక్షణము. ఇక యీయిర్వురి యధికారమున లేని భయంకర విపత్కర వస్తువు ఎచటినుండి దాపరించును.

కావున వీరల ప్రయాణము విజయవంతముగ సాగుచున్నది. ఆ బండ్లు ప్రాతవి. నడచుచుండ చిటచిట ధ్వనులు జేయుచు, ఎప్పుడు విరిగిపోవునా ? యను ననుమానమును ధ్రువ పఱచుచున్నవి. ఆ గ్రామము చేరుకొనిన తర్వాత, అందఱ కాశ్చర్యమే ? రాత్రి యాయడవిలో పరుండి బయటపడినవాడెవ్వడు లేదు. మీకెట్లు వచ్చితిరి ? మీకు నీకెట్లు లభించెనని యందరు నడుగ జరిగినదంత నీశ్వరుడు చెప్పగా ఆ పాంథీయు లందరి కద్భుతానందము కలిగెను. ఇంతటి ప్రమాదకరములగు బండ్లతో, మించిన కట్టెల బరువుతో గౌరారమను ఆశ్రమ సమీప గ్రామమును జేరుకొనిరి. ఈ బండ్లను, ఆ యెద్దులను, బలువుగ నింపిన కట్టెలను చూచి, చూపరులందరు ఇంతటి దూరములను, ఇన్ని కట్టెలు, కల్లుభారమును, ఈయెద్దులెట్లీడ్చుచున్నవి. ఈ విషయమంత మీయయ్యగారికే తెలియును, చూడ బహు విచిత్రముగ నున్నదని మిగుల నాశ్చర్యపడిరి. ఈయూరికి ప్రక్కన ప్రభుత్వపు మోటరుకార్ల రోడ్డొకటి యుండును. తఱచుగ రోడ్డుపైన కార్లు ఎక్కువ తిరుగుచుండును. ఒకబండి సరిగ రోడ్డుమీదకు వచ్చెను. అంత నొక మోటరు వచ్చెను. ఆ యెద్దులు యీ మోటార్ల నెన్నడు చూడనివి కావున వెంటనే బెదరి, రోడ్డుక్రిందికి బండిని లాగుకొని పెద్ద బొరియలలోని కీడ్చుకొని పోయెను. ఆ బండిపైన గల మనుష్యునకేమిచేయ వీలులేక భయముతో నొక్కసారి స్వామీ ! యని కండ్లుమూసెను. అంత నా యెద్దులు బొరియకు రెండ్రెడు దూరమువరకు బండినీడ్చి, ఎవడో యంతస్థుడై మరల్చి నట్లు గిరుక్కున రోడ్డు పైభాగమునకు జేరుకొనెను. ఆ బండియే వడినచో, మొద్దులు క్రిందపడును. మనుష్యుడు చచ్చును.

క్రిందపడినమొద్దు లాశ్రమమునకు చేరకుండును. ఇట్టి ముప్పేమి వాటిల్లనీయక, జగత్పతి యెద్దుల హృదయములలో నిలచియే రక్షించెను. ఇక రెండు దినముల కాశ్రమమునకు బండ్లు చేరును. ఆశ్రమమునగల శ్రీ నారాయణగారు, వచ్చు బండ్ల విషయ మెరుగరుగదా! వాటి తెల్లవారుజామున శ్రీవారికి స్వప్నమిట్లు పడెను. ఆశ్రమమునకు ప్రస్తుతమున్న దొడ్లవై పు నుండి వచ్చి, శ్యామలవర్ణుడై, పీతాంబరము గట్టి, మెడలో వనమాల శోభిల్ల, చేత చక్రము మెరయ, నడుమున పద్మరాగ వస్త్రమునుజుట్టి, ముఖమున, శరీరమున చెమటలు జాలువార, కాళ్లు ధూళితో గ్రిమ్మియుండ. చతుర్భుజమూ ర్తియై జగ న్నాథుడు, శ్రీవారికి గోచరించెను. అప్పుడు, స్వామిని వీరు గాంచి, స్వామీ! ఇదియేమి? శరీరమున నింత చెమట నిండిన కారణమేమి? చాల శ్రమపడి వచ్చితిరి. ఏమిలీలగావించితిరి? అని యాశ్చర్యముతో నడిగిరి, శ్రీజగత్పతియు విట్లనును. వేర్మి బెదరింపుతో చూపుడువ్రేలు నాడించుచు. "మరి ఈ బండ్లు ఎట్లువచ్చినవి? వట్టిగనే వచ్చినవని యనుకొంటివా? చెమట యేమని యిప్పుడడుగుచున్నావు? ఇట్లని అంతర్ధానుడయ్యెను. ఇంతలో మేల్కాంచునప్పటికి కొంత దగ్గరనుండి బండ్లచప్పుడు వినవచ్చెను. ఈ స్వప్నమున కానంది:పుచు, శ్రీవారు స్నానము చేయునంత, ఈశ్వరుడు రానేనచ్చెను. జరిగినదంత తెలిపెను. కట్టెలు తెచ్చినబండ్లు, ఆశ్రమమును జేరుటతోడనే పట పట విరిగికూలెను. ఇంతవరకు స్వామి, తనశక్తిని బండ్లకాధారముగా నిలిపి, లాగుకొని వచ్చెను. ఇచ్చటికి చేరువరకు, పని పూర్తి యయ్యెను. కూలినను బాధలేనిచోట, స్వామి తనకార్యత వదలుకొనెను. అర్జునుని, కృష్ణుడు, తొలుత దింపి తానుదిగి,

కాధ్యతలేని రథముపై పగ్గముల వదలిన వెంటనే, భగ్గున మండి నట్లు, యిచ్చటగూడ, అట్లే జరిగెను. అప్పుడు తనకొరకు జగన్నాథుడు పడిన శ్రమను, తలంచి, శ్రీ నారాయణగారు ప్రేమార్తి భావములతో స్వామిభజనము సేయుచు, సర్వము ప్రభులీలయని భావించి వంటశాల కట్టు కార్యక్రమము పూర్తి గావించిరి. బోటిగడ్డలపైన, తొలుతపచ్చి చూచినవాడు ఇచ్చట వంటశాల, ఇచ్చట సభాస్థానము, మొదలగునవి సంకల్పించి నట్లు కొన్ని యిప్పటికి పూర్తి యయ్యెను. సంకల్పముల నందరము చేయవచ్చునుగాని, వానిలో నిస్స్వార్థత, సత్యత, నిశ్చయము, ఇవిలేని కారణముచేత, ఆ సంకల్పములు శుద్ధ ములు కావు. శుద్ధసంకల్పము కానప్పుడు, స్వామి చేరుటకు వీలులేదు, స్వామి చేరకున్న కోటి యుగములైన, వాంఛా సిద్ధి గానక, నూతిలోని కప్పవలె, బెకబెక లాడవలెను. అట్లు గాక శ్రీవారు, సమర్థమైన శుద్ధసంకల్పముతో, స్వామివశమున కార్యసిద్ధి బడయుచుందురు.

శ్రీనారాయణగారు, భగవద్విషయములేని సమ యము గడుపరు. పూజా, జపము, భజనలు, ఇవి సంతతము వ్యసనముగ నాశ్రమమున జరుపబడుచుండెను. వీరి కాదినుండి నామ ప్రేమ, యత్యధికముగ గలదు. నామమునకు, నామి యగు ప్రభువు, చారమునకు కట్టువడిన గాలి పటము వలె, బద్ధుడైయుండును. ప్రతి వస్తువునకు రూపమున్నను, నామము

లేకున్న వ్యవహార యోగ్యతయే లేదుగదా! రెండక్షరముల నామము నీరు అనునది. ఈ నీరు అను నామముచ్చరింప నిదే, ద్రవమైన పదార్థము రాదుగదా! అది యాకృతిలో నెంత గొప్పదైనను, చిన్నని నామమునకే కట్టుబడి యుండును. అట్లే పావనమగు భగవన్నామమునూడ, అఖండా సీమ భగవత్ పదాకర్షకమను సూత్రమును, మనమహనీయుడు గుర్తించి, తాను మహారుచిగ నాస్వాదింపుచు, ఆశ్రితులకు నామ ప్రచారము విరివిగ చేయుచుండిరి. ఈ కారణమున ఆశ్రమము నామమయ మయ్యెను. గుండ్లు, చెట్లు, కొమ్మలు, గోడలు, ఆశ్రమము నందంతట భగవద్దివ్య నామము నిండెను. ఇట్టి శ్రీవారి యమిత నామప్రేమకు స్వామి, ఆకర్షింపబడి, ఈస్థానమున వీరున్నను, ఎచటికైన నేగినను, ప్రభువే సంత తము, నిర్వహింపనెంచివట్లాక, ఘటన తెలుపుచున్నది.

ఒకనాడు, శ్రీనారాయణగారు, లేనప్పుడు ఆశ్రమమున, నర్సమాంబగారు యశోదమ్మగారు, ఇద్దరుచంటిపిల్లలు, మాత్ర మేయుండిరి. అపుడు, వాద్య తాళములతో నిచట భజనగల్పు వారెవరు? వీరు అంతస్సున నామము సల్పుదురుకాని, బహి రంగభజన నిచ్చట నున్నవారికి చేయరాదుగదా! ఆశ్రమము నకు మూడుమైళ్ళదూరమున, మాముదాల యను గ్రామము కలదు. ఇది మహనీయుని యత్తవారియూరు, ఈయూరిలోని శూద్రులు చేనిపనికై, తిని యామమునర బ్రొద్దునకు, తమ

చేలలోనికి చేరిరి. ఇచటి కాళ్రిమము చాచాపు రెండుమైళ్ళ దూరముకలదు. చేనిపని చేయబూను నా, శూద్ర స్త్రీపురుషు లెల్లరకు, ఆశ్రమమునుండి, అఖండముగ రెండువందల మంది గుమిగూడి కొన్ని వాద్యములతో భజన చేయుచున్నంతటి ధ్వని వినవచ్చుచుండెను. అది వినుటతోడనే యాజనమంత నేదో విశేషవిధాన మాశ్రమమున జరుగుచున్నది. అందుకే గొప్పభజన సాగుచున్నదని పెద్దయుత్సాహముతో నాశ్రమ మునకు వచ్చిరి. వారికి పూర్తిగ చేరనంత వరకు, దగ్గర, దగ్గర జరుగుచున్నట్లే వినవచ్చెను. వచ్చిచూడ నిచట నేమియులేదు. ఆ జనులందరిని చూచి, యశోదమ్మ యిట్లనెను. మీరేల త్వర పడి వచ్చితిరి ? కారణమేమని యడుగ, జరిగిన విషయ మా జనులు తెల్పిరి. అప్పుడాశ్రమమున, వంట జరుగుచున్నది. ఈ విషయమున కందరు మిగుల నాశ్చర్యపడిరి. ఈ ఘటనవలన సంతతము, అఖండ భగవన్నామ భజన జరుగవలెనను మన మహాపురుషుని, సత్య సంకల్పమును జగత్ప్రభు వాచరణలో పెట్టినట్లు స్పష్ట పడెను. సంతతము వినబడదుగదా ! యను ప్రశ్నకు ప్రతి భగవల్లీల, ప్రకటాప్రకట భేదముకో సంతతము పాగుచుండుననియే శాస్త్ర నిర్ణయము. మహాత్ముల యను భవము కూడ కలదు. అటులే అప్రకటముగ, నామభజన మెప్పుడు నిచట జరుగుచునే యుండును.

ఆశ్రమ రక్షణము జగన్నాథునిదే. ఎందుకన గుడిసె లలో నున్నపుడు, ఒక గోనెతట్టు గట్టిగా కట్టుకొని నిద్రిం తురు. చెంబులు మొదలగు పాత్రసామగ్రి ఎంత ఎచట పార వేసినను, ఒకటియు పోవునదికాదు. ఎవడైన నొకవస్తువు

ముట్టెనేని, స్వామియే వానివెంటబడి, లాగుకొని వచ్చును. రాత్రులుకూడ శ్రీ జగన్నాథుడు తిరుగుచు రక్షణ చేయును.

ఒకనాడు శ్రీనారాయణగారు కొన్ని దినములపాటు గ్రామాంతరమున కేగిరి. అశ్రమమున, యశోదమ్మ, శ్రీ నర్సమాంబ, పిల్లలును యుండిరి. మరుకూకునుండి పరిచితినము రాత్రికొకడు శ్రీవారు లేరని, పరుండుటకు వచ్చువాడు. ఒకనాడతడు కొంచెము, బడలిక యున్నదని, ఇవ్వేళ పోకున్న ఏమగునని? అశ్రద్ధతో రాక తన ఇంటనే పరుండెను. వాడు నిద్రించిన పిదప, ఒక పురుషుడు వచ్చి ఇట్లు అనెను. "ఇవ్వేళ పోలేదెందులకు? ఆశ్రమమునకు పొమ్మని గట్టిగ లేపెను! అతడు మేల్కాంచి "ఏమో?" యని విసుగుతో నల్లేతిరిగి పడుకొనెను. ఆ పురుషుడు మరల కోపముతో వచ్చి ఇట్లనెను. "ఇంకను పోలేదా!? పొమ్మనినను మరల పరుంటివా! అని" ఒక చెంపదెబ్బ పెట్టెను. అప్పుడతడు చక్కగమేల్కాంచి భగవత్కృత్యమున కాశ్చర్యపడుచు, వారాత్రి యాశ్రమమునకు వచ్చెను. జరిగిన కథ చెప్పి వాచిన చెంపను చూపెను. అందుల కాశ్చర్యముపడి భగవానుని దయను, అభిమానమును కొనియాడుచు స్మరింపుచుండిరి. ఇట్లాశ్రమమున స్వామియే ఎల్లప్పుడు దయాభిమానములతో రక్షింపుచుండెను.

ఒకనాడు శ్రీనారాయణగారు కొంచెము చెమరుచున్నదని నిరావరణమగు ముంగిటి ప్రదేశమ్ములో పడుకొనిరి. వీరి శరీరప్రకృతి సాధారణముగ మృష్ణ ప్రధానమైది. కాస్త తఱచుగా చలువను గోరుచుందురు. కాని యపుడు వీరికంత

ర్జ్వరముకూడ కొంచెముండెను. అట్టి స్థితిలో నిరావరణముగ పడుకొనిరి. కొంతరాత్రి యగువరకు ఒక పురుషుడు వచ్చి యిట్లనును. "నాయనా! లెమ్ములెమ్ము. లేచి లోపల పరుండుము." అని ఇట్లనుచుండ వీరు కనులు తెరచి చూచుసరికి అన్న వ్యక్తి శరీరావయవములు గోచరించినను, వర్ణము స్పష్టముగ కన్పడుచుండెను. అట్టి పురుషు డంతర్ధానుడయ్యెను పిదప అట్లే వీరు పడుకొనిరి. మరల నాపురుషుడే వచ్చి, కొంచెము గట్టిగ పిలచి లేపెను. వీరు లేవక కన్నులు తెరచి చూచి, అశ్రద్ధతో నట్లే పండుకొనిరి. ఇక మూడవసారి అదే పురుషుడు వచ్చి గట్టి పట్టుదలతో పాదమొకటి వెనుకకు మిగువుగ నిలిపి రెండు చేతులతో మంచముమీద పండుకొని యున్న వీరి భుజములపట్టి లేపి ఇట్లనెను. "లేలెమ్ము! లోపల పడుకొమ్మన వినక ఇచ్చటనే పడుకొనుచున్నావా!? అని వీరిని లేపి కూర్చొనజేసెను. అపుడు వీరు లేచి చూడ అస్పష్టముగ కన్పడు పురుషు డంతర్ధానమందెను. వీరు తన కప్పుకొనిన గుడ్డను చూచుకొనిరి. ఆ వస్త్రము మిగులదొడ్డుది. అది మొత్తము మంచుతో తడిసి, పిండిజూడ చాల నీరు ఱాలెను. అప్పుడు వీరివారు ప్రభువుచేసిన కృత్యమును చూచి విస్మయమున నిట్లనుకొన సాగిరి" ప్రభూ! నీదయ నేమని వర్ణింతు!? నేను మంచులో పడుకొనుటవలన నాకుగల అంతర్జ్వరమునకు మరింత దోహదమని, అది మిగుల కీడు చేయునని నీవు మూడుసార్లు శ్రమపడి నాకొరకింత మమతతో వచ్చితివా?! నేను కనుగొనక నీవు మూడు పర్యాయములు వచ్చునట్లు చేసితినిగదా!" యని కృతజ్ఞతా బాష్పములు రాలుపుచు, ప్రభువును చింతింపుచు, లేచి లోపల పడుకొనిరి.

ఈమాత్ర మాపదకై నను జగత్పతి పీఠిని వెంబడించి, విడువక మక్కువతో పోషింపుచుండెను.

—: శ్రీవారి సహన శీలము :—

శ్రీ నారాయణగారొకమారు పెండ్లికై పిలువబడి ఒక యూరికేగిరి. అచటికి పండితగణము, సోమయాజిగణము. మరియు సామాన్య బ్రాహ్మణ జనము విరివిగ వచ్చెను. అందరికి, శ్రీవారికి అడుగులకు మడుగులు పరుప, ప్రేమ గౌరవ, విశ్వాసములు మనఃపూర్వకముక నుండును. శ్రీవారు వచ్చునపుడు కొంద రెదురేగి, తీసుకొనివత్తురు. కొందరు వెంబడించి, కావలసిన వస్తువుల నభిప్రాయమాత్రముతో గ్రహించి, తెచ్చియొసగుచుందురు. ఇట్లఖండ గౌరవము శ్రీవారికి జరుగుట ఎల్లరకు సంతోషమే! ఆ పరియోజనమున బ్రాహ్మణజనమంత నొక్కచోట కూర్చొనవలసి వచ్చెను. అందరికి పెద్ద పెద్ద తివాచీలను పరచిరి. కాని ఆ సభాస్థానమున పూజ్యస్థానముగ శ్రీ నారాయణగారికి విశేషముగ దిండ్లు మొదలగునవి పెట్టి, ఆసనము కల్పించిరి. ఎల్లరు సభలోనికి వచ్చి కూర్చుండిరి. శ్రీ నారాయణగారుకూడ నమ్రమైన రూపురేఖలతో వచ్చి కూర్చొని వెనుకనున్న మెత్తను చూచిరి. వీరి కించుక దూరమున నొక సోమయాజులవారు కూర్చొనిరి. ఆ సోమయాజి ఈడున పెద్దవాడు. విద్యగలవాడు గూడ. అందువలన శ్రీ నారాయణగారు తనకిడిన దిండును వారు గొప్పవారని సోమయాజులవారి వెనుక నిల్పబోయిరి. దానిని సోమయాజి చేత తీసుకొని, అసహ్యభావముతో విసరి ముంగిట పారవై

చెను. వీరి యాశయమేమన శ్రీ నారాయణగారి కింత గౌరవ మేమని గొప్ప అసూయ! శ్రీవారికిట్లు చేయుమని ఎవ్వరు చెప్పుటచే జనులు చేయుచున్నారు? కళావతారులగు శ్రీవారిని దర్శించినంతమాత్రమున మందహృదయములు గలవారు సైతము, తమంతటతాము ప్రేమింతురు. గౌరవింతురు. ఇట్లు సైజముగ జరుగుచున్న వారి గౌరవాభి వందనములు వీరికి హృదయమున, అసూయాశల్యములై వేధింపుచున్నవి. అందు వలన నా దిండును పారవై చెను. ఇతనికి నిష్కారణముగ సహించని యసూయా దోషమునకు స్వామి ఫలమీయక ఎట్లూర్కునును? అందును భాగవతాపచారము, స్వామికి మరింత జ్వాల కలిగించును.

కావున వెంటనే సోమయాజుల, పొట్టలో తీవ్రమైన నొప్పి బయలు దేరెను. అంతకుపూర్వము తన కీవ్యాధి ఎన్న డును లేదు. భగవద్రూపుల నకారణముగ, నిందించిన దోష ఫలమిది. గిలగిల కొట్టుకొనుచు చాల ఆయాసపడుచుండ శ్రీనారాయణగారికీ విషయము తెలిసెను. వెంటనే శ్రీవారు, సోమయాజులను జేరి "అయ్యా! ఆయాస పడుచుంటిరా? యని చల్లగ మాటలాడిరి. కరుణాదృష్టితో, నా పొట్టను చూచి, ద్రోహికై నను పూజసల్పు పుణ్యపురుషులు గావున, తన మృదుకరమున వారి పొట్టపై తిన్నగ వ్రాయుచు; భగ వాను నిట్లు ప్రార్థించిరి. "స్వామి! ఇతనికింత బాధ ఎందులకు గల్గించితివి? అందరు నీవిడ్డలేకదా! అతడొక అపచారము చేయవచ్చును. చేసినను నీవు నాకోరిక ప్రకారము మన్నిం పవా?! నా నిమిత్తముగ బాధ పడుచున్న వ్యక్తిని నేనెట్లు

జూతును ?" అని ప్రార్థింపుచు భగవన్నామము సేయుచు అతని పొట్టను నిమురుచున్నంత నొప్పి తటాలున తగ్గెను. ఇట్లు వీరు చేయకున్న ఆ నొప్పి తగ్గుట అసంభవము. ఏలయన భగవ దపచారమును భగవానుడు స్వతంత్రముగ మన్నించి ఆ ఫలమును మార్చి వేయజాలును కాని భక్తులకు సలిపిన తప్పును మాత్రము స్వామి స్వతంత్రముగ మన్నింపజాలడు. వారల అభిప్రాయము లేక రవ్వంత నైనను మార్ప జాలదు. కావున శ్రీవారి వాంఛ స్వామి కందని యెడల నొప్పి తగ్గుట అసంభవమే ! ఈ అవమానమునకు వేరొకడు దీనికి ప్రతిక్రియ చేయకుందునా? ! శ్రీవారు మాత్రము ప్రతీకారమునకు బదులు, అతనికి మనఃపూర్వక పరిచర్యయే గావించిరిగదా ! కావున వీరి సహన శీలమెంత స్వతస్సిద్ధమో దీనివలన విస్పష్టమగును. ఇట్లనేక సద్గుణనుణుల సంపద శ్రీ వారిలో పూర్ణముగ నిండియుండును.

—: శ్రీచక్రము - దానిలాభము :—

శ్రీ నారాయణగారి శుద్ధాంతఃకరణమందు నెపుడేది కావలయునని యిచ్ఛగల్గునో దానిని స్వామి విచిత్రముగ సమకూర్చుచుండును. ఇటుల వేల ఘట్టములు వీరి జీవితమున స్పష్టముగ కానవచ్చుచున్నవి. ఒకమారు వీరి హృదయమున "శ్రీ చక్రమండిన బాగుండును. మాతృ సేవకూడ జరుగవలె" నని యేకామనలేక నిర్మల నిష్కామ చిత్తముతో సంకల్పించిరి. ఇట్టి సంకల్ప మగుటతోడనే ప్రభువులీలగా పూర్తి

జేసిపెట్టును. ఈ సంకల్పమయిన కొలదిరోజులలో వీరికొక స్వప్నము కల్గెను. అదెట్లన;— దొంతిలో "అయ్యగార"ని సుప్రసిద్ధులగు సౌజన్యమూర్తి ఉత్తమ వ్యక్తి శ్రీదేవీ సేవా సంప్రదాయ శీలుడై యుండెను. "దొంతియను గ్రామమునకు వీరుపోయిరి, పోపుటతోడనే అయ్యగారు వీరిని గౌరవించి ప్రేమతో సత్కారము గావించిన. మాట వరుసలో శ్రీచక్ర విషయము వచ్చెను. అయ్యగారు శ్రీ నారాయణగారిని పరికింపుచు నిట్లనెను. "నీకు శ్రీచక్రము కావలయునా" అని యన "ఔన"ని వీరనిరి. అంత వారు నీవు శ్రీచక్రార్చనము చేయదలచినప్పుడు శ్రీచక్రము నీకు జిక్కకుండునా? నీచేయు పూజనుగోరి శ్రీదేవియే వరుగెత్తుకొని నీదగ్గరకువచ్చు"నని యయ్యగారనిరి. అది విని శ్రీవారిట్లనిరి. "మీరు ప్రేమతో నట్లు పలుకుదురు." అని యన నపు డయ్యగారు సంతోషముతో నేనే శ్రీ చక్రము నీకొసంగెద" నని యనిరి. అదివిని శ్రీ వారాయణగారు మిగుల సంతోషముతో "నింక కావలసిన దేమి? మీరు దయతో నిచ్చినపుడు సహర్షముగ గైకొందు" నన, నింతలో నయ్యగారు స్ఫటికరూపమగు స్వచ్ఛమగుస్ఫటిక శ్రీచక్రము దెచ్చి "చేయిజాపుమ"ని యిచ్చుచుండిరి. ఆ చక్ర మును రెండుచేతులతో శ్రీవారు గొనుచుండ చక్రము జాలి క్రిందపడెమ. అందువలన కొంచెమునుమానించినట్లు కన్పడిన శ్రీవారిని జూచి యయ్యగారిట్లనిరి "క్రిందపడె"నని యనుమా నము కల్గెనా? అవలక్షణముకొఅకు పడలేదు. క్రిందపడుట వలన శ్రీచక్రము క్రింది ఫలమునిచ్చుటకే యుపయోగించు" ననగ నైహికభోగములనే యిచ్చును. ఆ ముష్మికమునకు నీ వాచరించునదియే సమర్థమైయున్నది. క్రిందపడుట నీయర్థము

కొలకే పడెను. సందేహమేమిలేద"ని చెప్పిరి. ఇదివిని శ్రీ నారాయణగారు రిట్లనిరి. "మీరు చెప్పినట్లే నమ్ముదును. ఫల సాధనకొరకే యర్చనను జేయు నుద్దేశము కాదు. శ్రీ చక్రా ర్చనముచేయవలయు" నని మాత్రమె యుండెను. ఇక మీరు చెప్పినవిధమ నాకేమి యనుమానము లేద"ని యింతలో మేల్కాంచిరి.

కొన్నిదినములకు 'గణపుర'మను గ్రామమునకు శ్రీ వారు పోయిరి. అచ్చట పెద్ద శ్రీచక్రమర్చనలేక యుండెను. మీరు చూచి తీసుకపోవచ్చునా ? యని యచ్చటివారి నడుగగా వారలకు విషయ లక్ష్యమే లేదు కావున, తీసుకపొమ్మనిరి. ఆ స్వప్నమునకు పరిభవిట్లు సమకూర్చె"నని సంతోషముతో శ్రీచక్రము నాశ్రమమునకు తెచ్చిరి. స్వప్నమున సూచింపబడిన దేవీదీజాపరులగు లక్ష్మయ్యగా రెచ్చటనుందురో ? ఎట్టివారో ? వీరికి పరిచయములేదు. కావున, చందర్తివోళ్ళ శాస్త్రిగారు విరివిగ వీరిదగ్గరకు వచ్చుచుండిరి, మీరు దేవ్యుపాసనాపరులు వీరిని శ్రీ నారాయణగారు రిట్లనిరి. "మీరిడవచ్చు"నని కోరిరి. "మీకు నేనిచ్చు సామర్థ్యము గలవాడనా ?" యని యసమ్మతిని తెల్పిరి. శ్రీ నారాయణగారిట్లు సమాధానించిరి. 'అన్యోన్య గురవో విప్రాః' అనగ బ్రాహ్మణులలో నొండొరులు గురు భావనతో మెలగవచ్చును" అని యున్నది. కావున మంత్రము దెల్పినంతమాత్రమున" నేను మీకుగురువు" నను విశిష్టగురుత్వ భావము మీరు పొందకుడు. విప్రులకొకరికొకరు సామాన్యగురుత్వభావన జూచుకొనవలసిన సామాన్య విధియున్నట్లే యీ విషయమునకు సమ్మతించవచ్చు" నని

తెల్పగా వారు సమ్మతించి శ్రీ చక్రదీక్షకు మూలమంత్రము దెల్పిరి. శ్రీ నారాయణగారు దీక్షగైకొనిన యొకనాడే శ్రీ చక్రమునకు మహాపూజ నొక్కమారు సల్పిరి. అంతటి తోడనే జగజ్జనని సంతోషించెను. శ్రీవారి హృదయనై జప్రేమ శ్రీకృష్ణ ప్రభువునందు కావున చక్రదీక్షబూనినప్పుడు నేను శ్రీదేవీ పరమైన ధ్యానముగ దేవీసేవ జేయజాలను. "కృష్ణప్రభువే చక్రాధిష్ఠాన దైవ"మని ధ్యానింపుచు పూజింతు"నని తన నిజస్వభావమును చంద్రమౌళిశాస్త్రిగారి ముందనిరి. వారును శ్లో॥కదాచిదాద్యా లలితా పురూపా కృష్ణవిగ్రహా॥ ఒకప్పుడు లలితాదేవి పురుషరూపమున శ్రీకృష్ణమూర్తిగా మారి లీల సల్పె"నని యున్న ప్రమాణమును జూపి "మీ రెట్లు చేసినను సరియే" మీకు నియతిపెట్టువా డెవడని యనిరి. తిరిగి మఱొకనికి శ్రీవారి దీక్షావిధాన మొసంగిరి. అప్పటినుండి యాశ్రమమున వీరి శిష్యులే పూజనేయుచుండిరి. కాని వీరెన్నడు మరలపూజ సల్పలేదు. ఇటీవల వీరినుండి యెందరో దీక్షను గ్రహించి శ్రీ చక్రార్చన గావింపుచు సఫలులైరి. సర్వ మంత్రోపాసనలవలన గల్గిన పావనమైన యంతఃకరణముగల శ్రీ నారాయణగారికి మంత్రోపాసన యవసరములేదు. వీరి భావము నా యాదేవత కభిముఖమైనంతనే యా దేవత సుప్రసన్న యగును.

ఈ సమయమున శ్రీ నారాయణగారు నవార్ణమంత్ర మిడి సప్తశతీపారాయణములు శ్రీ దేవీ సేవలు విరివిగ శిష్యులతో ఆశ్రమమున జరిపించుచుండిరి. నవార్ణమంత్రాధిష్ఠాన దైవము చండీదేవి.

ఈయమ్మకు విపులముగ బలివిధానము జరిపించగలెను. కాని యాశ్రమవిధానములన్నియు పరమ సాత్వికములుగా జరుగుటకు శ్రీ నారాయణగారి యాశయము ఆ చండీమాతకు నైజమగు బలివాంఛ యుండుట సహజము. ఈ మహాపురుషుని సర్వదేవతాత్మక సర్వశక్త్యాత్మక శ్రీకృష్ణప్రభు ప్రేమభావము మీద ప్రచండ పరాక్రమము నా చండీదేవి యెట్లు సాగించును ? సాగింపలేకపోయినను కొన్ని బెదరింపులకా చండీదేవి పూనుకొనెను. శ్రీ నారాయణగారి స్వప్నమున నొక మారు ఒక పెద్దపులి బొబ్బలిడుచు వచ్చెను. వీరొకచోట నాత్మసామ్రాజ్యమున నానందామృతము గ్రోలుచు గూర్చుండిరి. ఇంతలో నా పెద్దపులి 'మ్రింగుదు' నన్నట్లు వచ్చెను. ఆ ధ్వని వినుచు శ్రీవారు ధైర్యముతో నిట్లనిరి. "మ్రింగుదు"నని యెవనిని బెదరింతువు. చచ్చువాడెవడో? భయపడువాడెవడో? వానిని మ్రింగుము. నన్ను చంపలేవు. నేనెన్నటికి మరణించువాడనుకాను. నాకు జన్మమరణ ధర్మములేలేవు." అని యనుచుండ నా పెద్దపులి నోరుదెఱచి వీరి మెడను పట్టుకొనెను. అప్పుడు శ్రీ నారాయణగారికి మెడపై కోరలు కుచ్చుకొనుటగాని మంటగాని గల్గక. ఆ పెద్దపులి నోరు. మెత్తనిదూదితో నమరించిన పలుపున తల జేర్చి పరుండినంత సుఖ స్పర్శానుభవము కల్గెను. అందువలన వీరాపెద్దపులి చర్యలకు నవ్వుచుండిరి. ఆ వ్యామ్రము తన శక్తి రవ్వంతయైన నీ మహానీయుని పై పాఱకుండుటచేత కంఠమునుపిడచి యంతర్ధానమయ్యెను.

మరల కొలది దినములకు స్వప్నమున "నొక సింహము గొప్ప తలాటముగల్గి విశాలమైన జూలుకదలుచుండ పెద్ద

యెత్తున భయంకరముగ గర్జన చేయుచు వాక్రమమున వరుగు క్రిందవలకు వచ్చి నిలచెను. నోటినుండి వాల్లెదు గజ ముల యెత్తు నగ్నిజ్వాలలు గక్కుచు నుగ్రముగ నడచుచు వా గర్జనలోనే సింహమిట్లనెను, "ఇప్పటినుండి సప్తశతీపారా యణములు చేయవలదు.'చండి' యను రెండక్షరముల నైనను అక్రమమున వాడవలదు. త్వరగా మానివేయవలెను" అనిచెప్పి యా సింహమప్పుడే జ్వాలలణచికొని మాయమయ్యెను. ఈ స్వప్నమువలన శ్రీవారాయణగారు సప్తశతి జరుగ స్వామికిచ్ఛ లేదని గ్రహించిరి. కాని వెంటనే నిరోధించలేదు.

తిరి మూడు దినములకు శ్రీ జగత్ప్రభువు గోచరించి కోపముతో ఇట్లనెను. "ఆషాఢశుద్ధమందు శ్రీ దేవినవరాత్ర ములు ఆషాఢివుత్సవము కూడ కలసి పండ్రెండు దినములు యుత్సవము చేయుచుండిరి" 'స్వామి' ఇట్లనెను. 'ఈ నవరా త్రిములు వలదు.' మూడుదినము లాషాఢియుత్సవమునే జరప వలెను. సప్తశతీపారాయణములు పలదనినను వినక నట్లే చేయుచుంటివి. ఇప్పుడైన నామాటవిని త్వరగా మాన్పుము. 'చండి' అని అనవలదు అని గట్టిగ తెలిపి ఇదిగో ఈ రెంటిని పారాయణములు గావింపుమని, విష్ణు సహస్రనామ పుస్త కము గీతాపుస్తకమును వీరికిడి, ఇవేనడుపించుమనిచెప్పి అంత ర్ధానమందెను." అపుడు శ్రీవారు మేల్కాంచి ఉదయమునుండి సప్తశతీవిధానమును విశేషమగు దేవీసేవను వలదని పూర్తిగ నివారించిరి. ఇందువలన శ్రీ వారాయణగారు పరమార్థ శిఖర మున నుండుటవలన, వీరి భావము సత్వాతిసత్వమై యుం

డును. అక్కడే స్థానముగూడ సాత్వికమైయుండవలెను. ఇట్టి పరిస్థితిలో ప్రవాహముగ జరుపుచున్న రాజస సేవా విధానములలో శ్రీవారి సంబంధముకూడదని జగత్ప్రభువే పట్టింపుతో తొలగించి యాశ్రమము నానందమయముగ జేసెను.

ఒకమారు శివరాత్రి దినమున అందరు నుపవాసముతో నుండిరి. ఇందు నల్గురైదుగురుమాత్ర మన్నము తినువారుండిరి. కావున వుపవసించువారికి నుపహారము మిగులజేసిరి. అన్నము తినువారు కొలది జనమేకదాయని రెండు శేర్ల బియ్యము నన్నము వండిరి. రాత్రికి పూజాదికృత్యము లన్నియు సలిపి, యుపహారము తినువారుపహారమును, అన్నము తినువారన్నమును భుజింప సిద్ధపడిరి. విస్తరులు వేసిరి, అంతట నా రాత్రి రెండు, మూడు గ్రామములనుండి, ఇరువదిమంది, హుటాత్తుగ వచ్చిరి. వచ్చినవారందరు నన్నము తినువారే. అందువలన విస్తరులు వేసి భోజనమునకు లెండని అందరిని పిలచిరి. ఎల్లరువచ్చి భుక్తికై విస్తరులముందు కూర్చునియుండ ఒక వంటచేయు బ్రాహ్మణుడు ప్రాగ్దేశీయు డుండెను. అతనికి ఈశ్వరవిశ్వాసము తక్కువవుండును. వండినవాడు తానే కావున, గబ గబ, నర్సమాంబవద్దకు వచ్చి ఇట్లనెను. "నర్సక్కా! ఎట్లు చేయవలె? వండిన దైదుగురికి, వచ్చినవారు ఇరువది మంది. ఈయన్న మెట్లు సరిపోవును?! ఇప్పుడు చేయవలసినదేమి? యని ఇట్లాత్రముతో నడుగ" నర్సక్క ఇట్లనెను. "నాయనా! నీ వేమి భయపడకు. వండిన పాత్రను జూడకుము. అందుండిన అన్నమునే తోడివడ్డింపుము. ఇంతే, ఇంకొకమాట మాట్లాడకు! కావున నందరికి వడ్డించుచుపామ్ము స్వామిలేడా?!

ఎల్లరు కూర్చుని యుండ, నిప్పుడు వంట చేయరాదు. కూర్చొ నినవారిని వలదనరాదు, స్వామి గలడు పొమ్మన" నట్లే వా బ్రాహ్మణు డిరువదిమందికి వడ్డింపుచుండ, మారుమారు వడ్డన లతో, వారలెల్లరు తృప్తిగ భుజించి, భేష్ ! మని బ్రేన్పులుఁ తీసి తృప్తిగ లేచిరి. చివరకా పాత్రలో వడ్డించిన వ్యక్తికి, ఈశ్వరునకు గూడ సరిపోవు యన్నము మిగిలియుండెను. వీరి ర్దరు దినుసరికి పాత్ర వట్టిదయ్యెను. ఈ ఘటనకా బ్రా హ్మణు డాశ్చర్యపడి యప్పటినుండి యమిత మైన దైవ విశ్వా సమతనికి పొడమెను. స్వామి, పాత్రలో నిలచి యన్న మొసగి భుంచువారిలో నిలచి తృప్తిపఱచి 'స్వామి కలడ,ను దృఢ విశ్వాసముగల శ్రీ నర్సమాంబగారి వాక్యములు ఋజుపు చేసెను. ఇంతటి యాత్మీయ పారిశుద్ధ్య సంపద, స్వామి పరా ధీన దివ్యభావము, నాటినది మన మహానీయులే. ఇట్ల లౌకిక సంఘటన లాశ్రమమున జరుగుచుండును,

శ్రీనారాయణ గారాశ్రమమున నెలకొనియుండ వంద లాదిజనము దర్శనముకొఱకు సుపదేశముకొఱకు విద్యకొఱకు స్త్రీలు పురుషులును విరివిగ వచ్చుచుందురు. బోధబడయు చుందురు. వచ్చినవారికి లేదనక యెంత శ్రమ తనకు వాటిల్లి నను 'అందరు భగవదూపుల'ని భావించి యన్నదాన మఖం డముగ సల్పుచునేయుందురు. ఎన్నిదినము లెవ్వరున్నను, 'పొమ్మ'ని 'యుండజన' దని యను సంకల్పమైనను వీరి యా త్మలో జీవితమున నొకమారును రాలేదు. లేక యింత వ్యయ మగుచున్నదని శిష్యులను "మీరు గురుదక్షిణ లివ్వవలె"నని లేక చందా రూపముగనైన, నివ్వవలె, నని యడుగుటను

మరణ తుల్యముగా నెంతురు. అయాచిత ద్రవ్యము వేగాని యొక్కనినడుగుట వీరు జన్మలో నెఱుగరు. 'యాచన చేయ కూడ'దను శపథమును శ్రీవారు తన తొలి జీవితమునసే చేసి కొని యుండిరి. పెట్టుకొనిన నియతిని ప్రాణాపాయ సమయ మున నైనను విడువకాద"ని యాత్మ ధృతిశీలులై రి. కావున చాల వ్యయమగుచుండెను. ఆదాయము తగ్గెను. అంతకు ముందుగల బంగారము మొదలు మూఁ ద్రవ్యము కూడ అతిథి సత్కారభాగ్యము కన్న నది యొక్కువ భాగ్యమనబడ"దని అమ్మి అన్నదానము జేసిరి. ఇప్పుడేమి యాదాయము లేక మూలధనమును లేక కొంత అప్పుగా తెచ్చిపెట్టుచుండిరి. ఋణము తెచ్చినచోట నడుగకముందు పెట్టిన యవధిరాక ముందు నీయవలయు"నని వీరి సత్యప్రతిజ్ఞ. తెచ్చినచోట నిడక మరల దీసికొను నియతియు వీరికిలేదు. ఇట్టి పరిస్థితులలో మలమల మాడునంత శ్రీమను డబ్బు విషయమై యనుభవింపు చుండిరి. అప్పుతెచ్చినచోటినుండి "డబ్బు పంపుమ"ని యొక యుత్తరము వచ్చెను,

ఆ యుత్తరము వచ్చుటతోడనే వీరికి శిరచ్ఛేదన మల్పి నంత బాధ మనమున గల్గెను. వారడుగక ముందిచ్చు వీరి సంకల్పమునకు విరుద్ధ మగుటవలన చాల నొచ్చుకొని స్వామి వైపునకు దిరిగిరి. ఒక్కనినైనను "నాస్థితి యిదియని చెప్పు కొనరు. చెప్పిన ప్రభువునకే చెప్పవలెనుగాని మట్టి బొమ్మ లతో వీరేమి చేయుదుర"ను నిర్ణయముతో చెప్పకుందురు. వచ్చిన వారు భుజించి పోవుటయేకాని దోసెడు బియ్యమును గాని యొక రాగికొత్త నైనను యిడ నెరుగరు. ఇట్లని

శ్రీవారొక్క శిష్యుని గూర్చియైనను సమాధానములేనిభావమును కోపమును ప్రకటింపరు. బాధగురువులు నిజముగ దక్షిణకై ప్రాకులాడి శిష్యుల బాధించి ద్రవ్యదానోపదేశములగావించి లాగుచుందురు. చివఱకు దక్షిణమాత్రసిద్ధి బడయుదురు. శ్రీవారు లోకము నుద్ధరింప కళావతారులు బోధస్వరూప సద్గురు మూర్తులు కావున ద్రవ్యము కొఱకై యత్నింపరు. ఇట్టివారి నొక్కడు లోకమున గుర్తించి మెలగడు. చివఱకు తీర్థమునకు వచ్చినట్లు వచ్చెదరు. కాని రాగి ముక్క నిచ్చుట యెరుగరు. ఇట్లు డబ్బులేనిశ్రమను ఒక రూపాయి యైనను చేతినిలేక యేడు వెలలు జరుగుచుండెను. వేల కొలది డబ్బు పొందగల్గిన భాగ్య హస్తమునకు నొక రాగి ముక్కలేని సమయము దాపరించెను. ఈ పరిస్థితిని భగవానుడు ఘటింప జేసెను. లేకున్న వేలడబ్బు వడుగక ముందొ సంగినవారి వెవడు ప్రేరేపించెనో యా ప్రభువిప్పుడు లేడా? ఆ ప్రభువే తిరిగి యిపుడు నీయకుండ ప్రేరేపించుచున్నాడా యన్నట్లుండెను. ఇచట ప్రభు ప్రేరితుడగు వ్యక్తి యేకారణము చేతనైన నాగిపోవువా? "శ్లో॥ ఈశ్వర సర్వభూతానాం హృద్దేశేఽర్జునతిష్ఠతి." అని గీత చెప్పుచున్నట్లు ప్రతి జీవుని హృదయ దేశమునగల ప్రభు ప్రేరణతోనే యిపుడు డబ్బు చిక్కకున్నది. కావున "ప్రభూ! సర్వ జగములు నీ ప్రభుత్వ శాసనములకు బద్ధములై యున్నవి. నా హృదయమున డబ్బు మొదలగు లౌకిక వస్తువులను నిన్ను కోరగూడ" దను ధర్మనిబంధము నాలో బాధించు చుండెడిదేమో? ఆ విషయములలో నైజము నీకు స్వాతంత్ర్యములేదు. సర్వమునకు నేనే కర్తను, నాశరణమున సర్వమున్నద"ని నా శరణమునసే

సర్వ వృత్తులతో చేర వలయు" నని కాబోలు నీవు చేయు పరీక్షయని తలపుచు నొకనాడు రాత్రి జగన్నాథు నిట్లుసంక్షోభముతో ప్రార్థించిరి. ప్రభూ ! నిన్నువిశ్వసించి నీవే సర్వమ"ని నమ్మితిని కదా నీవు నాకచటినుండి యుత్తరము రాక పూర్వము డబ్బు పంపునంతటి యోగ్యత నా కొసంగకుంటివి. నాకిట్లవమానము గల్గుటకు నీవు సమ్మత పడుచుంటివా? యని ప్రార్థించి కన్నీరు గార్చుచు పడుకొనిరి. "నా యసుంగు బిడ్డడగు నీ మహనీయుని హృదయమున నింత వేదన కల్గించి తిని గదా" యని జగదీశ్వరుడే యారాటపడి త్వరగా నాటి రాత్రి స్వప్నమున శ్రీ నారాయణగారికి గోచరించి యిట్లనును. "నాయనా ! ఇంత వ్యథపడుచుంటివా ? నీకేమియు భయములేదు. నేనున్నానుగదా ! ఇదుగో (xexx) అయిదు వందల డెబ్బదియైదు రూపాయల, నీకు వచ్చునట్లు చేసెదను. వానిలో వందరూపాయాలు నాకు వినియోగింపుము." అని ధైర్యము చెప్పి యదృశ్యుడయ్యెను. ఇంతలో శ్రీవారు మేల్కాంచి యెచ్చటినుండి రాగలవు? అహాహా ! స్వామి దయామయుడు గదా ! వెంటనే వచ్చి డబ్బురాదగు లెక్కను కూడ దెల్పి శాంతింప జేసెన"ని సంతోషింపుచుండిరి. అప్పుడు యాశ్రమమున పుట్టెడువడ్లు ఇవ్వది దినములకు తిరిగి చూచు వఱకు వ్యయమగుచుండును. అపుడిచ్చట వ్యవసాయక్రమమే లేకుండెను. కొనినను దొరకక యవస్థ జరుగుచుండెను. పయిన చెప్పిన స్వప్నము బడిన రెండుమూడు దివసములకు శ్రీనారాయణగారాశ్రమ సమీప గ్రామమునకు పోయిరి. అచట బంధువు, హృదయమునగల యంశముల చెప్పుకొనదగిన స్నేహితుడై కూడ యుండెను. అతని దగ్గరకు వెళ్ళి జేమ లాభ

ప్రశ్నములైన తర్వాత "గ్రామాధికారి, శ్రీవారి నొకమారు రమ్మ"ని వార్త నంపెను. అప్పుడు శ్రీవారు అతని యింటికి పోయి కూర్చొని క్షేమలాభము లడుగుచుండ నా యింటి వారిద్దరు నొక్కొక రూపాయిని వీరికొసగి నమస్కరించిరి. వానిని గైకొని శ్రీవారు బంధువుతో నిట్లనిరి. "నాయనా! యేడు నెలలకి రెండురూపాయిలు మాత్రము చేతి కందిన విరా!" అని యనుటతోడనే యాబంధువు "మీరెంత కృప నొందితి"రను భావముతో 'భోరున' నేడ్వసాగెను. అతడేడ్చు చుండ వీరికి గూడ యించుక కన్నీరువచ్చెను. ఇర్వురు చాల వఱకు తమ తను విషయములు మాట్లాడుకొనిరి. ఇదియే స్వామి చెప్పిన ఆదాయమున కారంభము అచ్చట భుజించి శ్రీవారు కేశవపురమునకు వెళ్ళిరి. అచట జరుగు వార్షిక నవరాత్రులకు వీరు పోవుట సహజమైయుండెను. శ్రీవారి కచట ప్రతివత్సరము నవరాత్రములలో నల్బది రూప్యము లిచ్చుట వార్షికమైయుండెను. ఆ దినములలో నివిఁచే ఉత్త మోత్తమోత్తమ సన్మానముగా గణింపబడును. ఇట్లుండ నీ నవరాత్రములకు పోయిన వీరికి తలవని తలంపుగా నూట ముప్పది రూప్యము లొక్కుమ్మడిగ వచ్చెను. ఇందుకు స్వామి లీలయే "యిద"ని గ్రహించి స్వామిని స్మరింపుచు నాశ్రమ మునకు జేరిరి.

పిదప వేరొక యూరికి బంధుత్వ రీతిగా నచ్చటి వారిని తీసుక వచ్చుటకు శ్రీవారే వెళ్ళవలసి వచ్చెను. ప్రయాణమై వీరువెళ్ళి మార్గమధ్యమునగల నొకయూర రాత్రిపరుండిరి. వీరెచ్చటికేగిన సుప్రసిద్ధమూర్తులు గావున వీరిని దర్శింప

మూగనివారెవరు ? కావున అందరితో మాటలాడి పడుకొనిరి. ఉదయమున వీరులేచి ప్రయాణమగుచుండ గ్రామస్థులు వచ్చి యిట్లనిరి. "నాయనా ! ఇవ్వేళ కార్తీక పూర్ణిమ పర్వము గదా ! మీరు లభించుటయే దుర్లభము. కావున కొలదిసేపు నిల్వుడు. మావినతి మన్నింపుడని ప్రార్థింప 'సరె' యని నిలిచిరి. అచ్చట ఆకస్మాత్తుగ నందరు వచ్చి దక్షిణలిచ్చి నమస్కరింప శ్రీవారికి నల్వది రూప్యములు గంటలో వచ్చెను. ఇది స్వామిచెప్పిన లీల"యని గ్రహించి ప్రయాణము సాగించిరి. మార్గమధ్యమున మఱొక గ్రామమునుండి పోవుచుండ నొక వైశ్యుడు త్వరగా నెదుటిగవచ్చి "అయ్యా ! ఈపూటపోవల" దని బలాత్కారముగ బండిని విడచి శ్రీవారి నాపివేసెను. వీరు సమ్మతించియుండ సాహిత్యము మొదలగునవి రాగ వంట జేసికొని భుజించిరి. ఇంతలో వా వైశ్యుడు క్రొత్తగ చేయించిన నొక మేనలో శ్రీవారిని కూర్చొనజేసి యూరగల వారెల్లరకు శ్రీవారి కింటి కొక మూల్య గోదానము చొప్పున (అన వారురూపాయలు) నిడవలె"నని యదలి యిండ్లలోనికి వీరు రారుకాని మేనలోనే కూర్చొని మీ యింటి ముందుకువచ్చుటతోడనే మీరు మేనలోగల శ్రీవారికి మూల్య గోదానమిడవలె"నని యేర్పఱచి యట్లు చేయించెను. తుదకు తన యింటికి వైశ్యుడు శ్రీవారిని తీసుకొనివెళ్ళి విశేషముగ సత్కరించెను. చివఱకు జూడ రెండువందల డబ్బు లభించెను. ఇది స్వామి ప్రేరణగాక యకారణముగ నిట్లు జరుగ నెవ్వరు కారణము ? ఆశ్చర్యవడుచు ప్రయాణమై పోదగిన యూరిని జేరుకొనిరి. ఆ యూరి వారికో నొకనికైన మట్టిని సైతము వదలినవారుకాదు. ఇట్టివారైనను శ్రీవారిని చూచి

నంత వారల హృదయములు వాటంతటవియే దానమునకు సిద్ధపడినవి, శ్రీవారికి యాచించుపద్ధతి లేని శపథమిదివఱకే తెలిసియున్నది గదా:-

అందరు కొలదిగనో గొప్పగనో దాన మొసంగిరి. అవి జూడ నలుబది రూప్యములయ్యెను. ఈ వింతకు కొంద రచటి వారే ఆశ్చర్యపడిరి. అపుడు శ్రీ నారాయణగారు తమన నిట్లనుకొనిరి. "ఓహో! ప్రభూ! ఏమి నీవు చేయు వింతలు" నీకు బిడ్డను కొట్టవచ్చును, పెట్టవచ్చును. ఈ రెంటిని నీ బిడ్డ లకు సల్పునపుడు కృపతోనే చేయుదువు గదా! నీ యధార్థ మహిమను, గుర్తింప నెవ్వరితరము? అని యిట్లు స్వామి ప్రేమతో నిర్భరులై తిరిగి వీరాశ్రమమునకు జేరిరి. కొలది దిన ములలో ప్రభువు తెలిపిన అయిదువందల డెబ్బదియైదు రూప్య ములు వీరిచేత చేరుకొనెను. అప్పుడొకవందను ప్రత్యేకముగా, స్వామికొరకు వినియోగించి, మిగిలినవానితో, ఇదివరకైన ఋణభాగమును తొలగించుకొనిరి. లెక్కకు సరిగ ప్రభువు చెప్పిన సంఖ్య సరిపోయెను. ఇప్పటి డబ్బులేని, కలుకు కలువు నా కెన్నడు ప్రభువు ఘటింపచేయలేదు. అది పరీక్షార్థమై స్వామి చేసెను. కావున ఏపరిస్థితినైనను, గొప్పదిగాని, చిన్నది గాని ప్రభువే, తొలగించవలెను గాని జీవ కర్తృత్వ మేమిలే దను, అనన్య శరణాగతిని స్వామి చూపించుటకే, ఇట్లు పరీక్ష చేసెనని వీరు సమన్వయ పరచుకొని యుండిరి. ఇప్పుడు వీరి హృదయము 'చిదేకర'స నిర్వికార, నిరాధారాఖండ సుఖ రూపమగు స్వరూప సామ్రాజ్యమున రమింపుచు, తదనుభవ మున హృదయము తన్మయమై అందుపూడ నిత్య నూతన

కళలను, భావమణితో, మెరిపించుకొనుచున్నది. హేయము, ఉపాదేయము, రాగము ద్వేషము మొదలగు ద్వంద్వసత్యబుద్ధి కారణమగు నవిద్యాగంధములేనందున, అఖండ బ్రహ్మవిద్యా చరణులై పరిపూర్ణ బ్రహ్మజ్యోతి స్వరూపులై, మహాజ్ఞాని, రాజయోగి స్థితిలో, నోలలాడు చున్నారు. ఐనను, వీరిహృదయమువకు అఖండచిద్రూపము, నిత్యనూతనమగు దివ్యాదివ్యమగు స్వరూప, కళాన్వేషణము, సాగింపుచుండుట సహజసిద్ధమైయున్నది కావున మరింత చిత్కళా పర్యవేక్షణము సల్పుచు ఎప్పుడేది హృదయమున మహోరుచిగ తామనుభవించు చుందురో, ఆ యన్నుతము నాశ్రితజనులకు పంచిపెట్టి పవిత్రపరమార్థ ధన త్యాగశీలముగూడ వీరికి అదినుండి, నైజ ప్రవాహ రూపమైయున్నది. ఇట్ల సీమ, పరాత్మ పారదర్శిత్వ సంపన్నులై యున్నను, గృహస్థాది వాశ్రమికకృత్యముల సిద్ధి బడయ కర్మలను శ్రుతి, తప్పక, నడపవలెనని, ప్రభు సమ్మతముగ, కొన్ని నిత్యకర్మములను, బ్రాహ్మణునిగూర్చి శాసించెను, శ్రుతులు ప్రత్యక్షముగ ప్రభువుయొక్క ఆజ్ఞారూపము గదా!

"శ్రుతిరాజ్ఞావపుర్జ్ఞానం" అని చెప్పినట్లు, భగవదాజ్ఞా రూపమగు శ్రుతి, "ఉదితేఽగ్నిహోత్రంజుహుయాత్" అని శాసింపుచున్నది. విప్రునకు సంధ్యావందనమువలె, అగ్నిహోత్ర సేవకూడ నిత్యమైయున్నది. ఇట్లు చేయవలెనని, వీరికి లౌకిక కామన ఏమిలేదు. నిత్యకర్మములు సకామములు కావు. కావున వేద ప్రభువు శాసనము వలన తప్పక ఆచరించి తీరవలెను. అంతేకాక గృహస్థాశ్రమునగల. అతిథిపూజ,

పవిత్ర సంతానప్రాప్తి. గురు, దేవతార్చనము, వీనిలో వీరారి తేరిరి. ఇక గృహస్థాశ్రమమున కావలసినది అగ్నిహోత్ర సిద్ధియే. కావున, ఔపాసనోత్పత్తికి స్మార్త కర్మ నాచరింప వలెను. ఈ కార్యము విచ్ఛిన్నమగు ఔపాసనమును, ప్రాయశ్చిత్తము చేసుకొని, తిరిగి. ఔపాసనము నారంభించి, సాయం ప్రాతఃకాలములలో నవిచ్ఛిన్నముగ ఔపాసనము సాగించు చుండిరి. బ్రాహ్మణునకు బ్రహ్మతేజస్సంపదకు, కారణ మగ్నిహోత్ర హోమమేకదా! ఇప్పటి దినములలో బ్రాహ్మణులు తేజోహీనులగుచున్నారనిన, కారణ మగ్నిహోమ కార్యము లేకుండుటయేకదా! అని యిట్లు శ్రీనారాయణగారు, పరితపదమున, నిష్కామ కర్మములను, సవిమర్శతో, నాచరింపుచు ప్రవర్తింతురు. కర్మయోగమున, ముఖ్యమైన సూత్రము. నిష్కామబుద్ధి, కర్మాచరింపకుండుట నెవ్వరి తరముగాదు. ఫలాసక్తితో నాచరింప, నది శుద్ధిహేతువుగాదు. ఈమాటనే భగవద్గీత "కర్మణ్యే వ్యాధికారస్తే మాఫలేషు కదాచన" అని కర్మయందే నీ కధికారము తత్ఫలమును, నీవెన్న డాశింప తగదు! అని మరియొకచోట, "నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయోహ్యా కర్మణః" అనియు, నియతమైన, నిత్యకర్మాను ష్ఠానమును సలుపవలెనని, భగవద్గీతయందు శ్రీకృష్ణ భగవా నుడు చెప్పియున్నాడు. కావున శ్రీ నారాయణగారిదియు

తయు, నిర్మలహృదయముతో విమర్శించుకొని, ఒకా నొక శుభదినమున స్మార్తమను కార్యమును చేసిరి. ఒక చోట శుభ్ర ముగ కుండమును వేసి, దానికి సిమెంటుతో, అందముగ, నున్నని గద్దియ చుట్టువేసి ఉదయముకాక పూర్వమే స్నాన మొనర్చి, తెల్లని శుభ్రమగు నడుతలతో, సన్నని మోదుగు పుడకలతో, సాయం ప్రాతఃకాలములలో విధి పూర్ణమగు హోపాసనము సల్పుచుండిరి. ఈ కర్మము పీరాచరించినపుడీ దృశ్యమలౌకికముగ, ప్రేమయుక్తముగ, వీరు చేయు హోమము చూపరులకు విచిత్రముగ, ఆనందముగ, కన్పట్టుచుండెడిది. ఇట్లు నియత నిత్యకర్మానుష్ఠానము నల్పుచు, నిష్కామ పూర్ణ హృదయముతో దేవబలి, భూతబలి సల్పుచు సంతత భగవన్నామాది స్వామి సేవలో, కాలము గడుపుచుండిరి.

మరి కొంతకాలము, గడచువరకు శ్రీనారాయణగారి హృదయము విశాలపరమార్థ, శిఖరముల కెగిరి, అచటనే, స్థిరప్రతిష్ఠితము కాజొచ్చెను. వీరిభావము, దినదినము తీవ్ర విమర్శతో సర్వవాసనా వినిర్ముక్తమై పరిత్యణుపున పరమాత్మ సుధాస్వాదము గావింపుచు, స్వరూప విజ్ఞానపూర్వకమగు, యలౌకిక ప్రేమ సుధాపూరమును, అసీమానంత చిత్సముద్ర మున తరచి సిద్ధపరచుకొనుచుండెను. ఇందుకు తగిన ఆత్మాధికారము, సాధనాధికారము నొందుటకు సత్యనిమ్మనము సల్పుకొనుచుండెను. ఇందుకు శ్రీనారాయణ

దివ్యాత్మ విమలమై విముక్తమై యెపుడో కాలోవు, సన్యాసాశ్రమ రూపశిఖర ప్రతిష్ఠకు యోగ్యతగలిగి అధికారియై యుండెను. కాని యిప్పుడు ఉపాధికి గూడ, సర్వవిధ యోగ్యతాపూర్వకమగు నధికారసిద్ధి బడయవలెనని, వీరిభావ మాతురపడుచుండెను. విమర్శతో సద్గుణరాశితో అవిద్యా వినాశపూర్వక విజ్ఞాన విజృంభణతో ఆత్మ పవిత్రమై, సన్యాశ్రమమున కు సమర్థమై అధికారియైయుండెను. కాని ఉపాధికిమాత్రము విహిత ధర్మాచరణముతో కర్మ సంస్కార బలముతో డనే శుద్ధి, అయా యాశ్రమముల కధికారముకూడ లభించును కాన శ్రీవారవలంబింపబోవు చరమాశ్రమమున కధికారము సంపాదించుకొన గంభీరముగ నాత్మాలోచనలు సల్పుచుండిరి. ఎట్లన, బ్రహ్మచర్యాశ్రమము కొనసాగెను. ఇక గృహస్థాశ్రమమున కాదగిన కర్తవ్యములును, ఆయా సంస్కారములతో, అన్నియు సాగెను. ఇక గావలసినది వాన ప్రస్థాశ్రమధర్మము గదా! దాని స్వరూపము ఆడవిలో నివసించి భార్యతో పరిచర్యాదులు స్వీకరింపుచు, గృహస్థాశ్రమ సంబంధమును వదలి, మితాహార మితభాషిత్వములు ఇంద్రియ జయముకలిగి నాగరికములైన అన్నపానాదుల వదలి, అడవిననున్న కందమూలాకాద్యాహారములనే గొనుచు, ఆత్మ చింతన సల్పుచుండవలెను.

—: వాన ప్రస్థాశ్రమము :—

కావున నారాయణగారి విధానమును స్మరింపుచు వాన ప్రస్థాశ్రమసంసిద్ధికి ఆధర్మానుష్ఠానమునకు ధృవపడుచుండిరి.

వీరు, నియతిగా నొకధర్మ మనుష్ఠింపవలెనని, సంకల్పము గలిగి నంతమాత్రమున వీరి యాత్మ నియతిగ సలుపదగు క్లిష్టమైన ధర్మములకైన భయపడకపోపుటయేగాక, నిష్ఠురమై నిశ్చలమై బలాత్కారముగ నెంతవానికైనను, మార్చరాని నిష్ఠతో, ముందుకు నడుచుచుండును. వచ్చిన యిక్కట్లకు వ్యతిరేకింపుచు, పరిస్థితులను సమన్వయ పరచుకొని యప్రతిహత గమనము నిర్ణీతమార్గమున సాగించుకొనుట, వీరికి వంటబట్టియున్నది. కావున శ్రీవారు వానప్రస్థ విధానమున చేరదలచిరి,

ఆశ్రమమున శ్రీవారిని, సేవింప సంతతము, వందలాది జనము వచ్చుచుండెను. బోధలు తమతమ హృదయానుసారముగ గ్రహింపుచుండెను. వ్యయమధికముగ జరుగుచుండెను. నెలకు రెండుపుట్ల ధాన్య మవలీలగ వ్యయమగుచుండెను. ఎంత వ్యయమైనను వ్యయమువైపు చిత్తముంచక ప్రభువే తన బిడ్డలను రప్పించుకొనుచుండ, నేనెంత వాడనని నిర్భర భగవద్విశ్వాసముతో ఆత్మసుఖ మగ్నులై ఉల్లాసముగ నోలలాడుచు.దురు. కాని శ్రీవారి యాత్మలోగల యెత్తుగడలు కనుగొన నెవ్వనికి సాధ్యము? అందరు భుజించి తృప్తములు సద్విషయము గ్రహించి పోవువారే! ఇట్లు జరుగుచుండ శ్రీనారాయణగారికి వానప్రస్థాశ్రమావలంబన సమోత్సాహము పెరుగుచుండెను. వారు నిర్ణయించుకొనిన సమయము,

సమీపించుచుండెను. శ్రీవారు తనహృదయములోని మాటను స్వయముగ వెలిబుచ్చరు. ఎందుకన వానేదైన క్రొత్త ధర్మము వనుష్ఠించునపుడు వీరి ముఖ్య పరివారము కూడ నడచితీరును. ఇట్లు నడవవలెనని శాసింప, వీరికి నచ్చదు. అయినను వీరు వడచుచుండ, ననుసరించు పరమ ప్రేమగల వ్యక్తి లూర్కొనుట యెట్లు? "కావున నోటినుండి యొక విశేషమైన, కఠిన రూపమైన పద్ధతిని ప్రకటించు కొనినయెడల, అందరిని బాధించిన వాడ నగుదును" గదా! యని వీరి యభిప్రాయము. వీరి హృదయమున ఇతరుల పరాధములు సలిపినను, ద్రోహము సలిపినను, వారల నేరూపముగ నైనను నొప్పించుట మనోహింసయను నిర్ణయము, బలవంతముగనుండును. దీని నతిక్రమించుట శ్రీవారు నిష్ఠగ యాచరింపుచు, బోధింపుచుందురు. హింసకూడ, కాయిక హింస, మనోహింస, ఆత్మహింసయని మూడు తెరంగులుండును. శరీరచ్ఛేదనము, తాడనము మొదలగునవి కాయికహింసలో చేరును. మీదికి చల్లగ మాటలాడి ఎదుటివానికి తెలియకుండ, చేష్టారూపముగ గలిపి, వాని మనమును నొప్పించుట మనోహింసయగును. విహిత ధర్మముల ననుష్ఠింపక సంతతము పాపాచరణశీలుడై ప్రపంచ దృష్టితో నీతి సానుభూతి ఇవిలేక పశుప్రవృత్తిచుట వలన ఉన్నతికి తేవలసిన తనయాత్మకు అవనతిని లేక పతనమును గల్గించు కర్మముల నల్పుట ఆత్మహింస యనబడును.

ఇట్టి మూడుతెరంగుల హింసను మనసులో, చేష్టలో, ఆత్మలో రానీక శ్రీవారు జాగరూకులై పవిత్రమైన యహింసారాధనము నల్పుచుందురు. కావున వీరు తన మనమునగల

వానప్రస్థాశ్రమావలంబనకు నిరీక్షింపుచు "నేనమ్మింపబోవు ధర్మము స్వామి కభిమతమగునేని, స్వామియే సర్వగతుడై, ఏ వ్యక్తిమూలముగనో ప్రకటింప చేయునని" స్వామి కర్తృత్వ మూలమైన కార్యారంభమును గూర్చి నిర్భరులై యుండిరి. ఏసమయమునసై నను కర్తృత్వ మూలాహంకారమునకు, హృదయమున శాశ్వతక సంతతము చిదేక రసమయ పరిపుష్ణ కథీనులై యుందురు. ఇంతలో నాసమయము రానే వచ్చెను. అది ప్రమాది సం॥ నిజ శ్రావణ బ॥ ఏకాదశి, 1939. ఆగస్టు, అప్పుడు ఇచట శ్రీ చంద్రమౌళిశాస్త్రిగారుండిరి. అన్యోన్యముగ నపుడపుడు పరమార్థ విషయముల చర్చించు కొనుచుండిరి. ఇదివర కొక్కొకప్పుడు ఆహారమును గూర్చి ఇట్లనుకొందురు. మనము దిను నాహారమునకు, ఉదయము నుండి మానె, నెయ్యి మొదలగు పదార్థముల నెన్నియో సేకరించుకొని బహుప్రయాస అమిత వ్యయముతో మనము భుజించుటకు ఇంతశ్రమ పడుచుండవలెను గదా! లభించిన శాకాహారముల పండకయే స్వామిసృష్టించినట్లున్న పదార్థ ముల ననుభవించుట, యెంత ఆనందముగ నుండును? అవి యెంత సాత్వికములు అన్నము మొదలగునవి తామస భావో దయ హేతువులు గదా! అని యుభయులు అప్పుడప్పుడు అనుకొనిన పవిత్రోద్దతి నిప్పుడు శ్రీ నారాయణగారికి, అనుష్ఠించు సమయము రానేవచ్చెను.

అంతట నాయేకాదశినాడు, శ్రీవారియొక్క శిష్యుడు వ్యావసాయికుడై యుండెను. అతడు భక్తి శ్రద్ధలతో తన

చేనిలో, పండిన, కాయకూరలు ఫలములను. పండుటతోడనే, ఇంటిలో అనుభవింపక గురువునకా తొలివస్తువుల నర్పించి, పిదప తాను వాడుకొనుచుండును. అతడట్లే ఈదినమున మూడు గంటలవరకు రెండుమూడు లేత దోసకాయలు, ప్రేమతో తెచ్చి, శ్రీ నారాయణగారి ముందరపెట్టి నమస్కరించెను. వారికాయలు చేతగొని వానిని సహర్షముగ పరికింపుచు నిట్లనిరి. "ఇవి ఎంతలేతగ నున్నవి? వీనిని తినునప్పుడు, వంట మొదలగు శ్రమలు లేకయే, తినవచ్చును గదా! మన ప్రయత్నము లేక, తినయోగ్యములగు వస్తువుల స్వామి సృజించి పెట్టెను. వీని నుపేక్షించి రుచులకై పాకులాడి. అమిత వ్యయము సంసారమున గావింపుచు, అన్నము మొదలగువానిని తినుటకంటె ఇదియెంతో మేలుగదా! అని సాభిప్రాయముగ హర్షముతో, ఆదోసకాయలను జూచి ఇట్లు చర్చించిరి. అదివిని శ్రీచంద్రమౌళిశాస్త్రిగారపుడు, ఈ విషయమునుగూర్చి, యిట్లనిరి. కందమూల శాకాద్యాహారమునే సల్పియుండుట ఆశ్రమ జీవనమునకు సార్థకమై ధార్మికమై యుండును. ఇట్లు వీరాచరించుట వలన, వ్యయ పర్యాయాసములు గూడ తగ్గును. నాకిది చాల మోదావహమని బలపరచెను. అపుడు వీరు స్వాభిప్రాయ సంసిద్ధికి జగత్ప్రభు ప్రేరణమే ఇదియని లోలోన సంతసించి సారు సంపూర్ణాభిమతమై యున్నది. ఇక ఇప్పటినుండి ఈ ధర్మా

చరణమునకు నేను సిద్ధుడనని తన నిర్ణయమును తెలిపిరి. ఇందుకు వారు కూడ సంతోషించిరి. ఇక అందరి సమ్మతి కావలయు ననుకొని, శ్రీవారు ముఖ్య శిష్యుడగు నీశ్వరుని రావించుకొని యిట్లనిరి. ఈశ్వరా! విషయమట్లు వచ్చెను దీనికి నేను సిద్ధపడితిని. ఇక నీయభిప్రాయమేమని యడుగ సహర్షముగ నిట్లనెను. "నాయనా! మీరనుసరించు కాటయే మాకు రాచబాట, మీసమ్మతి కన్యభాగమనము నాకు సాధ్యమగునా? కావున నేను నల్లే నడువగగలనని యనెను. పిదప నర్సమాంబగారిని, యశోదమ్మను, పిలచి యడుగగా వారిట్లనిరి. "మీరనుష్ఠించు ధర్మముగాక మేము వేరే ధర్మము నాచరింతుమా? మీరు సలుపు శాకాహారమున మేమును తప్పక సిద్ధపడుదుమని సంతోషముతో దెల్పిరి. పైన దెల్పిన మువ్వురు శ్రీవారికి మనుష్యుని, నీడ, యనుసరించుటయేకాక విడువక ప్రవర్తించినట్లు అంతటి యవినాభావముగ మెలగుదురు. మొత్తముమీద, ఎల్లరు నాహారముమాని వానప్రస్థ ధర్మ మనుష్ఠింప సహర్షముగ కటిబద్ధులైరి. శ్రీవారు తనలో "తాను శాసించక పూర్వమే ఈ విషయ మన్యోన్యముఖముల స్వామి ప్రకటింప చేసెనని సంతోషించుచుండిరి. శ్రీవారప్పుడే ముఖ్యులను బిలచి ఇప్పటినుండి వంటచేయకుడు! పిల్లలకు సైతము వండకూడదు! అతిథులకు మనము భుజించు వస్తువులనే యొసగవచ్చును," అని నియమావళిని దెలిపిరి. ఆ నియ

మము నమసరించి ఇదివరకు వండిన యన్నము నందరకు విని యోగించిరి. ఇక పొయ్యి రాదటమే లేక వచ్చిన దోస కాయలు మొదలగువానిని తరిగి యొకచోట కుప్పపోసి, యందరికి విభాగముగ నిచ్చుచుండిరి. పిల్లలుకూడ అన్న మున కేడ్చుటయేలేక, కాయగూరల ముక్కల నానందముగ దిని నీరు ద్రాగి హాయిగ నుందురు. ఈ మహానీయుని విశాల సంకల్ప బలమెంతదో వర్ణింపలేము. ఎందుకన పెద్దవారు భయమునకో, భక్తికో చెప్పిన నియమమును పాటించుట లోకమున చెల్లును. కాని పిల్లలు అనగా నాలుగేండ్ల, రెండేండ్లవారు గూడ, వీరినియతి నుల్లంఘింపక, భయముతో గాక అన్నము దినునపు డున్నంత విలాసముగ, నారోగ్య ముగ దినుచుందురు. కాయలు ముక్కలుగోసి పిల్లలముందు కుప్పగాబోయ, వానిని గబగబదిని నీళ్లు ద్రావి, పిల్లలు నామ భజన సల్పుచుందురు. లోకమునగల సాధారణ బాలురు నిత్యము దినువానిలో, పచ్చడి, నెయ్యి మొదలగు వాటిలో నేదిలోపమైనను యావస్తువు కొరకు పొరలి పొరలి యేడ్చి, శకము చేయుదురు. ఇక్కడిబాలురు అన్నమును నిషేధింప బడినను హాయిగ నుండిరి. శ్రీ నారాయణగారి విధానమును బహు ప్రేమ శ్రద్ధలతో నాచరింపుచు, దీనినవలీలగ సాగించు జగత్ప్రభుని దయను కీర్తింపుచు, పరాశాభజనసేయుచు జగ న్నాథు నోలలాడించు చుండిరి. వానప్రస్థానోచిత ధర్మములు, అనగా; నిత్యాగ్నిహోత్రసేవ, భగవచ్చింతనము, గృహాస్థా శ్రమసంబంధము లేక, భార్యతో పరిచర్యల మాత్రముగొనుట, ఇవి యన్నియును ధర్మశాస్త్ర గ్రంథములనుండి యుద్ధరించి, సల్పుచుండిరి. ఇంతలో శ్రీవారి తల్లి శ్రాద్ధదినము వచ్చెను.

అపుడైనను వానప్రస్థాశ్రమాహారము, వదలకుండిరి. రామాయణమున, "వయంయదన్నాఃపితరస్తదన్నాఃకృతినోదితాఃఃః

నాటిన పవిత్ర సంస్కారము తొలగించినను తొలగక యందరు నిష్ఠతో నడిపించుచుండిరి. ఈ విధానము రెండు మూడు సంవత్సరములు సాగెను.

పిదప శ్రీ నారాయణగారిట్లు తనలో దీర్ఘముగనాలో చించిరి. "మన మనుష్యించు ధర్మమునకు ఫలమాచరించువారికి లభింపవచ్చును. కాని వచ్చినయతిథులు స్వామిసేవలో పాల్గొన దలచిన వారు భుజించి తృప్తిపడిపోవుటగూడ అన్నదానరూప మాధవసేవయే యగునుగదా! మన ముపహారము చేయు చుంటి"మని వచ్చినవారిని గూడ క్రమపెట్టుట తగదు. అని యాలోచించి యప్పటినుండి పండుట కనుజ్ఞ నొసంగిరి. అన్న మున కందఱ కనుజ్ఞ నొసగినను వీరు భుజింపనియెడల వీరికి రాయవలె ప్రవర్తించు ముఖ్యులెట్లు భుజింతురు? కాన శ్రీ వారు ఇక తనకు మాత్రమె ప్రత్యేకాహార నిరోధరూపమగు వానప్రస్థ ధర్మానుష్ఠానము సాగింప వీలులేనందున వీరుకూడ భోజనము చేయదలచిరి. ఇప్పుడు మరల చెప్పటివలె వంద లాది జనము రాసాగెను.

ఇంతలో సంవత్సరాది పండుగవచ్చెను. ఇది యెల్లరకు ప్రసిద్ధమగు పండుగగదా; ఇప్పుడాశ్రమమున శ్రీ నారాయణ గారు యశోదమ్మగారు నర్సమాంబ, ఈశ్వరుడు నీ నల్వురే యుండిరి. నల్వురేకకంఠముగ పరమవైరాగ్యభావముతో నెం తటి కార్యమునైనను ఈ మహనీయుడు సూచించినంతమాత్ర మున నాచరింప సంసిద్ధులై యుందురు, కావున ఈపండుగ నాడు మనము భక్ష్యములు మొదలగు విశేష పదార్థముల

నేమియు చేసికొనవలదు. ఇందు శ్రద్ధతో పిండివంటలు చేసి కొనుట కేవలము లౌకికవిధియే. స్వామికి సంబంధించని దిన మున మనము సవిలాసముగ కర్మ సల్పుకొనుట వేమిశ్రేయ స్కరము? శ్రీకృష్ణజయంతి శ్రీరామనవమి మొదలగు భగవ దుద్దిష్టపర్వములలో సంతోషముగ పదార్థముల సిద్ధపరచుకొని వానిని శ్రీ జగత్ప్రభువునకు నివేదింపగా మిగిలినది ప్రసాద మగును. అది భుజించిన శుభమగును. కావున మనమీ పండుగ కేమి చేసికొనవల, ద"ని శ్రీవారు సూచింప నట్లే నడచు కొందమని వారు నంగీకరించిరి. కాని వీరియెడల తనచిత్రము జూపి సంతతము వీరి యోగక్షేమముల జూచు జగదీశుడిట్లు వీరు వైరాగ్యముతో మూర్ఖించినను తానెట్లు సహించును? వీరేమియు పండుగకు వలయు పిండి మొదలగు పదార్థముల సిద్ధపరుపకున్నను అన్నిటిని సిద్ధపరచి శ్రీ స్వామియే రాత్రి వరకు వీరి శిష్యులలో నొక శిష్యుని ప్రేరేపించి యన్ని పదా ర్థములు వచ్చునట్లు చేసెను. పండుగ రేపున్నది. వాటిరాత్రి వలకు గోధుమపిండి బెల్లము మొదలగు సర్వపదార్థముల మూటగట్టుకొని యొక శిష్యుడు జేరెను. పండుగనాడు పని జేయ నెవ్వరు లేర"ని యనుకొనునంతలో నొక యూరినుండి వీరి బంధుత్వ సంబంధముగల స్త్రీవ్యక్తి కొంచెముపొద్దువరకు రానేవచ్చెను. అపుడు శ్రీ నారాయణగారిట్లు సంతసించిరి. మనము పండుగ కశ్రద్ధపడుట స్వామికి నచ్చలేదు. ఇది యన లక్షణముగా భావించి, కరుణతో, తానే పండుగకు వలయు వస్తువులను, పనిసలుప నొక వ్యక్తిని సమకూర్చెనని సంతో షించి పండుగకుచితమగు వంటలు గావించి లక్షణమైన పనుల నెరవేర్చికొనిరి. శ్రీవారిట్లు నిర్భరభావమూనిరి. "స్వామీ!

మేము యేకొద్ది సంకల్పము గావించు కొన్నను నీ యిచ్ఛకది వ్యతిరేకమగునేని స్వల్ప కార్యమైనను నెరవేరుట దుర్లభము కదా! అని సంతోషమున స్వామిని కీర్తింపుచుండిరి. ఈ విషయము ననుసరించి శ్రీ నారాయణగారు, తరచుగ నిట్లు ఆశ్రిత జనులకు బోధింపుచుండిరి. "జీవుని సంకల్పము, మంచి దైనను, చెడుదైనను కారణరూపమగు కర్మమును జూచుకొను శక్తిలేనందున సర్వకర్మఫలదాతయగు ఈశ్వరుని కభిమతము కానియెడల, ఎంతచిన్నదైనను, సంకల్పించిన పని నెరవేరదు. కావున అసమగ్రదృష్టిగల జీవుడు తన కార్యములలో కేవలము తనకర్తృత్వమును పొందక, ఈశ్వరాభిమతము కనుగొని, ప్రవర్తించుట, సర్వతోముఖశ్రేయ సంపదకు, మూలమగును. అందువలన, హృదయమున నహంకారమునకు లొత్తిగ నావీయక, సర్వకర్త జగత్ప్రభువే యగునని, ఒక్కొక్క సంఘటనము తామనుభవించుచు దివ్య విమర్శతో దానివలన నొక సమగ్ర పరమార్థ సూత్రము గమనించి పుచ్చుకొందురు.

ఇక శ్రీవారు దివ్యవిమర్శల గంభీరపర్యాలోచనముల, సారతమభావముల, నాలోచన చేయుటకు, ప్రత్యేకమగు నేకాంతమున పడుకొనుచుందురు. అచట నెవ్వరుండక, వీరే యుందురు. వీరు పడుకొను నొక గుడిసెలో, ఒకచోట పెద్ద పీట వేయబడియుండెను. ఆ పీటకు దగ్గరగ చిన్న గోడయొకటి యుండెను. శ్రీవారు పీటమీద పడుకొనియుండ, పీటకు మూరెడు దూరమున, వీరు పడుకొనిన తర్వాత నాగసర్ప

మొకటి బిలమునుండివచ్చి వీరిని పరికింపుచు, నదిగూడ పడు కొనును. ఆ సర్పముపై శ్రీ నారాయణగారు, తమ బ్రహ్మ మయ దివ్యదృష్టిని బరపి, విలక్షణ విచారము నిట్లు సలుపు చుందురు. "ఈ సర్పమునగల వస్తువే నాలోగలదు. సర్పము నకు లోపల వెలుపలగూడ ఆ దివ్యవస్తువే వెలకొనియుండును. ఒకటే పరమాత్మ జ్యోతి అందరిలోనుండ, రాగముతో, ద్వేష ముతో చూపరులు, దీనిపై దృష్టిసారింతురు, భయపడుదురు, దుఃఖింతురు. ఇందుకు కారణము, సర్పమను పేరునకు, ఆ రూపమునకే గదా ఇంతభయము! ఇంకక విచారదృష్టితో చూడ తనకది వేరు వస్తువేకాదు. వస్తువును విడచి, నామరూప ములకు ప్రత్యేకమగు ఉనికియేలేదు. ప్రత్యేక అస్తిత్వములేని, ఆ భాసమాత్రములగు నామరూపముల కింత భయమేల? లోకులు నిజముగ తనను వారెరుగని, సిగమువలె అజ్ఞాన ముతో రాగద్వేషదృష్టిని బలపరచుకొందురు. అమృతసాగర మున విషము భావింపుచు, తొలగిపోదురుగదా! పాపిష్ఠా! ఏమి ఈ మహామోహము ఏమి నీ మాయాబలము? అని తలం పుచు, సత్యదృష్టి నా సర్పముపై బరపుచు, ఆనందముగ పడు కొని యుండురు? ఇక సర్పముకూడ కంటి గ్రుడ్లను మెరిపిం చుచు, శ్రీవారిని నిశ్చింతగజూచుచు ఏబాధకల్గనీయక కాపాడ నిలచిన, కావరివలె నిశ్చలముగ పడుకొనియుండెను. అమృత దృష్టితో పరికించు మహనీయుని సాన్నిధ్యమే, నాకు అఘటిత ఘటనగ లభించెను. ఈ భాగ్యము తొలగించుకొన వీలులేదని భావించి యున్నట్లు, ఆనందముగ నిత్యమట్లే పడుకొనియుం డును. ఇట్లు రెండుమాసములు వరుసగ, శ్రీవారి ప్రక్కన సర్పము రాత్రిపూటవచ్చి పడుకొనుచుండెను. పిదప వెచటి

కేగెనో, తిరిగి ఇంతవరకు కనపడలేదు. ఈ సర్పగతజీవుడు, పూర్వజన్మ సంబంధ సంస్కారమున పూర్తిచేసుకొని వెళ్ళి పోయెనని శ్రీవారు భావించిరి.

ఒకనాడీశ్వరునకు సర్పముగఅచెను. కరచినచోటినుండి యెట్లో ఆశ్రమమునకు జేరుకొనెను. అచ్చటి పాండురంగ మందిరమున శ్రీ నారాయణగారా సమయమున పారాయణము సల్పుచుండిరి. ఈశ్వరు డచ్చటికిజేరి పడిపోయెను. ఇంతలో శ్రీయశోదమ్మ చూచెను. వారిపుడు పారాయణ మొనర్చు నియతవిధిలోనుండిరి. వారు వచ్చి యేమిచేయ వీలులేదుగదా ! యని యశోదమ్మ శ్రీ నారాయణగారు నాటిన పవిత్ర భగవద్విశ్వాస పరిపాకముతో, పతివ్రతామతల్లి కావున వారుచేసివంతపని యీమెయు చేయగలదు. కాని, యెపుడు జేయకుండుటకు కారణము తన యశోదావ్రతమునకు భంగము. అనగా తానే యిట్టి యలౌకిక కార్యములు సల్పినచో తన పతినట్లుంచి తానేదో గొప్పపని చేసినట్లగును. అట్లు సల్పుట పతిపరాయణయగు పతివ్రతకు తగదుగదా !" కావున యీయమ్మ విరివిగ తానే, దేనికైన ముందుకు రాకుండును. కాని, యిపుడు వారొక దైవనియతిలో నుండుటచే రావలసివచ్చెను. ఈశ్వరున కాసర్పము గఅచినప్పటినుండి మంటలతో విషము, శరీరమున నిండుచుండెను. యేదో విచిత్ర సర్పమని భావింపుచుండిరి. ఇక యశోదమ్మ జేయు చికిత్స యేదన:— ఆశ్రమమున శ్రీజగత్ప్రభువునకు ప్రియమగువస్తువులకే సర్వవిధ కర్తృత్వము సర్వ విధౌషధత్వము శ్రీ నారాయణగారిదివలకే విధించియుండిరి. వారిభావనిర్ణ

యములను బంగరు కడ్డీలకు శ్రీ యశోదమ్మ నర్సమాంబ ఈశ్వరుడు ఆదినుండి నికషోపలములు (ఒరిపిడిరాళ్లు) వీరలే, కావున నీమహనీయులు స్వామికత్యంతప్రియమగు తులసీదళ మునకు తన హృదయసౌధమున దివ్యమణి స్థాన మిచ్చియళం డ్రపేమ విశ్వాసములు తులసిపై బఱపుచు, నీవిషయమునే బోధించుచుందురు. ఈ బోధకుని నిత్యపాత్రులగు వీరిలో నెంత మొచ్చుకొని యుండును? కావున శ్రీ యశోదమ్మ త్వరగా తులసినిగైకొని బాధపడుచున్న నీశ్వరుని జేరి వాత్స ల్యమున నిట్లనెను. "ఈశ్వరా! సర్పము కాగుగ కఱచెనా? చాల బాధ యగుచున్నదా? ఇదిగో" అని, తులసీదళ ముతో కఱచిన చోటున దుడిచి భగవన్నామముతో నొక తులసీదళమును నోటవేసెను. ఇట్లు సల్పిన కొలది సేపటికే యావిషము మంట అంతయు దిగజారి ఈశ్వరు డానందముగ లేచెను. ఈ ఘటనలో దృఢ విశ్వాస ప్రేమతో భావింపబడిన తులసీదళ పరిమాణ మెంత గొప్పదో చూడుడు.

మరొకమారీశ్వరునకు సర్పవేధకల్గెను. సర్పము గఱ చిన తర్వాత శ్రమతో నాశ్రమము జేరెను. అప్పుడు శ్రీ నారాయణగారే స్వయముగ నా సర్పవిషము నివారింప బూనుకొనిరి. ఈశ్వరునకు పూర్తిగ సర్పవిషము గ్రమ్మి కొనెను. ఇప్పుడీ మహనీయులు నామ పరిమాణమే సమర్థులై చూప నెంచి కరుణతో శ్రీనారాయణగారు నీశ్వరుని సమీపించి యిట్లనిరి. "ఈశ్వరా! సర్పము గఱచెనా? భయమేవలదు. ఇదుగో ఇప్పుడే జగత్ప్రభువు నివారించగలడు" అని చల్లని మాటలు కఱచిన చోటునకు మందు పూతగా వాడుచు భగ

వానుని దివ్యనామములోన నుచ్చరింపుచు తన పావన కర
మున స్పృశింపుచుండిరి. వీరికి సర్వాది మంత్రము లేవియు
రావు. ఎఱిగినవానిని విశ్వసించి యాచరణలో పెట్టుకొను
సంకల్పము వీరికెన్నడు లేదు. తేజోమయ సూర్యకాంతిలో
కార్యము సల్పువానికి పుల్లలతో వెలిగించుకొనిన దీపములు
పనిలేనట్లు" పావనమగు సంసార తారక సర్వకామ పూరక
మగు భగవన్నామముదప్ప నితర క్షుద్ర మంత్రముల నాశ్ర
యించుట హీన"మని వీరెన్నడా మంత్రముల జోలికి పోలేదు.
కావున భగవన్నామముతో వీరు స్పృశించిన తోడనే ఈశ్వ
రుని సర్వవిష మంతయు దిగిపోయెను. తిరిగి యారోగ్యముగ
నీశ్వరుడు లేచెను. ఇట్లు శ్రీవారు ప్రతిపదము జగన్నాథుని
సర్వస్వముగా విశ్వసించి యలౌకిక భావములలో నుల్లసిల్లు
చుండిరి.

—: సత్పండితుల ప్రేమ :—

శ్రీనారాయణగారు తఱచుగ గతించిన పవిత్ర వ్యక్తుల
విద్వరిని స్మరింపుచుండిరి. ఆ యిర్వురిలో, ఒకరు, రాపోలు
నృసింహాచార్యులు, మరొకరు ఆకెళ్ళ సూర్యనారాయణ
శాస్త్రులవారు. సమత్వము, అనసూయత్వము, పరమార్థ
శీలము, పరగుణ గ్రహణము పాండిత్యము ఇవి యన్నియు
వీరలలో సహజములై యుండెనని శ్రీవారు వర్ణించి యానం
దించి, "నాయనా" వారలు భూమినుండి యప్పుడే యెందుకు
వెడలిపోయిరని నాహృదయము వ్యసనపడుచున్నద"ని జ్ఞాప
కము చేసికొనినప్పుడు ఇట్లనుచుందురు. పై యిద్దరిలో

శ్రీసూర్యనారాయణశాస్త్రులవారు మంచియుపాపనా పరులు. సాహిత్య తర్కములలో నిశితమైన పాండిత్యము పరోపకారము, పరాభివృద్ధి సహనమును గల్గియుందురు. మాప్రాంతమున, విశిష్టులైన బ్రాహ్మణ వ్యక్తులకు, ఇంకను చాల జనులకు గురుమూర్తులై, సుప్రసిద్ధులై యుండిరి. ఇప్పటికి శాస్త్రుల వారు గతించి దాదాపు ఇరువదినాలుగు సంవత్సరములైనప్పటికిని, వారిపేరు మాసిపోలేదు. వారిని జ్ఞాపకము చేసికొనినవారు, ఇప్పుడును మనఃపూర్వకముగ హర్షింపుదురుఁ-

ఇట్టివారు, శ్రీనారాయణగారిని ఆత్మవేత్తలగు మహనీయులని, ఇంతటివారు లభించుట దుర్లభమని, అత్యంత గౌరవ ప్రేమలతో, విశ్వసింపుచుండిరి. తనదగ్గరకు శిష్యులు వచ్చి, ఆత్మలాభముకై ప్రశ్నింప వాకు తెలియనిదేమని దురభిమాన పడక శాస్త్రీయముగ, తాను విషయము గ్రహించియున్నను అనుభవ పూర్వకమగు పరమాత్మ పరిచయము, శ్రీవారికే గలదని దృఢముగ నమ్మి, తన శిష్యులను శ్రీవారి దగ్గరకు, "ఆత్మలాభము కావలయునో, శ్రీనారాయణగారిని జేరుడు" వారాత్మవేత్తలు, వారి దయతో తప్పక లభించు" నని చెప్పి పంపుచుందురు. ఎంతటి సత్యదృష్టి? ఎంత పరైభవ సహనమో? చూడుడు! వీరు శ్రీవారికన్న వయసున పెద్దవారు విద్యాధికులునై, శ్రీవారిని గౌరవించుటన నెంత యద్భుతము? వీరిలో పరవ్యక్తిని, ధర్మవిరుద్ధముగ పంతంపంప జేయుటయే ముఖ్యమను పరమార్థ భావముండెడిది. ఇదే యర్థముగల శ్లోకమును వీరు తఱచుగ వాడుచుండెడివారు.

శ్లో॥ యేన కేనాప్యు పాయేన యస్యకస్యాపిదేహినః ।
సంతోషం జనయేత్ప్రాజ్ఞ స్తదేవేశ్వరపూజనం॥

తెలిసినవాడు, నేయుపాయముచేత, నేయొకనికైనను సంతోషము కలిగించవలెను, అదియే జగత్ప్రభుని పూజ యగును. ఇట్టి భావముతో అందరి సంతోషమే తన సంతోషముగ శాస్త్రిలవారు కష్టనష్టముల సైచి ప్రవర్తింపుచుండురు. వీరు తనకున్నవారిలో పెద్దకుమారుడగు సుందరశాస్త్రిగారిని "నూవాడు మీదగ్గరకు వచ్చుచున్నాడు. వీనికి పరమార్థము మీరు దయతో గల్గించి యనుష్ఠానము జరిపించి వీని యుద్ధారము మీరే చేయగలరు"ని నామనవి అని లేఖ్రవాసి శ్రీవారి యొద్దకు పంపిరి. రెండవ కుమారుడు 'కృష్ణమూర్తి' యనునత డుండును. ఇతనిని కూడ శ్రీవారియొద్ద కుపదేశార్థమై పంపిరి. ఈ కృష్ణమూర్తిశాస్త్రి శ్రీవారి యుపదేశము పొంది కనుసన్నలలో మెలగి యఖండ సప్తశతీపారాయణములు చొప్పున కొంతకాల మనిచ్ఛిన్నముగ సల్పెను. ఇంత వేగముగ నప్పుడున్న శ్రీవారి శిష్యులలో నెవ్వరు చేయువారు లేరు. శ్రీవారు వలదనిన విడప నా పారాయణముల మానివేసెను. ఇక నామస్మరణము శ్రీవారు చేయుడ"ని యెల్లరకు బోధింప హరేరామ మంత్రమునీ కృష్ణమూర్తి పఠించినమొక లక్షచొప్పున వేరొక వ్యక్తివైపు చూడక తదేక దీక్షగ సల్పుచుండును. ఉదయ మేకాదశ రుద్రాభిషేకము అధ్యాత్మరామాయణము నిత్యకృత్యముగా సల్పుచు దినమొక లక్ష హరేరామ మంత్రము చేయుచుండుట గాంచి శ్రీవారే యద్భుతపడి యెన్నోమారులు శిష్యులకు బోధించునపుడు

కృష్ణమూర్తి యెట్లు చేయుచున్నాడో మీరు నట్లే శరవేగముగ భగవన్నామము చేయుడ"ని యుదాహరణగా నా వ్యక్తినిచెప్పి బోధింపుచుందురు. ఇప్పటివరకు కృష్ణమూర్తి శ్రీవారి యాజ్ఞతో నట్లే యవిరామముగ హరేరామమంత్ర మునునిత్యమేకాదశరుద్రాభిషేకమును జరుపుచునేయున్నారు.

—: ఒక సతీమణి యుద్ధారము :—

సూర్యనారాయణ శాస్త్రులవారి కూతురు లక్ష్మీ నరసమ్మయను పేర నుండెను. ఈ యమ్మకూడ శ్రీవారి దగ్గర నుపదేశమంది "శ్రీవారు పల్కిన ప్రతివాక్యమును భగవానుడే పల్కుచున్నా"డని యఖరాల యాచరణలో పెట్టుకొను చుండెను. హరేరామ మంత్రజపమును చేయవలె"నని శ్రీవారి యాజ్ఞ వచ్చినప్పటినుండి లక్ష్మీనరసమ్మ నిత్యమొక లక్ష జపము, విధిగజేసి మిగిలిన సమయమున పడుకొని కూడ ప్రేళ్లమీదనే లెక్కింపుచు నామస్మరణము చేయుచుండును. ఇట్లు జరుగుచుండ వొకమారాయమ్మ జబ్బుపడెను. ఆ జబ్బులో నవస్థ పడుచునే నామస్మరణమును నిత్యము చేయ వలసినంత చేయుచుండెను. ఇంతింత జబ్బుకూడ నీయమ్మకు మించెను. ఈ సమయమున శ్రీవారుకూడ వెంబడియే యుండిరి. లక్ష్మీనరసమ్మకు శ్రీవారవ్వడప్పుడు బోధించిన విష యములు విని మరణ సమయమున కూడ తప్పక భగవన్నా మము జరుగవలె"నను సంస్కారము ప్రబలముగ నుండెను. ఇట్టి సమయమున జబ్బుతో బాధపడుచున్న లక్ష్మీనరసమ్మను

శ్రీవారు సమీపించి "అమ్మా! నీ శరీరావస్థ లెట్లున్నవి? రోగ బాధ కొంచెము తగ్గెనా?యని ప్రశ్నింప నాయమ్మ శ్రీవారితో మాట్లాడు భాగ్యము కల్గె"నని లోలోన సంతోషించి యిట్లన బొడగెను. "నాయనా! నాకు శరీరారోగ్య మేమి కుదుర లేదు. కుదురవలె" నినికూడలేదు. మరణసమయము సమీపించినట్లనిపించుచున్నది. కాని, ననొక సంశయము హృదయమున చాల వేధించుచున్నది. అదేమన:- నామస్మరణము సంతతము జరుగవలె"నని మరణ సమయమునకూడ జరుగవలె"నని మీరెపుడో బోధించియుంటిరి, ఆ స్మరణము నా మరణ సమయమున నెట్లు జరుగును? జరుగకున్న వాగతి యేమి? ఇంతవఱకెట్లో తమ దయతో జరిగెను. ఇక ముంచెట్లు జరుగు?"నని యీశంక నన్ను చాల వేధించుచున్న"దని యనెను. ఆమాట విని శ్రీనారాయణగారు పరమ కరుణతో నొక్కుమ్మడి హృదయ దర్శివముతో పొంగి యామె శిరమున తన యభయకరమును జేర్చి యిట్లనిరి.

"అమ్మా! నీవేమి భయపడకుము. నిన్ను భవసాగరము నుండి యుద్ధరించి వైకుంఠమునకు తప్పక నేనే చేర్చెదను. ఈ భారమంతయు నాది, ఇకేమాత్రము భయపడకుము"అని యాయమ్మ శిరోభారము తన హృదయమున జేర్చుకొని యభయమిడిరి. ఈ మాట లక్ష్మీనర్సమ్మ విని "అబ్బ? ఇప్పటికి నాభారమంతయు నాభగవాముడు తొలగించెను. ఇంకేమి

సంశయము లేద"ని చెప్పి నిశ్చింతగా కనుబుమూసి భగవన్నా
మము జేయుచునే మరుసటి దినమున ఆ యమ్మ మరణిం
చెను. శ్రీవారి యభయముతో పవిత్రవ్యక్తి వైకుంఠ మలంక
రించెను. సైన లక్ష్మినరసమ్మకు గల్గిన సంశయ మెట్టిదో?
ఆ సంశయమును గమనించి పరలోకమును గూర్చిన బాధ్యత
శ్రీవారు తనపై వేసికొని యుద్ధరించుట యెంతదో? సాధా
రణ జీవులలో నిట్టి పవిత్ర సంఘటనలు సంభవించునా?
కావున అంశావతారులగు శ్రీ నారాయణగారికే ఇంతటి పరి
పూర్ణ పరిభావమయ సంఘటనములు సాగింప జెల్లును.

శ్రీ నారాయణగారి వలన, జరుగు ప్రతికార్యమును,
"భగవానుడే చేసె" నని కార్యమును, తత్ఫలమును, కర్తృ
త్వమును, భగవదర్పణము జేసి భగవానుసియందే భావము
ప్రతిష్ఠించుకొనుచుందురు. ఈ భావమును భాగవత మిట్లు
బోధింపుచున్నది.

శ్లో॥ తస్మాదర్థాశ్చ కామాశ్చ ధర్మాశ్చ యదపాశ్రియాః
భజతాఽనీహయాఽఽత్మాన మనీహం హరిమీశ్వరం॥
7-7-48.

ప్రభువున కధీనములై కోరికలు, ధర్మములు, అర్థవంత
ములైన కర్మములును, వెలయును. కావున నిష్కాముడగు
వాత్మరూపుడగు సర్వ నియామకుడగు హరి నే కోరిక లేక

సర్వము తదర్పణముచేసి భజించుము"ని నిట్లు శ్రీవారు తనచే నొనర్పబడునదెల్ల పరిభువే యను భావమున వివరింపు చుందురు. ఇట్లు పరిపదమున శ్రీవారు భగవన్నామమును ప్రభు, వైభవములను చాటుచు, తన్మయు లగుచుండుటలో "సాధక జనవ్యవహారమువలె మన్నద"ని భరింపరాదు.

ఇప్పటికి పదునైదు సంవత్సరముల క్రిందనే "శ్రీవారి కఖండ సచ్చిజ్ఞానానంద స్వరూప సాక్షాత్కారము గల్గె"నని జీవిత చరిత్రలో దెలిసియేయున్నది. అప్పటినుండి యింతవరకు శ్రీవారి ప్రతిపాద్య మహాత్మానుభవ సిద్ధమగు ననంతాత్మస్వరూప పారమార్థ్యమున పట్టాభిషిక్తులై వ్యవహారము సల్పి జ్ఞాని చక్రవర్తులై వెలసిన వీరికి సాధక జన వ్యవహారము వలెనను మాటకుబొత్తిగా వీలులేదుకద?- ఇక ప్రతిపదమున భగవన్నా మోచ్చారణముగలవీరి వైభవి యిట్లుండును. "వానపరిష్టాళి సమునకుముందే కొంతకాలము నుండి చిదేకరస నిత్యానుభవ మున వీరి యలౌకిక హృదయము సత్య,నిమర్శలతో చిత్కళా మయ చిద్భనీభావమును గూర్చుకొను విధమున నన్వేషణము సాగింపుచున్నద"ని తెలియును. ఆ చిద్భటన సముపార్జనము ఇటీవల కొలది కాలమునసే పూర్తి జరిగి యాచిద్ఘన రూపాను భవమున పరవశులగుచుండిరి. ఇట్టి చిద్ఘనీభావరూప ప్రతిపాద నము శ్రీవారు అప్రమాణముగ సిద్ధపరుపలేదు. దీనికి పరమ ప్రమాణమై శ్రీమద్భాగవతమే యలరుచున్నదని వీరు ముక్త కంఠముగ జాటి చూపించుచుండిరి.

శ్లో॥ కృష్ణమేనమవే త్వమా త్మానమఖిలాత్మనాం।
జగద్ధితాయ సోప్యత్ర దేహివా భాతిమాయయా॥

అఖిల భోగములకు చిన్మాత్రమగు నాత్మరూపుడై వెలసిన శ్రీకృష్ణమూర్తినే భజింపు"మని యవధారణతోకూడ భాగవత మనేక ప్రమాణములతో చాలచోట్ల ప్రకాశింపజేసెను. ఇట్టి ప్రమాణముల నాధారపరచుకొని యాత్మానుభవముతో శ్రీవారు చిద్ఘనమును ధృవపఅచుకొని సంశయించువారలకు తెల్పుచుందురు. కావున శ్రీవారిదృష్టిలో నుపాధిగత ప్రత్యేకభావమెపుడో నశించెను. అట్లే సూక్ష్మ శరీరమగుమనోగత ప్రత్యేకతకూడ లేకుండెను, పరిచ్ఛిన్నభావము లేక కామాది గంధమునకే తావులేక నిరావరణ విశాల చిదాత్మఘనీభావమునే వీరు పరిపదమున ప్రభువని, భగవానుడని స్వామి,యని వాడుచుండిరి. కర్తృత్వమును కర్మమును కర్మఫలమును, ఈ చిద్ఘన మూర్తికే యంకితముజేసి మధురముగ వ్యవహరింపుచుండిరి. కావున శ్రీవారిదృష్టిలోని భగవద్భావమునకు సాధక జన దృష్టిలోగల భగవద్భావమునకు చాల అంతర ముండును. సాధకుని హృదయ మజ్ఞాన యుక్తము, సకామము పరిచ్ఛిన్నమునై యుండి భగవానుని వాడుకొనుచుండును. శ్రీవారివంటి హృదయము అఖండ విజ్ఞాన మయము, అకామము, నపరిచ్ఛిన్నమునై భగవానుని రుచిగ ననుభవింపుచుండును. అనుభవించుటని నంతమాత్రమున నిచ్చటకూడ కర్తృ కర్మాది త్రిపుటిని శంకించుకొన వీలులేదు. శ్రీవారి యనుభవము అనన్యచిదాసాస్వాదనమే. ఇందుకు భాగవతము.

శ్లో॥ ఆత్మారామాశ్చమునయో నిర్గ్రంథా అప్యురుక్రమే
కుర్వంత్యహైతుకీం భక్తిమిత్థం భూతగుణోహరిః.

అనితెల్పుచున్నది. కావున శ్రీ నారాయణగా రభం
దాత్మ ఘనీభావమగు శ్రీకృష్ణ సౌధమున జేరిరి.

—: సన్యాసాశ్రమ భావపరివాహము :—

నాల:ద్విజత్వం దేవత్వమృషిత్వం వాసురాత్మజాః
ప్రీణనాయముకు:దస్య నవృత్తం న బహుజ్ఞతా
నదానం న తపోనేజ్యా న శౌచం న వ్రతాని చ
ప్రీయత్యే మలయాభక్త్యా హరి రన్య ద్విడంబనం ॥
7-7-51-52

(చిద్ఘనమూర్తియగు శ్రీహరిని సంతసింప జేయుటకు బ్రాహ్మణత్వము, దేవత్వము. ఋషిప్రవరత్వము, సంపరిదాయాచరణము, వ్రతములుదానము, తపము, సర్వజ్ఞత్వము, శుచిశీలము, యజ్ఞాది క్రతువులు, ఇందేవియు చాలవు. సర్వవాసనావినిర్ముక్తమైన నిర్మలప్రేమభక్తితో హరి సంపూర్ణముగహర్షించును. మిగత యేమి శాస్త్రావహింప జేసికొనివ నదంతయు నాడంబరమే యగు, నని భాగవతము ఘోషింపుచున్నది.)

కావున శ్రీ నారాయణగారు శ్రీకృష్ణప్రభు మయత్వమునకు నిర్హేతుకమైన విజ్ఞానోత్తర ప్రేమభక్తికి యోగ్యతావిమర్శను నిప్పుడు శేయింబవల్లు తీవ్రముగ సల్పుచుండిరి. కృష్ణ

ప్రేమ పదమున కేవిధమైన నన్యసంబంధము కూడదు. ఉపాధి కూడ గృహస్థవేషముతో నున్నచో నొక్కొకపుడు ప్రతిబంధక పరిసరమునకు గొనిపోవును. మహాప్రభువుపై యవిచ్ఛిన్న ముగ కొనసాగ దగిన పరమప్రేమకు ప్రతిబంధములు వాటిల్లు చునే యుండును. ఆ ప్రభుప్రేమ భావమునకు భంగకరపరి స్థితులెప్పుడును వాకు స్వప్నమున నైనరావలదు. వచ్చినచో మరణమే మేలు. అట్టి పరిస్థితుల సహించియుండుట హీనాతి హీనము. కావున చిద్ఘనమూర్తిలో ప్రేమప్రవాహము సాగు టకు, సర్వాశ్రయత్యాగమే యావశ్యకమై యున్నది. ఈ విష యమై భక్తిశాస్త్రమగు భాగవతముపై రెండు శ్లోకములలో సర్వాభిమాన సర్వవేషత్యాగము సల్పి జ్ఞానోత్తర పరాభక్తితో చిద్ఘనమును సంతోషింప జేయ విధించెను. ఇక కృతికూడ "నకర్మణాన ప్రజయాధనేనత్యాగే నైకె అమృతత్వమానశుః త్యాగమాత్రమే అమృతత్వప్రాప్తికి ముఖ్యసాధనమని శాసిం పుచున్నది. కావున నిట్టి సర్వాశ్రయత్యాగము వీరికి మనో గుహలో నిదివఅకెన్నడో జరిగి జ్ఞానేశ్వరులై వెలసినమాట చరిత్రలో విదితమే. కాని ఇంకను శరీరము గృహస్థవేషముతో నున్నది కావున నిది కూడ తగదు. ఇది యిట్లు సర్వత్యాగ మనబడదు. అంతర్బహిస్సులు నన్యోన్యపోషకములు. అంత రంగమున కున్నవేషము బహిరంగమునకు లేకున్న, బహిరంగ మంతరంగము నొకప్పుడైన వేధింప నెంచును. అట్లే బహిరంగ మునకున్న వేషాను గుణభావసంపద యంతరంగమున లేకున్న బహిరంగమే బూటకముగాజొచ్చును. కావున రెండు నొక నిష్ఠలోనే యుండి తీరవలెను. ఇట్లయిన స్వామి సంతసించును. ప్రభుప్రేమ వాహిని యిట్లు బరిగినపుడే యవిచ్ఛిన్నముగ



శ్రీ [illegible] భవము

శ్రీ శ్రీ నారాయణదాసుగారు.

సాగితీరును. అందువలన సర్వత్యాగమే యిపుడావశ్యకమై యున్నది. త్యాగికే పరశాంతి సుఖము లభించును. గీతకూడ నీ విషయమునే "త్యాగాచ్ఛాంతిరనంతరం" త్యాగమువలననే శాంతి లభించును. అని చెప్పుచున్నది.

అంతియకాక యధర్మము మొదలగువానిని దుఃఖహేతువులని పరిత్యజించుట సహజమే. ఇక ధర్మాది కాండ బ్రహ్మచర్యమునుండి మూడాశ్రమములవారికి విమర్శతో నెంతలేకుండ జేసికొనినను, కర్మాచరణ ధర్మమునకు నిష్కామముతో నైనను బద్ధులుకాక తప్పదు. పరమార్థశిఖర విహారులకు నామాత్రపు ధర్మరూప ప్రతిబంధము నైతము జ్ఞానోత్తరభక్తిలో గిట్టదు. కావున ధర్మము, అధర్మము, రాగము, ద్వేషము, మొదలగు నీ ద్వంద్వగుణములను శృంఖములను స్థూలసూక్ష్మ కారణ శరీరములనుండి పూర్తిగ త్రెంచివేసికొనుటయే త్యాగము. ఈ త్యాగమే ఆత్మకు, లోకమునకును కల్యాణకరమగును. ఇట్టి సర్వాశ్రయత్యాగమే త్యాగమనబడును. ఇట్లు త్యజించినవాడే ప్రభు పదార్హుడగును. అఖండస్వరూప విజ్ఞానికి త్యాగమే పరిమళమగును. విజ్ఞాని (జీవన్ముక్తుడైన జ్ఞాని) సర్వత్యాగ మొనర్చి చిద్ఘనాధీనుడై తీరవలయును. ఇట్లగునపుడనన్య శరణాగతుడనబడును. అనన్యశరణాగతుడైనపిదప స్వామి కరుణించి ప్రేమప్రసారము జేయును. అదివ్యప్రేమతో మహాప్రభు పదమునజేరును. ఈయుద్దేశమునే గీతలో పదునెన్మిది యోగములుడివి చివరకర్జునునకు భగవానుడు. అత్యంతప్రేమ నిర్భర నిజ సందేశముగా ప్రకటించెను.

శ్లో॥ సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥

సర్వవిధములగు కాయిక, మానసిక, ఆత్మీయవాసనా ధర్మములను పరిభుశరణాగతికి ప్రతిబంధకములుగా భావించి ప్రభువువైపే దానినెల్లవదలి ప్రభునియొకని నన్నేశరణము పొందును. ఇక నీ పర్యత్న కాండము ముగిసెను. పిదప నేను సర్వవిధములగు నీ ప్రతిబంధములనుండి నిన్ను విడిపింతును. ఏడ్వకుము" అని సర్వత్యాగ పూర్వక భగవచ్ఛరణాగతియో గము సిద్ధాంతితమైయున్నది. అని యిట్టి భావముల శ్రీనారా యణగారు తేలియాడుచుండిరి. చరమశిఖరమగు చిన్మయప్రభు మయత్వమున కావేదన పడుచుండిరి. త్యాగపథకమున కటి బద్ధులై నిలచిరి. ఈ సమయమున వీరికొక యద్భుతమగు నొక స్వప్నము గల్గెను. అదేమన:—

"ఆషాఢి ఉత్సవ మారంభమయ్యెను. శ్రీవారి యాజ్ఞ పొంది పనిచేయువార లాయాపని సముల్లాసముగ సల్పుచుం దురు. వీరెల్లరిని ప్రేమతో పరికింపుచు దిరుగుచుండిరి. వేల జనము వచ్చెను. అంతలో జనములేనిచోట వీరు భవిష్యత్తున మతము వేయబోవు భాగమున. నొక గొప్పధ్వని శ్రీవారికి వినబడెను. అప్పుడు వీరచ్చటికి వెళ్ళిచూడ నొక యద్భుత తేజస్సుతో విమానమొకటి వచ్చినిలచెను. ఆ విమానము క్రింది భాగము రెండుగజముల వెడల్పుల తొల్లెవలె నందమైన దైవిక నిర్మాణముతో వెల్గుచున్నది. నాల్గు స్తంభములు సువర్ణ మయములు, పెద్దయెత్తున మంచి చక్కదనము గలి

తళతళ లాడుచున్నవి. నాల్గు చక్రములుగూడ రథచక్రముల పలె మంచి పనితనము గల్గియున్నవి. పైన వితానము, దివ్య మైన రంగురంగుల వస్త్రములతో ప్రక్కన కుచ్చులు వ్రేలాడ కట్టబడి యుండును. ఆవిమానమున నిద్దరు పార్షదులగు ద్విభుజ ధారులు గోవిందనామము గల్గి దివ్యమైన దుకూలములు ధరించి యలౌకిక తేజస్సంపదతో శుభ్రమగు నుపవీతములు గల్గి చామనమేనిచాయతో ప్రేమ పూర్ణ దృష్టులతో ప్రకా శించుచుండిరి. ఈ విమానమున కెదుట శ్రీవారాయణగారు చేతులు మొగిడిచికొని వచ్చి నిలచిరి, వీరిని గాంచి ప్రేమ గౌరవములతో నొక పార్షదుడు విమానమునుండి దిగి, నిలువ బడి గంభీరముగ వ్యాకరణశుద్ధ వాక్కుల నిట్లు బల్కెను.

"ఇదుగో మీకొఱకు శ్రీస్వామి విమానము నంపెను. ప్రభువు మిమ్ముల 'రమ్మ'ని మమ్మిచ్చటికి పంపించినాడు. కావున సిద్ధముగండు. రండు" అని తెల్ప శ్రీవారిట్లనిరి. అయ్యా! ప్రభువు రమ్మని పంపినప్పుడు నాకు సందేహమేమి. తప్పక రాగలను. సిద్ధముగానే యున్నాను. కాని, లోపలికి వెళ్ళి యొక విషయము విచారించి తెల్ప వచ్చెదను. నాకేమి సంశయము లేదు. తప్పక వచ్చెదను. అని బల్క పార్షదుడు. "సరే! అట్లేపోయి విచారించి తెల్ప రండ"నెను. అపుడు శ్రీ నారాయణగారు లోపలకు వెళ్ళుచుండిరి. ఇపుడు వీరి హృదయమున రెండువాసనలున్నవి. అందొకటి, యాపాధి ఉత్సవమెట్లు జరుగు? నని, రెండవది, నాకు దెలియకుండ నాలో నేమైన సంస్కారములుండెనా? యని యీ వాసనలు వీరిలో మిగిలినవి.

ఈ సంస్కారములను హృదయమున పెట్టుకొని వీరు వంటశాలపైపునకు పోయిరి. యీ తన యభిప్రాయము నెవ్వరికిదివరకు తెల్పనేలేదు. "ఈమాట నడుగుదు"నని శ్రీవారు వంటశాలలో నడుగు పెట్టుసరికి నచ్చట వీరి ముఖ్య శిష్యులగు సుందరశాస్త్రి మరి కొందరు సన్నిహితు లందరు వంట చేయు చుండిరి. వారెల్ల రొక్కుమ్మడిగా వచ్చి రానున్న శ్రీవారిని గాంచియిట్లనిరి. "మీరేమి సంశయింపవలదు ఆషాఢి యుత్సవ కార్యము లెట్లు జరుగునో?యని మీరేమాత్రము సందేహింప వలదు. మే మెల్లరము మీ కరుణతో నిర్వహించ గలము. తప్పక జరిగి తీరును. మీరు నిశ్చింతగా వెళ్ళి యందు కూర్చొనుడు." అని బలవ్కగా శ్రీవారాశ్చర్యపడి, చకితులై తనలో యిట్లనుకొనిరి. "విమానము వచ్చిన విషయ మెవ్వరికిని తెలియనేలేదు. నేనును తెల్పలేదు మరియు నాలోనగల "ఆషాఢి ఉత్సవ మెట్లుజరుగు" నను నభిప్రాయ మెవ్వరితోడ ప్రకటించ లేదు. అయినను నేను వచ్చువఱకు వీరెల్లరు, ఒక్కుమ్మడిగ నా హృదయాభిప్రాయమునకు సమాధానముగ బల్కిరి. వీరలకేమి తెలియును? ఓహో ? స్వామీ ! నీవే వీరలలో చేరి పలికి నా సంశయమును దీర్చితివి. లేకున్న వీరలీ మాట నెట్లు బల్కుదురు ? స్వామీ ! నీ యిచ్ఛ సరిగానే రావలె" నని యున్నది సరే ! నీవిట్లు చెప్పిన పిదప నింక నాకేమి అంకు? ఆషాఢి విషయమైన వాసన తొలగెను, ఇచ్చట నాకేమిపని?' యని యిట్లాశ్చర్యముతో తలచుకొని తిరిగి వచ్చుచుండ మార్గమున నమిలె రామయ్యగారు శ్రీవారి కెదురుగా వచ్చిరి.

శ్రీ నారాయణగారికి తొల్దొల్త బాల్యమున తారక మంత్రోపదేశము సల్పి నారీ రామయ్యగారు. వీరు శ్రీవారిని

కొగలించి యిట్లనిరి. "నాయనా ! అనుమానింపుచుంటివా? ఏమి యనుమానించు స్థితి నీతో లేదు. భయము వలదు. నీ హృదయమున దోసంస్కారములు లేవు. సంస్కారము లేమైన యుండెనా యను సంశయ సంస్కారము నీకెందులకు ? పవి లేవు ఏమియును భయములేదు. నీవు హాయిగ వెళ్ళి దానిలో కూర్చొను"మని యనిన శ్రీనారాయణగారాశ్చర్యపడిరి. "నేను మీకికూడ విమానము వచ్చె"నని నాకు సంస్కారములున్న" వనియు తెల్పనే లేదుగదా ! మీరెట్లు నన్నుగూర్చి నా యభి ప్రాయమును వెల్లడించిరి ? సర్వబుద్ధి ప్రేరకుడగు జగత్ప్ర భువు గాక యెవరికిట్లు గుర్తించి బల్క సాధ్యమగును? ప్రభూ! నీదయ నేమని వర్ణింతును. నీమహిమ నెట్లు గుర్తింతును ? ఇంక నాకేమి వాననాభయము ? వాకిక యేభయమును లేదు." అని యనుకొని, స్వయముగ మీరు చెప్పిన తర్వాత నాకేమి భయము ? నేను హాయిగా నిశ్చింతగా పోదును. పాఠశాలలో వారలామాట మీ రీ యభయాభిప్రాయమును దెల్పిరి. ఇంక నాకేమి సంశయము లేదు. నిస్సంశయముగ వెళ్ళుచున్నానని రామయ్యగారితో చెప్పి తిరిగి శ్రీనారాయణ గారు విమాన సమీపమునకు వచ్చిరి. వచ్చిన శ్రీవారినిజూచి క్రిందనిలచిన పార్షదుడిట్లనెను. "మీరు విచారించి తెల్పవచ్చి తిరా ? ఇంకేదైన యభిప్రాయమున్నదా ? యని"యడుగ శ్రీవారిట్లనిరి. అయ్యా ! నాకేమి యభిప్రాయము లేదు. సిద్ధముగానే వచ్చితిని. కాని, యొక మనవి, మీతోడనే తెలిసి కొనదగియున్నది. యొచ్చటికిపోనవసరములేదు. అదేమన:— మీరు ప్రభువాజ్ఞతో వచ్చితిమంటిరి. కాని, మీరు నన్నే స్థానము నకు తీసికొనిపోదురో ? ఆస్థానమునుండి వేరొకచోటికి వెళ్ళ

దగిన స్థానమా ? లేక శాశ్వతముగ మారకుండ నుండదగిన స్థానమా ?" యని యిది యొకటియే మీవలన తెలిసికొన దగిన విషయమున్నది. ఇంతకంటె నాకు తెలిసికొనదగిన విషయమేమిలేద"నియనిరి. ఆమాటవిని పార్శ్వదులిర్వురు నిశ్చయ ధ్వనితో నేకకంఠముగా నిట్లనిరి. "లేదు, లేదు, లేదు. మేము మిమ్ముల గొనిపోవు స్థానమునుండి యిక తిరిగి మారదగిన పీలులేదు. ఆస్థానమును జేరినవారు మరొకచోటి కేగదగిన యవసరములేదు. ఆ స్థానముకంటె గొప్పస్థానము లేదు. అన్నిటికంటె వదియే గొప్పస్థానము. ఇందేమాత్రము సంశ యింపవీలులేదు." సిద్ధాంతముతో తెల్పగా శ్రీవారు మహా సంతోషముతో నింతగా మీరు వెల్లడించిన తర్వాత నా కే సందేహము లేదు. ఇదిగో వచ్చుచున్నానని చేతులుజోడించి ఇదివఱకున్న వస్త్రములుగాక విలక్షణ వస్త్రములధరించి యా విమానమున కూర్చొనిరి. వెంటనే యా విమానము మహా ధ్వనితో కదిలి వెత్తెడు పైభాగమునకు లేచి యిటువైపుదిరిగి యించుక నడచెను. అంతలో శ్రీ రామచంద్రయ్యగారివలె గల నొక పురుషుడు విమానమునకెదురుగావచ్చి యిట్లనెను." ఆపుడు, ఆపుడు, విమానమాపుడు. ఇప్పుడే మీరు పోను పీలు లేదు. ఇంక కొంతకాలము మీరుండవలసియున్నది. యిపుడే తీసుకపోవలదు" అని యన నా పార్శ్వదులిట్లనిరి. "అయ్యా! ప్రభునియాజ్ఞతో వచ్చితిమి. ప్రభువాజ్ఞలేక మేము విమాన మును నిలుప పీలులేదు. ఒకవేళ తిరిగి ప్రభువునుండి 'వలదని యాజ్ఞాపత్రమువచ్చెనేని వీరిని వదలిపోదుము. లేకున్న ప్రభు వాజ్ఞకు వ్యతిరేకముగ నడువలేము"ని బలుక నాపురుషుడట్లైన నిప్పుడే మీ ప్రభువుదగ్గరమండి యాజ్ఞాపత్రము దెచ్చెదను.

ప్రభువు చెప్పినచో మీరు వినితీరుదురుకదా! యని యప్పుడే త్వరగా వెళ్ళి తిరిగి రైదు నిమిషములవరకు నొకపత్రము దీసికొనివచ్చెను. "ఇదిగో? మీ ప్రభునాజ్ఞ" యని పత్రము పార్షదుల చేతి కందించెను. దాని నా పార్షదులు పఠించి "అట్లైనసరె"యని తలనూచి యా విమానమున శ్రీ నారా యణగారట్లే కూర్చొనియుండ వారలంతర్ధానులైరి. ఇంతలో శ్రీవారు మేల్కాంచి జగత్పతి యుద్దేశము సంపూర్ణముగ నవగాహన మొనర్చుకొని భగవద్దయా పరిభావమున కానం దింపుచుండిరి.

పైన శ్రీ నారాయణగారు సల్పిన చిద్ఘనా ధీనస్థితి పర్యాలోచనా పరంపరలు, శ్రీవారి దివ్యోద్దేశము ప్రభువు నకు తీవ్రముగ వంది వెంటనే స్వప్నసంఘటనలో ప్రవ్రజ్యా రాజ్యమున బహిరంగంగా తరంగములలో నిస్సంశయాత్మ లమగా శ్రీవారిని ధృవపఱచి చేర్చినట్లే చూపించి జీవోద్ధార మున కమూల్యోపదేశ రత్నములను కరుణతో వెదజల్లుటకు శ్రీవారు విమానమున కూర్చొని యుండగనే జగత్ప్రభువు వీరి నీ పాండురంగాశ్రమమున నిల్పెను. ఈ ఘటనవలన మనో ధామ ప్రయాణమునకు వాహనమొప్పగించి "శ్రీవారచ్చటికే రాగలరు. ఇచ్చటనున్నను వీరు విమానరూపమగు సన్యాసా శ్రమముననున్నవారు. కావున నచ్చటివారే"యని జగత్ప్ర భుని యభిప్రాయము తెలియుచున్నది. ఇక వీరి సర్వత్యాగ పూర్వక ప్రభుప్రేమ పదారూఢస్థితి రూప సన్యాసాశ్రమ

మును, జగన్నాథున కభిమతమైన విషయముగా తేలెనుకదా:- నైనగల వీరి గంభీరమననముతో, శ్రీవారి దివ్యాత్మ యతిరాజ పదవికి సంసిద్ధమై యున్నట్లు స్ఫుటమయ్యెను. మరియు వీరి జాతకమున, అందు గ్రహము లొకచోట నిలచి ప్రవ్రజ్యా యోగము, విశేష వైభవముతో యోగించునని, ఈ చరిత్రలో తొలుతనే మనకు తెలిసెను.

ఇప్పటి సమయమున శ్రీవారు అంతరిక పరిశీలనము. సూక్ష్మాతి సూక్ష్మముగ, గావించుకొనుచుండిరి. పదమిడుటకు ముందే, అగ్ని పరీక్షవలె, దృఢ విమర్శ చేసికొని ముందడుగు వేయుట శ్రేయస్కరమని మంచి సత్య విమర్శతో ముందుకు సాగిపోవుచుండిరి. విజ్ఞాన వివేకములతో ప్రతిపదమున విమర్శ సల్పి ప్రవర్తించుట వీరికి నైజమై యున్నది. మరియు నెంత స్థితిలోనికి, వీరు ప్రవేశింప దలచినపు డంతకు జగత్ప్రభువు, వీరికి మార్గదర్శియై యుండును. ఎవరును వీరికాలమున, వీరిని మించిన సత్య పథగాములగు ఘనవ్యక్తులే లేనపుడు, వీరె వ్వరినేమని విచారింపవలెను? ఉన్నను, వీరి భావవైఖరిలో, లేశమైన సజాతీయత కూడ, లేనిహారుండిరి. వారు వీరికెట్లు పకరింతురు? కావున, తనకుగల ప్రతి సంశయమును, వీరు జగన్నాథునకే తెల్పుచుందురు. ఆ జగత్ప్రభువే. గురువై, ప్రతి సంశయమును, తొలగించుచుండును. వీరి హృదయమున నొక విధమగు భయము, అనుస్యూతముగ తనకే గోచరించు చుండెను. దీనిని విచారించుటకెవ్వరు సమర్థులులేరు. ఈ ప్రశ్నము గల్గునంత పరమార్థస్థితికి వచ్చినవారే లేరైరి. ఆ కారణమున, శ్రీస్వామికే వీరు చెప్పుచుండిరి.

ఒకవాడు జగత్ప్రభువు, దివ్యమైన మంచముమీద కూర్చొని సాజాత్కరించెను. ఆ ప్రభువు వినయప్రేమలతో, నిలువబడియున్న, శ్రీ నారాయణగారిని. "నాయవా! రమ్ము! నా మంచముమీద కూర్చొనుము!" అని ప్రేమతో పిలచెను. అప్పుడు వీరు నమ్రతతో, మంచముమీద కూర్చుండిరి. ఆ ప్రభు విట్లనెను. "నాయనా! నీమదిలోగల కోరిక యేదియో తెల్పుము" అని యడుగ వీరిట్లు బలికిరి. "ప్రభూ! నాదొక మనవిగలదు. నేను మీతోగాక మరెవరికి తెలుపుకొందును? ఒకటి తెలిసికొనదగియున్నది. అన, విని. ప్రభువు ప్రేమతో వీరిని దగ్గరగలాగుకొని, వెన్ను నిమురుచు నిట్లనును" "నాయనా! నీకోరిక యేదియో తెల్పుము? నిర్భయముగ నడుగుము!" అనియన శ్రీనారాయణగారిట్లనిరి. "ప్రభూ! మిమ్ముగూర్చి నాభావ మెట్లుండవలెను? నాకిచట యునికి, యింకకొంతకాలమువరకు నిశ్చయించి నన్నుంచితిరి. మీవైపు నేనుండవలసినస్థితి యేవిధముగనో? అని నాకు భయమున్నది. ఈయొక భయముతప్ప మరేసంశయము నాకులేదు. కావున మీరే దానికి ప్రతీకారము తెలుపవలె"నని యడుగ, జగత్ప్రభువు ప్రేమతో కిలకిలనవ్వి యిట్లనును. నాయనా! ఇదియా! నీభయము. అత్తైన వినుము! ఇదిగో! నా మంచముమీద కూర్చొని నన్ను జూచుచుండుము! నా మంచమునుండి నీ వెప్పుడును దిగకుము! దీనియందుండియే నన్ను జూచుచుంటి వేని నీకెన్న డేవిధమైన భయము లేదు. ఎంతకాలమైన హాయిగ నుండవచ్చును. అని ప్రేమతో ఒప్పించి తెల్పగా, శ్రీ నారాయణగారు సంతోషముతో నిట్లనిరి. ప్రభూ! తెలసినది. ఇక నాకేభయములేదు. మీ రభయస్థితిని తెల్పితిరి, భయము

పూర్తిగ వదలిపోయెను. మీరుచెప్పిన తర్వాత భయమెక్కడిది ? అని పలుకునంతలో ప్రభుపంతర్ధానము జెందెను.

విదప శ్రీవారు ప్రభువుచెప్పిన మాటల కర్థ మిట్లుచేసికొని వివరించిరి. నామంచమనునది, విషయాసక్తి పూర్తిగ లేక, నిశిత వైరాగ్యయుక్తమైన స్వరూప విజ్ఞానమే. నన్ను జూచుటను నది, అందుకూర్చొని పరమప్రేమ విశ్వాసములతో పరిభువ్వైపున తిరిగియుండుటయే. అజ్ఞానజన్యవిషయాసక్తి పాశమే, చిన్మయప్రభువుకంటె వేరొక యాభాసవస్తువును పుట్టించి జీవుని ఈడ్చివేయును. వైరాగ్యమే, ఆపాశమును తెంచివేయగా నఖండ స్వరూపవిజ్ఞానమే, జీవుని భావము నకు నిలయ ఫలకమై యొప్పును. అందు నిత్యము నిలచి, పరాభక్తితో తనను జూచుచుండుమనియే ప్రభువాక్యముల కర్థమని యఖండ విజ్ఞాన నిష్ఠులై ప్రేమ విశ్వాసములతో, నిత్యము, ప్రభుసందర్శనమే కర్తవ్యమని, శ్రీవారు ధృవపడిరి. అంతర్బహిస్సులలో, నిక వీరు విమర్శించుకొని సాధింపదగిన స్థితులన్నియు సంపూర్ణమైనవి.

—: సన్యాసాశ్రమ స్వీకారము :—

ఇటువైన చరమాశ్రమ స్వీకార సమయమును, నిరీక్షింపుచుండిరి. ఆ యాశ్రమస్వీకారము చేయించువారెవరు? ఆ పనికిని జగద్బ్రభువే తప్ప వీరికా యాశ్రమము నవలంబింప జేయదగిన వారెవ్వరును లేరు. కావున శ్రీనారాయణ గారిట్లనుకొనసాగిరి. "చరమాశ్రమావలంబనము. స్వామి కరి

మతమున్నట్లు సైన విమానముమీద, వీరినొక విలక్షణవేషము వేయించి కూర్చొనజేసిన స్వప్నమూలమున ధృవపడుచున్నది. స్వామికిది యభిమతమగునేని ప్రత్యక్షముగ గూడ నిదర్శనము చూపించి తీరవలెను. అట్లగునేని, ఆశ్రమస్వీకారమున కభ్యంతరపడను." అదెట్లన సన్యాసాశ్రమ స్వీకారము చేయువ్యక్తులకు, కాషాయ వస్త్రములు వేరొక వ్యక్తితెచ్చి యొసగవలెనుగాని, స్వీకరించువాడే వానిని సిద్ధపఱచుకొనదగదు. కావున వీరుకూడ, ఎవ్వరికి తెలుపకముందే. నాకు కాషాయవస్త్రములిడుటకు విశిష్టులగు శ్రీ రామచంద్రయ్యగారే కావలెనని దృఢముగ శ్రీవారు సంకల్పించుకొనిరి. రెండవరోజే ఆశ్రమస్వీకార శుభదినము. తెల్లవారి సాయంకాలమువరకు శ్రీ రామచంద్రయ్యగారీ పాండురంగాశ్రమమునకు నాకు కాషాయవస్త్రములిడ వచ్చిరేని, స్వామికి నా సన్యాసాశ్రమస్వీకారము సమ్మతమైయున్నట్లు, నేను గుర్తింతును. లేకున్న స్వప్నమాత్రముతో సంతృప్తిపడనని, ప్రభువుతో సత్యశపథము చేసికొని వీరిచ్చటనుండిరి. ఇక శ్రీరామచంద్రయ్యగా రెచ్చట నున్నారో? ప్రస్తుతము వీరికితెలియదు. రమ్మని చెప్పంపను లేదు. అయినను మహనీయుల దివ్యసంకల్పవేగము స్థాణువుల సైనను కదలించి తీరుమగదా! శ్రీవారి సంకల్పమువెళ్ళి శ్రీరామచంద్రయ్యగారిలో వారికి తెలియకుండగనే, చొచ్చెను. వారీ సంకల్పమైనప్పుడు సిద్ధిపేటలో భాగ్యనగరమునకు టిక్కెట్టుకొని మోటరులో ప్రయాణమైరి. కారులో కూర్చొనునపుడు వారికీ యాశ్రమము వచ్చు సంకల్పమే లేదు. కావున భాగ్యనగరమునకే యుద్దేశించి వచ్చుచుండిరి. పాండురంగాశ్రమము పోదగినవారు. గౌరారమున మోటరు దిగవలెను.

వారచ్చోటికి వచ్చుసరికి రామచంద్రయ్యగారి హృదయమున నొక్కసారి బలవంతముగ "ఈవేళ ఆశ్రమమునకే పోవలెనను సంకల్పము హఠాత్తుగ కలిగెను. తొలుత భాగ్యనగరమునకై టిక్కెట్టునుకొన్నదివారే, అయినను శ్రీనారాయణగారి సంకల్పవేగము, ఆ సంకల్ప సూత్రీభారియగు జగన్నియంతయు వారి హృదయము నొక్కత్రుటిలో వారికి తెలియకయే మార్చివేసెను. వారు వెంటనే గౌరారములో మోటరు దిగి అచ్చటి కారుమైళ్ళ దూరముగల పాండురంగాశ్రమమునకు పోదగినంత ప్రొద్దేలేదు. అది సూర్యాస్తమయసమయమైనను రామచంద్రయ్యగారు మహావేగముగ పాండురంగాశ్రమమునకు వచ్చుచునే యున్నారు. మార్గమధ్యమున మాముదాల గ్రామ బ్రాహ్మణులు "రాత్రియయ్యెను. ఇపు డిచ్చటనే విశ్రమించి రేపు పోండ"ని వారిని బలాత్కరించినను, నిలువక, వారు త్వరగ నాలుగు గడియలరాత్రివరకు పాండురంగాశ్రమావరణమున జేరిరి. ఈలోపుగ శ్రీ నారాయణగారు "ఇంతవరకు శ్రీ రామచంద్రయ్యగారు, రారైరి. స్వామీ ! నీకు నా సన్యాసాశ్రమస్వీకార మభీష్టమైయున్నదా ! లేదా ! అని జగత్ప్రభువునుగూర్చి నిర్వేదనామయ వాక్యముల, బరపుచుండిరి. ఇంతలో, వచ్చిన రామచంద్రయ్యగారిని, శ్రీవారు పరికించి, లోలోన నానంద వార్ధిలో పొంగి మృతపుత్రుని, జీవించుటను జూచిన తల్లివలె శ్రీ జగత్ప్రభు కరుణను పల్మారు పొగడుకొనుచు స్వప్నమున గన్పరచిన స్థితి సత్యముగ పొం

త్కరించినందుకు హర్షపడి సంకల్పమును ప్రభువు నెరవేర్చి నందులకు నివ్వెరపడుచు, సన్యాసాశ్రమ స్వీకారము సిద్ధమై నందులకు మహోసమ్మోదముతో నొక్కమారు కరతాళధ్వనుల జేసికొనిరి.

ఇక సన్యాసాశ్రమమునకు కాషాయవస్త్రములిడువారు వచ్చిరి. కాని, యికముందు దండముకూడ నవ్లే యప్రయత్న ముగ రావలెనని శ్రీవారికి సంకల్పము పరిబలముగనుండెను. అది మరుక్షణములో నొకనిదగ్గరనున్నదని వీరికి తెలిసెను. యేది యైన దండముగాగ్రహింపరాదు. ఏడుపర్వములు (గణుపులు) గల్గిన దండమునే గ్రహింపవలె, నని శాస్త్రము విధించెను. కావున నట్టిదండము ఉవ్యక్తి దగ్గర నున్నది. శ్రీవారి కతని దగ్గర దండమున్న విషయము తెలిసినను మన మడుగకూడదు. స్వామి కిచ్ఛ యుండునేని చానంతటదియే వచ్చితీరును. అటైన నా జేయుపనిలో స్వామికి సంపూర్ణాభిమత మున్నట్లు నాకు నమ్మక"మని శ్రీ నారాయణగారు తిరిగి దండము కోరకై సంకల్పించి వెచియుండిరి. దండము లేపుదయము నరకు స్వామిదయతో వచ్చితీరవలెను. అని వీరు సత్యసంక ల్పము జేసికొనియుండిరి. అన్నివస్తువుల సిద్ధపరచి యాశ్రమ స్వీకారము గావింపజేసిన పిదప నవివా భావముతో నానే మెలగి ముందు నన్ను నడిపించదగిన బాధ్యతకూడ శ్రీ జగ న్నాథునిదే: యెందుకనఁ— శరణాగత పూర్వక దివ్యప్రేమ యోగముగల మహోత్ములకభిన్నముగనే సంతతము జగత్ర్ప భువు మెలగుచుండును. ఇంతలో యతి సార్వభౌమ పదవిని శ్రీ నారాయణగా రధిగమించు శుభ పవిత్రదినమును సూర్య

భగవానుడు సంపూర్ణానురక్తుడై తన దీర్ఘ కరముల నెత్తు కొని యుదయాద్రిపై రానేవచ్చెను. అందులో శ్రీవారు సన్యాసాశ్రమ స్వీకారము సల్పిన సంవత్సరమును భాను భగవానుడు "ఇది నా సంవత్సరముగా సల్పుకున్నట్లు నీ వత్సరము సుభానుసంవత్సర మయ్యెను.

ఈ సంవత్సర మారంభమైన వత్సరాది దినమునసే శ్రీవారు తనలో నిట్లనుకొనిరి. సుభానుడుదయించెను. సుస్థితి జేకూర్చును." అని హర్షపడిరి. చరమాశ్రమప్రాప్తి సమయ దాత యీ సంవత్సరమని యుల్లసిల్లిరి. ఆశ్రమము దీసికొను దినమున నుదయమై కొంత ప్రొద్దు గడచువఱకు నొక శ్రీవారి సేవకుడు మరుకూకులో నొకవ్యక్తి "మీకు నీ కట్ల నిమ్మ"ని యొసగెను నాయనా! ఇదిగో తీసుకోమడ"ని నున్నగ చెక్కబడియున్న యాదండమును పీరికిచ్చి నమస్కరించెను. దండము పంపించిన వ్యక్తి యిదివరకు శ్రీవారి సంకల్పమున నున్నవాడితడే.

"ఇట్లు దండమునుగూడ నెవరికి సూచించకుండగనే 'తాను నిన్న జేసికొనిన సంకల్పాను సారముగ స్వామి సమకూర్చె'నని శ్రీ వారాయణగారు స్వామి దయకు నిట్టి యోగమునకు సమిత ప్రమోదము పొంది యిక యాశ్రమ స్వీకారమునకు సిద్ధపడుచుండిరి. శ్రీవారి సన్యాస స్వీకార సంకల్పము శ్రీనర్సమాంబకు, ఈశ్వరునకు, శ్రీ యశోదమ్మకు, విశ్వనాధశర్మకు మరియు శ్రీరామచంద్రయ్యగారికి వీరలకు మాత్రమే తెలియును. మరియు స్వీకారమునకు ముందు

స్వీకరించువాడు భార్యయనుమతి పొందవలసి యుండును. కావున శ్రీనారాయణగారు శ్రీయశోదమ్మను గూర్చి యిట్లనిరి. "నీకు నేను సన్యాసాశ్రమమును గైకొనుట సమ్మతమేనా? సమ్మతమేనా? సమ్మతమగునేని యనుజ్ఞనిమ్ము"ని యడుగగా శ్రీయశోదమ్మ ప్రేమనమ్రతాభయములతో భర్తను జగద్భర్తనుగా నుపాసించు సాధ్వీమతల్లి కావున శ్రీవారినిగూర్చి యిట్లనెను. "ప్రభూ! మీరు సన్యాసాశ్రమమును స్వీకరింప సన్నద్ధులు నడుగపలెనా? మీకు ననుజ్ఞ నిడునంతటిదానానా? మీ పాద రేణువునై మెలగు నేనేమి? నాయనుజ్ఞను నేను మీకు దెల్పుటయేమి? అయినను నా యభిప్రాయ మొకటి మాత్రము మీముందు నివేదించుకొందును. అదేమన :- మీ రే యాశ్రమ మవలంబించినను నాకుమాత్రము మీ సేవలో నవకాశము, మీ శుభదర్శనము నివి రెండుమాత్రము నాకు మీరు కరుణతో నొసగుడు. ఇక మీరేయాశ్రమము గైకొనినను నా యాటంక మేమియులేదు. ఇంతే నాకోరిక. దీనిని మన్నించి నాకొసగి సన్యసింపుడు. ఈ నా సాహసమును క్షమించగలరు." అని నమస్కరించి తలవంచి నిలచెను. అపుడు శ్రీనారాయణగారు "అట్లే యగుగాక" యని కరుణతో సమ్మతించి పాండురంగప్రభు మందిరము వైపునకు వచ్చిరి. ఈదిన మెంతధన్యము. ఇది సుభానునామ పంవత్సర వైశాఖ శుద్ధ ద్వితీయ, ఆదిత్యవారము. (19-43-మే) ఇది యెంత పావనతమము, ఈ దినమున పదిగంటల సమయమయ్యెను. "ఈ సన్యాసాశ్రమావలంబనలో విధానమంతగా నేమి యవసరము లేద"ని ప్రభువే వీరికి నీయాతుర సన్యాస విధానము నాజ్ఞాపించెను. అటులే శ్రీవారు సిద్ధపడిరి. కృతికూడ

యిట్లు చెల్పుచున్నది. "యదహరేవ విరజేత్ తద హరేవ్ర
వ్రజేత్" అనగా నేదినమున మానవు దఖండ వైరాగ్య
మొందునో? అప్పుడే సన్యసించవలె" నని శ్రుతి చెప్పుచున్నది.
బహుళముగ సల్పదగిన విధానములు గూడ వేద విహితములై
యున్నవి. ఆ విధానములన్నియు నిదివర కొనర్చిన కర్మలకు
ప్రాయశ్చిత్త రూపములు, ముందు నడువ దగిన మార్గములకు
నియమ రూపములై యుండును. అట్టి ప్రాయశ్చిత్తములకు
విధులకు పాత్రులగువారు నా బహుళ విధానములలో మున్ని
తీరవలెను. కాని, నిత్య శుద్ధులగు శ్రీవారి కే ప్రాయశ్చిత్త
ములతో విధులతో పనిలేదు. అనియత వృత్తులకు, హృదయ
సంశయములకు ప్రాయశ్చిత్త ముండును." అని సర్వజ్ఞు
ప్రభువే వీరియెడ నన్నిటిని నిషేధించెను. సహజ నిర్మల
నిశ్చయాత్మ నిష్ఠులకు నా నిష్ఠనే సమకూర్చు నుద్దేశము
విధుల కవసరమేల? కావున శ్రీ నారాయణగారు ముండ
నము (అనగ పూర్తిగ శిరమునగల వెంట్రుకలు తొలగించుట)
జేసికొని కార్య కలాపమున జేరనొల్లక మహాప్రభువునే సన్యా
సాశ్రమ దాతయగు సద్గురుమూర్తినిగా నిర్ణయించుకొని,
ఏకైక నిష్ఠతో శ్రీ పాండురంగ మందిరమున జేరిరి. తోడ
శ్రీరామచంద్రయ్యగారు గూడ నుండిరి. అప్పుడు శ్రీజగ
ద్గురుముందు శ్రీవారు సాష్టాంగముగ సాగిలబడి, తన
హృదయ పరమోద్దేశమును, స్వామికిట్లు నివేదించుకొనిరి.
"ప్రభూ! నీవే యేకైక లక్ష్యమై, నా హృదయ సీమలో
నిలువ వలెను. ప్రేమభావముతో నవిచ్ఛిన్నముగ, నిరంత
రము నిన్ను చూచుకొను, నుద్దేశముతోడనే సర్వము త్యజింప
నెంచితిని. నీ వీ త్యాగము నాతో గావింపజేసి "నిన్ను



సన్యాస స్వీకారమైన పిదప పరమహంసరూపులు

శ్రీ శ్రీ యతివరధానంద భారతీ స్వాములవారు.

ప్రేమింప జేసుకొనుము! " మరియు నీ సన్యాస దీక్షా దాతవుకూడ నీవుగాక మరెవ్వరు ప్రభూ! " యని. నమస్కరించి లేచి నిలచిరి. ఒక్కసారి శ్రీ నారాయణగారుహృస్వర ముతో స్వామిముందు నిలచి చేయి పైకి సాచి నిర్భర హృదయముతో నిట్లనిరి. "సన్యస్తమ్మయా, సన్యస్తమ్మయా" యని వేగిష నుచ్చరింపుచుండగా, నన్నియు వదలగా నొక ధర్మపాశమగు యజ్ఞోపవీతము వీరిమేన యలరారుచుండెను. ఇక నా బ్రహ్మపాశముగూడ, భయపడినట్లు మెల మెల్లన శ్రీవారినుండి జారుకొనుచుండెను. వారీప్రేమను పూర్తిగ నుచ్చరించి, యజ్ఞోపవీతమును సమంత్రముగ తీసివేసిరి. ఇంతలో రామచంద్రయ్యగారు కాషాయ వస్త్రముల శ్రీవారి కొసగి నమస్కరించిరి. పిదప నా కావిగుడ్డలు ధరించి శ్యామవర్ణులైన శ్రీవారు, యతిరూపమున విరాజిల్లగా, నా బ్రహ్మతేజము నీలిమబ్బు, తనక్రింద యరుణభానుప్రభతో కూడిన, ప్రకాశమును జ్ఞాపకము చేయుచుండెను. వీరు ఆతుర సన్యాస విధానముగ సన్యాసాశ్రమమును పరిగ్రహించిరి. ఆశ్రమ స్వీకారమునకు ముందు, తనకున్న సంపదను కుమారుడగు విశ్వనాథ శర్మగారిని పిలచి యొకజోలెను, వాసుదేవ ద్వాదశాక్షరీ మంత్రమును. మరికొన్ని మంత్రములను, గీతను, రామాయణమును, యొసగిరి. ఇవియే శ్రీవారి సంపద, ఈ సంపద నంతయు శ్రీ పాండురంగాశ్రమస్థానమున, తనయాత్మరూపు

డగు, విశ్వనాధశర్మ యధీనపఱచి యాశీర్వదించి, సర్వసంగ ముల వదలుకొనిరి.

—: క మం డ లు వు :—

కమండలువును, కాశినుండి తెప్పించుకొన వలెనని, శ్రీవారు చాల ప్రయత్నమును జేసిరి. ఒకమారు కాశినుండి ఒక జోపి వచ్చెను. అతడే వీరిని గూర్చి ప్రేమతో యిట్లనెను. "మీకేమి కావలయునో, చెప్పుడు! దానిని నేను మీకుతప్పక పంపుదునని, పట్టుదలతో నడుగ శ్రీవారు "నాకొక కమండలువు కావలెనని' తెలిపిరి. అతడు, తప్పక పంపుదునని చెప్పి పోయెను. కాని ఈశ్వర సంకల్పమునకు, వ్యతిరేకముగ నే ప్రాణి ప్రవర్తించును? అతడు పంపుట భగవానున కిచ్ఛలేదు, ఎందుకన, ఒకనాడు శ్రీవారికి జగత్ప్రభువు గోచరించి, "ఇదిగో! నీవు కమండలువుకొరకు, మిగుల ప్రయత్న మొనర్చు చున్నావు! ఎచ్చటినుండియు నీవు తెప్పించవలదు. ఇదిగో యీ మృణ్మయ కమండలువునే, నీవు గైకొనుము! అన్య కమండలువు ప్రయత్న మే నీకువలదు! అని యిట్లు నొక్కి చెప్పి వీరికిచ్చి యంతర్ధాన మొందెను. అపుడు శ్రీవారు "ప్రభూ! నీయిచ్ఛలేని పని నాకేల? తప్పక యటులే మృణ్మయ కమండలువును గైకొనెదనని నిశ్చయించి, దానినే ధరించిరి, విడప కొన్నిచోట్లనుండి అప్రయత్నముగ కొన్ని కమండలువులు వీరిని చేరెను. అదిమండి యేవస్తువు వీరికవస రమో, యా వస్తుసంపద, విపులముగ వీరిని వరించుట సహ జమైయున్నది. కావున కమండలు కాషాయ వస్త్రములు,

దండము, యతిరాజు సంపదగూడ యెల్లప్పుడు నిలువగమండు చుండును. నిలచిన సంపదకు వినియోగమేది ? యనుప్రశ్నకు కూడ తావులేదు. ఎందుకన, ఇటీవల, యేడెనమండుగురు శ్రీవారివలన, సన్యాస దీక్షను గైకొనిన, యతులకు, నిల్వ యున్న దండకమండలువులు, వినియోగింపబడినవి. ఇట్లు వీరికి సంపత్త్యాగమెట్లు సైజమయ్యెనో, యట్లే సర్వసంపదలు కూడ వీరినిచేరుచుండుట, సహజమైపోయెను. ఇక దండమును మహాప్రభువు ముందుపెట్టి శ్రీవారు నమస్కరించి, దీక్షాదాత యగు జగత్ప్రభువే తన దండము పొసగుచున్నట్లు భావించి, దండమును పరిగ్రహించిరి. జగత్ప్రభువు శ్రీవారిని యతి సార్వభౌమ పదవిలో జేర్చుటకు నన్యస్థాన సంబంధము, అన్య స్థానమునుండి వచ్చిన వస్తు సంపర్కము' నన్యవ్యక్తి గురుత్వ మును జేరనీక తానె సర్వమును శ్రీవారికి సమకూర్చి తానే యతి చక్రవర్తినిగా శ్రీవారిని సల్పెననుటకు పైఘటనలన్ని నిశ్చ ప్రచముగ సాక్ష్యమిచ్చుచున్నవి.

—: యతిరాజ నామ నిర్ణయము :—

శ్రీవారికి సన్యాసాశ్రమావలంబన కైదు సంవత్సర ముల ముందు జగత్ప్రభువొక దివ్యసూచనగావించెను. "నీకు భావానంద నామ ముంకితమై యున్నది. ఆనామమునే నీవు గ్రహించవలెను." అని వెల్లడించి జగత్ప్రభు వంతర్హితు డయ్యెను. శ్రీవారాసూచన పరమార్థమును గ్రహించి యప్పుడే "తనకు తురీయాశ్రమ పదవీలాభము భగవదభిప్రేత

మై యున్నద"ని నామము వెదకి సిద్ధపరచుకొను భారము కూడ స్వామి తొలగించె"నని యాత్మోల్లాసముతో నుబ్బూత లూగిరి. ఆ నామమును స్మరించి "ప్రభువే పరిస్తుతము నిలచి తనకు నామకరణము జేయుచున్నట్లు" భావించి భావానంద నామము సన్యాసాశ్రమ నామముగా నిప్పుడు వెల్లడించిరి. ఆ నామముగల సభిప్రాయమును జగత్ప్రభువిట్లు స్ఫురింప జేసెన,ని శ్రీవారు పల్మారు బోధించిరి. అదెట్లన:— జీవుడు తొలుత సఖండ చిదేకరసాత్మ స్వరూపమున నజ్ఞానజన్యమైన తన విపరీత భావముతో వ్యర్థములగు ప్రాతి భాసిక వస్తువులను కల్పించుకొని వానిలో సత్యత్వమును నమృతముసై తము నా భావముతోనే యిమిడించి,'సత్యముల'ని సంపూర్ణముగ భ్రమించి నమ్మి యాసక్తుడై యా విషయ విషములకు స్వయముగ బద్ధుడగును. కావున బంధమునకు కారణము భావమే యగును. తిరిగి సై భావనాశమునకు తగిన సద్భావము బూని, వివేక విజ్ఞానములతో నా విషయములగల యథార్థత దెలిసికొని "యవి వ్యర్థము లాభాసమాత్రముల"ని నిశ్చయించుకొని హేయనిరసనభావముతో వానినెల్లత్యజించి "సద్రూప పరమాత్మ వస్తువొకటియే కలద"ని నమ్మి విముక్తి నొందుటకును కారణము భావమేయగును. అఖండాత్మ స్వరూపవిజ్ఞానముగల జీవన్ముక్తుడై యన్నిటిని నిర్వికార నిరాకార జ్ఞాన రస రూపముగ నవలోకించి బ్రహ్మానంద రూపమగు నిరంకుశ

నిర్వాణ మొందుటకును కారణము భావమేయగును. ఐశ్వర్య మాధుర్య గాంభీర్య శౌర్య కారుణ్య తారుణ్య లావణ్యమయ మైన చిన్మయ శ్రీకృష్ణదేవుని పరవశతకు కారణము భావమే యగును. ఇట్లు పైన వివరింపబడిన బంధమునకు, బంధవిమోచ నమునకు, మోహమునకు, మోక్షోత్తర పరాభక్తికిని సర్వము నకు కారణము భావమేయగును. కావున భావానందనామము భగవానుడు పరిసాదించినాడ"ని సముల్లాసముగ వెల్లడించిరి. ఒకమారు నీ భావానంద పావననామమును సమాస విధిగా పరికింతము. (భావేన ఆనందః) అని తృతీయా తత్పురుష చెప్పితిమేని భావము సాధకము, ఆనందము సాధ్యమగును. సాధక జనుల కుదయించిన భావమునకు సాధనత్వము జెల్లును. కాని, శ్రీవారిలోగలభావము అట్టిదికాదు. కేవలమాభావము వీరి గమ్యమగు పరవస్తువైయున్నది. (భావస్య ఆనందః) అని షష్ఠీ సత్పురుషను జెప్పితిమేని, సంబంధార్థములో షష్ఠికావున ఆనందమునకు భావసంబంధమైన ఆనందమగును. స్వరూప జ్ఞానము గల్గకముందు పరోక్షముగ వస్తుమననము జేయుచున్న దృఢ సాధకుని భావము "ఆనందముతో నా భావమునకుగట్టి సంబంధ మున్నద"ని నిశ్చయ పడుచుండును. కావున భావమే పరమాత్మయై యున్న శ్రీవారి నామమున కట్టియర్థము జెప్పతగదు. కావున నీ సమాసముకూడ జెల్లదు. (భావే ఆనందః) అని సప్తమీ తత్పురుషను జెప్పితిమేని ఆభావమాధా రము, ఆనందము ఆధేయమగును. అభిన్నమైన వస్తువునకు ఆధారాధేయ భావము సంభవింపదు. ఆనంద భావము లేకమై శ్రీవారిలో నలరారుచుండ వాని నాధారాధేయ భావము లతో వేఱుపరుప నలవికాదు. కావున సప్తమీ తత్పురుష

జెల్లదు. ఇక 'భావ ఏవ ఆనందః యస్మిఁశ్చ' అని యన్న పదార్థ ప్రధానమగు బహుబ్రీహి జెప్పదగును. ఇట్లు జెప్పినప్పుడు నఁ, అను పదముతో మధుర దివ్య లీలామయుడగు చిదభిన్నమగు పరమారాధ్య శ్రీకృష్ణ ప్రభువే నిర్దిష్టుడగును. భావమే ఆనందమై యెవనిలో నలరునో అతడే భావానందుడు. భావము జగత్ప్రభువును ఆనందింపజేయు రాధాదేవియగును. ఆనందమే అవ్యయామృత చిద్ర సఘనరూప కృష్ణప్రభువగును. ఈ యుగళము శ్రీవారిలో ననన్య శరణాగతి పూర్వక పరమ ప్రేమోపాసనతో నలరారుచుండుట వలన భావానంద నామము రాధా కృష్ణాభిన్నమై ధ్యేయమై ధ్యాతృ మంగళమై యొప్పుననుటలో సందేహములేదు. ఇట్లు సమాసము, సమాసార్థమును స్వరస సరసమై శ్రీవారిలో సమన్వయ మగుటకు సంకోచమే లేదు. ఇట్లు విషయము బ్రహ్మ శ్రీవారి పాద ధూళి కణమునకు కూడ సరిపోని నేను శ్రీవారిముందు నివేదించుకొంటిని. వారు "యథార్థముగ ఇదే నా యభిప్రాయ" మని జగత్ప్రభునుద్దేశముకూడయిదే" యని నముల్లాసముగ నామోదించిరి. కావున ముక్తకంఠముగ నై యర్థము భావానంద నామ విషయమై చెప్పుకొన వచ్చును.

—: పరిణామోపదేశము :—

శ్రీ శ్రీ నారాయణగారిప్పటినుండి యపూర్వరసమయ హృదయముతో శ్రీ శ్రీ భావానంద భారతీ స్వాములుగా తేజరిల్లిరి. ఇకమీద చరిత్రలో శ్రీనారాణగారిని స్వామి వారుగా వ్యవహరించుకొందము. స్వామివారు కొలదికాలము

సుండి "శృంగేరీ పీఠమునకు వెళ్ళవలె" నని యచట ప్రణవోప
దేశ మొంది రావలె"నని యప్పుడప్పుడు సంకల్పించుకొను
చుండిరి. ఎందుకన;- శృంగేరీపీఠము, అద్వైత సాంప్రదా
యముగల యతులకు మూలస్థానము. అచ్చటినుండి దీక్ష
గైకొనుట చివఱకు ప్రణవోపదేశమైనను పొందుట ముఖ్య"
మని యచటికి పోవలె"నని యొకమారు వీరు తనశిష్యుడగు
సుందరశాస్త్రిగారినికూడ నిట్లు విచారించిరి. "వాయనా!
నేను శృంగేరికి వెళ్ళదలచితిని. నీవు తోడరాగలవా" యని
యడుగ సుందరశాస్త్రిగారు ఎపుడేరాత్రి మీరు ప్రయాణ
మునిన నపుడే నేను రాగలను తప్పక రాగల"నని దృఢముగా
హామి బల్కిరి. ఇక స్వామివారుకూడ పోవుటకు సిద్ధమగు
చుండిరి.

ఇంతలో నొకనాడు వారికిట్లు స్వప్నము గల్గెను. "ఒక
ధర్మశాలలో స్వామివారు కూర్చొనిరి. అంత నా ధర్మశాల
లోనికి తేజశ్శాలియై, శ్యామవర్ణుడై తెల్లని గోపీచందనము
ధరించి యొక దివ్యపురుషుడు వచ్చెను. ఆ పురుషుడు వీరితో
నేమియు మాట్లాడడు. ఉపదేశమిచ్చెద" నని గాని ఇటు
రమ్మ"నిగాని, యేమియు బల్కడు. త్వరగా వచ్చి స్వతంత్ర
ముగ రెండు చేతులతో వీరి తలను బట్టుకొని కుడిచెవి తన
ముఖము దగ్గరకు వచ్చునట్లు ద్రిప్పుకొని ప్రణవమును చెవిలో
నుపదేశించి మారుమాట బల్కక వెంటనే యదృశ్యుడయ్యెను.
తిరిగి మరియొకమారు స్వామివారికి జగత్ప్రభువు గోచరించి
యిట్లు నొక్కి చెప్పిరి. "ఇదిగో! శృంగేరికో యెచ్చటికో
పోవలెనను సంకల్పమువలదు. ఎచ్చటికిని పోదగిన యవసరము

లేదు. ఏమి సంశయింపకు" మని గట్టిగ తెల్పి యంతర్ధాతు డయ్యెను. ఈ పై రెండు ఘటనలకు స్వామివారు నివ్వెఱ పడి ప్రభువును గూర్చి యిట్లు బల్కిరి. "ప్రభూ ! నాకు ప్రణ వోపదేశము లేని కొఱతను నీవే ప్రణవము నుపదేశించి తీర్చి తివి. ఇంకను సంశయింతువేమో యని శృంగేరికి వెళ్ళవలదని శాసించితివి. ఏమి ? నీదయ యెంతని వర్ణింతును. ఇంత దయాళాలు లెవ్వరుందురు ?" అని ప్రభువునుగూర్చి నిర్భరు లయిరి. ఇట్లు సన్యాసాశ్రమ సందర్భమున పరితి విషయము గూడ జగన్నాథుడు పూర్తి గావించి స్వామివారిని స్వతంత్ర విలక్షణ యతిరాజులనుగా సిద్ధపఱచెను. వీరియెడ జాధ్యతను ప్రతి పదమున జగత్ప్రభువే వహింపుచుండును.

అనన్య ప్రేమోపాసకులగు మహనీయుల ప్రవర్తనలు మనకు జీవన జ్యోతులుగదా ఇట్లు స్వామివారి సన్యాసాశ్రమ ప్రతిష్ఠ నెఱవేరెను. రెండు రోజులలోనే పరిచితమగు నలు మూలల స్వాములవారి సన్యాసపరీక్ష మారు మ్రోగెను. వెంటనే యథోచిత భిక్షను గైకొని ప్రేమాద్భుత భావము లతో స్వామివారిని దర్శింప వేలజనము చాదోడగెను శిఖర ప్రతిష్ఠితులగు వీరు వచ్చిన జనులెల్లరిని సమమైన కరుణతో పరి కించి బోధించి సంతృప్తి పఱచుచుండిరి. సన్యాసాశ్రమ స్వీకా రమువఱకు స్వామివారికి నల్బదిమూడు సంవత్సరముల వయసు. వీరియాశ్రమము దీసికొనిన తర్వాత వీరి గృహా స్థాశ్రమ సంబంధియైన పినతండ్రి వీరికంటె చాల పెద్దవాడు. అంతకుపూర్వము వీరిపై పినతండ్రికి సాధారణమైన భావమే యుండెను. ఆశ్రమ స్వీకార విషయము తెలిసిన పిదప వీరి



ఎ. శమున శ్రీస్వామివా ప
శ ంచిన మంచము
వారి ఉపయో గపటము.



మందిరము ముందు
(శ్రీ ఆండ్రియా వారి పాలరాతి విగ్రహము.

యందలౌకికభావమకస్మాత్తుగ నాపినతండ్రికేర్పడెను. వెంటనే మరుగూకుమండివచ్చి చిన్నవాడనమభావ మేమాత్రము లేక స్వామివారికి దీర్ఘదండప్రణామ మాచరించి పరమోత్కంఠతో నిట్లనెను. "నాయనా! మావంశమంతయు నేటితో పవిత్రమై ధన్యమయ్యెను. నీ వింత యుదారమూర్తి వని యింతవరకు నా పాపబుద్ధితో నిర్ణయించుకొనలేకపోతిని. నీ యందు సామాన్యభావమేకాని, విలక్షణమూర్తిగ నిన్నొక వాడైనను జూచుకొనకుంటిని. ఈవాటికి నీ ప్రభావము నాకు స్ఫురించెను." అని నమస్కరించి ప్రేమ భక్తిభావములతో బల్కిపోయెను. ఇట్లు స్వామివారికంటె చాల పెద్దవయసు గలవారు ఇంతకు పూర్వము వీరిపై యుదాసీనులైనవారు సైతము వచ్చి పాదాక్రాంతులై వీరి ప్రభావమయభావమును గొనియాడుకొనుచుండిరి.

—: మఠప్రవేశము :—

శ్రీ స్వామివారు సన్యాసాశ్రమము గైకొనిన పిదప నిదివఱకు కట్టబడిన భవనభాగములలో నుండనొల్లక ప్రత్యేకముగ నొక గుడిసెను వేసికొని యందు నివసింపుచుండిరి. ఇదే గుడిసెలో వానప్రస్థ విధానమునకూడ చాలకాలముండిరి. ఆ గుడిసెలోనుండ నొకమారు వీరికి శరీరమున నీరుబట్టి చాల ఇబ్బుకల్గెను. దానితో మిగుల బాధపడుచుండిరి. వారా బాధ నుభవింపుచుండ నెప్పుడు తగ్గునని జగత్ప్రభువుకూడ బాధపడుచునేయుండును. శరీరమంత మిగులవాచియుండెను. స్వప్నమున నొకనాడు స్వామివారికి నూర్ధ్వపుండ్రములు

ధరించి వైష్ణవ వేషధారియై పరిచితవ్యక్తిగా గోచరించెను. వారితో నిట్లు భాషించెను. "నాయనా: నీకు బాధకల్గుట నా కిష్టమా ? నీవు బాధపడుచుండ నాకును బాధయేయుగు చున్నది. కాని కర్మయవశ్యముగ ననుభవింపదగినదిగదా ! అందువలన నీ వనుభవించు బాధను తొలగించలేకున్నాను. కర్మానుభవము నీ శరీరమున వ్యాధిరూపముగనున్నను నీకేమి బాధ గల్గనట్లౌషధ మిడుచున్నాను. అని యొక చిన్న దొప్పలో మూడు మాత్రలను దెచ్చి "వీనిని వేసికొనుము నీకే బాధ కల్గదు. కాని వ్యాధిరూపము మాత్రముండును" అనుచు నొక చేయిని గదువక్రిందికి జాపి మక్కువతో నిట్లనెను. "నాయనా! కర్మము తప్పక యనుభవింపదగినదిగదా: నేనేమి జేయజాల కున్నాను. అవశ్యమనుభవింపదగిన కర్మను పూర్తిగ తొలగించ లేను" "నాభుక్తంక్షీయతె కర్మకల్పకోటి శతైరపి కృతంశుభా శుభంకర్మ భోజ్యంతత్తత్ర నాన్యథా" (అనుభవించదగినప్రార బ్ధకర్మజాలము క్షీణించదు. చేసిన మంచిచెడులను తప్పక యనుభవింపవలెను. అది కర్మ నియతి యంతే, తారుమారు కాను వీలులేదు) అని ప్రారబ్ధకర్మముల గూర్చి నా శాసన ముండును. వీననుభవింపక నన్ను జేరరాదు. నన్ను ప్రేమించిన వానిని నాకు విడువరాదు. కావున నీకేమి బాధ కాదు కాని, ప్రారబ్ధము తప్పక యనుభవింపుము" అని తెల్ప స్వామి వారిట్లనిరి. "స్వామీ! అట్లే అనుభవింతును. మీరు చెప్పిన పిదప కాదందునా ?" అని యన నిక నేను పోదు"నని ప్రభువు పోపోయి తిరిగి వచ్చి యిట్లనును. "నాయనా ! నేనొకటి చెప్ప మఱచితిని. ప్రతిజీవునకు నేనిట్లే యుపచారము సల్పు చుందును. కాని నేను జేయుచున్నానని నన్నెవ్వడు గుర్తిం

పక్షపాగోగులు తమ నిర్వహణలో నుండునని కర్తృత్వము జీవులు కోరుకొని వెత్తిన కొట్టుకొందురు. ఇందువలన జీవుల యెడ నాకెప్పుడు తాపమేకల్గును. కర్తృత్వముమానినవానికి మేలే కాని కీడెన్నడు లేదుగదా నీవు కర్తనగు నన్ను గుర్తించితివి. వేనెంత నీకు సన్నిహితుడనైతినో గుర్తింపవా? నీమీద నాకెంత మమతయో తెలియలేవా? ఎవడు గుర్తించి నను వాని నిక్లే ప్రేమింతును. ఈవిషయము నీవు నాకళిన్ను డవు కాన తెల్పుకొనవచ్చితిని. ఇక పోవుచున్నాను. నీ వా మాత్రలు వేసికొనిన నీకేబాధ, కల్గదుసుమా"యని తెల్పి ప్రేమతో వీరిని పరికింపుచునే ప్రభువంతర్ధానము జెందెను. ఇంతలో స్వామివారు మేల్కాంచి జగత్ప్రభువుదెల్పిన సూక్తు లను మహాసంతోషమున మనన మొనర్చుచు ప్రభువునుగూర్చి ప్రార్థనాను భావముననుండ శ్రీ స్వామివారికి గీతలోని యీ శ్లోకము జ్ఞప్తికి వచ్చెను. అర్జునుని గూర్చి భగవద్వాక్యము:—

శ్లో॥ సమోహం సర్వభూతేషు నమేద్వేష్యోస్తి నప్రియః
యేభజంతితు మాంభక్త్యా మయితే తేషు చాప్యహం॥
-9-29-

(సర్వభూతములలో నుచ్చనీచతారతమ్యము లేక సము డనై యున్నాను. నాకు స్వతస్సిద్ధముగ ద్వేషింపదగిన వ్యక్తి గాని ప్రేమింపదగినవ్యక్తిగానిలేదు. ఎవరు నన్ను పరమప్రేమ రూపమైన నిర్మల భక్తితో భజింతురో? నాలో వారు వార లలో నేమి వెలయకతప్పదు) భగవానుడు దర్పణస్థానీయుడు

భక్తుడు ప్రతిబింబము. భక్తుడెట్లు ముఖము దర్పణముపై పు దిరిగి పెట్టిన నట్లే దర్పణముకూడ ముఖముపెట్టుకున్నట్లుం డును. ఎవడు దర్పణముపై పు దిరుగడో వానిపై పు దర్పణము కూడ చూడదు. అట్లే భగవానుని పై పునకు భక్తుడు తిరిగి యుండును. ఆ భక్తునిపై పునకు భగవానుడుకూడ తిరిగి యాదుచుండును. తనపై పున రాని జీవులయెడ భగవానుడు దాసీనుడై తటస్థుడై యుండును. ఇంతమాత్రమున భగవాను నిలో జీవులను గూర్చి కారుణ్య కాతిన్యాది వైషమ్యముండు నని చెప్పతరముగాదు. కావున భగవానుడు సర్వజీవులయెడ సముడు సత్యమే. భక్తులయెడ విశేషముగ ప్రతి ఫలింపుచుండు ననుమాటయు సమంజసమే"యని శ్రీ స్వామివారు ప్రభు వాక్యముల సారము గ్రహించి యానందింపుచుండిరి. ఉద యమునుండి యిక వారి శరీరమున వ్యాధియున్నట్లు కనబడు చున్నది కాని, యేమాత్ర మిదివరకున్న బాధ లేక ప్రభువు చెప్పినట్లే కర్మానుభవమాత్రమున కనుభవింపబడుచున్నది. బాధ యేమాత్రము లేదిదెంత యాశ్చర్యము ? ని శ్రీ స్వామి వారు నివ్వెరపడుచుండిరి.

ఇంతలో నాషాఢి యుత్సవము సమీపించుచుండెను. శ్రీ స్వామివారాషాఢి యుత్సవము జరుగుచుండ భజన సల్పు భక్తుల గుంపులో కొంత తడవు, వంట సల్పు పాకశాలలో

కొంతసేపు, భోజనము నొనర్పు బ్రాహ్మణ పంక్తిలో కొంత పఱకు, తదితర భోజన పంక్తిలో కొంతవడి, వచ్చిన నతిథి సమూహమున జేమలాభము లరయుచు కొంత తడవిట్లు సర్వవ్యాపక సాఱిరూపులై నిర్లిప్తులై తిరుగుచుందురు. పని సల్పువారెల్లరి హృదయములకు వారి సంభాషణ లమిత మైన బలము, నానందము, నుత్సాహమును, గల్గింపుచుండును. స్వామివారి తిరుగుటను మనసార కాంక్షించు శిష్య గణము నకు స్వామి సేవాకలాపములు జరుగుచుండ హర్షమున చూడలేక పోతినని శ్రీ స్వామివారికిని కొంతయే కాని, పూర్ణత లేకుండును. కావున శ్రీ స్వామివారు జగత్ప్రభు వును గూర్చి యిట్లు భావింప దొడగిరి. "ప్రభూ! ఆషాఢి యుత్సవము సన్నిహితమగుచున్నది. ఉత్సవ సేవలో నేను సంచరించు భాగ్యము దూరమున నున్నది. తిరుగ లేకుంటిని గదా; ప్రభూ! నీవు కరుణించితివేని, కాని ఘనకార్య మేముండును? ఔషధమిడి బాధ తగ్గించినను నీయుత్సవ ములో సంచరించు భాగ్యము లేనందుకు బాధ యిమమడిం చును. ఇక నీయిచ్ఛ. నేనేమియు చేయజాలను" అని తన దివ్యాధి ప్రాయమును నిర్వేదనతో జగత్ప్రభువునకు నివే దింప, నాటిరాత్రి స్వప్నమున ప్రభువు రానేవచ్చెను. గోపి చందనము ధరించి స్వర్ణవర్ణ పీతాంబర ధారియై వచ్చి శ్రీ స్వామివారితో నిట్లనును. "నాయనా! నీవనుభవింప దగిన

కర్మమింకను, నల్వది దినములవఅకున్నది. నేనేమి చేయ జాలక విపశుడనై యున్నాను. అని యన స్వామివారు నమ్రతతో నిట్లనిరి. "ప్రభూ ! నాకేమి వాంఛలేదు. నీ యుత్సవమున ప్రతి సంవత్సర ముల్లాసముగ సంచరించి సంతసించు నాకిపుడు నట్టి భాగ్యము దప్పెనుగదాయని యింతే వేదన యున్నద"ని యన ప్రభువిట్లు బలికెను. శ్రీ యశోదమ్మ యచట నిలువబడి యుండెను. ఆ యమ్మను జూపుచు స్వామివారితో నిట్లనెను. ఇదుగో ! నీవాంఛ. యుత్సవ విషయమున సంచరింపవలెనని ప్రబలముగ నుండెనేని నీకర్మము నీయమ్మపై యిమిడించుచున్నాను. ఇక నీవు హాయిగా నాపాఢి యుత్సవమున సంచరించి సంతోషింపు"మని సాభినయముగ శ్రీస్వామివారి కర్మ యశోదమ్మ కర్పించినట్లు జేసి ప్రభువు తిరోహితుడయ్యెను. స్వామివారు మేల్కొనిరి. ఉదయ మగుట తోడనే యశోదమ్మకు జ్వరము రానేవచ్చెను. ఆ జ్వరము శ్లేష్మమూలమై పెరుగుచున్నది. ఇప్పుడు శ్రీ స్వామివారి శరీరమంతయు నుబ్బి యుండెను. ఒక పలమాత్ర మైన మూత్రమురాక చాల బాధ కల్గుచుండెను. ఈస్వప్నము గల్గిననాటి రాత్రియే వీరికి కొంచెము మూత్రము వచ్చినట్లు సూచన యేర్పడెను. స్వామివారా సూచనను "నిన్నటి రాత్రి నాకర్మము యశోదమ్మ కప్పగించి తగ్గించ చేసెద"నని ప్రభువు చెప్పిన రోగ నివారణారంభ మిదియే కావచ్చు"నని తలచి మెలమెల్లగా జరుగుచు చిన్న దిడ్డివఅకు చేరి కూర్చొనిరి. వెంటనే మూత్రమారంభమై యొక ధారగా గంటవఅకు వెళ్ళిపోయెను. ఇట్లు వాల్లుమారులు పైపెచ్చిన మూత్రము నంజనంతయు తొలగించెను. శరీరమునగల వాపంతయు తగ్గి

సహజరూపము వచ్చెను. ఉదయమునుండి జాగుగ తిరుగ పాగిరి. ఇట్లు ప్రభువుచేసిన ఘటనకు నమితమైన విస్మయము, వానందము, ముప్పిరిగొన సంతసింపుచుండిరి. ఆషాఢి యుత్సవ మారంభమై ఆషాఢశుద్ధ నవమినుండి ప్రబల మగుచుండెను. జనము తండోప తండములుగా వచ్చుచుండ శ్రీస్వామివారు బ్రహ్మానంద పడుచు నుత్సవమున జరుగు కార్యకలాపముల నన్నిటిని హర్షముతో పరికింపుచు వివిధముల నెల్ల జనమున కానందముగల్గింపుచు సంచరింపుచుండిరి. ఉత్సవము బ్రహ్మాండ ముగ కొనసాగెను" ఇట్లు శ్రీస్వామివారి సత్యసంకల్పము ర్గమించినంత మాత్రమున నెంతటి దుష్కరమగు కర్మనియమ మును జగత్ప్రభువు తప్పించి సులభముగ వారిసంకల్పము నెర వేర్చెనో చూడుడు ! ఇట్టి యలౌకిక భావబలముతో శ్రీస్వామి వారు జగన్నాథునితో సేకీభవించే దుర్ఘటనముల పొంది తిరిగి స్వామివైపు మరలి యుందురు. పైవ్యాధి, వచ్చి తగ్గిన పిదప స్వామివారికి 'ప్రభువు మఠమును గూనతో సిద్ధపరుపవలె" నని యాజ్ఞాపించెను, స్వామి వారాయాజ్ఞను వెల్లడించిరి. వెంటనే హనుమానునివంటి యీశ్వరుడు మఠ నిర్మాణమునకు సిద్ధపడి 'స్థలమెచ్చట' యని విచారింప ప్రభుని యాజ్ఞగొని శ్రీస్వామి వారు రావిచెట్టు వెనక ఆలయములకు వాయవ్యభాగమున హనుమదాలయమునకు పశ్చిమ భాగమున మఠమువేయ నిశ్చ యించి తెల్పిరి. త్వరగా నీశ్వరుడు, విశ్వనాథశర్మ ఈయిద్దరే గోడలు పెట్టి దిమ్మెలు గట్టి మఠనిర్మాణము పూర్తిచేసిరి. అపుడు శ్రీస్వామివారు మఠమున ప్రవేశించి యాగత జనులకు, శిష్యులకు, దివ్యోపదేశములు సల్పుచు యతి సార్వ భౌములై మఠమున విలసిల్లుచుండిరి.

స్వామివారి కనవరతము లౌకిక దివ్య భావనా తరంగములలో నోలలాడుచుండుటయే సహజ జీవన ప్రణాళిక. ఒక మారు మఠమునకు ముందుభాగమున పడుకొనుటకు నొక చిన్న వేదిక వేయబడెను అగ్గదిమీద శ్రీ స్వామివారధ్యాత్మ భావముల పర్యాలోచన సల్పుకొనుచు నిద్రించిరి. ఈ దినమున స్వామివారికి కలయఖండాత్మ వైభవమును, అయిదు, స్వప్నముల మాట యద్భుతముగ చాటుచుండెను. ఇంతటి పరమాత్మానుభవ శాలురు. ఇంతటి ప్రభావ శీలురు అను, నాత్మోన్నత నిదర్శనము గనుటకు నీస్వప్నములు దర్పణముల వంటివి. శ్రీస్వామివారికి తొలుత నొక స్వప్నమిట్లు గోచరించెను. ఒక గొప్ప యతిచక్రవర్తి పెద్ద పీఠాధిపతియై సర్వజ్ఞ మూర్తియై, బ్రహ్మజ్యోతిఃపుంజమువలె ప్రకాశించుచు పాండురంగాశ్రమమునకు వచ్చెను. గొప్ప మహానీయులు వచ్చిరని, ప్రేమ గౌరవములతో శ్రీ స్వామివారు, వారికొక స్థానము కల్పించి యచ్చట నాసీనుల జేసిరి, అయతి చక్రవర్తి పెద్ద పీఠమున గూర్చొని యుండెను. అతని వైఖరి జూడ, నీయాశ్రమమున స్వామివారిని, ప్రేమాభిమానములతో సవరింపవచ్చినట్లేయున్నది. అతనికి కొద్దిదూరమున, ముందు రాంబాబా మహారాజుగారు కూర్చొనియుండిరి, శ్రీ స్వామివారు వారికి నమస్కరించి కొంతదూరమున నిలచిరి. అప్పుడా యతి చక్రవర్తి రాంబాబా మహారాజుగారి నిట్లు పిలచిరి. "రాంబాబ్" ఇటురా! ఇదుగో! నేనెందుకు వచ్చితినో తెలియునా ? నేనీస్థానము, సవరింప వచ్చితిని. కావున నే జెప్పిన కర్తవ్యముల సలుపుచుండుము ! అన విని రాంబాబా మహారాజు, యతివర్యుడు చెప్పినట్లిచ్చటి కార్యకలాపము

నెరవేర్చుచుండును. మరొకమారు "రాంబాబ్" అని యతివరుడు పిలచి, వారినిట్లు శాసించెను. "నీవు కర్కటపట్టువైపు పోయి అచ్చట కావలసిన కార్యములన్నిటిని చక్కగనెరవేర్చుము! నీవటువైపేనిలచి. కార్యములనన్ని చక్కజేయుము! ఏమి లోపము వాటిల్లనీయక ప్రవర్తించుము! అని శాసింప, రాంబాబా మహారాజుగారు కర్కటపట్టువైపునకు పోయిరి. ఆశ్రమమున యతివర్యుడల్లే, పీఠమున కూర్చొనియుండ, ఇంతలో శ్రీ స్వామివారు మేల్కాంచిరి. ఇప్పటి వరకు ఆశ్రమస్థానమునకు, కర్కటపట్ల, భూముల వ్యవసాయమే లేకుండెను. ఈ స్వప్నమైన కొలదికాలమున కీశ్వరుడచ్చట వ్యవసాయక్రమమును విపులముగ సాగించెను. ఈ స్వప్నమున యతిరాజురూపమున, జగత్ప్రభువే ఆశ్రీమ పీఠమున నిత్యము నిలచి కాదగిన కర్తవ్యనియమమును, నిర్ణయించు చుండెనని విస్పష్టమగుచుండెను. శ్రీస్వామివారు యతివరేణ్యులు కావున మహాప్రభువుకూడ పీఠికఖిన్న యతివేషముతో నెవచ్చి నిలచెనుటలో సందేహములేదు.

శ్రీస్వామివారు, తిరిగి కనుమొరగి నిద్రించిరి. అంత రెండవ స్వప్నమిట్లు కలిగెను. అంజనేయస్వామి నిజ స్వరూపముతో ప్రసన్నముఖుడై మఠము వైపునకువచ్చి, స్వామివారి ముందు, స్పష్టముగ నిలచెను. స్వామివారా మారుతి దేవుని గాంచి. "ప్రభూ! వచ్చితివా! దయగలిగెనా? యని పలికి, వెంటనే యర్ఘ్యపాద్యముల నొసగి మంచిసింహాసనమున అంజనేయస్వామిని కూర్చొనజేసి, ఫలములను నివేదించి, నమస్కరించునంతలో, మేల్కాంచిరి. అహా! అంజనేయస్వామి

దర్శనమాయెను గదా! కరుణించి మఠమువైపునకే వచ్చి నిలచెనుగదా! యని ఇటీవల దేవతాప్రతిష్ఠలు జరిగినపుడు, శ్రీ స్వామివారు ఆంజనేయప్రభువును మఠముముందు రావి చెట్టు, మూలమున చిన్న ఆలయమును కట్టించి అందు ఆశ్రమ క్షేత్ర పాలునిగ, ప్రతిష్ఠించి, "వీరపరితాపమారుతి" యని నామమున పిలువజొచ్చిరి. ఈ స్వప్నఘటనతో, ఆంజనేయ ప్రభువు, సర్వభయ నివారకుడు, ధూర్తశిఖకుడు, అగ్రగణకుడు, పరిసన్నుడునై ఈ స్థానమున నిలచెననుటకు సందియములేదు. ఇట్లఖండ చరమ పదోపాసకులగు మహనీయులకు సర్వదేవతలు, తమంతట తామే ప్రసన్నులగుదురు కదా!

శ్రీ స్వామివారల్లే, పదో దివ్యభావనతో తిరిగి శయనించిరి. ఇక మూడవ స్వప్న మెట్లన, దివ్య వస్త్రధారిణి, యఖండతేజస్విని, వివిధాభరణ భూషిత, అమిత కరుణోపేత మణిరత్నమయ కిరీటాంచితయు నగునొక దేవి. వీరికి స్పుట ముగ గోచరింపగ, శ్రీస్వామివారాయమ్మకు నమస్కరించి నిలచిరి. అంతనాయమ్మ వీరిని దయతోపరికింపుచు, "నాయనా! నేనెవరనో, గుర్తించితివా? అని యడుగ, శ్రీస్వామివారిట్లనిరి. "అమ్మా! నేనెట్లు గుర్తింతును? నీవొక దివ్యమాతవని అద్భుతమహాశక్తిగల దేవివని, మాత్రమే గ్రహించితిని. కాని ప్రత్యేక నామరూప నిర్దేశములతో, గుర్తించలేదని, యనినామాత యిట్లనెను. "నాయనా! నేను భవానిని" ఇచ్చట నివసింపవచ్చితిని, తెలిసెనా? అనియన, వీరిట్లనిరి. అమ్మా తెలిసెను. అని శ్రీ స్వామివారు అర్ఘ్యపాద్యాదుల నొసగి, పూజ సలుపునంతలో మేల్కాంచిరి. ఈ స్వప్నమున నిర్దేశింపబడిన,

నామము ననుసరించి, ఆశ్రమమునగల నమ్మవారిని, "భవానీ దేవి" యను నామముతో పిలచుచుండిరి. ఈ స్వప్నమూలమున, అదిశక్తి స్వరూపిణియగు మాత, నిష్కపట కరుణతో స్వయముగ వచ్చి ఆశ్రమమున నిలచిపోయెనని ధృవపడుచున్నది.

శ్రీ స్వామివారు, తిరిగి, పావన తమ భగవద్భావములో దేలుచు శయనించిరి. నాల్గవ స్వప్నమిట్లు గోచరించెను. మెరుపుతీవెల వన్నెతో నొకదేవి, గులాబి దుకూలము ధరించి, మఠసమీపమున నావిర్భవించి, మెలమెల్లగా రాదొడగెను. ఈ యయప్రాయము పదియైదేండ్లు. దివ్యకళలు శరీరమున కాలువారినట్లగు పడుచున్నవి.

ఈమె నేత్రములనుండి ప్రేమవాత్సల్య పరీవాహము, స్వామివారివైపునకు, ప్రవహించుచున్నది. చేత బంగరుపాత్ర అందు యోగి దుర్లభమగు దివ్యవస్తువు కలదు. దానిని చేత బట్టుకొని చిరునగవు బరపుచు, శ్రీవారి వైపునకు, బహు ప్రేమతో తానే దివ్యమాతృత్వ భరితమగు వీక్షణములతో సమీపించెను. చేత నున్న పాత్రలో నవనీతమున్నది. శ్రీ స్వామివారిని చంటివిడ్డను కన్నతల్లి ప్రేమవైభరితో జూచినట్లు దిలకింపుచు నిట్లు బల్కెను. "ఇదుగో! నాయనా! నీకు మీతండ్రి ప్రేమామృత నవనీతమును నీకొఱకే పంపించెను.

నీవే గ్రహింపుము. ఎవరికిని నవనీత మొసగదగినదికాదు. ఇది గ్రహింప నీవే యధికారివి ఇది మీతండ్రియే పంపెనుసుమా! తప్పక గ్రహింపుము" అని కిలకిల నవ్వి శ్రీస్వామివారి చేతి కందించెను. అ నవనీతమును గైకొని శ్రీస్వామివారు ప్రేమ నమ్రభావములతో నాదేవినిగూర్చి యిట్లనిరి, "అమ్మ! నాయన పంపిన ప్రసాదము అమ్మ కరుణతో తెల్పి యిచ్చిన పిదప నన్యథా గ్రహింతునా? 'మహాభాగ్యమని కన్నుల కలదుకొని కాపాడు కొనుచుందును. నాకొరకనియే తెచ్చిన దాని వళ్ళిద్దగా జూతునా? యని వీరు నా బంగరు పాత్రను చేత గైకొనిరి. అంత నా మాత "నాయనా! ఇక నేవెళ్లుదును. మీ తండ్రియే దీనిని నీకొసగెను. గ్రహించితివా? వాత్సల్యముగ నవ్వుచు తిరిగి తిరిగి జవనీ వైఖరితో జూచుచు "నిక పోవుచున్నా"నని మరల పరికింపుచు నంతర్ధాన మొందెను. అ త శ్రీ స్వామివారు మేల్కొని యీ యమ్మ రాధాదేవి. సచ్చిన్మయ ప్రభువగు శ్రీకృష్ణదేవుడు మహారాజ్ఞియగు రాధాదేవితో పరమ ప్రేమను నవనీత రూపముగ ప్రసాదించె"నని నిర్ణయించుకొని యాహ్లాదముతో నోలలాడుచుండిరి. యతివర్యాశ్రమ ప్రతిష్ఠితులై చరమమైన నన్య శరణాగతి యోగముబూని చిద్ఘన మహాప్రభువున కధీనులైన శ్రీస్వామివారికి పరమ 'ప్రేమ సుధాభిషను ప్రభువే పరిపాదించె' నని సంపూర్ణముగ ధృవమగుచున్నది.

ఈ దివ్య భావముతో నీ విషయము మనన మొనర్చు తిరిగి శ్రీస్వామివారు శయనించిరి. ఇక యైదవ స్వప్నమిట్లు స్మరించెను. 'ఒక దివ్యపురుషుడు చేతనొక ఘన నీల

కళతో ప్రకాశించు మణిని గైకొని శ్రీస్వామివారి ముందుకు వచ్చెను. ఈ పురుషుని ముఖమున తెల్లని గోపీచందనము ప్రకాశింపుచున్నది, శరీరము శ్యామకళతో నలరుచున్నది. ఇట్టి పురుషుడా నీలమణిని శ్రీస్వామివారికి 'నాయనా! నీవు చేతులు జాపి రెండరచేతుల చక్కగ నిల్పుము. గట్టిగ పట్టుకొనుము.' అని యనుచు దోసిట జేర్చెను. మరల నా పురుషుడు స్వామివారితో నిట్లు భాషించెను. 'ఇదిగో! ఇది యెట్టిదో గుర్తించితివా?' అని యడుగ శ్రీస్వామి యిట్లనెను. "ఔను" గ్రహించితిని. ఇది యింద్రనీలమణిగదా. యని బల్కి చేతనున్న నింద్రనీలమణిని ప్రేమతో జూచుకొనుచుండ నా మణికాంతులు ప్రేళ్ళనుండి వెలుపలికి దూకి వచ్చినట్లు కన్పడుచున్నవి. అప్పుడా దివ్యపురుషుడు శ్రీస్వామివారిని గూర్చి యిట్లనెను. "నీవు గ్రహించినదే కాని యా మణి యొకటియే నీకు సంచితమై యున్నది. ఇక నీ కేకర్మము సంచిత స్థానమునలేదు. ఏ ప్రతిబంధము లేదు. మణియె నీకు మిగులును. అనగా ముందనుభవింపదగిన నిలువగా నున్న ఫలవిశేష మంతేసుమ" అని విశ్వాస భరితముగ తెల్పి యదృశ్యుడయ్యెను. జగత్ప్రభుకరుణను మతింపుచు పారిప్లవ్యఫలము చిన్మయ శ్రీకృష్ణపరిభు" వని నీలమణి ప్రదానరూపముగ నాకు ఘటింపజేసె" నని శ్రీస్వామివా రుద్భూతలూగుచుండి. ఈ స్వప్నమూలమున శ్రీ స్వామివారికి చిదేకరసమయ

లీలామయ చిద్ఘన శ్రీకృష్ణప్రాప్తిని ఇంద్రనీలమణి నొసగి యావాంఛాసిద్ధిని ప్రకాశింపజేసెను. కావున స్వామివారి పరమోద్దేశ మీఫలమును గూర్చియే యని యాఫలము ప్రభువు స్వామివారికందించి "యిదియే వాంఛింప దగిన దివ్యఫల" మని నిర్దేశించినట్లు తేలుచున్నది. ముక్తసంగులైన మహానీయులు సన్యసించి యాత్మ విజ్ఞాన పూర్ణజీవన్ముక్తులై స్వానుభవరూపమగు బ్రహ్మవస్తువును స్వేచ్ఛామయ చిన్మయ శ్రీకృష్ణమూర్తిగా నిర్హేతుకమగు పరమప్రేమతో భజింపుచు రమింపుచు అదేఫలముగ నిశ్చయమొంది యద్వైతమున కేమాత్రము భంగము లేక విచిత్రముగ నిట్టి మహాపురుషులు వ్యవహరింపుచుందురు.

మధుసూదన సరస్వతులవారి నిర్ణయమిట్లు విలసిల్లుచున్నది.

శ్లో॥ ధ్యానాభ్యాస వశీకృతేన మనసాయన్నిర్గుణం నిష్కళం
జ్యోతిః కించన యోగినో యదిపరంపశ్యంతి పశ్యంతుతే
అస్మాకంతు తదేవలోచన చమత్కారాయ భూయాచ్చిరం
కాళిందీ పులినేషుయత్కిమపిత న్నీలం మహోధావతి॥

(యోగులు ధ్యాన ధారణాద్యభ్యాసములతో వశపరచుకొనిన మనస్సున నిర్గుణ నిష్కళమైన పదార్థమును చూచిన చూతురు గాక మాకుమాత్రము నిరంతరము యమునానదిలో నిసుకదిబ్బలపై యనిర్వాచ్యమగు నేనీల తేజస్సు పరుగిడు

చుండునో ? అదియే మాకనులముం దద్వితీయ చిన్మయ బ్రహ్మమై వెలయుచుండవలె"నని పరిబలమైన తమవాంఛను ముక్తసంగులు కృష్ణపరిపు విషయమై వెల్లడించుకొనిరి)

మరియొక చోట జీవన్ముక్తుల వివశవాక్యమిట్లు వెలయుచున్నది.

శ్లో॥ అద్వైతవీధీ పథికై రుపాస్యా
స్వారాజ్య సింహాసన లబ్ధదీక్షాః
కే నాపి దేవేన వయంచ కేన
దాసీకృతా గోప వధూవిటేన॥

(అద్వైత మార్గమున నడచు ఘటసారులైన వార లచే నాళరియింపదగిన ఆత్మరాజ్య సింహాసనమున కూర్చొ నిన మేము గోపికా మనోహరుడగు చెప్పరానిదేవునిచేత బల వంతముగ దాసులముగా చేయబడితిమి) ఆత్మజ్ఞానులమైనను, పరాత్మ ఘనీ భావమే శ్రీకృష్ణ విగ్రహము కావున బలవంత ముగ నావిభునకు దాసులము కాకతప్పద"ని యద్వైత సిద్ధాంతులైన జీవన్ముక్తు లిట్లు సిద్ధాంతముగ వివశులై వర్ణించిరి.

మరియొక సుప్రసిద్ధుడగు నద్వైతమహాత్ముడు గోపి కతో వేరొకగోపిక వర్ణించుచున్నట్లు చెప్పెను.

శ్లో॥ కృణుసఖ! కౌతుకమేకం నందనికేతాంగణేమయాదృష్టం
గోధూళి ధూసరాంగో వృత్యతివేచాంత సిద్ధాంత॥

సఖి! నేనొక విస్మయప్రదమైన విషయమును నందు నింటి ముంగిట చూచితిని. అదేమన గోవుల పదోత్థితమైన ధూళితో ధూసరవర్ణమైన శరీరము గలదై వేదాంత సిద్ధాంతము నృత్యము సల్పుచున్నది.) అనగా ఉపనిషన్మూలమున ప్రతిపాదింపబడిన నద్వైతతత్వము శ్రీకృష్ణరూపమున నందుని యింటిలో ప్రత్యక్షముగ నున్నదనుట.

మరొకచోట నద్వయతత్వ సాక్షాత్కారము పొందిన జీవన్ముక్తులు శ్రీకృష్ణతత్వము సామూలాగ్రముగ గ్రహించి ఘంటాపథముగ నద్వైతతత్వమునకు, శ్రీకృష్ణ తత్వోపాసనకు సామంజస్యము నిట్లు ప్రతిపాదించిరి. ఈ క్రింది శ్లోకముల స్వామివారానందముగ గ్రహించిరి.

శ్లో॥ పారమార్థిక మద్వైతం ద్వైతం భజన హేతవే
తా దృశీయది భక్తిస్యాత్సా తు ముక్తి శతా ధికా
ద్వైతంబంధాయ బోధాత్ప్రాక్ బోధేజాతేమనీషయా
భక్త్యర్థం భావితం ద్వైత మద్వైతా దపి సుందరం॥

(శ్రుతిస్మృతులలో ప్రతిపాదింపబడిన నద్వైతతత్వమే పరమ సత్యము. ఇందెవ్వరికి సంశయములేదు. ఇక ద్వైతము ప్రభువును సేవించుకొరకు మాత్రమే గ్రహించవలెను. అద్వైతము సత్యమని యద్వయతత్వమును సాక్షాత్కరించుకొనిన పిదప ద్వైతమును భజనకొఱకే గ్రహించిన వానిహృదయము నుండి ప్రవహింపుచున్న భక్తిప్రవంతి మోక్షశతముకంటె నధికమని చెప్ప సందేహము లేదు. ఆత్మ స్వరూపజ్ఞానము గల్గక ముందున్న ద్వైతభావము బంధమునకు, భయమునకును

నిశ్చయముగ కారణమగును. ఇక స్వరూప జ్ఞానోదయమైన పిదప నిర్హేతుక పరమభక్తి కొరకు స్వబుద్ధితో గ్రహింపబడిన ద్వైతము అద్వైతముకంటె మిగుల రమణీయమైన"దని నిశ్చ ప్రచముగ వర్ణించి సిద్ధాంతీకరించిరి. ఇట్లు పరశ్శత ప్రమాణ ములతో స్వరూపజ్ఞాన సంపన్నులైన ముక్తజీవులైన మహా పురుషులు జ్ఞానోత్తర పరమప్రేమతో చిదభిన్న చిన్మయ శ్రీ కృష్ణప్రభు భావమున నోలలాడి పరమధామము చూరగొని రనుటలో సందేహములేదు. కావున శ్రీస్వామివారి దివ్య వాంఛ, దివ్యభావము జ్ఞానపూర్ణ విలసితమై పరమప్రేమతో శ్రీకృష్ణప్రభువును జేరి నిరంతర నూతనరసముల ననుభవింపు చుండును. కాబట్టి స్వామివారి భావమద్వైతమునకు భిన్న ముగ నున్నదని లేశమైన భ్రమింపరాదు.

ఐన స్వప్నపంచకము వరుసగా స్వామివారి హృద యమున జేరిన దినమెంత పావనతమము. ఈ స్వప్నములు "సామాన్య మానవులకు గల్గిన స్వప్నములవంటివ"ని కలలైన నెంచరాదు. ఎందులకన:— స్వప్నవిషయము లన్నియు నలౌ కిక విషయ ఫలప్రదములైయున్నవి. ఇట్టి స్వప్న మొకటి యైన సామాన్య మానవుల కగుట దుర్లభము. అంతేకాక స్వప్నములు తైజసాత్మ ప్రతి ఫలనములు. కావున స్వామివారి యపారాత్మ చింతనలకు, అనుభవ పారంగ తత్వమునకు చిన్మయామృత విషయ నిర్ణయములకు, దర్పణములైయు న్నవి. ఆత్మ సిధిధ్యాసాతిరేక దశలో స్వామివారు బహిరంగ వృత్తిని బొత్తిగావదలి యంతర్ముఖ దివ్యానంద పదవిలో విహ రింపుచున్నకొలది యనంతాత్మ రూపుడగు ప్రభువే యిట్టి

యమృత సన్నివేశములను వారికి జూపుచుండును. కావున స్వామివారి స్వప్నము లాత్మవిచారములు" అని గమనించుట సమంజసమగును.

—: శ్రీ యశోదా దేవి :—

శ్రీ స్వామివారు మఠమున ప్రవేశించినపిదప పూర్వాశ్రమ ధర్మపత్నియగు శ్రీ యశోదమ్మ మఠమునకు వారికి పరిచర్యలు మాత్రము సల్పుటకు వచ్చిపోవుచుండెడిది. ఈ యమ్మవారు సన్యసించునప్పుడు వారి నర్థించిన వాంఛితమీయే కదా ఈమెవిషయము జీవిత చరిత్రలో మనము దెలిసికొనుట యత్యవసరము.

శ్రీ యశోదాదేవి శ్రీ నారాయణగారిని పరిణయించిన తర్వాత వారి యలౌకిక పరమార్థ భావముకన్నాని యాది నుండి యామెయు లోకాతీత దివ్యభావముతోడ మెలగుచుండెను. వారి కనుగొనలనుండి హృదయాభిప్రాయముగ్రహించి ప్రవర్తించు పరమసాధ్వియైయుండెను. వారి యుపదేశ దివ్యభావముల గమనించి యే సమయమున వారెంతటి భావసౌధమున జేరుచుందురో! ఆ సమయమున నీమెయు నంతటి దివ్యభావ తన్మయతతో మెలగుచుండును. వారు గృహస్థాశ్రమమున నతిథి నారాయణుల పూజించి సత్కార మొనర్చునీ మెయు నాభావముతో నతిథుల సత్కరింపుచు గౌరవింపుచుండును. వారు భజన ప్రేమలో పరినిష్ఠితులగుచుండునీ మెయు నంతర్భజన పరాయణయై తన్మయత నొందును.

ఒక్కొక మారేడైన పరిచర్యాసందర్భమున వారు కొంచెము మౌనము వహించినంత మాత్రమున నీమె తనకది మరణ తుల్యావస్థగా తహతహ లాడుచుండును. తిరిగి వారి ముఖము ప్రసన్నకళతో నుండుటగాంచి జీవించినట్లు సంతసిల్లుచుండును వారు వాన ప్రస్థాశ్రమ ధర్మముల చరించునపు డీమెయు,. వానప్రస్థధర్మశీలయై చరించెను. సన్యాసము వారవలంబింప, నీమెయు యోగినీ మణియై యొప్పెను. "ఛాయెవానుగతా పాధ్వీ" పతిని పతివ్రతయైన భార్య మనుష్యుని నీడవలె విడువక తదనుకూలముగ చరించు; నన్నట్లు పుష్పమునకు సువాసనవలె చంద్రునకు చంద్రికవలె వారిని వెంబడించి తాను ప్రకటముగాక వారి ప్రతిష్ఠలో తా నానందింపుచుండెను.

ఇక యశోదాదేవి యుపాసనము విలక్షణముగనుండెను. ఎట్లన:- తొలుత తన హృదయమున తన భర్తృరూపమును స్ఫుటముగ ధ్యానించుకొనును. పిదప నొక మెఱుపు తీవె వన్నెగల తేజోరేఖలో ప్రణవమును విశాలముగ భావించును. ఆప్రణవ మధ్యభాగమున తన పతి దేవుని మహావైఖరిగా నిల్పుకొనును. తర్వాత నాపతి మూర్తినే, నెమలి పింఛము మురళిని మోగించ సిద్ధపడుచున్న పీతాంబరధారియైన శ్రీకృష్ణప్రభువునుగా జేసికొని యాప్రభు ప్రసన్నదృష్టి తనవైపు ప్రసరింపుచున్నట్లు ధ్యానింపుచుండును. ఈ ధ్యాన మెంత విలక్షణముగ నుండునో చూడుడు! తొలుత పతి

గురువై యా గురుదేవుడు దేవాదిదేవ శ్రీకృష్ణప్రభువై ప్రణవరేఖతో చుట్టుకొనియున్నట్లు ధ్యానించుచు తన్మయమై కావ్యమును మఱచి చాలకాలము గడుపుచుండును. ఈ ధ్యానమున గురుదేవతాత్మలకు ఐక్యము స్పష్టముగ గోచరింపుచున్నది. ఇట్లు ధ్యానము జరుగుటయే మంచి లక్షణము. ఇదియే చరమోపాసన యనబడును. 'ఇట్లు ధ్యానింపవలె'నని యశోదమ్మకు పతిదేవుడాదేశించలేదు. కాని దివ్యధామప్రయాణము సల్పజాలు శుద్ధజీవరూపిణి కావున యశోదమ్మ, యవిరోధముగ స్వయముగా ధ్యేయమూర్తిని నిర్ణయించుకొని ధ్యానలీనయగుచుండెను. ఇక స్మరణనిష్ఠ యీమెలోన విచ్ఛిన్నముగ కొనసాగుచుండును. నిదురింపుచున్న యశోదమ్మ ముఖమునుజూడ భగవన్నామ స్మరణ సల్పుచు పెదవులాడించుచున్నట్లు కన్పడును. ఈ స్థితి, చూపరులకు పరమాశ్చర్యము గొల్పుచుండును.

ఇంతటిస్మరణ నిష్ఠతో మెలగు చుండును. ఆగత జనులెందరైనను విసుగు కొనక చల్లనివాక్యములతో వారి క్షేమ లాభముల నరసి వారలకు భోజనాది సత్కారములను తమతో నల్పుచుండును. స్వామివారు నాటిన భక్తి సంస్కారము ఈమెలో ప్రబలమై మూర్తిభవించి యొప్పెను. భక్తి తన్మయతతో దివ్యప్రార్థన లహరిళలు సాగించుకొనుచున్న యశోదాదేవిని జూడ, త్వరపడి జగత్ప్రభువే వచ్చినట్లొక

స్వప్న సంఘటనము తెల్పుచున్నది. ఈమెకిపు డిర్వదేండ్ల ప్రాయము. ఈ ప్రాయమున నా సాధ్వి యుద్దేశము పరిభువు పూర్తిజేసెను. ఒకనాడిట్లు స్వప్నము సాధ్వికిగల దివ్యతను ప్రకటించెను. ఆ స్వప్న మెట్లన :—

ఇంద్రనీలమణి కాంతి మయమగు నొక గొప్ప తేజఃపుంజము తొలుత నీమెకు గోచరించెను. ఆ తేజస్సులో వ్యక్తముగా నొక విమానము గోచరించెను. తేకో దర్శన మీమె కండ్లకు మిరుమిట్లొత్తి వెంటనే మూర్ఛిల్లెను. పిదప విమానమున వచ్చిన ప్రభువు, మెల్లగా తన శీతల కరముతో యశోదమ్మ. మూర్ధదేశ స్పర్శించెను. స్పర్శించినంత మాత్రమున 'నితర పురుష స్పర్శనము నాకేమి, యనినట్లు దిగ్గునలేచి నలువైపుల నాత్రముగ జూచుచుండ, తూర్పుదిక్కున విమానారూఢుడై వచ్చిన విష్ణు భగవానుని స్పుటముగ చూచెను. అపుడీ యశోదాదేవి. ప్రేమ సంభ్రమాద్భుత భావములతో ప్రభు సమీపమున జేరి సాష్టాంగముగ ప్రణమిల్లి యిట్లనును. "తండ్రి! దయతో దర్శన మొసగవచ్చితివా? ఎంత కరుణామూర్తివి! బిడ్డను నీదివ్య ధామమునకు గొంపోవ వచ్చితివా? అట్లైన నిప్పుడే మీతోడ వచ్చెదను. నన్ను నీ దివ్యధామమున జేర్చుకొనుము." అని వేడుకొనెను. అపుడు పరిభువు యశో

దమ్మను గూర్చి యిట్లు బలికెను. "అమ్మా! ఇపుడే నీవు నాస్థానమునకు రా వీలులేదు. ఇంకను నీవనుభవింపదగిన కర్మశేషమున్నది. అదియట్లుండ రాను వీలుండదు. ఒక వేళ యిపుడే వత్తునని దృఢముగ పట్టు బట్టితివేని తిరిగి పుడమిపై రావలసి వచ్చును." అని యన శ్రీ యశోదమ్మ స్వామితో నిట్లనెను. "ప్రభూ! పునర్జన్మ కారణమగు కర్మము మిగిలి యనుభవింప దగియుండ, త్వరపడి నీ ధామమునకు ప్రయాణముగాను నాకేమి తొందరలేదు. అనుభవించి రాగలను, కాని, మీరు పోయిన యెడల తిరిగినన్ను గొనిపోవ నెవరు వత్తురో? యని భయము నన్ను కదలింపుచున్నది. కావున నేను కర్మమనుభవించిన పిదప నీ ధామము జేర నాకొక యభయ ప్రదానము సల్పి నాకు నిశ్చయము కల్గింపుడు. ఇంతే నేను గోరునది," అని బల్కగా జగత్ప్రభువు, ఈ సతీమణి సత్యలక్ష్యము గమనించి యిట్లువచించెను. "అమ్మా! నిన్ను గొనిపోవుటకు, యమదూతలు వత్తురనియా? నీ భయము. వారేల నీ సన్నిధికి జేరుదురు. వారు రానే రాజాలరు. నాదూతలే నిశ్చయముగ రాగలరు. వారలేనిన్ను నా సన్నిధికి తీసుకొని వచ్చెదరు. ఇందిసుమంతయు సందేహము లేదు. ఏమి భయపడకుము. అంతేకాక నా దూతలే నిన్నుకొని వచ్చుటకు నిదే యొక గుర్తు చెట్టుచున్నాను." అని

ప్రభువు ఒక మొల తీసి యశోదా మాత పాదము వైభాగ
మున గ్రుచ్చెను. మొలను తేర్చుట తోడనే "సూయ"మని
ధ్వని యేర్పడి కొంచెము పొగకూడ వెడలెను. కాని, పాద
మున కేమాత్రము, జ్వాల కల్గక పోవుట యేగాక, చల్లని
యనుభవము కల్గెను. పిదప ప్రభువికయిపుడునిర్భయవైతివా?
నాధామమును తేరుటకు, నిన్నెవ్వరు స్పర్శింప కుండుటకు,
నిదియే చిహ్నము." అని తెల్పి యంతర్ధానమొందెను.
మేల్కొని స్వప్నమును పతి దేవునకు తెల్పి యశోదమ్మ
శ్రీస్వామివారితోకూడ "నిశ్చయముగ స్వామి ధామమేగు
దువ"ని యభయము, ప్రత్యక్షముగ కూడ పొందెను. పృథు
కరుణకు సంతసిల్లుచు నఖండా విరామముగ భగవన్నామ
స్మరణ మొనరింపుచుండెను. ఇంతటి సత్య లక్ష్యము పూర్తి
యగుటకు, భక్తి బోధనలను ముద్రించిన నా మహాత్ముడే
యెఱుగును. పృథుధామమునకై పరితపించు నామనోసాధ్వియే
యెఱుగును. సాధియై సర్వజ్ఞుడై హృదయమును గ్రహించి
యభయము నొసగిన జగన్నాథుడే యెఱుగును. ఇట్లపూర్వ
సంఘటనముల ననుభవింపుచు భక్తిభావమగ్నయై శ్రీయశో
దమ్మ బఱగుచుండెను. ఈ యమ్మకు సంకల్పసిద్ధికూడ వదృత
ముగ నుండెను. తన పతి యేగ్రామమునకైన నేగినప్పుడు
ఈమె యింటిలోనే యుండునుగదా. తన వదినయగు వర్ష
మ్మగారితో నొక్కొక వాడిట్లనును. ఇదుగో! మీయన్న
గారు తప్పక వచ్చితీరును." అని సంకల్ప నిశ్చయము తెల్పి
యూర్కొనును. ఏయూరిలోనినోయున్న శ్రీవారి కంతకు
పూర్వముప్రయాణసంకల్పమే లేకుండును. వెంటనేయీసంకల్ప
మందినట్లు హఠాత్తుగ వారి హృదయమున తప్పక పోవలె"

నని ప్రేరణ గల్గును. వెంటనే యెంత దూరమునుండియైనను త్వరగా ప్రయాణించి యింటికి చానేవత్తురు. ఇంటికి వచ్చి వారు "ఎందుకో? నేడే యిల్లు చేరవలె"నని ప్రబలముగ సంకల్పము గల్గి వచ్చినా,న"ని చెప్పుచుందురు. ఇచట శ్రీయశోదమ్మ, నర్సమ్మగారును తమలో తాము నవ్వుకొనుచుందురు. ఇట్లు కొన్ని పర్యాయములు సంఘటనలు గల్గెను. దీనిని గ్రహించి చూడ, శ్రీయశోదామాతకుగల భర్తృ ప్రేమ, లోక సహజమైనదిగాక విలక్షణమై దైవికమై పవిత్రమై యున్నది. ఆత్మస్వరూప విజ్ఞానముగలది కావుననీమెలో నంత శక్తి పరిబలమై యుండును. విశుద్ధప్రేమతో సంకల్పించి నంత మాత్రమున, అట్టి సంకల్పము కార్య స్వరూపము బొంది తీరును. సాధ్వీమతల్లుల శక్తి యిట్లే యలరారుగదా:-

శ్రీ యశోదమ్మ తన పతి దేవత కనుగుణముగా పతి ధర్మదీక్షలో ముందంజవేసి పతి కార్యమునందు పరిశుద్ధాత్మయై యొప్పును. వానప్రస్థాశ్రమ విధానము సైతమీ గుమ్మ నేఅవేర్చుకొనెను. శ్రీవారు సన్యాసాశ్రమము స్వీకరించెడు నొక సంవత్సరము ముందే జగత్ప్రభువు యశోదాదేవికి సన్యాసాశ్రమ దీక్షను సూచించెను. స్వప్నమున నొక దివ్యపురుషుడు శ్రీయశోదమ్మకు గోచరించి యిట్లనెను. "అమ్మా! యిదుగో యిప్పటినుండి నీవు మెలగ దగిన విధానమిది. నేదెల్పినట్లుండుము. మట్టెలు దీసి కాళ్ళకు పసుపు చారముల గట్టవలెను, హరిద్రాఖండమును వస్త్రాచారముతో మెడలో ధరించవలెను. కాషాయవర్ణ వస్త్రములను ధరించ వలె"నని తెల్పుచు నావస్తువులను తానే తెచ్చి యా వేషము



శ్రీ యశోదామాత.

వేయించి తిరోహితుడయ్యెను. ఈ స్వప్న సూచన వలన పతి కంటె తానే ముందు సన్యసించె"నని లేదా ? ' భావిసూచన' యని స్పష్టమగుచున్నది. ఈ స్వప్నము తన పతిదేవునకు తెల్పగా విని వారు తప్పక తురీయాశ్రమస్థితి తమకున్నట్లు నిర్ణయించుకొనిరి.

ఇక తనపతి, సన్యసించినపుడు దర్శనము, సేన, ఈరెండు వరములు కోరుకొనెను కావున యశోదాదేవి భర్త సన్యసించిన పిదపకూడ తాను సర్వవిధముల సన్యసించి, మఠమునకు వెళ్ళి సేవసల్పి వచ్చుచుండెడిది. ఈ పవిత్రమూర్తుల ప్రభు నిర్ణిత మార్గమున వడచు నడకకు కొందరు తమకు తోచినట్లు తోలోన ననుకొనుచుండిరి. "సన్యసించిన పిదప కార్యమకమునకు వచ్చుచేమి ? పోవుచేమి?" యని వాపోవువారు. కాని, యిట్లనుకొనుట కేవలము పశుత్వమే యగును. పలన:- కారణ జన్ములుగా వచ్చి జన్మతోడనే జగన్నాథుని పైపు తమ హృదయమును న్యూతమై మరల్చుకున్న పీరల జగత్ప్రభువు, ప్రతిపదమున తానే యభిమానించి యలౌకిక ముగ నడపుచుండ, నగ్నికి చెదలు నూహించినట్లు నిత్య పూతులై జీవోద్ధారమునకు వచ్చిన పీరలను గూర్చి యనుకొనుట పశువాదమే యగును. ఇటీవల తిరిగి యెవ్వరును పోరెత్తలేదు. అందరును క్రమముగ వారల దివ్యత్వము నవగాహన జేసికొని 'దివ్యమూర్తుల'ని భావింప డొడగిరి.

శ్రీ యశోదమ్మ సన్యసించిన భర్తృరూపమును జగత్ప్రభు రూపమున కభిన్నమున ధ్యానించుటలో చార్ధ్యపడి వారి

కర్మాను భవ కాండలోకూడ భాగము బంచుకొని యనుభ
వింపుచుండును. ఇట్లని యొక ఘటన దెల్పుచున్నది. పైన
స్వామివారికి నంజువ్యాధి వచ్చినప్పుడు ప్రభువు స్వప్నమున
గోచరించి వారి కోరిక నెరిగి యాషాఢియుత్సవమున వారు
తిరుగజాలుటకు వారికున్న కర్మానుభవము శ్రీ యశోదమ్మ
కర్పించినట్లు తెలిసెను. ప్రభువు కర్మము గమర్పించిన నాటి
యుదయమునుండి శ్రీ యశోదమ్మకు వ్యాధి, ప్రబలము
గాజొచ్చెను. ఈ వ్యాధికి శ్రీస్వామివారి స్వప్నమున నల్పది
దినముల పరిమితిని సూచించెను. అట్లే దినదినము శ్లేష్మవ్యాధి
లక్షణములు పెరుగుచున్నవి. యశోదమ్మ పొట్ట మిగుల
నుబ్బెను. ఉచ్ఛ్వాస నిశ్వాసముకే చాల శ్రమ కల్గుచున్నది.
కాని శ్రీ యశోదమ్మ యాత్మశక్తికూడ ప్రత్యేకముగ జగ
న్నాథుని వశపఱచుకొన జాలియున్నది. కావున నీయమ్మ
వినయప్రార్థన లేరూపమున స్వామివైపు జేరినవో తెల్య
రాదు. ఇప్పటికి వ్యాధిస్థితి చాల విపరీతమున నున్నది. కడు
పులో శ్లేష్మమంత కుళ్ళినట్లు నలుమూలల దుర్వాసన వ్యాపిం
చెను. వివరీత దుర్వాసన గల్గిన స్థితినిజూచి యామె జీవించు
టయే దుర్లభమని నిర్ణయించుకొనసాగిరి. ఒకనాడు మిక్కిలి
యాయాసపడుచుండ, రాత్రి యెన్మిదిగంటలయ్యెను. అందరు
నావిపరీతముగ కడుపుబ్బును పరికింపుచునే యుండి దిగులొం
దుచున్నారు. అంత శ్రీ యశోదమ్మ కన్నులుమూసికొనెను.
ఇప్పుడీయమ హృదయమునగల నంతర్వ్యాపార మెట్టిదో
చర్మ చక్షుష్కులకేమి నిర్ణయించరాదు. కాని యమ్మ
కన్నులుమూసి బాహ్యాపరిపంచస్మృతిని వదలినతోడనే యొక
డాక్టర్ తీవిగ నమ్మను సమీపించుచుండెను. డాక్టర్ చేతిలో

నౌషధముల పేటికయున్నది. వెంటనొక పరిచారిక (నర్సు) వచ్చుచుండెను. బూట్లకాళ్ళతో (పట్ పట్) అని ధ్వని వినవచ్చుచుండ నా డాక్టర్ అమ్మ సన్నిధికి జేరెను. డాక్టర్, రోగ పరీక్ష జేయు సాధనమును (ఆలాను) అమ్మ కడుపుమీద పక్షస్థలము మీదనుపెట్టి చూచి రోగమును పరీక్షించి "ఔరా? కడుపంత పూర్తిగ మురిగిపోయెనుగదా" యని ముక్కువిరచుచు నీమాట బల్కి తనపక్కనున్న నర్సు "నొక ప్లాస్టెమును చేతబట్టుకొని నిలువు"మనెను, తనచేతి వ్రేళ్ళకు మణిబంధము వరకు రబ్బర్ దొడుగును జేర్చుకొని డాక్టర్ తన చేతులను అమ్మ కడుపులోనికి జొనిపెను. జొనిపి కడుపులో మురిగిన శ్లేష్మ వికారమంతయు జేతులతోదీయుచు నర్సుపట్టుకొనిన ప్లాస్టెములో వేయుచుండెను. అది కలికలియైన గోధుమపిష్టముగా కన్పడుచున్నది. చాల దుర్వాసన, అందుండి గ్రమ్ముచున్నది. పూర్తిగ శ్లేష్మమునంత తొలగించి, పిదప సువాసనతో ఘుమఘుమలాడు పరిమళ చూర్ణమును (పౌడర్ ను) కడుపులోనజల్లి యుదరము మీదుగా నొక్కమారు తన దివ్యకరముతో దుడిచెను. తుడిచినవెంటనే యబ్బు దగ్గి కడుపు చట్టబడెను. తిరిగి సహజమైన శరీరస్థితిగల్గెను, ఈపని పూర్తిజేసి డాక్టర్ రూపమున వచ్చిన జగత్ప్రభువు (పట్ పట్) అను పాదరక్షలుధ్వని గల్గింపుచుండ కొంతదూరమువెళ్ళి తిరోహితుడయ్యెను. శ్రీ యశోదమ్మకు కావ్యస్మృతి గల్గి కన్నులు తెఱచెను. చూపరులెల్ల నమ్మకడుపు వాతాత్తుగ నుబ్బి తగ్గినసహజమైనస్థితినిజూచి యింతలో నిశ్లేల తగ్గిపోయెను. ఇదివరకున్న దుర్వాసన లేకపోవుటయేకాక యేదియో విలక్షణమైన సువాసన వచ్చుచున్నదని యాఘ్రాణింపుచు విస్మయ

పడుచుండిరి. శ్రీ యశోదమ్మ నోటిదగ్గరకు వెళ్ళి చూచినను పూర్వానాసనలేక సువాసన గ్రిమ్ముచుండెను. జరిగినదంత శ్రీ యశోదమ్మ స్వామివారికి దెలుపుకొనెను. క్రమముగ నంద రికి తెలిసెను. ఇట్లు విచిత్రముగ బహుప్రేమతో భగవానుడు తన ఔధ్యతను నెఱవేర్చుకొనె"నని శ్రీస్వామివారు నర్సమ్మ గారు శ్రీ యశోదమ్మయు తమలో తాము జగన్నియామ కుని కరుణావైభవము కొనియాడుకొనుచు తన్మయులై విల సిల్లిరి. ఇట్లు శ్రీ యశోదమ్మ యెడల జగత్ప్రభువు వేద్యుడై వైద్యుడై రఱకుడై నిత్యనూతన లీలలు సాగించుచుండును.

సర్వవిషయ పరాఙ్ముఖత, సర్వప్రాణిసమత, స్వరూప విజ్ఞాన విశాలత, కరుణామయత, సివి యశోదా మాతలో మూర్తీభవించినట్లు తాండవింపుచుండెడివి. యశోదాదేవి సంపూర్ణ భగవద్భావనాతరంగి తాంతరగయగునపుడు పూర్తిగ బాహ్యాలోకమునే మరచుచుండును. స్వరూప విజ్ఞాన పరిపాక దశకు జెందిన దివ్యహృదయ కావున భాగవతమున శ్రీ శుకుడు వర్ణించినట్లు లక్షణము లీమెలో కానబడును.

శ్లో॥ అన్యాశ్చ తదనుధ్యానివృత్తాశేష వృత్తయః
నాభ్యజానన్ని మంలోక మాత్మలోకం గతా ఇవ॥

(భగవానుని దివ్యస్వరూపము ధ్యానపథమున జేరు నప్పటికి గోపికలు సర్వవృత్తులను త్యజించి యీలోక మేరూ పమున నున్నదో గుర్తింపక యాత్మలోకముజేరినట్లు భగవ ద్భావలోకమును జేరుకొనిరి.) అన్నట్లు శ్రీ యశోదాదేవి

ప్రభుభావ తన్మయయై స్థూలాదిజగజ్జాలము నంతయు విస్మరించుచుండును. మరింత యవసాన కాలమున కారుమాసముల ముఁదునుండి యీయమ్మ హృదయదశ దివ్యమైన భావావేశములో గడచెను. ఈ యావేశమునం దరర్థము తేసికొనక "పిచ్చి లేచె, నని వాడుకొనిరి. కాని లోకమున సంసారసంబంధమైన పిచ్చిగలవారికి భక్తుల భావమంతయు పిచ్చిగనే కన్పడుట సహజము. అట్లే పరమభక్తులకు, ప్రాపంచికుల ప్రవర్తనమంత పిచ్చిగా కన్పడుటయు సహజమే. ఇందు ప్రాపంచికుల పిచ్చి, దుఃఖరూపము. పరమభక్తులపిచ్చి సుఖరూపము. ఇంతేభేదము శ్రీ యశోదామాత దివ్యభావావేశమును గమనింపకుండిరి. ఇచ్చటి స్వామివారు మొదలగు వైద్యులు గురు మాత్రమే ఇది దివ్యభావోన్మాదమని గుర్తించిరి. అంతట అమ్మకు శ్యామరూప జగత్ప్రభు సాక్షాత్కార మొకమారు కలిగెను. అది కలిగినపిమ్మట యశోదాదేవి పదిగంటల కాలికి పడకనుండిలేచి, "శ్యామ, శ్యామం, శ్యామం"అని ఊర్ధ్వముఖముతో చేతులు పైకిసాచి, సంతోషముగ నెచ్చటికో, అడవియని గూడ లెక్కింపక పోవుచుండెను. అదిచూచి కొంతమంది వెళ్ళి, అమ్మను శాంతింపచేసికొని లోనికిదెచ్చి ఇట్లు ప్రశ్నించిరి. "అమ్మా ! ఇప్పుడు నీకేమి యగుపించెను ? తెల్పుమన, అమ్మ యిట్లనుమ" వాకంతట శ్యామతేజఃపుంజమున శ్రీకృష్ణపక్షివు గోచరించి ఒకమారు దూరదూరమున, మరొకమారు దగ్గరలో కూడ కవ్పడుచుండును. అందువలన పక్షివును చేరబోవు నన్నేల నిరోధించి తీసుకొనివచ్చితిరి" అని యనవిని యెల్లరు ప్రత్యుత్తర మీయక, బుద్ధ్యతీత, దివ్యహృదయదశను గమనించి, విస్మయ పడుదురు. యశోదాదేవి తినున

పుడు, ముందిడిన యన్నమును, కూరకలిపి భుజించుటలోగూడ బుద్ధిచొరబడక ఒక దివ్యస్మృతితో నుండును. అంత నెవరో గమనించి అమ్మా! తినగూర్చున్నావు. కూరకలిపి భుజింపుము! అని దగ్గర నిలచి ఒక్కొక వస్తువును తెలిపి చూపింప భుజించును. మరొకప్పుడు జగత్ప్రభువు, తన మహాలీలా దర్శనము నెంత దివ్యముగ కలిగించెనో? యూహింపలేము. కాని యొకనాడెల్ల తనలో తాను, ఏదోభావించుకొనుచు తలనూపుచు "స్వామీ! వచ్చితివా! అని యనుచు నవ్వుచుండును. దినమెల్ల అదివ్యహాసములోనే కాలము గడపును. అమ్మా! ఏమి యని యెవరేని యడుగ, ఏమిలేదు, స్వామిలీల యని చెప్పును.

శ్లో॥ యదా గ్రహగ్రస్త ఇవక్వచిద్ధ సశ్యాక్రందతే ధ్యాయతి వందతేజనం ॥

ముహుశ్చ్వసన్వక్తిహరే! జగత్పతే! నారాయణే త్యాత్మ మతిర్గతత్రపఃఁ

భాగవతమ్ 7-7-35.

విజ్ఞానోత్తరభక్తితో భజించు భక్తుడు భావాతిరేక దశలో గ్రీహావేశము పొందిన వానివలె భగవానుని, వింత వింత లీలల గాంచుచు ఒకచోట నవ్వును, మరొకచోట యేడ్చును. వేరొకచోట ధ్యానించును. ఇంకొకచోట జనమును గూర్చి నమస్కరించును. మాటిమాటికి నిట్టూర్చుచు, హరీ! జగన్నాథా! నారాయణా! యని నిర్లజ్జతో చిన్మయాత్మ మాత్ర నిభృత బుద్ధిమై చరించును. అట్లే శ్రీ యశోదాదేవి

భావావేశమున వింతవింత భగవల్లీలల ననుభవింపుచున్నట్లు కన్పడెను.

శ్రీ యశోదాదేవి మఠమున స్వామివారిని దర్శింప, నొకమారు వెళ్లెను. అచ్చట శ్రీ స్వామివారు పఱవాతముచే కదల మెలుకలేక మంచముమీద కూర్చొని యుండిరి. మఠములోని కడుగుబెట్టివారిని దర్శించుట తోడనే, అమ్మకు భావావేశముప్పతిల్లి యిట్లనును. "స్వామీ! ఎట్లయితిరి? ఎంతవిచిత్రముగ మారిపోయితిరి? అని యిట్లు పలుకుచు, నిలచియట్లే మూర్ఛిల్లెను. అప్పుడు చలికాలమగుటచే, నంతకుపూర్వము ప్రజ్వరిల్లు నగ్నికణములతో నిండిన కుంపటితెచ్చి మఠములో నొకమూల యుంచిరి. ఆ కుంపటిమీద మూర్ఛిల్లిన యశోదమ్మ తల పడెను. ఇక యచ్చట యెవ్వరును లేరు. ఉన్న స్వామివారు కదలలేని స్థితిలోయుండిరి. ఎటులో వారే మెల్లగ దిగి తన యరచేతిని తలక్రింద చేర్చి, తలనిట్లెత్తిపి, క్రింద పరుండబెట్టెను. ఇంత నిప్పుల కుంపటిలోపడిన అమ్మ తలకు, లేశమైన కాల్పుతగులలేదు. కారణమేమన, పతివ్రతలనగ్ని దేవుడు సురక్షితముగ కాపాడును. నాడు సీతను గాపాడిన వాడు, అగ్ని దేవుడేకదా! అట్టిచటకూడ అగ్నియే, పతివ్రతలను కాల్పభయపడెనుగాబోలు! ఇంత మూర్ఛితురాలైనను అమ్మ గుండెలో భగవన్నామ ప్రభావము, ప్రవహింపుచునేయున్నది రూపరుల కాగుండె కదలిక స్పష్టముగ కానవచ్చెను. పిదప కొంతసేపటికి మెల్లగమూర్ఛదేరినయమ్మను స్వామివారిట్లు ప్రశ్నించిరి. "అమ్మా! నీ భావమున కిప్పుడేమి స్థితిగలిగెను? తెల్పుమన, అమ్మ యిట్లనెను." నేను మఠములోనికి వచ్చు

వరకు మంచముమీద కూర్చొనిన స్వామివా రకస్మాత్తుగ, ప్రత్యక్షముగ పరిణమునగల శ్రీకృష్ణ ప్రభువుగమారి, నా కన్నులకు గోచరించెను. అంతటి సుస్పష్ట దేహోమయ దర్శన మగుటతోడనే, నాకు స్మృతిదప్పెను' అని యిట్లు తెలుప నందరికి నాశ్చర్యమే! ఇట్టి దివ్యభావములలో నున్మాదినియై శ్రీ యశోదమ్మ ప్రకాశించెను.

ఇక శరీర స్మృతికూడ పూర్తిగలేకుండ సంచరించు చుండెను. ఎన్నిదినములైనను, వెంట్రుకలకు మానెమాటయే మరచెను. ఎవరైన బలవంతముగ కేశముల సంస్కరింప బూని నపుడు పరుల శరీరమన్నట్లు కూర్చొనును. చీర చేతికిడినపు డట్లే చేతపట్టుకొని తన్మయత నొందును. కాని ఇది చీర, దీనిని నేను కట్టుకొనవలెనను స్మృతియే, ఈయమ్మకు లేకుం డెను. ఎవరైన వచ్చి "అమ్మా! చీరకట్టుకొనుము" అని కట్టించిన, కట్టుకొన బూనును.

ఒకసారి సహజముగ కూర్చున్నట్లే కూర్చొని భావోన్మా దమూని తన కుమారుని మొదలగు వారినిగూర్చి యిట్లనును. "వాయనా! చూడుము! ఆ మహాప్రభువు, మథుమున ఎంత యద్భుతలీల గావింపుచున్నాడో, కనుగొనుడు! మహావిచి త్రముగ లీలలు సల్పుచున్నాడు త్వరగవెళ్ళి మనసారగాం చుడు! అని యిట్టెచ్చట నున్నను మహాప్రభు భావోన్మాద మున మునుగుచుండెడిది—

శ్రీ స్వామివారి ముందు, యశోదాదేవి జీవితమున నెన్న డెదుట నిలచి, మాటలాడు నెరుగదు. అట్టి శీలవతి యైనను, భావావేశ కాలమున, మతమునగల, స్వామివారి ఎదుటికివచ్చి ఇట్లు సంభాషించును. "స్వామీ! జగన్నాథుడు తత్త్వ విషయమెల్ల నిట్లు సమన్వయ పరచి వివరించినాడు. ఇంతేనా? మీకు తెల్పిన, సత్యాసత్యములు నిర్ణయింప బడునని మిమ్ముడేలసికొన వచ్చినాను." అని తెల్పిన విషయమును ప్రభువు పలికిన మాటలతో గీతాభాష్య, సూత్ర భాష్యముల లోని, విషయములు కూడ, వచింపుచుండ, శ్రీస్వామివారా శ్చర్య పడుచుందురు. ఈ జన్మలో యశోదమ్మ, ఇట్టి మాటలను బలుక కలనైన ఎరుగదు. విశేషమగు విద్యా సంస్కార మేమియులేదు. కావున నీమాటలు ప్రభువువర్ణించి చెప్పినవి కాక, స్వతస్సిద్ధముగ యశోదమ్మ యిట్లు పలుకదని, నిర్ణయించుకొనుచుండిరి. శ్రీస్వామివారికి యశోదమ్మ ఒకప్పుడు, జీవులకు, చేసిన కర్మలలో ఏది ప్రారబ్ధమగును? అను, ప్రారబ్ధ కర్మయోగము, ప్రభువు చెప్పెనని, యిట్లు వర్ణించెను. "స్వామీ! చేసిన కర్మములలో. దేనినైనను, జీవుడు, నేను జేసితినని, స్మరించెనేని, అది ప్రారబ్ధ కర్మమై. అవశ్యానుభావ్యమై, యెప్పునట. కృతమగు కర్మస్మరణమే. ఆత్మకు సంస్కారమగును, ఆ సంస్కారము ననుసరించి జీవుడు శుభాశుభములను, తప్పక యనుభవించి తీరవలెనట" అని యిట్లు ప్రభువు తెలిపి మీకు చెప్పుమనెను. విని శ్రీస్వామివారు ఈ కర్మ నిర్ణయ ప్రకార మపూర్వముగ నున్నదని, యాశ్చర్య పడిరి. ఈశ్వరుడీ కర్మనిర్ణయ ప్రతిపాదనము విని, భోరున నేడ్చెను. శ్రీ యశోదమ్మ జగత్ప్రభువుతో నిరంతరమిట్లు

సంభాషించుచు , అమూల్య విషయముల తెలుపుచుండెను. ఇట్టి విషయ మిదివరకెన్నడు మాట్లాడక పోవుటయేగాక. వినికూడ యెరుగదు. ఇప్పుడీ యమ్మ మాటాడు ప్రతివాక్యము. ప్రభువే పల్కుచున్నాడనుటలో, ఇసుమంతయు సందేహములేదు.

ఒకనాడు శ్రీయశోదమ్మ, తనముందు ప్రభువు కూర్చున్నట్లు, సంభాషణ జరుపుచుండెను. 'అమ్మా! నీకేమి కావలెనో కోరుము! ఏదికోరిన, దానినిపుడే ఈయగలనన, యశోదమ్మ యిట్లనెను. "స్వామీ! ఈ యొక వరమిమ్ము! ఏమన, నన్ను అమ్మా! యని పిలచినవారిని నీధామమునకు తేర్పుము! ఇది నావాంఛ, దీనిని నెరవేర్పుము!" అట్లే యగుగాక యని ప్రభువు వరమొసగెను. ఈ విషయము స్వామివారి సన్నిధికి వచ్చి తెల్పుచుండును. ప్రతిదినము నిత్యమొక, నూతన విషయమును, శ్రీస్వామివారిముందు, ప్రభువు చెప్పెనని వచ్చి తెల్పుచుండును.

యశోదమ్మ సంతతము భావావేశముతోడనే, కన్పడును; ఎప్పుడో యొకప్పు డించుక బాహ్యస్మృతి కల్గినట్లుండును. మరొకనాడు భావావేశమున, శ్రీ యశోదమ్మ, స్వామివారిముందు నిలచి, భోరుభోరున, నేడ్చుచు నిట్లనెను. "స్వామీ! జగత్ప్రభువిట్లు చెప్పుచున్నాడు. కర్మపాశములు లేవను విషయము" మీరు నాకేకర్మములు లేవని, నిశ్చయముగ పలికిన యెడల. ఏకర్మమును లేకుండ నగునట, అందుకని మీకు తెల్పితిని. "స్వామీ! ఇక మీకేమందుకో?" యని

విలపించుచుండ, శ్రీ స్వామివారిట్లనిరి. అమ్మా! నీకేకర్మ పాశములు లేవు. నిజముగ నేనే యనుచున్నాను. పూర్తిగ నీకే సంస్కారములు లేవు. అని యన అయమ్మ, ఇంక నేడ్చు చుండెను. ఎందుకన, తొలుత, కర్మవిముక్తికి, మీవాక్యమే ప్రధానమని జగత్ప్రభువు తెలిపినందులకు, ఈ రూపమే, సర్వ సమర్థమను భావముతో విహ్వలయై యేడ్చెను. "నీకే కర్మము లేద"ని వారు బల్కిన తరువాత నాకుగల జన్మ సహస్ర కారణమగు కర్మపాశములు లేవని, సత్యసంకల్పులై, యొక మారు దయతో, శృంఖములనన్ని త్రెంచివేసిరిగదా! నాయెడ నెంత కరుణ జూపిరి. ఈ దయకు ప్రతికృతి నేనేమిచేయగలుదును? అని పరవశయై, దుఃఖించెను.

మరొకనాడు. ఆపరాధక్షమాపణము అనగా, ఏవియో అపరాధములు, తనవలన ఘటింపవచ్చునను భావముతో. ఆవేళ మున, జగత్ప్రభువుతో, సంభాషింప, ప్రభువు తిరిగి స్వామి వారి దగ్గరనే నీ అపరాధక్షమాపణము గావించుకొనవలెనని, తెలిపెనట. అప్పుడే యశోదమ్మ శ్రీ స్వామివారిముందుచేరి, భోరున విలపించుచు, "స్వామీ! నా యపరాధములను మీరు, క్షమించి, లేవని యంటికేని, తొలగిపోవునట." అని యిట్లు, ప్రభువు చెప్పుచున్నాడని వెక్కివెక్కి యేడ్చుచుండ శ్రీ స్వామివారు, "అమ్మా! నీకు, నే యపరాధములు లేవు

అన్ని తుమించితిని." అని యిట్లు, వీరు పలికిన పిదప, కొంత సేపటికామె, శాంతించి పోవును.

ఇట్లు మూడు మాసములు, నిత్యమొక నిషయమున, శ్రీవారి సంతకము కొరకై విలపించి, భావావేశ మగ్న యగుచుండెను. ఇట్లు జగత్ప్రభువు శ్రీ యశోదమ్మను శ్రీ స్వామివారి దగ్గరకే పంపుటకు, కారణమిదియని చెప్పుకొన వచ్చును. ఏమన. ఈయమ్మ, తన యుపాసనలో, పతి జగ త్పతిభువగుట జగత్ప్రభువు, పతియగుట, అనులోమ, విలో మములతోకూడ పర్యవసానముభయులకు, నుభయులలో నగుచుండును. ఐనను, ఈ యమ్మకు ప్రధానముగ, ఉపాసనారంభము, పతినుండియే, జగత్ప్రభువు; కావున జగత్పతి ఈయమ్మకు కావలసిన ప్రతి పరిష్కార మును, తనపై వేసికొన నొప్పుకొనక, శ్రీ స్వామివారి వల్లనే పరిష్కరింపబడవలెనని పంపుచుండును. యథార్థముగ జగత్ప్రభువు సయితము పతివ్రతయెడ కర్తృత్వమును బూనుటకు భయపడుచుండును. బృందాదేవి విషయమున, ప్రభువు వించుక కర్తృత్వమును బూనుకొని పాషాణమై పోవలసిన శాపరూపమగు శిక్ష ననుభవించెను. తన పతికొరకు జగత్పతి సాహాత్కరించినను లక్ష్యపెట్టక, బృందాదేవి నిర్భ యముగ ప్రభువుపై శాపమునే ప్రయోగించెను. కావున ప్రభు విక్కడ తిరిగి ఈ మహాసాధ్వియగు యశోదమ్మయెడ, యేదైన పరిష్కారము సలుపబోయిన ఏమిముప్పు వాటిల్లునో యమనట్లు ప్రతివిషయ సంస్కరణమునకు శ్రీస్వామివారి పన్నిధికే పంపుచున్నాడని స్ఫురింపుచున్నది. వాస్తవముగ,

శ్రీ యశోదమాత కేలోపము లేకున్నను భావావేశమున, ఏనలుసులేకుండ నభయముపొందుట కామె హృదయమున విమలభావతరంగములు లేచి యిట్లు పరివర్తించుచుండును.

ఇట్లఖండ భావావేశ తన్మయతతో అరునెలలుగడిపెను. ఈ భావావేశమును సత్యముగ గమనించువారికి పరప్రేమ భావలక్షణములగు అష్టసాత్వికభావములు ఈ యమ్మలో గోచరించును. ఇట్టి సాత్వికభావములు ప్రేమావతారులగు శ్రీ చైతన్యప్రభువులో ఆనాడు ప్రకటమయ్యెను, ఇప్పుడీ యమ్మలోనే ఆ దివ్యభావము లుప్పతిల్లినవి. ప్రేమలోని యష్టసాత్వికభావములేవియన స్తంభము, కంపము, స్వేదము, వైవర్ణ్యము, బాష్పోద్గమము, స్వరభంగము, రోమాంచము మరియు ప్రళయము ఇవన్నియు, ప్రత్యక్షముగ, యశోద మ్మలో కన్పడెను. ఇంతటి అలౌకిక జీవితమును నలువది రైదు సంవత్సరములు గడిపెను. "సర్వము త్వరలోనే లోకోత్తరమయ్యె. ఇక నాధామమువకు, జేర్చుకొన వలెనని జగత్ప్రభువే త్వరపడివచ్చినట్లు అమ్మకు యవసానసమయము వచ్చెను. ఈ యమ్మకు కొంతకాలమునుండి కాస రోగముండెను. అది మధ్యమధ్యన వృద్ధియగుచుండెను. ఇప్పుడు కాస శ్వాసములు పెరిగి కొంచెము జ్వరముకూడ వచ్చెను. ఇంత జ్వరములోకూడ తిరుగుచునే యుండెను. కావున యెవ్వరికి అవసాన సమయమన్నంత గుర్తు కలుగకుండెను. ఆనాడు సాయంకాలమువరకు మరింత జ్వరమువచ్చి పడుకొనియుండెను. ఈశ్వరుడు, విశ్వనాధశర్మ, శ్రీ నర్సక్క వీరలలో

నెవరైన దగ్గరకూర్చొని అయమ్మకు పరిచర్య సల్పుచుండిరి. అప్పుడు యశోదమ్మ ఈశ్వరా! మీరంత నొక్కసారి పెద్దగ భజనచేసినచో నా అయాసము తగ్గును. కావున మీరందరొక్కమ్మడి భగవన్నామము చేయుడనితెల్పెను. ఆమె యాజ్ఞ ప్రకార మందరుకూర్చొనిరి. భజనసేయుచుండిరి. ఇప్పటికి రాత్రి యొనిమిది గంటలయ్యెను. అందరు రెండుగంటలు భజన సేయుచుండిరి. అమ్మయు లోలోన భజనసేయుచుండెను. అందరు భోజనమునకై లోనికి బోయిరి. శ్రీ యశోదమ్మ ప్రక్కన ఒక కుమారుడే కూర్చొనియుండ నందరు భోజనము జేసివచ్చిరి. పిదప శ్రీ యశోదమ్మను పరీక్షించి చూడ మూల్గుట లేదని గ్రహించి వెళ్ళి, శ్రీ స్వామివారికి దెల్పిరి. అప్పుడు వారు వచ్చి దూరమున నిలచి, కరదీపిక వేసి "నాయనా! యశోదమ్మ పరలోకమును జేరెను" అని నవ్వుచు దెల్ప నందరికి మరణించెనని యప్పుడు తెలసెను. అమె ప్రాణవాయువులు పోవునపుడు కుడిచెవి వైపెకి గల్గి యుండెను. పవిత్ర దివ్యలక్ష్యముతో పావనజీవనము గడపి సుమంగలియై మహాసాధ్వియగు శ్రీ యశోదాదేవి విజయ సంవత్సర అధిక వైశాఖ శుద్ధ ద్వాదశి (1952) లో మహా ధామ ప్రయాణమును సల్పెను. దహనాది సంస్కారము లొనర్చి సన్యాసి నీ సతిగావున, సమాధినిగూడ నిర్మింప నిర్ణ యించుకొనిరి. పనిజేయువానిని బిలచి తొలుత సమాధిని శ్రీ పాండురంగస్వామి మందిరము వెడుట నిర్మించుటకు నిశ్చ యించుకొనిరి. కాని ఈ విషయము గుర్తించి యశోదమాత మరణించినను స్వామి వెడకాయవలదను సత్యసంకల్పము జగత్పతికి తెల్పుకొని పంపినట్లే యానాటిరాత్రి ఒక నామ

ధారి దివ్యపురుషుడు శ్రీ స్వామివారికి గోచరించి యిట్లనెను. "సమాధి నెచ్చటనో నిర్మింప యత్నించుచున్నారు కాని వేరొకచోట కట్ట వీలులేదు; మఠమునకుముందు రావిచెట్టు నకు కొంచెముదూరమున సమాధి నేర్పరుపవలెను. తప్పక యచ్చటనే నిర్మింపవలె"నని, తెల్పి యదృశ్యుడయ్యెను. ఉదయమున శ్రీ స్వామివారీ విషయమును వెల్లడింప నెల్ల రాశ్చర్యపడిరి. యశోదాదేవి సత్య లక్ష్యమునకు సంతసింపుచు స్వామి నిర్దేశించిన చోట సమాధిని నిర్మించి శ్రీ యశోదా దేవి యస్థి సమూహమును సమాధిలో జేర్చి కట్టి పూజగావించిరి. స్త్రీలకు, ప్రత్యేకసన్యాసవిధిలేదు కావున సన్యాసి నీసతి యగు యశోదమ్మకు సమాధి నేర్పరిచి. ఆరాధన ప్రతి సంవత్సరము సల్పుచుందురు. స్వతంత్ర కర్తృత్వమూలమగు సన్యాసము స్త్రీలకు లేదు కావున శాస్త్రీద్దముకూడ ఆశ్రమమున నాచరించుచుందురు.

ఇక శ్రీ యశోదామాత యస్థుల నెచ్చట (అనగా గంగా, గోదావరీ, కృష్ణ మొదలగునేక నదులలో) కల్పవలెనని జగత్ప్రభువుముందు, పదారు స్థానములను పదారు ధర్మపత్రములలో వ్రాసి ఆ పత్రములను పూజించి పెట్టి నమస్కరించిరి. ఆ పత్రములలో పాండురంగాశ్రమ స్థానముకూడ వేర్కొనబడి యుండెను. పత్రములలో నొక పత్రమును, నిష్కపటబాలునితో తీయించి చూడ పాండురంగాశ్రమము

నవే యస్థులనుంచవలెనని తేలెను. ఇందుల కందరి కాశ్చర్యము కల్గెను. కారణమేమన:-"మహాసాధ్వికావున, పతి జగత్పతియై నిలచిన యాశ్రమస్థానమందు తప్ప వేరొకచోట నా యస్థులు నిల్వరాదు:- అను శ్రీ యశోదాదేవి దివ్యలక్ష్యము. పావన తమమై, యాదర్శమై వెలసెను గాన, నందరు నివ్వెరపడిరి. ఇట్లు శ్రీ యశోదాదేవి పావనాదర్శ దివ్య జీవనము నలుబది యైదు సంవత్సరములు శ్రీ స్వామివారి ముందు గడిపి జీవన్ముక్తయై పరిశుధామమును జేరెను. స్మరణీయ చరిత్రలగు నీ మహాసాధ్వులు స్మరణదర్శన మాత్రమున భావనావిధిలో. నొక దివ్య సంస్కారమును కల్గింపుచుందురు. ఇట్టి యమ్మకు నమస్కరించి విరమింతము.

"భూ విషయ వివాదము"

శ్రీ స్వామివా రాశ్రమ స్వీకారమైనపిదప కొంత కాలమునుండి డబ్బు ముట్టకూడదను దృఢవ్రతముతో ప్రవర్తింపుచుండిరి. ఈ సమయమున పిల్ల లెవరైన చేతికి "నీ చేత నున్నదేమని?" యడిగినపుడు రాగిపైస నిడినతోడనే చేతి నుండి యమాంగల్య వస్తువును విడచినట్లు జారవిడుతురు. ఇట్టి పరిస్థితిలో నెన్ని విపత్తులు వచ్చినను వీరు జీవితమున నెవ్వరిని యాచించుటెరుగరు. ఇప్పుడు పూర్తిగా డబ్బును ముట్టుటయే మానుకొనిరి. ఇట్లుండ స్వామివారికి కేళవాపురమునుండి

నవరాత్రములకని పిలుపువచ్చెను. పిదప స్వామివారు కేశవ పురమునకు ప్రయాణమై చనిరి. అచ్చట నవరాత్రములు జరుగుచుండెను. ఈ సందర్భమున ఆశ్రమమునకు పెద్ద విపత్తు వచ్చెను. ఇప్పటికి ఆశ్రమభవన నిర్మాణ క్రమమంత పూర్తిగ జరిగియుండెను. శ్రీ పాండురంగ మందిరము ముఖ్యసౌధము వకు కుడిభాగమున నిర్మింపబడియుండెను. ఆ మందిర మధ్య భాగమునుండి, ఆశ్రమసీమమున భూమి నాకు వచ్చునని యొక జాగీర్దారు భూ వివాదము తెచ్చిపెట్టెను. ఆశ్రమమున పరిస్థితి, వచ్చిన వేలజనము :కు అన్నదానము సలుపుటకు ఎప్పటికప్పుడు వస్తుయోజన చేసికొననడచుచుండును. అప్పు డప్పుడు అన్నదానమునకే ఋణమగుచుండును. మరింత ఈ వివాద సందర్భమప్పుడు పంటలు నశించి, పశువులు మరణించి వేలజనమునకు కావలసిన సదుపాయమునకు శ్రమ జరుగు చుండ, ఈ వివాదము వచ్చిపడుట మరింత శ్రమావహమ య్యెను. ఇప్పటంతలో డబ్బునకు చాల కొరతయుండెను. శ్రీ స్వామివారు సంపూర్ణముగ ప్రపంచవిముఖులై ధనమును చేతనైన ముట్టనిస్థితిలో నుండిరి. "ఇక యిప్పుడు చేయదగిన దేమి?" ఈ వ్యవహారకాండము సదుపుటకొక ఈశ్వరుడే, ఆంజనేయ శుల్యుడై సర్వభారము తలపై వేసుకొని నిర్వ హించెడివాడు. ఈశ్వరుడుకూడ డబ్బు చేత లేనప్పుడు జాగీ ర్దారుతో, వివాద మెట్లు సాగించును? శిష్యులు, వేలకొలది

యుండిరికాని, గురుదేవునియాపద గుర్తించి తమంతటతాము పర్యవర్తింపజాలిన హృదయ సంస్కారము కలవారరుదుకదా! ఇట్టి స్థితిలో నీశ్వరుడు జగత్ప్రభువువై పే ముఖముపెట్టి నిరాహార దీక్ష నవలంబించెను. ఇప్పుడిచట స్వామివారు లేరు. ఇట్లు నిరాహారముతో మూడు దినములు గడచెను. ఇంతలో నొక వ్యక్తి కేశవపురమునకు బోయి జరిగినదంత శ్రీ స్వామి వారికి తెలిపెను. "తెలిపినను వారేమి చేయమందురు?!" జగత్ప్రభువగు "పాండురంగస్వామి లేడా!?"యని మనమున వహించి వూరుకొనిరి. ఆ కేశవపురమున చాలాజనము, పగ రాత్రములకు వచ్చియుండెను. అప్పుడు చంద్రమౌళి శాస్త్రి గారుకూడ నచ్చటనే యుండిరి. వీరికి మహాత్ముల సేవయనిన చాల నుల్లాసముండును. ఆశ్రమమున కాపద ఘటించిన విషయము ఆశ్రమమున డబ్బుకొరతయున్న విషయము, శ్రీ స్వామివారు డబ్బు ముట్టని స్థితిలోనున్న విషయము, ఇదియంతయు చంద్రమౌళి శాస్త్రిగారికి తెలిసెను. వెంటనే వారు పశ్చాత్తాపపడి దీనికి తగిన డబ్బును యోజనజేయ సిద్ధపడిరి. కాని స్వామివారు ధనమును గ్రహింపని స్థితిలో నున్నప్పుడు ధనము నెవ్వరికని యత్నింపవలెను? అందువలన జగత్ప్రభు ప్రేరణతో నున్నట్లు చంద్రమౌళిశాస్త్రిగారు గట్టి పట్టుదల బూని స్వామివారిని డబ్బును గ్రహించు పరిస్థితికి ప్రార్థింప స్వామివారితో నిట్లనిరి. "స్వామీ! మీరు డబ్బును గ్రహించని నిష్ఠను మీరే సంకల్పించి నిర్ణయించుకొని యీవ్రత మనుష్ఠింపుచుంటిరా? లేక పరిభువే మిమ్ములనిట్లు నడుపుమని శాసించెనా?"యని పవిత్రాభిప్రాయముతో నడుగ శ్రీస్వామి వారిట్లనిరి. "ప్రభువు డబ్బును ముట్టుకుమని శాసింపలేదుకాని

నేనే యీ పరిగ్రహమునకు సంతతము సిద్ధపడుచేల ? యని స్వయముగనే మానుకొంటి"నని తెల్పిరి.అట్లయిన పరిగ్రహింపు పు"ని ఈశ్వరాజ్ఞ యగునేని సమ్మతింతురుకదా" యని వారి నిరి,విని స్వామివారు "ఈశ్వరాజ్ఞ యైన పిదప నాదేమి కర్తృత్వము ? మహాకర్త సంకల్పమునకు వేరుగ నెట్లు ప్రవర్తింతు ? ననిరి. వెంటనే చంద్రమౌళిశాస్త్రిగారు ధర్మ పత్ర ముల వ్రాసి దైవము ముందు పెట్టి నమస్కరించి, వాలుని యొక పత్రము దెమ్మన, ఈశ్వరాజ్ఞా పత్రము నతడు దెచ్చెను. ఇదు "తప్పక పరిగ్రహింప వచ్చు" నని వచ్చెను. అప్పుడు స్వామివారు 'ఇదంతయు భగవానుని ప్రేరణయే' యని గుర్తించి సమ్మోదపడిరి.

వెంటనే చంద్రమౌళిశాస్త్రిగా రాశ్రమ విషయమును, స్వామివారి మహత్వమును, సంభవించిన యాపదను, దానికి కార్యతతో నడువదగిన యావశ్యకతను, అచటగల నెల్లరకు బోధించి విరాళ రూపముగ ద్రవ్యము ప్రోగుజేయ ప్రోత్స హించిరి. తాము తొలుత చందాపట్టికలో వందరూపా యలు వ్రాసి కేవపురపు కృష్ణారెడ్డి మొదలగువారి నుద్దేశించి యిట్లు బల్కెను. "నేనే సామాన్య బ్రాహ్మణ స్థితిలో నింత వ్రాసితినికదా. ఇక మీరు ఆర్థికదశలో గ్రామాధికారి స్థితిలో నుండి నావలె పరివర్తింప న్యాయముకాదు. నేను వ్రాసిన విరాళముకంటె ముప్పంపున మీరెక్కువగా వ్రాయవలె"నని హెచ్చిక వకాణించిరి. అప్పుడు మూడువందలు, రెండు వందలు, నాలుగ వంద యిట్లొక తృటిలో పదిహైదు వందల వఱకు డబ్బు పోగయ్యెను. అట్లే మఱికొన్ని గ్రామముల

వలకు చంద్రమౌళిశాస్త్రిగారు స్వామివారి వెంటవెళ్ళి ప్రణమపడి విశాళముల ప్రోగుజేసిరి. పిదప కేళవాపురమునుండి శ్రీస్వామివారు అచ్చటివారి పిల్పున సికిందాబాదకు వెళ్ళిరి.

అచ్చట సుందరశాస్త్రిగారుండు దేవాలయమున స్వామివారు నివసించిరి. వీరు వచ్చినవార్త దెలసినతోడనే చాల జనము వచ్చి పోవుచుండెను. కొందఱి కాగ్రహమునకు వచ్చిన గొప్పయాపద వేల డబ్బుతో నిర్వహింపదగిన"దని యిచ్చట సుందరశాస్త్రిగారి ద్వారా అందఱకు దెలసిపోయెను. అందరు గుమిగూడి శ్రీస్వామివారి ముందు కూర్చొని చింతతో ముందువచ్చిన యాపద దొలగు నుపాయమేది?"యని లోలోన చింతింపుచున్నట్లు తమలో తాము విచారింపు చుండుటయే కాని యొక్కఁడును స్వతంత్రముగ ద్రవ్యరూపముగనో లేక వ్యవహార రూపముగనో ఒక ప్రణాళిక నిర్ణయింప నూరకయే కూర్చొని యుండిరి. ఇపుడు వీరివెంట చంద్రమౌళిశాస్త్రిగారు లేరు. శ్రీ స్వామివారు, ఎవరికి కూడ నీ విషయమైన బోధాపాహము నీయవలె,నని సంకల్పింప కుండిరి. ఒకవేళ చెప్పబూనినచో భగవద్విషయములను బోధింతురు. ఊర్కొనిన యెడల జగత్ప్రభుపాదములపై యుపశమించియుందురు. ఇట్టి స్థితిలో నున్నను శ్రీస్వామివారి నోటినుండి యెదుటివారిని గూర్చి యనవలె, నను సంకల్పమేలేక యప్రయత్నముగ నీ వాక్యము వెల్వడెను.

"నాయనా! మీ కొక కుమారుడుండె, ననియు నొకడు. ఆ కుమారునకు విద్య మొదలగునని యన్ని చెప్పిం

చిరి. అతనికని సంసారస్థితినికూడ నార్థికముగ పెంచిరి. అతనికి పెండ్లి జేసిరి. అట్టి కుమారుడు వేరము జేసె"నని యతనికి ప్రభుత్వమువారు కారాగార శిక్షను విధించినప్పుడు వెంటనే రాజభటులు కొనిపోవ వచ్చిరి. ఈ విషయము తలిదండ్రులగు మీకు దెలిసినప్పు డెట్లు 'చెయవలె' నని విచారింతురా? లేక, ఏ విచారము గొనక నిప్పుడగిలిన యింటిని, జల్లార్పుటకు వేగిరపడినట్లు మీరుకూడ మీ కుమారుని విడిపించుటకు, ఉన్నదానిని నేరైన విక్రయించి పాటు పడుదురా? లేక భోరుభోరున మూఅక విలపింపుచు కూర్చుందురా?"అని యొక గంభీర వాక్యమును జన సమూహమును గూర్చి పల్కిరి. ఇట్లు "బల్కవలె" నని తనకుద్దేశము లొత్తిగాలేద'ని శ్రీ జగత్ప్రభువు 'నాకు తెలియ పలుచకయే నాతో పలికించెనని శ్రీస్వామివారెన్నియో పర్యాయము లాశ్చర్యముగ నీవిషయము దెల్పిరి. సుందరశాస్త్రిగారొక వంద రూపాయలు సమర్పించిరి.

ఈమాట యొక్కసారి లంకలో నిప్పంటుకున్నట్లందరి హృదయములకు చుఱుకు గల్గించెను. వెంటనే యచ్చటివారెల్లరు వెళ్ళి యేదియుండిన దానినమ్మి, వంద, రెండువందలు, ప్రాతరూపమున గాక ద్రవ్యమూలమునసేతెచ్చి శ్రీస్వామి పాదములందుంచిరి. లెక్కింపగా నప్పుడే పండ్రెండువందలు మూత్రిమయ్యెను. పిదప శ్రీ స్వామివారొక గ్రామము ప్రక్కనుండి వెళ్ళుచుండిరి. ఆ గ్రామము వీరికి విశేష పరిచితముగాదు. అయినను వీరిట్లు పోవుచున్న వార్త విన్న వెంటనే గ్రామస్థులు పరుగిడివచ్చి వారి కచ్చరములోనికి డబ్బును

గుప్పించివేసిరి. మరొకగ్రామమునకు కూడ స్వామివారు వెళ్ళిరి. అచ్చటి వారెల్లరికి వీరి పరిచయము కలదు. అందరు వీరిని తమతమ యిండ్లకు దీసుకొనిపోయి కుర్చీవేసి చానిముందొక పీటనుబెట్టి యా పీటమీద నేబది, వంద, యీ ప్రకారము యథాశక్తిగ ద్రవ్యమును సమర్పించి నమస్కరించుచుండిరి. గ్రామముమొత్తమొకగంటలో పర్యటనము సల్పినప్పటికి పది నాల్గువందలడబ్బు సులభముగ చేతికందెను. ఇక భూదివాదవ్యవహారమున జాగీర్దారుడవమానము పొందెను. జగత్ప్రభువుతోనే ద్వేషము సంపాదించి, యాశ్రమస్థాన విషయమై యక్రమవాదమునకు పాల్పడి నందున నతడు జీవించియు మరణించినట్లే యుండెను. పూర్తిగ నతనికి భుక్తికేలేని దుర్గతి ఘటించెను. తిరిగి యాశ్రమమునకేవచ్చి శరణాగతుడై వేరు దిక్కులేక వీరినే కూటికి ధాన్యము యాచింప దొడగెను. శత్రువైనను ఆపదలో శరణాగతుడైనప్పుడు వాని పూర్వద్వేషము స్మరింపక యవశ్యముపకరించి తీరవలె, నను శ్రీ స్వామివారి దివ్యాభిప్రాయముతో నా తురుష్క జాగీర్దారునకు భుక్తికై ధాన్యము నాశ్రమమునుండి కరుణతో నీశ్వరుడిచ్చుచుండెను. గీతలో పరమసాత్విక మహాపురుషుల లక్షణమిట్లు కృష్ణభగవానుడు వర్ణించెను.

శ్లో॥ సమశ్శత్రౌచ మిత్రేచ తథామానావ మానయోః॥

శత్రు మిత్రములయందు, కార్యరంగమున గల్గు మానమున మరియు నవమానమున, సైతము సమత్వముతోనుండు ఘనులున్నట్లే శ్రీ స్వామివారు శత్రువులయెడలకూడ వైష

మ్యము లేక సమదయాదృష్టితో మెలగుచుందురు. ఇట్లు శ్రీ స్వామివారి హృదయపూర్వకమగు దృఢసంకల్పము వెంటనే కార్యరూపము దొడిగి తీరును. వీరి యుద్దేశానుసారము జగత్ప్రభువే ప్రతికార్యము నిర్వహింపబూనినపుడిక యాకార్య జయమునేమని వర్ణింపజాలుదుము? పాండురంగాశ్రమున ప్రభు సేకరణకే తాము వచ్చినిలచిరి. అట్టి ప్రభువు వెలసిన స్థానమున సగభాగము నాకు రావలెనని వాదింపబూనినపుడు శ్రీ స్వామిరి యుద్దేశము "ప్రభుసేవా భంగము కల్గె"నని పరితపించుట చేతనే యింత ఘన విజయము సంభవించెను.

పిదప శ్రీ స్వామివారు వచ్చినవారికి దివ్యతత్త్వోపదేశ ముల సల్పుచు ప్రభుప్రేమ పరవశులై యుండిరి. ఈ సమయ మున వీరు సంతతము తత్త్వగ్రంథముల నవలోకింపుచు, బహు ముఖముల సులభముగా పామరులకు తత్త్వజ్ఞానము కల్గునట్లు మృదుమధుర శైలితో బోధలు సల్పుచుండిరి. వేలజనము వచ్చిపోవుట, సహజముగ సాగుచుండెను, ఏవిషయమునెప్పుడు వీరమభవించినను ఆ విషయమెల్లరకు సుబోధమగునట్లు దాచు కొనక తేటతెల్లముగ తెల్పుట వీరికి స్వభావ సహజమై యుం డును. కావున చాలవరకు వేదాంత గ్రంథముల నాలోచన సల్పుచుందురు. వానిలో ఛాందోగ్యోపనిషత్తును వ్యసనముగ పఠింపుచుండిరి. ఏగ్రంథమవలోకించినను ఆమూలాగ్రమున గల విషయములను తాదాత్మ్యమున ననుభవింపుచున్నట్లు చూచుచుందురు. ఆ గ్రంథమును విడువక పరుండునపుడు పార్శ్వములో నుంచుకొనుచుండిరి. ఇక యిప్పుడు వీరికి జగత్ప్రభు లోక యద్భుత సూచన నిట్లు లోకోద్ధారమునకై ప్రకటిం

చెను. మరియు "శ్రీ స్వామివారి యవతారము జీవనోద్ధా
రార్థ"మని యీ క్రింది ఘటనను బాడ స్పష్టమగుచున్నది.

—: రాజాకారులు :—

శ్లోకః ఉమా శస్త్రాంకశే యస్య దుర్జనః కింకరిష్యతి ।
అతృణే పతితోనగ్నిః స్వయమేవో పశామ్యతిః

(ఏమహాపురుషుని కరమున సర్వసవ నరూపమైనఉమ, శస్త్ర వైఖరితో పరికాశించునో అట్టి మహాపురుషుని ముందు దుర్జనుడేమి యొనర్పజాలును? గతికలేని మరుభూమిలో పడిన నిప్పు ఏమి విజృంభింపజాలక స్వయముగా చల్లారునుగదా)

శ్రీ స్వామివారు సకల తితిజాదీపులై మఠమున సాత్వికభావమరనము సల్పుకొనుచు నిరించిరి. రాత్రికాల మున మఠముపై భాగమున నిరావరణాకాశమున నొక దివ్య పురుషుడు శ్రీ స్వామివారికి గోచరించి, నిలచి యుచ్చైస్వర ముతో వీరికి వినబడునట్లు నీరీతిగ బల్కెను. "ఇప్పుడే తత్వ ములు, నుపయోగించు సమయముకాదు. కేవలము నామమే, నామమే, ఇదియే శరణ్యము. ఘోరకాలము వచ్చుచున్నది. ఘోరకాలము సమీపించుచున్నది. నామమే శరణ్య"మని దీర్ఘధ్వనితో వచించి యంతర్ధానుడయ్యెను. అంత శ్రీ స్వామి వారు మేల్కాంచి యిట్లనుకొనసాగిరి. "ప్రభువు నామస్మర ణము సల్పవలెనని ఘోరకాలము చెబుచున్నదని నాకీ

తెల్పెను కదా. ఏరూపమైన ఘోరకాలము? ఇప్పుడేమియు ప్రపంచమున దురంతమైన వింతలే కన్పడుటలేదుగదా:—ఎందు కని ప్రభువిట్లు ఘోరకాలము తెలిపెనో? అబ్బా!" అని తొలుత విచారించి సరి, స్వామి తెల్పిన పిదప నామము సల్ప సందేహమేమి? నామము జేయుదము. కాని అదియేరూప మున నామభజన సల్పవలెనో"యని యనుకొని తిరిగి శయనించిరి. మరికొంతసేపటికి గోవిందనామము ముఖమున ప్రకాశింప పచ్చని కాశీదుపూలము ధరించి చామనచాయగల పురుషుడు శ్రీ స్వామివారికి స్వప్నమున ప్రకటమై యిట్లు వక్కాణించెను. చూపుడువ్రేలితో శాసింపుచు "గట్టిగ నామస్మరణ మొనర్పవలెను. నామస్మరణ, యనియన శ్రీ స్వామివారు 'మంచిదిప్రభూ! తప్పక సల్పుదు'మనిరి. అప్పుడు తిరిగిప్రభువు "మంచిదికాదు. గించిదికాదు. ఘోరకాలము, ఘోరకాలము నామస్మరణ, నామస్మరణ" అనియన శ్రీ స్వామివారు సరె, తండ్రి! యట్లే సల్పుదు, మని యనిరి. ప్రభువు తిరిగి యుద్రేకముతో "సరేకాదు గిరేకాదు. ఘోరకాలము. నామస్మరణ, నామస్మరణ"యని నొక్కి ప్రబలశాసనముగ దెల్పి "యిదుగో నీవు నామమెట్లు జేయవలె, నన్ యాలోచింపుచున్నావు. అట్టి విధానము దెల్పుదును. తెల్పినట్లు నీవు జేయవలెను. అందరితో జేయింపవలెను. బాగుగ ప్రచారమొనర్చి నామము నందటిలో బహువ్యాప్త మొనర్పవలెను. అదెట్లనిన:— "రాం రాం రాం రాం" అని బల్కి యిట్లు చేయించవలెనని యతుర ములు గబగబ బల్కి" యంతర్ధానమొందెను. అంత శ్రీస్వామి వారు మేల్కాంచి యాశ్చర్యముగ నిట్లనుకొనిరి "ప్రభువు మరలకూడ వచ్చి ఘోరకాల విషయమగు నామస్మరణమును

గట్టిగా చేయింపుమని చెప్పెను. అంతేకాక (రాం రాం రాం) అని తొందరగా నోట తానుచ్చరించి ప్రకటించుటవలన విరామముగల్గనీయక యహర్నిశ లఖండముగ నామస్మరణము జేయించవలెనని ప్రభుని యభిప్రాయము గావచ్చు"నని నిశ్చయించుకొనిరి. ఉదయమున గగనభముల వెదకి కలిసంతారణోపనిషత్తులనుండి కలి కల్మషముల హరించు మంత్రమును. నారదునకు బ్రహ్మదేవుడుపదేశించినట్లున్న మంత్రమునుద్ధరించిరి. అమంత్రము రామకృష్ణులకు, వీరికి మూలమగు హరి మూర్తికి నభేదపరమై పదారు దివ్యనామములతో నిమిడియున్నది. ఆ మంత్ర మిట్లు,

శ్లో॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే॥

అనియున్న నీ మంత్రమును స్వామివారుద్ధరించి యందరికిని "కలికల్మష నాశనకరమగు మంత్రమును మీరందరు శ్రద్ధగా తప్పకచేయవలెను. ఘోరకాలము సమీపించుచున్నది" అని యెల్లరికి బోధించి తెల్పి ప్రచారమును సల్పుచుండిరి. ఈ విషయము శిష్యులకు, నితరులకు నెల్లరకు దెలిసి యందరు విశ్వసించి నామభజనము విరివిగా సాగింపుచుండిరి. ఇప్పటి వరకు ప్రపంచమున నేవిధమగు విపరీతమైన వింతలేమి కానవచ్చుటలేదు. అయినను విశ్వసించి చేయువారలు చేయుచునే యుండిరి. అంతేకాక శ్రీ స్వామివారి శ్రీముఖమునుండి యెన్నడు శుద్ధసంకల్ప సంకలితమై యేమాట వెడలునో? అమాటను వేలకొలదిజనము వేదతుల్యముగ భావించి యాచ

ించి తీరును. శ్రీవారి సూక్తిలోని సత్యతేజస్సు మాపినను. మాయక హృదయాంతరాళమున జొచ్చుకొనిపోవును.

కావున శ్రీ స్వామివారి నామప్రచారము ఘోరకాల సూచనము, అందరికి తెలిసెను. మరికొంత మందవిశ్వాసము గల వ్యక్తులకు విచికిత్సాహృదయులకును సంశయమిట్లుగల్గెను 'స్వామివారింతగా ఘోరకాల'మని చాటుచున్నారు. ఆవిషయము వీరికెట్లు తెలియును? తెలిసినను నామస్మరణతోనే ఘోరకాలబాధ లెట్లు శమించును?" అనియొక విద్దూరమగు ప్రశ్నలు కొందరికి కల్గెను. అట్లయినను సత్యతేజస్సంపన్నులగు శ్రీ స్వామివారిముందు తమకు గల్గిన యవిశ్వాసమును ప్రకటింపలేకపోయిరి. కొందరు చాటున ననుకొనసాగిరి. మరికొందరు ముందుకువచ్చి యనలేక యాశ్రమమున కుత్తరములను వ్రాసిరి. శ్రీ స్వామివారు వారియుత్తరములకిట్లు సమాధానములను దెల్పిరి. "నాయనా! మీకు విశ్వాసమున్న భయంపుడు లేకున్న మానుకొనుడు భగవదాజ్ఞా ప్రకారము నామవిషయ ప్రచారము జరుగుచుండ మీరన్యథా భావమూనవేల? తమతమ యిచ్ఛాప్రకారముగ నడచుకొనుడు. కాని క్షేమార్థులగువారికి నామభజన మావశ్యకము. ఆసక్తికలవారే విశ్వసించి నామమును జేయుదురు, ఫల మనుభవింతురు. మధ్యన మీరు వృథాశ్రమపడుచేల?"యని వీరిట్లు ప్రత్యుత్తరము పంపిరి. కాని విదియనాడు గోచరింపనిచంద్రుడు తదియ

నాడు కానే కన్పడుననన్నట్లు శ్రీ స్వామివారు చాటిన ఘోర కాల మింతలో గొప్ప జ్వాలారూపమై ప్రజాకోట్లకు ప్రత్యక్ష మేయయ్యెను. ఇదియే రజాకార్ల చాడి. దీనిని జీవితచరిత్రలో "మ్లేచ్ఛవిప్లవము"ని వాడుకొందము.

శ్రీ స్వామివారు హరేరామ మంత్రమును చిన్న కాగితమునున ముద్రణమొనర్పించి స్త్రీలకు, బాలులకు, అందరికిని తెలియునట్లు సిద్ధపరచి పంచిపెట్టుచుండిరి. కాని జగత్ప్రభు పభిప్రాయము హరేరామమంత్ర పరిచారము జేయు,మని కాదట, పైన స్వప్నములో (రాం రాం రాం రాం) అని చెప్పిన నేకాక్షరీ నామప్రచారమునే సల్పవలె,నని భగవానుని యభిప్రాయముండెనట. కాని వీరు దానిని గమనింపకుండిరి. ఏకాక్షరినామ ప్రచార మదివఱ కెచ్చటను సహజమైలేదు. ఎవ్వరును వాడుకలో జేర్చలేదు. అందువలన శ్రీ స్వామివారి యభిప్రాయ మటుపోకుండుటకు కారణమిది, యని తెలుచున్నది. కావున జగత్ప్రభువు తన యభిప్రాయమును తిరిగి శ్రీస్వామివారి కెరింగింప నామధారిగా గోచరించి యిట్లనును. "తారకం తారకం తారకం" అని "రేఫా రూపామూర్తయస్యుళ్ళక్తయస్తి న్ర పవచేతి" అని శ్రుతిని కూడ ప్రభుపుచ్చైస్వరముతో నుచ్చరించి యంతర్ధానమొందెను. ఈశ్రుతి యెక్కడ యిదివఱకు వినలేదు. పయుపనిషత్తులోనున్న, దని యుదయమునుండి శ్రీస్వామివారు గ్రంథము

లలో వెదకుచుండిరి. ఇట్లు రెండుమూడు దినములు కృతిని వెదకుచునేయుండిరి. చివఱకాకృతి రామతాపిన్యుపనిషత్తులో లభించెను. ఆ కృత్యర్థ మిట్లుగాననగును:- "సృష్టిస్థితి సంహార కారణములగు మూడుశక్తులు. సృష్టిస్థితిలయ కర్తలగు బ్రహ్మ విష్ణు శంకరులు, రేఫరూపులే. అనగా రాంబీజమున సృష్టిస్థితి లయకారణమగు శక్తిత్రయము సృష్టిస్థితిలయకర్తలగుమూర్తి త్రయము కూడ నిమిడియున్నది. కావున 'రాం' అను బీజము సర్వ సమర్థము. ఈ నామమునే సర్వ తారకముగా విశ్వసించి స్మరించవలె' నని యర్థము.

ఇది లభించిన పిదప శ్రీ స్వామివారు ప్రభువు చెప్పిన కృతి, ప్రత్యక్షముగ నగుపడె, నని బ్రహ్మానంద పడిరి. కాని, యీ కృతిని వెదకుసరికి మధ్యన కొంచెమాలస్యము జరిగెను. జగత్ప్రభువున కేకాక్షరి నాను ప్రచార విషయమై, మిగుల నుద్వేగముండెను. కావున ఈ లోపుగనే స్వప్నమున పాపా జగజ్జననియగు మహాలక్ష్మీదేవితోకూడ నించుక వాత్సల్య కోప భావముతో ప్రయాణమై యాశ్రమమును జేరెను. శ్రీస్వామి వారు మఠమునుండి కొద్ది దూరముగా నొక పెద్దగుండు దగ్గఱ వచ్చి నిల్తురు. వీరికించుక దూరమున నొక యసిరి చెట్టుండును. ఆ వృక్షమూల భాగమున శ్రీ జగత్ప్రభువు కూర్చొని శ్రీ రుక్మిణీ దేవితో నిట్లు మాటలాడుచుండెను, ఆమాటలు శ్రీ స్వామి వారికి వినవచ్చుచున్నవి. ఇదుగో! రుక్మిణీ! నేను నామస్మరణ విషయమై వానికి మూడు పర్యాయములు దెల్పితిని. ఇన్ని పర్యాయములు జెప్పినను, నా యభిప్రాయ మతని మనసునకు గోచరించుటలేదు. ఇక

నాల్గవతూరి ప్రయత్నింపుచున్నాను. ఈ కాగితము దీసికొని పోయి తెలిపిరమ్ము. ఇప్పటికైనను, అతడు గమనింపకున్న, పిదప జేయవలసిన ప్రయత్న మెట్లో చేయగలను." అని చెప్పుచు నాపత్రమును విప్పి రుక్మిణీదేవికి దెల్పు చున్నాడు. ఆ పత్రమె మూరెడు పెడల్పున నున్నది. అందు షడక్షరీ రామతారక మంత్రము కలదు.

ఆ షడక్షరిలోకూడ, మొదట ప్రణవము, తర్వాత రమాబీజము, తదుపరి షడక్షరీమంత్రము. ఇట్టి మంత్రము నా కాగితమున వ్రాయ నా మంత్రాక్షరము లెన్నిదగును. ఆ యెన్ని దక్షరములను జూపుచు "రుక్మిణీ! యీ పై రెండక్షరములు విడచిపెట్టవలెను. మూడవది పెద్దగా గుమ్మడికాయ వంటి యక్షరమున్నది. ఇదియే స్మరింపవలె, నని యతనికి దెల్పుము. క్రింది యైదక్షరములుకూడ వదలవలె, నని కూడ తెల్పుము. (అనగా రామతారక షడక్షరిలో మూడవది (రాం) అనుబీజము. ఇది పెద్దగా వ్రాయబడియున్నది. దీనినే యిపుడు స్మరింప జేయవలె, నని ప్రభు హృదయాభిప్రాయమై యున్నది. కావున కోపముతో తానురాక ఆపత్రమిచ్చి రుక్మిణీదేవిని శ్రీ స్వామివారిదగ్గఱకు పంపెను. ఆ మాత. కరుణాస్నిగ్ధ వీక్షణములతో 'ఘల్లుఘల్లున, కాలి గజ్జెలు మ్రోగుచుండ, జగజ్జనని వైఖరితో నిజ స్వరూపముతోనే శ్రీస్వామివారి వైపు వచ్చుచుండెను. ఆ ప్రభువు సంభాషించిన మాటను, రుక్మిణీదేవి పత్రము జేతకొని వచ్చుట, ఇవి యన్నియు శ్రీస్వామివారిచ్చటినుండి చూచుచు పరీక్షునకు 'కోపము వచ్చె' నని గ్రహించి గజగజ లాడుచునేయున్నారు.

ఇతలో జగన్మాత రుక్మిణి వీరి దగ్గఱకు రావే వచ్చెను. వీరిని కరుణతో పరికింపుచు, పత్రిము జూపుచునిట్లనెను. "నాయనా! ఇదిగో మీ జనకునకు కోపము వచ్చెను. ఇదివఱకు మూడు మారులు నీకు నామస్మరణ ప్రచార పద్ధతిని, నామ నిర్దేశ మును, తెల్పినాడట, అయినను నీవు గ్రహింపకుంటివట. ఇప్పటికైనను, గమనింపుము. నాయనా! ఇదిగో! ఈ పత్రము పంపెను ఇటుచూడుము. ఇందు ఎన్మిదఱరముల మంత్రము మున్నది. ఇదినీకు తెలిసియే యుండునుగదా. ఈ మంత్ర చిన్నగానున్న మొదటి రెండఱరములను వదలవలెను. చివఱ కున్న చిన్న రైదఱరములను కూడ వదలి మధ్యనగల పెద్ద దిగా కన్పడుచున్న మూడవ యఱరమగు (రాం)అమ దానినే నామస్మరణగా జేయింపవలెనట. ఱట్లు మీతండ్రి చెప్పినాడు. ఇంచుక కోప భావమున నున్నాడు. ఇకనైన గ్రహింపుము" అని తల్లి చంటిబిడ్డను బుజ్జగించినట్లు రుక్మిణీదేవి కూడ. శ్రీ స్వామివారికి పత్రమునగల మంత్రి వివరమును తన చేతితో సంజ్ఞజేసి చూపించెను. ఆది గ్రహించి శ్రీస్వామివారతి భయ ముతో మహారాజసమీపమున ఱటుని మాడ్కి నమ్రతతో నవ నత గాత్రుడై యిట్లనును. "అమ్మా! ఇక మనసున జేరినది. నావలన తప్పే జరిగెను. అందువలనవే ప్రభువునకు కోపము కల్గెను. ముమ్మారు "తప్పయ్యె."నని బల్కి చెంపలు గొట్టు కొని భయపడుచుండిరి. అంత రుక్మిణీదేవి, మరింత కరుణాం చిత దృష్టితో శ్రీ స్వామివారిని తిలకింపుచు నిట్లనియెను.

"నాయనా ! ఇప్పుడు సరిగా గ్రహించితివా ? ఇక నేను పోదునా ?"యని బల్కి తిరిగి "జాగుగగమనించి పరిచారము జేసినయెడల మీతండ్రి కోపముడుగును." అని పల్కి మాటి మాటికి మరలి చూచుచు వెళ్ళెను. వీరు దైన్యముతో జూచుచుండిరి. ఇంతలో శ్రీ స్వామివారికి మెలకువ గల్గెను.

అప్పుడు శ్రీ స్వామివారు జగత్ప్రభువు కరుణతో జేసిన నాటకమునకు మిగుల హర్షమునొంది, తనకు తెల్ప దగిన విషయమును పత్రమున నుపాయముగ వ్రాసి పంపుట మొదలగు ఘటనములను జ్ఞప్తికి దెచ్చుకొనుచు, నత్యంతా శ్చర్య మమితానందమును పొందుచుండిరి. అంత సూర్యో దయమైన పిదప నీ స్వప్న విషయమును! సన్నిహితులకు దెల్పిరి. పిదప శ్రీ స్వామివారు అప్పుడే యాశ్రమమున గల వారందరు ప్రక్కలనుండి లేవక పూర్వమే తా నొక్కొకని దగ్గరకు జేరి యిట్లు ప్రచారముసేయ మొదలిడిరి. "నాయన లారా ! తల్లులారా ! మీరందరు మేల్కాంచుడు. మన కొఱకు పవిత్రమగు నామ సూర్యోదయము మయ్యెను. త్వరగా లెండు" అని పల్కుచు ఒక వైఖరిగా నేకాక్షరీ నామ మాలను హృద్యమగు రాగఛాటిలో జేర్చి తాను పాడుచు నందఅనిట్లు నామ స్మరణమును సల్ప ప్రోత్సాహ పఱచుచుండిరి.

ఇట్లు వీరఖండ నామ పరిచారము నేకాక్షరీ రూపముగ వెల్లడించిన మాత్రమున ప్రతివానినోట రామనామమే యలరుచుండెను. ఆశ్రమమున నచేతనములగు పాషాణములు,

వృషములు, గోడలు, గుండ్లు, మొదలగున వన్నియు నఖండ నామ ప్రచారము వలన నవికూడ పల్కుచున్నట్లు నామమయ ములై ప్రకాశించుచుండెను. వలుమూలల "నామము జేయ వలయు" నను శ్రీస్వామి శాసనము ఖాళికి తమంతట తామొక ప్రణాళిక నేర్పఅచుకొని సుమారేబదిమైళ్ళ వఱకు నామభజనలు సాగుచుండెను.

శ్లో॥ వినిశ్చితం వచామ్యహం వచాంసిమేన చాన్యథా
హరిం నరాభజంతియే. సుదుస్తరంతరంతితే.

(నేను నిశ్చయముగ బల్కుచున్నాను. నామాటలు వ్యర్థమెన్నడును గావు. ఎవరు హరిని భజింతురో వారు దుస్తరమైన సంసారమును తప్పక తరింతురని భగవాను డన్నట్లు శ్రీ స్వామివారి నిశ్చయ పూర్ణమైన హృదయం గమనామ ప్రచారము ఒకచోట కూడ వ్యర్థముగాక ఫలవం తమై చూపరులకు మరింత ప్రోత్సాహము గల్గించునదై యొప్పెను,

పరిచారము జరుగునప్పుడాశ్రమము నామ భజనలకు మూలకేంద్రస్థానమై యిప్పటినుండి యిచ్చట నామ విషయ మైన సంఖ్యాగ్రంథ మేర్పడెను. ఈ సంఖ్యా పుస్తకమున్న పవ ల్లె నామము జేసినవారి నామసంఖ్యను జేర్చుచుందురు. మీ రింత జేయవలె"నని యొక నియత సంఖ్యను పరిచారికి కూడ శాసనముగా విధించిరి. అందరు తత్ప్రణాళికగా సల్పు చుండిరి. ఉత్సాహముతో నామము సల్పువవారలు తమ నామ సంఖ్యాభివృద్ధి కాంక్షులై తమంతట తాము వచ్చి

నామ గణనమును పుస్తకములో వేయించు కొనుచుందురు, ఇట్లు కొన్నికోట్ల తరబడి నామ ధన మాశ్రమమున నిల్వగా జొచ్చెను. కొన్ని ప్రాంతములవఱ కీ నామస్మరణ ప్రణాళిక తెలిసిపోయెను. అందరు "శ్రీస్వామివారియాజ్ఞ" యని తమంతట తాము వారి యాజ్ఞను దైవవాక్యముగ విశ్వసించి నామ పథకమును నియమించుకొని విరివిగ సల్పుకొనుచుండిరి.

ఇప్పుడు శ్రీ స్వామివారిని ప్రధానాధ్యక్షులనుగా మరియు సద్గురు మూర్తులనుగా నెన్నుకొని నూట నెన్మిది భజన సంఘముల ప్రచారమును శ్రీవారి యాజ్ఞాబలముతో విధుమౌళిశాస్త్రి నడిపెను. ఇపుడు శ్రీ స్వామివారొకయూరికి వచ్చుటతోటనే వేలాదిజనము నామభజనలతో భగవన్నామ జయనినాదములతో, భగవానునివలె, మహారాజునువలె, శ్రీవానంద భగవాను నెదుర్కొనసాగిరి. గ్రామమునుండి ప్రయాణమగునప్పుడు గూడ సాగనంపు వేలజనము భగవన్నామ జయధ్వనులు మిన్నుముట్ట నామభజనలతో శ్రీ శ్రీవానంద శారతీస్వామివారిని సాగనంపుచుండుట సహజమై పోవును.

ఇక, మ్లేచ్ఛ పరిపాలనా కాలము గావున తమ ప్రభుత్వ బలము ననుసరించి, మ్లేచ్ఛులు, హిందువులపై సహజవిద్వేషము పూని హిందువుల వినాశమున హృదయమున పెట్టుకొని రజాకార్లసంఘము అనుపేర, ప్రభుత్వ సంబంధముగ పేర్పరచిరి. ఇందుమూలమున, ప్రతిగ్రామములోను చందా మొదలగు రూపములతో మ్లేచ్ఛప్రభుత్వము దోపిడిచేయుచో

చెను. అప్పుడీ సంఘ వ్యతిరిక్తరూపకముగ సామాన్యప్రజలు గలసి యొక కమ్యూనిస్టుసంఘమును పేర నొక సంస్థను, లేవ దీసిరి. ఈ సంఘసంచారము రాత్రిసమయము, ప్లేచ్ఛసంఘ సంచారము, పగటి సమయము. ఇట్లు ప్రతి తాలూకాలో, జరుగుచుండెను. మొత్తమున నుభయసంఘములద్వారా, ప్రజ లకు ధనము, మానము, ప్రాణము నాశనమగునంత విప్లవము ఘోరముగ, నాలుగుమూలలవ్యాపించెను. ఇదియే స్వావారికి జగత్ప్రభువు సూచించిన ఘోరకాలవిపత్తు. ఇదివరకు ఘోర కాలమేదని పరిశ్నించినవారందరు ఇప్పుడు తలవంచుకొని, సాజాత్కరించిన ఘోరాపదలను గాంచుచునే యుండిరి,

ఈ ఘోరవిప్లవము కల్గిన తరువాత ప్రాంతీయమైన ఇరువది గ్రామములవారు తమ తమ వెండి బంగారములను రహించుకొనలేక మూటలు గట్టుకొనివచ్చి ఆశ్రమమున దాచు కొన మొదలిడిరి. వచ్చినవారిని శ్రీ స్వామివారిట్లు హెచ్చరిం చిరి. "నాయనా! మీ ద్రవ్యమును, మీరు మూటకట్టుకొని మీపేర చిట్టి వ్రాసుకొని, మీరే యొకగదిలో, పెట్టుకొని పొండు. ఇచ్చట దాచుకొనుడు! లేదా మానుకొనుడు! ఒకవేళ మీకర్మము మూడి, పోయెనేని మమ్ములనవలదు" అని తెలిపి ఒకగది ప్రత్యేకముగ వచ్చినవారి వెండి బంగార ములకై యాశ్రమమున నేర్పరచి, యొగగిరి. "మీద్రవ్య మును స్వామిదయతో రహింతుము! పిదప మీరు మీద్రవ్య మును గొనిపోవునపుడు మాస్థానమున కేమిచ్చెదరని, నీచ మైన ప్రతిఫలకాంక్షతో నిర్బంధపెట్టక, తాము భగవదధీనులై వారికిగూడ, భగవదధీనస్థితిని భగవన్నామ విశ్వాసమును,

బోధింపుచుందురు. ఇట్లు ప్రాంతీయులందరిది కలసి యొక పుట్టెడు బంగారము, రెండుపుట్లవెండి యాగదిలో యుంచ బడెను- ఆశ్రమమున, అప్పుడు చాలజనము పాణిఖీతితోవచ్చి నిలువ నదియొక పెద్ద గ్రామప్రాయమై యనాథ శరణా లయముగ మారిపోయెను. వచ్చినవారెల్ల శ్లోకముల చేబూని యుచ్చైస్వరముతో భజనచేయుచుండవలెనను విధియుండెను. ఇక యాశ్రమమును అందరు సాక్షాద్భగవదాలయముగ, విశ్వ సించి యానందించు వారుకొందరు. ఆశ్రయముగ నమ్మి రక్షించబడువారు కొందరు. జగద్గురుపదవి నధిష్ఠించిన, శ్రీ స్వామివారిని మనఃపూర్వకముగ, నమ్మువారు కొందరు. ఇట్లు వివిధ జనముండెను. కాని యాశ్రమమును ద్వేషించి ఇచ్చటి వైభవమునుజూచి యోర్వలేక యొకడు రజాకారు సంఘము నుసికొలిపి, ఆశ్రమమును ధ్వంసమొనరింప ప్రయత్నింపుచుం డెను. మరొకడు కమ్యూనిస్టు సంఘమును లేవదీసి యాశ్రమ మునకు భంగపాటు కలిగింప వెంచుచుండెను. ఇట్టివ్యతిరేక పరి స్థితులుకూడ నాశ్రమమున కప్పుడప్పుడప్పుడు కల్గుచునేయుం డును. ఈ సందర్భమున సర్వసమర్థులై, శుద్ధతత్వమూర్తులై, వెలసిన శ్రీ స్వామివారి సంకల్పానుసారము, జగత్ప్రభువి చ్చట, ప్రత్యక్షముగ నిలచి రక్షణకార్యమును దిగ్విజయముగ సాగింపుచుండెను. మిణుగురు, తన స్థితిని, సముద్రపరిస్థితిని సరిగ జూచుకొనక, సముద్రమును గాల్చివేయ యత్నించినట్లు యాశ్రమమును, ద్వేషించు వ్యక్తులుకూడ తమ యసమర్థ తను, మహనీయమూర్తి సర్వసమర్థతను, గుర్తింపక, కపట వ్యూహముల బన్నుచుండిరి. మ్లేచ్ఛసంఘమున కొకడువెళ్ళి ఇట్లు చెప్పెను. "ఆశ్రమమున నంత యన్యాయము జరుగు

చున్నది. పుట్లకొలది ధాన్యము నిలువయున్నది. గడ్డివాముల కాలజెట్టవలెను. మీకు వారేమి విరాళములు, చెల్లించుట లేదు. కావున కాల్వ ప్రయత్నింపుడని లేనిపోనివి బోధింప, తురుష్కులు తమకుశాము పిల్లియులగు దినములు కావున వాని మాటవిని "ఇప్పుడేవెళ్ళి యాశ్రమమును కాలజెట్టుదుమని రజాకార్ల సంఘము కాల్వసిద్ధమై వచ్చును. ఆశ్రమము పాలి మేరకు వచ్చువరకుగూడ దహింపజేయుదుమన్న సంకల్పము దృఢముగనేయుండెను. కాని యాశ్రమస్థానమున కాలిడుట తోడనే వారికి తెలియకయే వారి భావములు మారిపోయెను. అతిథులకు, సైతమాశ్రమమునకు వచ్చినపుడెల్ల, భోజనాది సత్కారములను సమభావముతోపల్పుదురు. భుజించి, వారలు తలంచివచ్చిన పనులను మరచి శ్రీస్వామివారికి నమస్కరించి వెళ్లుదురు. మరియు భక్తితో వారి భిజాపాత్రమున యథోచిత ద్రవ్యమును గూడ సమర్పించుకొనుచుందురు. ఇట్లెన్ని పర్యాయము లాశ్రమమును గాల్చ, రజాకార్లను ప్రేరేపించినను నిచ్చటికి వచ్చువరకున్న దుస్సంకల్పముడిగి, సద్భావముతో సంతసించి వెళ్లుచుందురు. ఇట్లే కమ్యూనిస్టు సంఘముకూడ ఆశ్రమమును దోపిడిచేయింప మరియొకడు ప్రేరేపించుచుండెను. వారుకూడ నిచ్చటికివచ్చి సమయమగునేని భుజింతురు. లేదా వట్టిగనే పోవుచుందురు. కాల్చు ప్రయత్నమూమాత్రము

పూర్తిగ వారి హృదయములో లేకుండెను. ప్రతిదినము శ్రీ స్వామివారికి జగత్ప్రభువు రేపు జరుగబోవు విషయమును రాదగువ్యక్తుల నామములను నేతిరాత్రియే తెలుపును. అట్లే అది తప్పక జరిగితీరును.

ఒకనాడు శ్రీ స్వామివారికిట్లు రఘుణవిషయమగు స్వప్నము కలిగెను. ఏమన ఒక పెద్దభవనము దివ్యనిర్మాణములతో ప్రకాశించుచుండెను. లోపల నొక దేవాలయముకూడ గలదు. పెద్ద రాజభవనముగ, నది కన్పడుచున్నది. ఆసౌధము లోన వీరు ప్రవేశించిరి. దానిలో నొకభాగమున ప్రభువులు కూర్చొనదగిన గొప్ప సింహాసనము అమర్చబడి యున్నవి. మరొకవైపు మహారాణులుండు రాణివాసము తీవిగన్పడుచున్నది. శ్రీ స్వామివారందొకమూల నిలచియుండ, లోపలనుండి మహారాణివైభవముతో వీరియం దమితదయను చూపుచు, నొక దివ్యస్త్రీ వచ్చుచుండెను. ఒక భాగమున నొక పెద్ద సింహాసనమున ప్రభువు కూర్చొనియుండ ప్రభువువైపున రాణి వెళ్ళి యచట నిలచి స్వతంత్రముగ శ్రీ స్వామివారిని ప్రేమతో నిటురమ్మనిసంజ్ఞచేసి ప్రభువుతోనిట్లనెను. "ప్రభూ! ఇదిగో వీడు వచ్చినాడు. వీని రఘుణకొరకై యొకమంచి ఆయుధము నొసగుము! ఎందుకని యుపేక్షింపక తప్పక నీయవలెను." అని యన, ప్రభువిట్లనును. దేవీ! నేనిదివరకే, వాని రఘుణకై ఆయుధము నొసంగితి, నీవు తెల్పకముందే, పవిత్రులు వాటిల్లనీక రక్షించు గొప్పఆయుధమును పంపితివన, రాణి యిట్లనెను. "ప్రభూ! కాదు కాదు. ఇదివరకీనది

కాక ఇప్పుడు క్రొత్తగ నేను చెప్పితిని గాన, తప్పక మీరియ వలెను. అతనియెడ నశ్రద్ధ చేసితిరనికాదు. మరొక నాయుధ ముంచవలెనని కోరుచున్నాను. కావున తప్పక నొసగుడని బలాత్కరింప, "అల్లే పంపుదునని" ప్రభువు సమ్మతింప, మహా రాణి లోపలికి వెళ్లెను. ఇంతలో స్వామివారు మేల్కాంచిరి.

ప్రభువు పంపిన ఆయుధమేదన, విశ్వనాధశర్మ స్వప్న మూలమున తేటపడెనని శ్రీ స్వామివారు తెల్పిరి. ఎట్లన విశ్వనాధశర్మ మేడలోని భాగమునుండి వెలుపలికివచ్చుచుండ శ్రీ పాండురంగస్వామి మందిరమున నల్వురు గొప్ప శరీరము లతో పెద్ద గదలు చేతపట్టుకొని మహావానర రూపములతో నుండిరి. అందరు తమ గదలను క్రిందమోపి, ఒక కాలును మలచి, మోకాలుపైకి తేలునట్లు మరొకకాలును, నిల్పి కూర్చొని పాండురంగప్రభువున కభిముఖులై, కూర్చొనియుం డిరి. ఇంతలో నితడు పాండురంగ మందిరములోనికి తొంగి చూచి యిట్లనెను. అబ్బా! ఈ నల్వురేనా! రక్షణకై వచ్చి నది? ఇంతేనా! యనియడుగ నప్పుడు వారెల్లరొక్కమ్మడిగ నిట్లనిరి. "మమ్ములను ప్రభువు రక్షణకై పంపినాడు. ఇంకను మాసైన్య మాశ్రమమును చుట్టియున్నది. మేము ప్రభుని యాజ్ఞను పాలించు ప్రధానులము. మాలో నొకరున్నను ఈయెల్లదుష్టులను ధ్వంసమొనర్పజాలును. కాని ప్రభువు పంపినాడు కావున వచ్చినామని పలికిరి." దీనినిబట్టి పైనలు గురు ఆంజనేయుడు,సుగ్రీవుడు,అంగదుడు, నలుడు అని నిశ్చ యముగుచున్నది. వీరిలో నొక్కడె సత్యముగ కమ్యూనిస్టు

రజాకార్లను రూపుమాపజాలుననుటలో సందేహములేదు. కాని శ్రీ స్వామివారి విషయమై మహారాణి ప్రభువునకు నొక్కి వక్కాణించిన కారణమున నీ నల్వురు సమర్థులు, వచ్చినారని వీరలే యుత్తమాయుధములని సుస్పష్టమగుచున్నది. ఇట్లఖండ పావనాత్ములకు బద్ధుడగు జగత్ప్రభుని రక్షణ గలచోట నెవ్వనిసంకల్ప మేమిసాగును? ఈపైనవానరబలము వచ్చిన స్వప్నము నలుగురికొకనాడే కలిగెను. వాటినుండి రేపువచ్చెడివారల నామరూపములను గూడ ప్రభువుసూచించుచుండెను. అశ్రమమున కాబోవు ప్రతి విషయమును ఆకాశవాణివలె ప్రభు వందజేయుచున్నాడు. తెల్పిన తెల్లవారి వచ్చినవారిని కనుగొన ప్రభువు సూచించినట్టివారే! సాక్షాజ్జగన్నాథునితో ప్రత్యక్షముగ నేకీభవించి పరమాత్మ విశ్వాసదార్ఢ్యపథమున నధిష్ఠించిన శ్రీవారి నిత్య నూతనములగు, ననుభవ విశేషములను వ్రాయ నాబుద్ధియే కుంఠితమై, దిజ్మాత్రముగ వ్రాయవగుచున్నది.

ఇప్పుడు శ్రీస్వామివారి హృదయ మాశ్రితుల సర్వ రక్షణమును గూర్చి యభిముఖమై యుండెను. కావున జగత్ప్రభువుకూడ తదనుగుణమైన కేళినే సాగించును. భాగవతమున చెప్పినట్లు,

శ్లో॥ సాధవోహృదయం మహ్యం సాధూనాం హృదయం
త్వహం।
మదన్యంతే నజానంతి నాహంతేభ్యోమ నాగపి॥
అతోత్యాత్మచికారస్తే యతస్తం యాతువైభవాన్।
సాధుషుప్రహితంతేజః ప్రహర్తుః కురుతేఽశివమ్॥

సాధువుల హృదయమే, నేను. నాహృదయమే సాధువులు. నాకంటె భిన్నమును వారెరుగరు. వారికంటె భిన్నమును నేనెరుగను. అందువలన భక్తునికి చేసిన యపరాధము ఆత్మాపచారమగును. కావున వానినే శరణుపొందుము! నా తేజస్సు సత్పురుషులలో దాచబడియున్నది. అది భక్తద్రోహి కమంగళ మొనర్చితీరును.

కావున శ్రీస్వామివారి యాత్మతేజః ప్రభావము సాన్నిధ్యమాత్రమున, సామాన్య వ్యక్తులనుకూడ ప్రభావితులజేయుచుండును, కాన నందరు ప్రభువిశ్వాస భరితులై, జపమాలయే యాయుధముగ, గలిగి, దినదినము మృత్యురూపమగు నీమ్లేచ్ఛ విప్లవము నవలీలగ, దాటుచుండిరి. అది యెట్టి ప్రభావమో? వర్ణింపలేము. అప్పుడు సన్నిధి భాగ్య మొందిన వారికెల్లర కనుభూతమే. ఒకనాడొక, కమ్యూనిస్టు దళము వచ్చెను. "ఆ దళనాయకుడు, ఆశ్రమవాసుల బెదరించి, చందాలను లాగవలెనను యభిప్రాయముతో, వచ్చి, మేడ వెనుక భాగమున తన దళములనుంచి లోనికి వార్త నంపెను. అప్పుడు విశ్వనాథశర్మ, ఈశ్వరుడు, ఇద్దరును వెళ్ళిరి. వీరిని గాంచి యా నాయకుడు "మీరు చందా నివ్వవలెనండి! అని యుద్ధబల గర్వముతో బలికెను. అప్పుడు విశ్వనాథశర్మ యిట్లనెను. "మీకు చందా ఎందుకీయవలెను?" ఒక్క కాసైన నీయము. మీరే యంత తినుచున్నారు. బీదల రక్షణకై యని యందురేమో, అటులైన ఇక్కడ యొకమారు నిలిచి చూడుడు! ఎప్పుడు ఎవరువచ్చి ఇక్కడ నేమైనతినుచుండిరో? లేక మేమే యనుభవించు చుంటిమో! మీకేతెలియును.

కావున వీదలకని మీరడిగిన, మేమే యిచ్చుటవారల కన్నము పెట్టుదుము. అందుకై డబ్బు మీకిచ్చుచేల? అని గట్టిగా, వారలముందు పలికిన వాడితఃపూర్వ మొకడును లేడు. అందరు భయపడి, వారడిగిన మాత్రమున, మూరో? ఏబదియో! ఇచ్చి రక్షింప ప్రార్థించుటయేగాని మారు పలికినవారెవ్వరును లేరు. విశ్వనాథశర్మ మాటలకు, కొందరు చాల భయపడు చుండిరి కాని ఇతడు భయపడకుండుటకు, సత్యమయాత్మ భావానందదేవుని, విశ్వసించిన బలమే. ఇతని మాటలకు నాయకు డిట్లనెను. "ఇదుగో! మీరు చాలచాల మాట్లాడు చున్నారు! ఇప్పు డీ యాయుధములతో, చంపుదుమని బెదరింప, విశ్వనాథశర్మ యిట్లనెను. "మీ కాయుధములున్నవని ధైర్యమేమో! మీ యాయుధములు, ఇదిగో! యని యొక ఆముదపుచెట్టు కట్టను చేబట్టి, ఈ కట్ట చేసినంత పనియైనను, చేయజాలవని గట్టిగ పలుకుటతోడనే ఎవ్వరును, మాట్లాడని, ఇతని ధైర్యవాక్యములవిని, ఆ దళము వారి హృదయములు దద్దరిల్లినవి. పిదప నాదళనాయకుడు. ఇంతదూషించిన ఇతనిని "ఒక ధోవతియైన నొసగుమనికోరెను." అది విని సంతోషముగ నతడు "అట్లడిగితిరేని, ఇప్పుడే యిచ్చెదనని" పైనగల ఉత్తరీయమును, కట్టు ధోవతిని అప్పుడే విడచి నాయకున కొసగెను. వెంటనే వారు వెళ్ళిపోయిరి.

ఇట్లు కుమారుని, హృదయాంతరాళమున, నాటిన సంస్కారమింత ప్రబలమై యొప్ప, ప్రభువుతో మేళవించి

యున్న శ్రీ స్వామివారి మహిమ విశేషమింతయని యల్ప బుద్ధి నిర్ణయింపజాలదు.

మరొకనాడు వేరొక కమ్యూనిస్టు నాయకుడు, అక్ర మము స్థానమున కిట్లు తెలిపెను. "మేమేబది మందిమి రాత్రికి రాగలము. మాయందరి కచ్చట భోజనము నేర్పాటు చేయ వలెనని, తెల్ప, ముప్పదిశేర్ల బియ్యమును వండించి తూడ్చిలు గావున, నొక్కొక్కరి కర్ధశేరు బియ్యము చొప్పున, నరువది మందికి సరిపడునట్లు వంటను సిద్ధపరచిరి. అందరు, నిద్రించిన పిదప, మధ్యరాత్రి సమయమువరకు ఏబదిమందిగాక మూట యేబదిమందితో కమ్యూనిస్టు దళము వచ్చెను. చెప్పినకంటె నెక్కువ వచ్చితిమని యానాయకుడే లోలోన లజ్జించుచుం డెను. దౌర్జన్యభావ మేమియులేక, భోజనమునకని వచ్చిన వారివెల్లరిని సత్కరించుటయే మన ధర్మముగదా! యని శ్రీస్వామివారాజ్ఞాపింప, అప్పుడెల్లరుపండుకొని యుండుటచే ఈశ్వరుడు, విశ్వనాథశర్మ, శ్రీ స్వామివారుమాత్రమే, మెల కువతో నుండి, వీరికి వడ్డించుటకు బూనుకొనిరి. అందరి కొక సారిట్లు తెల్పిరి. "నాయనా! మీలో నెవ్వరును మిగులక, ఒకేమారు భుజించుటకురండు" అందరికి సరిపడు వంట సిద్ధ ముగాయున్నది. సంశయింపక భుజింపుడు!" అని వడ్డింప మొద లిడ, మూటయేబది జనము, తృప్తిగ భుజించెను. పిదప నింక యిద్దరి యన్నము మిగిలెను. తిరిగి యాదళమువారు మాలో నిద్దరు మిగిలిరని, వచ్చి తెలుప, ఆ యిద్దరికికూడ, అన్న మిడు టతో వండినపాత్ర కాళీయయ్యెను. ఇట్లు సరిపోవుటకు, జగ త్ప్రభువే పాత్రలో యన్నము నడయము గావించి, అందరిని

తృప్తిపరచె ననుటలో సందేహములేదు. అఖండ విశ్వాస మున్నచోట, ప్రభువిట్టిలీలల నహర్నిశలు, గావింపుచుండును. అందరును వెళ్ళిన పిదప, శ్రీ స్వామివారు, ఎల్లర కీ విషయ మును తెలిపి, స్వామి దయా వైభవమును హృదయమున, మననము చేసికొని యానందించిరి. మ్లేచ్ఛ విప్లవ సందర్భమున నిత్యమొక విచిత్రముగ, సాగిన స్వామి లీలాఘటన లనంత ముగ నున్నవని, శ్రీ స్వామివారే తెలుప, అట్టి యనంత ఘట నలు, వ్రాయ నా యత్యల్పమతి నెంతకు సరిపోవును?

ఇప్పటిలో మరొక స్మరణీయమగు, నద్భుత ఘట్టము జరిగెను. ఈ ఘటనలన్ని యఖండ భావసౌధమున జేరియున్న భావానంద దేవుని యాత్మ నైగ నిగ్యముతో, కలిన దివ్య కళలే యగును. ఇపుడాశ్రమమున నొక పెద్దపులి విరివిగ సంచరించుచుండెను. ఆ వ్యాఘ్రముకూడ నైజమగు, తామస స్వభావమును, సత్త్వకళాసంపన్నమగు ఆశ్రమమున బరుప నెంచి వచ్చును. కాని మహాశక్తిభరితమగు స్థానమున, క్రౌర్య జ్వాలను, పారక, తిరిగి పోవుచుండెను. ఒకనాడావ్యాఘ్రము వచ్చి యెట్టకేలకొక దూడమెడను, నోటగరచుకొని పోయెను. ఇంతవరకు శ్రీస్వామివారి సంకల్పము వ్యాఘ్ర విషయమున నుదాసీనముగ నుండెను. ఈ దూడను పట్టిన పిదప, యొక్క మారు దాని క్రూరత్వ విమోచనకు, శుద్ధ సంకల్ప రేఖను చుట్టివేసిరి.

ఆనాటి రాత్రి శ్రీ స్వామివారికి స్వప్నము "వీరు మఠమునుండి లోపలికి వచ్చుచుండ, నచ్చట నొకవటవృక్షము

కలదు. వృక్షమూలమున, నొక మంచము వేసికొని, జగజ్జ
నని యగు రుక్మిణీదేవితోకూడ, జగత్ప్రభువందు కూర్చొని,
కార్య నిర్వహణకై శ్రమపడుచున్నట్లు, శ్రీ స్వామివారికి
పాఠాత్కరించిరి. అప్పుడు, వారినిగాంచి, శ్రీస్వామివారు,
ఆతురత, నమ్రత, ప్రేమనుట్టిపడ వారలగూర్చి యిట్లనెను.
"ప్రభూ! మీరిరువు రింతచలిలో, ఇచ్చట కూర్చున్నారు.
ఇదేమివింత! లోనికి రండు! పోయిగ లోన కూర్చొనవచ్చు
నుగదా! ఇంత శ్రమమికేల? అనియన, ప్రభువు, స్వాతంత్ర్య
ప్రేమలతో, చూపుడువ్రేలు నిలబెట్టి యిట్లనెను. "లోపలకు
రమ్మందువుకాని, మరి పులి రాకుండ యెవరు, రక్షించు
ననుకొంటివి? అని యనుచుండ నింతలో మేల్కాంచిరి. పిదప
హారూడను వదలి పులివెళ్లిపోయెననువార్త శ్రీస్వామివారికి
తెలియవచ్చెను. దూడకూడ జీవించియుండెను. అప్పటినుండి
యాపులి ఆశ్రమము మీదుగా చుట్టుప్రక్క గ్రామములకు,
పోవుచున్నది. ప్రతిదినము మాయూరికి వచ్చెను. మాయూ
రికి వచ్చెనని వార్తలు వినబడెను. కాని యాశ్రమము లోనికి
పూర్వమువలె, వచ్చుటలేదు. ఇప్పటికి సంవత్సరములు పులి
యాశ్రమ సీమను త్రొక్కలేదు. జగత్ప్రభువు, శ్రీస్వామి
వారి సంకల్పమును గ్రహించి వెంటనే దానిని నేరవేర్చు
చుండెను. ఈ ప్రకారముగ నిత్య విచిత్ర లీలలు నడచుచుం
డెను. గజాకార్లు, కమ్యూనిస్టులు పరస్పర విరోధులుగదా!

ఏక్కడైనను, ఒకడు వచ్చినవార్త మరొకనికి తెలిపినంతమాత్ర మున ఆ గ్రామస్థులను "మీరు వారినెందుకు రానిచ్చితిరి? వారికి స్థాన మెట్లిచ్చితిరి? అని యా గ్రామస్థులను, ఉభయ సంఘములుకూడ హింసించుచుందురు. ఇక వాశ్రమమున ఒక సంఘము వచ్చి, వెనుకభాగమునుండి చాటిన వెంటనే మరొక సంఘము, ముందరిభాగమునుండి వచ్చును. వారల కీ విష యము తెలిసినను, ఆశ్రమ వాసులపై కనీసము, కనులెర్ర జేయు సామర్థ్యమైనను, వారలలో లేకుండెను. ఉభయ సంఘీ యులు చల్లగావచ్చి, తేనీరు మొదలగు వానిని గ్రహించి తమ తమ దారిన వెళ్ళుచుందురు. ఇక యాశ్రమమున వీరి యభి ప్రాయము, రెండు సంఘములయెడ సమానమై యుండును. అన్నము మొదలైన భోజన పదార్థముల వారు కోరినప్పు డతిథి ధర్మముగా వారల కందింపు చుండుట మనకు కర్త వ్యము. "ఎవ్వరిని దూషింపవలదు. మరియు భూషింపను వలదు" అని శ్రీస్వామివారి సత్యసంకల్పము. భాగవతము కూడ నిట్లు చెప్పుచున్నది.

శ్లో॥ పరస్వభావ కర్మాణి నప్రశంసేన్న గర్హయేత్
విశ్వమేకాత్మ కంపశ్యన్ ప్రకృత్యా పురుషేణచ
పరస్వ భావకర్మాణి యఃప్రశంసతి నిందతి
స ఆశుభ్రశ్యతే స్వార్థా దసత్యభినివేశతః ॥

భా 11-28-2

(పరుల స్వభావమును, కర్మములను, ప్రశంసించకూడదు. నిందింపను తగదు. సర్వప్రపంచమును త్రిగుణాత్మక మనో ప్రకృతి ననునరించి లేక సచ్చిన్మయ పదార్థమువనుసరించి యైనను ఏకరూపముగ మహనీయుడు చూడవలెను.)

పరుల స్వభావమును, కర్మములను 'చెడ్డవ'ని యెవడు నిందించునో లేక 'మంచివ'ని ప్రశంసించునో వాడవశ్యము స్వపదార్థమునుండి యసద్వస్తువు నభిమానించుట వలన భ్రష్టు డగును.

కావున శ్రీ స్వామివారి సమరస పరమాత్మానిన్నులై యుండుటచేత పరుల మంచి చెడుగుల నభిమానింపక ద్వేషిం పరు, మరియు భూషింపరుహూడ. తన సమరసమైన సత్యసంక ల్పము నఖండాల పాలించుటకు పవిత్ర పరివారముహూడ నేర్పరి ప్రవర్తింపుచుండును. వీనికి దగిన నిదర్శనములు పరశ్శతముగ నీ సమయమున ప్రభావాన్వితములుగా సాహిత్యం రింపు చున్నవి.

ఇప్పుడు, రేషన్ (అనగా నాహార పదార్థమును సంకోచ పఱచి 'యింతధరకు నిచ్చటనే యమ్మవలె' నను నియమ కాలము) వచ్చెను. ఈ సమయమున శర్కర, గోధుమలు, బియ్యము, మొదలగు వానిపై ప్రభుత్వశాసన ముండెను. నెలనెలకు ప్రతి వ్యక్తికి నియత ప్రకారముగ వస్తువు లభింపు చుండును. ఈపద్ధతిగ సామాన్య సంసారులు నతి కిష్టముగ వస్తువును సరిబుచ్చుకుందురు.,

కాని, విశాలముగ శర్కర మొదలగునవి కావలసివచ్చిన శ్రమలు జరుగుచుండెను, ఈ సమయములో నాశ్రమమున నాషాఢియుత్సవము వచ్చెను. ఇచ్చట నేయుత్సవము జరుగ నప్పుడే వందలజనమునకు సరిపోవు పదార్థము కావలసియుండును. ఇక యుత్సవసమయమున వేలజనమునకు సరిపోవు వస్తు సమృద్ధియుండినగాని యుత్సవము నెరవేరదు. వైవస్తువులకొరకు చాల ప్రయాసము జరుగుచుండెను. 'వస్తువులు లభించుట కింతశ్రమయగుచున్నద, ని యుత్సవమును మానుట, గాని' చేయబడు నుత్సవము క్లుప్తముగా చేయవలె, నని శ్రీ స్వామివారికి సంకోచము కలనైన కల్గకుండును. మరింత యిప్పుడు శ్రీ స్వామివారి సంకల్పము సత్యనియతితో విశాలమై, పవిత్రోద్దేశభరితమై, "యెంత కాదగియుండునో? అంతయు జరిగితీరవలయు"ననియే దృఢవిశ్వాస భరితముగా మున్ముందు సాగిపోవుచుండెను. వస్తుసామగ్రియంతయు నుత్సవమునకు సిద్ధపరచిరి. కాని యొక శర్కరమాత్రము విరివిగ లభింపకుండెను. అందుకని ప్రసిద్ధముగ లభించుకొన్ని స్థలములకు మొదలేలెల్పిరి. డబ్బుకూడ పంపిరి. వారలు తప్పక "దశమినాటికే లెచ్చెద"మని లెల్పిరి. శ్రీ స్వామివారుజరుపు నాషాఢియుత్సవము దశమినా డారంభమై యేకాదశీ ద్వాదశీ దినములలో వేలజనముతో మరింత కోలాహలముగ సాగును. ఈ యేకాదశివఱకు రావలసిన వస్తువులన్ని చేరియుండవలెను.

ఆ శర్కర యేకాదశినాటి యుదయమువరకు వచ్చిన నుప యోగపడు, నని యాశ్రమమున వీరు తలచియుండిరి. ఇక యేకాదశినాడు వేలకొలదిజనము రాసాగెను. ఇంతవఱకు పంచదారరాలేదు. ఇదివరకాశ్రమమున శ్రీ స్వామివారు వాడుకొనుటకు, ప్రత్యేకముగ నొక చిన్న మరచెంబులో మాత్రము పంచదార యుండెను. ఆశ్రమమున నింతే శర్కర కలదు. ఇక యందరు వచ్చిరి. వచ్చినవారెల్లరికి (టీ) పోయ వలసినయుండును, అందుకని· తేనీరు సిద్ధపరచుచు పంచదార యెట్లని శ్రీ నర్సమాంబ దగ్గరకు, చేయువారు వచ్చిరి. అప్పుడు శ్రీ నర్సమాంబ స్వామిని స్మరించి యాచెంబునుండి వచ్చినవారికి పంచదార నిడుట మొదలిడెను. కొన్నిపర్యాయ ములు తండోపతండములుగా వచ్చిన జనమునకు తప్పక తేనీరు నొసగవలెను. కావున దానిని సిద్ధము చేయుచునేయుండిరి. వచ్చినవారికి నిచ్చుచుండిరి. ఇన్ని వేల జనమునకు కాదగినంత పంచదారను జనమువచ్చినప్పుడెల్ల యాచెంబునుండి శ్రీ నర్స మాంబ యిడుచునేయుండెను. ఆ కలశమునుండి యిన్ని మణు గుల పంచదార వచ్చుచున్న విషయము దృఢముగ విశ్వసించి శర్కరనిడుచున్న నా నర్సమాంబయే యెరుగును. సాటియై యఱయ సత్యసంకల్పముతో మఱమున నలరారుచున్న శ్రీ స్వామివారి హృదయమే, యెరుంగును. ద్రౌపదీదేవికి వలు వలు నఱయముగా త్యాగమొనర్చిన ప్రభువు, ఇప్పుడు పంచ దారను కూడ నాకలశమున నఱయముగ జాలుకారించు జగన్నాథుడే యెరుగును. ఈవిధగము రాత్రి పదిగంటలవఱకు ఏకాదశీదినమున తేనీరు సల్పువారు పంచదారకు వచ్చుచుండ, శ్రీ నర్సమాంబ ఆకలశమునుండి శర్కరాప్రవాహము

సాగింపుచునే యుండెను. వచ్చినవారవిచ్చిన్నముగ తేనీరు చార్చిపుచునేయున్నారు. అంతరాత్రికి జగదేకపురమునుండి తీసుకరాదగిన పంచదారవచ్చెను. ఆ పంచదార వచ్చుటతోడనే యిచ్చట కలశమునుండి వచ్చు శర్కరాప్రవాహము పూర్తి నాగిపోయెను. మానవప్రయత్న సిద్ధమగు వస్తువునుజూచి యీశ్వరీయముగవచ్చు వస్తునిరోధము కల్గెను ఇట్లు కావలసిన ప్రతివస్తువుకూడ లభించని సమయమున నన్నియు లభించి యే కొరతలేక యఖండముగ ఆషాఢీయుత్సవము కొనసాగెను. ఇట్లు ప్రభావమయ మగు ఘటనలు నీ దినములలో శ్రీస్వామి వారి శుద్ధ సంకల్ప కళలై మిగుల నద్భుతముగ కానవచ్చుచున్నవి.

మరొక ఆషాఢి యుత్సవమువచ్చెను. ఈ సందర్భమున నాశ్రమ ప్రాంతమున చుట్టుపట్టున వెచ్చటను నీరు లేకుండెను. ఉత్సవమునకు వేలజనము వచ్చునుగదా అట్టి సమయమున సామాన్యులు నీసంవత్సరము 'నీరెట్లు నీరెట్లు? అని యాందోళన పడుచుండిరి. ఈ విషయము శ్రీ స్వామివారికి తెలిసెను. వారొక్కమారు రాబోవుజనము త్రాగు నీటినిగూర్చి శుద్ధసంకల్పమేది సల్పిరో? కాని యేకాదశి యుదయమునుండి వచ్చు వేలజనమునకు, స్నానపానాది కృత్యముల కన్నిటికి వొక బావినుండి యవిచ్ఛిన్నము జలము రాసాగెను. ఈబావి తోటలోనున్నది. ఇంతకుపూర్వము తోడవలె, నని యనుకొనిరి కాని యీ బావిని తోడ తటస్థించలేదు. దాని యడుగు ప్రదేశమపుడు చూపరులకు కన్పడుచునే యున్నది. ఒక్కొక్కనకూడ మున్న వీలులేని జలమున్నది. ఇక యేకాదశి

ద్వాదశీ దినములలో జలమునుతోడిన కొలది యొక బొక్కెన మున్ను జలము మాత్రము గోచరించుచుండెను. నీరెంత తోడినను తిరిగి యొక బొక్కెనమున్ను జలము అందు నిల్వయున్నట్లు గన్పించుచుండెను. వచ్చిన జనమెల్ల ద్వాదశినాటి రాత్రివరకు వెళ్ళిపోయెను. ఇక యపుడు పైనజెప్పినబావిలో బొక్కెనవేయగా నది మున్ను నీరైనను లేకుండెను. బొక్కెన నగమున్నకైన నీరు రాకుండెను. ఈ బావి పదియైదు గజముల లోతున్నది. జలము దెచ్చు బ్రాహ్మణ గణములోని యొక వ్యక్తి కూపసమీపమునకు వెళ్లెను. కాలు జారెనో? ఏమో? కాని హఠాత్తుగ పైనుండి బావిలోనికి కూలెను. ఇచ్చటి బావులకు దరులు కఠినముగనే యుండును. ఇతనికి పడునప్పుడు ఒక దరి యొరచినను శరీర చర్మము నూడదీసినట్లగును. కాని యాశ్రమ సీమలో మన దివ్యపురుషుని సంకల్పచ్ఛత్ర మేజీవునకు నిసుమంతయైన బాధ కల్గనీయక కాపాడుచుండెను కాన యాబ్రాహ్మణునకు లేశమైన బాధకూడ కల్గలేదు. అంత పైనుండి బావిలోబడి చక్కగా దండమువలె నిలచెను. పిదప నొక క్షాటి సహాయముతో సులభముగ పైకివచ్చెను. ఈ ఘటన కందఱి కాశ్చర్యమే కల్గించెను. ఈదృశ్యము వచ్చిన వారెల్లరు ప్రత్యక్షముగ గాంచిరి. ఇట్లు పుష్పకవిమాన ప్రభావమువలె నాషాధీయత్సవమున వేలజనమునకు నీరు కొఱతను తీర్చినది. "శ్రీ స్వామిచారి దివ్య సంకల్ప ప్రభావమే. యాకూపమున నింత నీరు నుద్భవింపజేసె"నని విస్పష్టమగుచున్నది. కూపపతియైన వ్యక్తి రవ్వంతయైన వంతయైనగల్గక రక్షింపబడుట ఇంతజనమునకు అవిచ్ఛిన్నజలమందుట ఇవి రెండును చూపరులకు బ్రహ్మానందమును పరమాశ్చర్యమును

గొల్పెను. శ్రీస్వామివారును అపార ప్రభుదయా పరవశులై వెలసిరి.

ఇట్లద్భుత ప్రభావ మయఘట్టములతో ఘోరమగు మ్లేచ్ఛకాలమున నాశ్రయించిన వారలను రక్షింపుచు నాశ్రమ మున జగత్ప్రభువుతో మేళవించి యవలీలగా శ్రీస్వామివారు కాలము బుచ్చుచుండిరి.

—: అఘటిత ఘటనము :—

ఒకమారు గడియారముచెడిపోయి నడువకుండెను. అం దరు దీనిని భాగ్యనగరమునకు బంపిన నచ్చట బాగుచేయబడు, నని యనుచుండ, శ్రీ స్వామివారామాటలువిని విచిత్రముగ సంకల్ప మిట్లు నల్పిరి. సర్వసమర్థుడగు ప్రభువు హృదయ ములనెడు గడియారములను సిద్ధపఱచి సవరింపుచుండును గదా-'సామాన్యమైన గడియారమును కూడ నెందుకు సవరిం పడు"అని యనుకొనిరి. కావున "నీ గడియారమును బాగు జేయుటకై యొక యల్మారిలో మూడుదినము లుంచవల యును. మూడవవాడు మూడున్నరగంటలకు వచ్చుటిమండి గడియారము దీయవలెను. ఈ మధ్యన నెవ్వరు తల్పుదీసియై నను చూడరాద"ని చెప్పిరి. అట్లే దగ్గరనున్నవారొనరించిరి. మూడుదినముల గడువై నపిదప స్వామివారు చెల్పినసమయ మునకే యల్మారినుండి గడియారమును దీసిచూడ, చక్కగ సవరించినట్లు కన్పడుచుండెను. అప్పటినుండి బాగుగ నాగడి యారము సమయముదప్పక తిరిగి చెడిపోక యెంతోకాలము

నడచెను. ఈ వింతగని యందరు నమితాద్భుతమున నోలలా డిరి. చూడుడు. దివ్యపురుషుల సంకల్పమహిమను మానవ బుద్ధి కందని దుష్కరములగు కార్యములనైన తృటిలో చేసి వేయును. ఇట్టి యఘటిత ఘటనలు వీరి జీవితమున నెన్నో కాననగును.

ఒకనా డొక యూరినుండి గ్రామాధికారి వచ్చెను. అతని గ్రామ మాశ్రమమునకు మూడుమైళ్ళ దూరమున గలదు. ఈ గ్రామము దామరకుంట. ఇచ్చట చాల కలరా వ్యాధి చెలరేగి యనేక జనులు మరణించుచుండిరి. గ్రామదేవ తలకు జేయదగిన సేవలెన్ని సల్పిన నేమియు దగ్గకుండుట చేత నా గ్రామాధికారి కెటుదోచక మహనీయ ప్రభతో నల రారు శ్రీ స్వామివారిదగ్గరకు వచ్చెను. శ్రీవారంతర్ముఖులై భగవత్ప్రేమ పరమార్థమాత్రమున నుందురని, సామాన్య లెట్లు గ్రహింతురు. వారలు కేవల మేదో యొక మాహాత్మ్య ముగలవారని, మాత్రమే గ్రహించియుందురు. కావున గ్రామాధికారికూడ నిట్టిదృష్టితో మూఢమైన విశ్వాసముతో వచ్చి శ్రీ స్వామివారికి నమస్కరించి నిలచెను. వాడు వచ్చిన నతని యదృష్టము చాలగొప్పది. ఏలన:- శ్రీ స్వామివారు లౌకికమగు నిట్టి వ్యాధి నివారణము, సంతానాదులుగల్గ, ప్రసాదము, గ్రహోద్యాటనము, మొదలగు కార్యముల నెర వేర్చ సంకల్ప మెన్నడు సల్పరు. అట్టి ఘటాంగరంగమే యిచ్చటలేదు. కాని మహాత్ముల నకారణసిద్ధి కరుణ ప్రసరించి నప్పుడు సిద్ధించని దుష్కరకార్య మేదియుండును? భాగవతము కూడ నిట్లే చెప్పెను.

శ్లో॥ దుస్సహాంకిన్ను సాధూనాం దుష్కరం కిం మహాత్మనాం
కిమకార్యం కదర్యాణాం దుర్దర్షం కిం ధృతాత్మనాం॥

సాధుపురుషులకు సహింపరాని దేముండును? మహాత్ములకు చేయరాని గొప్పకార్యమే మిగలదు? పాపాత్ములకు సల్పరాని దుష్కార్య మేమిగలుగును? ధైర్యశాలురకు భేదింపరాని దేమి కన్పడును? అన్నట్లు శ్రీస్వామివారు తలచినపుడు సిద్ధింపని ఘనకార్యముండునా? కావున వచ్చినగ్రామాధికారిని "నాయనా! అంత శ్రమమేనా?" యని శ్రీవారు ప్రశ్నింప నతడిట్లనెను. "స్వామీ! మా గ్రామమున గత్తర చెలరేగి చాలజనము మృత్యువు పాలనబడుచున్నది. దానికి మేము జేయదగిన వెన్ని జేసినను కలరా నివారింపబడుటలేదు. అందుకనియే మిమ్ములను జేరితిని. మీ రేదైన ననుగ్రహించి యొసగితిరేని యీ బాధ తొలగును,నను కొండంత ఆశతో వచ్చితిని. ఇక మీదయ"అని నమ్రతతో నమస్కరించెను. అప్పటి సమయ మెంతపావనమో? అంతేకాక మహాత్ములకు లోకకులయెడ సంకల్పమేపోదు, ఒకవేళ వా శుభసంకల్పము పోయెనేని యప్పుడే యతనికి శుభసంపద కల్గితీరును. ఇంతలో నెవరో పుష్పములుదెచ్చి స్వామివారిముందుంచి నమస్కరించిరి. అప్పుడు శ్రీ స్వామివా రైదు పుష్పములను చేతదీసికొని యా వచ్చిన గ్రామాధికారి నిటురమ్మనిపిలచి తన శుద్ధ సంకల్ప మంత్రము నా పుష్పములలో జొనిపి యిట్లనిరి.

"వాయనా ! ఇక మీ గ్రామబాధ సంపూర్ణముగ శమించును. ఇప్పటినుండి యెవడును మీ యూరిలో మరణింపడు. కలరా పూర్తిగ శమించిపోవును" అని యీపుష్పములతని చేతనొసగి కరుణాదృష్టితో "నిక పోవచ్చు"నని యన నతడు పుష్ప ప్రసాదము గైకొని శ్రీవారికి నమస్కరించి వారుడివినమాటలు విశ్వసించి తనయూరికి జేరెను, పుష్పములను తనయింటిలో భద్రముగ దేవతనువలె స్థాపించి నమస్కరించెను. నాటినుండి యొక్కడును 'చచ్చె' నను మాటలేక గత్తర సంపూర్ణముగ శమించెను. చూడుడు గ్రామమున పుష్పములు జేరినంతమాత్రమున మహాత్ముని సంకల్పామృతము గత్తర, యనువహ్ని జ్వాలను సులభముగ ప్రమింగివేసి శాంతికళను వెదజల్లెను. అయిదుపుష్పములు తీవ్రాస్త్రములవలె గత్తరనెంత వేధించెనో? వేధింపబడిన గత్తరయే యెరుగును. ఇట్లగుటకేమైన 'మంత్ర' మని యందురేమో ? కాదు, మంత్రములకే మహనీయుల శుద్ధసంకల్పము చేవ గల్గించును. ఇందు సందేహమే లేదు. కావున మహాపురుషుల సంకల్పముల కేమంత్రములు కావల యును? ఈ ఘటనమిట్లు జరిగెనని యనుభవించిన వ్యక్తియే కారే తెలిసెను. ఇట్లఘటితఘటనలతో నాశ్రమమున శ్రీ స్వామివా రాశ్రితులను కరుణాదృష్టితో సదోధ లొనరించి యుద్ధరింపుచునుండిరి.

మరొకనాడు శ్రీ స్వామివారు మఠముముందు మంచము మీద పడుకొని యుండిరి. మధ్యరాత్రి దాటిపోయెను. వారు నిద్రలోనేయుండ, శ్రీస్వామివారికిట్లు ధ్వనివచ్చెను. "మృత్యువువచ్చె. మృత్యువువచ్చె. మృత్యువు వచ్చె" నని పెద్ద ధ్వనితో

నాకాశవాణి వచింప నా ధ్వనికి తిరిగి యంత ధ్వనితో వీరిట్లు ప్రత్యుత్తరము బల్కిరి, వచ్చిన వచ్చుగాక మృత్యువున కిచ్చట భయపడు వాడెవడు? వచ్చినయెడ రానిమ్ము చత్తునను కొనువాడే భయపడును." అని ప్రతిధ్వని నిచ్చి యింతలో మేల్కొని యిట్లనుకొనుచుండిరి. "ఏమో మృత్యువు వచ్చెనని ధ్వనివచ్చెను. ఆ మృత్యువేరూపమున వచ్చునో? పరికింప' మని యనుకొనుచుండునంత పైనుండి 'భళ్' అని యొకటి, వీరి మంచమున పడినట్లు గోచరించెను. శ్రీస్వామివారు పడు కొని యుండియే యిట్లనుకొనుండిరి. 'యేదో మంచమున పడినట్టి చప్పుడయ్యెను, అదేమిటో చూడుము' మరొక వీరి లోని మనోవృత్తి యిట్లనెను, "ఏమి పడినను నీకేమి? చూచు చెందులకు? చూడ నబులాటపడి చూడకుము" అని యన మొదటి మనోవృత్తి తిరిగి యిట్లనెను. 'చూచినచో నీసొత్తేమి పోవును? అదేదో చూచి పడుకొనుట మంచిదికాదా? ఇంత మాత్రమున నీకేమి శ్రమ గల్గును. పడుకొనియే. త్వరగా చూడుము" అని మొక్కి యుద్బోధింప 'సరి యయ్లైనచూతు' నని పడుకొనియే తన పక్కనున్న కరదీపిక (ట్యార్చిలైట్) వేసి పాదములవైపు శ్రీస్వామివారు చూచిరి. చూడ, నొక పెద్ద కప్పంతతేలు, వీరికాళ్ళకు దగ్గరగా పడియున్నది. అప్పుడు దానిని పరికించి యాశ్చర్యపడి యిట్లనిరి. "ఓహో? ప్రభువు మృత్యువువచ్చె"నని సూచించిన దిందులకేకదా. ఇదియే మృత్యురూపమై వచ్చుచున్నదని పరమ కరుణతో ముమ్మారు తెల్పెను. "ప్రభూ! ఏమి నీయమిత కరుణ, ఇంత పట్టింపుతో వృశ్చికవేధనుండికూడ తప్పించుకొనుచున్నావు."అని స్వామి

దయ కాశ్చర్యపడి కప్పుగుడ్డతో మంచముమీద నక్లేపడుకొని యుండిరి. నేను 'కదలినచో చానికి కదలిక, కల్గు, నని యోచించి కదలక యుండిరి. అప్పుడర్ధరాత్రి సమయము కాబట్టి యెవ్వరులేరు. కాని శ్రీ నర్సమాంబ కొంచెము దూరమున పడుకొని యుండెను. తానె తీసివేయ, చానికి కదలిక కల్గును కాన, వీలులేదు, కావున శ్రీ స్వామివారు ప్రక్కలోనున్న మృదువైన బూర్గుదూది మెత్తను దీసిరి. "ఇక దీనిని తేలుపై యుంచినచో చానికి బాధకాదు, నాకును కాదు. మరియు తేలు కదలను కదలదు. ఇట్లైన బాగుండు" నని సర్వభూతహితైషి బుద్ధితో యోచించి యా దిండును తేలుపై వేసి యక్లే చెయ్యినిపెట్టి యుంచిరి. అప్పుడు కొద్ది దూరమున నున్న శ్రీనర్సమాంబను, "నర్సమ్మ! నర్సమ్మ!" యని రెండుమార్లు పిలువ శ్రీ నర్సమాంబ లేచివచ్చెను. పిదప వామెకాతేలు విషయమంత శ్రీస్వామివారు తెల్పి యొక పెద్దగుడ్డతో తీసుకొని పొమ్మ"న వామె పెద్ద కట్టుచీరను దెచ్చి నిలువ, వారు మెల్లగా తానుంచిన దిండును తీసిరి. తేలునుజూచి యాశ్చర్యపడి శ్రీ నర్సమాంబ తిన్నగ వాగుడ్డతో నదిమి పట్టుకొని దూరముగ చానిని వదలివేసెను. ఇట్లు జగత్ప్రభువు శ్రీవారి వెనువెంట సంచరింపుచు వేఖాధ కలుగనీయక తనదయాచ్ఛత్రము జాపి సంతతము రక్షింపుచుండెను. భక్తియపార కృపారసము జిమ్ము చిదభిన్నదివ్యాత్మకథిన్నులై పరప్రేమార్ద్ర హృదయులై యనన్యముగ శ్రీ స్వామివారి నిత్య నూతన నిదర్శనముల నిట్లనుభవింపుచుండిరి. వచ్చిన ఆశ్రిత జనమునకు గీతలోని భగవానుని ప్రేమ బాధ్యతో

నిర్భరమగు దయాభావమును ఈశ్లోకమును వ్యాఖ్యానింపుచు ప్రభురఋణమును ప్రభురఋణకై జీవులకుండదగిన పాత్రతను సముల్లాసముగ ప్రతి బాలునకు సుబోధమగునట్లు మధురవాణి తో బోధింపుచుండిరి.

శ్లో॥ అనన్యాశ్చింతయం తోమాం యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥

ఎవరు ప్రభువునుండి యన్యకర్మ మాచరింపక ఇతర దేవత నాశ్రయింపక, చివఱ కితరవస్తువునైన ముఖ్యవృత్తితో బట్టక యనన్యులై వేరుపడరో, పరిచితోట నన్నే లక్ష్యముగ దలచి యుపాసింతురో నిరంతరము ఓర నీరములవలె ప్రభువు తో కలిసి యున్నవారల యోగము (యిదివరకు లభించని సుఖము) క్షేమము (లభించినదానిని చెడకుండ కాపాడుట) ఈ రెండును పరిభువు మహాకరుణతో మోసితీరును. పై యోగక్షేమములు దప్ప నిక ప్రపంచమున వేరే సంపద లేనేలేదు. కావున ఆరెంటిని నాభక్తులయెడ నేనేబాధ్యత వహించి చేకూర్తు"నని ప్రభువు ముక్తకంఠముగా చెప్పుచుండ నన్యనాశ్రయింప దగిన జీవున కేలయుండును? ఒకకథనుకూడ అనన్యభక్తుని స్వామి రక్షించినట్లుచెప్పి శ్రీ స్వామివారు బోధింపుచుందురు. వేరు కథలేల? శ్రీ స్వామివా రనన్యముగ ప్రభువును చింతించి యుపాసింపుచుండి రని అట్టివారివి పరమకరుణతో నెట్టి సమయమున నేదియవసరమో దానిని ప్రభువే గుర్తించి ఘటింపజేసె, నని యిర్వురు నిచ్చటనే కన్పడుచున్నారు. కాని పరిభువు పైపనన్యమైయున్నభక్తుని దివ్యభావ

మెట్టిదో ? ఆభక్తునివై పఖండదయాదృష్టి గురిపించు ప్రభుభావ మెట్టిదో ? యని రెండు నవర్ణ్యములే.

—: ఒక సద్విషయ నిర్ణయము :—

శ్రీ స్వామివారు నికింద్రాబాదులో మండిరి. ఎచ్చట నున్నను తమభావతరంగములలో నఖండానంతానంద రూపుడగు శ్రీకృష్ణప్రభు తత్త్వామృతమునే వీరుతెల్సుకొని గ్రోలి ప్రసాదము, నఖిలపించిన పిపాసులకు పంచిపెట్టుచుందురు. అందువలన రాధాకృష్ణులు తత్త్వవిషయమై యద్వైత సమ్మత మగు నేకత్వమునకు భంగము రాదగదు. ఇందు రాధాదేవికి శ్రీకృష్ణ తత్వము సేవ్యము శ్రీకృష్ణ ప్రభువునకు రాధా దేవి సేవిని. ఈ యుభయులకు మూర్తి సన్నివేశములో నేకత్వ మెట్లుండవచ్చును ? అని సూక్ష్మముగ నిట్లు నిమర్శించు కొనుచుండ, శ్రీ స్వామివారి ముందు శ్రీకృష్ణప్రభువు అర్ధశరీరమున రాధాదేవి నిమిడ్చుకొని సాక్షాత్కరించెను. అపుడు శ్రీకృష్ణప్రభువు మందహాసముతో శ్రీవారిని పరికింపుచు నిట్లనెను. "నాయనా ! ఇదుగో నేనర్ధనారీశ్వరుడను. మూర్తి సంస్థానములో నేనిట్లుందును. ఇప్పుడు నన్నెటువైపు శ్రీకృష్ణుడందువు. ఎటువైపు కాదందువు. కావున నరూప సరూప దశలో కూడ రాధాకృష్ణ తత్త్వము విభాగానర్హమై యుండును" అని యిట్లు దెల్పితిరోహితుడయ్యెను. 'అప్పుడఖండ కరుణతో తనకు గల్గిన సంశయమును ప్రభువు దృశ్యరూపమున వచ్చి తొలగించె'నని శ్రీ స్వామివారు ప్రభుదయను మాటి మాటికి దలచుకొని యానందించిరి.

ఈ విషయము నొక మూర్తితోనే రాధాకృష్ణ రూపముల సన్నివేశ పఱచి చూపి యిప్పుడు తిరిగి ప్రభువు ఒక మూర్తి యిర్వురి ప్రత్యేక రూపముగమారి చూపించదలచెను. కావున శ్రీ స్వామివారిముందు ప్రభువొక పరిచితపురుషుడుగా వచ్చి తొలుత ప్రకటమయ్యెను. ఆ పురుషుని శ్రీవారు పరీక్షించి చూచుచుండ, నంతలోనే యా పురుషుని పక్కన నా పురుషుడే స్త్రీ రూపమున మార్పొంది నిలచెను. శ్రీస్వామివారా రెండుమూర్తులను, అవయవములలో నేమియుమార్పు లేక యా పురుషుడే స్త్రీవేషమున మారి, పాడవైన వెంట్రుకలు, చేత గాజులు. నుదుట తిలకము, ఇట్లు స్త్రీ చిహ్నములతో నున్న పురుషుడు, పురుషలక్షణములుగల పురుషుడు, నీ యిర్వురి నాశ్చర్యముగ చూచుచు నిట్లనిరి.

"అదుగో? ఆడిపురుషుడు, మొగపురుషుడు? మీరు మహా విచిత్రముగ నున్నార"ని యనుచు వింతబడుచున్న శ్రీవారి నాయిద్దరు మందహాసముతో పరికింపుచు నంతర్ధాన మయిరి. పిదప శ్రీ స్వామివారు పరీక్షుచూపిన రూప సన్నివేశముల నిట్లన్వయించుకొనిరి. ఈ రెండు విగ్రహములు, కలిసియొకటే తత్త్వమనుటను విస్పష్టముగ ప్రతిపాదింపుచున్నవి. పై యర్ధనారీశ్వర మూర్తిలో 'నొక విగ్రహములోనే రెండు తత్త్వము లిమిడియున్నవ,ను విషయము స్పష్టపడెను. ఇప్పుడు వేర్వేరుగ మూర్తులున్నను రెంటికిగల యవయవ సన్నివేశమేకరూపమున నున్నట్లు 'తత్త్వమొకటే భేదములేద'ను విషయ నిర్ణయమును ప్రభువు చూపెనని ధృవపడిరి. ఇదేవిషయమిట్లు శ్రీవారు బోధింపుచుందురు. 'రాధాకృష్ణులలో నేకత్వ

ము వెక్కుఠితుల కలదు. రాధయనిన కృష్ణుడు కృష్ణుడనిన రాధ. రాధలేక కృష్ణునకు భావనమేలేదు. కృష్ణుడు లేక రాధకునికియేలేదు. చంద్రుడు వచ్చెను, అనినప్పుడు వెన్నెల కూడ వచ్చెనా? అని యడుగుదురా? వెన్నెల పరిసరించెను, అనినప్పుడు చంద్రుడుకూడ నుదయించెనా? అనిప్రశ్నింతురా? చంద్ర చంద్రికలను వేరుపరుప జాలనట్లు రాధాకృష్ణ యుగళ మును ప్రత్యేకింపరాదు. ప్రత్యేకనామముల నుచ్చరించినను, వేర్వేరురూపముల భాసిల్లినను, రాధాకృష్ణులలోని చిదేకర సమయ తత్త్వమును మాత్రమెన్నడును వేరుపరుపజాలము. సరూపదళలోనున్న చంద్ర చంద్రికలను నామరూప వ్యవహా రము ప్రత్యేకముగ నున్నను వేర్వేరు జేయరానట్లు అనిర్వా చ్యాద్భుతరూపులగు రాధాకృష్ణ మూర్తులకు సరూపదళలో కూడి నణుమాత్రమైన విభాగము జేయరాదు. రాధాకృష్ణ తత్వ మిట్లపూర్వమగు నేకతత్త్వమే, యని బహుభంగుల విపు లముగ బోధించిరి.

—: ప క్ష వా త ము :—

శ్రీ స్వామివారికి అదినుండి యుదరమున శూలబాధ యుండెడిది. అది క్రమముగ పరిణామశూలయై పొట్టలో గర్భకోశమున పుండు గల్గించెను. ఈ బాధతోడనే యవస్థ అరుగుచుండెను. మరియొకటి అత్యగ్ని, యనుపేర వ్యాధి యుండెను. ఇది చెలరేగినప్పుడు శరీరమంత గొప్ప జ్వాలలు గల్గించును. ఈ జ్వాలలతో "అ అంత్రములు గాలు

చున్నవి. మాడు చున్నవ,ని బాధపడు చుందురు. ఇందులో నేకాంశమైనను మనము భరింపలేము. ఎవరికెంత ప్రేమయున్నను చూచుచు కూర్చొన వలసినదేకాని రోగ ముల యెడ కూడ వీరి విషయమై మానవ ప్రయత్నము గ్రుడ్డి గవ్వంతయు సాగకుండెను. ఒకనాడు వీరత్యగ్ని బాధతో తల్లడిలుచుండ, నొక శిష్యుడు ప్రేమతో నిట్ల నెను. "అయ్యో! ప్రభూ! మీరింత బాధపడుచుండ, చూడవలసి వచ్చెనుగదా. ఈ బాధానుభవ కారణమగు కర్మను నాకు కొంత పంచివేసి యొసగిన యెడల నేను కొంత ననుభవింతును," 'ఇటెన వారి కించుక బాధతప్పు గదా' యని జాలిగా ప్రార్థించి శ్రీస్వామివారి మంచము దగ్గర పడుకొనెను. అతని స్వప్నమున నొక నామధారి పురు షుడు వచ్చి యిట్లనెను. 'అరె! నీవు వాని బాధ తగ్గవలె' నను ప్రేమతో నట్లనుచుంటివేకాని, యాకర్మమున నేకాంశ మైన నీవనుభవింపజాలవు. వాడే యీకర్మ ననుభవించు సమ ర్థుడు. నీవు వానిపైగల ప్రేమతో విలపింతువుకాని నీకుశక్తి లేదురా." అని యన నతడిట్లనెను. "ఎందుకయ్యా! తప్పక యనుభవించెదను. ఒకసారి మీరు చూడుడు" అని యన నా పురుషుడు "సరి. నీకే తెలియును ఇదిగో! వాడనుభవించు కర్మలో పదారవవంతు కర్మభాగము నీ కర్పింపుచున్నాన"ని

చేతితో స్వామివారి కర్మానుభవిని యితనికంటించినట్లు చేసినవెంటనే ఇతడు "ఓఓ చచ్చితిని చచ్చితిని భరింపలేను అయ్యా! తొలగింపుము తొలగింపుము,ని విలపింప వాపురుషుడు నవ్వి, "నేను చెప్పలేదా! నీకనుభవించు సామర్థ్యము లేదురా" యని యన 'నుభవించెదనంటివి. ఇప్పుడు తెలిసెనా"యని యా కర్మమును తొలగించెను. తిరిగి స్వస్థత పొందెను. ఈ స్వప్నము నితడే తెల్ప నందఱు కాశ్చర్య మయ్యెను. ఇట్లు శ్రీవారి కర్మానుభవ సామర్థ్య మెంతదో బుద్ధి కందదు. సర్వసమరులుకావున గొప్పగొప్ప కర్మముల నుభవింపుచుండిరి.

ఒకప్పుడు మేము 'ఇట్లెందుకు స్వామీ! ఇంత కర్మానుభవము గల్గించు కారణమేమి? యని యడుగ సముల్లాసముగ మన్నప్పుడిట్లు శ్రీస్వామివారు తెల్పిరి. "నాంయనా! జగత్ప్రభు వమిత కరుణతో నీకర్మముల నుభవింప జేయుచున్నాడు. ఎందుకన :- పునర్జన్మము వలదు. ఇక నిస్థానము వేరుటయనియేకద! మనకోరిక. యిట్లయినపుడు ప్రభువు కొన్ని జన్మము లెత్తి యా జన్మములలో నుభవింపదగిన కర్మములన్ని కొలది కొలదిగా నీజన్మమునే చరితార్థమొనర్చి కర్మ నిశ్శేషావము జరిగెను. ఇక యేమియు లేవు" అనిపించి తన ధామమునకు గొనిపోవ ప్రభువిట్లు జేయుచున్నాడు. ఇట్లు జేయ సమర్థుడెవడు? ఎవడింత దయాళువు? ఎవడింత యుక్తిశాలి? కావున ప్రభువు సల్పు విధానము లన్నియు, ప్రేమ భరితములై, క్షేమమయములై యుండును. వానిని బిడ్డడు పాత్రుడై నమ్రతతో నుభవ

వింప వలెను. వానిని కాదని ప్రతీకార చింతను పూనుకొను టయె యవలఱణ"మని యిట్లు సత్యాభిప్రాయమును వెల్ల డించుచుండిరి. మహా పురుషులకు శత్రు మిత్రములలో సమ భావముండును. కావున శత్రు మిత్ర గణము వీరిని సమముగా జేరుచుండును. అట్లే వీరిదృష్టి భోగములందు, రోగము లందు, సమమై యుండును గావున రెండును వీరిని జేరు కొను చున్నవి. యెన్ని జేరినను యెన్ని పోయినను కూర్చున్న పీఠము మహాయోగపీఠముకాన నన్నిట, శ్రీ స్వామివారు లీలగా మెలగుచుండిరి.

మ్లేచ్ఛ విప్లవము గడచిన తర్వాత సర్వధారినామ సంవత్సరాశ్వీజమాసము (1948 సెప్టెంబర్)లో పక్షవాతము శ్రీ స్వామివారిని జేరెను. ఈ వ్యాధి వచ్చినప్పుడు తీవ్ర రూపముతో వచ్చెను. దీనినిజూచిన వారెల్లరుకూడ "శ్రీ స్వామివారి కీ వ్యాధిన నేదియో యొక యంగవైకల్యము గల్గునకదా. కొందలికి సంభాషించు వీలైన లేని నాలుకపై వాతము నిలచి పోవును. వీరికికూడ నావిముధముగ నేదైన నవయవ వికారము వాటిల్లునేమో ? యని యనుకొనుచు భయపడుచుండిరి. కాని పక్షవాతము వచ్చి కొలదిదినములకే పూర్తిగ తొలగిపోయెను. అప్పటినుండి తిరుగరాని పరిస్థితి మాత్ర మేర్పడెను. తిరుగుట, కూడ బహిర్భిళకు దండము నూతగొని వెళ్ళునంత మాత్రముండెను. ఇక చేతుల వ్యా ముగ నుపయోగింపదగిన పనులలో భుజంచుట మొదలగు వానికి వీలుగా నుపయోగపడుచుండెను, మాటలాడుటకు

లేశమైన ప్రతిబంధముకూడ వాల్మీకంటలేదు. నవాజముగ వచ్చినవారికి విరివిగా బోధలు సల్పుచుండిరి. శంకరాజ్ఞతో మంచముమీద మాత్రము కూర్చొని యుండుట తటస్థించెను. ఇంతే. పక్షవాతము వలన శ్రీవారికి గల్గిన ప్రతిబంధకపరిస్థితి.

పక్షవాతము వచ్చికూడ శ్రీవారిట్లుండుటందర కాశ్చర్యమే. ఇట్టి పక్షవాతానుభవము. వైద్యులకు, పక్షవాతమనుభవించిన వారికి, యెవ్వరికినిలేదు. ప్రతి పరిస్థితికూడ వీరిలో నలౌకికముగనే గోచరించును. కాని లౌకిక సహజానుభవ మార్గమే వీరిలో కానకాదు. ఇట్లున్నను శ్రీస్వామి వారి హృదయభావ ప్రవాహము దివ్యాతి దివ్య పరమాత్మ విషయ తరంగములలో చేలుచు, ఆ తరంగములలో చిన్మయ ప్రభువును క్రీడింపజేయుచు, నా సమయమందున్న సన్నిహిత వ్యక్తులకా దివ్యభావ కళలను బట్టింపుచు, వ్యాధిలేనివారివలె. సముల్లాసముగ నుందురు. ఇట్లు జరుగ శ్రీ స్వామివారికి భావ గంభీరమగు విశాలముగ కల్గిన నొక స్వప్నము వీరి యనుభవ లీలలను చాటుచున్నది.

ఆ స్వప్న మెట్లన:— శ్రీవారొక విశాలారణ్యమున నుందురు. అరణ్యమున కుత్తర భాగమున నున్నతమైన పర్వతములు అత్యున్నతమైన మరికొన్ని శైలములు కానవచ్చుచున్నవి, ఆయున్నత పర్వతములకు దక్షిణదిశలో వరుసగా నిమ్నానిమ్న ప్రదేశములు కన్పడుచున్నవి. కొన్ని సామాన్య వృక్షములు పచ్చని గుబురుగల ప్రదేశములు ప్రకృతి రమణీయమైన దృశ్యములు శ్రీవారికి కన్పడుచున్నవి. పర్వ

తములకు కొంత దవ్వున మధ్యాంతరాళమున జలపూర్ణమైన బావియుండెను. దీర్ఘమగు వాఖావిదగ్గర అంతకుపూర్వమెవ్వరునులేరు. హఠాత్తుగ వారాబావిలో పడినట్లయ్యెను. వెంటనే యొక బ్రాహ్మణ వేషధారి, కనక కుండలములు, చెవుల ప్రకాశింప, విలక్షణ తేజస్వియై, వీరికగుపడెను. ఆ విప్రునిగాంచి శ్రీ స్వామివారు "ఓహో! వీరునమ్ను బావినుండి దేల్చుటకే యిచ్చటికి వచ్చినట్లున్నదని" యనుకొనుసంత, విప్రుడు కృపాస్నిగ్ధ వదనుడై బావిలో పడిన వీరిదగ్గరకు వచ్చి తన చేతులతో శ్రీస్వామివారిని లెవనెత్తి, జలమునకు జానడెత్తున, వారిని నిలుప, నొకచేతిని క్రిందిభాగమున జేర్చి, మరొకచేతిని, పై వజ్రస్థలభాగమునజేర్చి, పట్టుకొని, యొడ్డున గూర్చొనెను, శ్రీస్వామివారు కొంతసేపటి వరకు, తనట్లు నీటిపైన, నిల్చుటగాంచి యా విప్రునితో నిట్లనుచుండిరి. "స్వామీ! మీరు నన్ను నీటిమీద నట్లే నిల్పితిరి! పూర్తిగ పైభాగమునకు లేపరెందుకు? లేపదలచిన, పూర్తిగ లేపవెత్తుడని" యన ఆతడిట్లనెను. "నాయనా; నేను నిన్ను, నీట మునుగనీయక, బాధ కలుగకుండునట్లు పట్టుకొని యున్నానుగద."యని యన శ్రీస్వామివారిట్లనిరి' "శ్రమయేలగాదు? స్వామీ! నీటిమీద పడుకొనియున్న నాకు, కాలుసేతులాడించరాపు. ఇటునటు మెలగరాదు. ఇంత నిర్బంధముగ నున్నపుడు శ్రమయేలగాదు? అని యన నావిప్రుడిట్లనెను. "వేనేమి జేయుదును నాయనా! నీవనుభవింపదగిన కర్మమున్నది కావున నిట్లుంచవలసి వచ్చెను. కాని, నీకుమాత్రము బాధ కలుగనీక, నేనిట్లే నిన్ను పట్టుకొని యుందును. ఇంక నీకేమి భయము? అని యిట్లు పలుకుచు,

వీరిని పట్టుకొని యుండునంతలో పడుకొనియున్న శ్రీస్వామి వారి పాదములపైపున, కొలది దూరమున నొక భూభ్రుని వలె నున్న వ్యక్తి, నిండుగ ఫలముల నింపుకొనిన గంపను మోసికొనివచ్చి నిలచెను. ఆఫలముల తెచ్చినవాడు. శ్రీస్వామి వారినిజూచి, "అయ్యా! మీకొఱకే యీపండ్లను తెచ్చితినన, వారిట్లనిరి. "అరే! నాకు పండ్లెందుకురా! పండ్లువల దేమి వలదు. పోపొమ్మన" నాభూద్రుడు "కాదయ్యా! మీకొరకే తెచ్చితిని. మీకీయక నేనెట్లు పోవుదును? కావున, మీరీపండ్లను తప్పక గ్రహింపవలెనని" బలుక, శ్రీస్వామివారు కోపముతో "ఱే! నాకవసరములేనిపండ్లు నాకే యిచ్చెదనని వదరుచున్నావు. నాకీ ఫలములతో నవసరమే లేదు. పో! పో! నాకండ్లెదుటనే నిలువకుమని"యన నాభూద్రుడు, నేనెచ్చటికి పోవుదును? పోనేపోను. నీకై పండ్లనుదెచ్చి యీయక నేనెటకు పోవుదును?"అని నిలచినవాడల్లకూర్చొనెను. అపుడు శ్రీవారు మిగుల కోపించి, "ఓరీ! ఎంతచెప్పినను వినక, అల్లే కూర్చుంటివి. పోదువా, లేదా, యని పడుకొనియున్నవాని, కాలునుజాపి, తన్నబోయిరి. ఈకాలికతడందక దూరమున నుండుటవలన దెబ్బతగలక పోవుటచేత, నాభూద్రుడు, పకపక నవ్వి యల్లే కూర్చొనెను. శ్రీస్వామిని పట్టుకొనిన విప్రుడు గూడ, వీరిచేష్టలగాంచి ముసిముసినవ్వులు నవ్వుచుండెను. ఈయిద్దరిని శ్రీ స్వామివారు గాంచి యిట్లనుకొనిరి. ఏరే! వాడు, పోనిచో పోకుండునుగాక! వాకై తే ఆ పండ్లవసరము లేదు. కూర్చొనినవాడు, తనకే వేసటపుట్టి వెళ్ళిపోయెను" అని యనుకొని వల్లే నీటిమీద పడుకొనియుండిరి. ఇట్లు కొంత కాల మాస్వప్నమున జరిగినట్లు గోచరించి యంత నొక్క-

మారు శ్రీ స్వామివారికి మైకము గప్పినట్లయ్యెను. ఈమైక ముతో ప్రపంచము నెల్లమరచి యెవరున్నది వీరికి జ్ఞప్తిసే లేకుండెను. కొలదిసేపటికా మైకము విప్పెను. మైకము విప్పుటతోడనే యాబావియొడ్డున నిలచియుండిరి. అంత శ్రీ స్వామివారటు నిటు చూడసాగిరి ఎవ్వరు కన్పడుటలేదు. నలువైపుల వీరిట్లాశ్చర్యముగ జూచుచుండిరి. ఏ మి వింతయిది ? బావిలోనున్న నే నొడ్డున కెట్లు జేరితిని ? నన్ను పట్టుకొనియున్న పురుషుడేడి ? ఇంతకు పండ్లగంపతో కూర్చొ నిన కూర్దుడును లేడు ? నాకు కూడ శరీరమున నిఁచుక తేలికయున్నట్లు గోచరింపుచున్నది. ఏది ? నడచిచూతునా ?" అని నాల్గడుగులు గబగబ వేసిరి. ఓహో ? ఇదేమి విచిత్రము? వచ్చిన పడవాత లక్షణము లేవియులేవు. శరీరముకూడ బలకర ముగ కన్పడుచున్నది. పరిస్థితి యంత నెంత విచిత్రముగ మారెను ? ఇదియంతయు జగత్ప్రభు కరుణయే"యని నీటిలో నన్ను పరిభువుగా కెవరు రక్షించిరి. ఫలముల గంపతో వచ్చిన వాడుకూడ స్వామి ప్రేరితుడయ్యె, వచ్చియుండును. నన్ను ప్రభువు నీటిలోనుండదగిన కర్మమున్నంతవరకు రక్షించి యిపు డారోగ్యమొనగూర్చి వెళ్ళిపోయెను. అపారమగు జగత్ప్రభు దయకు మేరనేమని జూపజాలుదును. ఇక యీ కారడవిలో నాకేమిపని ? అదుగో ! అటువైపున మున్నతమగు పర్వత ప్రాంతములు కన్పడుచున్నవి. అచ్చటికేగి హాయిగనుందును." అని యిట్లు లోలోన నద్భుతపడి యుత్తరప్రదేశముల వైపున కున్నత పర్వతముల వైభాగములకు నడచుచు 'చట్ చట్' అని పాదుకలు ధ్వనిగొల్ప పోయిపోయి, కొండలవైభాగమున జేరిరి. అచ్చట విశాలమగు నొక వేదిక వేయబడినట్లున్నది.

అగద్దియను వీరుగాంచి "అహా! యీ గద్దె యెంతందముగ నున్నది. ఇచ్చట నిల్లెవ్వరు వేసిరో? చాల సంస్కరింపబడి యానందముగ నున్న"దని యా వేదికమీద నిలచి, చుట్టు పరికించుచుండ, జగత్ప్రభు రచితమగు ప్రకృతి సౌందర్యము శ్రీవారికి దివ్యదివ్య భావములను ప్రసాదింపుచుండెను, అందమైన వృక్షములు, ఫలములతో నేల కొంగి వచ్చినవారికి వినయముగ నాహార మిడుచున్నట్లున్నవి. కొన్ని వృక్షములు, ఘుమఘుమ పరిమళములను గ్రుమ్మరింపుచు, వికసించిన పూలగుత్తులతో స్వాగతమిడుచున్నట్లు, కన్పడుచున్నవి. వీరున్నంతకు పైభాగమున నున్నతోన్నత పర్వత శిఖరములు, శ్రీవారికి కన్పడుచున్నవి. కాని యచ్చటికి వెళ్ళదగిన యోగ్యత లేదు. అందువలన వీరిచ్చటనే యుండుటకు కుతూహల పడుచుండిరి.

ఇంతలో క్రిందిప్రదేశమునుండి వీరున్నచోటికి పరిచిత వ్యక్తి రూపమున, విప్రవేషధారియై ప్రభువు వచ్చుచుండెను. ఆ పురుషునిచేత నీలవర్ణమగు రెండు కల్వపూవులు కన్పడుచున్నవి. కాని "యతడిచ్చునో? లేదో? నాకుమాత్రము వానికొఱకు వాంఛ పొడముచున్నది. నే నెట్లడుగవలెనని వీరు చూచుచుండిరి. అంత నా బ్రాహ్మణుడు శ్రీవారినే సమీపింపుచుండెను. వీరు "నాదగ్గరకే వచ్చుచున్నాడ"నియనుకొనుచుండ, రానేవచ్చెను. అతనిని గాంచి శ్రీస్వామివారు "అయనా! నీ వెచ్చటినుండి వచ్చితివి? నీచేతగల పుష్పములెచ్చటివి?" అని యడుగ నా పురుషుడిట్లనెను. "స్వామీ! మీకొఱకే యీ పుష్పములు తెచ్చి మీ కిచ్చిపోవుదునని వచ్చి

తిని" అనిన, శ్రీ స్వామివారు "ఆహా! అట్లైన నొసగుము." అని యన సంతోషముగ విప్రుడా పుష్పముల పీరికొసంగెను. ఆ పువ్వులను చేతగొని శ్రీ స్వామివారు కన్నుల కలదుకొని యాపుష్పముల శోభను మహా గౌరవముగ పరికింపుచు నిట్లను కొనుచుండిరి "అబ్బా? యీ సుమము లెంత మనోహరముగ నున్నవి? ఇంద్రనీల మణికాంతులను గుమ్మరింపుచున్నవి. పవిత్రమైన లక్షణములతో నలరారుచున్నవి. ఇంతటి శుద్ధ నీల కళల నెచ్చటను గాంచలేదు, మనోజ్ఞ వైభవములో నున్నవి. ఒకవైపు, భగవన్నిర్మిత ప్రకృతి కళాసౌందర్య సముద్రము, మరొకవైపు దుర్గమగాహమగు నున్నతోన్నత శైలములు, క్రిందివైపు నిమ్నాతినిమ్నమైన నిల్వరాని ఘోరారణ్యము, వీనినన్నిటిని పరికింపుచు దేని నంటక యమితానంద మనుభవింప నిది యెంత తేజోవంతమగు ప్రదేశము. ఇచ్చట గూర్చొన మృదువేదిక, నాయున్కికి సర్వథా శ్రేయస్కరముగ మున్నద"ని శ్రీ స్వామివారు సంతోషింపుచునే మేల్కాంచిరి. ఇంత దీర్ఘమగు స్వప్నము శ్రీస్వామివారి యమితానంద లక్ష్యప్రాప్తికని విమర్శతో జూడ తేటపడుచున్నది.

ఆ యరణ్యము, జీవుని కర్మభోగ స్థానమగు సంసారము. ఆకన్నడు క్రిందికింది భూభాగములు కేవలదుష్కర్మాను భవశీలములగు తిర్యగాది జీవుల భోగస్థానము. దీని కంటె పైస్థానమున వేదికపై నీరుండుట ఉత్తమోత్తమ కారణ పురుషుల జన్మస్థానము. ఆజావినీటిలోపడుట, జీవుని కర్మానుభవరూపము ఆ నీటి నంటనీక ముట్టనీక రక్షించిన పురుషుడు, జీవునిచే నాశ్రయింపబడిన ఈశ్వరునికరుణా పూర్ణ

కర్తవ్య నిదర్శనము నీటిపైతేలి నీటినంటక కర్మమనుభవించుట, సంసారమునంటక, జీవన్ముక్తుడైన పురుషుని, ప్రారబ్ధ కర్మానుభవ నిదర్శనము. తీరముమీదికి జేరి, తేలికగా మన్న పర్వతములపై ప్రయాణము, ప్రారబ్ధకర్మానుభవ సమాప్తిలో జీవుడు స్వతంత్రుడై, యత్యున్నతమగు దివ్యధామప్రయాణము కైవల్య (పదారోహణము,) పండ్లగంపతో వచ్చిన కూడుని ఫలదానము, విరక్తులై భోగములను కాలదన్ను మహాత్ములకు భోగవైభవములు తమంతటవియే మహాత్ముల పాలబడుట, ఉన్నతప్రదేశమున శ్రీవారు నిల్చి యచ్చటి దైవిక సౌందర్యమును పరికించి యానందించుట, శ్రీ స్వామి వారికి అదినుండి పరమలక్ష్యమైన స్థానమైయొప్పిన, అవందమయ చిద్వైభవ పూర్ణమగు చిన్మయస్థానము. అచ్చటనే యుండుటకు నిర్ణయమొందుట, ఇవ చ్యుతిలేని దివ్యస్థితిలో ప్రతిష్ఠ పొందుట యగును. పిదప కల్పపూవుల దెచ్చిన పురుషోత్తముడు, దివ్యనీలములగు నా రెండు కల్పపువ్వుల నొసంగుట, ఛాందోగ్యమున ప్రతిపాదింపబడిన "శ్యామాచ్ఛబలం ప్రపద్యే, శబలాచ్ఛ్యామంప్రపద్యే" అని శ్రుతి ప్రతిపాదితార్థరూపమై, పరమతత్త్వస్వరూపమై మహామహా యోగిగమ్యమై చిదేకరసఘనరూపమగు శ్యామరూపమై, శ్రీ శ్రీ స్వామివారి శ్రైకల్యమై యలరారిన రాధాకృష్ణ పరదేవతాయుగళము ప్రాప్తించు, వని నాయత్యల్పమతికి దోచుచున్నదని పైస్వప్నాభిప్రాయమును వ్రాసి శ్రీవారిముందు వినిపింప వారు "యథార్థమైన అభిప్రాయమే యిది" యని సంతోషించిరి. ఇట్లపూర్వ గంభీర ఘటనలతో నద్భుతవిలక్షణముగా శ్రీ స్వామి వారి జీవితమున నిత్యనూతన విశేషములు తరచుగా కాన

వచ్చుచుండెను. పైస్వప్నము శ్రీవారికేగాక శ్రీవారి విషయమై వారిశిష్యుడగు నొకవ్యక్తికికూడ గల్గెను, ఇందుమూలమున "శ్రీవారికి పైసారాంశము సత్యాతిసత్యముగ తప్పక యను వర్తించున"ని దృఢమగుచున్నది.

ఇక యీ స్వప్నమైన పిదప నెన్ని వ్యాధులున్నను, అన్నిట విలక్షణముగ వానినంటక యుపాధికర్మానుభవము, ఉపాధిసాక్షికి స్వతంత్రస్థితి ఈరెంటిని బహు విచిత్రముగ నమళ వింపుచుండిరి. కావున పక్షవాతము శ్రీవారికి వచ్చినను అంగ వైకల్యము నేమికల్గింపక, వచ్చినపుడెల్ల కొండవలె వచ్చి మంచుమాది రెగిరిపోవుచుండును. రోగముకూడ తనయొక్క పైజకుంఠితత్వము పీఠిదగ్గరకు వచ్చినప్పుడు వదలి ప్రవర్తించు చుండెను. శ్రీస్వామివారు సముల్లాసముగ నున్నప్పుడు, "రోగ ములు నాకు మిత్రములైయున్నవి. ఇవినా కుపయోగమును కూడ సల్పుచున్నవ"ని పల్కుచు, వానిని నాకు దయతో ప్రభువు ప్రసాదించెను. ఎట్లన:-నాల్గువ్యాధులు సింహములవలె నున్నవి. ఒకటి పక్షవాతము. రెండవది పెద్దనొప్పి. మూడవది గర్భకోశమున వ్రణము. నాల్గవది బ్లెడ్ ప్రెషర్ (రక్తసంచల నము). ఇట్లు శరీరమున వ్యాధి చతుష్టయము, నెలకొని యున్నది.

వైరోగములు మిత్రములై యెట్లుపకరించుచున్నవో వానినిట్లు శ్రీవారన్వయించి తెల్పిరి. "రక్తసంచలనమను వ్యాధి (బ్లెడ్ ప్రెషర్) వేనెక్కువ సంభావించవలద"ని నాకు వాగ్నియమము సల్పుచున్నది. పెద్దనొప్పియను వ్యాధి,

వివిధంగా ఘనపదార్థముల దినరాదని నియతాహారస్థితిని విధించుచున్నది. గర్భకోశవ్రణము, పుల్పు మొదలగు ఖార లవణ పదార్థములు, "రాజసగుణాభివృద్ధి కారణముల"ని వానికి నన్ను లోబడనీయక కాపలా జేయుచున్నది. "వాతకర పదార్థములు, తామసగుణ వర్ధనములని వానిజోలికి జనసీయక పథ్యాతము నన్ను రక్షింపుచున్నది. ఇట్లన్నియు నాకుపకారము సల్పుచుండ, "నివియేల చాపరించె"నని వానిపై మనకు ద్వేషమెందుకు ? అదియుగాక ప్రభువు కరుణతో సమకూర్చిన మంచి పరిస్థితిని ముగిపెముతో ననుభవింపవచ్చునుకాని చెడ్డ పరిస్థితి ఘటించినప్పుడు ప్రభువునకు విముఖుడు కాదగునా ? దయతో ప్రభువుకూడ రోగమూలమున నేపనులకు, నాటంక పఱచుటలేదు. అవయవములకు, నిదుగో ! అవశ్యకర్తవ్యకార్యములకు దగిన చేవను ప్రసాదించెను. అమితముగ నేదియుం చేయరాదని యొకపరిమితిని కల్పించెను.

బహిర్దిశాద్యవశ్యకార్యములకు, కాళ్ళకుబలము, తినుట, మొదలగు వానికి చేతులకుచేవ, శరీరధారణకుదగిన ఆహార గ్రహణసామర్థ్యము, పొట్టకు, సంఘాషింప దగినస్థితి, నోటికి ఇట్లవశ్యముగ కాదగినవానికి ప్రభువు బలమును చేకూర్చెను:- గీతలోని శవవాక్యమున కనుగుణముగ దయతో నన్నుమార్చుకొనెను.

"శారీరం కేవలం కర్మకుర్వన్నాప్నోతి కిల్బిషమ్"

కేవలము శరీరసంబంధ కర్మముల మాత్రమును జేయు జీవన్ముక్తుడు పాపము నొందడు. అట్లే నన్ను మార్చుకొని

పైరసవాద్యవయవములతో, తనసేవనుకూడ సాగింపదేయు చుండెను. ఇంతటి దయామయమైన ప్రభువిధానముల నేల సేవగించుకొనవలెను?" అని యిట్లు తనకున్న రోగముల విషయమై సామరస్యముతో, సమన్వయ పఱచుకొని చెప్పుచుండెను.

ఇప్పట్లో శ్రీవారికిగల వ్యాధులవిషయమై జగత్ప్రభువొక ప్రదర్శనము జూపెను. ఆ ప్రదర్శనములు, వ్యాధులెంతటివి? అను ప్రశ్నకు సమాధానమైయున్నవి. వ్యాధ్యనుభవమున శ్రీస్వామివారు, పడుకొనియుండ స్వప్నమున ప్రభువు గోచరించి యిట్లు చూపెను.

"ఒక పురుషుడొక పెట్టెను తీసుకొనివచ్చెను. పెట్టెకు నలువైపుల అద్దము లమర్పబడియుండుటచే, అంతున్న వస్తువులు, స్పష్టముగ కన్పడునట్లుండెను. అందునాలుగు సర్పములుండెను. ఆ పురుషుడీపెట్టెను జూపుచు స్వామివారితో నిట్లనెను. "నాయవా! ఇటుజూడుము! ఇందు నాలుగు సర్పములున్నవిగదా! వీటిలో నొకటి మూరెడునర పొడవుతో నున్నదిదియే, నీకు పెద్దనొప్పి రూపమగు వ్యాధియైయున్నది. ఇంతకు కొంచెము చిన్నగ సన్నగ కన్పడు సర్పరూపము పక్షవాతరూపవ్యాధిగనున్నది. మరొకటిబుసబుసలాడుసర్పము ఇదియే నీకు గర్భకోశమున వ్రణరూపమైయున్నది. చివరది జానెడు పొడవుతోనుండి చెంగునచెగురుచున్న చెడుగు నీకు (బ్లెడ్ ప్రెషర్) రక్తభ్రమణరూప వ్యాధియైయున్నది, ఈనాలుగు సర్పములు వ్యాధిరూపములు. ఇందులో నెగురుచున్న

చిన్నసర్పము మాత్రము నమ్మశానిది. దీనిచెప్పుడు కనిపెట్టు చువే యుండవలయును గాని అన్నిటిలో చిన్నదిమాత్రము మిగుల వికటమైనదని గుర్తించి దీనియెడ యెక్కువగా దృష్టి యుంచవలెను.

అని చెప్పి ప్రభువంతర్ధానుడయ్యెను. అప్పుడు శ్రీస్వామివారు మేల్కాంచి యిట్లనుకొనిరి. "ప్రభువు, కరుణతో వ్యాధివిషయముల పొచ్చరించి వానియెడ నుండదగిన స్థితిని గూడ తెల్పెనుగదా! అని సంతోషించుచుండిరి. విచిత్రముగ వ్యాధుల తారతమ్యములిట్లు నిర్ణయించుట ప్రభువునకే తగునని నిర్ధరులైరి.

ఇటీవల నొక్కసారి శ్రీస్వామివారికి మిగుల వ్యాధి పెరిగెను. అప్పుడు వీరిని శికింద్రాబాదుకు తీసుకొనిపోయిరి. అచ్చట నొక పెద్దడాక్టర్ (సివిల్ సర్జన్) వీరిచికిత్సకై పూనుకొనెను. బాగుగ పరీక్షించి కేవల పటువాతముకొరకు నౌషధములు వాడగా కొంతవరకా వాతముతగ్గి కడుపులోనివ్రణము చెలరేగెను. "అదియెంత ఉన్నదని పరీక్షించుటకై (ఎక్స్) ఫోటోను) తీసిచూడ, నప్పటికి చారెడు వెడల్పుకన్న నెక్కువగా వ్రణపరిణామము ప్రత్యక్షమయ్యెను. పరీక్షించి చూచిన డాక్టర్ కుయింతటిపుండునకు దగినమందు నాలోచించి యీయశక్తిలేకపోయెను. ఎందుకనగా:- నాల్గువ్యాధులొకచోట కేంద్రీకరించి యున్నవారికి ఒక వ్యాధికౌషధమిచ్చినచో మరొక వ్యాధి వృద్ధికి దోహదమగును. కావున నౌషధములు మంచివే యైనను తగిన పాళముతో నన్నిటికి సరిపోవునట్లు కుదిరింప

జాలిన సూక్ష్మాతి సూక్ష్మవిజ్ఞానము వారలకెట్లుండును? మరి కొందరు (సివిల్ సర్జన్లే) వీరిని పరీక్షించి నాల్గువ్యాధుల గమనించి యాలోచించి చివరకు బుద్ధికందక "యీవ్యాధులకు చికిత్స జరుగుట, దుష్కరము. దేవుడే యీరోగములకు తగిన వాడ"ని తమ యశక్తతను స్పష్టముగ వెల్లడించుకొనిరి. తుద కొక పెద్దడాక్టర్ తన యావద్బుద్ధి నుపయోగించి నాల్గురక ముల చూర్ణరూపములైన మందులను కలిపి యిచ్చుచుండ తక్కాలమున పెరిగిన శ్రీవారివ్యాధి ఇర్వదిరెండు దినము లకు తగ్గెను. తిరిగి శ్రీ స్వామివారాశ్రమమునకు జేరిరి. పిదప కొలదిదినములకే మరల నావ్యాధి హఠాత్తుగ పెరిగెను. అప్పుడు శ్రీవారు డాక్టరిడిన నాల్గురకముల మందులను ఒక్కొకదాని నెంత కల్పవలెన,ని ప్రభువు నడుగుచు ప్రభువు చెప్పినంత మందుల నన్నిటిని కలిపి వాడుకొనుచుండ రెండు న్నరదినములకే వ్యాధి పూర్తిగతగ్గెను. జగత్ప్రభువు కుదిరించిన నౌషధ మేళన పరిమాణమునకు వైద్యులు కుదిరించిన నౌషధమేళన పరిమాణమునకు చాల భేదము గోచరించెను. శ్రీస్వామివారు జగత్ప్రభువుతో నేకీభవించి యన్యోన్య విజ్ఞాన కళలతో కుదిరింపదగిన సూక్ష్మాతి సూక్ష్మమగు నౌషధమేళన పద్ధతి స్థూల సామాన్య దృష్టిగల యాడాక్టర్ల కెట్లు స్ఫురించును? ఇప్పటినుండి శ్రీవారికి ప్రతివిషయమును ప్రభువు నడిగి ప్రవర్తించు పద్ధతి విపులముగ నడచుచుండెను.

ప్రతిపదమున ప్రభువు నడుగకయే ప్రవర్తనను నల్పుట లేదు. వ్యాధి కెచ్చటికైన పోవలసివచ్చినపుడు విశేషమైన కార్యారంభములకు స్వామి నడుగుటయేకాక ప్రత్యేకముగ

తాము నడుచుకొను నిత్య విధులలో కూడ తీవ్రముగ జగ
త్ప్రభుని యాజ్ఞాపరిపాటి వాచరణలో పెట్టుకొనుచుండిరి.
ఇది యేరూపమున జరుగు? నన:- శ్రీవారేయిట్లు కరుణతో
నెలవిచ్చిరి. "జగన్నాథుని చిన్మయ చిదభిన్నదివ్యతత్త్వముగా
నెఱిగి యనన్య శరణాగతుడై ప్రభు పరవళలోనుండ గోరిన
వ్యక్తికి స్వాతంత్ర్య మెందుకు, ఎప్పుడును లేదు. సర్వస్వ
తంత్ర చిన్మూర్తి ప్రభువేయగును. జీవుడు ప్రభువై పరిముఖ
ముగ నున్నదశలో సంపూర్ణముగ నస్వతంత్రుడే యగును.
జీవుడు తన చిత్స్వరూపమును గుర్తించి స్వరూపజ్ఞాన మొందు
టయే కాక "ప్రభువు ముందేమి చేయలేను, తృణమును కద
లింపనైన శక్తి లేదు." అని తన సంపూర్ణమైన నస్వతంత్ర
పూర్వకాసమర్థతా రూపమైన స్వరూప జ్ఞానము పొందినపుడే
వాడు జ్ఞానియనబడును. అతడే భగవత్పదారోహణమునకు
భగవత్సేవకును పాత్రుడగును. ఇట్లే మహనీయుల వాక్యము
లనుభవ పూర్ణముగ నున్నవి.

శ్లో॥ తృణాదపి సునీచేన తరోరపి సహిష్ణునా
అమానినా మానదేన కీర్తనీయ స్సదాహరిః॥

గడ్డిపఱకకంటె నీచుడ ననుభావముబూని ఎండవా
నల పోర్చు వ్రాణికంటె మించినయోపికగల్గి ఏమాత్రమభి
మానములేక యొరులకు బహుమానము సల్పు ననసూయుడై
జీవుడు హరిని నిరంతరము స్మరింపవలెను" అని ప్రభువు ముం
దుండదగిన జీవుని యథార్థ స్వరూప మిట్లు తెలిపెను. ఇక
"తేవని వాక్కొకమిన చలితి" అని యావాప్యులవారి

వాక్యము ప్రభువే సర్వస్వతంత్రుడు సర్వసమర్థుడు ఆప్రభువు లేక తృణమైన కదలజాలదు. ఈ విషయమున శ్రుతికూడ ఒక యుపాఖ్యానముద్వారా తెల్పెను. కావున 'ప్రభువే సర్వస్వ తంత్రుడ,న్న నిషయము తేటపడెను కదా:- అట్టియెడ అస్వ తంత్రులై నజీవుడు స్వతంత్రుడైన చిన్మయప్రభుని కనుసన్న లలో మెలగుట కంటె నింకనేమి జేయజాలును? కావున నాకు ప్రభువుగోచరించి కరుణతో తననడుగదగినప్రశ్నవిధాన మును విలక్షణముగా జపమాలపై చూపి యిట్లడిగి నడచుకొ మ్మని తెల్పి తిరోహితుడయ్యెను. అప్పటినుండి ప్రతివిషయ మును స్వామి నడిగి నడచుకొనుచుంటి, నని యిట్లు శ్రీవారు వెల్లడించిరి.

అడిగినప్పుడెల్ల స్వామి, యెచ్చటనుండు? నన్న ప్ర శ్నకు శ్రీవారప్పు డప్పు డప్పు డిట్లు సముల్లాసముగ బోధిం చిరి. "గీతలో ప్రభువు తానే తనయున్కిని విడ్డలకొరకై వెల్లడించుకొన లేదా, చూడుము.

శ్లో॥ సర్వతః పాణిపాదం తత్సర్వతోఽ క్షిరోముఖం
సర్వతశ్శ్రుతి మల్లోకే సర్వమావృత్యతిష్ఠతి॥

13-13.

(సర్వగతుడైన ప్రభుని కాళ్లు జేతులంతట గలవు. అంతట వాని ముఖములు, కన్నులు, శిరస్సులు, తప్పక వెల యుచున్నవి. అంతట చెవులుగలవాడై వినుచు నన్నిటినాక్ర మించుకొని యున్నాడు.) ఇట్లు అన్నిట నెలకొని తనవైపు

తిరుగు బిడ్డకొరకై కరుణతో వేచుకొనియున్న ప్రభువు లేని చోటెక్కడ? ప్రభువులేనిచోట నడుగదగినగతి జీవునకెక్కడ? అంతట తన కన్నులను, చెవులను పలచియున్న ప్రభువు మన మెప్పుడు పిలచినను 'ఓయ'ని వచ్చును. ఏది జేసినను చాటు లేక పరికింపుచువే యుండును. అందువలన నెచ్చటినుండి మన మడిగినను దయతో నచ్చటనే సమాధానము దెల్పనెలకొని యుండును. ఇందు సందేహమేమియు" లేదని తెల్పిరి.

కావున శ్రీ స్వామివారు జవమాలపై భగవానుని యడుగుచు చెప్పినట్లు ప్రత్యంశమున, నడచుకొనుచుండిరి. "నీకెంత ప్రాగవలెను? ఎప్పుడు ప్రాగవలెను? అవోరమేది? అవోర మెప్పుడు? దానిని గొనదగిన పరిమాణమెంత? పరుండు మెప్పుడు? లేచుమెప్పుడు? పడుకున్నప్పుడు కాలెట్లు పొందించుకొనుట? ఏపార్శ్వమున పడుకొనుట? మొదలగు నన్ని విషయములను జగత్ప్రభువు నడిగి తెప్పి నంతకు రవ్వంత మార్పుచేయక యెంత జెప్పిన నంతే చేయు చుండిరి, కావున జగత్ప్రభువే శ్రీవారికి ప్రవర్తకుడై చికి త్సకుడై గురువై మిత్రమై సర్వముగ నలరారుచుండెను. ఎంతటి యున్నతోన్నతమ దివ్యానుభూతి పారంగత త్వము గబ్బుచుండెనో? అంతటి ప్రవర్తన నియమావళి కూడ నీశ్వ రాజ్ఞకు రవ్వంత నతిక్రమింపక సాగుచుండెను. ఆకలి బాధతో ననస్థ పడుచున్నను 'ఆరగించుమ'ని ప్రభువాజ్ఞ రానియెడల నెంతవేటిదాకైన నాహారము గొనకయ్యే యూర్కొనుచుండిరి. దాహబాధ యున్నను నీరుద్రావ వాజ్ఞ రానిదే నీరును గ్రహించరు. ఔషధ విషయముకూడ [illegible]

పుచుండిరి. స్వామినడిగి శ్వాసనుదీయ బూనదలచిన శ్రీ స్వామివారిలో యీ విధానము సత్య పథైక లక్ష్యమై నూత నమై యిమిడియుండెను. ఇట్లుండుట, గొప్ప సార్థకత, సాధకులకు నొక సత్యమార్గము. నుపదేశించినట్లయ్యెను. ఏమన:- శ్రీస్వామివారు సన్యాసాశ్రమను స్వీకారమునకు ముందే సర్వయోగములకు సారమగు ననన్యశరణాగతి మహాయోగమును నిలయపీఠముగా గ్రహించి "యందధిష్ఠించిర"ని మనకు తెలిసెనుగదా. అయనన్య శరణాగతి యెట్లు? అను ప్రశ్నకు శ్రీస్వామివారి ప్రవర్తనము, సమాధానమై యున్నది. సత్యమూర్తులగు మహాత్ముల జీవన విధానములు, జీవకోటి కల్యాణకరమార్గమున కాదర్శములు. కావున శ్రీవారి ప్రవర్తనమిట్లు దెల్పుచున్నది. "అనన్య శరణాగతి యోగము భావరూపమున ననుభవింపుచు, క్రియారూపమున నాచరింపబడినప్పుడే యది పూర్ణత్వమొంది తీరును. యోగము యోగికి పూర్ణతమమగునేని యోగలభ్యము జూఅకొనుటకింక తడవే యుండదు. కావున శ్రీ వారిలో యోగము పూర్ణతమముగ సిద్ధపడుటచే వారికి పరమతత్త్వము కరతలామలకమై చేకూరెను. అందువలన శ్రీవారు బోధసల్పునప్పుడు, స్ఫుటమైన స్వరూప విజ్ఞానమును, పరమకర్తను గూర్చి ప్రేమపూర్వకమైన నిర్భరతను, నియత కర్మానుష్ఠానమును, నిర్మలభావ బలమును, ఉద్దేశించి విరివిగ చెప్పుచుందురు. శ్రీవారు కూర్చొనియుండుట, ఇతరులకు నమ్రతా శిక్షణము గఅపినట్లుండును. వీరు చూచిన చూపులలో కారుణ్యము, ధీరత్వమును పాఠము నిచ్చుచున్నట్లుందురు. శ్రీవారి యొక వైఖరిగల యా శరీరమును జూచుటయే తడవు, అంతమాత్రమునవే గ్రహించు

వాని బుద్ధి కనుగుణముగ ప్రవర్తన పాఠము నిచ్చుచున్నట్లే యుండును. శ్రీవారు వెనుకతలగడ మూతకొంగి కూర్చొనిన రూపముజూడ, నొక ఘన ప్రభువునకు శాశ్వర్పింప బడినట్లు దర్శన మగుచుండును. వేయేల? మూర్తీభవించిన, అనన్య కరణాగతి యోగపాఠము నిచ్చు దివ్యమూర్తులై కన్పడు చుందురు. అన్నిట నింతటి నియతిన శ్రీవారు నడచుకొనుట' సాధకులకు సద్విషయ హాఠమే యగును. లోకమున సహజ ముగా నొక యజమానుని దగ్గర కొలది డబ్బుకొఱకు సేవ కుడై యున్నవానికి యజమానుని యాజ్ఞ ప్రతి విషయమున కావలసి వచ్చును కదా. అంతకంటె ననేక బ్రహ్మాండములకు పతియైన సచ్చిన్మయ ప్రభుని యనంత దయాసాగరము గుత్త గొన వాపోసించసిద్ధమైన మహాత్ముల "ప్రతిపదమున స్వామినడిగి ప్రవర్తించుట" అను నడకలు. సాధకజనుల కవశ్యాచరణీయ ములు, ఆరాధనీయములై కూడ, వెలయును. కావున శ్రీ స్వామివారు ప్రభువు నడుగు లోక వీక్షణ విధానమును సాగింపుచుండిరి. పైన జెప్పిన ఔషధములను ప్రభువు నడిగి కుదిరించుకొని శ్రీ స్వామివారు "గొప్పవైద్యులకు జేయ రాని వ్యాధి శాంతి ప్రభువు జేసె" నని సముల్లాసముగ ఎన్ని యోమార్లు వర్ణించి చెప్పిరి.

మరియొకమారు శ్రీస్వామివారికి విచిత్రముగ వ్యాధి విజృంభణము గాజొచ్చెను. వారు ప్రతిదినము ప్రభునాజ్ఞతో

నాహారము, నీరు, గ్రహింపుచుండిరి. అశ్వీజ పూర్ణిమనుండి వరుసగ నిత్యమాహారము నీశ్వరాజ్ఞతో "అన్నము స్వీకరింపు ము"ని వచ్చెను. ఆహారమేమి తక్కువలేకుండ నచ్చే జరుగు చుండెను. ఆహారము తగ్గక శరీరము క్రమముగా నొక నెల వఱకు కృశింపుచునే యుండెను. ఆహారము తగ్గి శరీరము కృశించుట లోక సహజము. కాని యట్లుగాక యాహారము విధిగా నడచుచు శరీరము క్షీణించుట, అలౌకిక మహనీయుల వ్యాధి క్రమముకూడ లోకమున కందనిదే. శరీరము కృశించిన నొక నెలకు, విధిగా జరుగు నాహారము తగ్గజొచ్చెను. ఇట్లు మఱొక నెల జరుగుసరికి యొక పలమైన ద్రవము లోపలికి పోనంత స్థితి ఘటించెను. ఈ సమయమున నేనుకూడ నిచ్చటనే యుంటిని. వారి శరీరమున యెముకలెన్నో వానిని లెక్కించుకొనునట్లుండెను. ఏ మూలను రక్తమాంసములే లేక కేవల మస్థిపంజరముగా శరీరము కన్పడుచుండెను. అయినను అప్పుడు శ్రీవారి ముఖమున దివ్యజ్యోతి యేమాత్రము తగ్గకుండెను ఇట్టి స్థితిలో లౌకిక విషయముల నేవైన వేలకొలదిగ మాటలాడిచేని లోతుగ ధ్వని వచ్చుచుండును. పరమ కరుణామూర్తులు కావున, సమీపించిన మాదృశులకు, గీతలోని శ్లోకముల నెత్తి తన దివ్య సిద్ధాంతములను అనన్య శరణాగతి యోగమును, పలువిధముల వ్యాఖ్యానించి ప్రబోధించు సమయమున, నారోగ్యముగ నున్నప్పటి ధ్వనివలె, సముల్లాస

ముగ వీరి మాటలలో ధ్వని వచ్చుచుండెను. ఈ విధముగ విల
ఱణ వైఖరితో కన్పడు శ్రీస్వామివారి యలౌకికాత్మశక్తిని,
వ్యాధినీ, మానవుడు తన సంకుచిత బుద్ధితో నేమని తుల
దూచి నిర్ణయింపజాలును? తలవంచి వారి పాదమూలమున
మహిమించుట దప్ప విధేయు లేమియు సల్పజాలరు. ఇప్పటి
సందర్భమున వీరియుపాధి, పరలోక ప్రయాణమునకు పూట
లను, దినములను, లెక్కించునంతటి సమీపమున నుండెను.
ఇక ధైర్యము జాలక వారినిగూర్చి "స్వామి. యెట్లున్నది
మీపరిస్థితి? యని మాలోటి వారలు ప్రశ్నింప, వారిట్లను
చుందురు. "నాయనా! ఏమియులేదు. ప్రయాణమునకు
సిద్ధపడి యున్నాను." అని యన నెవ్వరేమి చేయవలెనో?
కర్తవ్యమే తోచకుండును. ఆ స్థితిలోకూడ శ్రీవారు "తన
కాలునెట్లుంచుకొనవలె? చేతులనెట్లు సాచుకొనవలె?" అను
విషయములను సైతము, జగత్ప్రభువు నడిగియే ప్రవర్తింపు
చుండిరి. అంతకుపూర్వ మెంతోకాలమునుండి యౌషధమను
మాటకే స్వస్తి చెప్పిరి. కేవలము శ్రీవారు జగత్ప్రభువుపై
యాధారపడియుండ, మేము ప్రతిమలవలె తిరుగుచుంటిమి.
ఒకనాడుదయమునుండి రాత్రివఱకు కూడ, ఆహోరములేదు.
ఒక విధముగ మరింత మబ్బుగ నున్నట్లుండిరి. చాలవఱకు
వారిని చూచుచునే మిగుల రాత్రివఱకుంటిమి. వారిదగ్గర
శ్రీ నర్సమాంబ మొదలగువారు వారిని గాచుకొనియే యుం
డిరి. ఆమబ్బుతో శ్రీస్వామివారు సంపూర్ణమైన అపాయస్థితిగా
కన్పడుచు, నారాత్రిని గడిపిరి. ఉదయమున శ్రీవారి నమ
స్కారార్థమై పోవునరికి, శ్రీనర్సమాంబ మొదలగు వారితో
శ్రీవారు నెప్పటివలె సోల్లాసముగ నవ్వుచు తొలినాటి మబ్బే

మియు లేక జరిగిన యద్భుత విషయమును దెల్పుచుండిరి. అట్టివారిని దర్శింపుటతో నందఱ కాశ్చర్యానందములు గల్గెను. వారు దర్శనార్థమై వచ్చినవారిని జూచి వాత్సల్యమున నిట్లనిరి. "నాయనా? భగవాన్ నే చక్కర్ పీఛేఘుమాయా" అని హిందీలో మశ్వాహముగ బల్కిరి. (అనగా భగవానుడు ముందుకు తిరుగబోవు చక్రమును వెనక ద్రిప్పెను) అని వై వాక్యమునకు శ్రీవారి యభిప్రాయము. పరలోక ప్రయాణము వఱకు నన్ను దెచ్చి తిరిగి భగవానుడు నన్నీ లోకమునకిల్పెను. తిరిగి శ్రీస్వామివారు రాత్రి జరిగిన యద్భుత ఘటనము విస్తరముగ వెలిబుచ్చిరి. అదెట్లన :—

నేను మబ్బుతో పడుకొని యుండ, హఠాత్తుగా నొక దివ్యపురుషులు. నన్ను గొని పోయి యొక విశాలమగు కొండ దగ్గర విడచిరి. అప్పుడు నే నా కొండను నల్దిక్కులను, వై ఖాగమును కూడ క్రిందనిలచియే బాఅచూచితిని. పరికింపు చున్న కొలది యాకొండ, నాకెంతో రుచిని, ఉత్సాహ మును, ఆనందమును పెంపొందించు చున్నది. ఆ కొండ చుట్టుపక్కల నెందరో జనులు దిరుగుచుండిరి. కాని యా కొండవిలువను తుదకా కొండ వైపైన నెవ్వరును జూడరు. ఆయానందము నెవ్వరును చూరగొన యత్నింపరు. అట్టివారిని జూచి శ్రీవారు నిశ్వేదముతో "అయ్యో! ఇందరిలోనొక్కడు నీ పర్వతమువైపు చూడడు. మీదికిపోను సంకల్పించడు. ఇది యేమి దౌర్భాగ్యము?" అని యనుకొని తిరిగి యా పర్వత మును పరీక్షించి చూచి నిట్లనుకొనిరి. "ఓహో? ఇదియే శత శృంగము. ఇదియే కదా బ్రహ్మాండకోటి ప్రభువను చిన్మయ

శ్రీకృష్ణ పరమాత్మకు నిలయ"మని యనుకొని, చూచినంత మాత్రమున నెంతో బ్రహ్మానందామృతమును గ్రుమ్మరించు నీ యానందమయ పర్వతము జాడకు నొక్కడైన పోవుటలేదు గదా: సరి, వారల దౌర్భాగ్యమేమైన నగుగాక నేనుమాత్రము తప్పక యీ పర్వతము పైభాగమునకు వెళ్ళుదు"నని యనుకొనునంతలో శ్రీవారి కన్నులు మూసికొనిపోయి యొక మైకముగప్పినట్లయ్యెను. అంతనా ఋణమునపే పైభాగమునకు జేరుకొన్నంతమైకము వీడి యిట్లనుకొనుచుండిరి. "ఓహో? ఇదేమి వింత? నేను పైభాగమున కెట్లువచ్చితిని? నన్నేమహా దయాళు విచ్చటికి దెచ్చెను? ఎంత సౌకర్యమిది? మీదికిరావలెనని తలచిన మాత్రమున జేరితిని" అని నివ్వెరపడి యొక వైపుజూచుసరికి నచ్చట నఖండానంద ప్రదమగు రాజధాని కానబడుచుండెను" ఇచ్చటనే యెంతో ఆనందముగనున్నది. ఆలోపల నింకెంత బ్రహ్మానందముండునో? ఊహకే యందదు. ఆహా? అవైపు విశాలమగు మనోహర దివ్యప్రకృతి దృశ్యములు కానవచ్చుచున్నవి. ఇపుడెత్తి పూలగుత్తులు దొడిగిన లతాసమూహములతో గల దివ్యమైన కుంజములు, అమృతధారల ప్రవహింపుచున్న నదులు, ఉన్నతోన్నత ప్రదేశములు, సకల హృదయాహ్లాదకరకరళములు, వీనితో నిండియున్న గంభీర దివ్యలోక వైభవిని గాంచి "యిదియే చిద్ఘన శ్రీకృష్ణప్రభువు నెలకొనియున్న సత్యగోలోకము. ఇదియే

జన్మకోట్లచే గమ్యమగు పరమధామము" అని యనుకొని పట్ట లేని యానందమున నోలలాడుచుంటిని, ఇంతలో నొక భాగ మునుండి నావైపునకే పూర్వ పరిచితయగు దివ్యవేషధారిణి యైయొక యోగినీ సతివచ్చెను. వచ్చిన యా అమ్మను శ్రీవారు పరికించి "అమ్మ! నీవెప్పు డిచ్చటికి వచ్చితి"వని యాశ్చర్యముగ నడుగ నాయమ్మ బహు సంతోషముతో "మీరు వచ్చిన కొలదినేపటికే నేను వచ్చితిన"నియనెను. ఆ మాటవిని సంతోషించి యటుజూడ నింక నిద్దరుకూడ నాకు కన్పడిరి. వారిని పరిచిత వ్యక్తులనుగా నుపలక్షించి మోద మంది యచ్చటనే యున్న నొక దివ్యసింహాసనమున గూర్చొని కృతకృత్యుడవైనిరంకుశ తృప్తితో బ్రహ్మానంద పదుచుండు నంతలో మేల్కాంచితిని. మేల్కువ వచ్చినది మొదలంతకాల మునుండి యావరించిన వ్యాధియెల్ల నెట్లోతికోహితమ యెయ్యెను. ఇప్పుడు శరీరము చాల తేలికగా నున్నది. ప్రస్తుతము నా దృష్టిలోనాశ్రమప్రాంతమెల్ల నొకవిలక్షణలోకముగా కాన్పించుచున్నది. నల్దిక్కుల వర్ణింపరాని దివ్యవైభవముతో విలక్షణమైన ఆనందానుభవము కల్గుచున్నది. ఇప్పుడు నేనిచ్చట నున్నట్లు మీకు కన్పడుచున్నను నాయున్కి మాత్రము దివ్య విలక్షణమైయున్నది. నేనిచ్చటివాడను కానే కాను." అని శ్రీ స్వామివారెల్లరకు తమ దివ్యలోక ప్రయాణకథను వైభవముగ వినిపించిరి. స్వప్నమునవచ్చిన మువ్వురెవరని యడుగ

శ్రీవారిట్లు దెల్పిరి. "తొలుత దివ్యవేషధారిణియై యోగినీ సతిగా గన్పడిన వ్యక్తి శ్రీ నర్సమాంబగార"ని తర్వాతవచ్చిన నిర్వురు. శ్రీవారికంటె ముందాలోకమున తేరి, వీరు తేరుటతో వీరి ననుసరించిరి. ఆయిర్వురిలో నొక వ్యక్తి యశోదామాత, యని మరొక వ్యక్తి యీశ్వరుడ,ని తేలుచున్నదని శ్రీవారు నిర్ణయించిరి.

ఇట్టి దివ్యఘటన విని యెల్లరకమితానందము, ఆశ్చర్యమును, కల్గెను. ఏలన :— "నిన్నటిరాత్రి వఱకే ప్రాణావశిష్టులుగా కన్పడిన శ్రీవారు నేటి యుదయము వఱకే దివ్యలోకమునుండి దిగివచ్చిన విలక్షణమూర్తులవలె సాక్షాత్కరించి యారోగ్యముగా దయోల్లాపములతో సంభాషించుచుండిరి ? ఇదియెంత మోదావహము ?" అని ప్రత్యక్షముగ చూచిన వారల మెల్లర మానందించిరిమి. శ్రీ స్వామివారికి పైన కల్గిన జబ్బు, మరొక జన్మము నవలంబించిన క్రమమును, తెల్పెను. ఆ శరీరములోనుండి, "జన్మాంతరమున ననుభవింపదగిన కర్మ, మొక పర్యాయము ఇట్లు వ్యాధిరూపముగ ననుభవింప జేసి, ప్రభువు వేరొక జన్మమెత్తదగిన కర్మమును ముగింపజేసె"నని శ్రీవారే తెల్పిరి. "ఈ వ్యాధి మిషతో జగత్ప్రభువు నిజాంశ రూపులగు శ్రీవారిని తన దివ్యధామమున కొకమారు కొనిపోవుటకే యీనాటకమంతయునల్పె"

నని స్పష్టమగుచున్నది, "తిరిగి వీరిచ్చట నిక కొంతకాలము వఱకు నిలచుట, కేవలము భావి భవ్య జీవుల నుద్ధరించుట కొఱకు"నియే విదితమగును,

ఇటీవల మరికొన్నిమారులు పక్షవాతము శ్రీవారికి వచ్చెను. ఈ వాతము వచ్చినప్పుడు లోకమున పూర్ణముగ అంతర్బహిస్స్మృతి లేక పోవుటయే యనుభవ సిద్ధముకదా:- కాని వీరికట్లుకాదు. శ్రీవారికి వాతము వచ్చినప్పుడు కదలిక లేక యవయవములన్ని నిశ్చేష్టములై యుండును. పక్షవాత లక్షణములన్నియు శరీరమందుజూపరులకు కన్పించుచుండును. కాని తనకు మాత్రము తనస్మృతి దప్పక జాగ్రద్దశలో నున్నట్లే యుండును. 'మాటలాడవలె' నని యనుకొన పక్ష వాతముతో నాలుక మొద్దుబారినట్లు వారికి గోచరింపు చుండును. 'చేతులను సాచుకొనవలె' నని మేల్కువ యుం డును, కాని వాతముతో చేతులు కదలజాలవ'ని గుర్తించు కొనుచుండిరి. ఇట్లు ప్రత్యవయవమునగల శక్తిలేనిస్థితిని వారు వాతానుభవ సమయమునకూడ జ్ఞప్తితో చూచుచునే యుం డిరి. ఈ విషయమును శ్రీస్వామివారు వాతము విప్పిన పిదప నిట్లు వెల్లడించిరి. ఈ స్థితిని గమనింప, నవిలుప్త పాఱి విజ్ఞా నానుభవమున వీరు ధీరులై ఉన్నప్రజ్ఞులై విలక్షణముగనున్నా రను విషయము స్ఫుటమగుచున్నది. ఇట్టి ప్రావీణ్యము

జగత్ప్రభుని యంశరూపులగు మహనీయులకే చెల్లును. "సాధారణ వ్యక్తుల కీ సరళి యుండద"నియే శ్రీవారి యనుభవము వలన తేటతెల్ల మగుచున్నది.

మరికొన్ని పర్యాయములు శ్రీవారికి జబ్బులు వచ్చెను. అవి వచ్చుటకు ముందు శ్రీ స్వామివారు భవిష్యత్తు నిట్లు దెల్పుచుండిరి. "నాయనా! రాబోవునట్టి యేకాదశి, మృత్యునియతిగల దినము. అది పరీక్షింపదగిన ద"ని తొలుత నెన్మిది పది దినముల ముందే సూచించిరి. వారు సూచించిన దినమునకు, రెండుమూడు దినముల మొదలే యుపాధికి మించిన వ్యాధి పరిస్థితి ఘటించెను. ఈ సమయమునకూడ స్వామి దయతో నేనిచ్చటనే యుంటిని. వృద్ధియగుచున్నరోగిలోని వ్యాధిని గాంచి, మానవ ప్రయత్నమేమియు లేక యూర్కొన వలసినదేకాని యెవ్వరి విజ్ఞానమేమని మహనీయులయెడ పాగును? మృత్యుదినమునకు మూడుదినములముందు, అంత వఱకున్న (రబ్బర్ పరుపు) మొదలైనవానిని శ్రీవారు తొలగించుమని తృణశయ్య నేర్పఱుపవలె, నని చెప్పి, తృణశయ్యను వేయించుకొని, యందు జేరిరి. క్రమముగ వ్యాధివిజృంభణదశ కానవచ్చుచుండెను. దశమినాటిరాత్రి గడచి, యేకాదశినాటి యుదయమునుండి మరింత ప్రబలమైన నాయాసము శ్రీవారికి పెరుగుచుండెను. అంతటివ్యాధి విజృంభణ దశలో బాధపడుచున్న శ్రీవారు "సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం భజ" అని గీతలోని యనన్య శరణాగతిని సముల్లాసముగ నామాటలు వచ్చినప్పుడుండియే పోవునప్పుడు తనకున్న యావత్తును, తన వారి కొప్పగించి వెళ్ళుచున్నట్లు తనలోని

పరమార్థ దివ్యామృతమును, తన చరమ సిద్ధాంతమగు ననన్య శరణాగతియోగమును రాధాకృష్ణ పరతత్త్వమును వెదజల్లు చుండిరి. ఇట్టి తన స్థితిలో నా విషయముల బోధించినప్పుడు విస్మయపూర్వక బ్రహ్మానందము, ప్రయాణాభిముఖవాక్యముల నుచ్చరించినప్పుడు హృదయమల్లాడుట, నివి రెండుదశలు వీరికి గల్గుచుండెను. ఏకాదశినాటి మూడవయామము వచ్చు సరి కప్పటినుండి విజృంభించిన వ్యాధి బాధ లనుభవించుచున్న శ్రీవారు "తన ఆయాసమును వర్ణించలేన"నిరి. అంతటి యవస్థను జూచువారలకు కర్తవ్యమేమి? "ప్రభునామమే శరణ్య" మని యనిరి. సన్నితహితు లందరు నామభజన సల్పుచుండిరి. వారిశరీరమంతట విపరీతముగ పోట్లు, మంటలు, నొక్కుమ్మడిగ వ్యాపించుచున్నవి. వానితూకము నాయల్పబుద్ధికి నిర్ణయించరాదు. కాని శ్రీ స్వామివారే తమ ఆయాసపుతూకము నిట్లు తెల్పిరి. ఒక్కొక్క నాయవయవమున గల పోట్లు మంట లెంతటివనిరి:- ఒక చెవిలో బలశాలులగు పదిమందిగుమికూడి, యొక్కసారి, మొనలుదేరిన గడ్డపారలతో ఒకచే స్థలమున పోటువేసినప్పు డెంతబాధ యుండునో? అంతబాధ యొక్క చెవిలో గల్గుచున్నది. ఇట్లే పరిరోమకూపమున నింత బాధ గల్గుచున్నది నాయనా!" అని శ్రీవారుతెల్పిరి. ఈయవస్థతో పొరలి పొరలి బాధపడుచున్న శ్రీవారిని చూడలేక కన్నీరు గార్చుచు వేరు కర్తవ్యములేక, ప్రభుప్రార్థనలు, నామస్మరణము కంటె ప్రక్కవారలకు వేరొక పరిహార చింత లేని పరిస్థితిని శ్రీవారే శాసించిరి. కావున నట్లేజరుగుచుండెను. ఈస్థితిలోకూడ వారు తమ దివ్య హృదయము నెట్లు ప్రభు

పునఃగూర్చి పంపుకొనిరో ? ఈ పరిణామకథతో గ్రహింప వగును.

శ్రీవా రాయాసపడుచుండ, సూర్యాస్తమయ సమయము కావచ్చెను. వారి దివ్యహృదయ మేమేమి సంభాషణలు పరిభువుదగ్గర జేరి జరుపుచుండెనో యెఱుగలేము కాని తమ అనుంగు బిడ్డలగు శ్రీస్వామివా రాయాసపడుచుండ కోటికోటి బ్రహ్మాండనాయకులగు శ్రీరాధాకృష్ణులు ప్రయాణము గాకెట్లు సహించి యూరకుందురు. వారాయసముతో నల్లాడి తల్లడిల్లుచు నొక్కసారి తమ ముఖమును దిండుక్రిందికి కోడిమెడవలె పంచి కన్నులు మూసి యనిర్వాచ్య నిర్వేద వామయవాక్యమును పరిభువునుకూర్చి పలికి యుపశమించిరి. అంతలో శ్రీస్వామివారికొక దివ్యమైన మహామధురవాణిక్షో మిత విద్యున్మయ తేజస్వినియై యమ్మ, వచ్చి తన తలకు జానెడు దూరమున నిల్చి వాత్సల్య పూర్ణ కంఠరవముతో నిట్లనేను. "వాయనా ! నీకొఱకే వచ్చితిమి. అన్ని సదురుకొని యిచ్చటికే వచ్చితిమి. అచ్చటగల మా వెలవులనన్నవన్నియు దీసికొని నీకొరకే ఇచ్చటికివచ్చితిమి" అయామధురవాక్యముల వాయమ్మ బల్లుటయేతడవు, వెంటనే వీరికిగల విపరీతబాధలు పటాపంచలై పోయెను. ఆయాసపడదగినస్థితి యేమియు లేక, ధరింపదగిన స్వల్పాయాసము మాత్రము మిగిలెను. వెంటనే శ్రీ స్వామివారు తన శరీరమెల్ల జూచుకొనుసరికి నేమాత్రము బాధలేకుండుట, గమనించి, యాశ్చర్యానందముతో సంతసించిరి. పిదప శ్రీవారికి, పాదములకు కొద్ది దూరమున శ్యామల వర్ణముగల నొకమూర్తి, యస్పష్టముగ నగుపడు

చుండెను. ఆ యిర్వురిని మీరు గాంచి తొలుత సంభాషించిన మాత నుద్దేశించి యిట్లనిరి. "అమ్మ! నీవు రుక్మిణీదేవివా? యని యన నాయమ్మ "అహఁకా" ననెను. విని శ్రీవారు తిరిగి యిట్లనిరి. "లేక నీవు రాధా జననివా?" యన యన, మాత "కాదు కాద"నెను. శ్రీవారు తిరిగి యిద్దరి నుద్దేంచి "లేక మీరు రుక్మిణీ పాండురంగమూర్తులా?" యిన శ్రీరాధా దేవి "కాదు కాద"నెను. తిరిగి శ్రీస్వామివారు కొంచెము విచారించి యిట్లనిరి. "మీరు రాధాకృష్ణ దేవతలా?" యని యన నాయమ్మ "ఔను, ఔను" అని యనెను. ఆమాటవిని శ్రీ స్వామివారు "రాదగిన ప్రియతమ దివ్య జనసీ జనకులే యేతెంచిర"ని బ్రహ్మానందపడుచు స్వస్థత గొనునంతలో తిరోహితులయిరి. పిదప మాయెల్లరకు వైకథ నంత నిట్లు దెల్పిరి. అంతకుముంగుగల విపరీతమైన వ్యాధి బాధ లన్ని యంతరించుట, యెల్లరకు ప్రత్యక్షమై యద్భుతము, నానందమును గొల్పెను. పిదప శ్రీ స్వామివారు రాధాదేవినిగూర్చి ప్రశ్నించిన సంభాషణ సారము నిట్లు వెల్లడించిరి. "మొదట శ్రీవారు "రుక్మిణీదేవివా? యన్న ప్రశ్నకు నీమె రాధాదేవి కావున 'కాన' నెను. పిదప "నీవు రాధాదేవివా? యన్న ప్రశ్నకు" వచ్చిన నిర్వురి నడుగక ననొక్కదానినే నిర్దేశించి యడుగుచున్నావు. ఆ ప్రభువులేని ఋణముకూడ నాకున్కియే లేదు. అంతటి యవి భాజ్య మూర్తుల మగు మాయెడ నన్ను వేరు పఱచి యడుగుట నాకు సమ్మతము కాద"ను నభిప్రాయముతో రాధాదేవి "కాదు కాద"ని ప్రత్యుత్తర మిడెను. తర్వాత శ్రీవారు "రుక్మిణీ పాండురంగమూర్తులా? యన్న ప్రశ్నకు. వచ్చిన

వారు రాధాకృష్ణ మూర్తులు కావున రాధాదేవి. "కాదు కాద"ని తిరిగి ప్రత్యుత్తర మిచ్చెను. చివఱకు శ్రీవారు "మీరు రాధాకృష్ణ దేవతలా ?" యన్న ప్రశ్నకు, తన యభిమత మట్లుడుగుటయే కావున సంతోషముతో రాధాజనని "ఔనౌన"ని పూర్ణాంగీకారము దెల్పెను. రాధాదేవి యిట్లు ప్రత్యుత్తర మిచ్చుటలో శ్రీ కృష్ణ ప్రభువును వీడిన మాటను కూడ సహించనని, శ్రీ రాధాదేవి. ఆ యేకవచన ప్రశ్నకు, ద్వివచనముతో నన్యనామముల నడిగిన ప్రశ్నకు, సమాధాన పడక "శ్రీకృష్ణా నపాయినీ శ్రీకృష్ణా హ్లాది నీశక్తి, తాము" అన్న విషయమును తన శ్రీముఖముతో స్పష్టపఱచెను. మన దివ్యజననీ జనకులదయ, యెంతదో చూడుడు ! పరమ వాత్స ల్యనిధి యగు శ్రీ రాధాదేవి, తన యమృత వాణితో తృటిలో నాకుగల విపరీత భావములను తొలగించుటయే కాక, తమ దివ్య శీలమగు విభాగా నర్హమైన తత్వమును కూడ వెల్లడించిరి" అని యిట్లు శ్రీ స్వామివారు పరమామోద ముతో దెల్పిరి. ప్రభు పరవశులై నిరంతరము తచ్చింతనమున తద ధీన ప్రాణములుగల మహనీయులయెడ ప్రభువు తన దివ్య తత్వము నిశ్శేదెల్పు చుండును. గీతలోకూడ, ప్రభువు తన శీలము నిట్లు తెల్పుకొనెను.

శ్లో॥ మచ్చిత్తా మద్గత ప్రాణాబోధ యంతః పరస్పరం
కథయం తశ్చమాం నిత్యంతుష్యం తిచరమంతిచ॥
తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం
దదామి బుద్ధియోగంతం యేనమా ముపయాంతితే॥

(నాయందే చిత్తముగలిగి, నాకు ప్రాణము లర్పించు కొని నావిషయము తమలో తాము బోధించుకొనుచు. నాలీలలు చెప్పుకొనుచు. నాలో సంతోషింతురు. రమింతురు కూడ. అట్లు నిరంతరము నాతో నేకీభవించి, ప్రేమపూర్వక ముగ భజించువారలకు, యే యుపాయమున, నన్ను బొందు దురో, అట్టి యుపాయమును, నేనే స్వయముగ నొసంగు చుందును.) అప్పటి పై ఘట్టమున, శ్రీ స్వామివారికి దివ్య దంపతులు, తమకు దామే వచ్చి తాత్కాలిక బాధను తొల గించుటయేగాక తమ, అవిభాజ్యమైన పరమ తత్త్వ శీలమును గూడ. ప్రియ భక్తులకు వెల్లడించుకొనిరి. ఇక ఏకాదశివాటి, మృత్యునిష్కృతి యింతటి, యద్భుతముగ, జగత్పితరులగు, రాధాకృష్ణుల దివ్యాగమనముచే, భయపడి పరువెత్తెను. ఇట్లు మహనీయుల వ్యాధి విషయములోగూడ, చరిత్రార్హ మహిమాన్వితము లై యున్నవి.

శ్రీవారి కొక్కొక తడవ వచ్చిన వ్యాధులు, వాటి మిషతో, జగత్ప్రభుని దివ్యమహిమతోకూడిన ఘటనయేర్పడి. జీవకోటిని సంస్కరించు ఘట్టములుగా, నేర్పడుచుండును. ఒక మారు, శ్రీ స్వామివారికి పెద్దనొప్పి వచ్చెను. ఆ పెద్దనొప్పి తన పేరుకు దగిన, విపరీతావస్థను. కలిగించుచుండెను. కావున, నట్టి నొప్పి వచ్చినపుడు, తల్లడిల్లుచుందురు వారిని చూచువారి హృదయములే అల్లాడిపోవును. అంతటి బాధ పడుచున్న శ్రీ స్వామివారు, సమీపమున నున్న వారలకు శ్రీరాధాకృష్ణ నామము నేకగ్రీవముగ జేయ సంజ్ఞచేయు చుండిరి. ఆ సంజ్ఞామాత్రమున నందరుచ్చై స్వరముతో

"రాధాకృష్ణ రాధాకృష్ణ"యని నామ భజనము, పది నిము
షముల వరకు చేసిరి. ఈ సమయములో ఆరంభించినది మొద
లుగ, శ్రీవారి కాయాసము తగ్గు ముఖమే కాజొచ్చెను.
పూర్తిగ తగ్గినపిదప చేయువారలను వారించి, సముల్లాసముగ,
స్వామిదయను, నామ మహిమను. వర్ణింప నారంభింతురు.
ఇంతకు, యీ ఘటనలో, మేము చేయుటతో తగ్గినదనికాదు.
కాని. శ్రీవారే, నామమహిమను నోటవర్ణించి చెప్పుటకన్న
క్రియా రూపముగ. "నామ భజనముతో కానివని లేద"న్న
విషయమును తెల్పి, నామ విశ్వాసమును పాదుకొన జేయు
టకే, ప్రభువుల కిందలి, దివ్యోద్దేశమై యున్నది. ఈఘట్టము,
నామ ప్రభావమును చాటుటకే వచ్చెను.

శ్లో॥ హరేర్నామైవ నామైవ నామైవ భవభేషజమ్
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥
శ్లో॥ కలేర్దోషనిధే రాజన్నస్తిహ్యే కోమహాన్ గుణః
కీర్తనాదేవ కృష్ణస్య ముక్తసంగః పరం వ్రజేత్॥

భాగ, 12-3-51

శ్లో॥ నామైకంయస్యవాచిశ్రవణపథగతంశ్రోత్రమూలంగతంవా
శుద్ధంవాశుద్ధవర్ణం వ్యవహితిసహితం తారయత్యేవసత్యం
తచ్ఛేద్దేహద్రవిణజనతాలోభ పాఖండమధ్యే
నిక్షిప్తం స్యాన్న ఫలజనకం శీఘ్రమేవాత్ర విప్ర॥

పద్మపురాణము.

హరి నామమే ముమ్మాటికి, భవరోగికి దివ్యౌషధమై
యున్నది. కలిలో దానిని విడచి వేరొకగతియు ముమా

టికిలేదు. అని సత్పురుష వాక్యము, దోషమైన, కలికొక్కటే గొప్పగుణము కలదు. సంగముల వదలి శ్రీకృష్ణదేవుని నామమును, స్మరించుటవలన, పరమధామము నొందుటే, ఎవనినోట, చెవిలో, నిర్విరామముగ, భగవన్నామము ఒప్పునో. వానిని సత్యముగ తరింపజేయును, అనామము దేహాభిమానులలో ధనికులలో, లంపటులలో, పాఖండులలో, చేరినయెడల, త్వరగా ఫలించదు. "అని వెక్కు చోట్ల నామమాహాత్మ్యము ప్రతిపాదించినట్లు నిచ్చట, "నామ స్మరణమింతగా కలిలో ప్రాధాన్యముగ నడుపవలె"నని యెంచి పై వ్యాధి ఘట్టము నామమహిమను వెల్లడించుటకే వచ్చినట్లు దెలియుచున్నది. ఇంతటి వ్యాధ్యనుభవములలో అఖండ పరాత్మలో నేకీభవించియున్న శ్రీవారికి. పొరుగు వారింటికి వచ్చి పోవుచున్న బందుగులయెడ, తన యింట గూర్చున్నవాని భావమువలె, భావముండును శరీరమునకు పెద్ద పెద్దవిగా చూపరులకు భయముగొల్పుచున్న వ్యాధి పర్వతములు, పరాత్మానంద సముద్ర రూపులగు శ్రీ స్వామివారి నేమియు, క్షోభింపజేయజాలవు. ఇందుకు నిదర్శనము, వారు సింహములవంటి నాల్గు వ్యాధులు శరీరమున విహరింపుచుండ, సముల్లాసముగ సంతతము భగవ ద్విషయ వైభవమును చాటుచుండుట, తన్మూలముగ పతిత జీవులను బాగుపఱచుచుండుటయే. వ్యాధులు శ్రీవారిని నిర్బంధించి కూర్చొన పెట్టుటలో మరొక గంభీరమైన అర్థమున్నది ఏమన :- మత్పూజా కోటిఫలదం సకృన్నామ్నశ్చానిశోర్చనం"అని అనగా భగవానుని కోట్ల పర్యాయములు పూజించిన ఫలము, ఒక్క పర్యాయము

నమ్ము గుర్తించిన మహనీయుని పూజించుటచే సిద్ధించు"నని భగవద్వాక్యము కలదు.

శ్రీవారికి వ్యాధులే లేకున్న యెడ సన్యసించిన వీరెచ్చటికైన పర్యటన జేయక కూర్చొనరు. అదినుండి. శ్రీవారు పర్యటనకు చిత్రకూట బృందావనాది క్షేత్రములను విరివిగ దలంపుచుండిరి. పర్యటనను పూజ్యపాదులగు శ్రీవారు సల్పుచుండ, ఎచ్చట వీరిపాద విన్యాసమో? అచ్చట ధర్మము, ధర్మ పతియైన దైవము, ఈ రెండు నోలలాడుచుండును. అప్పుడు పాపప్రచార దీక్షగల కలిరాజుకు తావేద ? అతని విజృంభణమెట్లు సాగును ? అతడు విజృంభింపదగిన సమయమే యిది"యని వారు మున్ముందుగా నుద్ఘాటించిరి. జగద్రంగమున ప్రస్తుతము కలివాట్యము గాదగియున్నది. అందువలన పరమ పావనులగు మహనీయ మూర్తులు సంచరించుట ప్రభువున కభిమతమైయుండదు. వీరి సంచారము లేకుండుట, సకారణ మైనచో లోకులూర్కొందురు. కాని ఆరోగ్యమునందు వీరు రామందురేని ప్రవాదమేర్పడునుగదా. శ్రీవారి యాగ మనమునుగూర్చి యెప్పుడును వేలమంది నిరీక్షించియుందురు. ఈ సమష్టి కారణమునకై వీరి యుపాధిలో ప్రభువు నెల కొల్పినట్లు దోచును. వ్యష్టికారణము శ్రీ స్వామివారి శ్రీముఖమునుండియే పల్మారు తెలిసెను. ఏమనగా:— కొన్ని జన్మములకు కారణములగు కర్మములను, విశేషముగ సమాప్తి జేసి యీ జన్మమునే తుదిగా జేసి తన ధామమునకు గొని పోవ ప్రభువే పరమ కరుణతో నీయుపాధినిన్ని వ్యాధులమ ఉన్న కర్మములకు లేశమాత్ర రూపముతో కల్గించుచున్నాడు.

"ఇది యమోఘమైన స్వామి దయయే" యని వివరించిరి. ఆ యనుభవము శ్రీవారికి స్వకీయమై లేదు. పరకీయముగ వ్యాధుల ననుభవించుచుండిరను మాట నిశ్చప్రచము.

ఒకమారు శ్రీస్వామివారి నొకయూరివారు తమ గ్రామమునకు రమ్మని పరమప్రేమాసక్తులతో నాహ్వానించిరి. అందులకు శ్రీవారు 'జగన్నాధునాజ్ఞతో వచ్చుట కంగీకరించిరి. శ్రీస్వామివారు వచ్చుచున్నార'ని మార్గమున చాల దూరమునుండి పందిళ్లువేసి యూరిలో నొకచోట విశాలమైన మంటపముగా పందిరివేసిరి. ఎల్లరు దేవతామూర్తులే యేతెంచుచున్నారనునంత ఘనప్రేమ విశ్వాసములతో శ్రీవారి, నివాస గృహమును పలువిధముల నలంకరించిరి. యెట్టివారికట్టి వసతుల నన్నివిధముల కల్పించి వారి శుభాగమనమును నిరీక్షింపుచుండిరి. వందలాదిజనము వారరుదెంతురని, మంగళవాద్యయుక్తముగ వేచియుండ, శ్రీస్వామివారు గ్రామసీమలో జేరిరి. వాద్యధ్వనులతో భగవన్నామ జయనినాముదలతో స్వామివారి నెదురేగి ఘనగౌరవముతో దేవతాబుద్ధితో వనరి గృహమునకు దోడ్కొనిచిరి. వీరేతెంచిరని, చుట్టుపట్టు వారలు కూడ, వందలకొలది రాసాగిరి. వచ్చినవారిలో కొంద రార్య మతస్థులు, మరి కొందరు క్రైస్తవులు, ఇంక కొందరచలమత గాములు, వీరలందరు ' శ్రీస్వామివారిని, తమకు దోచిన ప్రశ్నలడుగవలెనని, సిద్ధపఱచుకొని వచ్చినవారలు. శ్రీస్వామివారు నివాసస్థలమునజేరి కూర్చొనినవెంటనే పరమభక్తి గౌరవములతో నమస్కరించి ధన్యులమగుదమని, తలచిన వారలే గుంలు గుంపులుగావచ్చి నమస్కరింపుచుండిరి. అందు

ప్రశ్నింపదలచిన పై మతస్థులుకూడ, "మేమే విజ్ఞాన ధనులమ"న్న దుఃఖిమానముతో వచ్చి నిలచిరి. వీరు ప్రశ్నించు సభిప్రాయముతో వచ్చినార'ని సర్వజ్ఞులగు శ్రీవారు గుర్తించినారు. ఆ సమయమున బహ్మతేజోమయమగు వీరి ముఖమును, స్త్రీలు, బాలులు, వృద్ధులు, యువకులు, ఎల్లరు "నెప్పుడు వీరి ముఖమునుండి యేమి వచ్చునో అది విందుమ'ని బహుకుతూహలముతో నిలచిరి. అట్టి సమయమున శ్రీవారికి (రక్త సంచలన) రూపమైన వ్యాధి చెలరేగెను. మేధస్సులో తిరుగుట ఆరంభమైనతోడనే "యేమి మాట్లాడవలె? ఎవరేమి పల్కుచున్నార"ను విషయముకూడస్మృతియుండక సంపూర్తిగ స్మృతి దప్పుచుందురు. అట్టి సమయమున వారడిగిన మాటకు సమాధానము చెప్పకున్న యెడల వారలకు మనసు నొచ్చుకొనునేమో ? యనువిషయము వీరిలో సహజముగ నాదినుండి పాదుకొని యున్నది. అందరి హృదయములు భగవన్నిలయములు, కావున భగవానుడున్న చోటును వేధించుట. భగవత్సేవ యెట్లగును. అందువలన నెల్లప్పుడందరందరి హృదయములు సంతోషించిననే స్వామిసేవయగు, వని తొలినుండి శ్రీవారు పాటు బడుచుందురు. ఇతరుల హృదయమును నొప్పించని వ్రతమును వీరెన్నడు మానలేదు. కావున వచ్చిన వారు కొందరు ప్రశ్నించుటతోడనే శ్రీవారు ప్రభువును గూర్చి యిట్లు ప్రార్థించిరి. "స్వామి ! వారలకేమి నేను జెప్పకుంటినేని చాల నొచ్చుకుందురు. జెప్పుటకు తలలో తిరుగుట సారంభమయ్యెను. ఇట్టి విషమ పరిస్థితిలో నీవె నీవిద్ద నెట్లాడించుకొందువో ? నీయిచ్ఛ, నీదయ" అని ప్రార్థించి యూర్కొనిరి. ఇంతలో వారలిట్లు ప్రశ్నించిరి. ఏమన "దేవుడు నిరా

కారుడై యొక డేయుండ, నట్టి దేవునకు, రాముడని, కృష్ణు డని, దేవియని, శంకరుడని యనేకనామములను,రూపములను కల్పించి యీ గందరగోళమేల నేర్పఱచిరి. శ్రుతులలో నిరా కార వస్తువునే వర్ణించి యదే సత్యమని సిద్ధాంతము. ఇట్లైన నేల రామకృష్ణాదులను కల్పించుకొందురు. తప్పుగాదా?' యని యడుగ శ్రీవారు పై నిషమ పరిస్థితిలో నుండియు' ప్రభువును స్మరించి తమను తాము మరచి యుచ్చై స్వరముతో ప్రవచనము సాగించిరి. సమాధానము నీక్రింది మాటలతో నుడువ బూనిరి. "నాయనలారా ! తల్లులారా ! మీరందరు వినుచున్నారా ? నాయొక్క మాటను వినుడు. దేవుడు నిరాకారుడై యొక డేయుండవలెను. ఇన్ని నామరూపము లేల ? ననిగదా- వారు ప్రశ్నించిరి. ఇదుగో మీరు మీపిల్ల లకు పెండ్లి మొదలగు శుభకార్యములు జేసికుందురు. ఆ శుభకార్యములలో బాజా బజంత్రీలుకూడ, తప్పక మీరు తెచ్చుకుందురు. వారిలో మంగళవాద్యములగు శృతి. సొన్నాయినికూడ తమ్మళి తీసుకొని వచ్చును. పెండ్లిలో "మంగళ వాయిద్యముల, మ్రోగించుమ''ని మీరన్నప్పుడా తమ్మళి, సొన్నాయిని తీసుకొనక యొక శ్రుతినే 'తూ' అని వాయించుననుకొనుడు. అప్పుడు మీరు కేవల శ్రుతి వాద మును సమాధానముగ విందురా ? లేక విసుగుతో తమ్మళిపై విఱుచుకపడి 'యిదేమి ? యొకటె శ్రుతిని వాయించు చున్నావు ? సొన్నాయినేల వాయించవు ? నీకేమి రోగ" మని కోపపడి సొన్నాయినీ వాయింప జేతురా ? యని యడుగ నందరు "సొన్నాయికూడ కావలె" నని ప్రతివచన

మును దెల్పిరి. కావున మీయెల్లరకు 'తూ' అని యేక రూప మున నాదముగల కృతి, వేర్వేరు రాగములతో, వేర్వేరు పాటలతో సొన్నాయికూడ, కావలె, నని మీకోరికయుండును. అరెండుండుట తోడనే పూర్ణమైన మంగళవాద్యమగును. ఒక కృతినికాని, ఒక సొన్నాయినికాని, యెవ్వరు కోరరుకదా. ఆ రెంటి నూదువా డొక్కడె. రెంటిలోగల నాద తత్త్వము కూడ యొక్కటె యయినను, ఏకరూప ధ్వనిని ప్రసాదించు కృతి, నానావిధ రాగములతో కీర్తనలు పాడు సొన్నాయిని మనము గోరుచుందుము. రెంటికి తమ్మిళివాని నోటి వాయు వొక్కటే ప్రేరకమై యున్నది. రెంటిద్వారానే మనమానం దింతుముకదా. అట్లే దేవుని అఖండ నిరాకార రూపమే సత్య"మని భీష్మించుట తగదు. సాకారము సత్యమే. సాకారమే సత్యమని నిరాకారము జోలిపోక యుండదగదు. నిరాకారము సత్యమే. ఈ రెంటిలో నఖండాత్మ తత్త్వమేకమై నిర్రూపమై యున్నది. అందు భేదమేమియు లేదు. కాని రెండు, కలసిన యెడలనే యానందమగును. పూర్ణభావ మప్పుడే సిద్ధించును. సాకార నిరాకార తత్త్వము లొక తత్త్వమునకే చెంది, పరస్పర పోషకములై జీవుని గమ్యము వలకు జేర్చును. "సాకారమే సత్యమ"ని నిరాకారమును ద్వేషించువాడు సొన్నాయియే కావలెను. కృతివలదన వానివలె నగును. 'నిరాకారమె సత్య' మని సాకార ముతో మెలగనివాడు 'కృతియె కావలె' సొన్నాయి వలదన వానివంటి వాడగును. కావున సాకారము గ్రహించిన వారికి నిరాకారము గర్భమున నుండవలెను. నిరాకారము గ్రహించిన వారికి సాకారము శరణముబొంది సాకారముతో

వలంకరించుకొనుట అత్యవసరము. కావున జీవుడీ రెంటి నొకటిగా యెంచి ప్రయత్నించినప్పుడు పూర్ణఫలమున కర్హుడగును." అని యిట్లుపన్యసించిరి. ఈ ప్రతి పాదనము వీని యెల్లరు నిశ్చేష్టులై, నిరుత్తరులై బ్రహ్మానంద మొందిరి. వారలు ప్రశ్నించుటను గూర్చి వీరు చెప్పుటలో నొక గంట పైన శ్రీవారి ప్రవచనము జరిగెను. అంత తేలికగా సామాన్యులకు సాకార నిరాకార విషయమైన నిర్వచనము తేల్చరాదు. కాని ప్రభువుతో సేకమైయున్న శ్రీవారు ప్రభుత్వమును ప్రత్యక్షముగ పరికింపుచునే యింత త్వరలో నిర్వచించిరి, మరియు నాపైన చెప్పిన కృతి సాన్నాయి ఉపమానము కూడ క్రొత్తది. ఇదివఱ కెవ్వరు వాడలేదు. అట్టి యుపమానముతో తల దిరుగునట్టి స్థితి యారంభమైన పిదప గంట వరకు, ఉపన్యసించుట, అనునది అద్భుతమైన విషయము. తల తిరుగుటకు కొలదిసేపటికే, వారుపశమింపకున్నచో, ఎప్పుడును చాల బాధ యగుచుండెడిది. అప్పుడుమాత్ర మట్లుకాక, ఇదివరకేమి, ఈవిషయ మాలోచించక, ధారాళముగ ప్రవచనము జరిగెను. ఇట్లు జరిగిన పిదప, వారికి తలతిరుగుట జ్ఞప్తికి వచ్చెను. అప్పుడు వెడలిపోయిరి. ఈ విషయము వారికే అత్యద్భుతముగదోచెను. అప్పుడుమాట్లాడిన మాటలే, కొన్ని వారికి జ్ఞప్తికిలేవు.

మరొకసారి (బ్లైడ్ ప్రెషర్) తో బాధపడుచుండ, ఒక వ్యక్తి పరమార్థ విషయము లడుగుటకు వచ్చెనట. అపుడు, శ్రీస్వామి సికింద్రాబాదులో యున్నారు. అట్టి సమయమున రాజకీయమున ప్రసిద్ధమైన ఇద్దరు ముగ్గురు వ్యక్తులుకూడ,

వారిచెంతనే యున్నారు. ఆ వచ్చినవ్యక్తి కొన్ని విషయములు వీరి నడిగెను. అందుకు సరియైన ప్రత్యుత్తర వాక్యములు వీరు చెప్పిరి. వానిని విని అతడు "స్వామీ! ఎన్నడు, ఎక్కడ, నాకు దొరకని సమాధానములు ఈవేళ మీదయ వలన లభించినవి. అని మిగులసంతోషముతో, అంతేనా, స్వామీ! అనియతడన, "అంతేనాయనా అంతే, అనిప్రేమతో సమాధానము చెప్పినారు. అతడు వెళ్ళిపోయెను. పిదప శ్రీ స్వామివారు అతడు సమాధానపడిపోయెనుగదా! అతనికి నే చెప్పినమాటలేవి? అని యెంతయాలోచించుకొన్నను జ్ఞప్తికి రాలేదు. ఇట్టి వచనము బ్లెడ్‌ప్రెషర్ తలలో బాగుగ నిండియున్నప్పుడే జరిగెను. పిదప వారే తెల్పి "నాయనా! అసమయమున స్వామి యేమి పలికించెనో అతనికెట్లు సమాధాన పరచెనో ఆవాక్యములు ఏమియు జ్ఞాపకములేవని, ఆశ్చర్యముగ వెల్లడించిరి. దీనినిబట్టి చూడ వీరికి ఉపాధికి గల వ్యాధులకు మధ్యన ఎంతయో అంతరమున్నది. ఆవ్యాధులు గల ఉపాధికి పూర్తిగ వారు పరులై సాక్షిమాత్రస్థితి ప్రవీణులై యున్నమాట స్ఫుటమగుచున్నది.

—: మరొక అద్భుత విషయము :—

శ్రీస్వామివారు ఆశ్రమమున నుండగ సామాన్యమగు నారోగ్యస్థితిలో మంచమునీదనే, యుంటుయుండిరి. సంతత చిదేకరసమయ శ్రీకృష్ణభావ తరంగక్రీడలే, భావానందస ముద్రరూపులగు శ్రీ స్వామివారికి సహజమైయుండెను. ఇట్లుండనొకనాడు శ్రీవారికి అద్భుతమగు స్వప్నముకలిగెను.

దానిని గూర్చి వారిట్లు తెల్పిరి. పమన; నేనొకచిన్న విమాన మున కూర్చున్నట్లు గోచరించెను. అందు నేనుగూర్చొని విమా నముచుట్టు ప్రక్కల క్రిందిభాగమున చూచితిని. అదియాశ్చర్య ముగ నున్నది విమానమును చూచుసరికి భూమికిమూరెడెత్తున యదినిలచియున్నది. అట్లుండుటనుజూచిఆశ్చర్యపడి,ఇట్లనుకొం టిని. "ఇదేమి యద్భుతము? భూమినానక ఈ విమానమెట్లు అంతరాళముననిలచియున్నది?కూర్చొనుస్థలముమాత్రము,నడు మ మెత్తనిపరుపువేయబడి, కాళ్ళక్రిందికిజాగవిడచు నట్లనుకూ లముగయుండి విచిత్రముగనున్నది. సరి నేనిక యందుకూర్చుం టిని.ప్రభువెంత యనుగుణముగ నమకూర్చెను? అని యనుకొని విదప నా విమానమును జూచి ఇది నడువగలదా! లేదా! ఒకసారి యాజ్ఞాపించిచూతము! అని యనుకొని పదీ! అటు నడువుము! అని యన్నంత మాత్రమున భూమినానక యేమాత్రమైన ధ్వనిలేక నడచుచునే యుండెను. అద్దానిని గాంచి అహో! పమి విచిత్రమిది? కూర్చొన నమకూలముగ నుండుటయేగాక ఎచటికైన పోవుటకు గమనశక్తిగూడ గల్గి యున్నది. ఎంతదయతో ప్రభువు దీని నొసగెను. ఎవడిట్టి విమానము నీయగలడు? అని యొక్కసారి తూర్పుభాగమును చూచితిని. ఆ ప్రదేశమునకు దూరముగ నొక సముద్రము కనపడుచుండెను. అందు శ్రీనర్సమాంబగారు వీరికికనుపడెను. కాని అంతటి సముద్రము శ్రీనర్సమాంబకుమాత్రము మోక్షా లివరకే యుండెను. ఆయమ్మనాశ్రయించి చుట్టుప్రక్కలవారు కూడ కొందరుండిరి. వారికిగూడ నీ సముద్రము మోక్షాలి వరకేయుండెను. ఈయమ్మ నాశ్రయింపక కొందరు దూర మున నున్నవారుగూడ, కానవచ్చిరి. వారు నడుమువరకు

కంఠమువరకు గూడ నీరు గలిగి మున్కలువేయునట్లుగ కన్పడిరి. అటువైపునగల శ్రీ నర్సమాంబను జూచి ఈ విమానమును, ఏదీ! అటునడుపుము! అని యాజ్ఞాపించుటతో, చల్లగ నా విమానమున నర్సమాంబ వద్దకు జేరితిని. ఆమె దగ్గరకు, చని అమ్మా! ఈ సముద్రమున నున్నావేల? ఏమి బాధ యగుటలేదా రమ్ము! పోవుదము! అని యన, నర్సమాంబ యిట్లనెను. "స్వామీ! ఇక్కడ నాకేమియు బాధ లేదు. ఈనీటిలో నెంత దిరిగినను, మీదయవలన మోకాలు వరకే, నీరున్నందున, నాకేశ్రమలేదు. అనవిని నేను "అట్లైనచో సరి!" అని అవిమానము నిక ముందుకు గూడ నడుపుమన నది సముద్రముపైన గూడ నీటినంటక మూరెడెత్తుభాగమున నది నడచుచున్నది. దానిపైన నక్లే గూర్చుండి, నలువైపుల దిరిగి అశ్రమమును జేరి యక్లే విమానము పైననే గూర్చుంటిని. అది నిలచినను, యక్లే పైభాగమున కుండెను. ఇంతలో మేల్కాంచితిన"ని తమయద్భుత స్వప్నమును దెల్పిరి.

ఈ స్వప్నవిషయమును పర్యాలోచనసేయగ, ఈవిషయము శ్రీస్వామిదయతో నిట్లు స్ఫురించుచున్నది. శ్రీవారు కూర్చొనివచ్చిన విమానము సచ్చిన్మయుడగు శ్రీరాధాకృష్ణ ప్రభువే. పూర్ణతమవృత్తులతో నెలకొనియున్న దివ్యభావము. అట్టి పూర్ణతమ దివ్యభావమున శ్రీస్వామివారు స్థిరపడి కూర్చొని యా విమానము స్వతంత్రముగ నెచ్చటికన నచ్చటికి సంకల్పించినంతమాత్రమున పోవుటయని యనిపించుచున్నది. ఆభావవిమానమునకు ప్రపంచసంబంధము సత్యముగ ఏమాత్రముండదు. అందువలననే దేనినంటక నిర్లిప్తముగ నది దిరిగెను.

ఇక సముద్రమున నిలువబడియున్న శ్రీ నర్సమాంబ ఆదినుండి శ్రీ భావానంద ప్రభువు దయాభాగ్యమునంది యున్నది. కావున ప్రపంచ సముద్రమున మున్నను మోకాలివరకే నీరు గలిగి నవలీలగ సంచరింప సమర్థురాలై యుండెను. ఇంకను శ్రీనర్సమాంబ చుట్టుప్రక్కల నిలచిన వారుకూడ ఆస్థితిలోనే యుండుట, అయమ్మను తెలిసికొని నమ్మి యనుసరించిన వ్యక్తులుగూడ ఆయమ్మ చాపున నిలచుటమాత్రముతో సముద్రమున మునిగెడు దుర్గతపట్టవని స్ఫుటముగ బోధింపుచున్నది. మరియు స్వప్నమున శ్రీ స్వామివారు అద్భుత విమానమున నుండిగూడ దయతో శ్రీ నర్సమాంబ దగ్గరకు తొలుతనే వెళ్ళి, అయమ్మ యోగక్షేమముల తెలిసికొనిపోవుటలో నిది వరకు తామిడిన అభయప్రదాన శపథమును మరువక నుద్ధరించు దయాభుత్వము, స్వాధీన భక్తరక్షకత్వము, స్పష్టమగుచున్నవి. ఆవిమానము దిగక అందు కూర్చొనియుండియే మేల్కాంచుటలో సంతతము శ్రీ స్వామివారు పూర్ణతమదివ్య భావారూఢులై యుండిరని ధ్రువమగును. మనతో మాటలాడినట్లున్నను వారిస్థితి యలౌకిక ప్రభుపరవశ స్థితియే యగును. ఈపైనవచ్చిన శతశృంగ ప్రయాణకథనుండి ఈ విమానప్రయాణకథనుండి ఈరెంటికిపైన సన్యాసాశ్రమ స్వీకారమునకు ముందువచ్చిన దివ్య విమానారోహణఘట్టమునుండికూడ, శ్రీ స్వామివారు ఆశ్రమమునుండి పలువిధముల బోధలుసల్పుచున్నను పూర్ణముగ దివ్యాతి దివ్య లోకమునకు చెందిన జగత్ప్రభువులై యుండిరనుటలో రవంతసందేహము లేదని గట్టిగ చెప్పవచ్చును.

సాధకలోకమునకు అవశ్యముగ గమనింపదగిన దివ్య విషయమొకటి శ్రీస్వామివారిలోనున్నది. అదేమన తనను సంపూర్ణముగ గమ్యస్థానమునకు జేర్చదగిన ఉద్ధారక మూర్తులమగానమ్మి తన కధీనులైయున్న జీవులయెడల పరమదయాళువులై కరుణించి దనతోపాటు ఆశ్రితులనుగూడ కొనిపోవ నభయప్రదానము శపథపూర్వకముగ నొసగి అయభయ చానమునకు చాఱిణ్యముతో పాటుబడునట్టి, దయాళుత్వము, పరమ ప్రభులఱుణముగ వీరిలో సంపూర్ణముగనున్నది. ఇందులకు నిదర్శనము గమనింపదగును ఎట్లన:

శ్రీ నర్సమాంబగారు శ్రీనారాయణగారికి చెల్లెలని చరిత్రలో నిదివరకు తెలిసినవిషయమే! ఆ శ్రీ నర్సమాంబగారు అదినుండి శ్రీ స్వామివారినే సర్వస్వముగ నమ్మియుండెను. వారిచే ఆత్మోద్ధారక పరమ పర్శిపులనుగ నుపాసింపుచు, తన జీవితము వారిసేవకు వారున్నంతవరకే యుండవలెనను దృఢసంకల్పముతో నుండెను. ఈ దృఢసంకల్పమునకు అభయ ప్రదానము శ్రీ స్వామినుండి వచ్చినసేకదా! ఆయమ్మ హృదయము శాంతించును. అందువలన పర్శిపులగు శ్రీ స్వామి వారి యభయ ప్రదానమును గూర్చి లోలోన పరితపించుచు ప్రార్థింపుచుండెను. ఒకనాడు శ్రీనర్సమాంబగారికిట్లు స్వప్నమయ్యెను. అదెట్లన ఒక దివ్యపురుషుడు విలక్షణ తేజస్సుతో నుదుట గోపీచందనముతో గోవిందనామము ధరించి పేటాపాగ తలకుజుట్టి పరమప్రేమతో వచ్చెను. అచ్చటనే యొక చోట శ్రీ నర్సమాంబగారున్నారు. మరొకచోట శ్రీ స్వామి వారున్నారు, ఆవచ్చిన పురుషుడు శ్రీవారిదగ్గరకు వెళ్ళి

ఇట్లనును. "ఇదిగో! నాయనా! చెప్పుము! నర్సమాంబకు విదేహాముక్తి యెప్పుడు? అనియన శ్రీవారిట్లనిరి; "తప్పక నాతోడ నాయమ్మ" యన విని తిరిగి ఆదివ్యపురుషుడు, యర చేతి నాడించుచు నిట్లనెను. మరీ విషయము గట్టిగ నమచు న్నావా? అని పలుక శ్రీ స్వామివారు అదేమిస్వామీ! యట్ల నెదరు. తప్పక గట్టిగనే యనుచున్నాను. "నాతో నాయమ" అనియన, విని యాపురుషుడు వెళ్లెను. ఇంతలో నాయమ మేల్కాంచెను.

ఈ స్వప్నమూలమున తన్నాశ్రయించిన జీవులగూర్చి శ్రీస్వామివారి దయాళుత్వము; యభయప్రదానము ప్రకట మయ్యెను గదా! దానిచ్చిన అభయ ప్రదానమునకు, తానుప పడుటయుకూడ, పరొక ఘట్టముతో గ్రహింపనగును.

మరి కొలది దినములకు శ్రీనర్సమాంబగారికిట్లు స్వప్న మయ్యెను. ఎట్లన :- శ్రీనర్సమాంబ యొకగదిలో స్వామి వారికి వంటసేయుచున్నట్లుండెను. వంటజేయు గది కివ్వలి గదిలో శ్రీవారుండిరి. ఇంతలో శ్రీ స్వామివారిని తీసుకొని పోవుట కొక పురుషుడు బండివంటి వాహనమొక దానిని తీసుకొని వచ్చెను. ఆ వచ్చిన పురుషుడు శ్రీవారితో నిట్లనెను. "స్వామి ప్రయాణముగండు" అని యన, వారిట్లనిరి. "ఇదిగో నాయనా! నర్సమాంబ రానిదే యిచ్చటినుండి నేను బయ ల్దేర వీలులేదు. నర్సమాంబ ప్రయాణమగునేని నేనును ప్రయాణమునకు సిద్ధపడుదు"ననిరి. ఈమాటవిని యచ్చట నున్న ఈశ్వరుడు వచ్చి "అమ్మా! మిమ్ములను శ్రీవారు

త్వరగా ప్రయాణము గమ్మనుచున్నారు. కాబట్టి వేగముగా ప్రయాణము గమ్మ''ని యన శ్రీ నర్సమాంబ యిట్లనెను. 'ఈశ్వరా ! నాకిచ్చట నేమియు పనిలేదు శ్రీస్వామివారి వంట పని తప్ప మరేమి' లేదు. వారిసేవకొఱకేయుంటిని. ఆ పని తప్ప నాకింక వేరుకార్యము జీవితమున నుండనేరద'ని దృఢముగ తన నిర్ణయ పూర్వక ప్రత్యుత్తరమొసంగెను. అంత తిరిగి యా పురుషుడు శ్రీ స్వామివారి ప్రయాణమునకై హెచ్చరించెను. అప్పుడు శ్రీ స్వామివారు ప్రయాణమును గూర్చి పూర్వపు సమాధానమునే తెల్పిరి. చివఱకు వంటపని ముగిసిన పిదప శ్రీనర్సమాంబ ప్రయాణమై వెలుపలికి వచ్చెను. అప్పుడు శ్రీస్వామివారుకూడ, ప్రయాణమై యావచ్చిన బండిలో నిరభ్యంతరముగ కూర్చొనిరి. శ్రీనర్సమాంబకూడ వెళ్ళి బండిప్రక్కన నిలువబడియుండ, శ్రీవారు లోనికి 'రమ్మ'ని సంజ్ఞ జేసిరి. అంత నామెకూడ బండిలో కూర్చొనెను. ఇంతలో మేల్కువ గల్గెను.

ఈ స్వప్నము విచారింపగా, విషయమిట్లు స్పష్టమగుచున్నది. ప్రయాణముకొఱ కెవ్వరెంత త్వర పెట్టినను, శ్రీవారు దివ్యధామమును గూర్చి పయనమైనను, ఆశ్రిత జీవియగు శ్రీనర్సమాంబనుగూర్చి తన అభయ ప్రదాన శపథమును విస్మరించినట్లు స్పష్టముగా తెలియుచున్నది. మరియు శ్రీ నర్సమాంబ, తన జీవితమునంతయు స్వామివారి సేవామాత్రమునకే ముఖ్యముగా నుద్దేశించుకొని యున్నది. కావున 'నా సమయమున కూడ' శ్రీస్వామిసేవను వదలలేన'ని యట్టిసేవ తప్ప నాకు మిగిలినది వేరేమి లేదనియు తెల్పుటచే నామె

సత్యనిష్ఠ స్పష్టముగా గోచరించుచున్నది. చివరకు పరిణామము శ్రీస్వామివారు తన అభయప్రదాన ప్రకారముగా నామెతో కూడ వెళ్ళి బండిలో కూర్చొనుట, ఈయమ్మ తన సదుద్దేశ ప్రకారముగా స్వామివారితో దివ్యధామమును జేరబోవుట, నివి రెండు ఘటించినవికదా. కావున శ్రీస్వామివారు తననే విశ్వసించి యాశ్రయించిన దీనుల నీ విధముగ తన యాశ్రిత భక్తరక్షకత్వమును, ప్రకటింప జేసిరి. ఇట్లు శ్రీ నర్సమాంబగారి ప్రయాణము, శ్రీవారి ప్రయాణానంతరము కొలది కాలమునకే, యని యా యిద్దరి ప్రయాణమున కిట్టి సంబంధమున్నదని పై ఘట్టములతో విశద మగుచున్నది.

ఇందుకు నిదర్శనము నాకొకటి రెండు పర్యాయములు ప్రత్యక్షమయ్యెను. ఎట్లన :- శ్రీ స్వామివారికి మిక్కుటముగ జబ్బు వచ్చినప్పుడు అంతకు పూర్వమే వ్యాధిలేక తేలికగా మున్న నర్సమాంబ హఠాత్తుగా నొక విధమగు జబ్బుతో పడిపోవుచుండెను. మరల శ్రీస్వామివారికి కొంచెము నయమగుటతోటనే యీమెయు నారోగ్య మొందుచుండెను. ఇట్లు రెండుమూడు మారులు చూచుట ఘటించెను. ఇట్లు ప్రత్యక్షముగ స్వామివారు చేబట్టిన వ్యక్తులయెడ దయా మహిమలు ప్రవహింప జేయుచుండిరి.

శ్రీ స్వామివారలంకరించిన స్థానమగు నాశ్రమమున జన్మించిన వారలు కామ కర్మములతో వచ్చు జీవులుగాక కర్మ శేషానుభవమునకు వచ్చిన కారణజన్ములే యను విషయము శ్రీవారి సంతాన మూలమున జీవిత చరిత్రలో మనకు

దెలిసెను. ఇక వారున్న ఆశ్రమ ప్రాంతమున నిత్య నివాసము సంభవించిన భాగ్యవంతులుకూడ, పుణ్యజీవులే యగుదురు. మానవులేగాక పశుపక్ష్యాదులు కూడ పావనత్వ మొందుటలో సందేహములేదు. ఇందుకొక నిదర్శనము ఈ క్రింది విషయముతో తెలియనగును.

ఆశ్రమమున నొక కుక్క యుండెను. అది మొదట వచ్చటివార లెంత దొలగించినను, కదలక యెటుపోక యచ్చే నివసింపుచుండెను. పోలేక నివసింపుచున్న శునకము నేమియు ననక దానికి ప్రతిదినమన్నమిడు నేర్పాటు శ్రీవారి యాజ్ఞతో జరిగెను. ఆ యన్నము దిని దొంగతనము మొదలగు నీచ కార్యము లేమియు జేయక జబ్బలు జాఅ విడచి యాశునక మచ్చే యుండెను. అదికొంతకాలమునకు ముదుసలియయ్యెను. కాలమాసన్న మైనందున యొకానొక హరివాసరమగునేకాదశి నాడు మరణించెను. ఆశునకము మరణించిననాటి రాత్రి శ్రీ నర్సమాంబగారి కీ విధముగ స్వప్నమయ్యెను. 'ఆ మరణించిన శునక శరీరమొక చోట పడియుండ, దానికి దగ్గరగానే శ్రీ స్వామివారు కుర్చీ వేసికొనిరి. అంతలో పదుగు రాశ్రమవాసులు వచ్చి చుట్టుగూర్చొని పరికింపుచుండిరి. వారలను గూర్చి శ్రీవారు భజనసల్ప నాదేశింప, వారలు, భజన మొనర్చి కొంతసేపటి కా నామభజనము ముగించిరి. అప్పుడు శ్రీస్వామి వారు శునక కళేబరమును గాంచి యిట్లనిరి. "చూచితిరా ! ఈ కుక్క ధన్యమై పోయెను. దీనికింక జన్మములేదు. ధన్యమయ్యెను." అని యనిరి. ఇంతలో నామెకు మేల్కువ గల్గెను.

ఎంత పామ్మన్నను వెడలిపోక మరణ పర్యంత మాశ్ర
ముమున శ్రీవారి సన్నిధిలో నిలచిన కుక్కకు సద్గతి లభించె
ననుటలో నింక సందేహమేమి. ఇట్లు దర్శనమాత్రమున పావ
నులను సల్పు మహా పురుషులు తమ పంచబడిన జీవుల నుద్ధ
రింపకుందురా? ఇట్లే భాగవతమున వర్ణింపబడి యున్నది.

సత్సంగేనహి దైతేయాః యాతుధానాః మృగాఃఖగాః
.....సత్సంగాన్మా ముపాగతాః-॥

సత్పురుష సహవాసముచేత మృగములు పశు పక్ష్యా
దులు, రాక్షసులు, ఎవ్వరైనను సత్పురుష సాంగత్య మహిమ
చేత నన్ను జేరుకుందురు." అని భగవానుడు దెల్పినట్లు
మహనీయులగు శ్రీవారి సాన్నిధ్యబలముతో జంతువగు శున
కము పరమపదము జెందెననుటలో సందేహములేదు. ఇట్టి
విషయ నిర్ణయమ్మపై స్వప్న మూలమునకూడ తేటతెల్ల
మయ్యెను. కావున సాధకునకు తొలుత సల్పదగిన కర్త
వ్యము సత్పురుష సాంగత్యమేయని అసాంగత్య మూలమున
గమ్యమువలకు జేరుట జీవునకు తథ్య"మని తేలుచున్నది.

—: దేవాలయ నిర్మాణము :—

శ్లో॥ కథం దృశ్యంభవే ద్దేవ దృశ్యాభావే భజేత్కథం।
అతస్తవావతారేషు రూపాణి నిపుణాభువి
భజంతి బుద్ధిసంపన్నా స్తరంత్యేవభవార్ణవం॥



(1) మ[illegible]
చేవాలయము ముంటివసము.

నిరాకార నిర్గుణ చిత్స్వరూపము ఇంద్రియములకు గోచరింపదు. అట్టిరూపము దృశ్యరూపమున లేనిచో నహైతుక పరాభక్తితో భజింపబూను జీవన్ముక్తులకు ప్రథమ భక్తితో, భజింపదలచు సాధకులకు సేవఘటించదు. అందువలన స్వరూప విజ్ఞాన సంపన్నులగు, నిపుణులు సంసారసాగరమును తరింప గోరు సాధకులు భగవానుని యవతారములలోని రామ కృష్ణాది పూర్ణతమ దివ్యరూపములను సేవింపుచు నిరాటంక ముగ విడచుటకే శాపులేక పరమప్రేమరుచి నాస్వాదింతురు. మరియు సంసారసాగరమును నిస్సందేహముగ దాటుదురు.

శ్రీస్వామివారు ఇర్వది సం॥లక్రింద ప్రస్తుత పాండు రంగా శ్రమముగా మారిన చోటు సహజ దైవిక వాతావరణ మగుట తొలుతనే యిచ్చట దేవాలయ నిర్మాణము కావలెనని దానిప్రక్కన విశాలమైన వంటశాల నొకటియు ఆలయము వెనుకభాగమున నందరు విశ్రమించుటకై భవనముల నిర్మాణ మును, కావలయునని యిట్లు శుద్ధ సంకల్పమును జేసిరి. మహా పురుషులు, చేసిన సత్య సంకల్పములు కార్యరూపమున వెలు వక ఎంతకాలము దాగుకొని యుండును? అదియుగాక. సత్పురుషులేదైన సంకల్పించిన వెంటనే భగవానుడు, వారి మనుగమించి యుండునుగావున హృదయములో ప్రవాసి పెట్టు కొని మరువకుండును. ఆ సంకల్పములను, ఫలింప జేయు సమయమును, తానే నిరీక్షింపుచుండును. అవిలుప్త జ్ఞాన రూపుడగు ప్రభువు, అదివ్యసంకల్పమును, కార్యరూపమున సిద్ధింపజేయు సమయము రానేవచ్చెను. మరొక కారణము కూడ మున్నది. అదేమన; శ్రీవారి కనపాయినియైయున్న,

యశోదామాత పెడలిపోయెను. ఇక కొలదిదినములకు, శ్రీ వారికి భాయవలె విడువక యున్న మరొక వ్యక్తి ఈశ్వరుడు గూడ వెళ్ళనువ్వాడు. ఈతడే ఆశ్రమ సంస్థ. ఎక్కువగా చెప్పవలెన్న. మత్సవ విగ్రహమువంటివాడు. మూల విగ్ర హముల, ప్రకాశ పరిభావము లుత్సవమూర్తులు లేక, బయ ల్పడజాలవు. కావున నీశ్వరుని జీవిత, సమాప్తి కాసున్నదని, యిప్పుడు శ్రీవారు సంకల్పించిన ఆలయ నిర్మాణ సమయ మిదేయని స్ఫుటమగుచున్నది. ఇట్టి, ప్రభావితుడైన ఈశ్వ రుడే దీనికి కార్య నిర్వాహకుడుగా నుండుట, అట్టి కార్య సూచన శ్రీవారి కనపాయినియై పరమభక్తురాలై యొప్పిన యశోదాదేవివలన, జరుగుట నివిరెండు పరోక్షప్రభువగు శ్రీ స్వామివారికి జగత్ప్రభువుకు, ఉభయులకు సమ్మతమై యున్న దని, ప్రభువాక్య మిట్లు తెల్పుచున్నది:-


శ్లో॥ యేమేభక్తజనాఃపార్థ ! నమేభక్తాశ్చతేజనాః।
మద్భక్తానాంచయే భక్తాస్తే మేభక్తతమామతాః॥
ఆదిపురాణము,

"నాకుభక్తులైనవారు, నాకంత ప్రియముగా గోచరిం పరు. నాభక్తులైనవారికెవరు భక్తులో వారే నాకు పరమ భక్తులు" అని చెప్పినట్లు శ్రీవారికి స్వప్నమున శ్రీ యశో దమ్మ ఆలయనిర్మాణము సూచించెను. ఈశ్వరుడు చానిని నిర్వహించెను. శ్రీ యశోదమ్మ దివ్యలోక మలంకరించిన కొలది కాలమునకే శ్రీవారికి స్వప్నమున గోచరించి, వారికి నమస్కరించి వెళ్ళి అచ్చట, చింతచెట్టున్న మీది భాగమున,

దేవాలయ నిర్మాణమునకై ముగ్గుపోయుచుండెను. పదారు స్తంభముల మంటపమునకు సరిపోవునట్లు దీర్ఘముగ ముగ్గు పోయుచుండ శ్రీవారు మేల్కొనిరి. తొలుత నామెకు సమాధిని, ముగ్గుపోసినచోటుననే నిర్మింపదలచిరి. ఇపుడాలయ ములకు ముగ్గుబోసినట్లు స్వప్నమగుటతో నచ్చోట సమాధి నిర్మాణమును మానుకొని, ధర్మపత్రములద్వారా యశోదమ్మ సమాధిని, స్వామి మఠమునకు ముందు నిర్మించిరి. ఆ యుద యమున శ్రీ స్వామివారు తనకుగల్గిన స్వప్నమును ఈశ్వరుని విశ్వనాథశర్మలను పిలచి, తెల్పి తామే యచ్చటికి వెళ్ళి నిలచి నిర్మాణ ప్రణాళికనంతయు స్పష్టపరచి విజయ సం॥ భాద్రపద బహుళషష్ఠి, (19-10-1953) లో ముహూర్తములను స్థాపింప, పదారు స్తంభముల విశాల మంటపమునకు ముహూర్తము చేయించిరి. ఆదినములు పితృపక్షములు, షష్ఠితిథి, శుభములు గావనిన, విషయము బాలురకు సైతము తెలియును. ఇక నీ విషయము శ్రీవారికి తెలియకుండునా? కాని పరమభక్తు రాలై యశమును శ్రీవారికే త్యాగము జేయవచ్చిన, "యశోదా" మాతజేసిన సూచన యొకటి ప్రభుసల్పిన సత్య సంకల్పమును ఫలింపజేయ ప్రేరేపించిన ప్రభుదయ రెండవది.

ఇన్నిటికి మూలమైన శ్రీవారి దివ్యాత్మలోని శుభసం కల్ప బలమొకటి. నివియన్నియు కలసి, స్థూలమైన తిథివారా దుల, యశుభత్వము నింక తలయెత్తవచ్చునా? శుభత్వమును సృష్టించిన దివ్యపురుషుల కశుభమెచ్చటినుండి వచ్చును? దేనిని వీరు గ్రహించిన నదియే సర్వశుభమగును. కావున సుముహూ ర్తము సల్పిన నాటినుండియు, పనివారలందరు వచ్చి యవిచ్ఛి

న్నముగ, నిర్మాణకార్యము జరుగుచుండెను. రాతికట్టడము జరుగుచుండ శ్రీవారు ఉప్పరవానితో "చిన్న రాళ్ళు పొందించుచు మధ్యన గెనెట్ రాయిని తప్పక వేయుము"ని తెల్పిరి. అది వినక, వాడట్లే యేమియు కాదని యన్ని చిన్న రాళ్ళనే పొందింపుచుండెను. మరియొకమారు శ్రీవారు తెల్పినను వినక వాడట్లే సల్పుచుండెను. అట్టియెడ జగత్ప్రభువే యా రాత్రి యుప్పరవాని స్వప్నమునవెళ్ళి యిట్లు జేసెను. "అరే! నేను మధ్యమధ్యన గెనెట్ రాయి వేయుచు రాతికట్టడము సాగించుమని యెంతచెప్పినను వినక నీకు దోచినట్లే జేయుచున్నావు" అని యనుచు కోపముతో, వొక్క చెంప దెబ్బ వేసి పోయెను. వెంటనే మేల్కాంచి వాడే స్వయముగ వచ్చి జరిగిన విషయమును శ్రీవారికి తెల్పుకొని యిక మీరు చెప్పినట్లే చేయుదునని నమస్కరించి వచ్చెను. మరునాటినుండి గెనెట్ రాయిని వేయుచునే కట్టడమును సాగించెను. పని పూర్తికాజొచ్చెను. ఇక ప్రతిష యెప్పుడని, యేమూర్తుల ప్రతిష్ఠయను విమర్శను శ్రీవారుచేసి, వాని నిర్ణయ మిట్లు చేసికొనిరని తెలియుచున్నది; మనది యద్వైతసంప్రదాయము కావున శ్రీ శివుని ప్రతిష్ఠించుట ముఖ్యము. శ్రీవారు ప్రథమున శ్రీ ధర్మస్వరూపుడగు శ్రీరాముని యుపాసించి, పూర్వ మీమాంసను పూర్తిచేసికొనిరి. కావున ధర్మానుపానము కొరకు వచ్చిన పూర్ణావతారమగు శ్రీరాముని ప్రతిష్ఠింపనెంచిరి. ఇక పూర్ణతమమైన జ్ఞానలీలావతారమగు, శ్రీకృష్ణ ప్రభువులోనే శ్రీవారి భావమునకు పర్యవసానము గల్గియున్నందువలన నుత్తరమీమాంసను శ్రీకృష్ణోపాసన వలన పూర్తిచేసికొనిరి. కావున శ్రీ రుక్మిణీ పాండురంగ మూర్తుల



శ్రీ రుక్మిణీ పాండురంగమూర్తులు



శ్రీ సీతారామలక్ష్మణమూర్తులు

ప్రతిష్ఠింపసెంచిరి. మరియు శ్రీవారికి గల్గిన స్వప్నమాలలో పరమ భక్తశిరోమణియగు, శ్రీ పర్వతన్నాంజనేయమూర్తి ప్రకటమయ్యెను. కావున అంజనేయస్వామినే ఆళ్వారుక్షేత్ర పాలునిగా ప్రతిష్ఠింపతలచిరి. పై స్వప్నమాలలోనే శ్రీదేవి శ్రీ స్వామివారికి సాక్షాత్కరించి తన నామమును భవానిదేవి, గా వ్యవహరింపుమని యాజ్ఞ యిచ్చెను. గావున నల్లశిలతో దివ్యమైన శిల్పకళ నుట్టిపడునట్లు శ్రీదేవీమూర్తిని సిద్ధము చేయించిరి. కాని దేవీభక్తులగు శ్రీ చంద్రమౌళిశాస్త్రిగారి ద్వారా ఇట్టి ప్రతిష్ఠ జరుగుటకు శ్రీవారు భయమొనంగిరి. ఆ కారణమున, చంద్రమౌళిశాస్త్రిగారి యభిప్రాయము లేక ప్రతిష్ఠించుట కభయదాతలగు శ్రీవారికి వీలులేక యిప్పటికిని భవానీదేవి ప్రతిష్ఠలరుగలేదు. పై విధముగ శ్రీ శివ పంచాయతనము శ్రీరామత్రయమును శ్రీ రుక్మిణీ పాండురంగ యుగళమును ప్రతిష్ఠ చేయదలచిరి. వీనిలో శ్రీ రుక్మిణీ పాండురంగ మూర్తులను శ్రీవారే స్వయముగా పరీక్షించి పండరిపురమునుండి తెచ్చినవి సిద్ధముగానే యుండెను. కాళీక్షేత్రమునుండి తెచ్చిన దివ్యమైన బాణలింగములు గల శివలింగముండెను. ఇక శ్రీరామత్రయమును జయపూరునుండి పాలరాతి విగ్రహముల దెప్పించిరి. ఈ పదారు స్తంభముల మంటపములో చిన్ననిమూడు ఆలయములను వరుసగా నిర్మించి దేవతామూర్తుల కందమగు వేదికలువేసి నవీనవైభవముగా నన్నిటిని సిద్ధపరచిరి. శ్రీ జగన్నాథునితో వేకీభవించి శ్రీ స్వామివారు జయ సం॥ ఆషాఢ శు॥ ౧౦ వాడు (జూలై 1954) లో దేవతా ప్రతిష్ఠలకు ముహూర్తము నిర్ణయించిరి. సప్తమినుండి దేవతామూర్తులకు జలాధివాసాది సంస్కారములను హోమాది కర్మములను సలిపి

ఉదయమున దేవతల ప్రతిష్ఠించిరి. మధ్యభాగమునగల ఆలయ ములో శ్రీ రుక్మిణీ పాండురంగ మూర్తులను ప్రతిష్ఠించిరి. శ్రీ పాండురంగ స్వామివారికి కుడివైపునగల ఆలయములో శ్రీశివదేవుని ప్రతిష్ఠించి సూర్య నాగదేవాంబికలను గణేశుని, నందికేశ్వరుని ప్రతిష్ఠించిరి. శ్రీపాండురంగ స్వామి కెడమవై పునగల ఆలయములో శ్రీరామమూర్తిని, సీతాదేవిని లక్ష్మణ మూర్తిని ఒకేపీఠికపైన ప్రతిష్ఠించిరి. శ్రీరామదేవునకుముందు వాయవ్యకోణమునకు ముఖ్యాంజనేయమూర్తిని ప్రతిష్ఠించిరి. మఠమునకు ముందు సమాధివెనుక భాగమున శ్రీవీరవిశాప మూర్తియగు నాంజనేయస్వామిని క్షేత్రపాలకునిగ చిన్న ఆలయమున ప్రతిష్ఠించిరి. ఇట్లు శ్రీవారు తమ దివ్యసంకల్పాను సారముగ నూతన వైఖరిగల నిర్మాణములు గావించి తమ యుపాసితదేవతలను స్వప్నమాలలో భగవానునిచే సూచింప బడిన దేవతలను ప్రతిష్ఠించుకొనిరి. ఇట్టి దేవతాప్రతిష్ఠల ద్వారా తమ పూర్ణ తమ దివ్యభావమునే శ్రీ స్వామివారాశ్రమమున ప్రతిష్ఠించి ఆశ్రితజీవుల నుద్ధరించుటకు ఆశ్రమమునుగా మన కందించినా రనుటలో సందేహములేదు.

విశాలమైన ఈ దేవాలయ నుంటపమునకు, కుడిభాగ మున, మరింత విశాలముగ నొక, గొప్ప మంటపమును గట్టిం చిరి. ఈ మంటప నిర్మాణమున కుద్దేశమేమన, వచ్చిన అతిథు లకు, భవనము, వంటశాలలు, మొదలగునవి సిద్ధపడెను. దేవ తల కాలయములు సిద్ధమయ్యెను. ఇప్పుడు, దేవతలు, మాన వులు ఇర్వురికి నిలువ నీడ యేర్పడెను కాని, నోరులేని పశు వులకు తావేది? మహాత్ములకు "పశువులని, వానియెడ

నుపేక్షయుండక, 'పరాధీన జీవులని" కరుణయే మిక్కుటముగ నుండును. గీతలో కూడ, "శునిచై వ శ్వపాకేచ పండితాస్సమ దర్శినః" అని ఆత్మ విజ్ఞానులు, కుక్కలో, చానిమాంసము దినువారిలో సమరసమైన బ్రహ్మ వస్తువునే దర్శింపు చుందురని చెప్పబడి యున్నది కావున, శ్రీవారికి, గోదేవతలకు చాటేమి లేకపోయెనని గోమాతలకై అంతటి విశాల మంటపమును నిర్మించిరి. దేవాలయములకువలె, ఆమంటపమునకు గూడ నంతయు రాతికట్టడమే గావించిరి. గోవులందు శ్రీవారి సంపూర్ణ దేవతా బుద్ధిగలదు కావున. గోదేవతలుండు మంటపములుగూడ, పూర్తిగ రాతితోనే కట్టించిరి. ఆ మంటపమునకు పవిత్రమైన, "గోపాల" మంటపమను పరిశుద్ధ నామము సేర్చరచిరి. ఈ నామముతోనే యిప్పుడు వాడబడుచున్నది. ఈపేరుతో నున్న మంటపమును, మానవులాక్రమింపవలదన్న, శ్రీవారి శాసనము, ఆషాఢ యుత్సవమునాడు దప్ప యెల్లప్పుడా చరణలోనే యున్నది. ఈమంటపము, పై ఆలయములను, ఈశ్వరుడు వెళ్ళకముందు జరుగవలెనన్నట్లు, పూర్తియయ్యెను. తొలుత, బోటిగడ్డలపై సంకల్పించిన, శ్రీవారి సత్యసంకల్పములు, నేటికి సంపూర్ణముగ, ఆకారములను చాల్చి ప్రత్యక్షమగుచున్నవి.

—: ఈశ్వరుని స్వామిలోకయాత్ర :—

శ్రీ స్వామివారి కనన్యశరణాగతుడై "యీశ్వరుడ"ను ముఖ్యశిష్యుడుండె, నని జీవిత చరిత్రలో నిదివఱకు తెలిసికొంటిమి. ఇంతవఱకతడు సల్పిన ప్రత్యక్ష నిస్వార్థ సేవలను బూచి భాగ్యము, అంతటి పావనుడదృశ్యుడై పోయిన విషాదము, నివి రెండు మనకిప్పుడు హృదయమున, విరుద్ధ సన్ని

వేశమునై నిలువక దవ్వపు. నిరంతరము శ్రీ స్వామివారి శరీరమునకు మరొక శరీరమై, ఈశ్వరుడు వారికి చేయని సేవ లేదు. వేలకొలది, జనమునకు, అన్నమిడునట్టి, ఆశ్రమ మహా కార్యము నిటీవల, పలుశ్రమలుపడి, అచ్చటికి దగిన, తరినేల, లేనికారణమున పరగ్రామములలోని భూములనైతము, కొళ్ళ పద్ధతిగ తీసుకొని, నైవేద్యముచేసి అరువది, డెబ్బదిపుట్లధాన్యము వినియోగించదగిన, శ్రీస్వామివారి అన్నదాన రూప భూత తృష్ణాభిప్రాయమును, అన్నిపుట్ల ధాన్యమును బండించి ఆశ్రమ సంస్థా నిర్వహణరూప సేవను, జీవితాంతము వరకు నఖండముగ నొనరించెను. మొదట యోగియై, ప్రాణాయామా దికముల నొనర్చి, మధ్యన భక్తుడై, భగవన్నామ భజనముతో తన్మయుడై, చేయువారల నైతము తన్మయుల నొనర్చి, పిదప నిష్కామ మహాకర్మయోగియై, విరివిగ వ్యవసాయ భాగమును, సర్వవిధాశ్రమ కార్యములను సల్పెను. ఇతని చూచునపుడు, ఏవేషభాషలులేని, వ్యవసాయిక, కర్మయోగిగ, మిక్కిలి నిరాడంబరముగ, కన్పడుచుండును, కాని శ్రీస్వామి వారి, పవిత్రబోధలచే, బుద్ధమూర్తియై, పరిశుద్ధుడై యుండెను. ఇతనికి ప్రతి సం॥ వ్యవసాయకార్య పరిశ్రమల వలన, శిశిర ఋతువు, సమయమున సామాన్యముగు నవారోగ్యము ఘటించెను. రెండు, మూడు. దినములు గడచుటతో శాంతించు చుండును, అటులే, పోవలంబి మాఘ శు॥ నవమినాడు, ఈశ్వరునకు కొంచెము జ్వర మారంభమయ్యెను, అది, తెల్ల వారి కొంచెమెక్కువగా, కన్పడెను. దీనికేదైన, యౌషధ మీయవచ్చునా ? యని శ్రీవారు, జగత్ప్రభు నడిగిరి. ఏమి

వలదని ప్రభు వాజ్ఞాపించుటతో, నదియే తగ్గునని, సహజముగ నుదాసీనము వహించిరి. ఆ జ్వరగ్రస్తుడైయున్న యీశ్వరుడు. "ఎవడేపని జేసెను? ఎవడేమి చేయదగి యున్నద"ని పనిజేయు మనుష్యులను తెలసికొనుచు, చెప్పవలసిన పనులను చెప్పుచునే యుండెను. మూడవ దినమున కొంచెము జ్వరము తగ్గెనని అటునిటు దిరుగసాగెను. అదిగాంచి యిటులే తగ్గిపోవునని యందరూహించిరి. అట్లుగాక నాల్గవ దినమున తిరిగి యాజ్వరము, మరింత విజృంభించెను. అట్టిస్థితిలో ప్రతి దివము శ్రీ స్వామివారి సన్నిధిలోనే శయనించువాడు. నాటి నుండి నామూలముగ శ్రీవారికేమియిబ్బంది యగునో? యని తన పడకను మార్చుకొనెను. ఈశ్వరునకు జ్వరము మరింత హెచ్చెనని శ్రీ స్వామివారికి దెల్పిరి. విని శ్రీ స్వామివారు ఔషధమేదైన నొగగుటకు జగత్ప్రభువునడుగ నే యౌషధమునకు సెలవు రాకుండెను. "ఆ పవిత్రాత్ముడు యే యౌషధములతోడనో బాగుపడదగినవాడు కాడు. అతనికి తానే యసమానమగు నౌషధము నిడి రావించుకొనదలచి, జగత్ప్రభువే యౌషధమునకు సెలవిడలేదని" స్పష్టమగుచున్నది. అంతియేకాక ఫలమునాశించినవాడు చెట్టుమీద పూర్తిగ మక్కినపండు యిక నెంతోకాలముంచనోపనట్లు, ప్రభువు స్వాంశరూపులగు శ్రీవారి యఖండసేవలలో పరిపూర్ణుడైన ఈశ్వరుని తనదగ్గరకు లాగుకొన దలచెను. అందువలననే యౌషధముల కనుమతింపలేదు. ఈశ్వరుడు వేరొకచోట జ్వరముతో శయనించినను లక్ష్యము శ్రీ స్వామివారి, చరణముల మీదనే నిడుకొని పరుండెను. జ్వరము రాకముందే ఒక సూచనను ప్రభువు గంభీరముగ సూచించెను, ఈశ్వరుడు ప్రతిదినము

శ్రీవారి సన్నిధిలో అధ్యాత్మరామాయణ పారాయణమును సల్పుచుండెను. అట్లు జరుగుచుండ నొకనాడు ప్రభువు స్వప్నమున గోచరించి "ఇదిగో! ఈశ్వరుడు పారాయణము నాల స్యముగ చేయుచున్నాడు. త్వరగా అధ్యాత్మరామాయణ పారాయణమును పూర్తిచేయుమనవలెన"ని చెప్పెను. ఈ తెల్పుటయే భావినాటకమునకు నాందియయ్యెను. ఇక జ్వర గ్రస్తుడైన ఈశ్వరునకు నాల్గవనాటి స్వప్నమున ప్రభువు తన నాటకమును చూపలేక యిట్లు తెల్పెను. ఆ స్వప్న మెట్లన; ఆశ్రమమున కెదురుగనున్న రేకులకొండ నొక పెద్ద పీఠవేయ బడియుండెను. చానిదగ్గర కొక యెత్తైనపురుషుడు, దివ్య ధవళమూర్తియై వచ్చి పీఠమై కూర్చుండెను. అతని నీశ్వరుడు చూచి మిగుల నాశ్చర్యముగ "అహో ఎంతదివ్యమగు ధవళవర్ణ ముతో ఈ పురుషుడు ప్రకాశించుచున్నాడు? ఇత డేదివ్యలోక పురుషుడో?" అని యిట్లనుకొనుచున్నంతలో, అతడే హాఠా త్తుగ నేడేండ్ల యద్భుత దివ్యబాలునిగ మారెను. అతనివర్ణము లేతనల్లకలువ వంటి నీలకాంతులతో తళతళ మెరయుచు, మయూర పింఛము తలపై నించుక కదలుచుండ మనోహర మైన మురళిని చేతగొని యెంత ధృతిశాలురనైన తృటిలో నాకర్షింపజాలు, చిరునగవులు మోమునమెరయ మెరపుతీవె లను మరపించునట్టి దుకూలముల ధరించి బాలకృష్ణుడు ఈశ్వ రుని వైపే ప్రేమస్మిత వదనుడై పరికింపుచు, సాక్షాత్కరిం చెను. అట్లు శాసిల్లు దివ్యకిశోరుని, జూచినంతనే, ఈశ్వరుని సర్వ మనోవృత్తులు వెళ్ళి యా మూర్తిలో యొక్కుమ్మడిగ జొరబడెను. అంత నాకిశోరమూర్తి యంతర్ధానుడయ్యెను." అంత నీశ్వరుడు మేల్కాంచెను:-

ఈ స్వప్నమున ప్రభువు వైవిధముగ సాక్షాత్కరించి నప్పటినుండి ఈశ్వరుని మనస్సునకు పరిబలమైన కృష్ణ పారవశ్యము వర్ణింపరాకుండెను. మరియు నీశ్వరుని హృదయకోశమునుండి సందర్శనమైనది, మొదలు ప్రేమ ప్రవాహమేకాక శ్రీకృష్ణనామ ప్రవాహముకూడ స్వామినిగూర్చి అవిచ్ఛిన్నముగ వెల్వడుచుండెను. ఇప్పటి కీశ్వరుని శరీరావస్థ నొకయడుగైన నిడి నడువజాలకుండెను. అయినను తనయాత్మకు ఏకైక లక్ష్యమూర్తులగు శ్రీస్వామివారికి మాత్రమిస్వప్నమును తెలుపవలెనెడి యాశతో నుండి వచ్చిపోవువారివి "స్వామి వారు లేచిరా? యని" యడుగుచుండెను. రాత్రి వాటుగు గంటలకు స్వప్నమయినప్పటినుండి శ్రీవారికొరకు మధ్యమధ్యన లేచిరా? యని సమీపించిన వారితో తెలిసికొనుచుండ, ప్రభువీతని యుద్వేగమెంతవరకు గట్టిదో చూచెద నన్నట్లు పరీక్షారూపముగ శ్రీ స్వామివారిని నిద్రావస్థను వారుదయ మెనిమిది గంటలవరకు గల్గించినాడు. ఆయాస పడుచువైన, నీశ్వరుడు శ్రీవారు లేచినారనిన వార్తనువిని తొట్రిలుచు, శ్రీవారి మఠములోనికి జేరి, శ్రీవారికెదుట గూర్చొనెను. ముఖముప్రేమ దైన్యకళలుట్టిపడ స్వప్నవిషయ మంతయు వినిపించెను "స్వామీ! తుదికిమారిన మూర్తిలోని మధుర మనోహరత్వము సకలహృదయాకర్షకత్వము, చెప్పనలవికాదు. అది నాకు సర్వతోముఖముగ తాండవించుచున్నది. మీకు తెల్యని దేమి? ఇక శక్తి లేదు. దీనిపైనంతయు మీరేగ్రహింతురని తెలిపి, ఇక నేను పోదున"ని కొలదిదూరము వెళ్ళి తిరిగి "స్వామీ! యిక నేను పోవుచున్నాన"ని చెప్పి మరల మరల శ్రీ వారిని పరికింపుచు కష్టముగ వెళ్ళి తనకేర్పరచిన స్థానమున పడుకొనెను. పడకి

పైన శయనించి నప్పటినుండి ఈశ్వరునకు సర్వప్రపంచ విస్మృతి గల్గుటయేగాక శరీర స్మృతికూడ పూర్తిగ పదలిపోయెను. కనులు మూసికొనిపోయెను, ఎవ్వరుపిలచినను యెంతపెద్దగా పల్కరించినను ధ్వనులతని చెవిలో పేమాత్రము జొరబడుట లేదు. ఉదయము తొమ్మిది గంటలనుండి పవిత్రమైన ఈశ్వరుని హృదయకోశమునుండి యకస్మాత్తుగా మానవ ప్రయత్నము లేక కృష్ణనామ ప్రవాహము సాగుచుండెను. చూపరులెల్ల నీశ్వరుడు చాల అవస్థపడుచున్నట్లు గ్రహింపుచుండిరి. కాని యతని యవస్థ శరీర విషయముగాక స్వప్నదర్శిత కృష్ణప్రభువునుగూర్చియే యుండనోపును. సాన్నిధ్యమున నున్నవారికి కొంతవరకు "కృష్ణనామ" ధ్వని వినబడుచున్నది. కాని యెచ్చటనుండి యీనామామృతము వచ్చుచున్నద"ను విషయము కొంతసేపటికి పరీక్షించిచూడ, "నీశ్వర హృదయమునుండి" యని నిర్ణయమయ్యెను. ఈశ్వరుని యంతస్సునుండి వచ్చు "కృష్ణా! కృష్ణా! కృష్ణా!"అను నామస్మరణ మవిచ్ఛిన్నముగ పెదవుల కదలికయే లేక విలక్షణముగ సాగుచున్నది. ఇట్లు జరుగ పూర్తిగా ప్రాణావసాన సమయము సమీపించెను. సన్నిహితులంద రుచ్చైస్వరముతో పిలుచుచు, ఆహారమును గాని క్షీరమునుగాని యిడుటకు మిగుల నాతురపడుచుండిరి. పెదవులాడక శ్వాసమార్గముగా "కృష్ణా! కృష్ణా! యను దీర్ఘనామ స్మరణము చుట్టు మూడునాల్గు గజముల దూరమువరకు వినవచ్చుచుండె. వెళ్ళి యీవిచిత్రముగ సాగుచున్న నామస్మరణ విషయమును శ్రీవారికి దెల్ప వారు బ్రహ్మానందపడిరి. అవసానమువఱకు ఘటించిన ఈశ్వరుని పరిస్థితినికూడ శ్రీవారికి దెల్ప శ్రీవారు పరమదయతో వెంటనే

తులసీదళమును తులసీరసమునుకూడ యీశ్వరున 'కిమ్మ'ని పంపిరి. అప్పటివఱ కెందరెన్ని పిల్పులు పిలిచినను బల్కని యీశ్వరుడు అప్పుడు "ఈశ్వరన్న ! ఇదుగో ! తులసీ రసమును శ్రీస్వామివారు పంపినారు. వోరు దెఱువుమ"ని యనుటతో జీవనమునకై క లఖ్యమూర్తులగు శ్రీస్వామివారి మాటను వినుటతో కన్నులు దెఱచి యించుక చూచి వోరు దెఱచి తులసీరసమును తృప్తిగాగ్రహించెను. అప్పటికిగి కన్నులు మూసి కృష్ణనామ స్మరణమును దీర్ఘమగు స్థాయిలో జేయుచు నేస్మృతిలేక యీశ్వరుడీ లోక నివాసమును పూర్తిగ విడనాడి తులసీరస చానరూపమగు పరోక్ష స్వామియాజ్ఞను గైకొని మహోమధుర మూర్తియై సాక్షాత్కరించిన శ్రీకృష్ణ ప్రభుని ప్రబలమైన ఆకర్షణముతో దివ్యలోకమును గూర్చి ప్రయాణమయ్యెను. హేమలంబి మాఘ శుద్ధద్వాదశీ భానువారమున (1957-ఫిబ్రవరి) లో నీశ్వరమూర్తి. "తన సుసంగళత్వమునకు భంగ మేమాలస్యము జరిగినను కల్గునేమో" యని త్వరపడి చానున్న ఘోరకాలము జూడలేక శ్రీవారి సన్నిధిలో శ్రీవారికంటె ముందు వెళ్ళదగిన దీక్షతో లఖ్యమగు గోలోకమునకు వెళ్ళిపోయెను.

ఇట్టి పరమపావనమూర్తి యీలోకమునుండి వెళ్ళిపోయిన నాటి విషాదఘట్టము వర్ణింప నలవికాదు. చుట్టు పది గ్రామములవారు స్త్రీ పురుష బాలవృద్ధులందరు, నేకగ్రీవముగా నీశ్వరుని సహవాసము విడిపోయిన కొఱతకు విలపింప సాగిరి. ఆశ్రమమున చెట్టుచెట్టుకు గుండుగుండుకు దుఃఖించువారలే కానవచ్చుచుండిరి. శ్మశానమునకు తీసుకపోవు సాధ

స్నానమును సిద్ధపఱచి స్నానము జేయించి పవిత్రమైన ఈశ్వరుని కళేబరమును అందరు జేర్చెదు సరికి యొక్కడి నుండియో పూలమాల లధికముగా దెచ్చివేసిరి. శ్మశాన వాహనము (పాడె) క్రిందిజలమును శిరములందు ప్రోక్షించుకొన సాగిరి. శ్మశాన వాహనమును భగవదలంకృత రథమును ముందు సాగదీయుటకు పవిత్ర బుద్ధితో పాల్పడినట్లు, అహమహమి కతో జనులెల్లరు, నిస్సంశయముగ స్పృశించి పావనులైరి. ఇట్లవసాన క్రియలు పూర్తియయ్యెను. పిదప, శ్రీస్వామివారి కనపాయజీవుడై యుండదగిన యీశ్వరునకు, శ్రీయశోదామాత సమాధి ప్రక్కన మఠమునకుముందుగ, నితనికి సమాధి నేర్పరచిరి. ఆ సమాధిలో, నదృశ్యరూపుడై శ్రీస్వామివారిని, నిత్యము దర్శింపుచు, సేవింప నాశ్రమమున నిలచెను. ఇక నీశ్వరుని జీవనమెంత యాదర్శమో, ఆపవిత్రాత్ముని మరణము, లోకమున కంతటి యాదర్శము. ఒక యాదర్శమే కాదు. అట్టి మరణము. స్వాపిదయతో, ఘటించవలయునని. ప్రతి మానవునకును వాంఛనీయమే; ఇట్లే గీతలో వర్ణింప బడినది.

శ్లో॥ అంతకాలేచ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం
యఃప్రయాతిత్య జన్దేహం సయాతి పరమాంగతిం ॥

అను శ్లోకమున కీశ్వరుని మరణ ముదాహరణమై యున్నదనుటలో సందేహములేదు. "మరణకాలమున, కళేబరాభిమానమును విడచి నన్నే స్మరింపుచు నెవడు శరీరమును వదలుచు మరణించునో, అతడు, శ్రేష్ఠమైన గతిని

పొందునని" పై శ్లోకమున కర్థము. ఈశ్లోకమున, కళేబరమును విడచి స్మరింపుచు, శరీరమును విడచుచు, పోవువాడు" అని రెండుసార్లు శరీరత్యాగమును, జగత్ప్రభువుచ్చరించెను. దీనిలో స్వామి యభిప్రాయము, మరణసమయమున, శరీరాభిమానము రవ్వంతయులేక, వా స్మరణమును జరుపువాడు, పరమగతిని పొందునని తాత్పర్యము. అట్లే యా దర్మ ప్రాయుడైన ఈశ్వరుని, మరణమున ప్రభువు తన వాక్యమునకు నిదర్శనము జూపించెను. శ్రీవారి కనన్య శరణాగతుడైన ఈశ్వరుడు. స్వామికి సాక్షాత్సంబంధముగల, యోగ, జన, నామ భజనాదులలో నిష్ణాతుడై, పిదప స్వామికి పారంపర్య సంబంధముగల వ్యవసాయాది కార్యముల నొనరించెను. ఎప్పుడేది చేసినను, యథార్థముగ పదునొకండేండ్ల ప్రాయమునే, స్వామిసేవ కంకితమైన, జీవుడీశ్వరుడు, గావున తన ప్రత్యేకత యేమియులేక, జీవితమే భగవదనుపాన మయ్యెను. ఇట్లు కర్తృత్వలేశములేక, కర్మముల సలుపు నీశ్వరునియెడ బాధ్యతలన్నియు, శ్రీస్వామివారివేకదా! కావున నితడింక కార్యరంగమున నాడుటకు సమ్మతిలేక, పూర్తిగ తనకభిముఖముగ చేసి కొనదలంచి, వేల జనములో, వేలవనులలో దృష్టినిమిడ్చికొని యున్న నీశ్వరుని ప్రబోధములతో తనవైపు మరల్ప దలంచగ, అనన్యశరణాగతుడైన, నతనిని, కార్యరూపముగనే మరల్ప నెంచెను; ఇట్లు చేసినవారెవరు? అఖండ నిరావరణ పరమాత్మ రూపులగు, శ్రీవారే, తనకధీనుడైయున్న నీశ్వరుని కోరకంతర్యామి రూపముతో వెళ్ళి, భువన మోహనమగు, మధురాతి మధుర శ్రీకృష్ణ కిశోరుడుగ, మార్పునొంది, ఈశ్వరునకు దర్శనమొసగి, దర్శనమాత్రి

ముతో, తన యద్భుత మాధుర్యమును చవిజూపి, వేల వృత్తులతో విఱిప్తమైన యీశ్వరుని చిత్తము నొక్కమారు లాగుకొనెను. ప్రభువాకర్షించిన చిత్తము ఇంకెక్కడ ప్రవేశించును, ఎటువై పేమున్నదనిచూచును? ప్రభుదర్శనముతోద్రుతమైన చిత్తమను సువర్ణముతిరిగి శ్రీకృష్ణమూర్తియైగడ్డకట్టును.

అల్లే ఈశ్వరుని హృదయము సైతము, స్వామి యాకర్షించినది మొదలు, "కృష్ణ, కృష్ణ, కృష్ణ" యని, స్వామినే, సర్వత్రపరికింపుచు, స్మరింపసాగెను. ఈస్మరణము, శారీరికముగ జరుగుచున్నను, శరీరస్మృతి యేమాత్రము లేక, తృటిలో చెవులకు బధిరత్వము, చర్మమునకు, స్పర్శజ్ఞానము లేదు. కన్నులకు వేరొకచూపు లేకపోవుట, మొదలగునవి జరిగి, శారీరిక స్మృతి పూర్తిగ లేకపోయెను. స్మరణ సలుపునపుడు, ఈశ్వరుని వెదవులాడక, శ్వాసమాత్రముతో, నామ స్మరణము సాగుటకు అనన్య శరణాగతునియెడ, ప్రభువే, యిట్టి యఘటిత ఘటనము చూపెను. శ్రీస్వామివారు, తమ యమోఘ దయతో, అంత్యకాలమున నింకటి భాగ్యమును పరిసాదించెను. సత్యముగ నింతటి భాగ్యప్రసాదమున కీశ్వరుడొక్కడే శ్రీవారిముందొడిజూప గల్గెను.

—: శ్రీవారి యనుగ్రహశక్తి :—

ఒకమా గద్భుత ఘటనమొకటి జరిగెను; అదేమన: వాసాలామట్టి,యను గ్రామమువారు. శ్రీస్వామివారి పద్దకు వచ్చి, మాకొక యాలయము నిర్మింపతలంపున్నదని. వారి

యాజ్ఞను పొంది, శివాలయము, రామాలయముల నిర్మించిరి. ఆయూరివారు చాలవరకు శ్రీస్వామివారి శిష్యులు. అందువల్ల వీరి యనుగ్రహ బలమున నిర్మాణ క్రమమును పూర్తిచేసిరి. ఇక దేవతా ప్రతిష్ఠాకార్యము జరుపవలసియున్నది ఆ ప్రతిష్ఠా విషయమైకూడ, శ్రీస్వామివారి దగ్గరనుండియే, యంత్రములు, ఆయా మంత్రపురశ్చరణ జరిపింప గోరిరి. ప్రతిపక్షు, శ్రీస్వామివారిని రమ్మని, యచ్చటి కార్యనిర్వాహకవర్గము, మిక్కిలి ప్రార్థించిరి. అప్పుడు వారి పరిస్థితి, నొక యడుగైనను నిడ సామర్థ్యము లేకుండెను. అట్టైనను జగత్ప్రభువు నడుగవలెనని తొలుత యడిగిరి. వెళ్ళవలదని యాజ్ఞవచ్చెను. అప్పుడు ఆ గ్రామస్థులు నిరాశతో తిరిగి వెళ్లిరి. కాని వారికి శ్రీవారు రానికొరత బాధించుచునే యుండెను. ప్రతిష్ఠోత్సవమున, వినియోగించుట కారుపల్లాల బియ్యమును ప్రయత్నించిరి. డబ్బునుకూడ గ్రామమున చందామూలముగ పోగుజేసి, యా మొత్తమును, శ్రీ స్వామివారికి, నివేదించిరి. దానికి దగిన యోజన యంతయు, శ్రీవారే నిర్ణయింపవలసియుండెను. అందువలన, వీరి నియోగమున బ్రాహ్మణులుకూడ వెళ్లిరి. కార్యక్రమ మారంభమయ్యెను. శ్రీస్వామివారు రాకపోవుటచేత గ్రామస్థులు తిరిగి మరొకసారి యత్నింతమని, ఆసక్తితో, ఒక వ్యక్తిని వీరిదగ్గరకు, యాహ్వానింప బంపిరి. అతడువచ్చి "స్వామీ! మీరులేక ప్రయోజనము జరుగుట, దేవుడులేని జాతర,వలె నున్నది, మీకొరకెంతో వేచియుంటిమి. ప్రయాణమునకెట్టి సౌకర్యము లవసరమైన, నట్టివానిని, సులభముగ సమకూర్చెదమని తెలిపి, శ్రీస్వామివారిని ప్రార్థించెను.

అప్పుడు శ్రీస్వామివారు, తన రాలేని స్థితినిచెప్పి "నాయనా! నేను స్వతంత్రుడనుగాను, ప్రభువు నడిగి తెల్పుదునని, జగత్ప్రభువు నడుగ, ప్రయాణ మగుటయే నిశ్చయింప బడెను. అప్పటి యశక్తస్థితివలన, ప్రయాణమునకై మేనా నేర్పాటు చేసిరి. వెంటనే వాసాల మట్టికి చేరిరి. శ్రీవారి యాజ్ఞతో హోమములు యంత్ర విగ్రహ ప్రతిష్ఠలు, అన్నియు జరిగెను. ఋత్విక్కులకు దక్షణలిడ నందరు వెళ్లిరి. ఈకార్య సందర్భమున గ్రామీణుల శ్రద్ధతో, అన్నదానము తగినంత జరుపకుండిరి. ఈ విషయము, శ్రీవారికి తెలుపకయే జరిపిరి, మొదట ఆరు పల్లాల విషయము సిద్ధపరచితిమని; ఎంతో గొప్ప తెల్పిరి. ఇక సమాప్తినాటి నాలుగు గంటలకుండి శ్రీస్వామివారు, బహిర్దిశకు వెళ్లదలచి పర్వరచిన స్థలమున వారు కూర్చొని యుండ హఠాత్తుగ ముక్కునుండి ఏకధారగ రక్తము ప్రవహించుచుండెను. ఎంత ప్రయత్నించినను, ఆగ లేదు. ఎవరును రాజాలని స్థలమున నుండిరి. అట్లు రక్తము పడుటకు స్వామివారాశ్చర్యపడి యెట్లో వెలుపలికివచ్చి. జరిగిన పరిస్థితిని, దగ్గరవారలకు దెలిపిరి. ఇంతలో ఈ మాట గ్రామమంతయు ప్రాకిపోయెను. అందరు భయపడుచు శ్రీస్వామివారికేమి యాయాసము కలిగెనని, నిర్విణ్ణులై చూడసాగిరి. వారలతో శ్రీవారు "నాయనా! ఇది వేడి వలన గావచ్చును. పెరుగు నేమైన నుపయోగ పెట్టిన శమించునేమో ? యని యన వెంటనే గ్రామస్థులు తమతమ యిండ్లలో ప్రయత్నించి తెచ్చి యిచ్చిరి. దానిని త్రాగినను ముక్కునుండి రక్తమట్లే మిక్కుటముగ గురియుచుండెను. అదిచూచి శ్రీవారు తమ హృదయమున ప్రభువును గూర్చి

యిట్లు దలంచిరి." ప్రభూ! యిది వేడితో గల్గెనని పెరుగు వాడి నప్పుడు తగ్గిపోవలసియుండెను. అంత పెరుగు వాడు కున్నను, రక్తధారలు తగ్గకుండుటకు కారణ మేదియో? నీకే తెలియును. ఇది నీవు గల్గించిన ఘటనగావే తోచు చున్నది. ఏమిటో? యిది. నీవు చెప్పనిది మాకేమి తెలియు? నని భావించి పరాత్మధ్యాన పరంపరలో నిద్రించిరి. ఇక యాత్మదేవుడగు ప్రభువున కందిన విషయము బయటపడక యెట్లూరొక్కునును? వాటిరాత్రి శ్రీస్వామివారికిట్లు స్వప్నము గల్గెను అడెట్లన:- శ్రీవారికి పరిచిత పూర్వుడగు నొక వృద్ధ బ్రాహ్మణుగా ప్రభువు గోచరించెను. అతడు మంచి యీశ్వర సేవా నిష్ఠగలవాడు. అతడొక పత్రాత్మక పురాణగ్రంథము తనముందుంచుకొని శ్రీవారికిట్లు దెల్పెను. నేను దెప్పలోవు కథ యొక పురాణమున గలదు. "ఒకరాజున కొక కూతు రుండెను. ఆ కన్యకకు గొప్ప యుపద్రవము వచ్చెను. ఆయుప ద్రవ మెన్ని యుపచారముల సల్పినను శమించకుండెను. రాజు తచ్ఛాంతికై శ్రీరాధాదేవి నుపాసించెను. రాధాదేవి దయతో నాయుపద్రవము శాంతించెను. కావున మీరు రాధా దేవినిగూర్చి యుపాసించుట మిగుల శ్రేయస్కర"మని తెల్పి యతడు వెళ్లిపోయెను, అతడు తెల్పినట్లు శ్రీవారా స్వప్న మునవే రాధాదేవిని గూర్చి యుపాసింప దలచి ధ్యానించిరి. వెంటనే యాకాశమునుండి చక్కగా నామవోదేవి వచ్చి శ్రీవారిముందు సాక్షాత్కరించి నిలచెను. ఆదేవి శ్రీవారివై యొక్కమారు తన కృపాపూర్ణ దృష్టిని సారించి యిటు దిరిగి యాకాశమువైపు చూపుడు వ్రేలును జూపి యెవరినో 'రమ్మని' సంజ్ఞ చేయ, వెంటనే యొక శక్తిరూపిణి వచ్చి

భయముతో నాదేవిముందు నిలచెను. మరొకసారి సంజ్ఞ జేయ, పైనుండి యొక యాజ్ఞికుడు దిగెను. అట్లే మరొక మారు సంజ్ఞ జేసి యెనమండుగురను శక్తిరూపిణులను, ఎన మండుగురను యాజ్ఞికులను పిలిపించి చూపుడు వ్రేలును నేలపై యడ్డముగా ద్రిప్పి సంజ్ఞ జేయగా వచ్చిన యాజ్ఞికులు ముగ్గుల రంగవల్లుల బఱచి స్థండిలముల నేర్పఱచి యందు నగ్నిని ప్రతిష్ఠ జేసిరి. పిదప నాశక్తులు హోమము సల్పిరి. కొంత తడవునకు హోమము పూర్తిగ జరిగెను. ఆశక్తులు శ్రీదేవి కనుసన్నలను ప్రతిపదము భయముతో గాంచుచు పూర్తియైన పిదప శ్రీదేవిముందు దోసిలొగ్గి నిలచిరి. శ్రీదేవి యెల్లరిని 'పొమ్మ'ని సంజ్ఞ జేయ తృటిలో యాజ్ఞికులు శక్తులు, అందరు నంతర్ధానము జెందిరి. పిదప శ్రీరాధాదేవి శ్రీస్వామి వారి వైపు ప్రేమతో జూచి "నాయనా! ఇంక నన్నదానము కావలెను" అని చెప్పి యంతర్ధానమయ్యెను. ఈ స్వప్నమైన పిదప శ్రీస్వామివారు దేవాదిదేవి శ్రీరాధాదేవి దయతో సూచించిన అన్నదాన స్థితిని గమనించి "యిది సరిగాజరుగని హేతువుచే మాత శాంతి కర్మలన్ని గావించి రక్తధారల శాంతింపజేసెను. పిదప అన్నదాన లోపము దెల్పెన"ని గ్రహించి మహాప్రమోదమున శ్రీరాధాదేవి కరుణను గొని యాడిరి. ఉదయమైన పిదప శ్రీవారు గ్రామీణులలిలచి 'యన్నదాన మెంత జరిపినార'ని యడుగ దలచిరి. ఇంతలో గ్రామీణులు తమంతతామే వచ్చి నిన్నటి మీపరిస్థితి యెట్లున్నద,ని స్వామివారికి వినయ భయములతో నడుగు శ్రీవారిట్లనిరి. "నాయనా! జగన్మాత కరుణించి బాగుపఱచెను. నిన్నటి స్థితి శాంతించెను. జరిగిన స్వప్నవృత్తముదెల్పి

"మీ రన్నదానము కొఱకెన్ని బియ్యము వినియోగించితిరి?" అని యడుగ వారిట్లనిరి. "నాల్గుపల్లాలు వినియోగించితిమ"ని విని శ్రీవారు కొంచెము శాననసర్వముతోనిట్లనిరి. "నాయనా! మీరు తొలుత నాతో నారుపల్లాల బియ్యము సిద్ధపఱచితిమ"ని చెల్పి యిప్పుడు నాల్గుపల్లాలు మాత్రమే యన్నదానము సల్పితిరి. ఇక యంత్రములు, దేవతలు, మీకు చాల కావలయునని కోరిక. దానికి జేయదగిన విధితో మీకవసరములేదు. లోపమేలైన ఘటించెనేని మీకేమిబాధ? ఆలోపమునకు ఫలమగు శ్రమను ప్రభువు నాకే గల్గించెను. ఇక మీరు మాత్ర మందరు క్షేమముగ నున్నారుగదా:- అని యా మాటలనుటతోడనే గ్రామస్థులందరు తత్తరపడుచు, ఎంతపని చేసితిమని లోలోన తాపపడుచు చాల భయముతో, శ్రీస్వామివారినిట్లు వేడుకొనిరి. స్వామీ! మీకన్నదాన మింతజరిగెనని చేసిన మాయపరాధము చాలగొప్పది. కావున మమ్ము క్షమింపుడు! ఇటుపై మీరెట్లు సెలవిచ్చిన నట్లుచేయుదుము. అన్నశాంతికై ఇంక యెంతవినియోగ పరచుమని సెలవిచ్చిన అంతసిద్ధము చేయగలమని భయపడుచు ప్రార్థింప, పరహృదయవేత్తలగు శ్రీ స్వామివారు ప్రభువాజ్ఞతో నిక రెండుపల్లాల బియ్యము పండి అన్నదానమును పూర్తిచేసిరి. పిదప శ్రీ స్వామివారికి పాదపూజచేసిరి. శ్రీ వారాశ్రమము చేరిరి. ఇప్పటికిని నా గ్రామమువందలి జనులు తమలో తామిట్లు చెప్పుకొందురు, "మనము చేసిన యపరాధమునకు శ్రీ స్వామివారే లేకున్న మనమందర మాపాతి కావలసినవారమేగదా! జగత్ప్రభు రూపులగు వారి సామర్థ్యము, వారిదయయే మనమీదకు యే భూత రాసీయక కాపాడెను. అప్పటినుండి శ్రీస్వామివారు

ఆలయములు గట్టెదమని స్వామిని ప్రతిష్ఠించెదమని ఎవరు తమవద్దకు వచ్చినను తొలుత యన్నదానమెంత ? యను విషయము తెల్సిచెప్పి దానికి మీరంగీకరించితిరేని నాదగ్గరకు రండు, లేకున్న మీరెచ్చటికైనను, వెళ్ళవచ్చుననితెల్పి నిర్ణయమొనర్చుచుండురు.

ఇటీవల, జగదేకపురవాసులు విప్రులే, శ్రీవారిబోధలతో ఆలయమును నిర్మించి యొకదేవతాప్రతిష్ఠయైనను జీవితమున జరుగవలెనను బోధ సూచితాభిప్రాయముచే సంకల్పముకలిగి శ్రీ స్వామివారి సన్నిధికెరి యొక దేవాలయమును నిర్మింప నెలవిండనికోరిరి. అట్లేయని యాలయనిర్మాణమునకు శ్రీవారనుజ్ఞ నొసంగిరి. పిదపవారు దాని ముహూర్త దినమునుకూడ మీరేనిశ్చయింపవలెనని ప్రార్థించిరి. సరియని శ్రీ స్వామివారొక ముహూర్తమునుప్రభువాజ్ఞచే షష్ఠినాడు నిశ్చయించిరి.ఇంతలోకొందరు పెద్దలుపంచాంగములుచూచిముహూర్తమునకు వర్జ్యముకలదని, తర్కించిరి. అప్పుడావిప్రులకు ధర్మసంకటము తోచి తుదకు శ్రీ జగత్ప్రభురూపులగు శ్రీస్వామివారు నిర్ణయించిన ముహూర్తమునకే యారంభముచేయ హృదయములో శ్రీవారి పాదపద్మములకు నమస్కరించి యావర్జ్యయుక్త సుముహూర్తమునవే యాలయారంభ మొనర్చిరి. అమోఘదివ్యసంకల్పముతో సిద్ధమైవచ్చిన సుముహూర్తము. శ్రీవారి యమూల్యకరుణ, ఈ రెంటికి లౌకిక, శాస్త్రీయములగు పరిబంధము లేమిచేయును ? అట్లానాటినుండి వారి కార్యక్రమము దిగ్విజయముగ సాగి, నెలలో పలనే ఆలయ నిర్మాణము పూర్తిగ శ్రీస్వామివారి అనుగ్రహ

బలముతో నవలీలగ శ్రీరామ ప్రతిష్ఠకూడ నెరవేరెను. ఈకార్య మునకు వీరు వెళ్ళకయే, తమ కరుణాదృష్టితో కార్యము చక్కగజరుగుటకు వాశీర్వదింప నట్లే యాప్రతిష్ఠాంగము కొన సాగెను. ఇట్లు శ్రీవారి యమగ్రహబలముతో యసంభవ కార్యములు గూడ నిర్విఘ్నముగ కొనసాగెను. మహనీయుల సంకల్పమున జేరిన మానవు లెంతటికార్యమునైన నవలీలగ ఫలింపజేసికొందురు.

శ్రీవారి శిష్యులిద్దరొకమారు వారిని సమీపించి నమ స్కరించి కూర్చొనిరి. వారిలో నొక శిష్యుడు మిగుల దరిద్ర స్థితి ననుభనించువాడు. అతనినిగూర్చి తోడవచ్చిన మరొక డతని దరిద్రదశ తొలగుటకు కోరువాడు. ఈయిర్వురిని శ్రీవారు ప్రేమముల నరసినపిదప వారిలో నొక డితని దరిద్ర దశ తొలగుటకు మీరనుగ్రహింపవలెనని, నమ్రతతోవేడెను. శ్రీవారు విని "అతని కర్మానుసారము చారిద్ర్యమనుభవింప, వానినిగూర్చి నీ ప్రలాపమేల? అనియన నతడు తన దైన్య స్థితితో నట్లే వారిని గూర్చి వేడెను. సహజకరుణామూర్తులు కావున, నొక్కసారి దయాపూర్ణ హృదయముతో నిట్లనిరి. "అరే! నీదరిద్రదశ యిప్పటినుండి తొలగునురా! ఇకమీద నీకు మంచి శుభలాభములగును. అని యనుగ్రహవాక్యము బల్కినంత నమస్కరించి వాయిర్వురునుపోయిరి. ఆ దరిద్రుడు నాటినుండి యొక సం॥ వరకు నలువదివేల ద్రవ్యలాభమును పొందెను. ఇతనినిగూర్చి వేడిన తోటివాడు "నీవింత లాభమును శ్రీవారి దయవలన పొందితివి! అందు పకాంశమగు నొక వేయి రూప్యములనైన ఆళ్వారునకు సమర్పింపుమని కోర,

నతడు మాటతో యట్లేయని క్రియారూపముగ రాగిడబ్బు నైనను శ్రీవారికి సమర్పించుకొనలేదు. తుదకు తత్ఫలమనుభవించెను.

—: భాగవత మహిమ :—

శ్లో॥ ఆరాధ్యో భగవాన్ వ్రజేశతనయ స్తద్ధామ బృందావనం
రమ్యాకాచిదుపాసనా వ్రజవధూ వర్గేణ యాకల్పితా
శ్రీ మద్భాగవతం ప్రమాణమమలం ప్రేమాపుమర్థో మహా
శ్రీచైతన్య మహాప్రభోర్మత మిదం తత్రాగ్రహోనాపరః॥

ఉపాసింప దగినవాడొక నందకుమారుడే! పొందదగిన దతని ధామమగు బృందావనము. కృష్ణకిశోరుని గూర్చి చేయ దగిన యుపాసన, గోపాంగనలచే రమ్యముగ కల్పింపబడిన మధురోపాసన; భక్తిజ్ఞాన వైరాగ్యములను వెదజల్లు శ్రీ మద్భాగవతమే, సత్యమైన ప్రమాణ గ్రంథము. చిన్మయ శ్రీకృష్ణప్రభువును గూర్చి, నుదయించదగిన పరమప్రేమ యొకటే, పురుషార్థము. అని యిట్లు శ్రీ చైతన్య మహా ప్రభుని మతము. ఆ విషయములలోనే మాపట్టుదల, మరొక చోట లేద"ని భావము:—

శ్రీ స్వామివారు, శ్రీరాధాకృష్ణ పరమతత్త్వ సుధా సాగర మగ్నులై యిటీవల విరివిగ శ్రీకృష్ణ జన్మఖండమును, పరికింపుచుండిరి. అందుగల శ్రీరాధాకృష్ణ వైభవమును, ప్రత్యక్షముగ వారు, నిరంతరము చూచుచు, ఆశ్రితులకుగూడ,

నఖండముగ పంచిపెట్టుచుండిరి. పలువిధముల, శ్రీకృష్ణ పార వశ్యమును, అనన్య శరణాగతిని, చిన్మయ ప్రభులీలలను, మహోరుచిగ తామాస్వాదింపుచు. ఆశ్రితులగు విద్వలకు, చవి జూపించుచుండిరి. ఆపైన నుదహరించిన శ్రీకృష్ణఖండము, బ్రహ్మవైవర్తపురాణాంతర్గతము. ఆ కృష్ణ జన్మఖండమునే జూచుచు, దాని ప్రాశస్త్యమునే వెల్లడించుచుండిరి. ఇంతలో శ్రీమద్భాగవతమను మాటకూడ వీరి హృదయములో చేరెను. పిదప తమ దివ్యాత్మలో నిట్లనుకొనిరి. ఇవి రెండు శ్రీకృష్ణ తత్త్వ ప్రతిపాదక గ్రంథములుకదా! ఇందు స్వామి కథితమై మిక్కిలి ప్రాశస్త్యమును వహించిన గ్రంథమేదై యుండవచ్చును?" అని యనుకొనిరి. ఆదినుండి వీరికి జగ త్ప్రభువే, పరమగురువై, వీ రేవిషయమైన కొంచెము సంశ యింప, తోడనే, ప్రభువు సాక్షాత్కరించి, యావిషయ నిర్ణ యము చేసి పోవుచుండును. ఈ విషయ మీచరిత్రలో బహుళ ముగ కానవచ్చును. శ్రీకృష్ణ జన్మఖండమునకు, శ్రీమద్భాగ వతమునకుగల, చర్చ వీరి హృదయమున, మొలకెత్తుటతోడనే శ్రీవారికి ప్రభువు స్వప్నమున సాక్షాత్కరించెను. ప్రభువును జూచి, శ్రీస్వామివారిట్లనిరి. "ప్రభూ! కృష్ణ జన్మఖండము విషయమై, మీయభిప్రాయమేమి? యని యన, ప్రభువుల్లా సములేని యుదాసీన వైఖరిగ, ముఖమువెట్టి యిట్లనెను. "కృష్ణజన్మ ఖండమా; అది కేవల మబద్ధాల భాండారము" వర్ణనాంశ మెక్కువగ నుండుటవలన, నది యబద్ధాల భండా రము. అనియన; శ్రీవారు తిరిగి ప్రభువుతో యిట్లనిరి, "ప్రభూ! మరి భాగవతమో? అని యువ్వరించుటతోడనే ప్రభువు, ముఖమించుక నెఱ్ఱచేసి, గ్రుడ్లుతెరచి యిట్లనెను,

"ఏమీ ! భాగవతమా ! భాగవత మబద్ధాల భండారమా ? భాగవతము పరమ ప్రమాణము" అని యిట్లు భాగవత శబ్దము, నినుమడించి, భాగవత గ్రంథ విషయమై, తన పూర్ణాభిమానమును ప్రకటించి, తిరోహితుడయ్యెను. అది మొదలుదయముఃనుండి, శ్రీస్వామివారు, భాగవత గ్రంథ మును దెప్పించి, పెద్దదిగానున్న గ్రంథమును, పట్టుకొని చదువ, వీలులేక చిన్నచిన్న ప్రతులుగ నేర్పరచి. తాము, మహోరుచిగ. భాగవత పరిపాదిత, వస్తువు నాస్వాదింపుచు, మహా గౌరవముతో భాగవతమును, గ్రహింపుచు, దాని మహిమను, పల్మారు పొగడుచు, ఆశ్రితకోటికి, దెల్పుచుం దురు, పరమ దయాళువులై శ్రీవారిటివల, తమ శ్రీముఖము నుండి, మాయెల్లరకు భాగవతోపదేశముజేసి, నిత్య క్రమముగ పారాయణము సల్ప నాజ్ఞనొసంగిరి. శ్రీవారి యాజ్ఞను మీరక, నిత్యమొక యధ్యాయము మాత్రము నాబోటి వారలము పారాయణము సల్పుచుంటిమిగాని, మాసాయివేట గోపాలకృష్ణ శర్మమాత్రము, శ్రీవారినుండి భాగవతోపదేశ మునంది, దృఢ నిష్ఠతో ప్రతిమాసమొక భాగవత పారాయ ణమును, సప్తాహవిధిగ, సల్పుటకు నిర్ణయించుకొనెను. తొలుత శ్రీవారి సన్నిధిలో సప్తాహవిధిగ భాగవత పారాయణము నారంభించి, యవిచ్ఛిన్నముగ, పూర్తిచేసి, శ్రీవారికి సమర్పిం చుకొనెను. సంతుష్టులైన శ్రీవారి యాజ్ఞాబలముతో, మహా శ్రద్ధతో, నేటికి నదేక్రమముగ ప్రతిమాసమున భాగవత పారాయణమును సల్పుచు, శ్రీవారియాజ్ఞ నన్వర్థ పరచు కొనుచున్నాడు. ఇతనికి పదిగంటలనుండి నాలుగుగంటల వరకు, పాఠశాలకు పోదగిన యుద్యోగవిధి యున్నను, వేకువ

జామునలేచి, సప్తాహవిధిగ జేయదగిన భాగవత పారాయణ మితిని పూర్తిచేసి, పాఠశాలకు వెళ్లుచుండును. ఎన్నియాటంకములున్నను, లెక్కింపక దృఢనిష్ఠతో, నియమమును సాగించుచుండును. కృష్ణమూర్తియను నతడును, శ్రీవారి యుపదేశమంది, నిత్యము, మూడు వాలు గధ్యాయముల మితిగ, భాగవత పారాయణము, సల్పుచుండును. ఇటీవల శ్రీవారే స్వప్నమున వచ్చి అతనికి భాగవత పారాయణము, సప్తాహ విధిగ సల్ప సూచించెను. కావున నాటినుండి కృష్ణమూర్తి, సప్తాహ విధిగ పారాయణము ప్రతిమాసమున, ప్రబలమైన నిష్ఠతో సల్పుచుండును. ఇతనికిగూడ నుద్యోగవిధి నిర్బంధమున్నను వేకువనే లేచి తొమ్మిదిన్నర గంటలకే నిత్య రుద్రాభిషేకాది విధుల నెరవేర్చుకొని, సప్తాహవిధి పారాయణమును గావించి ప్రతిమాస కర్తవ్య భాగవతనిష్ఠను పోషించు కొనుచున్నాడు. కావున శ్రీవారెప్పుడేది ప్రధానముగ,గ్రహింప, నప్పుడది విరివిగ సాగుచుండుట, శ్రీవారి సంకల్పమున కిది సహజమైన ప్రభావము. ఆశ్రమమునకూడ ఆషాఢీ యుత్సవమున భాగవత పారాయణమును విధిగ నేర్పరచిరి. ఉత్సవమున నంతకు పూర్వము, దశమస్కంధమాత్ర పారాయణ నియమముండెడిది. భాగవత మహిమ యవతరించినప్పటినుండి; సమగ్రముగ భాగవత పారాయణ నియమమును విధించిరి. తామేవిధి నిషేధములు లేని పరమహంసలైనను, జీవసంస్కరణముకొరకు నిత్యక్రమముగ భాగవత పారాయణమును, తామును సల్పుచుండిరి, సర్వాత్మరూపులైన శ్రీవారు, భాగవతాభిమానము పెంపొందింప, వారి సాన్నిధ్యమున లేని ప్రతివారి హృదయమున దానంతటది మేల్కొనివచ్చుచున్నట్లుండెను.

శ్రీ స్వామివారి పూర్ణదయా పాత్రులై ధన్యులైన సుందరశాస్త్రిగారు నికించాగ్రహారములో నుండురసుమాట చరిత్రలో నెరిగియుంటిమి. ఒకమారు శ్రీవారి పూర్వాశ్రమ పుత్రుడగు విశ్వనాధశర్మ వారింటికి వెళ్లెను. అందరు తినిశయనించియుండిరి. సుందరశాస్త్రిగారికి స్వప్నములు పడుట చాల తక్కువ. అట్టివారికి రాత్రి నాలుగుగంటల సమయమున స్వప్నమున నుచ్చైస్వరముతో, నొక యశరీరవాణి సుందరశాస్త్రిగారినిట్లు ప్రబోధించెను. "నీతల్లి కృతార్థురాలు కావలయునని తలచితివేని, భాగవతమును, నామ్మతో, విశ్వనాధశర్మకు దానమిప్పింపుము" తప్పక కృతార్థురాలగును" అని యిదేమాట, రెట్టించి వినవచ్చెను. ఈ మాటవిని సుందరశాస్త్రిగారద్భుతపడి యుదయమున తనతల్లితో శ్రీమద్భాగవతమును విశ్వనాధశర్మకు దానమొసంగజేసిరి. ఈ ఘటనము నాశ్రమమున శ్రీవారికి వినిపింప, శ్రీవారు మిగుల హర్షించి భాగవత మహిమను మరింత వర్ణించి బోధించిరి. భాగవత గ్రంథమునకు; అన్ని దుష్కర్మముల దొలగించి, కావలసిన భక్తి శక్తిని ప్రసాదించి జీవుని పూర్ణముగ నుద్ధరింపజాలు మహత్త్వ మున్నదని, ప్రభువు ప్రతిపాదించెను. కావున భాగవతమే పరమ ప్రమాణము, భగవానుని స్వరూపముకూడ.

శ్లో॥ తేనేయం వాఙ్మయీ మూర్తిః ప్రత్యక్షావర్తతే హరేః।
సేవనాచ్ఛ్రవణాత్పాఠాద్దర్శనాత్పాపనాశినీ॥

అని ప్రత్యక్షమైన భగవద్రూపమే, భాగవతము గావున సర్వపాపములను, దొలగించి ప్రేమ ప్రసాదము నొసంగుననుటలో సందేహము లేదని పెక్కుకీర్తుల శ్రీవారు బోధించుచుం

డిరి. శ్రీ స్వామివారి హృదయ రాజ్యమున నెప్పుడేది ప్రధానమై యాడుచుండునో, నది సర్వ హృదయములలో గూడ చానంతటది ప్రధానమై యారాధింప బడుచుండును. ఇదియే సర్వాత్మరూపులగు, మహాత్ములమహత్త్వమునకు నిదర్శనము.

శ్రీ స్వామివారు "రాధాకృష్ణ" నామము నొకప్పుడు మహారుచిగ ప్రతిపాదన జేయుచు రాధాకృష్ణ తత్త్వమును, సర్వతోముఖముగ నుపన్యసింపుచు నిట్లనిరి. ఒకమారు వీరు భజనసేయుచుండిరట, భజనలో ఆభగవానుని నామముల నొక్కొక్క దానిని గ్రహించి అది చాలసేపుచేసి పిదప మరి యొక నామమును గ్రహించి, భజన సల్పుచుందురు. ఇట్టి సందర్భమున "రాధారమణా" యని ఇట్లు ప్రత్యేకనామమును భజనసేయుచుండ చిరునవ్వుతో ప్రభువు శ్రీ స్వామివారినిగూర్చి యిట్లనెను. "రాధారమణా" యని యనవలదు. "రాధాకృష్ణ" యని యనవలెనని చెప్పి యంతర్ధానమయ్యెను అప్పటినుండి శ్రీస్వామివారు "రాధాకృష్ణ" దివ్యనామమును తామెప్పుడును మహాప్రేమతో స్మరింపుచు, నాశ్రయించిన వారికి గూడ ప్రశస్తతరముగ వివరించి తెల్పిరి.

ఇటీవల పక్షవాతము మొదలగు వ్యాధులతో శరీరము పరాధీనమై నడువశక్తిలేక యొకప్పుడు మాట్లాడుటకును శక్తిలేక మంచమునపైనుండిరి. అట్టియెడ తనకు గావలసిన వస్తువుల నందించుట కెప్పుడేమి యవసరమో యని అందరును శ్రీస్వామివారిని కనిపెట్టుకొనియే యుందురు. వారి యవసరములన్ని తీరిన వనుకొని వేరొకపనిమీద వెళ్ళినప్పుడు

గాని, లేక రాత్రిసమయము లందుగాని ఏదైనముఖ్యావసరమై ఏదైనవస్తువు గావలసియుండ, వీరు గట్టిగ పిలవలేరు. వీరి పిలుపునకు దగ్గరగ వారు లేకుందురు. ఆ సమయమున నేవ్యక్తి రావలయు ననుకొనిన వెంటనే యా వ్యక్తిని స్వామివారు పిలచినంతటి యాతురతతో వారే స్వయముగ వచ్చి స్వామి యవసరమగు వస్తువుల నిత్తురు. ఇట్టి యనుభవ మందరికిని యాశ్రమములోగలదు.

ఇంక నెవరైనను శ్రీస్వామివారి నేదైన విషయమడుగ దలచి నమస్కరించి యచ్చటనిలువబడుదురు. అప్పుడు శ్రీస్వామి వారు తమ పరమార్థబోధ కార్యక్రమములో నెదుటివ్యక్తి హృద్గతశంకకు సమాధానము స్వయముగనే వచ్చును. ఇక వచ్చినవాడు ప్రత్యేకముగ, నడుగదగిన యవసరములేక మిక్కిలి సంతసించి నమస్కరించి పోవుచుండును. ఇట్టి యనుభవములు సాధకజనులకెందరితో ప్రత్యక్షముగ జరుగుచుండెను ఇట్టి సంకల్పసిద్ధి లక్షణము శ్రీస్వామివారి జీవితమున ఇరువది యెనిమిదియేండ్లవాడే యున్నదని చరిత్రలోతెలిసెను. ఇప్పటి పూర్ణపరిపాకదశలో దూరమున నున్నవారినిగూర్చి వీరిచ్చట సంకల్పించిన మాత్రమున వారు త్వరగవచ్చుట మొదలగు నిదర్శనము లెన్నియో గానవచ్చుచుండును. శుద్ధ పరమాత్మ స్వరూపులగు వీరికి ఎదుటివ్యక్తి హృదయమునగల యంశ ములు కనులగట్టినయట్లు గన్పడుచుండును. ఇంతటిస్థితి యఖండచిదేకరసాత్మరాజ్యమున పూర్ణముగ ప్రతిష్ఠితులై ద్వంద్వ భావనయేలేక భగవద్రూపులై యున్న మహోమహులకేచెల్లును.

ఇంతటి మహోన్నతులై జగత్ప్రభుని యంశావతార మూర్తులై యా ప్రభువుతో నిత్యనూతనాద్భుత లీలల ననుభవించుచున్న శ్రీశ్రీ పూజ్యభగవత్పాదులగు శ్రీవారనంతామృత సాగరమున చిదానందతరంగముల నోలలాడుచు దివ్యలోకమునకు జెందిన యలౌకిక మూర్తులై తేజరిల్లిరి.

—: అంతిమ సందేశము :—

శ్రీవారు నిరంతర మపూర్వమైన భావ లహరిలో దేలుచు సాశ్రమ స్వీకారమునకు ముందే తమ చరమ సిద్ధాంతమగు ననన్య శరణాగతి మహాయోగమున ప్రభువుతో నేకీభవించిరి. అదే సిద్ధాంతమును శ్రీకృష్ణు డర్జునునకు గీతలో జెల్పిన "సర్వధర్మాన్ పరిత్యజ్య" యను శ్లోకమును ప్రతిపదమున శ్రీముఖమునుండి యుద్ఘాటింపుచు పలువిధముల శరణాగతి భావములను సన్నిధి పతిత జీవులకు బోధింపుచుండిరి. ఆ సిద్ధాంతమునే యెచ్చ జెచ్చట నున్నద"ని త్వరగ నన్ని గ్రంథములను శోధింపు చుండిరి. శ్రీవారు "పరమార్థ గ్రంథముల నొక వెయ్యివరకు" చూడ వచ్చునని యొక పర్యాయము జెల్పిరి. "చివరకు పరమ ప్రమాణమగు శ్రీమద్భాగవత గ్రంథమును జగత్ప్రభుని యభిమాన ప్రకటనచే ప్రేమ గౌరవములతో చేబట్టి"రని చరిత్రలో మనకు తెలిసెను. ఆ గ్రంథమును తన దగ్గరనే యహర్నిశ లుంచుకొని విడువక యవలోకింపుచుండ, చివరకు తమకు సంపూర్ణాభిమతమైన చరమ సిద్ధాంతము భాగవత కృష్ణ ముద్దపునకు బోధించిన

శ్లోక మణులు రెండు దొరకెను. అవి లభించుటతో మిగుల మురిపెమంది, యా శ్లోకములలోని శ్రీకృష్ణదేవుని భావామృతము మనసార గ్రోలిగ్రోలి, యాశ్రితులకా భావామృతమును చాటించిరి. పలుమారు మహోల్లాసముగ నాశ్లోకముల పాడుచు ననన్య శరణాగతి యోగము ప్రతిపాదించిరి. అవి యేవన :—

శ్లో॥ తస్మాత్వముద్ధవోత్సృజ్యచోదనాం ప్రతిచోదనాం
ప్రవృత్తంచ నివృత్తంచ శ్రోతవ్యం శ్రుతమేవచ
మామేకమేవ శరణ మాత్మానం సర్వదేహినాం
యాహి సర్వాత్మ భావేన మయాస్యాహ్య కుతో భయ॥

వీనిని శ్రీవారు పఠించి యిట్లు ప్రబోధింపుచు గీత లోని "సర్వధర్మాన్ పరిత్యజ్య" యను శ్లోకమునకు వివరణ రూపముగా స్వామి యుద్ధవునకు బోధించెను చూడుడు :- ఉద్ధవా! వేద విహితమైన ధర్మమును, దర్మాచరణరూప కర్మమావశ్యకమను సంస్కారమును, కర్మజాలమును గూర్చి పూనుకొనిన కామపూర్వకమైన ప్రవృత్తిని, ధర్మాదికము లేయజాల, నను నివృత్తిని, ఏమో ? విని చేతునన్న వినదగిన విధిని, అన్ని వినినవాడ , నను సంస్కారమును, వీనినెల్ల నహంకారముతో కూడ నూడ బెరికి దేహధారులకెల్ల నాత్మ రూపుడనై (శానై) యున్న ననన్యకనిసే సర్వవిధ స్వకీయ భావముతో శరణము పొందుము. వాతోడ మెలగు నీవు నీవిధమైన భయమును పొందవుసుమా" అని యీ శ్లోకాభి

ప్రాయము రుచిగా ప్రతిపాదించి గీతా శ్లోకమునకిట్లు నరి జూపిరి. "సర్వధర్మాన్ పరిత్యజ్య" (అన్ని ధర్మములను వదలి) యను మాటకు "తస్మాత్వ ముద్ధవోత్పృజ్య" యను శ్లోకము మొత్తము స్వరూప విజ్ఞానమొంది చిన్మయ చిద్ఘనమున కధీనుడుగా దలచిన జీవన్ముక్తుడు విడువ దగిన ధర్మాధర్మ సంస్కారములను విపులముగ వివరించెను. "మామేకం శరణంవ్రజ"(నన్నొకని శరణముపొందు)మన్న మాటకు"మామేక మేవ శరణమాత్మానం సర్వదేహినాం" అని ప్రభువు తానెట్టి వాడో ? యొక్కమారు విజ్ఞానికి "సకల ప్రాణుల కాత్మనని హెచ్చరించి "ఏకం, ఏన" అని, అపధారణ వాక్యములతో నేక స్వరూప జ్ఞాని సుద్దేశించినట్లు "నీ వెఱిగిన నేకపదార్థము నేనేసుమా!" అట్టినన్నే సర్వాత్మభావముతో శరణముపొందుము"ని "యాహిసర్వాత్మభావేన" అనుమాటతో శరణము పొందదగిన విధానమును వర్ణించెను. "మోక్షయిష్యామిమాశుచ" అనుమాటకు 'మయాస్యాహ్యకుతోభయం, నాతో నిరంతరమిట్లు శరణమొంది మెలగితివేని యెచ్చట నెప్పుడు నేవిధమైన భయమునీకు గల్గదు. అన్నిటినుండి నేనే నిన్ను రక్షించుకొందున"ని స్వామి చివరకు తనదగ్గరకు రానున్న బిడ్డలను గూర్చి ప్రేమ నిర్భరమైన వాక్యములతో తన యథార్థ తత్త్వమును తన అమోఘమహిమను అపారదయను వెల్లడించి తనను శరణము పొందమ"ని చాచుకొనక తన సంపదనంతయు బిడ్డకొసగి యా బిడ్డను తానొడిలో జేర్చుకొని రక్షించును. అట్టి దయామయప్రభు దివ్యస్వరూప స్వభావమును గుర్తించి యంతర్బహిస్సులలోనే సంస్కారమును మిగిలించుకొనక సర్వ భావములతో స్వామి ననన్యముగా శరణము పొందుము. అన్ని

టిని ప్రభువే సవరించి రక్షించును" అని యనన్య శరణాగతి యోగమును దీనదయాళువులై శ్రీస్వామివారు పొట్లు విప్పి యరటిపండును చేతనిడినట్లు పరిపూర్ణ పారవశ్యరూపమైన పై యోగమును కూడ పెక్కుమారులు రుచులూర చెంత జేరిన వారి హృదయ ఫలకములలో శిలాక్షరములుగా ముద్రించిరి. తిరిగి మరొక దయాంతరంగముతో శ్రీవారు. ముఖమున స్వామి కళామయ మందహాసము మొలకెత్త నాశ్రిత జీవులను గూర్చి "వ్రజసఖే బృందావనం మాత్యజ" యని గంభీర మధుర ధ్వనితో శ్లోకమునుపాదమును పాడుచుండిరి. చాకచక్యము "మిత్రమా? వెళ్ళము బృందావనమును విడువకుము" అను మాటను శ్రీస్వామివారు ప్రబోధించినంతలో చెంతగల వారికి తమ హృదయములు బంతులవలె నొక్కుమ్మడిగ పెగిరి శ్రీకృష్ణ ధామమగు బృందావనములోని రమణీయ యమునాతీరమునపేడి యాడుచున్నట్లనుభవ మగుచు డెను. ఇదియే మహాత్ముల మాటలలోని శక్తి. చూడని చూడరాని దివ్యపదార్థమైనను మహనీయుల అమృత వాక్యముల మధుర వాక్యములతో చూచును, చూడవచ్చును కూడ అట్లుగాకున్న మహాత్ములెల్ల వేలకొలది జీవులను అదృష్ట వస్తువగు పరమాత్మలో నెట్లు ప్రవేశింపజేతురు. వారల యలౌకికమైన ఆత్మశక్తికి కాని కార్యముండదు.

—: మహాప్రస్థానము :—

1. దేహేస్థి మాంసరుధిరేవిమతింత్యజత్వం
జాయాసుతాదిషు సదామమతాం విముంచ

వశ్యానిశం జగది దంశుణభంగ నిష్ఠం
వైరాగ్యరాగరసికోభవ భక్తి నిష్ఠ.

2. ధర్మంభజస్వ సతతం త్యజలోక ధర్మా
సేవస్వ సాధుపురుషా జహిశామ తృష్ణాం
అన్యస్యదోషగుణ చింతనమాశు ముక్త్వా
సేవాకథారసమహో నితరాంపి బత్వం.

శ్రీ స్వామివారు మహాప్రస్థానము శేయనువ్నామ న్నట్లు తమకున్న దైవీసంపదవంతయు జీవులకు పంచిపెట్టిరి. ఈశ్వరునిగూర్చి జీవునకుండదగిన తుదినిర్ణయ మీవైన దెల్పిరి. ఇప్పుడీ రెండుశ్లోకములలోని మాటలుగా తమ శ్రీసూక్తులను సాధకుల కుండదగిన భావక్రమమును అప్పగించిరి. శ్లోకముల యర్థము శ్రీవారి సదుపదేశములు రెండొకటిగా నుండుట వేర్వేరు వ్రాయబడుటలేదు. కరుణతో శ్రీవారిట్లుపదేశించిరి. "వాయనా! బొక్కలు, మాంసము, రక్తము నిండిన శరీరమం దభిమానమును విడువుము. భార్యా పుత్రాదులే నావారమ మమత నెప్పుడును చేరనీయకుము. నీకు గన్పడు జగమెల్ల ఘణమాత్రమే నిలుచున,ని మాడుము. శాశ్వతమ,ని భ్రమింప కుము. శీఘ్రమైన వైరాగ్యమందే రాగమును పెంచుకొని రసికుడవై భగవానుని గూర్చి భక్తినిష్ఠుడవు కావలెము. లౌకిక మైన ధర్మములను బొత్తిగా వదలుము. ఎల్లప్పుడు ధర్మమేదో గుర్తించి ధర్మమునే సేవించుము. సత్పురుషులనే యనుసరించి భజింపుము. బలమైన కామతృష్ణను చంపుకొనుము. ఇతరుల

దోషములను లేక గుణములనైన తలపోయుటను తొందరగా మానుకొనుము. రసమయమైన భగవానుని కథలనుసంతతము వినుము చిన్మయుడైన స్వామి సేవారసమునే నీవు విడువక త్రాగుచుండుము. తుదకనంత దయాసాగరుడు, చిత్కళామయుడు, నైన శ్రీకృష్ణదేవుని యనన్య శరణాగతితో జేరి కృష్ణప్రేమ రసపానము జేయుము" అని యిట్లు శ్రీస్వామి వారు ప్రబోధించిరి. వేలకొలది శిష్యులైనవారికి విశ్వాసముతో ననుసరించినవారికి శ్రీభావానందదేవుడు, ఒకప్పుడు స్నేహితుడై సత్యమైన యాలోచన నొసంగెను. తండ్రియై దగ్గరకు దీసి శాశ్వతమైన బ్రతుకుదెరువుజూపెను. తల్లియై మిగుల వాత్సల్యముతో జేమమరసి కడుపుజూచెను. మధ్యవర్తియై వచ్చిన జగడములను జల్లార్చి శాంతిగా తీర్పుదీర్చెను. కళాకారుడై చిత్తరపులను వ్రాసి తన యంతఃకళలను మూర్తులనుగా జూపెను. గాయకుడై మధురమైన గొంతెత్తి పాడి మానవులనేకాక దేవతామతల్లిని కూడ సంతసింపజేసెను. కవియై మృదులమైన పదములతో స్వామినిగూర్చి గేయములు పద్యములల్లి యెన్నికగాంచెను. అధ్యాపకుడై శ్రౌతవిద్యను, గాన విద్యను సాహిత్యమును మొదలగు విద్యలు గఱపెను. నిర్మాతయై నూతనమైన నిర్మాణ ప్రణాళికతో దేవాలయాది నిర్మాణముల కొనసాగించెను. కర్మ నిష్ఠుడై స్మార్తాది కర్మ సంస్కారముల చవిజూచెను. యోగియై యింద్రియ వ్యాపారముల ముగించి యంతర్ముఖుడై కుంభించి దివ్యజ్యోతినిగాంచెను. భోగియై భోగజాలపు టంతుకన్గొని భోగముల నెల్ల కాలదన్నెను. రోగియై పలుబాధ లనుభవింపుచు శరీర నిర్లిప్తతా పాఠమును జెప్పెను. త్యాగియై గృహగ్రామాదుల

వెల్ల త్యజించి త్యాగమహిమను కంటికెదుటనిల్పెను. జ్ఞానియై సర్వజగములలో నిర్వికార చైతన్య బ్రహ్మోపాఖ్యాత్కారమొంది వేరొకవస్తువును గానకుండెను. జీవన్ముక్తలోకోత్తర భక్తుడై నృత్య భజనలతో తానాడుచు చిన్మయ ప్రభువును తోడ నాడించుకొనెను. యతిపార్వభౌముడై స్వారాజ్య సింహాసన మున జేరి స్వతంత్రుడయ్యెను. పరమజగద్గురు రూపుడై సత్యాసత్యవిషయములను దివ్యతత్త్వనిర్ణయములను మధుర మైన వాక్యశైలితో ప్రతిపాదించుచు హృదయమున వాటు చుండెను. శాసకుడై దుర్విషయములనుండి యపరాధులను తొలగించెను. చివరకు ప్రత్యక్షభగవానుడై యంతర్యామిగా వెళ్ళి భక్తుల హృదయసీమలలో ధ్యేయమై నిలచెను. వేయేల? సాక్షాల్లోకేశ్వరుని యంశరూపుడే కాకున్న శ్రీభావానంద దేవుడిన్ని కళలతో తాను విలసిల్లుట యసంభవమే అట్టిలో కోత్తరులగు శ్రీవారి శుభదృష్టిలో పడినవ్యక్తి కశుభములే లేవు,

శ్లో॥ అద్యైవ హసితంగీతం పఠితం యైశ్శరీరిభిః
అద్యైవతేన దృశ్యంతే కష్టకాలస్య చేష్టితం॥

ఇవ్వేళనే నవ్వెను. ఇప్పుడె పాడెను. చదివెను. తిరిగి యిప్పుడే యాశరీరధారి దృక్పథమునుండి దాటెను. కాలగతి దుష్కరమైనది.

శ్రీ స్వామివారు తమ నిర్వ్యాజ కరుణతో, రాబోపు ఘోరబాధల సైతమాశ్రితులకు దెల్పుచు, వాటికి శాంతికర

మంత్రముల నుపదేశింపుచు, జీవుల నుద్ధరింపుచుండిరి. ఇది వరకు శ్రీవారికి పక్షవాతము ఈన్నియో పర్యాయములు, వచ్చి యంగవైకల్య మేమియు కలుగకయే శమించెను. తిరిగి, వికారి శ్రావణమాసనమున, 1959 ఆగష్టులో, శ్రీవారికి పక్షవాతము వచ్చెను. వచ్చినవెంటనే, జ్వరమువచ్చి దోపించెను. ఆ దోషగుణమునకూడ, శ్రీవారు "హరేరామ మంత్ర" నామస్మరణమును, భగవద్విషయమును, వ్యక్తి కన బడినంతనే, చెప్పుచుండిరి, మరికొన్ని యౌషధ యోగముల దెల్పుచు, వీనిని మరువ వలదని, మీ యిండ్లలో చాలచాల నుపయోగపడునని పెక్కుమారులా విషయమునే చెప్పుచుండిరి, భగవన్నామము జేయుమనిన, శ్రీవారి యాజ్ఞతో, సన్నిహితులందరు, నామస్మరణము విరివిగజేయ, వచ్చిన వ్యాధి వేగము కొద్దిగ శమించెనుకాని, పక్షవాత లక్షణము లన్నియు, శరీరమున, నట్లే నిలచెను. అదియుగాక యిది వరకు వచ్చిన పక్షవాతములవలెగాక, ఈతూరి, వాతముతో శ్రీవారి దృష్టిమారెను. చేయి, కాలు కూడ స్తబ్ధమయ్యెను లేపుట, కూర్చొనజేయుట, ఆహారము దినుపించుట, పరుండ జేయుట, మొదలగు పనులన్ని, పరులతోడనే శ్రీవారికి జరుగవలసివచ్చెను. ఇట్టి పరాధీనత, (పరమైన బ్రహ్మపదార్థ మున కధీనమై యుండుట) శ్రీవారి భావమునకున్నదేకాని, యీ వ్యాధిమూలమున, మహాత్ములు, శరీరముతోగూడ నొక వస్తువువైన, ఒక కర్మవైన ముఖ్యవృత్తిలేక, పనివిడ్డలపలె, శారీరికములన్నియు, పరులకే యప్పగింతురు. అట్లే శ్రీవారి పరిస్థితి యేర్పడెను. ఇట్టి దళలో, జగదేకపురము, త్రిగుళ్ల

మరుకూకు, మాముదాల, అనుగ్రామములలోని విప్రులు, స్వామివారికి, మిగుల, సేవల నొనర్చి పావనులైరి. కాని శ్రీస్వామివారి కనుకూలముగ నహర్నిశలు సేవించు నద్భుద్ధి గలిగి శ్రీవారి కవయవములవలె, మెలగి సేవించినవారు. రాజమౌళిశర్మ, గోపాలశర్మ చక్కగ సేవలొనర్చి తోడివారల ప్రోత్సహించుటవలన వారును, వీరును ధన్యులైరి మూడు మాసము లేకగ్రీవముగ, నఖండ నామస్మరణము, శ్రీవారి యారోగ్య విమిత్తము సాగింపగ, వారికి చేయికాలు, కదలింప వచ్చెను. కాని శ్రీవారి హృదయమున, తన యారోగ్యమును గూర్చిన, యభిప్రాయమేమాత్రము లేక, "స్వామీ! ఇక నేనెప్పుడు నీదగ్గరకు తెరుకొందును? ఏమి యీ ఘోర కలిబాధ, భరించలేను, నేనిచ్చట నిక నిల్వజాల" యని ప్రార్థించిరిగాని, "ఆరోగ్యమును చేకూర్చి సేవచేయించు కొమ్మ"ని వ్యాధినిగూర్చిన యార్తియే వారిలో లేకుండెను.

ఇదివరకు జరిగిన యనుభవములలో శ్రీవారికి హృదయ ద్రవముండెడిది. స్వామి కరుణించి, శ్రీవారిని మార్చుచుండెను. కాని యిప్పుడట్టి హృదయ ద్రవమే, ఆరోగ్యమును గూర్చి కల్గుట లేదని, శ్రీవారే పైతన భావమును తెల్పిరి. ప్రభువు, తన భక్తుల యభిప్రాయము లేక, యేమి చేయజాలనని, భక్తులయెడ నస్వతంత్రుడనని భాగవతమున, భగవానుడే తెల్పుకొనెను కావున, జీవుల యభిప్రాయముతో ఆరోగ్యముకలిగి, శ్రీవారు జీవించవలెనని, సల్పిన నామ భజనలు, సంపూర్ణముగ ఫలింపలేదు కాని నామ భజనలతో,

శ్రీస్వామి వారించుక, కాలు చేయిని మాత్రము, కదలించు కొనిరి. వికారి సం॥ ఆశ్వీజ మాసమునకు ముందు, హఠాత్తుగ, శ్రీవారి షష్టిపూర్తి యుత్సవము సలుప, సంకల్పము గలిగి, సుందరశాస్త్రిగారు, నేనును వెళ్లి శ్రీస్వామివారిని వేడుకొన ననుజ్ఞ నొసగిరి, వారి కరుణా కటాక్షముతో, షష్టిపూర్తి యుత్సవము దిగ్విజయముగ జరిగెను, నాటి పుష్ప శయ్యపై శయనించిన శ్రీవారి మంగళమూర్తి నేటికి, దలంచిన, కన్నులకు గట్టినట్లే యుండును. వ్యాధిగ్రస్తులైన, శ్రీవారినిజూడ, శ్రీరామచంద్రయ్యగారు వచ్చిరి, వారు, శ్రీవారు యిర్వురును సంభాషించుకొని, చివరకు శ్రీవారిట్లనిరి. "నాయనా! శార్వరి సం॥ము వచ్చెను, ఇది నాకరువది యొకటవది. జ్ఞాపకమున్నదా"యని బలుక, శ్రీరామచంద్రయ్యగారు నవ్వి, జ్ఞాపకమున్నదనిరి. ఇటీవల శ్రీరామచంద్రయ్యగారి ద్వారా, అరువదియొకటవ సం॥ము, శ్రీవారి నిర్యాణ సంవత్సరమని, ఇరువదేండ్లక్రిందననుకొన్నామనితెల్పిరి. శ్రీవారు పఱువాతానుభవమునసుండ, వేలకొలది జనము దర్శనార్థము రాదొడగెను. వచ్చినవారి నందరిని అంతటి యవస్థలో నున్నను, శ్రీవారు "నాయనా! యుపహారమో, తేనీరో, భోజనమో, మొదలగునవి, మీకనుకూలముగ, నందుచున్నవా? జేమమేనా ఆరోగ్యమేనా? యని దయతో పరామర్శించు చుందురు. పరమ దయాళువులు సత్యమూర్తులు, చిన్మయ శ్రీకృష్ణ ప్రేమ రసామృతపాన మధుర స్వభావులు, నైన శ్రీస్వామివారు, ఘోర కలికాల వాతావరణమును, మనఃపూర్వకముగరోసి యన్నిట విరక్తులై, బిడ్డల నన్నిట సిద్ధపరచి, దివ్యధామమునకు ప్రయాణముగా దలచిరి. కాని

ఈ విషయమును గంభీరముగ, నంతస్సునే దాచుకొనిరి. దీనిని వెల్లడించితినేని, యనపాయముగ నున్న జీవులు, వెంటనే మరణింతురని, వారి యాశయము. శార్వరి, శ్రావణ బ॥ తృతీయ నాటిరాత్రి శ్రీవారు కొలదిగ నాహారము తీసికొని తన ముఖ్యశిష్యులలోని, భావముల వైఖరిని పరీక్షించుకొని, నన్నిహితులకు దెల్పిరి. శ్రావణ బ॥ చతుర్థీ నాడుదయము యైనను. నేడుదయించిన, సూర్యభగవానుడు తన పావన కరములతో, లోకోత్తర మహాపురుషుని, దివ్యమైన ప్రాణ కుండలిని మోయదలంచెను. ఉదయ మెనిమిది గంటలవరకు సదృశ్య రూపముగ, ఇదివరకు చరిత్రలో సూచించిన విధముగ, శ్రీ గోలోకనాథుడే, దివ్యవిమానము దిసికొని పర్యాణమై, తన యంశరూపులగు శ్రీవారినిక, నీలోకమున నిల్పనిచ్ఛ లేక తన దివ్యధామమున జేర్చుకొని. శ్రీవారితో నిత్యో ల్లాసము ననుభవింప దలచి, యాశ్రమమునగల, మఠ సమీ పమున కరుదెంచెను, వెంటనే శ్రీస్వామివారి, దివ్యతమమైన హృదయకుండలి కదల జొచ్చెను. ఝణఝణమున మరింత శీఘ్రముగ, శ్రీవారు, హృదయ కుండలితోలేచి, త్వరగా శ్రీగోలోకనాథుని. దివ్య విమానారూఢుడై, శార్వరి శ్రావణ బ॥ చతుర్థీ బుధవారమున 10-8-1960, శ్యామసుందరుని చిదభిన్న చిన్మయ ధామమును జేరుకొనిరి.

"జయంతు శ్రీశ్రీభావానంద భారతీ భగవత్పాదాः"

సిద్ధిలొందిన శ్రీ స్వామివారి దివ్య కళేబరమునకు, స్నానము గావించి, నుదుట గంధమలది, కాషాయ వస్త్ర ములు గట్టి, యొక పెద్ద పీఠముపై కూర్చొనజేసి సన్నిహితు

లెల్లరు, గద్గద కంఠముతో, నామభజనలు చాలతడపుసల్పిరి. పీఠముపై వెలసిన శ్రీ స్వామివారి ముఖతేజస్సు మరింత బ్రహ్మ జ్యోతులతో, భాసిల్లుచుండెను. ఆముఖ వైఖరి, యెప్పుడు జూచిన వారలకే మిగుల నాశ్చర్యము కల్గించెను. సిద్ధిబొందిరి, స్వామివారని తెల్పినను, నమ్మజాలనంతటి దివ్య కళతో ప్రకాశించుచుండిరి. సిద్ధిబొందిన శ్రీ స్వామివారిని, వెంటనే సమాధిలో కేర్చ వీలులేకుండెను. ఏలన, ముఖ్యులు కొందరు సన్నిధిలో లేకుండిరి. వారలు, తుది దర్శనముసైన చేసికొనకున్న, హృదయములు పగిలి, శోభింతురని దయా మయులైన, యచ్చటి వారలు, శ్రీ స్వామివారి దివ్యకళేబరమ్ములే యుంచిరి, అందరికి తుదిదర్శనము లభించిన పిదప, పంచమి గురువారమున, శ్రీ భావానంద దేవుని, దివ్యకళేబరమును, సమాధిలో జేర్చిరి, చూడచూడ, కళేబరము, సమాధిలో మున్న, మూతవేయబడెను. లోకోత్తర దివ్య పురుషులు, నిన్న మొన్నటివరకు, తమ సంభాషణాదులతో, నాశ్రితుల నుద్ధరించిరి. అట్టి శ్రీస్వామి పాదులను కాలగర్భము, చూచుచుండగనే మరుగుపరచెను. ఔరా! కాలధర్మమెంత కఠినమైనది ? దుర్భరము !.

శ్రీ స్వామివారికిక కాదగిన, ఆరాధనా సంస్కారములు, సమాధిపై భాగ నిర్మాణములు పూర్తిచేసి, పది, పదకొండు, పండ్రెండు, దినములలో పలుగపలసియుండును. కావున, నీలోపల సమాధి నిర్మాణమునకై, కావలసిన పాలరాళ్లను, శ్రీవారి చరణ సత్తాతో మిగుల ద్రవ్యమును వినియోగించి, సమాధి పైభాగము నా రాళ్లతో మిక్కిలి సుంద



సిద్ధిగొండి

శ్రీ శ్రీ భావానందస్వామి పవిత్రమూర్తి.



సమాధి సమష్టి స్థానము



అంతర్భాగమున
శ్రీ స్వామి వారి సమాధి

రముగ, నిర్మింపబడెను. కోలాహలముగ. శ్రీస్వామివారి యారాధన క్రమము కొనసాగెను, ఈ మొత్తమునకు, ఆరేడు వేల ధనము, శ్రీవారు వెచ్చించిను అదృష్టరూపమున వెలసి తమ యపార కరుణా ప్రసారముచే సమకూడజేసి, తమ యంతిమోత్సవము నత్యద్భుతముగ సాగించుకొనిరి. శ్రీస్వామి వారు, పరమధామమును జేరినను తమ నిర్వ్యాజ దయా ప్రవాహము నఖండముగ ప్రవహింప జేయుచున్నారు. ప్రస్తుత మాశ్రమమున, జరుగు. తటాక నిర్మాణము, మొద లగునవి, కొన్నివేల ధనసాధ్యములై, నిర్వహింపబడుచున్న కార్యములను జూడ, స్వామివారి యపార దయ తేటపడును. శ్రీవారి చరణ ప్రభావమువలన, అత్యంతాంతరంగికులగు శిష్యులు తమ, దృఢ విశ్వాస బలముచే, వారి కరుణతో నిప్పుడును, పైకార్యములను, వ్యయప్రయాసలకోర్చి. సల్పు చున్నారు. అట్టి శ్రీ శ్రీ భానానంద భారతీ భగవత్పాదు లను, చిరస్థాయిగా హృదయమున నారాధింపుచు, శ్రీవారి యపార కృపాదృష్టిని, వాంఛింపుచు, శ్రీవారి పదధూళి కణమున, ప్రేమించి విరమింతును.

సర్వం శ్రీభావానంద రాధాకృష్ణ

చరణార విందార్పణమస్తు.

ఉపదేశభావములు

శ్రీస్వామివారు పరమప్రేమరసముతో చిన్మయ భగవానునానందింప జేయుచు తాము చిన్మయ తత్వామృతము గ్రోలి యుల్లసిల్లుచున్న సమయమున పతితజీవులయెడ నిర్వ్యాజమైనకరుణాస్వభావముతో నున్న సమయమున శ్రీముఖము నుండి యుద్గమించిన కొన్ని వాక్యరత్నములనే కూర్చుకొన గల్గితిమి. ఇంతత్వరగా శ్రీవారు తిరోహితులౌదురను పరిజ్ఞానములేక యికముందు కూర్చుకొందుము, నుకొనినమాటకు స్వస్తిజెప్పదగిన దుస్సమయము దాపరించెను. అయినను శ్రీవారి వాక్యరత్నములు కొన్నియైనను జీవులుద్ధరింపజాలు సంస్కారమునుగల్గించి తీరునను ధైర్యముతో కొన్ని వాక్యములు ఈ క్రిందముదహరింపబడుచున్నవి.

1. అజ్ఞానము పొగవంటిది. జ్ఞానము ఊర్ధ్వముఖమై పైలుగు మంట వంటిది. జీవన్ముక్తుల స్వరూప విజ్ఞానము పండు నిప్పువంటిది. పొగబోనిదే కట్టెలనుండి మంట గల్గదు. మంట గల్గకున్న వంటగాదు. కావున తొలుత పొగబోవుటకు వాయువును ప్రయోగించవలెను. పిదప జ్వాల లెగురుచుండును. కాలదగిన కట్టెలు కాలిన వెంటనే జ్వాలలన్ని యస్తమించి మంచి ప్రకాశవంతమగు నగ్నికణములు పొగలేక జ్వాలలేక యేకరూపముగ ప్రకాశించుచుండును. అజ్ఞానమును దొలగించుకొన జీవుడు వివేక విచారములతో జ్ఞానమునువెలిగించుకొనవలెను. ఆ జ్ఞానమే మనన నిదిధ్యాసలతో పరిపాక

మొంది స్వరూప విజ్ఞానానుభవమై పరమశాంతి నొందును.

2. కృతి సొన్నాయి నెఱగియుందురు. వివాహములకు మంగళవాద్యముగా కృతిని సొన్నాయిని విధిగా వాడు కొనుచుందురు. వానిలో కృతి లేక సొన్నాయిని మాత్రము తమ్మళివాడెనేనియొప్పుకొనరు. సొన్నాయిలేక కృతినిమాత్ర మూదుచుండెనేని సహించరు. కృతిని సొన్నాయిని రెంటిని బాలుడైనను కోరుచుండును. రెంటిలో నాదమొకటే. రెంటికి నూదువాడు నొకడే యైనను రెండు కలిసి మంగళవాద్యమని పెద్దల వాడుక సత్యమేకదా:- అట్లే భగవానునకు నిరాకారము సాకారము రెండు స్వరూపములే, ఇందు సాకారామును నమ్మక తొలగించెనేని యీశ్వరుడు సమ్మతించడు. నిరాకారమును జూఅగొనక సాకారమునే నమ్మి సేవించెనేని పూర్ణుడెన్నటికి కాజాలడు. రెంటిలో నేయొకటిని కాదనినను అతడొక భగవద్రూపమును దిరస్కరించినవాడే యగును. సాకారనిరాకారములలో చిన్మయతత్వమొకటే, కావున రెంటి నొకటిగా విశ్వసించి యుపాసించవలెను.

3. భగవానుని ప్రేమింపుము విశ్వసింపుము. ప్రేమవిశ్వాసముల కేదురవగాహామైన భగవత్త్వమును పొందుత్కరించుకొనవచ్చును.

4. సంసారమున నేనే కర్త. నని యభిమానించువాడు బద్ధుడు. స్వామియే మహాకర్తయని సంసారమున నిరహంకారముగ ననాసక్తితో మెలగువాడు బద్ధుడు.

5. స్వామిని తెలిసి ప్రేమింపుము. చిత్స్వరూపవిజ్ఞానము లేక భగవానుని ప్రేమింతువేని లాభమేమిలేదు. స్వామి నుండి విడిపోదువు. స్వరూప మహత్త్వ విజ్ఞానము తోడనే స్వామిని ప్రేమింపుము.

—: సంసారము బాధించదు :—

6. అగ్నిని బోలియున్నది సంసారము. నీరును బోలియున్నవాడు భగవానుడు. అందరికగ్ని యవసరమే. నీరు అత్యవసరమే, కాని యీ రెంటి ధర్మములను తారుమారుజేసి వాడుకొనినచో చావే ఘటించును. (అనగా ముట్టి వాడదగిన నీరును ముట్టకవాడినచో చావు తప్పదు) నీరును స్పృశించి వాడితివేని యమృతమగును. నిప్పును స్పృశింపక వాడితివేని యదియు నమృతమే, అట్లే ప్రభువును హృదయపూర్వకముగ ప్రేమించవేని సుఖము దిక్కదు. సంసారమును మనఃపూర్వకముగ నభిమానించి వాడితివేని సుఖమెన్నటికిదక్కదు. కావున భగవానుని ప్రేమించి యమృత సుఖము నొందుము. సంసారమున నాసక్తియోగముతో నభిమానించక ప్రేమించక మెలగి యమృత సుఖము నొందుము. సంసారమున నిమిత్తమాత్రుడైన వాడు ముక్తుడే యగును.

7. మేక పాట్లలు తనను పోషించిన పురుషుని నమ్మి "సుఖము వానితోడనే పొందెద" నని వాని వెను

వెంట దిరిగి తిరిగి యొకవాడు వాని వల్లనే తుదకు మరణించును. అట్లే జీవుడు సంసారము తనకు సుఖమిచ్చు, నని నమ్మి విడువక దానియందే యాసక్తుడై తిరుగువాడు తుదకు ఘోరనరక దుఃఖమునే యనుభవించును.

8. ఈశ్వరుని యందు విశ్వాసము, సంసారమం దవిశ్వాసముగలవాడు కృతార్థుడగును.

9. ఏ రు మానవుడు సంభాషించుటకు, ఆహారము గొనుటకును, ప్రధానమైనది. ఇదిలేక మాటలాడరాదు. ఆహారమును తీసుకొనరాదు. ఈ యవయవ ధర్మములను మరొక యవయమునకు మార్చుకొనరాదు. అట్లే మానవ జన్మమే యెల్ల జీవుల యుపాధులకంటె ముఖ్యమైనది. ఈ జన్మము భోగములకు యోగములకు ప్రధానమైనది. కావున నీజన్మ ధర్మములగు కర్మ భోగములను స్వామి సేవాయోగములను మార్చుకొన దగదు. మార్చుకొన దలచెనేని మానవత్వము దక్కదు. నోటిపనులను మార్చుకొని వ్యవహరించినట్లే యుండును.

10, మానవుని మనస్సు, ఇనుపముక్కవంటిది. ఇనుపముక్క నగ్నిలో బెట్టి కాచినది యగ్ని శక్తితో మెత్తబడును. సమ్మెటతో గొట్టిన నది సాగి సూక్ష్మమగును. అట్లే మనస్సు నీశ్వరునిలో జేర్చి ధ్యాన దృఢనిష్ఠతో

ధ్యానించుచున్న కొలది మృదువై పవిత్రమై శాంతమై సూక్ష్మమై పరమాత్మను జేరును.

11. ప్రయత్నము, ప్రారబ్ధము, అను ద్వివిధ కర్మములలో పరమాత్మ సేవలో ప్రయత్నమును వినియోగింపుము. సంసారమునందు ప్రారబ్ధమును వాడవలెను.

12. పాండవులు, కౌరవులు, ఉభయులు మనకు గురువులే. ఎట్లన:- ధర్మాచరణమును ఈశ్వర విశ్వాసమును, సద్భావ సంపదను గురువులవలె పాండవులు తమ నడకలో నాచరించి చూపినారు చివరకు సత్ఫలము పొందినారు. కాపున సద్విషయమును గ్రహింప పాండవులు గురువులు. అధర్మ పరివర్తనమును, ఈశ్వర విశ్వాస శూన్యతను, అసూయా స్వభావమును, దుర హంకారమును, కౌరవులాచరించి దుష్ఫల మనుభవించిరి. దుర్విషయముల జోలికి పోవలద'ని తెలిసికొన కారణమైరి కాబట్టి కౌరవులు గురువులే.

13. ఉదయించిన సూర్యబింబము వైపు వెన్నుజేసి పడమర ముఖమువెట్టి యొకడు తన నీడను గాంచెను. ఆ నీడయు నవయవములను కదలింపుచు మానవాకృతి దాల్చి సత్యముగా కన్పడెను. దానినిగాంచి యితడు "ఇది నావెంట చరించెనేని చాలపనుల కుపయోగపడు"నని సత్యబుద్ధితో నీడను నమ్మి పట్టుకొన రెండడుగులు ముందుకు వేయ నదియు రెండడుగులు ముందుకుపోయెను. మరినాల్గడగులువేయ,నదియునట్లే

ముందుకు వెళ్లెను. అప్పుడితడు దాని నెట్టకేలకు పట్టు కొన వేగముగ పరువిడ జొచ్చెను. ఎంత పరుగెత్తిన, నది యంత పరుగెత్తుచుండెను. తుదకు మిగుల శ్రమ నొంది ఖిన్నుడై యది చేజిక్కు కుండుటకు చింతింపు చుండ నొక వివేకముగల జాటసారి యితని పరా మర్శింప నీడను గ్రహించజాలని దుస్థితి నతడు వెల్ల డించెను. వివేకియైన జాటసారి "నాయనా! నీవు నీడ నీవెంట చరింప గోరితివేని నే జెప్పినట్లు జేయు మన, నట్లే జేతునని యుల్లాసముగ నతడు బల్కి జాటసారి యిట్లు దెల్పెను. "నీవు సూర్యునివైపు ముఖముజేసి నడువుము. నీడ నీవెంట తప్పక వచ్చు" నన నతడు సూర్యునివైపు ముఖమెత్తి రెండడుగులు వేయ నదియు నట్లే వెంటాడెను. పరువెత్త నదియు నితనివెంట పరువెత్తి వచ్చుచుండ నతడు మిగుల సంతసించెను. అట్లే పరమాత్మవైపు ముఖము పెట్టక ప్రపంచము సుఖములవైపే ముఖముపెట్టి పరుగెత్తితి వేని ప్రకృతి సుఖమెన్నడు నీకు దక్కదు. కోరిన కొలది కొంతలే నీకు ఘటించును మరింత ప్రపంచ సుఖమంతరించును. నీవు దుఃఖింతువు. కావున పర మాత్మవైపు హృదయమను ముఖము పెట్టితివేని అనంత పరమాత్మ సుఖమే కాక ప్రపంచసుఖములు వాటంతలవి నిన్ను వెంబడించును. అందువలన పర మాత్మను జూడుము. ప్రపంచమును జూడకుము.

—: సుఖభ్రిమ వైరాగ్యము :—

14. శునకము సున్నము నన్నముగా భ్రమించి నోట గల చుక్కాని పరుగెత్తెను. "కుక్క, సున్నమును దిను చున్నది పాపము, ఇంత అన్నమైన నిడుదు"నని యొక దయాళువు కుక్క నోటగల సున్నమును పదలింప వెంబడించెను. 'నన్నితడు కొట్టవచ్చు చున్నాడ'ని తలచి మరింత వేగముగా శునకము పరుగెత్తుచుండెను. తుదకా సున్నమునగల ఘాటుతో కుక్కకు నోరు పొక్కి గళము గాలి నశించెను. అట్లే మానవుడు సుఖములుగాని విషయ భోగములను సుఖముల,ని నమ్మి వాటికొఱకు విశ్వప్రయత్నము జేయుచు పెట్టి యగుచుండ, వానిని పదలింప జేయ నీశ్వరుడు దలచి కోరిన కోరికలకు విఘ్నము జేయును. తన యమృత సుఖమును గ్రోల వారాట పడుచుండును. అట్టి యీశ్వరుని దయాపూర్ణ కృత్యమును గమనించక నాసుఖముల నీశ్వరుడు మంట గల్పుచున్నాడని స్వామినే దూషించి తుదకావిషయ విషయముతో మరణించును. కావున విషయములను సుఖమని భ్రమింపకుము.

15. విషయ సుఖములు పాకురు బండల వంటివి. పాకురు బట్టిన రాతిని గాంచి 'మంచిదే యీరాయి' యని భ్రమించి యదుగిడినవాడు, తటాలున జారి క్రింద బడును. వేరొకమంచిరాయిని వెదకబోవడాని దెబ్బలు కాళ్ళదగులును. అటులే ధనము మొదలగు విషయ

సుఖముల నూతగా గైకొని యున్నవానిని ధనాది విషయజాలము తాను చెడి చెరచును. అప్పుడు వాడు మరొక సత్సుఖమునకైన యత్నించి పిలులేక యా జన్మ మంతటితోడనే మడియును. కావున విషయ సుఖముల నమ్మరాదు.

16. స్త్రీకామన తేనెబూసిన కత్తివంటిది. తేనెబూసిన కత్తిని నాలుకతో నాస్వాదింప మొదలిడ మధురము స్ఫురించును. ఇక నించుక గట్టిగ గ్రోలెనేని మెటనే నాలుక తెగిపోవును. అట్లే స్త్రీరూపమును దర్శించి నంత మాత్రమున భ్రమించి యుబలాట పడును. కాని యిహపరములలో సంపూర్ణమైన అపాయము పొందితీరును. కామము నరకద్వారము.

17. "ఇతోమాంస మితోరక్తం" మాంస మయమైన రక్త యుక్తమైన మలకూపములలో మాధుర్యము గోరిల ప్రయాణము జేతువు. ఇంచుక విమర్శతో నీవు మధుర మనుకొన్నచోట నిలచిచూడుము. పై పైన జూచి పరుగెత్తకుము. ఒక వైపు మాంసము మరొక వైపు రక్తము. ఇట్టివెన్నియో హేయము లోకపారలోపలికి వెళ్లి చూచిన కానవచ్చును. అట్టివానిని నిరసింతువా? లేక యభిలషింతువా? కావున "దర్శన మాత్ర రమణీయములగు భోగములు మలకూపముల"ని జ్ఞప్తి నుంచుకొనుము.

18. దురాశగలవాడు ధనవంతుడైనను దరిద్రుడే. అతడు సంసారము జేయించి కొంతకాలమునకైనను స్వామి

మార్గమునకు దారిదీయును. దుఃఖ, దుఃఖముల పాలుజేసి తుదకు వానిని దుర్గతుల పాల్జేయును.

19. ఒకడు పూటకు గతిలేని నిరుపేద, యితడెక్కడనో కొలదిగ నాహారము దెచ్చుకొని భుజించెను, భోజన మున సీగదొరలి, తిన్నదెల్ల గ్రక్కెను. ఇంతటి నిరుపేద యూ కర్మిక్కిన కూటి నాకలి యగుచున్నదని, తినగూర్చెనునా? అక్లే, వివేక, విమర్శలతో, విషయ భోగముల, హేయముబుగా నిరసించి, తిరిగి వానివైపు తలంపైన గల్గని, భావమే "వైరాగ్యము"

:- ఈశ్వరాశ్రయము -:

20. ఒకడే ప్రేమ పుత్రుడు దేశాంతర్గతుడైనచో, తల్లి హాని రాకకై, ఎట్టి హృదయముతో, పరితపించునో, ఈశ్వర దర్శనమునకై, యంతటి ముప్పిరి గొనిన ప్రేమ హృదయముతో పరితపించవలయును:-

21. స్వామియందు దృఢవిశ్వాసము గల్గుటకై చేయు సాధనమే, "ఉపాసన" యన బడును.

22. జీవుడు రబ్బరు బొమ్మవంటివాడు, ఒత్తిడివాని యొత్తిడి ననుసరించి, రబ్బరు బొమ్మ "క్" యని ధ్వని జేయునట్లు జీవుని యుపాధికూడ ఈశ్వరుని చేతిలో రబ్బరు బొమ్మవంటివాడే యగును.

23. పరిపూర్ణఖండ చైతన్య సముద్రము, ఆ సముద్రమున సన్నని కదలికయే, సర్వబ్రహ్మాండముల, విలాసము

లకు, మూలశక్తి, కావున, పరిభువునకు, జగత్కారణ శక్తికి భేదములేదు. ఇట్లు గ్రహించి, పరరూపముగ ప్రభువు నుపాసింపవలెను.

24. పరిభువు వేర్వేరు రూపముల, స్వీకరించినను, చిన్మయ తత్త్వమునకు భేదము లేదు. వృక్షము, శాఖలు, ఆకులు, పండ్లు, మొదలగు భేదములతో, గోచరించినను వృక్షత్వజాతి యొకటే యైనట్లు, ప్రభువుకూడ, ఈశ్వరుడు, జీవుడు, మాయ జగములను, భేదము గోచరించినను, చిన్మయ తత్త్వ మొకటే.

25. నీటియందు నావయుండ వచ్చునుకాని, నావలో నీరుండరాదు. నావికుడుండవలెను. సంసారమునందు మానవుడుండ వచ్చునుగాని, మానవునిలో సంసార ముండరాదు. మాధవుడుండవలెను.

26. సంసార సాగరమును దాటి, స్వామిని జేరుటకు, నామస్మరణయే నావ.

27. ఎన్ని, నిగ్రహముల చేసినను, మానవుడీశ్వరానుగ్రహము లేక, కృతార్థుడు కాజాలడు.

28. తిరుగలిలో, ధాన్యమును బోసి విసురుచుందురు, మధ్యలో, తిరుగలి, రెండు రాతిబిళ్లను, తీసిచూడ, చుట్టునగల విత్తులు నలిగి, పిండియగును, కాని, బొడ్డు నాశ్రయించియున్న, విత్తులు మాత్రము చెక్కు చెదరక, యట్లే యుండును. అటులే, భూమ్యాకాశములే రెండు తిరుగలి బిళ్లలు. విసురువాడు కాలపురు

షుడు, వానిలోని విత్తులు జీవులు. కాల పురుషుడు, తిరుగలిని, జీవబీజముల లోని విసురుచుండ, బొడ్డు నకు దూరముగల, విత్తులు. పిండిగావలసివచ్చును. ఈశ్వరునికి దూరమైయున్న జీవులు వ్యర్థముగ నలిగి పోవుదురు. బొడ్డుపంటి, ఈశ్వరుని యంటుకొని యున్న, జీవులు చెక్కుచెదురక రక్షింప బడుదురు.

29. చంటిబిడ్డ, తొలుత, తల్లికొరకై యేడ్వసాగెను. కొంత వరకెట్లో, చేతివేలు నోటికందెను. వ్రేలును నోట వేసి కొని, వెంటనే, తల్లికై యేడ్చుట మరచెను. అటులే, మానవుడు తొలుత నొక సంస్కారముతో, ఈశ్వరుని కొరకు పరితపించును. కర్మానుగుణముగ, వ్యర్థమగు, నొక విషయ సుఖము చేజిక్కెనేని, ఈశ్వరునికై పరి తపించుట, వెంటనే మరచిపోవును. ఇట్టి మంద విశ్వా సముతో, ఈశ్వరునిగూర్చి, పయనించిన వాడెన్నటి కిని గమ్యస్థానమును చేరజాలడు,

8. తోటమాలి, యజమాని నియోగముచే, తోటను పెం చును. అవి పుష్పించి, ఫలించుదశకు వచ్చును. మాలి, యపుడు, తోటను తనదిగానే యభిమానించి, యజ మానిని మరచును. ఈ విషయము యజమానునికి తెలిసిన వెంటనే, తోటమాలి, తోటనుండియే, తొల గింపబడును. అటులే, జీవుడు, ఈశ్వరుని, నియోగ ముచే, పుడమిపైజేరి తనకేర్పరచిన, యుపాధిని, "నాది. నేను," అని యభిమానించిన వెంటనే జీవునకా యుపా

ధిసే, తొలగించును. కావున జీవుడు, తనకేర్పరచిన యావరణ మీశ్వరునిదేయని, తలంచుచుండవలెను:-

31. లోకమున సహజముగ చాలజనులు సులోచనాలు పెట్టుకుందురు. వానిని కన్నులకు చాటుగా పెట్టుకొనిర, ని యెవరైన దలంతురా? వస్తువు కన్పడుటకు సులోచనాలు చాటుగాక కన్నులకుగల నొక మబ్బుతనమును తొలగించి వస్తువును స్పష్టముగ గాంచునట్లుపకరించును. అటులే చిన్మయవస్తు పరిజ్ఞానమొందినపిదప భక్తి విశ్వాసములను, సులోచనాలను పరమాత్మ వస్తువు స్పష్టముగా దర్శనమగుటకు జీవుడు కర్తవ్యవసరము. అద్వయ పరమాత్మ వస్తువునకు భక్తి విశ్వాసము లివియొక భేదకల్పన జేయునని భావించరాదు. అద్వయ పరమాత్మ సామ్రాజ్యము నన్యథా దర్శింపక స్పష్టముగా దర్శింప భక్తి విశ్వాసములు తోడ్పడునని వానిని తప్పక గ్రహించవలెను.

32. సంసారభారము భగవానున కర్పింపుము. స్వామిసేవాభారము నీవు గ్రహింపుము.

33. కామనారహితునికర్మలు బంధించవు. జడములైన కర్మలు జీవునిలో చేరుకొన వీలులేదు. కాని చేతనుడైన జీవుని కామన కర్మల నంటినప్పుడా కామనాబలముచేత నస్వతంత్రములైన కర్మలు జీవునిలో ప్రవేశించి ఫలకాలమున నదే కామనాసూత్రముతో జీవుని జన్మ సహస్రములు తరబడి బద్దునిజేయును. కావున కర్మలకు కామనాసూత్రమెన్నడు సందింపరాదు.

ఆ కామవాసూత్రమును స్వామి చరణములకు బట్టు కొనవలెను. అప్పుడే ముక్తుడగును.

24. ప్రేమత త్వమొక్కటే సర్వప్రపంచము నాడించు చున్నది. ప్రేమ పదార్థము ప్రేమాస్పదుడగు భగవా నునిదే. యేజీవునిదికాదు. ఆ ప్రేమను స్త్రీనిగూర్చి వినియోగించినప్పుడు 'మోహము'నబడును. గృహ దేహాదులను జేరినప్పుడు 'మమత' యనబడును. ధన జ్ఞాతాదుల కర్పించినప్పుడు 'కాము' మనబడును. తిరిగి వివేకముతో ప్రేమాస్పదుడగు స్వామికే సమ ర్పింపదలచి వినియోగించినప్పుడు 'భక్తి'యనబడును. స్వరూప విజ్ఞానమొంది జీవన్ముక్తుడై తన భక్తిని చిన్మ యప్రభువునుగూర్చి ప్రవహింపజేయదలచినప్పుడు 'పర మప్రేమ' యనబడును. తుదికి దెల్సిన వానినుండియే వెడలిన ప్రేమపదార్థము నిర్మలమైన నిజస్వరూపము చాల్చి తన యజమానియగు స్వామిని జేరుకొనును. కావున ప్రేమ, నిర్మలస్వరూపము చాల్చువఱకు జీవుడు సాధన క్రమము సాగింపవలెను.

25. కామక్రోధాదులను భగవద్విషయ పిపాసతో భగవా నుని యందే వినియోగించవలెను. అపగా స్వామిని జేరవలె, నని కాముము, "స్వామినిగూర్చి దృఢనిష్ఠ నింకను సల్పకుంటినని తనయర్థ పైకోపము, స్వామి సేవకు వలయు పుష్పధూపాది పదార్థముల రక్షణ"లో తోభము, ఇట్లు వినియోగించుము. సంసార విషయము లలో కామక్రోధాదులను రుద్దకుము.

36. నిష్కల్మషహృదయమే బృందావనము. అట్టిహృదయ బృందావనమున ఆత్మరూపుడైన శ్రీకృష్ణదేవుడు విహరించును.

37. జీవితము గడుపుటకై శ్రీకృష్ణుని సేవింపుము. శ్రీకృష్ణుని సేవింప జీవితమును గడుపుము. మరొకయుద్దేశమును హృదయమున జొరనీయకుము.

—: సగుణము, నిర్గుణము:—

38. నిర్గుణము నీరువంటిది. సగుణము మంచుగడ్డ వంటిది. నీరే మంచుగడ్డగా మారెను. కొంచెము నిలచిచూడ తిరిగి యా గడ్డయంతయు నీరైపోవును. అందువేరొక పదార్థమేలేదు. అటులే నిర్గుణ నిరాకారచైతన్య మేలీలగా మారి సగుణమైన కృష్ణాది మూర్తులుగా విలసిల్లెను. ఈ భావమును గీతలో భగవానుడు స్వయముగా వెల్లడించినాడు.

శ్లో॥ జన్మకర్మచమే దివ్యమేవం యోవేత్తితత్త్వతః
త్యక్త్వాదేహం పునర్జన్మనైతి మామేతి సోర్జున !

నా జన్మమును కర్మమును నిరావరణ చైతన్య స్వభావ దృష్టితో నెవడు జూచునో ? అతడు తిరిగి జన్మింపడు. నన్ను తప్పక జేరును" అని చిన్మయ దేవుని వాక్యముతో తన జన్మకర్మల తత్త్వజ్ఞానికి పునరావృత్తిలేని నిర్వాణపదమున నన్ను జేరుకొను"నని స్పష్టముగ దెల్పెను. కావున నిర్గుణమే సగుణము. నీరే మంచు గడ్డ. భేదము నిసుమంత కానరాదు.

39. పెండ్లియైన యువతి కొత్తగా నత్తవారింటికి వెళ్ళి యా యింటివారి సంప్రదాయముగాని ఇవి మన వస్తువులని యావరించుకొనుట గాని యేమియులేక నిర్లిప్త భావములో నూతన వధువు మెలగుచుండును. అటులే సద్విచారముతో నజ్ఞానవాతావరణ మెల్ల ద్యజించి బ్రహ్మవస్తువును సాక్షాత్కరించుకున్నవాని భావము కూడ నిర్లిప్తమై యొక వేడుకతో నలరారుచుండును.

40. పచ్చీసను వాట వాడుదురు. అందు ఎదుటి వానితో కొట్టుబడక పందెము చక్కగా వేసికొని నొక్కించుకొన జాలినవాడొకడుండును. మరొకడు పందెము నైన వేయరాక యాడగూర్చొనెను. ఆడరానివాడు పెట్టినకాయలన్ని చుచ్చుచుండెను. అతడు నిరాటంకముగ తన పందెము నొక్కించుకొని యాడుచుండ నితడేమి జేయజాలక యేమిజేయవలెను? ప్రక్కన పందెము దెలిసి నొక్కించ దెలిసిన వ్యక్తి యొకడుండ నతని నాశ్రయించెను. సరి, యని యితడు పందెము నొక్కించ ముందుబడెను. ఆడరానివానియాట దిగ్విజయముగా కొనసాగెను. అటులే యీశ్వరుని సేవ కొరకై తన కేమి దెలియక సాధనకర్మముల జాలించుకొని యూర్కొనరాదు. తనకు సాధనములను సాగించుకొన దెలియనప్పుడు ఈశ్వర రాజ్యమున విహరించరానప్పుడు సాధకుడు ఈశ్వరవిషయమెఱిగి సాధక బాధకములను గ్రహించిన సద్గురువునాశ్రయించవలెను. అతడే జొరబడరాని యీశ్వరరాజ్యమున జేర్చును.

బాధకములగు ప్రతిబంధకములను తొలగించి ధన్యుని జేయును.

41. చిన్నముల్లును పెద్దముల్లుతో దీయు విధమున దుస్సంకల్పముచే కల్గిన సంశయమును. సత్సంకల్పముచే తొలగించు కొనుము.

42. సబ్బు మాలిన్యమును తొలగించినట్లు సగుణ ధ్యానము హృదయ గతమైన సకలమాలిన్యమును తప్పక తొలగించును.

-: మ హా త్ము లు :-

43. మహాత్ములు స్పర్శవేది వంటివారు. స్పర్శవేది తాకిన నినుము బంగారమైనట్లు మహాత్ముల హస్తమస్తక సంయోగముతో పతిత జీవులు తాత్తుగ సద్భావము గల్గి ధన్యులగుదురు. కావున మహాత్ములను తొలుత జేరుకొనుటయే ప్రథమ సాధనము.

44. అనుభవించిన మహాత్ముల వాక్యములకు వైజ్ఞానికులైన లౌకికుల వాక్యములకు చాల అంతరముండును. మొదటి వారి మాటలతో నుపాయము స్ఫురించి యుద్ధారమగును. రెండవవారి మాటలతో నపాయమే ఘటించును. తండ్రి తన కొడుకు నీతకు పంపెననుకొనుడు. మరొక లౌకికుడైన హేతువాది తటస్థపడెను. అతడితని వద్దగల నీతకొఱకు దెచ్చిన పెండ్లను జూచెను. ఆ శాగరమట్టల మోపును, వ్రేలితో జూపుచు, వైజ్ఞానికుడిట్లనును. "అరే! ఈ కట్టెల మోపెందుకురా?" యని యడుగ నతడిట్లనెను. "మాతండ్రి

నేను నీటిలో మునుగక యీత నేర్చు కొనునట్లు సాధన మిది యొసగెను'' అని యన నా వైజ్ఞానికుడు '' నీవే మున్నజాలిన బరువుతో నుండ మరింత బరువుగల కట్టెల మోపు నిన్ను ముంచునుగాని తేల్చద''ని పక పక నవ్వెను. వినక యతడు తండ్రిమాట పాటించి యీత నేర్చుకొనెను. కాన్ని మహాత్ముల యనుభవ వాక్య ములనే నమ్మవలెను. వితర్క వాదము జోలికి పోదగదు.

45. భావమే బలమన్నాడు భావానందుడు. యెట్లన:- సత్పురుషులు భక్తిభావముతో గోవిందనామమును స్మరించి ధన్యులైరి. ఇక పామరుడు 'గోవింద'యనిన చిటమటపడును, ఎందుకన:- 'గోవింద' గొట్టుట యనిన జిడ్డు సంసారి తన భావమున పెద్ద యవలఱ ణముగా దలచును. అందువలన తన నిల్లును గోవింద నామము సోకనీయక చాలకాలమునుండి రక్షించుకొను చున్నాడు. అంత నొక నాడొక సాధువు పరమభక్తితో గోవింద నామమును స్మరింపుచు వచ్చెను. ఆ 'గోవింద' నామము వినినంతనే పామరుడు గిజగిజలాడి మరణిం చెను. ఇచ్చట భక్తిభావముతో గోవింద నామము జేసిన సాధువు ధన్యుడయ్యెను. సంసార లంపటుడు 'గోవింద' నామమున మంగళ భావముతో విని హతు డయ్యెను. ఈ రెంటికిని భావమే కారణముగదా:- ఓహో ? ఈ భావలీల యెంత విచిత్రమైనది ? అందు వలన మానవుడు సద్భావ బలమే ముందు కూర్చుకొన దగిన పరమ ధనము.

ఓం

శ్రీభావానందస్వామిభ్యోనమః.

శ్రీ భా వా న ం దా ష్ట క ము

శ్లో॥ శ్రీవత్సాంకితవామాంగం మృదునీలాంగం కరుణాపాంగం
భక్తాలాప కలాపసన్ముల్ల సదానందం భజనానందం
శాంతాకార ముదాగ మధీర జనోద్ధారం సుజనాధారం
భావానంద యతీంద్రం మనసిభ జేతంద్రం కరుణాసాంద్రం

శ్లో॥ కాషాయాంబర దండకమండలుమండిత వేషంమృదుభాషం
మందస్మేరక కావిలసిత సన్ముఖబింబం నిర్గతదంభం
గ్రామేగ్రామే గేహేగేహేభ్యం చితరూపం చిద్రూపం
భావానందయతీంద్రం మనసిభ జేతంద్రం కరుణాసాంద్రం.

శ్లో॥ భక్తిద్వేష మహత్తాజ్ఞానయుతా ముక్తేర్మా తిసదా
భక్తానాంబోద్ధారం కృతపతితోద్ధారం స్మరయోద్ధారం
మాయాతీత నిరావరణాత్మ పదారూఢంయమినాంప్రౌఢం
భావానందయతీంద్రం మనసిభ జేతంద్రం కరుణాసాంద్రం.

శ్లో॥ ఈషణమాత్రనివారిత సంక్షితతాపౌఘం మహిమామోఘం
దావానలసమసంసృతి దుస్థితివారణ వాగమృతాసారం
జీవోద్ధారకృతేస్వీకృత విష్ణ్వవతారం శుభదాకారం
భావానందయతీంద్రం మనసిభ జేతంద్రం కరుణాసాంద్రం.

శ్లో॥ సర్వవ్యాపక శర్మప్రాపక ధర్మస్థాపక సత్తాకం
కృత్యాపాదితచిన్మూర్తిం కరుణాస్ఫూర్తిం పాననకీర్తిం
భూతప్రేమ పరిప్లుతనేత్రం సుమగాత్రం చిత్సుఖమాత్రం
భావానందయతీంద్రం మనసిభ జేతంద్రం కరుణాసాంద్రం.

శ్లో॥ సంకల్పాభిముఖాభిలసిద్ధిం సుకృతర్ధిం ప్రేమసమృద్ధిం
స్వాభావిక శాంతిమయాత్మానంహ్యసమానంసన్మహిమానం
సత్యానందం చిదాకారంచ నిరాకారం నిరహంకారం
భావానందయతీంద్రం మనసిభజేతంద్రం కరుణాసాంద్రం.7

శ్లో॥ శ్రీకృష్ణప్రభు లీలాభావవిహారం భక్తి సుధాహారం
రాగద్వేషసుఖాది ద్వంద్వగణాతీతం త్రిగుణాతీతం
తాపత్రయహరతత్త్వామృతమయవాగ్జాలంమృదువాచాలం
భావానందయతీంద్రం మనసిభజేతంద్రం కరుణాసాంద్రం,8

శ్లో॥ అదభ్రాత్మకపుణ్య చరిత్రం కృతరంగాశ్రమ సత్ క్షేత్రం
విశ్వానందకరప్రతిభావం సమభావం హనుమద్భావం
ఈశ్వరమాతరి సునిక్షిప్తాఖిలభారం సేవనసంభారం
భావానందయతీంద్రం మనసిభజేతంద్రం కరుణాసాంద్రం.9

శ్లో॥ భావానందస్వామిన్ భజదనుగామిన్ సంశ్రితశుభకామిన్
భావేమమవిహారస్వవిభో మమభావవిమోదం కుర్వాణః
భావానందాష్టక లభ్యప్రభు భావానంద కృపాలోకాత్
భావానందాష్టక పఠితారో భవితారో భవతర్తారః. 10

ఇతి

శ్రీస్వామి పాదధూళి
గో. రఘురామనామని రచితం
శ్రీభావానందాష్టకం
సమాప్తం.

శ్రీశ్రీ పాండురంగాశ్రమం. శ్రీ మన్మథ ఆషాఢ శు॥ ౧౧
శ్రీశ్రీశ్రీ భావానందస్వామి చరణారవిందార్పణమస్తు.

భావపుష్పపంచకమ్.

శ్లో॥ మధురనుధురాం గీతాగీతాం పరాంశరణాగతిం
మనసినిరహంకారాకారాం సదాపరిబోధయన్
స్వయమిహపర శ్యానుప్రేమాప్యఖండ చిదాకృతిః
జయతు భగవాన్ భావానంద ప్రభుర్మమ మానసే.

శ్లో॥ శ్రితమతిగతిం జ్ఞాత్వాతత్వప్రదాన వదాన్యధీః
చతురచతురై ర్వాక్యైర్వాక్యైః ప్రబోధసుధానిధిః
స్వపదవిశాన్ పుంసోహంసాన్విధాతు ముదారధీః
జయతుభగవాన్ భావానంద ప్రభుర్మమమానసే.

శ్లో॥ స్వకృతవికృతాన్ శాంతాన్దాంతాన్విధాతు ముదాత్తధీః
విభవవిభవంధై ర్వంశానం దిశన్న పిశంతమః
అకల సకలానందం నందాత్మజం సరిదర్శయన్
జయతు భగవాన్ భావానంద ప్రభుర్మమ మానసే.

శ్లో॥ చిదమృతఘనీభూతే భూతేశ్వరే పరమస్మృతిః
స్వపదమహిమజ్ఞానాజ్ఞానాంధతా విక్షతిద్యతీ
ప్రతిమతిగుహాభావ్యా భవ్యానదేతి చబోధయన్
జయతు భగవాన్ భావానంద ప్రభుర్మము మానసే.

శ్లో॥ అవిదితపశూన్ కాలవ్యాళాస్యగాన్ పరరక్షితుం
హరిచరణ విశ్వాసంశ్వాసానుగస్మృతి మీరయన్
అజగరముఖాద్గోపాన్ యోపాత్తమాత్మని బోధయన్
జయతుభగవాన్ భావానందప్రభుర్మమ మానసే.

పట్టిపూర్తి మహోత్సవే స్వామిరజోభూత రఘురామరచితం
భావ పుష్ప పంచకం భావానందప్రభు
చరణార విందార్పణమస్తు.

తప్పు ఒప్పుల పట్టిక.

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
18	20	కొంరు	కొందరు
19	6	కిలదిగలది	గలది
21	6	పజేయులు	పఱీయులు
22	21	వాహానువి	వాహానుని
23	10	నాను	నా
24	8	యాఱికి	యూఱికి
24	11	పిరీ	వీరి
24	18	సాగినవి	సాగినది
26	19	లవి	లని
41	24	జాగెండిడి	జాగుండెడి
42	11	మహా	మహా
42	17	శ్వాశము	శ్వాస
42	21	ప్రమాణ	ప్రయాణ
43	11	దోతి	ధోవతి
44	23	జేప్పిన	జెప్పిన
45	7	కాయిదము	కాగిదము
48	23	పడక	పడక పై
53	16	హృదయమున	హృదయము
57	1	వరి	పరి
57	15	నాటిన	నాటి
62	15	వేస్తివి	వేర్తివి
63	20	పమయము	సమయము

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
63	22	నకు	మునకు
77	2	వరువున	పరువున
81	9	వెళ్ళినము	వెళ్ళినను
82	25	నివి	నవి
108	5	నైభవము	వైభవము
108	22	జ్ఞానియే	నజ్ఞానియే
109	12	నుపహారము	నుపహారములు
111	16	పవిత్రమై	పవిత్రమై
116	22	కాశలభక్తి	కాశలశక్తి
120	6	వారు	వారి
120	26	భగద్రూప	భగవద్రూప
124	20	పూర్వదులై	పార్వదులై
127	5	పప్తశతీ	సప్తశతీ
128	6	నున్నను	నున్నను
129	21	పెట్టించితి	పెట్టించితివి
133	4	క్రోశముల	క్రోశముల
153	24	స్వాతంత్యము	స్వాతంత్ర్యము
155	16	మో త్తమో త్తమ	మో త్తమ
157	6	తమన	తమలో
158	6	దివ్యాదివ్య	దివ్యాతిదివ్య
158	10	యనృతము	యమృతము
159	15	వ్యాధికార	వాధికార
179	5	నిని	నని
181	23	మలే	మవేహి

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
181	24	దేహి	దేహీ
183	6	ప్రీయత్యే	ప్రీయతే
186	23	గలి	గలిగి
189	16	దెల్పిరి	దెల్పితిరి
192	20	తోలగి	తొలగి
197	14	అౌన	అవున
201	8	మెల మెన	మెల్లమెల్లన
205	20	జెప్పదగదు	జెప్పదగదు
206	11	నసుట	ననుట
206	10	కృష్ణా	కృష్ణా
215	10	దుష్కర	దుష్కర
215	13	దుర్ఘుఘన	దుర్ఘటన
216	7	మాబ	మాల
228	18	నల్పుచు	నల్పుచు
232	21	పముపు	పసుపు
233	6	సేన	సేవ
236	శ్లో॥	తదమధ్యా	తదనుధ్యాన
237	13	శ్వామ	శ్యాము
244	3	నిషయ	విషయ
244	17	వించుక	నించుక
249	7	ఆశమనము	ఆశ్రమము
252	16	పోశాహా	పోశాహా
270	3	నేతి	నేటి
279	3	నమన	నమస

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
281	8	వలసిన	వలసి
282	20	విచ్చిన్నము	విచ్చిన్నముగా
283	18	కాళర్యమే	కాళ్కర్యమే
290	16	నన్యనా	నన్యనా
294	0	ఇచెన	ఇచ్లెన
309	7	పభిముఖ	నభిముఖ
309	16	హ్యారిఃి	హారిఃి
310	3	పాఖ్యాన	పాఖ్యాన
315	18	అన్యత	అన్యత
320	6	స్పృతి	స్మృతి
327	12	హరేర్నా	హరేర్నా
327	23	ముమా	ముమ్మా
329	24	విశ్లేష	విశ్లేష
330	16	వసతి	వసతి
330	24	గుంలు	గుంపులు
335	12	అతవి	అతని
340	11	తాసుప	తాప
348	15	పశ్రితు	ప్రవిష్ట
348	20	నుషాన	నుష్ఠాన
359	14	అషాన	అనుష్ఠాన
360	21	వాసాలాల	వాసాల
364	23	నడుగు	నడుగ
367	24	అశ్రమ	ఆశ్రమ

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
377	10	ఏస	ఏవ
378	10	బృంనా	బృందా
379	4	పురుషా	పురుషా
380	25	నిల్లపతా	నిర్లిప్తతా
381	12	సాఱు	సాఱూ
381	17	అదైవ్వ	అదైవ్య
381	17	కష్టక	కష్ట
382	7	మఱత్ర	మంత్ర
382	21	నుహాత్ములు	మహాత్ములు

		తప్పు	ఒప్పు
హైటిల్ పేజీవెనుక, చివరపంక్తి		పార్శ	పార్శ్వ
అభిప్రాయము (7పేజీ)	పంక్తి 4	నుదరించు	నుద్ధరించు
అభిప్రాయము (8పేజీ)	,, 6	కరుణలో	కరుణతో

శ్రీ కొండా శంకరయ్యగారి, ప్రీమియర్ పవర్ ప్రెస్,
సికిందరాబాద్.